అభ్యుదయ నిశ్శ్రేయసముల నభిలషించెడి మానవులకు—ప్రామాణికములగు—యోగక్షేమముల సిద్ధింపజేయు మహాశయముతో మొట్టమొదట కశ్యప ప్రజాపతి [1] నిఘంటు నిర్మాణముగావించెను ఇయ్యది (నిఘంటువు) గోశబ్దముతో ప్రారంభమై దేవపత్నీశబ్దముతో ముగియుచున్నది మొత్తము మూడు కాండములు గలిగియున్నది గవాది దేవపత్న్యంత వేదశబ్ద సమూహ రూపమగు నిదియే చక్కగా మర్యాదతో అభ్యసింపబడునట్టిదిగావున సమామ్నాయ మనబడెను నిశ్చయముగ అధికముగ నిగూఢార్థములు గలవి యగు ఇందలి గవాదిశబ్దములు తెలిసికొనబడినవియై నిగమములుగాను (వేదమంత్రార్థములను తెలియజేయునవిగాను) నిగమయితలుగాను (నిశ్చయముగా అర్థజ్ఞానమును కలిగించునవిగాను), ఉండుటచేత నిగంతువులనియు ఐదధ్యాయములుగల శాస్త్రసంగ్రహమున సమాహృతములు (చక్కగా మర్యాదతో పఠింపబడినవి) అగుటచేత సమాహంతువులనియు వేదమంత్రములనుండి యేఱి యేఱి కూర్చబడినవి) అగుటచేత సమాహర్తువు లనియు చెప్పబడదగియున్నవి ఐనను ఇవి—సమాహంతువులు—సమాహర్తువులు—నిగంతువులు—వర్ణవిపర్యయ వర్ణవ్యాపత్త్యాది నిరుక్త లక్షణము ననుసరించి శ్రుతిశిరస్సులలో [2] ఇదంద్ర' శబ్దము 'ఇంద్ర' శబ్దముగా వ్యవహరింపబడినట్లే అత్యంత పరోక్ష వృత్తితో నిఘంటువులుగా వ్యవహరింపబడినవి ఇది విబుధపరిభాష ఇది వైదికీమర్యాద 'పరోక్ష

[1] గవాది దేవపత్న్యంత వేదశబ్ద సమూహమునకు నిఘంటువని పేరు

[2] తమిదన్ద్రింసన్త మిన్ద్రి ఇత్యాచక్షతే పరోక్షేణ ఇదం+ద్ర+ ఇదే అని స్వరూపమును'ద్ర అపరోక్షముగా సాక్షాత్కరించుకొనెను గావున 'ఇదంద్ర' పరమాత్మ బ్రహ్మవిదులచే పరోక్షముగా ఇంద్రః అనబడుచున్నాడు ఏలన, దేవతలు ప్రత్యక్ష నామగ్రహణమును ద్వేషింతురు పరోక్ష నామగ్రహణమును హర్షింతురు కావున 'ఇదంద్ర స్థానమున ఇంద్రః అని వచ్చినట్లే సం + ఆ + హంతువులు—సం + ఆ + హర్తువులు—అను వీనిస్థానమున 'నిఘంటు' శబ్దము వచ్చినది ఎట్లన ఉపసర్గ వ్యత్యయాది క్రమము ననుసరించి సం+ అనుచోట 'ని వచ్చినది 'ఆ యనునది లేకున్నను మర్యాదార్థకముగా అధ్యాహారము చేసికొనబడినది గావున ఇయ్యది లోపించెను 'హ స్థానమున ఘ వచ్చినది 'త స్థానమున ట వచ్చినది అట్లే 'నిగంతు' శబ్దమున గల 'గ స్థానమున 'ఘ' వచ్చినది 'త స్థానమున ట వచ్చినది ఔణాదికమైన 'తున్' ప్రత్యయము చేరి ఇట్లు నిఘంటు శబ్ద మేర్పడినది. పృషోదరాది గణమున జేరిన దగుటవలన ఈ శబ్దమునకు సాధుత్వము సిద్ధించినది

ప్రియా ఇవహి దేవాః' అని శ్రుతి. నిఘంటుశబ్దము నిట్లుగూడ నిర్వచింప వచ్చును —'ని' అనెడి ఉపసర్గము మొదట, 'తుక్' అనెడి ప్రత్యయము చివర చేరినట్టి 'ఘటి' ధాతువునుండి 'నిఘంటు' శబ్దము నిష్పన్నమైనది. ని — నితరాం — లెస్సగా; ఘణ్టయతి — భాషయతి — చెప్పునట్టిది. మరియు, ని — నిశ్చయేన — నిశ్చయముగా; ఘణ్టయతి — చెప్పునట్టిది; కావున నిఘంటువనగా లెస్సగా నిక్కముగా శబ్దార్థములను అర్థమగునట్లు చేయునదని అర్థము నిర్ఘంట శబ్ద నిర్వచనముగూడ నిట్టిదే కావున ఏ శబ్దమునకు ఏ అర్థము కలదో దానిని, లేదా ఏయే అర్థములు కలవో వానిని నిశ్చయముగా అర్థము చేసికొనవలెనని నిఘంటువులు శరణ్యము లగుచున్నవి.

నిఘంటువుల జదివిన పండితులును శరణ్యులే; కాని ఏ పండితుడును అన్ని నిఘంటువుల జదివినవాడుండడు ఒకవేళ కొందఱు అట్టివారు లభించినను అన్ని పదములు, అన్ని అర్థములు సమయస్ఫూర్తిగలవి యగుట చాల కష్టము; కావున నిఘంటువులు శరణ్యములగుచున్నవి

అదియుగాక బుద్ధిమంతుడగు ప్రతివాడును ఏదేని ఒకటి—లక్ష్యముగా జేసికొనియే పని చేయుచుండును కావున ఆయా లక్ష్యము సిద్ధించుటకు ఆయా లక్ష్యములకు సంబంధించిన శాస్త్రజ్ఞానము ఆవశ్యకమై యుండును. అట్టి శాస్త్రజ్ఞానము వాక్యార్థజ్ఞానముపై ఆధారపడి యుండును ఆ వాక్యార్థజ్ఞానము పదార్థ జ్ఞానముపై ఆధారపడి యుండును ఆ పదార్థ జ్ఞానము పదవాక్య ప్రమాణ పారావార పారీణులగు మహనీయుల చే రచింపబడిన భాష్యగ్రంథములపైన, వ్యాఖ్యాన గ్రంథములపైన, ప్రతిపదార్థ బోధకములగు టీకాగ్రంథములపైన, వ్యాకరణాది గ్రంథములపైన, ఈ గ్రంథములను సైతము అర్థముచేసికొనుటకు సాధనములుగా ఉండుటచేత నిఘంటువులపైన ఆధారపడి యుండును. కావున పదార్థమునకు సంబంధించిన యథార్థ విజ్ఞానమునకై పైని పేర్కొనబడిన గ్రంథములును, విశేషించి నిఘంటువులును అత్యావశ్యకములగుచున్నవి

వేదములలో బ్రాహ్మణ భాగములు వేదములకంటె అభిన్నములే యగుచు వాని యర్థముల దెలుపునవిగా ఉండుటచేత నవి నిఘంటు లక్షణము గలవిగా ఉన్నవని వేదవిదులందురు. ఉదా 'త్రిపదా గాయత్రీ' 'అష్టాక్షరా గాయత్రీ' గాయత్రి మూడు పాదములు గలది. ప్రతి పాదమునందును ఎనిమిదక్షరములు గలది యని యీ వాక్యములు గాయత్రీమంత్ర స్వరూప నిర్వచనము గావించుచు నిఘంటు లక్షణము గలవియై వర్తించుచున్నవి. ఉపనిషత్తులలో నిఘంటు లక్షణము. 'అద్యతేఽత్తి చ భూతాని తస్మాదన్నం తదుచ్యత ఇతి' దానిని భూతములు భుజించును ~~భూతములను అది [1]భుజించుయు~~ కావున అన్న మనబడునని అన్నశబ్ద నిర్వచనము

[1] చిన్న చేపను పెద్దచేప భుజించును పెద్దచేపను అంతకంటె పెద్ద చేప మ్రింగును ఇట్లు సమస్త జగత్తు భోక్తృ భోజ్యాత్మకముగా నున్నదని యిచటి భావము

'యస్యాస్స్వరూపం బ్రహ్మాదయో న జానన్తి తస్మాదుచ్యతేఽజ్ఞేయా' ఆమె (దేవి) స్వరూపమును బ్రహ్మాదులును కనుగొనలేరు; కావున 'అజ్ఞేయా' అనియు, ఏకైవ సర్వత్ర వర్తతే తస్మాదుచ్యత ఏకా' ఒక్కతెయే అంతటను ఉండును గావున 'ఏకా' అనియు 'ఏకైవ విశ్వరూపిణీ తస్మాదుచ్యతే నైకా' ఒక్కతెగా ఉండు తానే యీ సమస్తప్రపంచ రూపముతో ఉండును గావున 'నైకా' అనియు, 'దుర్గాత్సంత్రాయతే యస్మాద్దేవీ దుర్గేతికథ్యతే.' దుర్గముల నుండి — అనర్థములనుండి — లెస్సగా కాపాడునది యగుటచేత ఆ దేవియే 'దుర్గా' అనియు నిట్లు దేవీనామనిర్వచనము గావింపబడియున్నది 'దేవా హా వై ప్రజాపతి మబ్రువన్ అథ కస్మాదుచ్యతే ఉగ్రమితి. సహోవాచ ప్రజాపతిః యస్మాత్స్వమహిమ్నా సర్వాంల్లోకాంత్సర్వాన్ దేవాంత్సర్వా నాత్మనస్సర్వాణి భూతాన్యుద్గృహ్ణాతి . తస్మాదుచ్యత ఉగ్రమితి' దేవతలు బ్రహ్మకడకు బోయి నృసింహబ్రహ్మము ఎందువలన ఉగ్రమనబడుచున్నదని ప్రశ్నించిరి. తన మహిమచే సమస్త లోకములను, సమస్త దేవతలను, సమస్త జీవులను, సమస్తభూతములను ఉద్ధరించుచుండుటవలన (లేవనెత్తుటవలన— పడిపోవకుండ నిలబడునట్లు చేయుటవలన) ఉగ్రమనబడునని యు 'అథ కస్మాదుచ్యతే భద్రమితి యస్మాత్స్వయం భద్రో భూత్వా సర్వదా భద్రం దదాతి... తస్మాదుచ్య~~తే భద్రమితి~~ ...బడుచున్నదని మరల ప్రశ్నింప, తాను మంగళస్వరూపమై సదా మంగళప్రదముగా నుండుట చేత భద్రమనబడుచున్నదని బ్రహ్మ సురలకు బదులు పలికెను. స్మృతులలో నిఘంటు లక్షణము . 'రురుఃఖం దుఃఖహేతుర్వా తం ద్రావయతి యః ప్రభుః, రోదనా ద్రక్షణాచ్చైవ రుద్ర ఇత్యభిధీయతే.' 'రు' అనగా దుఃఖము; లేదా దుఃఖకారణము; దానిని పాఱదోలువాడు గనుకను, మఱియును ఏడ్పును మాన్పును గావునను ప్రభువు భగవానుడు రుద్రుడనబడును 'సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః, కృష్ణా! సమస్తమును వ్యాపించి యున్నావు గావున నీవు సర్వమయి యున్నావు. ఇత్యాదు లసంఖ్యేయములు ఇట్లు శ్రుతిస్మృత్యాదులయందు నిఘంటులక్షణములు పుష్కలముగా గనబడుచున్నవి గావున వాఙ్మయమున నిఘంటువులకు ప్రముఖస్థానమున్నదని స్పష్టమగుచున్నది.

వైదికపదార్థ విజ్ఞానమునకై నిఘంటువు ఎట్లేర్పడెనో అట్లే [1]ప్రధానముగా లౌకికపదార్థ విజ్ఞానమునకై అమరకోశాదు లేర్పడినవి. నిఘంటువు యొక్క లక్షణమునుబట్టి, సామ్యమునుబట్టి అమరము మొదలైనవియు నిఘంటువులుగనే వ్యవహరింపబడుచున్నవి.

ప్రాచీనములు, అర్వాచీనములు నైన సంస్కృత నిఘంటువుల పేర్లు అకారాదిగా ఇట నిరూపింపబడుచున్నవి—

[1] అమరమునందు వేద నిఘంటువులలోగల పదములును కొన్ని యున్నవి

1 అనేకార్థసముచ్చయము, 2 అభిధాన చింతామణి, 3 అభిధానరత్న మాల, 4 అమరదత్తము, 5♦ ఉణాదికోశము, 6♦ ఉణాదివృత్తి, 7 ఉత్పలిని 8♦ ఏకాక్షరకోశము, 9 కవికల్పద్రుమము, 10:: కాత్యాయనము, 11 గంగాధరము, 12 గోమి, 13 గోవర్ధనము, 14 చంద్రము, 15♦ త్రికాండశేషము, 16♦ ద్విరూపకోశము, 17♦ ధనంజయము, 18 ధర్మకోశము, 19 ధాతుదీపిక, 20 నానార్థధ్వనిమంజరి, 21♦ నానార్థరత్నమాల, 22 నానార్థ శబ్దకోశము, 23 నానార్థసంగ్రహము 24 నామమాల, 25♦ నామలింగానుశాసనము (అమరము), 26 పర్యాయ నానార్థకోశము, 27 పర్యాయరత్నమాల, 28 పాణిని పదానుశాసనము, 29 భాగురి, 30♦ భావప్రకాశము, 31 భూరిప్రయోగము, 32 భోగీంద్రము, 33 మంగళకోశము, 34 మాధవము, 35♦ మేదినీకోశము 36♦ యాదవ[illegible] (వైజయంతి), 37 రంతిదేవము, 38 రభసపాలము, 39♦ రాజ[illegible]ము, 40 రాజవల్లభము, 41 రాయముకుటము, 42 రుద్రకోశము, 4[illegible] [illegible] వైధానము, 45 వాచస్పతి, 46♦ (తారానాథ) వాచస్పత్య[illegible] [illegible]మనము, 48 విక్రమాదిత్యము, 49♦ విశ్వ (ప్రకాశ)ము, 50 వోపాలితము, 51 వ్యాడి, 52♦ శబ్దకల్పద్రుమము. 53 శబ్దచంద్రిక, 54 శబ్దమాల. 55 శబ్దరత్నావళి, 56♦ శబ్దసోమము, 57 శబ్దార్ణవము, 58♦ శబ్దార్థ చింతామణి, 59 [illegible]కోశము, 60 శివకోశము, 61 శుభాంకము, 62 సంసారావర్తము, 63 సంక్షిప్తసారము, 64 సాహసాంకము, 65 హడ్డచంద్రము, 66 హారకోశము, 67♦ హలాయుధము, 68♦ హారావళి, 69♦ హేమచంద్రము (విశ్వ-మేదినీ-[illegible] [illegible]ద్రుమ నిఘంటువుల నుండి)

ఇవియె కాక ఉజ్వలదత్త-ఉజ్వలనీలమణి-ఉద్భట-ధరణి-పారస్కర-భరత-మధుకేశ-రమానాథ-విశ్వరూపాదులున్నట్లు సుస్పష్టమగుచున్నది

వీనిలో కొన్ని ప్రాచీనములు కొన్ని నవీనములు కొన్ని వినబడుచున్నవి. కొన్ని కనబడుచున్నవి అనంత ప్రపంచమున కనబడనివి, వినబడనివియు నింక [illegible]లెను ఈ నిఘంటువులలో అమరకోశమునకు 40 టీకలున్నట్లు తెలియుచున్నది. దీనినిబట్టి, దీని ప్రచారమునుబట్టి దీనియొక్క శ్రేష్ఠత సుస్పష్టమగుచున్నది కాని యిది సమగ్రమైన నిఘంటువు కాదు.


♦ఈ గుర్తుగల నిఘంటువులు విశేషప్రచారము గలవియై యున్నవి

* ఇందు కొన్ని నిఘంటువుల పేర్లు [illegible] రచించినవారి పేర్లే అమరుడు రచించిన నిఘంటువు 'అమరము భారవి రచించిన కావ్యము భారవి మాఘుడు రచించిన కావ్యము మాఘము' అనబడినట్లు.



శ్రీ సంకా వీరభద్రయ్య శ్రీమతి రామలక్ష్మమ్మగార్లు తెనాలి

రాజపోషకులు



శ్రీ తటవర్తి రాజాగారు



శ్రీ తటవర్తి సత్యనారాయణగారు

రాజపోషకులు

(శ్రీ తటవర్తి నాగపోతరావుగారి కుమార్లు మచిలీపట్నం)

గొప్పవెలగలది గాని కాక సాధారణ మూల్యము (15 రూ.) గలదియై యెల్లరకును అందుబాటులో నున్నది. ఏవో కొన్ని కల్పిత శబ్దములు తప్ప అన్ని నిఘంటువులలోగల అన్ని శబ్దములు, అన్ని అర్థములు ఇందుండుటచేత ఇతర సంస్కృత నిఘంటువులయొక్క ఆవశ్యకత లేకయే వాని యన్నింటి ప్రయోజనము ఈయొక్క నిఘంటువుచేతనే సిద్ధింప గలదు. కాన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పండితులకు, ఉపన్యాసకులకు, పౌరాణికులకు, ప్రచారకులకు, కథకులకు, హిందీ మొదలైన తత్సమ భాషల నభ్యసించువారికిని ఇయ్యది గ్రాహ్యమైయున్నది కావున విద్యాభిమానులెల్లరు దీని నుపయోగించుకొని ఉత్తమ లాభమును బడసెదరుగాక!

ఇందు మేము చేసిన మార్పులు

శబ్దార్థకల్పతరువు - వ్రాతప్రతిలో గల పదములు విశ్వమేదిన్యాది కోశములయందు వలెనే అంతిమాక్షర నియమము ప్రధానముగా గలిగియుండుటచే ఆద్యక్షరములు అచ్చటచ్చట క్రమము పాటింపబడనివిగా ఉన్నవి. ఇప్పటి నిఘంటువుల పద్ధతి ననుసరించి పాఠకుల సౌకర్యముకొఱకు వానిని క్రమయుక్తముల గావించితిమి. ఉదాహరణము :

క్రమము పాటింపబడనివి

2 శక్తిః	17 శ్రాన్తః	19 శ్రుతమ్
1 శక్తః	5 శాక్తః	13 శుక్తిః
4 శస్తమ్	10 శితిః	12 శుక్తమ్
3 శతమ్	9 శితమ్	21 శ్వేతః
8 శాస్తా	18 శ్రితః	16 శ్యేతః
7 శాన్తిః	11 శీతమ్	15 శ్చ్యోతః
6 శాన్తమ్	20 శ్రుతిః	14 శౌక్తమ్

వీనినే సంఖ్యాక్రమము ననుసరించి పఠించినచో క్రమయుక్తములగును.

ఇట్లొనర్చి మూలగ్రంథనియమమును ఉల్లంఘింపక అంతిమాక్షర నియమమును పాటించితిమి. ఈ పద్ధతి ఏ విధమైన పదము కావలెనన్నను అయ్యది వెంటనే లభించుటకు తెస్సగా తోడ్పడును.

మూలగ్రంథము మొత్తము తెలుగు లిపిలోనే యున్నది. ఉదా

"శక్తిః ఇకారాంతస్త్రీయాం అమరః పార్వత్యాం శరీరస్థబలే శరీరస్థ సామర్థ్యే త్రిసంజ్ఞాయాం నానార్థరత్నమాలా స్త్రీయాం కాస్యాం సబలమనే ఆయుధము ప్రభుత్వాదిశక్తిత్రయే " అని.

మేమిట్లు మార్చితిమి. ఉదా :—

"शक्ति· శక్తి, इ० स्री० पार्वत्याम् సత్తి పార్వతి सामर्थ्ये సామర్థ్యము పరాక్రమము बले సత్తి బలము स्त्रियाम् స్త్రీ अस्त्रभेदे (शर्वलायाम्) బల్లము ఒక అస్త్రము శర్వలా (చూ) प्रभुमन्त्रोत्साहशक्तिषु ప్రభుశక్తి మంత్రశక్తి ఉత్సాహ (విక్రమ రూపమగు స్వశక్తితో స్ఫురించుట యనెడి) శక్తి అని మఱికొన్ని పదములను అర్థములనును చేర్చితిమి

ఇట్లు చేయుటచేత తెలుగు తెలిసినవారికే కాక తెలుగు తెలియని యితర దేశస్థులకును ఈ గ్రంథము ఉపయోగపడుట సంభవించెను.

ఏతత్కార్యసాధనమున ఉపకరించిన గ్రంథములు

సంస్కృతనిఘంటువులు

1. అమరము
2. గురుబాలప్రబోధిక
8. త్రికాండశేషము
4 ఏకాక్షరకోశము
5. ధనంజయనిఘంటువు
6 నానార్థరత్నమాల
7. మేదినీకోశము
8. విశ్వనిఘంటువు
9. శబ్దభేదప్రకాశము
10. హారావళి
11. తారానాథవాచస్పత్యము
12. శబ్దకల్పద్రుమము
13 శబ్దార్థచింతామణి
14 సంస్కృతాంధ్రనిఘంటువు (వావిళ్ల)
15. సంస్కృతధాతుకోశము
16 వామనశివరామ ఆప్టే
17 సంస్కృతశబ్దార్థకౌస్తుభము
18 సిద్ధాంతకౌముది
19 భారతీయహిందీకోష్
20 హిందీ తెలుగుకోష్

తెలుగు నిఘంటువులు

21. ఆంధ్రనామసంగ్రహము
22. ఆంధ్రనామశేషము
28. సాంబనిఘంటువు
24. లక్ష్మీనారాయణీయము మొ

వేదాంతగ్రంథములు

25 భగవద్గీత (వ్యాఖ్యాష్టకముగలది)
26 బ్రహ్మసూత్రములు (శంకరభాష్యము)
27. దశోపనిషత్తులు(శంకరభాష్యము)
28 తదితర-ఉపనిషత్తులు
29. నైష్కర్మ్యసిద్ధి
30. వేదాంతపంచదశి
31 విచారసాగరము మొ
32. మంత్రమహోదధి మొ
33 యోగసూత్రములు
34 భక్తిసూత్రములు
35 విష్ణుసహస్రనామము మొ

ఏతద్గ్రంథకర్తలకు అనేకానేక ధన్యవాదములు

ఇందు కొన్ని బందరు శ్రీ ల న్ృ సో. సమాజమునుండి మఱికొన్ని విజయవాడ శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారినుండి, ఇంకకొన్ని నరసరావుపేట శ్రీ బాలమిత్ర గ్రంథాలయమునుండి, వేఱె కొన్ని రాయపదురు (పశ్చిమ గోదావరి) శ్రీ వల్లూరి జగన్నాథరావుపంతులుగారినుండి లభించినవి

గ్రంథమును పరిష్కరించునపుడును, ముద్రించునపుడును ఆ యా ప్రదేశములలోనుండి యీ కార్యమును పూర్ణము చేయ గలిగితిమి. అవి.—

1 శ్రీ వశిష్ఠాశ్రమము, లక్ష్మీపాలెము (పశ్చిమగోదావరి)
2. గీతాప్రచారమండలి, బెంగుళూరు

గుంటూరు

3 ఆంధ్రబ్యాంకువారి భవనము
4. శ్రీ కంచర్లవారి 'బొంబాయిమహల్'
5. శ్రీ ఉప్పుటూరి పున్నారావుగారి తోట
6 శ్రీ మాజేటివారి భవనము
7 శ్రీ చక్కా సుబ్బారావుగారి గురునాథాశ్రమము
8 శ్రీ పి ఆర్. శేఖర్ అండ్ కో. వారి భవనము మొదలైనవి

ఈ గ్రంథమునగుఱించి మేము సూచించినవెంటనే అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహముతో, ప్రేమతో, సంతోషముతో మహారాజపోషకులుగను, రాజపోషకులుగన, పోషకులుగను, సభ్యులుగను చేరియు, కొందఱు యథాశక్తి విరాళములిచ్చియు తోడ్పడిరి

మఱియు శ్రీయుతులు పండితులు పెదతాటి నరసింహం (విజయవాడ), భృగుమళ్ళ రఘునాయకులు, వనమా వెంకటరమణ (చీరాల) వేణుగోపాల బ్రహ్మచారి, 1 యస్. రాజా (బెంగుళూరు), 2 చింతాల వెంకటాచలపతి (వీరిరువురును వారిని జేరిరి), కె రాజు (గుడివాడ), చంద్రశేఖరస్వామి

(పాలకోడేరు) కనగపల్లి చలపతిరావు, కొమ్మూరి అప్పారావు (గుంటూరు), కె. ప్రహ్లాద, ఎస్ రామచంద్ర, పి సదాశివ, నారాయణమూర్తిగారలు (ఆళ్లగడ్డ) ఏయే కోశగ్రంథములో ఏయే పదములు గలవో వానిని బరిశీలించుటలోను, చిత్తు ప్రతుల సాపు వ్రాయుటలోను (వీరిలో కొందఱు) రెండు మూడు మాసములు తోడ్పడి యుండిరి వీరిలో శ్రీ నారాయణమూర్తిగారు శ్రీరామ స్వామికి ఆంజనేయస్వామి వలెనే స్వామికి గ్రంథారంభమునుండి గ్రంథ సమాప్తి పర్యంతము సాహాయ్య మొనర్చి యున్నారు

అభ్యుదయపరంపరాసమేతులనుగా వీరి ననుగ్రహింప మదిష్టదైవమును శ్రీయగ్గిపతిని బ్రార్థించుచున్నాను

ఈ గ్రంథమును జగత్ప్రసిద్ధులైన సర్ రాధాకృష్ణన్ మొదలైన మహనీయులందఱు అభినందించి, అభిమానించి తమతమ యభిప్రాయముల బ్రసాదించి యున్నారు వీరికందఱకును సమితిపక్షమున, నా పక్షమున పునఃపునః అభివందనముల నర్పించుచున్నాను.

గ్రంథ నియమములు

వర్ణమాలలో కనబఱిచిన విధముగా ఈనిఘంటువునందు పదములు అకారాది క్షకారాంతముగా ఉన్నవి క్ష కారమును చిట్టచివర చేర్చుట తప్ప యీపద్ధతి యితర నిఘంటువులలోవలెనే; మార్పు లేదు ఐతే ఇందొక విశేషము _ కకారాది క్షకారాంతముగా అంతిమాక్షరక్రమముగూడ నున్నది ఈ పద్ధతి ఏవిధమైన పదము కావలసి వచ్చినప్పుడు దానిని కనుగొనుటకు చాల సులభము. ఇది కవులకు, రచయితలకు మిక్కిలి ఉపయోగకరముగానుండును.

ఇందు అకారాదిగా మొదట ఒక అక్షరముగల పదములు, అవతల రెండక్షరములుగల పదములు, తరువాత మూడక్షరములుగల పదములు ఈ విధమైన క్రమము ఏర్పఱుపబడినది

ప్రతి పదము మొదట నాగరలిపిలోను, తర్వాత (అదే పదము) తెలుగు లిపిలోను వ్రాయబడియున్నది ఆ తరువాత అంతము, పిమ్మట లింగము, ఆవల సులభముగా అర్థముచేసికొనుటకు వీలగు శైలిలో సంస్కృతమునందు అర్థములు వ్రాసి ఆటుతరువాత తెలుగుభాషలో అర్థములు వ్రాయబడియున్నవి ఆంధ్రములో ఎక్కువ వాడుకయందుండెడి సంస్కృతపదము లున్నచోట తెలుగు నిఘంటువులలోని పర్యాయపదములును చేర్పబడియున్నవి. ('బ్రహ్మ' పదమునకు అర్థములు వ్రాయునపుడు బమ్మ, అంచరవుతు అను మొదలగు పదములు, 'విష్ణు' పదమునకు అర్థములు వ్రాయునపుడు వెన్నుడు, తెలిదీవిమన్నీడు అను మొదలగు

పదములు, 'శివ' పదమునకు అర్థములు వ్రాయునపుడు అంగములవేలుపు అగ్గికంటి అను మొదలగు పదములు ప్రాయః అకారాదిక్రమమున వ్రాయబడి యున్నవి.) ఈపద్ధతి మాతృభాషాభివృద్ధికి మిక్కిలి తోడ్పడును పైని దెలిపిన క్రమమునే యనుసరించి సిద్ధాంతకౌముదిలోగల ధాతువులకు అర్థములు వ్రాయబడి యున్నవి.

అక, అకమ్, అకి, అక్కా, అజ్కా యనునివి 'క' అంతిమాక్షరముగ గల రెండక్షరముల పదములు కనుక 'క2' అని యున్నది. ఇట్లే క3, క4 ఇత్యాదులు గ్రహింపవలెను. అకారముమీద వచ్చెడి కకారాంతపదము లన్నియును ఐపోయిన వెనుక ఖ ప్రారంభమైనది. అగ్నిముఖః, అధశ్శాఖః అని యిట్లు ఇందు పదము లుండును. ఖకారాంతపదము లన్నియు ఐపోయిన వెనుక గ ప్రారంభమైనది. అగ, అగః, అగద్ అని యిట్లు ఇందు పదము లుండును. ఇట్లే 'క్ష' వఱకు ఈ ప్రకరణము లుండును. అక్ష, అక్షి, అక్షీ అక్షూ అని యిట్లు రెండక్షరములుగల పదములు, తరువాత మూడక్షరములుగల పదములు ఇట్లు నియమమేర్పడి 'అక్షవృక్షః' అను పదముతో అకారము పూర్ణమైనది. తరువాత "ఆ" ప్రారంభమైనది. ఇదియు క2, క3 క4 అను నిట్టి క్రమములోనే పైని అకారములో గనబఱచిన అన్ని ప్రకరణములు నడిచి చివర 'అవృత్తచక్షుః' అనే పదముతో పూర్ణమైనది. తరువాత "ఇ" ప్రారంభమైనది. ఇట్లు అకారాది క్షకారాంతముగా ఆద్యక్షరనియమము, కకారాది క్షకారాంతముగా అంతిమాక్షర నియమము గలిగి యున్నది. చివర క్షకారాది క్షకారాంతముగా పదములుండి 'క్షేమలక్షః' అను పదముతో గ్రంథము సమాప్తమైనది. తరువాత పరిశిష్టప్రకరణము ఉన్నది చూడుడు. ద్వితీయ పరిశిష్టము ఒక నెలలో తయారుచేసి ఏతద్గ్రంథాభిమానుల కుచితముగా అందింప దలంపు గలదు. భాష అనంతము గావున ద్వితీయపరిశిష్టము తయారుచేసినను ఇంకను కొన్ని పదములు మిగిలియే ఉండును. కావుననే చెప్పిరి పెద్దలు—"అహంచ భాష్యకారశ్చ" అని.

అదియుగాక కొన్ని కొన్ని పదములు ఇందు లేకున్నను అవి చాలవఱకు ఊహింపదగినవిగాను, సృష్టింపదగినవిగాను ఉండును. ఎట్లన, 'క' ప్రత్యయముల జేర్చియు, పాదపూరణార్థము చేర్చియేయున్న పదములను తీసివేసియు, ఉపసర్గములజేర్చియు, లింగములనుమార్చి మాఱురూపముల జూపియు, ఆయా పర్యాయపదములజేర్చి క్రొత్తపదముల సృష్టించియు నిట్లుచేసినచో లక్షల పదములు తయారు కాగలవు. ఈ పద్ధతి యించుక ధనంజయాది నిఘంటువులలో చూపబడియున్నది. చూడవచ్చును. ఉదాహరణార్థము వేత్ర కొన్నిపదములు ఇట ప్రకటింపబడుచున్నవి—

సూచన. అక్షరముక్రింద వచ్చునట్టి ఞ కారము జకారములలో చేర్చబడినది

విష్ణువునకు 'మాధవః' అని అమరము నఁగొనిన పదమున్నదనుకొనుడు. 'మా' అనగా లక్ష్మి 'ధవః' అనగా భర్త. లక్ష్మిపర్యాయపదములు, భర్తృ పర్యాయపదములు చేర్చి 'లక్ష్మీపతిః' అని, 'లక్ష్మీనాథః' అని 'లక్ష్మీప్రియః' అని పదములను నిరాఘాటముగా సృష్టించుకొనవచ్చును ఇట్లే శ్రీధవః, శ్రీపతిః, శ్రీప్రియః అని చేర్చుకొనవచ్చును. ఇట్లే అమరమున గల 'పుండరీ కాక్షః' పదవిషయమును గ్రహింపదగినది. 'పుణ్డరీక + అక్షః' అనగా పద్మము వంటి కన్నులు గలవాడు అను అర్థమున "పద్మాక్ష, కమలాక్ష, కంజాక్ష, పద్మ నేత్ర, కమలనేత్ర, కంజనేత్ర, పద్మనయన, కమలనయన, కంజనయన" అని యిట్లు పదములను నిర్భయముగా సృష్టించుకొనవచ్చును ఈ విధమున పదము లను కల్పించుకొనియే శబ్దకల్పద్రుమము, శబ్దార్థచింతామణి, తారానాథవాచ స్పత్యము చాల పెద్ద నిఘంటువులైపోయినవి.

జాతులనుబట్టియు, సంజ్ఞలనుబట్టియు, గుణములనుబట్టియు, క్రియలను బట్టియు సంస్కృతమున పదములు సృష్టింపబడిన విధముననే తెలుగునను సృష్టించుకొనవచ్చును. ఉభయభాషలలో సమర్థులైనవారు పైని సంస్కృత నిఘంటువులను పరిశీలించి వానియందలి పదసృష్టినిబట్టి తెలుగులోను సముచిత పదసృష్టిని గావించినచో తెలుగువారికి మహోపకారమొనర్చిన వారయ్యెదరు.

గ్రంథమును చూడవలసిన పద్ధతి

అకారాద్యక్షరానుక్రమము గల అన్ని నిఘంటువులనువలెనే ఈనిఘంటు వునుగూడ చూడవలెను. ఇందు విశేషమేమన, అంతిమాక్షర క్రమమును సైతము గమనింపవలెను. వర్ణమాలలో కనబడిచిన క్రమము ననుసరించి కావల సిన అక్షరమునకు వెనుకనుండు అన్ని అక్షరములను త్రోసివేయవలెను ఆపిదప చూడదలచిన పదము-చివర వినబడునట్టి యక్షరమునకు వెనుకనుండు అక్షరము లనుగూడ త్రోసివేయవలెను. అపుడు మనకు కావలసిన పదము చిక్కును.

'రామః' అను పదమును చూడవలసి వచ్చినచో 'రా' కు వెనుకనుండునది యకారము గావున 'య' వఱకు గల అన్ని పుటలను త్రిప్పివేయవలెను. అపుడు 'ర' కారము వచ్చును ఆ తరువాత 'మ' కారమునకు వెనుకనుండునది భకారము కావున 'భ' వఱకుగల అన్ని పుటలను త్రోసివేయవలెను. అంతట 'మ' వచ్చును. అపుడు మకారములలో 'రామః, అను పదము కనబడును. ఇట్లే 3, 4, 5, 6, 7, 8 అక్షరములుగల పదములును, అధికసంఖ్యగల పదములును గలవు 'కృష్ణః' అను పదమున్నదనుకొనుడు. ఇది రెండక్షరములు గల పదము గావున దీనిని క మొదట, ణ చివర ఉండునట్టి రెండక్షరములుగల ప్రకరణములో చూడ వలెను. 'రామచన్ద్రః' అనునది నాలుగక్షరములుగల పదము గావున ర మొదట ర చివర ఉండునట్టి నాలుగక్షరములుగల ప్రకరణములో చూడవలెను, 'శుభమ్'

అనునది రెండక్షరములుగల పదము గావున శ మొదట, భ చివర ఉండునట్టి రెండక్షరములుగల ప్రకరణములో చూడవలెను.

మఱియు నీగ్రంథమున పదము-చివర వినబడునట్టి క్, త్, ఇత్యాదులను గాని 'మ్' అని వినబడునట్టి బిందువును (సున్నాను) గాని, విసర్గను (ః) గాని దీర్ఘము, గుడి గుడి, దీర్ఘము, కొమ్ము, ఋత్వము, ఏత్వము, ఐత్వము, ఓత్వము ఔత్వము మొదలైన వానినిగాని గ్రహింపరాదు అక్షరమును మాత్రమే గ్రహింపవలెను సంయుక్తాక్షరమైనచో చివరవినబడు అక్షరమునే తీసికొనవలెను 'కృష్ణః' అను పదమున ణ కారమునుమాత్రమే తీసికొనవలెనని అర్థము ఈ పద్ధతి అమరమునందు నానార్థవర్గమున ఇంచుక కనబడును విశ్వకోశము మేదినీకోశము నానార్థరత్నమాల ఈ నిఘంటువులలో విశదముగా కనబడును ఈ పద్ధతిచేత ఎన్ని అక్షరములుగల పదము కావలెనని న అన్ని అక్షరములుగల పదము, ఏ విధమైన పదము కావలెనని న ఆ విధమైన పదము పదసమూహములో వెదకవలసిన శ్రమ లేకుండ ఒక్కచోటనే చూచుటకు వీలుపడును అదియు గాక అందమైన గద్యపద్యాత్మక కవిత్వమును అల్లుటకును ఈ పద్ధతి చాల ఉపకరింపగలదు ఇట్టి నిఘంటువులను చూచెడి అభ్యాసములేనివారు ఒక్క పర్యాయము తెలిసినవారి నడిగి తెలిసికొనుట చాల మంచిది

క - ప్రత్యయము

కుటుమ్బీ కుటుమ్బికః; గోపాలః, గోపాలకః; బాలః, బాలకః; మూలీ మూలికః; యువా, యువకః ఇట్టి చోట్ల 'క' ఉన్నను, లేకపోయినను ఒకటే అర్థములో భేదములేదు కావున ఈనిఘంటువులో 'బాలః' 'బాలకః' అను మొదలగు పదములకు అర్థమును చూడవలసి వచ్చినచో రెండిటిలో ఏదేని ఒక పదమును చూచి అర్థములు గ్రహింపవలెను "సంజ్ఞాయాం కన్" అని సంజ్ఞ యందు అల్పార్థకమైకాని, ఇవార్థకమైకాని, హ్రస్వార్థకమైకాని ఏదేని విశేషార్థము గలదియై యున్నచో అప్పుడు 'క' ప్రత్యయము అంతమందుగల పదము అవశ్యము చూపబడియే ఉన్నది విశేషార్థము లేకయే ప్రతిపదమునకును 'యువకః 'ప్రపంచకః' అని యిట్లు 'క' ప్రత్యయము చేర్చుచు పోయినచో లక్షల పదము లగునుగదా?

ఉపసర్గలు

ప్ర, పరా, అప, సం, అను, అవ, నిస్ నిర్, దుస్, దుర్ వి ఆఙ్, ని అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప-వీనికి నిపాతములని పేరు ఇవి ధాతువులతో జేరి ఉపసర్గలనబడును. వీనిని (కొన్నిటిని) ధాతువులతో చేర్చినచో వేర్వేఱు అర్థములు వచ్చును ఒకొకప్పుడు ఏ విశేషార్థమును రాదు ఒకొకప్పుడు ఉన్న అర్థమునే విశేషించి బోధించును.

" ఉపసర్గేణ ధాత్వర్థో బలాదన్యత్ర నీయతే
ప్రహారాహారసంహార విహారపరిహారవత్
ధాత్వర్థం బాధతే కశ్చిత్ కశ్చిత్తమనువర్తతే
తమేవ విశినష్ట్యన్య ఉపసర్గగతిస్త్రిధా "

ఒకొక ఉపసర్గ ధాత్వర్థమును బాధించును. ఉదా: ఆదత్తే — తీసికొనుచున్నాడు. (ఇచట దత్తే అనగా ఇచ్చుచున్నాడు అని అర్థము. దీనికి 'ఆ' అనెడి ఉపసర్గ చేరగా తీసికొనుచున్నాడు అనెడి అర్థము వచ్చినది) ఒకొక ఉపసర్గ చేరి ఆ అర్థమును అనుసరించును. ఉదా ప్రసూతే — ప్రసవించుచున్నది. (ఇచట సూతే అనగా కనుచున్నది అని అర్థము దీనికి 'ప్ర' అనెడి ఉపసర్గ చే అదే అర్థమును ప్రకటించునదాయెను) ఒకొక ఉపసర్గ చేరి అదే అర్థమును విశేషించి చెప్పును. ఉదా. ప్రణమతి — ప్రణమిల్లుచున్నాడు. (ఇచట నమతి అనగా నమస్కరించుచున్నాడు అని అర్థము. దీనికి 'ప్ర' అనెడి ఉపసర్గ చేరగా లెస్సగా నమస్కరించుచున్నాడు అనెడి అర్థము వచ్చినది.)

ఒకొకప్పుడు పాదపూరణార్థము కవిత్వమునందివి ఆవశ్యకములగును. అర్థములో మాత్రము భేద మేర్పడదు. అర్థభేదము చూపవలసి యున్నప్పుడు ఇవి ఆవశ్యము ఉండవలసినదే అమరాది నిఘంటువులలో ఉపసర్గయుక్తముగా ప్రయోగింపబడిన పదములన్నియు నీ నిఘంటువునను గలవు చూడవచ్చును.

ప్రతిపదమునకు ఉపసర్గలు జోడించుచు పోయినచో అపుడును లక్షల పదము లగును కావున ఉపసర్గ సహితముగా పదముల గల్పించుటకంటె ప్రతి ఉపసర్గకు విడివిడిగా అర్థములు వ్రాయబడియున్నవి గావున ఆయాచోట ఆయా ఉపసర్గార్థములను సందర్భానుసారముగా గ్రహింపవలసినది ఉపసర్గల మహిమను జూడుడు! ఒకే భూ ధాతువుతో ఉపసర్గలు జోడించుటచేత ఏయే అర్థములు వచ్చుచున్నవో ఇచట ప్రదర్శింపబడుచున్నవి—

'భూ' ధాతువునకు 'ఉండుట' అని ఒక అర్థమున్నదనుకొనుడు. దీనిలో 'ప్ర' జోడించినచో 'ప్రభవతి'యగును. అపుడు దీనియర్థము ఉద్భవించుచున్నాడు అనియగును. ఇట్లే, అధిభవతి — అధిపతియగుచున్నాడు. అనుభవతి — అనుభవించుచున్నాడు. ఉద్భవతి — పుట్టు (కలుగు) చున్నది. పరాభవతి — పరాభవించుట. పరిభవతి — అంతటను ఉండుట. విభవతి — వైభవముగలవాడగుట. సంభవతి — సంభవించుట (ఏర్పడుట). ఇత్యాదులు గ్రహింపదగినవి. ఇట్లే హరించుటయను అర్థముగల ఒకే 'హృఞ్' ధాతువుతో ఉపసర్గలు జోడించుటచేత వచ్చెడి యర్థములు గమనింపుడు ప్రహార — కొట్టుట. ఆహార — భుజించుట సంహార — సంహరించుట విహార — విహరించుట

పరిహార — తొలగించుట ఇత్యాదులు. ఇట్లే ఆయా ధాతువులతో ఆయా ఉపసర్గలు చేర్చినచో (సందర్భానుసారముగా) ఆయా అర్థములు వచ్చును

అభేదముగల యక్షరములు

"రలయోర్డలయోస్తద్వజ్జయయోర్వబయోరపి
శస(ష)యోర్ణనయోశ్చాన్తే సవిసర్గావిసర్గయోః
సబిన్దుకాబిన్దుకయోః స్యాదభేదేన కల్పనమ్"

జకారయకారములకు, రకారలకారములకు, డకార లకారములకు, వకార బకారములకు, శకార సకారములకు, పదాంతమున ణకార నకారములకు, విసర్గ ఉన్నదానికిని, లేనిదానికిని, అనుస్వారమున్న దానికిని, లేనిదానికిని అభేదము గలదు (ఒకొకప్పుడు ఒకొకచోట). ఉదా యవనికా, జవనికా; ఇలా, ఇడా; శణ్డః, షణ్డః; సంవరణం, సంవలనమ్; నిఃశ్రేణిః, నిశ్రేణిః; వరః, బరః, ఇత్యాదులు. కావున ఈ జంట అక్షరములలో ఏదేని ఒక అక్షరముగల పదమును దీసికొని అర్థమును గ్రహింపవలెను.

స్పష్టతకొఱకు అక్కడక్కడ అర్థములలో ఏకవచనమునకు బదులు బహువచనము ఉపయోగింపబడినది ఉదా, 'గోదుమ'కు 'గోదుమలు' అని. చే జే లకు (చా ప జే త ఇత్యాదులకు) చాప జత అనియే ఉపయోగింపబడినవి.

ఇది మిక్కిలి చిన్నటైపు అగుటచేతను, కరెక్షన్ ఒక్కడనే చేయవలసి వచ్చుటచేతను అక్కడక్కడ, సమాకృతిగల అక్షరములలో — స-న, ప-వ, ఖి-భి, థ-ధ, ఙ-ఞ ఈ యక్షరములలో — పొరపాట్లు వచ్చినవి 'ఙ్క' ఈ యక్షరము పలుచోట్ల సరిగా అచ్చుపడలేదు.

తెలుగులో అర్థములయందు తఱచుగా లకారములకు బదులుగా ళకారములు (కళ, మంగళము అని) ఉపయోగింపబడినవి. తెలుగులో ఉపయోగించెడి ళకారములకు సంస్కృతమునందు మాత్రము సర్వత్ర 'కలా, మఙ్గలమ్' అని లకారములు ఉపయోగింపబడినవి, చూ అన్నచోట్ల అట్టి పదములకు ఏ అంతములు, లింగములుగలవో అవే ఈపదములకును వర్తించును. (చూ) ఈ గుర్తు ఉన్నచోట ఆపదమున గల అర్థములలో సందర్భానుసారముగా ఏయర్థము సముచితమో అది గ్రహింప దగును.

"-" ఇట్లు గుర్తులుంచి చూ అనినచో ఆపదమునకు ఎన్ని అర్థములు గలవో అన్ని అర్థములు ఈ పదమునకును వర్తించును అర్థముల జూచునపుడు (ఒకానొకచోట పొరపాటుచే పదములు క్రమము తప్పియుండుటయు కద్దుగావున) పూర్వాపర పదములనుగూడ పరిశీలించుట మంచిది.

ప్రెస్సులలో చ్చులనుండి అక్షరములు జారిపోవుట, తగ్గుట, కొన్ని అసలే లేకుండుట ఇత్యాది లోపము లేర్పడినవి. ఇట్టివి శుద్ధిపత్రములో చూపబడి యున్నవి. నిఘంటువులలో అక్కడక్కడ పుంలింగ శబ్దములు, నపుంసక లింగశబ్దములు సాంకర్యము నొందియుండుట కన్పట్టుచున్నది ఒక్కొక్క శబ్దమునకు పెక్కు అర్థములు నిఘంటువులలో కనబడుచుండును అపుడు ఏయే సందర్భమున ఏయే ర్థము సముచితముగా ఉండునో అదియే గ్రహింపదగి యుండును వివిధ శాస్త్రములలోని పదములు ఇందు విశదముగ కనబడును.

క్ష కా ర వి ష య ము

అన్ని నిఘంటువులయందును క్షకారము కకారముచివర చేర్పబడి యున్నది. ఐనను "షాన్తాః స్యుర్యద్యపిక్షాన్తా వర్ణానామనురోధతః, పృథక్క్రమేణ కథ్యన్తే తథాఽప్యేతే సమన్వయాత్." అనియును "తేషాం మతే తన్త్రోక్త-ఏకపఞ్చాశద్వర్ణానుపపత్తిః, తన్త్రశాస్త్రే తస్య మేరుత్వేన గణనానుపపత్తిశ్చ భవతి; అతః క్షకారః పృథక్ గృహ్యతే." అని హేతువును జూపి విశ్వనిఘంటువునందు క్షకారాంత శబ్దములను షాంతములనుండి వేఱుచేసి సైతము (కొన్నిచోట్ల) చూపియున్నారు. మఱియు 'మేరువాచకః క్షకారః' 'మాతృకాన్తః క్షకారః' 'వర్ణాన్తః క్షకారః' అనియును, 'అకారాదిక్షకారాన్తా వర్ణమాలా ప్రకీర్తితా.' అనియును తంత్రశాస్త్రమునందు క్షవర్ణము వర్ణమాలలో కట్టకడపటిదిగా చెప్పబడి యున్నది. అక్షమాలోపనిషత్తునందును క్షవర్ణము అంతిమాక్షరముగా పరిగణింపబడియున్నది. 'హం క్షం" అని యోగ శాస్త్రమునందును ఇయ్యది (షట్ చక్రముల యక్షరములలో) చిట్టచివరనే నిరూపింపబడియున్నది. ఏకాక్షర కోశమునందును కట్టకడపట 'క్ష' శబ్దము ప్రయోగింపబడియున్నది. ఇత్యాది కారణములచే గ్రంథకర్త క్షకారమును చిట్టచివర చేర్చెను కావున క్షకారమును శకారముతరువాత చూడవలెను.

ఈ నిఘంటువునందు, దేశక్షేమమునకై తను మనోధనాదులను త్యాగము చేసిన దేశనాయకులయు, మహాత్ములయు నామధేయములు కొన్ని శ్రీకార యుక్తములుగా కాదులలో చేర్చియున్నాము ఇవి ఆయా అంతిమాక్షరముల క్రమము ననుసరించి చూడదగును.

చూడవలసిన పదములను ఆయా ప్రకరణములలో అంతిమాక్షరమును దృష్టిలో నుంచుకొనియే చూడవలెను ఆది-మధ్య-అక్షరములను గమనింపరాదు. ప్రతి పుటలోను పైభాగమున పుటసంఖ్యయు ~~[illegible]~~ మొదటి పదము, చివరిపదము చూపబడెను. ఈ పదముల గమనించి కావలసిన పదముల జూచుట కీ పద్ధతి సుగమముగా నుండును.

అన్ని నిఘంటువులలోగల పదములు ఇందున్నవా? లేవా? యని [illegible] జాగరూకతతో వాత పతిన్ని పరిశీలించితిమి ఇందు లేని కొన్ని

పదములను చేర్చి యుంటిమి. ఐనను వ్రాతప్రతిని, అని చిత్తుప్రతులను ఎత్తి వ్రాయుటలోనో, చిత్తుప్రతి కాగితము నిండినపుడు P T O. అని కాగితము వెనుకభాగమున వ్రాసియున్న పదములను చెప్పుటలోనో, అవి వ్రాయుటలోనో కంపోజు చేయుటలోనో ఎక్కడనైనను కొన్ని పదములు జారిపోవుటయు సంభవించి యుండవచ్చును. ఈ నిఘంటువులో లేని ప్రామాణికములైన పదములనుగాని, అర్థములనుగాని తెలియజేయ వలసినదని పండితులను, విద్యార్థులనను ప్రార్థించుచున్నాము

ఈ నిఘంటువులో ఆయా పదములకడ సందర్భానుసారముగా అచ్చ తెలుగు పదములను అచ్చటచ్చట చేర్చియుంటిమి వీనిలో ఎచ్చటనైనను (గ్రామ్యపదములవంటివి) లోపములు ఉండవచ్చును వీనినిగాని, లేదా, ఏవిధమైన దోషములనుగాని, లోపములనుగాని దయతో వాసవీసమితి పేర మాకు తెలియజేసినయెడల పునర్ముద్రణమున వానిని అవశ్యము సవరణ చేసికొనెదమని సవినయముగ విన్నవించుకొనుచున్నాము

ఈ నిఘంటువును తయారు చేయుటకు ఇప్పటికి రమారమి ముప్పది యొక్క వేయి రూప్యములు వెచ్చింపబడినవి కొన్ని బైండ్లు తయారైనవి. మొత్తము (2000 ప్రతులు) బైండ్లు తయారుచేయుటకును తదితరములైన అవసరములకును ఇంకను ఐదు వేలు పట్టును ఐనను సహృదయులు సుహృదయులు శ్రీవాసవీసమితివారు నిస్స్వార్థమయిన ప్రచారార్థము ప్రతి1కి 15 రూప్యములు మాత్రమే మూల్యమును నిర్ణయించిరి. ఈ సదవకాశమును జారవిడుచుకొనక, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పండితులు — విద్యాభిమానులెల్లరు — ఈ వాఙ్మయి దేవిని ఆదరించి విద్యావ్యాప్తికి తోడ్పడెదరుగాక.

యదత్ర సౌష్ఠవం కిఞ్చిద్వేఙ్కటార్యస్య నో మమ
యదత్రాసౌష్ఠవం కిఞ్చిత్ తన్మమైవార్యకస్య న

"సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః"
ఇత్యేతద్భగవద్వాక్యం కే న జానన్తి పణ్డితాః

"పరగుణపరమాణూన్ పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసన్తః సన్తి సన్తః కియన్తః,"
దృష్టం కిమపి లోకేఽస్మిన్ న నిర్దోషం న నిర్గుణమ్
ఆవృణుధ్వమతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః

"ప్రణో దేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ
ధీనామవిత్ర్యవతు"

శుద్ధచైతన్యస్వామి

ఓమ్

వాణీం భజత గైర్వాణీమ్

సంస్కృతము సకలభాషలకు మాతృభాష

శిక్షతి ధర్మం రక్షతి శీలం, పరిహరతి మానసం తాపమ్
విభజతి సత్యాసత్యే సత్యం సారస్వతీ సేవా

సంస్కృతంబు జనని సకల భాషలకును" అని బహుభాషావేత్తలైన పండితులు సంస్కృతమును సకల భాషలలో మాతృభాషనుగా నిర్ధారణ చేసియున్నారు వాఙ్మయమున 'అనాదులు — ప్రాజదువులు' అనబడిన వేదములు, మఱియు పురాణేతిహాసాదులు సంస్కృతభాషయందే ఉన్నవి. వ్యవహారమునందును పుట్టినది మొదలుకొని గిట్టువఱకు (ఆ తరువాతగూడ) జాతకర్మాది [1]సంస్కారములు మొత్తము సంస్కృతమునందే నడుపుకొనుచున్నాము. ఇట్లుండ ఈ భాషను వ్యవహారదూరమనుట సత్యదూరమే యగును గదా. హైందవేతరులు సైతము పెక్కు పదములు సంస్కృతపదములే వాడుకొనుచును ఇయ్యది గుర్తింపకున్నారు మనలోను చాలమంది గుర్తించుటలేదు. [2]తల్లిపోలిక బిడ్డలయందుండునట్లు మాతృభాషయైన సంస్కృతభాషయొక్క పోలిక ఇతర భాషలయందున్నట్టి విషయము ఇట నిరూపింపబడుచున్నది—

1 హైందవేతరులు తమతమ భాషలలో నడుపుకొనెడి సంస్కారములు సంస్కృతభాషలోనున్న హైందవ సంస్కారములకు అనువాదరూపములని విజ్ఞుల నిర్ణయము.

2 క్వచిత్తు బిడ్డలయందు తల్లిపోలిక కనబడకుండుటయు గలదు అట్లే హైందవేతరభాషలలో ఒకానొకచోట సంస్కృతముపోలిక లేకుండుటయు కద్దు తల్లిపోలిక క్వచిత్తు లేకున్నను బిడ్డ బిడ్డకాకపోవునా ?

శ్రీ పూర్ణా పిక్చర్స్ ప్రొప్రైటరు
గ్రంధి మంగరాజుగారు
అప్పన సుబ్బారావు,
రామచంద్రరావు బ్రదర్స్

గుంటూరు

శ్రీ మాజేటి పున్నయ్యగారు
రేకపల్లి భాస్కరరావుగారు
ఉప్పుటూరి వెంకటపున్నయ్యగారు
మద్ది సుదర్శనంగారు
తూనుగుంట్ల వెంకటకృష్ణయ్య,
వెంకటరావుగార్లు
గుడివాడ జగన్నాధం సన్స్‌వారు

విజయనగరము

శ్రీ పువ్వాడ సూర్యప్రకాశరావుగారు
పువ్వాడ భాస్కరరావుగారు

అనకాపల్లి

శ్రీ ఉప్పల పెదవెంకటరమణయ్య

విజయవాడ

శ్రీ కూనల పూర్ణచంద్రరావుగారు
కొల్లిపర శ్రీరాములుగారు
చుండూరి వెంకటరెడ్డిగారు

తెనాలి

శ్రీ బూరగడ్డ సత్యనారాయణమూర్తి

పాలకొల్లు

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు

బెంగుళూరు

శ్రీ బి ఆర్ లక్ష్మయ్యశెట్టిగారు

మద్రాసు

శ్రీ వి వేణుగోపాల్‌గారు

పెనుగొండ

శ్రీ కోట్ల వెంకటరామయ్యగారు

ఆకివీడు

శ్రీ పులివర్తి వెంకటసుబ్బారావు అండ్
వెంకట అంజనాగ రామకృష్ణ
నందరావుగార్లు

వరంగల్

శ్రీ భక్తమండలి తరఫున బ్రహ్మచారి
శ్రీ విశ్వనాథంగారు

తిమ్మనచర్ల (గుంటకల్)

శ్రీయుత వంకదారు సుబ్బరత్నమ్మ-
రామకృష్ణయ్యగార్లు

చీరాల

శ్రీ యెలిశెట్టి రంగనాయకులుగారి
భార్య ఆదిలక్ష్మమ్మగారు

సభ్యులు

(116, 100 విరాళము లిచ్చినవారు)

మచిలీపట్టణము

శ్రీ చిట్టూరి రామారావుగారు
తాడేపల్లి హయగ్రీవరావుగారు
అద్దేపల్లి వెంకటరామయ్యగారు
పులివర్తి విశ్వనాథంగారు
పాలపర్తి లక్ష్మీకాంతారావు,
వరదా వెంకటశేషావతారంగార్లు
మాజేటి వెంకట నాగభూషణరా
పాహుకారుగారు
గొల్లి లక్ష్మీనారాయణగారు
దారా వెంకటేశ్వరరావుగారు
కంతేటి వెంకట శేషావతారంగా
పల్లపోతు సత్యప్రసూనాంబగారు
తిమ్మన సోమయ్యగారు
కూరాళ్ల పుల్లయ్యగారు
మామిడి హరిహరార్యులుగారు

-समासमध्ये अजागमे సమాసమధ్యమున అచ్చులు వచ్చినప్పుడు

एव तत्तत्सन्दर्भानुसारं ग्राह्यम्

ఇట్లు ఆయా సందార్భానుసారముగా గ్రహింప వలసినది

మొ మొదలైనది (౨)

చూ చూడుఁడు

(చూ) ఏదేనొక వివక్షితాంశమును మాత్రము చూడుఁడు

— शुद्धिपत्रे तु इद निराकरणीयार्थकम्

—ఈగుర్తు తప్పొప్పుల పట్టికలో మాత్రము 'తీషివేయుము' అనెడి అర్థమునందు ఉపయోగింపఁబడినది

'याच्ञा' 'प्रज्ञ' इत्यादिसयुक्ताक्षरेषु अधः स्थितो ञकार· 'च' 'ज' वर्णेषु निवेशितः

( ) [ ] రూపాంతరమని కాని అర్థాంతరమనికాని, వివరణమనికాని గ్రహింపవలెను

[క్రిందిపంక్తిలో మిగిలిన భాగము

? सन्दिग्धपद दे సంశయాస్పదమైన పదములుగాని అర్థములుగాని

సం ప్ర సంకీర్ణ ప్రకరణము (ఇన్ని అక్షరములు గల పదములు అనెడి సంఖ్యానియమము లేని ప్రకరణము)

अम् అమ్ 2 अर्क అర్కః

पुटसख्यायाः उभयतः स्थिते पदे तत्तत् पुटे स्थितेषु पदेषु आद्य पद अन्त्यं पदम्

రామచన్ద్రః అని పైన ఉండి క్రింద —భద్రః అని ఉన్నచో ఈగిటుఉన్నచోట పైని అక్షరములనే క్రిందను ఉన్నట్లు గ్రహింపవలెను అనగా రామభద్రః అని పఠింపవలెను ఇట్లే సర్వత్ర ఊహింపవలసినది

अक्षमाला   అకారాది క్షకారాంత వర్ణమాల

अ	అ	ख	ఖ	ध	ధ
आ	ఆ	ग	గ	न	న
इ	ఇ	घ	ఘ	प	ప
ई	ఈ	ङ	ఙ	फ	ఫ
उ	ఉ	च	చ	ब	బ
ऊ	ఊ	छ	ఛ		భ
ऋ	ఋ	ज	జ	म	మ
ॠ	ౠ	झ	ఝ	य	య
ऌ	ఌ	*ञ	ఞ	र	ర
ॡ	ౡ			ल	ల
ए	ఏ	ठ	ఠ	व	వ
ऐ	ఐ	ड	డ	श	శ
ओ	ఓ	ढ	ఢ	ष	ష
औ	ఔ	ण	ణ	स	స
अं	అం	त	త	ह	హ
अः	అః	थ	థ	ळ	ళ
क	క	द	ద	क्ष	క్ష

*'याच्ञा' 'मज्ञा' इत्यादिसयुक्ताक्षरेषु अवस्थितः ञकारः च-ज-वर्णेषु निवेशितः



शब्दार्थकल्पतरुः

శబ్దార్థకల్పతరువు

अ ♦ అః, अ० पु० विष्णौ విష్ణువు चतुर्मुखे బ్రహ్మ शङ्करे శంకరుఁడు, कूर्मे తాఁబేలు, बृहस्पतौ బృహస్పతి. దేవగురువు. प्रथममात्रायाम् ఓంకారములోని మొదటి మాత్ర. विश्वाख्याजीवे విశ్వుఁడనఁబడు స్థూల దేహాభిమానియగు జీవుఁడు. वैश्वानरे వైశ్వానరుఁడు. విరాట్టు. भगवद्विभूतिविशेषे ఒక భగవద్విభూతి

अ అ. अव्य० करुणायाम् కరుణ. सम्बोधने పిలుచుట. सम्मतौ అంగీకరించుట. साहित्ये సాహిత్యము. स्वल्पार्थे కొంచెము. निषेधे నిషేధము. త్రోసిపుచ్చుట. अधिक्षेपे దూఱుట. शीघ्रतायाम् త్వరపడుట.

अ అ. अव्य० अभावे లేదనుట కాదనుట. सादृश्ये పోలిక. अन्यत्वे వేఱనుట. अल्पतायाम् కొంచెము. अप्राशस्त्ये అప్రశస్తము నింద్యము; विरोधे విరుద్ధము ("नलोपो नञः" इति लुप्तनकारस्य रूपमेतत् ఇచట అకారము నకారము లోపింపగావచ్చినట్టిది)

अट् అట్, अड् అడ్ अव्य० आश्चर्ये ఆశ్చర్యము

अप् అప్-आप అపః, पुं०सी०ब०रसतन्मात्रे రసతన్మాత్ర शब्दस्पर्शरूपरसात्मके जले శబ్ద స్పర్శరూపరస గుణములు గల-యుదకము

अम् అమ్. अव्य० मृत्युजयसर्वव्यापकबीजे మృత్యువు నోడించు నదియు సర్వవ్యాపకమును నగు నొక బీజాక్షరము. अल्पे స్వల్పము. शीघ्रतायाम् త్వర. नारायणबीजे విష్ణు బీజాక్షరము

अम् అమ్. अ०न० वक्रवाक्ये వంకర మాట. अतिदीर्घे మిక్కిలి పొడవు अञ्जलौ దోసిలి. नियोगे ఆజ్ఞాపించుట. सप्तस्वरान्तमाने సప్త స్వరముల అంతిమకాల పరిమాణము. परज्योतिषि పరబ్రహ్మము अनुस्वारे అనుస్వా

♦ अत्राकारः क्रमं हित्वा मङ्गलाचरणेच्छया आदावेव प्रयुक्तोऽभूत् మంగళాచరణము సేయు నిచ్ఛతో క్రమము ను వదలి ఇచట 'అః' అను నది మొదటనే ప్రయోగింపఁబడినది

రము. బిందువు. పదునైదవ స్వరము [बिन्दुमात्रानुनासिकवर्णोऽयम अत्राकार उच्चारणार्थः अय नकारमकारस्थानेऽपि भवति ఇది బిందుమాత్రమగు అనునాసిక వర్ణము ఇచటి అకారము ఉచ్చారణ సౌకర్యమునకై చేర్పఁబడినట్టిది ఇది(బిందువు)నకార మకారములకు మాఱుగాను వచ్చును]

अम् అమ్. अव्य० गजादिवश्यकरे समोहने बीजे గజాది జంతువుల వశపఱుచుకొను నొక సంమోహన బీజము (बिन्दुमत्तोऽयम्= ఈ యక్షరము బిందుమాత్రము)

अम् అమ్. अ० न० अङ्गणे ముంగిలి, रणे యుద్ధము, गौरवे గౌరవము, अन्त पुरे అంతఃపురము. हेतौ కారణము. भूषणे ఆభరణము. पादे పాదము. అడుగు.

अस् అస్. धा० (अस्यति) उपतापे రోగము

अ అః. अ०पु० शिखायाम् సిగ. सिद्धमन्त्रे సిద్ధమంత్రము మంత్రసిద్ధి గలవాఁడు. प्रग्रहे పగ్గము.सूर्यरथाश्वे సూర్యుని రథపు గుఱ్ఱము; चक्रे చక్రము. బండి కన్ను. कुक्कुटशिरसि కోడితల.चन्द्रबिम्बे చంద్రబింబము. चतुर्मुखे బ్రహ్మ. वासुदेवे నారాయణుఁడు महेश्वरे పరమేశ్వరుఁడు. विसर्गे విసర్గము. స్వరములలోఁ బదునాఱవది [अत्राकार उच्चारणार्थ अय रेफसकारस्थानेऽपिभवति ఇచటి అకారము ఉచ్చారణ సౌకర్యమునకై చేర్పఁబడినట్టిది ఇది (విసర్గము) రేఫ సకారములకు మాఱుగాను వచ్చును.]

अ అః अव्य० मृत्युनाशकरोऽबीजे మృత్యునాశకరము ను రౌద్రము నగు నొక బీజాక్షరము [अत्राकार उच्चारणार्थ ఇచటి అకారము ఉచ్చారణసౌకర్యమునకై చేర్పఁబడినది

क २ క 2

अक అక. धा० (अकति) कुटिलाया गतौ వంకరనడక.

अकम् అకమ్. अ० न० पापे పాపము. दु खे అవట, దుఃఖము

अकि అకి. धा०(अङ्कते) लक्षणे గుర్తువేయుట

अक्का అక్కా. आ० स्री० मातरि తల్లి

अङ्क అఙ్క. धा०(अङ्कयति-ते) पदे పదము; लक्षणे లక్షణము, గుఱుతు

अङ्क అఙ్కః. अ० पु० उत्सङ्गे తొడ, चिह्ने గుఱుతు; युद्धे యుద్ధము, गोपत्रे धार्यमाण-प्रकोष्ठभूषणे గొల్లపడుచు ధరించు ముంజేతి నగ. अन्तिके సమీపము, रूपकविशेषे దశ రూపకములలో నొకటి. स्थाने తావు. रूपके రూపకము. भुजान्तरे అక్కు, తొమ్ము. अशे భాగము; नाटकादिपरिच्छेदे నాటకాదులలోని విభాగము. అంకము; ऊरप्राग्भागे తొడ మొదలు. ఒడి. रेखायाम् గీఁత, అంకె. అంకియ. अपराधे దోషము. తప్పు. नव-सज्ञायाम् తొమ్మిది యను సంజ్ఞ. मन्त्रे మంత్రము स०न० चिह्ने గుఱుతు, शरीरे శరీరము

अङ्क అఙ్క. न्० पु० हरीतक्याकृतिमर्दले కరకకాయవలె నుండు మద్దెల.

अत्क అత్కః. अ० त्रि० पथिके బాటసారి.

अर्क అర్క. धा० (अर्कयति-ते) स्तवने స్తుతించుట, तपने తపించుట

अर्क అర్కః. अ० पु० स्फटिके-స్ఫటికము. सूर्ये సూర్యుఁడు. रविवारे భానువారము; अर्कपर्णे జిల్లేడు †. अग्नौ అగ్నిః द्वादशाङ्के పండ్రెండు అనుసంజ్ఞ; ताम्रे రాగి; इन्द्रे ఇంద్రుఁడు, ज्येष्ठे అన్న; शुभ्रे తెలుపు क्वाथविशेषे అరకు. కషాయము; श्रीहरौ శ్రీవిష్ణువు. हस्तर्क्षे హస్త నక్షత్రము. सर्व दर्शिनि సర్వద్రష్ట

अक्का అక్కా. आ॰सी॰ ज्येष्ठभगिन्याम् అక్క. అప్ప. తనకంటె పెద్దదియునుతోడఁ బుట్టినదియునగు మగువ

क ३ క 3

अंशक అంశకః,अ॰पु॰दायादे దాయాదుఁడు. अल्पार्थे కొద్దిది न॰ वासरे దినము

अंशुकम् అంశుకమ్. अ॰न॰वस्त्रे బట్ట, सूक्ष्मवस्त्रे సన్న వస్త్రము. उत्तरीये పైపంచె. स्त्रीकुचाच्छादनवाससि పైఁట. पट्टवस्त्रे పట్టుబట్ట. अधोवस्त्रे కట్టుబట్ట. त्वक्पत्रे లవంగపు పట్ట

अगौकाः అగౌకాః. स॰ पु॰ शरभे శరభమృగము. खगे పక్షి. सिंहे సింహము त्रि॰ पर्वतवासिनि కొండయందు నివసించునది

अग्निक అగ్నికః. अ॰पु॰क्षुद्राग्निमन्थे చిన్ననెల్లి†. रक्तफलनारिकेले ఎఱ్ఱకాయల కొబ్బరిచెట్టు †. इन्द्रगोपकीटे ఆరుద్రపురుగు

अङ्गिका అఙ్గికా. आ॰सी॰कञ्चुके చొక్కాయ అంగిక.

अज्जुका అజ్జుకా. आ॰सी॰ नाट्योक्तौ वेश्यायाम् నాట్యోక్తియందు వేశ్య.

अट्टिका అట్టికా. आ॰ सी॰ शाकादिबद्धमुष्टौ కూర మున్నగునవి పట్టుకొనిన పిడికిలి

अणक అణకః. अ॰ त्रि॰ कुत्सिते జాత్యాచారాదులచే నిందితుఁడు

अणुक. అణుకః. अ॰ त्रि॰ निपुणे నేర్పరి. अल्पे అల్పుఁడు; सूक्ष्मे సూక్ష్మము.

अण्डुक అణ్డుకః.अ॰पु॰टिट्टिभे లకుముకి పిట్ట

अतस्क అతస్కః. अ॰ त्रि॰ असयतेन्द्रिये ఇంద్రియనిగ్రహము లేనివాఁడు

अत्तिका అత్తికా. आ॰ सी॰ नाट्योक्तौ ज्येष्ठभगिन्याम् నాట్యోక్తియందక్క.मातरि తల్లి.

अत्यर्क. అత్యర్కః. अ॰ पु॰ राजार्के రాచజిల్లేడు † एकाष्ठीले ఏకపుష్పము †

अथकिम् అథకిమ్ अव्य॰ स्वीकारे స్వీకరించుట. ఔను. ఏరే. ఇఁక నేమియను

अदन्तक అదన్తకః. अ॰त्रि॰दन्तरहिते దంతములు లేనివాఁడు. भक्षयितरि భక్షించెడివాఁడు.

अधिकम् అధికమ్. अ॰ न॰ लाभे లాభము, अर्थालङ्कारभेदे అధికాలంకారము. भृशे అధనము, ఎక్కువ ఎచ్చు. పెచ్చు. హెచ్చు. ఎంతేనియున్. ఎక్కుడు చాలన్. తద్ద. తద్దయున్ పెద్దయున్. మిక్కిలి మిగులన్. వెల్లదనము त्रि॰ उत्कृष्टे ఎచ్చు, పెచ్చు. మించు మేటి. మేలు. వాసి –कृत्- కృత్. त॰ पु॰ अधिकारिणि అధికారి

अनीकम्, అనీకమ్. अ॰ न॰ सैन्ये సేన. रणे యుద్ధము

अनुकम् అనుకమ్. अव्य॰वितर्के సంశయము अ॰त्रि॰ कामुके కాముకుఁడు

अनूक అనూకః अ॰पु॰गतजन्मनि పోయిన జన్మము न॰कुले వంశము, शीले శీలము

अनेक అనేకః. अ॰त्रि॰एकभिन्ने ఒకటికానిది,. అనేకము. పెక్కు ब॰ बहुषु పెక్కురు. పెక్కండ్రు. పలువురు. వేనవేలు. వేపురు, అనేకులు न॰ व्यक्ते దృశ్యపదార్థము.

अन्तक అన్తకః. अ॰ पु॰ यमे యముఁడు, भरण्याम् భరణీ నక్షత్రము त्रि॰नाशकर्तरि నశింపఁజేయువాఁడు

अन्तिकम అన్తికమ్. अ॰त्रि॰देशत कालत समीपस्थे దేశముచేఁగాని కాలముచేఁగాని దగ్గఱనున్నది न सामीप्ये దగ్గఱ–का–కా, आ॰सी॰चुल्ल्याम् పొయ్యి. नाट्योक्तौ-ज्येष्ठभगिन्याम నాట్యోక్తియందు అక్క- सातलायाम् సంబరేను †

अन्दुक అన్దుకః. अ॰ पु॰ गजबन्धनशृङ्खलायाम् ఏనుఁగు సంకెల. पादकटके అందె निगडे గొలుసు

अन्धक అన్ధకః, అం పుం दैत्यविशेषे అంధకాసురుఁడు, हस्तकायाम् అస్తక యను నాయుధము, देशभेदे ఒక దేశము, मुनिभेदे ఒకముని, यादवप्रभेदेषु ఒక యాదవ జాతి

अन्धिका అన్ధికా, ఆం స్త్రీం सङ्गतौ కలయిక, खञ्जरीटसमखगविशेषे కాటుక పిట్టవంటి యొకపిట్ట द्यूतभेदे ఒకజూదము, निशायाम् రాత్రి ऋद्धयाम् బుద్ధి, వృద్ధి†, स्त्रीविशेषे ఒక స్త్రీ, नेत्ररोगविशेषे ఒక నేత్ర వ్యాధి, కంటి మసకలు.

अपाक అపాకః, అం పుం अजीर्णतायाम् జీర్ణము గాకుండుట త్రిం पाकाभावविशिष्टे పక్వము గానిది అజీర్ణముగలవాఁడు

अभिक అభికః, అం త్రిం कामुके కాముకుఁడు

अभीक అభీకః, అం త్రిం कामुके కాముకుఁడు, क्रूरे క్రూరుఁడు, भयवर्जिते భయములేని వాఁడు. పుం कवौ కవి, स्वामिनि ప్రభువు.

अभ्रकम् అభ్రకమ్, అం నం धातुभेदे అభ్రకము, గనులలో పుట్టెడి ఒక ధాతువు

अम्बकम् అమ్బకమ్, అం నం नेत्रे కన్ను, ताम्रे రాగి, बाणे అంబు, అమ్ము, బాణము, मण्डे మీఁగడ పుం जनके అప్ప, అబ్బ, తండ్రి.

अम्बिका అమ్బికా, ఆం స్త్రీం पार्वत्याम् అమ్మిక, పార్వతీదేవి धृतराष्ट्रजनन्याम् ధృతరాష్ట్రుని తల్లి, मातरि తల్లి, मातुल्याम् మేనత్త; जैनदेव्यन्तरे ఒక జైనదేవి, कटुकायम् కటుకరోహిణి †

अम्लक అమ్లకః అం పుం लकुचे గజనిమ్మ †

अम्लिका అమ్లికా, అం స్త్రీం तिन्त्रिण्याम् చింత†, आम्लोद्गारे పులిత్రేఁపు चाङ्गेरिकायाम पులిచింత †.

अरक అరకః, అం పుం शैवाले నీటి పాఁచి, पर्पटे 'పర్పటః' చూ

अरुष्क అరుష్కః, అం పుం भल्लातके జీడి†.

अरोक అరోకః, అం త్రిం निष्प्रभे కాంతిలేనిది छिद्ररहिते రంధ్రములేనిది

अर्चक అర్చకః, అం పుం पूजके పూజారి, పూజరి

अर्जक అర్జకః, అం పుం शेकुण्ठे తెల్లగగ్గెర† త్రిం उपार्जनकर्तरि సంపాదించువాఁడు

अर्जुका అర్జుకా, ఆం స్త్రీం अज्जुकायाम् 'అజ్జుకా' చూ

अर्थिक అర్థికః, అం పుం वैतालिके మేలుకొలుపువాఁడు

अर्भक అర్భకః అం పుం शिशौ శిశువు, मूर्खे మూర్ఖుఁడు, कृशे కృశుఁడు, सदृशे సమానుఁడు, अल्पे అల్పుఁడు.

अलङ्कृत् అలంకృత్, త ం నం भूषणे నగ.

अलक అలకః, అం పుం चूर्णकुन्तले కూఁకటులు, చుంచుకురులు, ముంగురులు

अलका అలకా, ఆం స్త్రీం कुबेरपट्टणे అలకాపురి, కుబేరపట్టణము.

अलर्क అలర్కః, అం పుం श्वेतार्के తెల్లజిల్లేడు† उन्मत्तशुनके పిచ్చికుక్క

अलिकम् అలికమ్, అం నం ललाटे నొసలు

अलीकम् అలీకమ్, అం నం अप्रिये ప్రియము కానిది, अनृते అసత్యము, दिवि ఆకాశము, व्यर्थे వ్యర్థము.

अलोक అలోకః, అం పుం अतलादिसप्तसु ఏడు అధో లోకములు త్రిం लोकशून्ये లోకశూన్యము.

अल्पक అల్పకః, అం త్రిం अल्पे అల్పము, कृपणे లోభి. పుం यवासे తీఁటకపింద †.

अल्पिका అల్పికా, ఆం స్త్రీం मुद्गपर्ण्याम् పిల్లపెసర †. अप्यायान अल्పరాలు.

अल्लकम् అల్లకమ్, అం నం कौपीने గోఁచి

अशोकम् అశోకమ్, అం నం मदनबाणभेदे మన్మథుని యొక బాణము पारदे పాద

రసము पुं० वकुले పొగడ† वञ्जुले అనో
గము. ఒంటేరి † त्रिं० निश्शोके దుఃఖము
లేనిది –का–కా. आ० सी० रोहिण्याम्
కటుకరోహిణి †.

अश्रीक అశ్రీకః, अं०त्रिं० दौर्भाग्ययुते దుర
దృష్టము గలవాఁడు

अष्टकम् అష్టకమ్. अं०त्रिं०अष्टसंख्यायाम् ఎని
మిది, अष्टसंख्याविशिष्टे ఎనిమిది వస్తువులు
గలది. नं० पाणिनेस्सूत्रपाठे పాణినిముని
ప్రణీతమైన సూత్రపాఠము, वेदभागे అష్ట
ము. అష్టమము. వేద భాగము.–का–కా
अं०सी०श्राद्धभेदे శ్రాద్ధవిశేషము, अष्टम्यादि-
दिनत्रये అష్టమి నవమి దశమియు

असकृत् అసకృత్. अव्यं० पौनपुन्ये మరల
మరల.

असिकम् అసికమ్.अं०नं० अधरचुबुकयोर्मध्य
भागे పెదవులకు గడ్డమునకు నడుమనుండు
ప్రదేశము.

अहिक అహికః, अं० पुं० ध्रुवनक्षत्रे ధ్రువ
నక్షత్రము, सर्पे పాము–का–కా. अं० सी०
शाल्मली బూరుగు †.

अह्रीक అహ్రీకః. अं०पुं० क्षपणके ఒక బౌద్ధ
భిక్షువు त्रिं० लज्जाहीने సిగ్గులేనివాఁడు

अक्षक , అక్షకః. अं०पुं० तिनिशे నెమ్మి†.

क ४ క 4

अकृतकम् అకృతకమ్, अं० त्रिं० स्वाभाविके
సహజమైనది.

अङ्कोलिका అఙ్కోలికా. आ०सी० आलिङ्गने
కౌఁగిలింత.

अङ्गारक అఙ్గారకః. अं०पुं० कुजे కుజుఁడు,
उल्मुकखण्डे నిప్పుమునక कुरण्टके
పచ్చ పువ్వుల గోరింట† भृङ्गराजे గుంట
కలగర †–रिका–రికా आ०सी० इक्षुकाण्डे
చెఱకుగడ, किंशुककोरके మోదుగమొగ్గ.

अच्छावाक అచ్ఛావాకః, अ० पुं० होतृगण
ऋत्विग्भेदे హోమము ను చేయు నొక
ఋత్విక్కు.

अञ्जनिका అఞ్జనికా. आ० सी० रक्तपुच्छे నల్లి
కళ్ళపాము, कालकूटविषे కాలకూటమను
విషము, क्षुद्रमूषिकायाम् చిట్టెలుక.

अट्टालक అట్టాలకః, अं०पुं०प्राकारे परिस्थित-
रणगृहे కోటవాకిటిమీఁది యిల్లు,కోటబురుజు,
అట్టము.

अट्टालिका అట్టాలికా. आ० सी० सौधोच्चगृहे
అట్టడి, అట్టెడి, కోటబురుజు, రాజ
గృహము. నగరు

अड्डरिका అడ్డరికా. आ० सी० अपूपभेदे ఒక
రకపు ఒబ్బట్టు. పోళి

अतिनौकम् అతినౌకమ్, अ० त्रिं० अतीतनौके
जलादिके ఓడ దాఁటిన జలము మొ

अतिरेक అతిరేకః. अं०पुं०पृथग्भावे భేదము,
अतिशये హెచ్చు

अत्यन्तिक అత్యన్తికః अं० त्रिं० अतिशय
श्रमगकारिणि విశేషముగా తిరిగెడివాఁడు.

अधित्यका అధిత్యకా. अं० सी० पर्वतोपरि-
भूमौ కొండమీఁది భూమి

अधिपिक అధిపికః. अं० पुं० कपौ కోఁతి
भृङ्गे తుమ్మెద, कोकिले కోయిల.

अध्यापक అధ్యాపకః. अं० त्रिं० अध्यापयितरि
చదివించువాఁడు. ఉపాధ్యాయుఁడు

अधोंशुकम् అధోంశుకమ్. अं० नं० परिधेय-
वस्त्रे దోవతి. కట్టుకొనెడి బట్ట. కట్టుఁగోక.

अनग्निका అనగ్నికా. आ० सी० कार्पास्याम्
ప్రత్తిచెట్టు † दृष्टरजस्काया कन्यायाम् సమ
ర్తాడిన పడుచు

अनन्तिका అనన్తికా. आ० सी० माघकार्ति-
किकवैशाखाश्वयुजपौर्णिमासु మాఘ కార్తిక
వైశాఖ-ఆశ్వయుజ పూర్ణిమలు

अनर्थकम् అనర్థకమ్, अं नं प्रलापे అర్థము లేని మాట త्रिं व्यर्थे వ్యర్థము ప్రయోజనములేనిది

अनातकी అనాతకీ నంపుం यतौ సంన్యాసి

अनाथक అనాథకః, अं पुं स्वतन्त्रे స్వతంత్రుఁడు यतौ సంన్యాసి प्रभुहीने నాథుఁడు లేనివాఁడు,

अनामकम् అనామకమ్, अं नं अर्शोरोगे మూలవ్యాధి. पुं मलमासे మలమాసము त्रिं नमरहिते పేరులేనిది.

अनामिका అనామికా, आंसीं मध्यमानन्तराङ्गुलौ దర్భముడి ధరించు వ్రేలు

अनार्यकम् అనార్యకమ్, अं नं अगुरुकाष्ठे అగురుపుల్ల

अनाशकम् అనాశకమ్, अं नं उपवासे ఉపవాసము

अनासिकः అనాసికః, अं त्रिं नासिकाहीने ముక్కిడి, ముక్కులేనివాఁడు –का–కా, आंसीं शीतलायाम् అనాస †.

अनुवाक అనువాకః, अं पुं ऋग्यजुस्समूहे ఋక్కులయొక్క సమూహము యజుర్వేద మంత్రముల సమూహము

अनूनकम् అనూనకమ్, अं त्रिं अखिले సమస్తము

अन्वष्टका అన్వష్టకా आं सीं सार्धीनमावस्यके श्राद्धकलविशेषे అగ్నిసహితుల కావశ్యకమైన ఒక శ్రాద్ధకాలము आश्वयुजपुष्यमाघफाल्गुनकृष्णनवमीषु ఆశ్వయుజ పుష్య మాఘ ఫాల్గుణమాసముల కృష్ణనవమీ తిథులు.

अन्वाटिक అన్వాటికః, अंपुं क्रमुके పోఁకచెట్టు †.

अपतोका అపతోకా, आंसीं स्रवद्गर्भायागवि ఈఁచుకపోయిన యావు,

अपत्नीक , అపత్నీకః, अंपुंपत्नीरहिते భార్య పోయినవాఁడు

अपङ्गक అపాఙ్గకః, अं पुं अपामार्गे ఉత్తరేను † अपाङ्गे 'అపాఙ్గః' చూ

अपार्थकम् అపార్థకమ్, अं नं पौर्वापर्यायोगादप्रतिसम्बद्धार्थे పూర్వాపరముల సంధర్భము లేమిని అసంగతమయిన అర్థము अनर्थके ప్రయోజనరహితము.

अपोदका–की–అపోదకా,–కీ, आं ईं सीं उपोदक्याम् దుంపబచ్చలి †.

अभिषेक అభిషేకః, अंपुं स्नाने స్నానము, మునుక, शान्तिस्नाने శాంతికొఱకయిన స్నానము, रुद्राभिषेकादौ రుద్రాభిషేకము అధికార ప్రాప్తికొఱకైన స్నానము మొ मार्जने ప్రోక్షించుట; जले నీరు.

अभ्यधिक అభ్యధికః, अं त्रिं सर्वोत्कृष्टे సర్వశ్రేష్ఠుఁడు.

अमनस्क అమనస్కః, अं त्रिं अप्रगृहीतमनस्के మనోనిగ్రహము లేనివాఁడు, मनोरहिते మనస్సులేనిది

अम्बष्ठकी–ष्ठिका అమ్బష్ఠకీ–ష్ఠికా, आं ईं सीं पाठायाम् చిరుబొద్ది †.

अम्बालिका అమ్బాలికా, आं सीं काशिराजसुतायाम् కాశిరాజుకుమార్తె, పాండురాజు తల్లి अम्बार्थेषु 'అమ్బా' చూ

अम्रानक అమ్రాతకః, अं पुं आम्रातके అందాళము †.

अम्लातक అమ్లాతకః, अंपुं कुरण्टके పచ్చపూవుల గోరింట † –म्लिका–మ్లికా, आं सीं तिन्त्रिण्याम् చింతచెట్టు †.

अयल्लकम् అయల్లకమ్, अं नं उत्कण्ठाविशेषे తహతహ, తలఁపు.

अराजकम् అరాజకమ్, अ० त्रि० राजशून्यदेशादौ రాజులేని దేశము మొ

अरोचक అరోచకః, अ० पु० अरुचिरोगे అన్నాదులు రుచింపని ఒక జబ్బు.

अर्धोरुकम् అర్ధోరుకమ్, अ० न० चण्डातके 'చణ్డాతకమ్' చూ

अलक्तक అలక్తకః, अ० पु० लाक्षायाम् లత్తుక. లక్క

अलज्जिका అలజ్జికా, आ० स्त्री० वेश्यायाम् వేశ్య

अलसक అలసకః, अ० पु० कुक्षिरोगविशेषे ఒక కడుపుజబ్బు.

अलसीका అలసీకా, आ० स्त्री० शरीरजोदकविशेषे వ్రణాదులనుండి నీరుకారుట

अलिपक అలిపకః, अ० पु० पिके కోకిల, भृङ्गे తుమ్మెద, कुक्कुरे కుక్క.

अलिम (म्प) क అలిమ (మ్ప) కః, अ० पु० भेके కప్ప, कोकिले కోయిల, भ्रमरे తుమ్మెద पद्मकेसरे తామరపుప్పొడి, मधूके ఇప్ప †

अलौकिक అలౌకికః, अ० त्रि० लोकातीते దివ్యమైనది, इन्द्रियागोचरे ఇంద్రియగోచరము కానిది, अमनुष्ये మనుష్యకృతముగానిది

अवतोका అవతోకా, आ० स्त्री० स्रवद्गर्भायाम् ఈచుకపోయిన యావు మొ

अवन्तिक అవన్తికః, अ० पु० उदपक्वे వానెనకుడుము, ఇడ్డెన -का-కా, अ० स्त्री० उज्जयिन्याम् ఉజ్జయినీ పట్టణము.

अवलोक అవలోకః, अ० पु० दर्शने చూపు. చూచుట.

अवारिका అవారికా, आ० स्त्री० धन्याके దనియాలు, కొత్తిమిరి †.

अविवेक అవివేకః, अ० पु० विपर्यासे తడబాటు; मोहे మోహము, अविमृश्यकारित्वे ఆలోచింపక చేయుట; सदसद्विवेचनाराहित्ये ఆత్మానాత్మల వివేచింపకుండుట त्रि० तद्वति అవివేకము గలవాడు -कि-కి न० न० व्यक्ते దృశ్యము, प्रधाने ప్రకృతి, महदादौ మహత్తత్త్వము అహంకారము మొదలైన ప్రకృతికార్యము.-की-కీ, न० त्रि० विवेकहीने వివేకము లేనివాడు

अशालाक्कम् అశాలకమ్, अ० न० औद्दालके కోలజున్ను, పుట్టతేనె.

अशिरस्क అశిరస్కః अ० पु० राहुग्रहे రాహువు त्रि० शिरोहीने తలలేనివాడు, आदौ अकारयुक्ते మొదట అకారముగలది.

अशीतिक అశీతికః, अ० त्रि० अशीतिकं तवस्त्रे ఎనుబదికొన్న వస్త్రము

अश्मन्तक అశ్మన్తకః, अ० पु० दीपाधाराच्छादने దీపస్తంభమునకు గట్టెడి బట్ట, चुल्ल्याम् పొయ్యి पु० मौञ्जीतृणे ముంజగడ్డి, कोविदारसदृशे वृक्षविशेषे జంటఆకులుగల ఎఱ్ఱకాంచనమువంటి ఒక చెట్టు †.

अश्वत्थकम् అశ్వత్థకమ్, अ० न० ऋणविशेषे రావిచెట్లు ఫలించువేళ ఈయదగిన ఋణము -त्थिका-త్థికా, अ० स्त्री० कम्बूपायाम् చిన్నరావి †.

असभिक అసభికః, अ० पु० द्यूतकरे జూదరి.

असूयक అసూయకః, अ० त्रि० असूयाशीले అసూయగలవాడు

अस्रार्जक అస్రార్జకః अ० पु० तुलस्याम् తులసి. †

अस्वामिक అస్వామికః, अ० त्रि० स्वामिरहिते ప్రభువు లేనట్టిది, నాథుడులేనిది

अहैतुकम् అహైతుకమ్ अ० त्रि० फलाभिसन्धिरहिते ప్రతిఫలము నుద్దేశించుటలేనిది, हेतुवर्जिते యుక్తియుక్తముగానిది

क ५ క 5

असरङ्गिक అసరఙ్గికః, अ० पु० पारिभद्रे బాడిదె †

अग्निवर्षुक అగ్నివర్షుకః, అం పుం आवर्तकनामकमेघे ఆవర్తకమను మేఘము

अङ्कपालिका అఙ్కపాలికా, ఆం స్త్రీం आलिङ्गने కౌగిలింత

अङ्गमर्दक , అఙ్గమర్దకః, అం పుం अङ्गमर्दिने ఒడలుపిసికెడి జెట్టివాఁడు

अङ्गुलीयकम् అఙ్గులీయకమ్, అం న్పుం ऊर्मिकायाम् అంగుళీయకము, ఉంగరము

अङ्घ्रिनामक అఙ్ఘ్రినామకః, అం పుం वृक्षमूले చెట్టువేరు, చెట్టుమొదలు

अङ्घ्रिपर्णि (वल्लि) का అఙ్ఘ్రిపర్ణి (వల్లి) కా, ఆం స్త్రీం पृश्निपर्ण्याम् కోలపొన్న †

अजगन्धिका అజగన్ధికా, ఆం స్త్రీం बर्बरायाम् వాయింట †.

अट्टहासक అట్టహాసకః, అం పుం कुन्दपुष्पे కుందపుష్పము† त्रिं अट्टहासकारिणि పెద్దగా నవ్వువాఁడు

अतिमात्रकम् అతిమాత్రకమ్, అం త్రిం भूयिष्ठे అధికము.

अतिमुक्तक అతిముక్తకః, అం పుం तिनिशे నెమ్మి †. काकतिन्दुके నల్లతుమికి †

अतिशृङ्गक అతిశృఙ్గకః, అం పుం मत्स्यभेदे ఒకానొక చేఁప

अति (ती) सारकी అతి(తీ) సారకీ, న్ం త్రిం अतिसाररोगिणि విరేచనముల రోగము గల వాఁడు

अद्वितीयक అద్వితీయకః, అం పుం तालप्रागकलाभेदे తాళమునకుఁ బ్రాణము వంటి యొక కళ त्रिं द्वितीयशून्ये రెండవదిలేనిది

अधमर्णिक అధమర్ణికః, అం త్రిం अधमर्णे అప్పు దీసికొన్నవాఁడు.

अधिकर्मिक అధికర్మికః, అం పుం हट्टाध्यक्षे అంగళ్ళపై పన్ను వసూలు చేయువాఁడు

अधिनग्निका అధినగ్నికా, ఆం స్త్రీం अविवाहितैकादशवर्षकन्यायाम् పెండ్లికాని పదునొకండేండ్ల కన్య.

अधिमासक అధిమాంసకః, అం పుం दन्तरोगविशेषे ఒక పంటిజబ్బు

अधोजिह्विका అధోజిహ్వికా, ఆం స్త్రీం लम्बिकायाम् కొండనాలుక, చిఱునాలుక.

अनतिरेक అనతిరేకః, అం పుం अभेदे అభేదము

अनन्तलोक అనన్తలోకః, అం పుం स्वर्गलोके స్వర్గలోకము

अनुग्राहक అనుగ్రాహకః, అం త్రిం अनुग्रहीतरि అనుగ్రహించువాఁడు.

अनुजीवक: అనుజీవకః, అం పుం सेवके సేవకుఁడు, మంత్రి మొ

अनुनासिक అనునాసికః, అం పుం नासिकयोच्चार्यमाणे वर्णे ముక్కుతో నుచ్చరింపఁబడెడి యక్షరము, ఙ ఞ ణ న మ.

अनुबन्धक అనుబన్ధకః, అం పుం हिक्कायाम् వెక్కిళ్ళు.

अनुमुष्टिक అనుముష్టికః, అం పుం विषमुष्टिभेदे ముష్టివృక్ష విశేషము †

अनुयोगकृत् అనుయోగకృత్, న్ం పుం आचार्ये ఆచార్యుఁడు, గురువు त्रिं पृच्छके ప్రశ్నించెడివాఁడు.

अनुवक्त्रकम् అనువక్త్రకమ్, అం న్ం चुम्बनभेदे చుంబన (ముద్దు) విశేషము.

अनेडमूक అనేడమూకః, అం త్రిం अन्धे గ్రుడ్డి शठे మోసకాఁడు. वक्तुश्रोतुमशिक्षिते మాటలాడుటకును వినుటకును సమర్థుఁడు కానివాఁడు. मूकत्वान्धत्वयुते మూగయుఁ జెవిటియు నయినవాఁడు.

अनैकान्तिकम् అనైకాన్తికమ్, అం త్రిం सव्यभिचारे నియతిలేనిది, నిలుకడలేనిది, पुं हेत्वाभासविशेषे సరియైన హేతువు గానిది

अन्तर्वंशिक అన్తర్వంశికః, అం పుం अन्तःपुरपालकाधिकारिणे कुब्जवामनादिजने అంతి

పురమును గాపాడెడి యుద్యోగి, గూనివాఁడు పొట్టివాఁడు ము

अन्धमूषिका అన్ధమూషికా, आ०सी० देवताले దేవతాడి †

अन्यकारुका అన్యకారుకా, आ०सी० शकृत्कीटे మలిపురుగు, మలభక్షకక్రిమి

अपकारक అపకారకః, अ०त्रि० अनिष्टकारिणि చెఱుపు చేయువాఁడు –तल्पकम्–తల్పకమ్ अ०न गर्भोन्यम् అర్ధచంద్రాకారమైన ఒల గద, ఒఱగు దిండు –तानकम्–తానకమ్, अ० न० वायुरोगविशेषे ఒక వాతరోగము. –मित्यकम् – మిత్యకమ్, अ० न० नियमात्ते తాకట్టుఁబెట్టి యప్పుతెచ్చినట్టి వస్తువు, ऋणे అప్పు –रलोक –రలోకః, अ० पु० परलोके పరలోకము –र्परीक –ర్పరీకః, अ० त्रि० निस्तेजसि తేజస్సులేనిది. –लाषिका –లాషికా, आ० सी० तृष्णायाम् పేరాస –वरकम –వరకమ్, अ० प्र० चित्राभ्रे నానావర్ణములు గల మేఘము, गर्भगृहे గది, आवरके దీపపు గ్లాసు –वारक –వారకః, अ० पु० पाषाणे రాయి –हारक–హారకః, अ० त्रि० अपहारिणि అపహరించువాఁడు

अपाकशाकम् అపాకశాకమ్, अ०न० अर्द्रके అల్లము †.

अप्रामाणिक అప్రామాణికః, अ०त्रि० प्रमाणानभिज्ञे ప్రమాణము నెఱుఁగనివాఁడు, प्रमाणासिद्धे ప్రమాణవిరుద్ధమైనది

अब्जकर्णिका అబ్జకర్ణికా, आ० सी० पद्मस्य नवदले లేఁత తామర తేకు

अब्धिमण्डूकी అబ్ధిమణ్డూకీ, ई० सी० शुक्तौ ముత్తెపుఁ జిప్ప

अभिधायक అభిధాయకః, अ० पु० वाचके వాచ్యార్థమును దెలిపెడి శబ్దము –लापुक –లాపుకః, अ० त्रि० लुब्धे పేరాసగలవాఁడు –वादक –వాదకః, अ० त्रि० वन्दनशीले మ్రొక్కునట్టివాఁడు –सारिका– సారికా, आ० सी० कान्तार्थिनी सङ्केत या याति तस्याम् ప్రియునిగూర్చి సంకేతస్థలమునకుఁ బోవు రాయి.

अभ्यागारिक అభ్యాగారికః, अ०त्रि० कुटुम्बपोषणाग्ये కుటుంబపోషణమందాసక్తి గలవాఁడు

अभ्रवाटिक అభ్రవాటికః अ० पु० आम्रातके అంబాళము †

अम्बुकण्टक అమ్బుకణ్టకః, अ०पु० कुम्भीरे మొసలి, शृङ्गाटके పరికెగడ్డ †

अम्लगन्धकृत् అమ్లగన్ధకృత్, तृ०पु० समष्ठिले సమష్ఠిల † –लोणिका లోణికా, आ०सी० चुक्रिकायाम् పులిచింత † –वाटिका వాటికా, आ० सी० नागवल्लीभेदे ఒక తమలపాకు తీగె † –वातक వాతకః, अ०पु० आम्रातके అంబాళము † –वास्तूकम्–వాస్తూకమ్ अ० न० चुक्रे పుల్లబచ్చలి †

अरघट्टक అరఘట్టకః, अ० पु० घट्टयन्त्रे ఏతము, महाकूपे పెను బావి

अरन्धनिक అరన్ధనికః, अ० त्रि० पाचके వంటవాఁడు

अर्कपुष्पिका అర్కపుష్పికా, आ० सी० सूर्यवल्ल्याम् కోలపాల †

अर्धचन्द्रिका అర్ధచన్ద్రికా, आ० सी० कर्णस्फोटायाम् బొల్లిబూసర †, चित्रपर्ण्याम् కోలపొన్న † – चोलक చోలకః, अ० पु० कञ्चुके చొక్కాయ రవిక –भ्रमक –భ్రమకః, अ० पु० काव्यबन्धभेदे ఒక కవిత్వబంధము

अवकरक అవకరకః, अ०पु० चित्राभ्रे నానావర్ణములుగల మేఘము, गेहाङ्गे చీఁపురుకట్టచేఁ దుడువఁబడిన దూళి ము –गुण्ठिका–గుణ్ఠికా, आ०सी० यवनिकायाम् తెర योषाद्यावरणाक्रियायाम् స్త్రీలు ముసుఁగు

వేసికొనుట ముసుగు —चूलक —చూలః, अ० पु० केतनलम्बमानकूर्चे జెండాను వ్రేలాడు కుచ్చులు. न० चामरे వింజామర. —च्छेदकम् —చ్ఛేదకమ్, अ० त्रि० विशेषणे విశేషణము —तारिका—తారికా, आ० स्त्री० भूमिकायाम् పీఠిక —दारक దారకః, अ०पु० खनित्रे గడ్డపాఱ, గుద్దలి त्रि० विदारणकर्तरि చీల్చునట్టిది —बोधक —బోధకః, अ०त्रि० परिदीपके ప్రకాశింపఁజేయువాఁడు प्रबोधके మేలుకొలుపువాఁడు —भासक —భాసకః, अ० त्रि० प्रकाशके ప్రకటింపఁజేయువాఁడు —रोधक —రోధకః, अ०त्रि० प्रतिबन्धके అడ్డగించునట్టిది —रोधिक —రోధికః, अ० पु० अन्त पुराध्यक्षे అంతఃపురాధికారి —श्छधक —ష్ఠద్ధకః, अ० पु० आसन्नप्रसवे పొదుగు చేయుట. —सक्थिका —సక్థికా. आ० स्त्री० पर्यङ्कबन्धे యోగులు నడుమునకు మోఁకాళ్లకుఁ జుట్టుకొనెడి యోగపట్టా —सायक —సాయకః, अ त्रि० अवसानकरे సమాప్తి చేయువాఁడు, निश्चयकर्तरि నిశ్చయించువాఁడు —हारकः —హారకః, अ० पु० तन्तुनागे గుఱ్ఱపుమూతిమీను अवहारे 'అవహారః చూ —हालिका—హాలికా, अ०स्त्री० प्राचीरे కంచె కోట —क्षोणिका—క్షోణికా, आ० स्त्री० वल्गायाम् గుఱ్ఱపు వాఁగె, లగాము.

अश्वकर्णक అశ్వకర్ణకః, अ० पु० साले మద్ది † —गन्धिका—గన్ధికా. आ० स्त्री० बल्यायाम् పెన్నేరు † —वारक —వారకః अ० पु० करवीरे గన్నేరు †. —वालक —వాలకః, अ० पु० काशे తెల్లగడ్డి †. १—शिक्षक —శిక్షకః. अ०पु० रेवन्ते చబుకు సవారు, కొరడా —स्तनिक —స్తనిక अ०पु० एकदिननिर्वाहोचितान्ने ఒక్కరోజు గడపు టకుఁదగినంత ధాన్యము గలవాఁడు.

अष्टपत्रिका అష్టపత్రికా, आ० स्त्री० नागमत्रिकायाम् నాగమల్లె †

अष्टादशकम् అష్టాదశకమ్, अ न अष्टादशसङ्ख्यायाम् పదునెనిమిది

अत्यन्तम् అత్యన్తమ్, अ० न० भृशे అఱిముఱి, ఉద్దవడి, ఉద్దవిడి, ఉరవడి, ఎంతేని, ఎద్దెఱ, కడు, కరము, గట్టి, గాటము, చాల, తద్దయు, తలకొని, నెట్టన, నెఱి, పదపడి, పనివడి, పరువడి, పెద్దయు, పెలుచ, పెల్లు, పోరిపోరి, బలువిడి, బిట్టు, మిగుల, లలి, వారక, వావిరి, అధికముగా, మిక్కిలి त्रि० अधिके ఆధిక్యము గలది.

अत्युक्ति అత్యుక్తిః, इ० स्री० अलङ्कारभेदे అతిశయోక్త్యలంకారము, आरोपितकथने అసంభవముగాఁ జెప్పుట.

अदत्ता అదత్తా, आ० स्री० अपरिणीतायाम् పెండ్లికాని పడుచు -त्ति -త్తిః, इ० त्रि० बह्वाशिनि తిండిపోతు.

अदिति అదితిః, इ० स्री० उमायाम् పార్వతీదేవి, भूम्याम् భూమి, देवमातरि దేవతల తల్లి, అదితిదేవి; पुनर्वस्वाम् పునర్వసు, त्रि० अखण्डे ఖండము లేనిది, అఖండము -ती -తీ, ई० स्री० देवमातरि అదితి.

अद्भुतम् అద్భుతమ్, अ० न० उत्पातभेदे ఒక యుత్పాతము, विस्मये అబ్బురము, ఆశ్చర్యము. पु० रसभेदे అద్భుత రసము. अव्य० आकस्मिकार्थे ఆకస్మికము.

अद्वैतम् అద్వైతమ్, अ० त्रि० सजातीयविजातीयद्वितीयशून्ये पूर्णे परमात्मनि సజాతీయమైనదిగాని విజాతీయమైనదిగాని రెండవదేదియులేని పూర్ణమైన బ్రహ్మపదార్థము.

अधस्तात् అధస్తాత్, अव्य० योनौ యోని, अधोभागे క్రింద

अधीत అధీతః, अ० त्रि० कृताध्ययने అధ్యయనము చేసినట్టిది, చదువఁబడినది, प्राप्ते పొందఁబడినట్టిది. -तिः -తిః, इ० स्री० अध्ययने అధ్యయనము, పఠనము -ती -తీ, न्० पु० अधीतवति అధ్యయనము చేసినవాఁడు

अध्यस्त అధ్యస్తః, अ० त्रि० आरोपिते ఆరోపింపఁబడినది

अध्येतुम् అధ్యేతుమ్, अव्य० अध्ययनं कर्तुमित्यर्थे అధ్యయనము చేయుటకై, చదువుటకై.

अनन्त. అనన్తః, अ० पु० आदिशेषे ఆదిశేషుఁడు, केशवे విష్ణువు, बलदेवे బలరాముఁడు, अनन्तजिति బుద్ధగణములో నొకఁడు, सिन्दुवारे వావిలి †. न० आकाशे ఆకసము. त्रि० त्रिविधपरिच्छेदशून्ये परमात्मनि దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమయిన పరమాత్మ, పరబ్రహ్మము, अविनाशिनि నాశములేనిది, निरवधिके మేరలేనిది, अपरिच्छिन्ने పరిచ్ఛేదము లేనిది, వస్త్వంతరశూన్యము. -न्ता -న్తా, आ० स्री० भूम्याम् భూమి, पार्वत्याम् పార్వతీదేవి, वायव्यदिशि వాయవ్యదిక్కు, शारिवायाम् సుగంధిపాల †. दुरालभायाम् తీఁటకసింద †. दूर्वायाम् గఱిక †. गुडूच्याम् తిప్పతీఁగె †. आमलक्याम् ఉసిరిక †. हरीतक्याम् కరక †. अग्निमन्थे

ఈఁవలిది, पञ्चमीसप्तम्यर्थेषु च ఇవతలిదాని నుండి –యందు

अवस्तु అవస్తు, उं नं असद्वस्तुनि మిథ్యా పదార్థము, అనాత్మ

अवाप्त అవాప్తః, अंत्रिं प्राप्ते లభించినట్టిది –प्ति –ప్తిః, इं सीं प्राप्तौ లభించుట.

अवितम् అవితమ్, अंत्रिं रक्षिते కాపాడఁబడినది.–ता –తా, ऋंत्रिंरक्षके రక్షించెడివాఁడు

अवीतम् అవీతమ్. अं नं अनुमानप्रभेदे అనుమాన విశేషము.

अव्यक्तः అవ్యక్తః, अंपुंहरे శివుఁడు, हरौ విష్ణువు हिरण्यगर्भे హిరణ్యగర్భుఁడు मूर्खे మూర్ఖుఁడు, मन्मथे మన్మథుఁడు, सूक्ष्मशरीरे సూక్ష్మశరీరము; सुषुप्ते సుషుప్తి. नं सर्वकरणाविषये प्रत्यगात्मनि మనోబుద్ధ్యాదులకగోచరమయిన ప్రత్యగాత్మ. शब्दप्रवृत्तिनिमित्तैर्जातिगुणक्रियासम्बन्धै रहिते परमात्मनि శబ్దప్రవృత్తికి హేతువులుగానుండు జాతి గుణము క్రియ అను వీని సంబంధము లేని పరమాత్మ त्रिं अवयवरहिते అవయవరహితము, सूक्ष्मे సూక్ష్మము. नं प्रधाने ప్రకృతి మాయ, महदादिके మహత్తత్త్వము మొ॥ त्रिं अस्फुटे స్పష్టము కానిది

अव्याप्ति అవ్యాప్తిః, इं सीं अव्यापने వ్యాపింపకుండుట· लक्ष्यैकदेशे लक्षणस्य अवर्तने లక్ష్యముయొక్క ఏకదేశమున లక్షణము వ్యాపింపకుండుట యను దోషము

अशक्त అశక్తః, अं त्रिं असमर्थे అసమర్థుఁడు.

अशान्त అశాన్తః, अं त्रिं अन्तरिन्द्रियनिग्रहरहिते మనోనిగ్రహము లేనివాఁడు.

अशितम् అశితమ్. अं त्रिं भुक्ते తినఁబడినది, तृप्ते తృప్తినొందినది.

अशीति అశీతిః, इं सीं सङ्ख्याविशेषे तत् सङ्ख्येये च ఎనుబది ఎనుబదివస్తువులు

अशृतम् అశృతమ్: अंत्रिंअपक्के వండనిది పచ్చిది

अश्मन्तन् అశ్మన్తమ్, अं नं चुल्ल्याम् పొయ్యి अशुभे అశుభము मरणे మరణము अनवधौ అవధిలేమి, क्षेत्रे పొలము.

अश्रान्तम् అశ్రాన్తమ్, अं नं सन्तते ఎల్లప్పుడు त्रिं अश्रमे అలసటలేనిది

अश्रुत అశ్రుతః, अं त्रिं मूर्खे మూర్ఖుడు अनाकर्णिते వినఁబడనిది

अश्वता అశ్వతా, आंसींअश्वत्वे అశ్వత్వము, అశ్వభావము

असक्त అసక్తః, अं त्रिं सर्वसम्बन्धशून्ये ఎట్టి సంబధమును లేనిది कर्तृत्वाभिमानहीने కర్మలఁజేయునపుడు నేను కర్తననెడి భావములేనివాఁడు

असक्ति అసక్తిః, इंसीं सङ्गाभावे సంగము (సంబంధము) లేమి విరక్తి

असती అసతీ, ईंसींकुलटायाम् వ్యభిచారిణి

असित అసితః, अं पुं शनैश्चरे శని, कृष्णवर्णे నలుపురంగు, असितऋषौ అసితుఁడను ఋషి नं कासीसे అన్నభేది. त्रिं कृष्णवर्णवति నల్లనిది.

अस्मिता అస్మితా. आं सीं दृग्दर्शनशक्त्यो रेकात्मतायाम् దృక్కు-దర్శనము ఒకటే యనెడి బుద్ధి. ఒక క్లేశము

अस्वन्तम् అస్వన్తమ్, अं नं अश्मन्ते 'అశ్మన్తమ్' చూ

अहतम् అహతమ్, अं नं नवांशुके క్రొత్తబట్ట त्रिं अनाहते కొట్టఁబడనిది.

अहन्ता అహన్తా, आंसीं अहम्भावे అహంకారము

अहित అహితః, अं पुं शत्रौ శత్రువు त्रिं अपथ्ये అపథ్యము, హితముగానిది.

अहुत అహుతః, अं पुं ब्रह्मयज्ञाख्ये जपे

బ్రహ్మయజ్ఞమనఁబడు వేదపారము.

अहेतु అహేతుః. ఉం సం नारायण्याम् పిల్లపీఁచర †. त्रिं हेतुहीने హేతువులేనిది.

अक्षत అక్షతః,అంత్రిం अहिसिते హింసింపఁబడనిది. अव्रणे గాయపడనిది. దెబ్బతిననిది పుం బం लाजेषु పేలాలు. हरिद्राक्ततण्डुलेषु అక్షతలు. సేసఁబ్రాలు. ప్రం यवधान्ये యవధాన్యము. धान्ये ధాన్యము, नपुंसके నపుంసకుఁడు.–ता–తా.आंसीं पुरुषसंसर्गरहितायाम् పురుషసంసర్గములేని స్త్రీ. బ్రహ్మచారిణి

अक्षान्तिः అక్షాన్తిః. ఇం సీం ईर्ष्यायाम् .ఓర్వమిగా–

त ४ త 4

अंशुमती అంశుమతీ. ఈం సీం विदारिगन्धायाम् ముంట్యాకుపొన్న †. परदेवतायाम् పరదేవత

अकम्पित అకమ్పితః, అంపుం बौद्धगणाधिपविशेषे బౌద్ధుల ఒక అధిపతి

अग्निचित. అగ్నిచితః, అంపుం पितृभेदे ఒక పితృదేవత.–भूति.–భూతిః. ఇం పుం बौद्धभेदे ఒక బౌద్ధుఁడు –व्रतम्–వ్రతమ్, అం నం नृपते व्रतभेदे ప్రభువు చేసెడి ఒక వ్రతము.–ष्वात –ష్వాత్తః. అం పుం पितृदेवताभेदे ఒక పితృదేవత.

अग्न्युत्पात అగ్న్యుత్పాతః. అం పుం उत्कापातायग्निविकारे తోఁకచుక్క మున్నగు అగ్నివికారము

अङ्गारितम् అఙ్గారితమ్. అంనం पलाशकलिकोद्गमे మోదుగు మొగ్గఁ దొడుగుట త్రిం दग्धे కాలినది –ता–తా. आंसीं हसन्त्यम् కుంపటి. लतायाम् తీఁగె. नदीभेदे ఒకనది

अङ्गीकृतम् అఙ్గీకృతమ్, అం త్రిం उपगते అంగీకరింపఁబడినది.

अतर्कित అతర్కితః. అం త్రిం अविचारिते విచారిం(ఆలోచిం)పఁబడనిది.

अतन्द्रित అతన్ద్రితః. అంత్రిం अनलसे జాగరూకతగలవాఁడు

अतिकृति. అతికృతిః. ఇం సీం वृत्तभेदे ఒక వృత్తము. –क्रान्त –క్రాన్తః. అం త్రిం अतीते అతిక్రమించినది, దాఁటిపోయినది. कृतातिक्रमे అతిక్రమింపఁబడినది. –धृति. –ధృతిః. ఇంసీం एकोनविंशतिवर्णाया वृत्तौ పందొమ్మిది యక్షరములు గల వృత్తము, एकोनविंशतिसङ्ख्यायाम् పందొమ్మిది.–पत्ति –పత్తిః.ఇంసీం अतिक्रमणे అతిక్రమించుట. –पात –పాతః, అం పుం अतिक्रमे వరుస తప్పుట. క్రమము తప్పి అవలకు బోవుట –मुक्त –ముక్తః. అం పుం पुण्ड्रके పూవుల గురివెంద †. तिनिशे నెమ్మి † త్రిం निष्फले నిష్ఫలము. అవయవరహితము. निस्सङ्गे సంగరహితుఁడు. –रिक्त –రిక్తః, అంత్రిం समधिके హెచ్చైనది. -वक्ता –వక్తా. ఋం త్రిం वाग्मिनि ప్రశస్తముగా మాటలాడు వాఁడు.–व्याप्ति –వ్యాప్తిః, ఇంసీం अतिशयव्यापने లెస్సగా వ్యాపించుట. अलक्ष्ये लक्षणगमने ఇతర లక్ష్యమునందు లక్షణవ్యాప్తియను దోషము.

अत्याहितम అత్యాహితమ్. అంనంमहाभीतौ మిక్కిలి వెఱపు. जीवनानपेक्षिकर्मणि బ్రదుకును లక్ష్యపెట్టని సాహసకృత్యము.

अत्युषिता అత్యుషితా. ఆం సీం गुदमलभेदे పిట్టగట్టిన పెంటిక

अधरत –स्तात् అధరతః –స్తాత్. अव्यं अधोभागे క్రింద క్రిందనుండి.

अधिकृत అధికృతః, అం త్రిం अध्यक्षे అధిపతి, व्यापारिते ప్రవృత్తిగలది. कृताधिकारद्रव्ये చేయఁబడిన అధికారముగలది –गत –గతః, అం త్రిం प्राप्ते పొందఁబడినది.–पति. –పతిః, ఇం పుం अधिपे యజ

మానుఁడు, राज्ञि రాజు. -भूतम् -భూతమ్, अ० न० सकलभूतसमुदाये సకలభూతములు -वक्ता-వక్తా, ऋ०पु०न्यायवादिनि న్యాయవాది -ष्ठाता -ష్ఠాతా, ऋ० त्रि० अध्यक्षे అధ్యక్షుఁడు. -ष्ठित -ష్ఠితః, अ० त्रि० उपरिनिषण्णे పైనఁగూర్చుండినవాఁడు, स्थापिते ఉంచఁబడినది,నిలుపఁబడినది आश्रिते ఆశ్రయింపఁబడినది ఆశ్రయించినది -क्षिप्त -క్షిప్తః, अ०त्रि० कुत्सिते నిందింపఁబడినవాఁడు, भर्त्सिते అదలఁగొట్టఁబడినవాఁడు. निहिते ఉంచఁబడినది, तिरस्कृते తిరస్కరింపఁబడినది

अधोगति అధోగతిః, इ०स्त्री० हीनदशायाम् హీనదశ, నీచస్థితి. नरके నరకము, अधर्मेण सुतलादिषु गमने అధర్మముచేఁ గ్రిందిలోకములకుఁబోవుట.

अध्यापितः అధ్యాపితః, अ०त्रि० पाठिते చదివింపఁబడినది -सित -సితః, अ० त्रि० निषेविते సేవింపఁబడినది. अधिष्ठिते అధిష్ఠింపఁబడినది ఆరోపింపఁబడినది.

अध्युषित అధ్యుషితః, अ० त्रि० उषिते నివసించినది.

अनागत అనాగతః, अ०त्रि०आगामिनि భవిష్యత్తు. अनायाते రానట్టిది, अज्ञाते తెలియఁబడనిది -दृतम् -దృతమ్, अ०त्रि० तिरस्कृते తిరస్కరింపఁబడినది -यस्त -యస్తః अ० त्रि० आयासरहिते ఆయాసములేనిది -रतम् -రతమ్, अ० न० नित्ये ఎడతెగనియునికి. त्रि०तद्वति ఎడతెగనిది.-वृत्ति -వృత్తిః, इ० स्त्री० पुनर्जन्माभावे మరలపుట్టుకలేమి -हतम् -హతమ్, अ० न० हृदयस्थ द्वादशदले चक्रे పండ్రెండుదళములు గలిగి హృదయమునందుండెడి చక్రము त्रि० नूतनवस्त्रे క్రొత్తబట్ట. आघातरहिते కొట్టఁబడనిది. पु० ध्वनिविशेषे అనాహతధ్వని మధ్యమావాక్కు.

अनिकेत అనికేతః, अ० त्रि० नियतनिवासरहिते నియమితమైన నివాసములేనివాఁడు. सन्यासिनि సంన్యాసి. -भृत -భృతః, अ० त्रि०चपले చపలుఁడు, నీతిలేనివాఁడు. -रुक्तम् -రుక్తమ్. अ० त्रि० वाचामगोचरे వాక్కున కందనిది.

अनुकर्ता అనుకర్తా, ऋ० पु० अनुकृतियुक्ते అనుక(స)రించెడివాఁడు. -कृति -కృతిః, इ० स्त्री० अनुकरणे అనుకరించుట, పోలుట. -क्रान्त -క్రాన్తః अ० त्रि० अनुक्रमेणोक्ते క్రమముగాఁజెప్పఁబడినది -गत -గతః, अ० त्रि० सेवके సేవకుఁడు; पश्चाद्व्याप्ते వెంటఁబోవునది, नियते తప్పకుండునది. -गति -గతిః, इ० स्त्री० पश्चाद्गमने వెంటఁబోవుట. -चितम् -చితమ్, अ०त्रि०अयोग्ये తగనిది. -ज्ञात. -జ్ఞాతః, अ० त्रि० अनुमते సెలవుపొందినవాఁడు. -दात्त -దాత్తః, अ० पु० स्वरभेदे ఒకస్వరము. -द्रुत. -ద్రుతః, अ० त्रि० अनुगते వెంబడించినవాఁడు. न० तालविशेषे ఒకతాళము -नीत -నీతః.अ० त्रि० कृतानुनये ఊఱడింపఁబడినవాఁడు. -पेत -పేతః,अ०त्रि०मामुपनयस्वेत्युपनयनार्थमनुपसन्ने నన్నుపనీతునిఁ జేయుమని ఉపనయనమునకై గురువును జేరనివాఁడు; अननुगते అనుసరింపనివాఁడు; एकाकिनि ఒంటరి. -भुक्त.-భుక్తః, अ०त्रि०कृतानुभवे అనుభవింపఁబడినట్టిది.-भूतः -భూతః; अ० त्रि० परिचिते పరిచయమైనట్టిది; कृतानुभवे అనుభవింపఁబడినట్టిది.-भूतिः -భూతిః, इ० स्त्री० अनुभवे అనుభవము; ज्ञाने జ్ఞానము. -मतः -మతః, अ० त्रि० अनुज्ञाते అంగీకరింపఁబడినది, कृतोत्साहे ఉత్సాహపఱుపఁబడినవాఁడు. -मता -మతా, आ०स्त्री० इक्ष्वालिकायम् మొదవగడ్డి †. -मति

–మతిః, ఇం సీం एककलाहीनेन्दुपूर्णिमायाम् ఒక కళ తక్కువైన చంద్రుఁడుగల పూర్ణిమ, अनुज्ञायाम् అనుజ్ఞ. –मन्ता–మన్తా, ఋం పుం अनुमतिदातरि ఆమోదించెడివాఁడు, साक्षिरूपात्मनि సాక్షిస్వరూపుఁడుగా నుండెడి ఆత్మ –मिति –మితిః, ఇం సీం अनुमाने అనుమానము –युक्त –యుక్తః, అం పుం भृतकाध्येतरि వేతనమిచ్చి చదువుకొనెడివాఁడు త్రిం पृष्टे అడుగఁబడినది –योक्ता –యోక్తా, ఋం పుం भृतकाध्यापके వేతనము దీసికొని చదువుచెప్పెడివాఁడు త్రిం प्रश्नकर्तरि ప్రశ్న చేసెడివాఁడు. –रक्त –రక్తః, అం త్రిం अनुरागवति అనురాగము గలవాఁడు –रक्ति –రక్తిః, ఇం సీం अनुरागे అనురాగము. –रत. –రతః, అం త్రిం अनुरागयुते అనురాగముగలవాఁడు. –रति –రతిః, ఇం సీం अनुरागे అనురాగము. –वक्ता –వక్తా, ఋం త్రిం अनुवादके అనువాదకుఁడు, అనుసరించి పలికెడివాఁడు –वर्ती –వర్తీ, న్ం త్రిం अनुकूले అనుకూలుఁడు. –वात. –వాతః, అం పుం शिष्यदेशाद्गुरुदेशमागच्छति व यौ శిష్యుఁడున్న ప్రదేశమునుండి గురువున్న ప్రదేశమునకు వచ్చెడి గాలి –वित्त –విత్తః, అం త్రిం उपलब्धे పొందఁబడినది, ज्ञाते ఎఱుఁగఁబడినది –वित्ति –విత్తిః, ఇం సీం प्राप्तौ పొందుట, अवगतौ ఎఱుఁగుట, కనిపట్టుట –वृत्त వృత్తః, అం త్రిం प्रविष्टे ప్రవేశించినట్టిది, व्याप्ते వ్యాపించినట్టిది, पालिते పోషింపఁబడినట్టిది, अनुवृत्तियुक्ते అనువృత్తి(చూ)గలది –वृत्ति –వృత్తిః, ఇం సీం प्रवाहरूपेणानुगतौ ప్రవాహరూపమున నడచుట, अनुरोधे అనుసరించిపోవుట, आनुकूल्ये అనుకూలముగా నుండుట, सेवायाम् సేవ; अन्वये అన్వయము. –व्रत –వ్రతః అం త్రిం श्रद्धायुते విశ్వాసముగలవాఁడు –षक्त –షక్తః అం త్రిం अनुगते వెంబడించినవాఁడు –ष्ठितम् –ష్ఠితమ్, అం త్రిం कृते చేయఁబడినది. –सृत –సృతః, అం త్రిం उपासिते ఉపాసింపఁబడినది, कृतानुसरणे అనుసరింపఁబడినది అనుసరించినది. –स्मृति స్మృతిః, ఇం సీం ध्याने ధ్యానము, पञ्चमवेदस्थपञ्चरत्नेष्वन्यतमे భారత పంచరత్నములలో నొకటి. –स्यूत –స్యూతః, అం పుం आनाये వల. త్రిం अनुसन्तते ఎడతెగనిది

अनेकता అనేకతా, అం సీం नानात्वे అనేకత్వము, అనేకముగా నుండుట. –कान्त కాన్తః, అం త్రిం अनियते నియతముగానిది, अनतिशये అధికము గానిది

अनैचिती అనైచితీ, ఈం సీం लोकमर्यादातितिक्रमे లోకమర్యాద నతిక్రమించుట అయోగ్యత, असत्ये అసత్యము

अन्तरितम् అన్తరితమ్ అం త్రిం व्यवहिते మఱుఁగు చేయఁబడినది, नष्टे నశించినట్టిది, व्यवकलिताङ्के తీసివేయఁబడిన యంకె –गतम् –గతమ్ అం త్రిం विस्मृते మఱవఁబడినది, मध्यगते నడుమఁ బొందఁబడినది, ఇమిడినది. –ज्योति –జ్యోతిః షం నం अन्तरात्मनि అంతరాత్మ. త్రిం अन्तरेव दृष्टिविशिष्टे లోపలనే దృష్టి(లో చూపు)గలవాఁడు –भूतम् –భూతమ్, అం త్రిం अन्तर्गते అన్తర్గతము –हितम् –హితమ్, అం త్రిం तिरोभूते మఱుఁగువడినది

अन्त्यजात అన్త్యజాతః, అం పుం शूद्रे శూద్రుఁడు, चण्डाले చండాలుఁడు. –ति –తిః, ఇం సీం हीनजातौ హీనజాతి, నీచజన్మ

अन्यभृत అన్యభృతః, అం పుం परभृते కోయిల.

अन्वायत्त అన్వాయత్తః అం త్రిం अनुगते వెంబడించినది –हितम् –హితమ్ అం త్రిం कृतान्वाधौ ఫలానావాని కీయవలసినదని చెప్పి ఒకడు ఒకనికడ నుంచిన వస్తువు.

अन्वीक्षितम् అన్వీక్షితమ్, अ० त्रि० विचारिते విచారింపఁబడినది अन्वेषितम् అన్వేషితమ్, अ० त्रि० गवेषिते వెదకఁబడినది

अपकीर्ति అపకీర్తిః, इ० स्त्री० अपयशसि చెడుపేరు —कृत —కృతః, अ० त्रि० अपकारिणि అపకారి न० अपकारे చెఱుపు —कृति —కృతిః, इ० स० अपकारे అపకారము. —गत —గతః, अ० त्रि० मृते మరణించినది, पलायिते పాఱిపోయినది, दूरीभूते దూరమయినది. —गति —గతిః, इ० स्त्री० दुर्गतौ దుర్గతి. —घात —ఘాతః, अ० पु० अपहनने కొట్టుట, దెబ్బ —चितम् —చితమ్, अ० त्रि० पूजिते పూజింపఁబడినది, व्ययिते వ్యయము సేయఁబడినది, हीने క్షీణించినది —चिति —చితిః, इ० स्त्री० पूजायाम् పూజ, निष्कृतौ ప్రాయశ్చిత్తము, हानौ హాని, క్షీణించుట, व्यये వ్యయము, నాశము. —ध्वस्त —ధ్వస్తః, अ० त्रि० अवचूर्णिते పొడిగాఁ జేయఁబడినది निन्दिते నిందింపఁబడినది; परित्यक्ते విడువఁబడినది —नीत —నీతః, अ० त्रि० दूरीकृते తొలఁగింపఁబడినది हृते ఎత్తికొనిపోఁబడినది. —नुति —నుతిః, इ० स्त्री० खण्डने ఖండించుట. —नुत्ति —నుత్తిః इ० स्त्री० दूरीकरणे తొలఁగించుట, प्रायश्चित्ते ప్రాయశ్చిత్తము. —न्नति —వ్నతిః, इ० स्त्री० निष्फलत्वबुद्धौ నిరాశఁజెందుట. —रक्त —రక్తః, अ० त्रि० अननुकूले అనుకూలము గానిది, विरक्ते విరాగమునొందినది. —रति —రతిః, इ० स्त्री० निवृत्तौ నివృత్తి, మఱలుట —रान्त —రాన్తః, अ० त्रि० पाश्चात्ये పాశ్చాత్యుఁడు, समुद्रमध्यदेशवर्तिजने సముద్రమధ్యదేశమునయుండెడి జనము. —र्याप्तम् —ర్యాప్తమ్, अ० त्रि० असमर्थे సమర్థము కానిది पर्याप्तिशून्ये చాలనిది, अपरिमिते అపరిమితము. —वृति —వృతిః, इ० स्त्री० आवरणे కప్పుట. —वृत्त —వృత్తః, अ० त्रि० पराङ्मुखीभूते పెడమొగము పెట్టినవాఁడు, వెనుకకు మఱలినవాఁడు —स्नात —స్నాతః, अ० त्रि० मृतमुद्दिश्य स्नाते जने మృతుని నుద్దేశించి స్నానముచేసినవాఁడు, सत्कारार्थ स्नापिते मृते సంస్కారముకొఱకు స్నానము చేయింపఁబడిన శవము —स्मृति —స్మృతిః, इ० स्त्री० अपस्मारे 'అపస్మారః' చూ —हत —హతః, अ० त्रि० अपनीते తొలఁగింపఁబడినది, नष्टे నశించినట్టిది. —हति —హతిః, इ० स्त्री० विनाशे వినాశము. —हन्ता —హన్తా, ऋ० त्रि० विनाशयितरि నాశముచేసెడివాఁడు —हर्ता —హర్తా, ऋ० त्रि० अपहारिणि అపహారి(దొంగిలిం)చెడివాఁడు. —हृत —హృతః, अ० त्रि० अपनीते తొలఁగింపఁబడినది, कृतापहारे అపహరింపఁబడినది. —हृति —హృతిః, इ० स्त्री० अपहरणे దొంగిలుట —ह्नुति —హ్నుతిః, इ० स्त्री० अलङ्कारभेदे ఒక యలంకారము, अपलापे మోసపుమాట, अपनयने త్రోసిపుచ్చుట నిషేధించుట

अपाकृतम् అపాకృతమ్, अ० त्रि० त्यक्ते విడువఁ(తొలఁగింపఁ)బడినది —कृति —కృతిః, इ० स्त्री० विकारे వికారము, अपाकरणे తొలఁగించుట ऋणविमुक्तौ అప్పుదీర్చుట. —प्पति —ప్పతిః, इ० पु० समुद्रे సముద్రము; अप्पतौ వరుణుఁడు —वृत —వృతః, अ० त्रि० स्वतन्त्रो స్వతంత్రుఁడు, उद्घाटिते తెఱవఁబడినది, पिहिते కప్పఁబడినది. —वृत्त —వృత్తః, अ० त्रि० परावृत्ते వెనుకకుమఱలినది.

अपिहितम् అపిహితమ్, अ० त्रि० आच्छादिते కప్పఁబడినది.

अपूर्वता అపూర్వతా, आ० स्त्री० प्रमाणान्तराविषयीकरणरूपे षड्विधलिङ्गेषु तृतीयलिङ्गे ఇతర ప్రమాణములచే నెఱుఁగఁబడుటయను

నది లేనట్టి స్వరూపము గల యొకలింగము, షడ్విధలింగములలో మూడవది

अपेक्षित అపేక్షితః, అం త్రిం अभिलषिते కోరఁబడినట్టిది.

अपोहितम् అపోహితమ్, అం త్రిం अपाकृते 'అపాకృతమ్' చూ

अप्रमत्त అప్రమత్తః, అం త్రిం सावधाने జాగరూకత (ఎచ్చరిక) గలవాఁడు —शस्तम् —శస్తమ్, అం త్రిం अविहिते శాస్త్రముచే విధింపఁబడనిది. —स्तुतम् —స్తుతమ్, అం త్రిం प्रकरणाप्राप्ते ప్రకరణవిరుద్ధము, సందర్భములేనిది, అసంగతము. —हतम् —హతమ్, అం త్రిం हलाद्यकृष्टभूमौ దున్నని నేల.

अप्राकृत అప్రాకృతః, అం త్రిం अलोक-सामान्ये లోకసామాన్యముగానిది, ప్రకృతిజన్యముగానిది, దివ్యమయినది.

अभिकृति. అభికృతిః, ఇం స్త్రీం पञ्चविंशच्छन्दसि ఇరువదియైదవ ఛందస్సు, पञ्चविंशति-सङ्ख्यायाम् ఇరువదియైదు. —क्लृप्त —క్లృప్తః, అం త్రిం अभिसमर्थिते చక్కఁగా సమర్థింపఁబడినది, अभिप्रकाशिते తెల్లగాఁ బ్రకాశింపఁజేయఁబడినది, వెలువరింపఁబడినది. —गतः —గతః, అం త్రిం सेविते సేవింపఁబడినది. —गतिः —గతిః, ఇం స్త్రీం आश्रयणे ఆశ్రయించుట. —गीतम् —గీతమ్, అం నం शोभनगीते చక్కని గానము (పాట). —घात —ఘాతః, అం పుం प्रहारे కొట్టుట, దెబ్బ; सम्बन्धे సంబంధము. —घातिः —ती —ఘాతిః —తీ, ఇం న్ం పుం रिपौ శత్రువు. —जात. —జాతః, అంపుం साङ्गवेदाध्यायिनि సాంగముగా వేదమును జదివినవాఁడు. త్రిం कुलीने గొప్పవంశమునఁ బుట్టినవాఁడు, पण्डिते పండితుఁడు, न्याय्ये న్యాయముఁ దప్పనిది· —जित. —జిత్, అం పుం 'अभिजित्' ప్రా 'అభిజిత్' చూ —तप्त —తప్తః, అం త్రిం पीडिते బాధింపఁబడినవాఁడు. —द्रुत —ద్రుతః, అం త్రిం कृताभिद्रवणे పాటిపోయినవాఁడు. —नीतम् —నీతమ్, అం త్రిం संस्कृते సంస్కరింపఁబడినది, न्याय्ये న్యాయము దప్పనిది, యుక్తము, अमर्षवति కోపముగలది. —नीति —నీతిః, ఇం స్త్రీం अभिनये అభినయించుట, कृपायाम् దయ. —नेता —నేతా, ఋం పుం अभिनयकर्तरि అభినయించెడివాఁడు. —प्रेत —ప్రేతః, అం త్రిం सम्मते సమ్మతము, अभीष्टे కోరఁబడినది. —भूत —భూతః, అం త్రిం इतिकर्तव्यता-विमूढे కర్తవ్యము దోఁపనివాఁడు, अवमानिते అవమానింపఁబడినవాఁడు. —भूति. —భూతిః, ఇం స్త్రీం अभिभवे తిరస్కారము. —मत —మతః, అం త్రిం अभिप्रेते 'అభిప్రేతః' చూ —यात —యాతః, అం త్రిం स्वय-प्राप्ते స్వయముః ప్రాప్తించినది —याति యాతిః, ఇం పుం शत्रौ శత్రువు —युक्त —యుక్తః, అం త్రిం तत्परे అత్యాసక్తిఁగలవాఁడు, परै रुद्धे శత్రువులచే నడ్డగింపఁబడినవాఁడు; ज्ञानिनि తత్త్వవేత్త; प्रति-वादिनि ప్రతివాది —योक्ता —యోక్తా, ఋం పుం विवादकर्तरि వివాదకర్త, వాది. —व्यक्त —వ్యక్తః, అం త్రిం सर्वत. प्रत्यक्षे చక్కఁగా గోచరమైనట్టిది —व्यक्ति —వ్యక్తిః, ఇం స్త్రీం प्रत्यक्षे గోచరమగుట; प्रतिबिम्बे ప్రతిబింబము. —व्याप्ति —వ్యాప్తిః, ఇం స్త్రీం सर्वतो व्याप्तौ అంతటను వ్యాపించుట. —शस्त —శస్తః, అం త్రిం अगम्यागमनादि-दूषिते పరస్త్రీగమన బ్రహ్మహత్యాది దోషములచే నిందింపఁబడినవాఁడు, मृषापवाद-ग्रस्ते లేని దోషము ఆరోపింపఁబడినవాఁడు పుం नृपे రాజు. —शस्ति —శస్తిః, ఇం స్త్రీం याचनायाम् యాచించుట, लोकापवादे లోక

నింద. -षिक्त.-షిక్తః,అం॰త్రిం॰अभिषेचिते అభిషేకింపఁబడినవాఁడు -षुतम् -షుతమ్, అం॰నం॰काञ्जिके పులియఁబెట్టిన కడుగునీళ్లు, కలి. -ष्टुतम -ష్టుతమ్, అం॰త్రిం॰ प्रणुते స్తోత్రము చేయఁబడినది -हत -హతః, అం॰త్రిం॰ताडिते కొట్టఁబడినది, विद्धे రంధ్రము వేయఁబడినది. -हितम् -హితమ్, అం॰త్రిం॰भाषिते చెప్పఁబడినది.

अभीप्सितम् అభీప్సితమ్, అం॰త్రిం॰ प्रियवस्तुनि ఇష్టవస్తువు.

अभ्यनूक्तम् అభ్యనూక్తమ్, అం॰త్రిం॰प्रकाशिते ప్రకటింపఁబడినది -मित -మితః, అం॰త్రిం॰ रोगिणि రోగి. -र्हित -ర్హితః, అం॰త్రిం॰ उचिते యోగ్యుఁడు, श्रेष्ठे శ్రేష్ఠుఁడు

अभ्यागत అభ్యాగతః,అం॰పుం॰अतिथौ అతిథి, दृष्टपूर्वे गृहागते పూర్వము చూడఁబడి యింటికి వచ్చిన యతిథి. త్రిం॰ सम्मुखागते ఎదుటికి వచ్చినవాఁడు. -घात -ఘాతః, అం॰పుం॰ चौर्याद्यनर्थोपदेशे దొంగతనము మున్నగు ననర్థముల నుపదేశించుట. దురవ్యాసములలోనికిదింపుట. -हित -హితః, అం॰త్రిం॰वृद्धिगते వృద్ధినొందినది పుం॰ इन्धनादिभिरुपचितेऽग्नौ ప్రజ్వలింపఁజేయఁబడిన యగ్ని

अभ्युदित. అభ్యుదితః, అం॰పుం॰ सूर्योदयकाले सुप्ते సూర్యోదయకాలమునఁ నిద్రించువాఁడు. प्रकाशिते ప్రకటమయినట్టిది -द्यतम् -ద్యతమ్, అం॰త్రిం॰ अयाचितोपनीतेऽन्नादौ యాచింపకయే లభించినట్టి యన్నము మున్నగునది. आभिमुख्येन स्थापिते ఎదుటఁ బెట్టఁబడినది -पेत -పేతః, అం॰త్రిం॰ स्वीकृते అంగీకరింపఁబడినది.

अभ्यूहित అభ్యూహితః, అం॰త్రిం॰ ज्ञाते కనిపట్టఁబడినది

अभ्रलिप्ती అభ్రలిప్తీ, ఈం॰సీం॰अल्पैरभ्रैर्लिप्ताया दिवि కొద్ది కొద్ది మబ్బులచే వ్యాపింపఁబడిన యాకాశము.

अम्बूकृतम् అమ్బూకృతమ్, అం॰నం॰सनिष्ठीववाचि తుంపురులతోఁగూడినమాట

अयन्त्रितम् అయన్త్రితమ్ అం॰త్రిం॰ निरर्गले అడ్డులేనిది -स्कान्त -స్కాన్తః, అం॰పుం॰ चुम्बकाश्मनि సూదంటుఱాయి.

अयाचितम् అయాచితమ్, అం॰నం॰अमृतवृत्तौ యాచింపక జీవించుట త్రిం॰ याचनं विना लब्धे యాచింపక లభించినట్టిది

अरुन्धती అరున్ధతీ, ఈం॰సీం॰ वसिष्ठभार्यायाम् అరంజోతి, వసిష్ఠుని భార్య. जिह्वाग्रे నాలుక కొన.

अर्कव्रतम् అర్కవ్రతమ్, అం॰నం॰राज्ञा व्रतविशेषे పన్నువసూలు చేయుట. -लता -లతా, ఆం॰సీం॰ जातधातक्याम् సురగుడు †.

अर्थपति అర్థపతిః, ఇం॰పుం॰ कुबेरे కుబేరుఁడు, राज्ञि రాజు.

अर्थापत्तिः అర్థాపత్తిః, ఇం॰సీం॰ अलङ्कारभेदे ఒక యలంకారము, जीवतश्चैत्रस्य गृहाभावदर्शनेन बहिर्भावस्यादृष्टस्य कल्पनायाम् ఆఱు ప్రమాణములలో నొకటి. బ్రదికియున్న చైత్రుఁడు ఇంటిలోఁ గనఁబడకుండుటను బట్టి వెలుపల వానియునికిని ఊహించుట

अर्धतिक्त అర్ధతిక్తః, అం॰పుం॰ नेपालनिम्बे నేపాళవేము †

अर्शोऽहित అర్శోఽహితః, అం॰పుం॰ भल्लातके జీడి †, सूरणे కంద †.

अलङ्कर्ता అలఙ్కర్తా, ఋం॰పుం॰ अलङ्करिष्णौ శృంగారించుకొను స్వభావము గలవాఁడు -ङ्कृत -ఙ్కృతః, అం॰త్రిం॰भूषिते అలంకరింపఁబడినవాఁడు. -ङ्कृति -ఙ్కృతిః, ఇం॰సీం॰भूषणे ఆలంకారము, సొమ్ము. అలంకరించుట, उपमादिषु ఉపమాద్యలంకారము

—सता —సతా, आ० सी० आलस्ये సోమరి తనము. —क्षित. —క్షితః, अ० त्रि० अज्ञाते ఎఱుఁగఁబడనిది.

अवगतम् అవగతమ్, अ० त्रि० विदिते తెలియఁబడినది. —गति. —గతిః, इ० सी० ज्ञाने జ్ఞానము, ఎఱుఁగుట —गीत —గీతః, अ० त्रि० लोकगर्हिते నలుగురిచేత నిందింపఁబడినవాఁడు, मुहु दृष्टे మాటిమాటికి చూడఁబడినవాఁడు मुहुर्गीते మరలమరల గానము చేయఁబడినది, दुष्टे దుష్టుఁడు पु० जनापवादे లోకనింద. —घात. ఘాతః, अ० पु० अवहनने వడ్లు మున్నగువానిని దంచుట ताडने దెబ్బ —ज्ञातम् —జ్ఞాతమ్. अ० त्रि० अवमानिते అవమానింపఁబడినది. न० अशुभे అ(ఓ)గాత్యము, చెఱుపు. —दातः —దాతః, अ० पु० श्वेते తెలుపువన్నె, पीते పసుపువన్నె. त्रि० शुक्लगुणविशिष्टे తెల్లనిది, पीतवर्णवति పచ్చనిది, मनोज्ञे రమ్యము, निर्मले నిర్మలము. —धूत. —ధూతః, अ० त्रि० उत्क्षिप्ते చిమ్మఁబడినది, सर्वबन्धविनिर्मुक्ते ज्ञानिनि అన్నిబంధములనుండి చక్కఁగా విడివడిన జ్ఞాని. అవధూత, तिरस्कृते తిరస్కరింపఁబడినది, निवर्तिते మఱలింపఁబడినది, वायौ వాయువు, अतिवर्णाश्रमिणि వర్ణాశ్రమముల కతీతుఁడయినవాఁడు. —धृत —ధృతః, अ० त्रि० आकर्णिते వినఁబడినది; निश्चिते నిర్ధారింపఁబడినది —धृति —ధృతిః, इ० सी० अवधारणे 'అవధారణమ్' చూ॥ —ध्वस्तम् —ధ్వస్తమ్, अ० त्रि० अवचूर्णिते పొడిచేయఁబడినది; परित्यक्ते విడువఁబడినది, निन्दिते నిందింపఁబడినది. —नत —నతః, अ० त्रि० आनते క్రిందికి వంగినది; नम्रे అణఁకువగలవాఁడు. —नति —నతిః, इ० सी० विनये నమ్రత, అణఁకువ —निक्त —నిక్తః, अ० त्रि० क्षालिते కడుగఁబడినది —पात —పాతః, अ० पु० रन्ध्रे రంధ్రము, निपाते క్రిందఁబడుట, गजग्रहणगर्ते ఏనుఁగులనుఁబట్టెడు గొయ్యి. —प्लुत —ప్లుతః, अ० त्रि० अवतीर्णे దిగినట్టిది, सहसाऽवतीर्णे అకస్మాత్తుగా వచ్చిపడినట్టిది —मतम् —మతమ్, अ० त्रि० अवमानिते అవమానింపఁబడినది. —मन्ता —మన్తా, ऋ० त्रि० अवमानकर्तरि అవమానించెడివాఁడు. —रत —రతః, अव्य० पश्चादर्थे తరువాత, వెనుక. —रति —రతిః, इ० सी० उपरामे చాలించుట. —रस्तात् —రస్తాత్, अव्य० पश्चादर्थे వెనుక. —लिप्त —లిప్తః, अ० त्रि० गर्वेण विवेकहीने గర్వముచే వివేకము చెడినవాఁడు, कृतालेपने పూయఁబడినది, అలుకఁబడినది. —सक्त: —సక్తః, अ० त्रि० लग्ने తగిలినట్టిది, కలసినట్టిది. —सितम् —సితమ్ अ० त्रि० परिपक्वमर्दितधान्ये నూర్చిన ధాన్యము; अवसानं गते సమాప్తినొందినది; विदिते తెలియఁబడినది, निश्चिते నిశ్చయింపఁబడినది. —स्थितम् —స్థితమ్. अ० त्रि० आसीने కూర్చుండినది. स्थिते ఉండినది. दृढे దృఢమయినది. —स्थिति. —స్థితిః, इ० सी० अवस्थाने ఉనికి, స్థితి. —हस्त —హస్తః, अ० पु० हस्तपृष्ठे ముంజేయి. —हितम् —హితమ్, अ० त्रि० सावधाने ఎచ్చరికగలది, विज्ञाते ఎఱుఁగఁబడినది, प्रवेशिते ప్రవేశపెట్టఁబడినది, निहिते ఉంచఁబడినది. —हेत —హేతః, अ० पु० विमीतके తాండ్రి. —क्षुतम् —క్షుతమ్, अ० न० उपरिकृतक्षुते పైనఁ దుమ్ముట.

अवारित అవారితః, अ० त्रि० अकृतवारणे అడ్డగింపఁబడనివాఁడు.

अविकृति అవికృతిః, इ० सी० मूलप्रकृतौ మూలప్రకృతి. त्रि० विकृतिभिन्ने వికారములకు వేఱైనది. —गीतम् —గీతమ్, अ० त्रि० अनिन्दिते ప్రశస్తమైనది. —ज्ञातम्

–ज्ञातम् –జ్ఞాతమ్. अ० त्रि० अविदिते ఎఱుఁగఁబడనిది. परमात्मनि పరమాత్మ. –दितम् –దితమ్. अ० त्रि० अव्याकृते మూలప్రకృతి. अज्ञाते ఎఱుఁగబడనిది. –नत –నతః. अ० त्रि० उन्नते ఎత్తైనది వంగనిది. –नीत. –నీతః. अ० त्रि० समुद्धते అణఁకువలేనివాఁడు. –नीता –నీతా. आ० सी० कुलटायाम् లంజుటాలు. –भक्तम् –భక్తమ్. अ० त्रि० अभिन्न వేఱు వేఱుగా నుండనట్టిది. బ్రహ్మము. ఆత్మ. –मुक्तम् –ముక్తమ్. अ० न० काश्याम काశీక్షేత్రము. –रतम् –రతమ్. अ० न० सन्तते ఎడతెగవియునికి. त्रि० तद्वति ఎడతెగనియునికిగలది. –रति –రతిః. इ० सी० विषयासक्त्याम् విషయాభిలాష. –श्रान्तम् –శ్రాన్తమ్. अ० न० अनवरते ఎడతెగనియునికి. त्रि० विश्रान्तिरहिते విశ్రాంతి (విరామము) లేనిది –श्वस्तः –శ్వస్తః. अ० त्रि० विश्वासानर्हे నమ్మఁదగనిది.

अवेक्षिता అవేక్షితా. ऋ० त्रि० सावधाने హెచ్చరికగలవాఁడు.

अव्याकृतम् అవ్యాకృతమ్. अ० न० अनिर्वाच्ये प्रधाने అనిర్వాచ్యమైన మూలప్రకృతి.

अशक्तता అశక్తతా. आ० सी० असमर्थतायाम् శక్తిలేమి –ङ्कितम् –ఙ్కితమ్. अ० त्रि० असन्दिग्धे సందేహములేనిది.

अशाश्वतः అశాశ్వతః. अ० त्रि० दृष्टनष्टप्राये క్షణికము. అస్థిరము.

अशिक्षित అశిక్షితః. अ० त्रि० अनिपुणे శిక్షణలేనట్టివాఁడు. అయోగ్యుఁడు.

अश्मजाता అశ్మజాతా. अ० सी० पुत्रधात्र्याम् పుత్రదాత్రి †.

अश्वतिक्त. అశ్వతిక్తః. अ० पु० तृणनिम्बे నేలవేము †. –पति –పతిః. इ० पु० कैकेये కైకేయరాజు.

अष्टमूर्ति అష్టమూర్తిః. इ० पु० शिवे పంచభూతములు సూర్యుఁడు చంద్రుఁడు జీవుఁడు అనెడి యెనిమిది రూపములుగల శివుఁడు. పరమేశ్వరుఁడు.

अष्टारक्त అష్టారక్తః. अ० पु० क्षुद्रापमार्गे ఎఱ్ఱయుత్తరేను †.

असवीतः అసంవీతః. अ० त्रि० दिगम्बरे వస్త్రరహితుఁడు. –स्कृत –స్కృతః. अ० त्रि० अनुपनीते వడుగుగానివాఁడు, सस्कारविहीने సంస్కారము (శుద్ధి) లేనిది –स्तुत –స్తుతః. अ० त्रि० अपरिचिते పరిచయములేనివాఁడు. अन्यस्मिन् పరాయివాఁడు. –हतः –హతః. अ० पु० सेनाना पृथक्वृत्तिमति व्यूहे సేనలు వేఱు వేఱు పద్ధతిని నిలిచియుండునట్టి శకట క్రౌంచ పద్మాది రూపమగు వ్యూహము. त्रि० असलग्ने కలసియుండనట్టిది.

असङ्ख्यातः అసఙ్ఖ్యాతః. अ० त्रि० अकृतसङ्ख्ये లెక్కపెట్టఁబడనిది. –ङ्गत –ఙ్గతః. अ० त्रि० अनुचिते పొసఁగనిది; सङ्गतिरहिते చేరికలేనిది –ङ्गति –ఙ్గతిః. इ० सी० अलङ्कारभेदे ఒకయలంకారము. त्रि० सङ्गतिरहिते చేరికలేనిది. –त्कृतम् –త్కృతమ్. अ० त्रि० सत्कारशून्ये సత్కరింపఁబడనిది. –म्भूति –మ్భూతిః. इ० सी० प्रकृतौ ప్రకృతి. మాయ. ఈశ్వరోపాధి –म्भृतः –మ్భృతః. अ० त्रि० नैसर्गिके స్వాభావికము, సహజము. –म्मत. –మ్మతః. अ० त्रि० अनभिप्रते సమ్మతముగానిది. –हता –హతా. आ० सी० असहने ఓర్వమి

असाम्प्रतम् అసామ్ప్రతమ్. अव्य० अयुक्ते తగదు, అయుక్తము.

असिहेति అసిహేతిః. इ० पु० नैस्त्रिंशिके అడ్డకత్తి ఆయుధముగాఁగలవాఁడు

अस्खलितम् అస్ఖలితమ్. अ० त्रि० अप्रतिहते

అడ్డులేనిది, स्खलनरहिते జాఱనిది
अस्तंगतः అస్తంగతః, అం త్రిం अस्तमिते అస్త మిల్లినది, అస్తమించినట్టిది.
अस्तमित· అస్తమితః, అం త్రిం दरिद्रे దరిద్రుఁడు; अस्तंगते 'అస్తంగతః' చూ
अहंकृतः అహంకృతః, అం త్రిం अहङ्कारवति అహంకారముగలవాఁడు —कृति —కృతిః, ఇం సీం गर्वे గర్వము; अहंकारे అహంకారము.
अहम्मति· అహమ్మతిః, ఇం సీం अज्ञाने అజ్ఞానము, అవిద్య.
अहः(हर्)पतिः అహః(హర్)పతిః ఇంపుం सूर्ये సూర్యుడు
अहस्पति అహస్పతిః, ఇం పుం अधिकमासे అధికమాసము
अहिकान्तः అహికాన్తః, అం పుం समीरे వాయువు. —पति. —పతిః, ఇంపుం व सुकि-नागे వాసుకిః आदिशेषे ఆదిశేషుఁడు.
अहो बत అహో బత, अव्यं अनुकम्पायाम् జాలి, దయ, खेदे దుఃఖము, सम्बोधने సంబోధించుట.
अक्षधूर्त· అక్షధూర్తః, అం పుం द्यूतकारे జూదరి. —वती —వతీ, ఈం సీం द्यूते జూదము, పాచికలాట.
अक्षिगत అక్షిగతః, అం త్రిం द्वेष्ये ద్వేషింపఁదగినవాడు.

त ५ త 5

अकामहतः అకామహతః, అం త్రిం सर्वत्र वीतरागे బ్రహ్మలోకపర్యంతముగలసకల విషయ సౌఖ్యములయందాసక్తి లేనివాఁడు.
अग्निमारुति· అగ్నిమారుతిః, ఇంపుం अगस्त्ये అగస్త్యుఁడు.
अचलभ्राता అచలభ్రాతా, ఋం పుం बौद्धगणाधिपविशेषे ఒక బౌద్ధగణాధ్యక్షుఁడు.
अचिरद्युति అచిరద్యుతిః, ఇం సీం क्षणप्रभायाम् మెఱుపు.
अजिगीषुता అజిగీషుతా, ఆం సీం कासीये జయేచ్ఛలేకపోవుట
अञ्जनावती అఞ్జనావతీ, ఈం సీం ईशानदिग्गजभार्यायाम् ఈశాన్య దిగ్గజముయొక్కభార్య.
अतद्व्यावृत्ति· అతద్వ్యావృత్తిః, ఇం సీం अनात्मनिरसने అనాత్మనిరసనము. "ఇది కాదు, ఇది కాదు" అని బ్రహ్మభిన్నమైన దానిని (దృశ్యమును) త్రోసిపుచ్చుట.
अतिजगती అతిజగతీ, ఈం సీం त्रयोदशाक्षराया वृत्तौ పదుమూఁడక్షరములు గల వృత్తము: त्रयोदशसङ्ख्यायाम् పదుమూఁడు.
—मानिता —మానితా, ఆం సీం आत्मनि पूज्यत्वबुद्धौ తనను గొప్పగా భావించుకొనుట. —वाहित· —వాహితః, అం త్రిం गमिते పొందింపఁబడినవాఁడు. —शक्तिता —శక్తితా, ఆం సీం वीरसामर्थ्ये వీరుని సమర్థత
—शयोक्ति —శయోక్తిః, ఇం సీం अत्युक्तौ 'అత్యుక్తిః' చూ —श(शा)यितम् —శ(శా)యితమ్, అం త్రిం अधिके అధికము.
—हसितम् —హసితమ్, అం నం अतिशयहास्ये హెచ్చయిన నవ్వు.
अतीताद्वैतम् అతీతద్వైతమ్, అం నం प्रत्यगात्मतत्त्वे ప్రత్యగాత్మతత్త్వము. త్రిం अद्वैते అద్వైతము.
अत्यन्तयुक्ति· అత్యన్తయుక్తిః, ఇంసీం रतिबन्धभेदे ఒక రతిబంధము.
अदितेस्सुत. అదితేస్సుతః, అంపుం आदितेये సూర్యుఁడు.
अधिदेवताः అధిదేవతాః, ఆం సీం బం मनोबुद्धीन्द्रियादीनामनुग्राहकेष्वधिदेवतेषु चन्द्रबृहस्पत्यादिषु మనోబుద్ధీంద్రియాదుల ననుగ్రహించెడి దేవతలయిన చంద్రుఁడు బృహస్పతి మొ॥ [यथा— मनसश्चन्द्र,

बुद्धे बृहस्पतिः, चित्तस्य क्षेत्रज्ञः, अहङ्कारस्य रुद्रः, त्वचः वायुः, चक्षुषः सूर्यः, श्रोत्रस्य दिशः, जिह्वाया वरुणः, घ्राणस्याश्विनौ, वाचोऽग्निः, पाणेरिन्द्रः, पादस्य विष्णुः, पायोर्मृत्युः, उपस्थस्य प्रजापतिः, प्राणापानव्यानोदानसमानानां सद्योजातवामदेवाघोरतत्पुरुषेशाना इति ఎల్లన — మనస్సునకు చంద్రుఁడు, బుద్ధికి బృహస్పతి, చిత్తమునకు క్షేత్రజ్ఞుఁడు, అహంకారమునకు రుద్రుఁడు, చెవికి దిక్కులు (దిగ్దేవతలు), త్వగింద్రియమునకు వాయువు, నేత్రమునకు సూర్యుఁడు, జిహ్వకు వరుణుఁడు, ఘ్రాణేంద్రియమునకు అశ్వినీ దేవతలు, వాక్కునకు అగ్ని, హస్తమునకు ఇంద్రుఁడు, పాదమునకు విష్ణువు, పాయువునకు మృత్యువు, ఉపస్థేంద్రియమునకు ప్రజాపతి, పంచప్రాణములకు సద్యోజాత-వామదేవ-అఘోర-తత్పురుష-ఈశానులు]. –दैवतम् –దైవతమ్, अ० न० पुरुषे పురుషుఁడు, హిరణ్యగర్భుఁడు; देवताविषयदर्शने దేవతావిషయకమగు దర్శనము. –वासितः –వాసితః, अ० त्रि० सजातगन्धे పరిమళింపఁజేయఁబడినది, कृताधिवासे నివాసముగా చేసికొనఁబడినది.

अध्यग्निकृतम् అధ్యగ్నికృతమ్, अ० न० अग्निसन्निधौ पित्रादिदत्ते स्त्रीधने అగ్ని యెదుట స్త్రీకి చదివింపఁబడిన ధనము.

अध्यापयिता అధ్యాపయితా, ऋ० त्रि० उपाध्याये ఉపాధ్యాయుఁడు.

अनङ्गमाता అనఙ్గమాతా, ऋ० सी० अलक्ष्म्याम् లక్ష్మి, లక్క.

अननुगतम् అననుగతమ్, अ० न० आत्मतत्त्वे ఆత్మతత్త్వము, దేనినిఁగూడ అనుసరించియుండని ఉనికిగలది.

अनन्तमूर्तिः అనన్తమూర్తిః, इ० पु० देशतः कालतः वस्तुतः स्वरूपतः तावत्परिच्छेदरहितस्वभाववति परमात्मनि దేశమునుబట్టి కాని కాలమునుబట్టికాని వస్తువునుబట్టికాని స్వరూపమునుబట్టికాని పరిచ్ఛేదమునొందుట యనునది లేని స్వభావముగల పరమాత్మ, అద్వితీయ స్వరూపము –रितम् రితమ్, अ० त्रि० अव्यवहिते వ్యవధానము లేనిది, సందులేనిది.

अनन्यवृत्तिः అనన్యవృత్తిః, इ० त्रि० एकाग्रचित्ते ఏకాగ్రచిత్తముగలవాఁడు.

अनपयति అనపయతి, अव्य० प्रातरर्थे ప్రాతఃకాలము.

अनवरतम् అనవరతమ్, अ० न० उत्कृष्टे శ్రేష్ఠము; सन्तते ఎడతెగని యునికి. त्रि० तद्वति ఎల్లప్పుడు నుండునది. –स्थित –స్థితః, अ० त्रि० अव्यवस्थिते నిలుకడలేనిది. –स्थिति –స్థితిః, इ० सी० चापले చపలత, నిలుకడ లేమి.

अनहङ्कृतिः అనహంకృతిః, इ० सी० गर्वाभावे గర్వము లేమి. त्रि० अहंकारशून्ये అహంకారములేనిది

अनार्यतिक्तः అనార్యతిక్తః, अ० पु० भूनिम्बे నేలవేము †.

अनुकूलता అనుకూలతా, आ० सी० अनुकूलभावे అనుకూలముగా నుండుట –गवन्ती –గవన్తీ, ई० सी० वल्याम् బట్టమొదటిబద్దె –पपत्तिः –పపత్తిః, इ० सी० अभावे లేమి, असङ्गतौ సందర్భములేమి. –परत. పరతః, अ० त्रि० अविरते విరామముఁజెందనివాడు. –पस्कृतम् –పస్కృతమ్, अ० त्रि० अविकृते వికారమునొందనిది; अविगर्हिते నిందితము గానిది. –पहित. –పహితః, अ० त्रि० निरुपाधिके ब्रह्मणि సర్వోపాధి విరహితమైన బ్రహ్మపదార్థము. –पाकृत –పాకృతః, अ० पु० उपाकरणरहिते पशौ మంత్రస్పర్శ లేని పశువు. –प्रभूत. –ప్రభూతః, अ० त्रि०

अनुव्याप्ते అంతటను వ్యాపింపఁబడినట్టిది –भविता –భవితా, ऋ० त्रि० चेतने అనుభవించెడువాఁడు, తెలిసికొనెడివాఁడు. –वर्तित వర్తితః, अ० त्रि० सेविते సేవింపఁబడినది. –विहितः –విహితః, अ० त्रि० अनुवर्तिनि అనుకూలుఁడు –शासित –శాసితః, अ० त्रि० अनुशिक्षिते అనుశాసనము (ఆజ్ఞ) పొందినవాఁడు. –शासिता –శాసితా, ऋ० त्रि० नियन्तारि నాయకుఁడు; प्रशासितरि శాసించెడివాఁడు, ఆజ్ఞాపించెడివాఁడు. –सन्ततम् –సన్తతమ్, अ० त्रि० अनुस्यूते ఎడతెగనిది; अनुगते అనుసరించియుండునది.

अपचायितम् అపచాయితమ్, अ० त्रि० पूजिते పూజింపఁబడినది –पात्रित –పాత్రితః, अ० त्रि० ज्ञातिभिर्भिन्नोदकीकृते కులములో నుండి వెలివేయఁబడినవాఁడు –मृषितम् –మృషితమ్, अ० न० अविसष्टवाक्ये స్పష్టముగానిమాట. –रव्रत –రవ్రతః, अ० पु० सूर्ये సూర్యుఁడు. –राजित –రాజితః, अ० पु० एकादशरुद्रेष्वन्यतमे ఏకాదశరుద్రులలో నొకఁడు. यज्ञविशेषे ఒక యజ్ఞము; गृहधूपे ఇంటి ధూపము, मुनिभेदे ఒకముని, विष्णौ విష్ణువు; इन्द्ररथे ఇంద్రుని రథము. त्रि० अजिते జయింపఁబడనివాఁడు. –राजिता –రాజితా, आ० सी० उमायाम् పార్వతి, ईशानविदिशि ఈశాన్యదిక్కు: हिरण्यगर्भपुर्याम् బ్రహ్మలోకము, హిరణ్యగర్భపురి; जयायाम् తక్కిలి †, शेफालिकायाम् నల్లవావిలి †; शङ्खिन्याम् కట్లతీఁగె †; कोष्ट्रयाम् నల్లనేలగుమ్మడు †; विष्णुक्रान्तायाम् విష్ణుక్రాంత †; गिरिकर्ण्याम् దింౘెన †. शणपर्ण्याम् సోమిదము †. –वर्तित –వర్తితః, अ० त्रि० सञ्चलिते కదలికనొందినది –वारितम –వారితమ్, अ० त्रि० अन्तर्हिते అంతర్ధానము నొందినది, మఱుఁగువడినది, కప్పఁబడినది. –सारितम् –సారితమ్, अ० त्रि० उत्सारिते తొలఁగింపఁబడినది. –सिद्धान्त –సిద్ధాన్తః, अ० पु० अपकृष्टे सिद्धान्ते తప్పుడు సిద్ధాంతము –हसितम् –హసితమ్, अ० न० अतिध्वनियुते दुर्हसिते మిక్కిలి ధ్వనిగల చెడ్డనవ్వు. –हस्तित –హస్తితః, अ० त्रि० निरस्ते తొలఁగింపఁ (తిరస్కరింపఁ) బడినది

अप्रतिपत्ति అప్రతిపత్తిః, इ० सी० इतिकर्तव्यतावैकल्ये ఎట్లు చేయునదియుఁ దోఁపకుండుట, अज्ञाने అజ్ఞానము.

अप्राप्तप्राप्ति అప్రాప్తప్రాప్తిః, इ० सी० पूर्वमप्राप्तस्य प्राप्तौ పూర్వము లభించియుండనిది క్రొత్తగా లభించుట.

अब्जिनीपति అబ్జినీపతిః, इ० पु० सूर्ये సూర్యుఁడు

अभिगृहीत అభిగృహీతః, अ० त्रि० संयोजिते కూర్పఁ (చేర్పఁ) బడినది. –निर्मुक्त –నిర్ముక్తః, अ० पु० सूर्यास्तकाले निद्रागते సర్యదె వేళ నిద్రించునట్టివాఁడు. –निर्वृत्ति –నిర్వృత్తిః, इ० सी० सिद्धौ సిద్ధించుట, కలుగుట. –भानितम् –భానితమ్, अ० न० सुरते రతి. –मर्शितः –మర్శితః, अ० त्रि० सस्पृष्टे చేతితో విముఁడబడినది, ఒరపిడి చేయఁబడినది, स्पृष्टे తాఁకఁబడినది. –मानितम् –మానితమ్, अ० न० सुरते రతి त्रि० अभिमानयुक्ते అభిమానముగలది –लषितम् –లషితమ్, अ० त्रि० अभीप्सिते అభిలషించినట్టిది. –विनीत. –వినీతః, अ० त्रि० सर्वत शिक्षिते చక్కఁగా శిక్షణపొందినవాఁడు, వినయ సంపన్నుఁడు. –संपात –సంపాతః, अ० पु० युद्धे యుద్ధము. –सन्वृत्ति –సంవృత్తిః, इ० सी० व्यवहारे వ్యవహారము.

अभ्यनुज्ञात. అభ్యనుజ్ఞాతః, అం త్రిం आभिमुख्येन ज्ञाते సాక్షాత్తుగా నెఱుఁగఁబడినది.
अभ्यवहृतम् అభ్యవహృతమ్, అం త్రిం भक्षिते తినఁబడినది.
अभ्याकाङ्क्षितम् అభ్యాకాఙ్క్షితమ్, అం నం मिथ्याभियोगे మిథ్యా వివాదము, లేనిదాని నారోపించి పలుకుట
अभ्युपगत. అభ్యుపగతః, అం త్రిం अङ्गीकृते అంగీకరింపఁబడినది, सूर्योदयकाले सुप्ते ప్రొద్దున నిద్దురపోవువాఁడు.
अभ्युपपत्ति అభ్యుపపత్తిః, ఇం సీం अनुग्रहे అనుగ్రహించుట, हितसम्पादनाहितनिवारणप्रवृत्तौ ప్రసన్నునిఁజేసికొనుట.
अमरावती అమరావతీ, ఈం సీం इन्द्रपट्टणे ఇంద్రుని పట్టణము; शिवक्षेत्रविशेषे ఒక శివక్షేత్రము
अमृतगति అమృతగతిః, ఇం సీం छन्दोविशेषे ఒక వృత్తము.
अमृतोद्भूतः అమృతోద్భూతః, అం పుం अरुणः पलाण्डौ నీరుల్లి.
अम्बुकिरातः అమ్బుకిరాతః, అం పుం कुम्भीरे మొసలి.
अरिष्टताति. అరిష్టతాతిః, ఇం త్రిం शिवंकरे మేలు చేయువాఁడు
अवकम्पितः అవకమ్పితః అం త్రిం कम्पिते కదలినట్టిది. పుం बुद्धभेदे ఒక బుద్ధుఁడు
–कलितम् –కలితమ్, అం త్రిం दृष्टे చూడఁబడినది –कुण्ठितम् –కుణ్ఠితమ్, అం త్రిం वेष्टिते చుట్టఁబడినది. –गणितम् –గణితమ్, అం త్రిం अवमनिते అవమానింపఁబడినది.
–गुण्ठितम् –గుణ్ఠితమ్, అం త్రిం वेष्टिते చుట్టఁబడినది, कृतावगुण्ठने ముసుఁగు వేసికొనఁబడినది. –गुण्डितः –గుణ్డితః, అం త్రిం चूर्णिते పొడి చేయఁబడినది. –चूर्णितः –చూర్ణితః, అం త్రిం चूर्णिते పొడిచేయఁబడినది: प्रेषिते పంపఁబడినది. –च्छुरितम् –చ్ఛురితమ్, అం నం अट्टहासे పెద్దగానవ్వుట
–तसित –తంసితః, అం త్రిం कृतावतंसे శిరోభూషణముగాఁ జేసికొనఁబడినది.
–धारितम् –ధారితమ్ అం త్రిం निश्चिते నిర్ధారణ చేయఁబడినది –धीरितम् –ధీరితమ్, అం త్రిం तिरस्कृते తిరస్కరింపఁబడినది. –पात्रित –పాత్రితః, అం త్రిం भिन्नोदकीकृते కులములో నుండి వేఱుచేయఁబడినవాఁడు. –पाशित. –పాశితః, అం త్రిం बद्धे కట్టఁబడినది. –भर्जित –భర్జితః, అం త్రిం अति दग्धे మాడ్చఁబడినది –मानितम् –మానితమ్, అం త్రిం तिरस्कृते పరాభవింపఁబడినది –रव्रत –రవ్రతః, అం పుం सूर्ये సూర్యుఁడు. –रोपित –రోపితః, అం త్రిం उद्वासिते ఎత్తివేయఁ(తొలఁగింపఁ)బడినది
–लम्बितम् –లమ్బితమ్, అం నం रतिबन्धभेदे ఒక రతిబంధము. త్రిం आश्रिते ఆశ్రయింపఁబడినది, वस्त्रादिना रुद्धे వస్త్రాదులచే అడ్డగింపఁబడినది, अधोलम्बायमाने క్రిందికి వ్రేలాడునది, शीघ्रे శీఘ్రము. –लोकित –లోకితః, అం పుం बुद्धविशेषे ఒక బుద్ధుఁడు త్రిం दृष्टे చూడఁబడినది. నం ईक्षणे చూపు.
–सन्नता–సన్నతా, ఆం సీం खेदे దుఃఖము.
–संसेत –స్రంసితః, అం త్రిం लम्बिते వ్రేలాడినట్టిది –हेलितम् –హేలితమ్, అం త్రిం अवमानिते అవమానింపఁబడినది.
अविक्रम्पित. అవిక్రమ్పితః, అం త్రిం अचलिते చలనము లేనివాఁడు, ధీరుఁడు. –चारितम् –చారితమ్, అం త్రిం अविवेचित వివేచన చేయఁబడనిది. –लम्बितम् లమ్బితమ్ అం నం वेगे శీఘ్రము; త్రిం वेगवति వేగము గలది
अव्यवस्थित. అవ్యవస్థితః, అం త్రిం व्यवस्थाऽनभिज्ञे కట్టుబాటు లేనివాఁడు

–स्थिति –స్థితిః, ఇం సీం व्यवस्थाऽभावे కట్టుబాటులేమి –हित: –హితః, అంత్రిం संसक्ते కదిసినది, కలసియున్నట్టిది.

अशनायित అశనాయితః, అం త్రిం क्षुधिते ఆఁకలిగొన్నవాఁడు.

अश्वत्थव्रतम् అశ్వత్థవ్రతమ్, అం నం बाल-वैधव्यदोषघ्ने व्रतविशेषे బాలవైధవ్య దోషమును బోఁగొట్టెడి ఒక వ్రతము.

अश्विनीसुतौ అశ్వినీసుతౌ, అంపుంద్విం स्वर्वैद्यौ దేవవైద్యులు.

असतीसुत: అసతీసుతః, అం పుం कुलटासुते అంకుటాలికొడుకు.

असदध्येता అసదధ్యేతా, ఋంత్రిం कुपाठिनि చెడ్డచదువుగలవాఁడు తప్పుఱసదువువాఁడు.

असमाहित అసమాహితః, అంత్రింविक्षिप्त-चित्ते ఏకాగ్రతలేని మనస్సుగలవాఁడు.

असहिष्णुता అసహిష్ణుతా, ఆంసీంअसहने ఓర్వమి

अक्षरपङ्क्ति అక్షరపఙ్క్తిః, ఇంసీంछन्दोभेदे ఒక ఛందస్సు. –विवर्त –వివర్తః, అంపుం द्यूतप्रभेदे ఒక (మాయ) జూదము.

त ६ త 6

अथर्वाधिपति. అథర్వాధిపతిః, ఇం పుం बुधे బుధుఁడు.

अनवधानता అనవధానతా, ఆం సీం प्रमादे ఏమఱుపాటు, అజాగ్రత్త.

अनिर्विण्णचेता అనిర్విణ్ణచేతాః, స్రం త్రిం अविरक्तचित्ते విసుగు(విరక్తి)పుట్టనిమనస్సుగలవాఁడు.

अनुलोमजात. అనులోమజాతః, అంత్రింब्राह्मणेन क्षत्रियायां क्षत्रियेण वैश्याया वैश्येन शूद्राया जातेषु బ్రాహ్మణునివలన క్షత్రియస్త్రీయందును క్షత్రియునివలన వైశ్యస్త్రీయందును వైశ్యునివలన శూద్రస్త్రీయందును బుట్టిన వాండ్రు

अपराप्रकृति అపరాప్రకృతిః, ఇంసీంप्रकृति-महदहङ्कारतन्मात्रेषु ప్రకృతి మహత్తత్త్వము అహంకారము ఆకాశము వాయువు అగ్ని జలము భూమి, నికృష్ట ప్రకృతి, అనాత్మ.

अपुनरावृत्ति అపునరావృత్తిః, ఇంసీంकैवल्ये కైవల్యము, మోక్షము, మరలపుట్టకుండుట

अप्सरसांपति అప్సరసాంపతిః, ఇం పుం इन्द्रे అచ్చరలమగఁడు, ఇంద్రుఁడు.

अब्धिनवनीतम् అబ్ధినవనీతమ్, అంనంचन्द्रे కడలివెన్న, చంద్రుఁడు, अमृते అమృతము.

अभावसम्पत्ति అభావసమ్పత్తిః, ఇం సీం दृश्यस्य मिथ्यात्वबुद्धौ జ్ఞాతృజ్ఞానజ్ఞేయ రూపమయిన దృశ్యము (త్రిపుటి) మిథ్య యనెడి బుద్ధి.

अमृतदीधिति అమృతదీధితిః, ఇంపుంसुधांशौ చంద్రుఁడు.

अर्धपारावत అర్ధపారావతః, అం పుం चित्रकण्ठे పావురము, గువ్వ, तित्तिरिपक्षिणि తిత్తిరిపక్షి –पुलायितम् –పులాయితమ్, అంనం अश्वस्य मण्डलगतिविशेषे మండలాకారమయిన గుఱ్ఱపునడక.

असिधाराव्रतम् అసిధారావ్రతమ్, అంనంसदा युवतीस्त्रीसान्निध्येऽपि मैथुनाभावे యువతియైన భార్య సన్నిధియందెల్లప్పు డుండియు సంగమము చేయమి, व्रतविशेषे తీక్ష్ణమైన ఒక వ్రతము, असम्भवकार्ये అసంభవమైన కార్యము –पत्रव्रतम् –పత్రవ్రతమ్, అంనం अश्वमेधव्रतविशेषे అశ్వమేధమునందలియొక వ్రతము.

त-सं प्रं త-సం ప్ర

अज्ञार्धनिपीडितम् అజ్ఞార్ధనిపీడితమ్, అం న रतिबन्धभेदे ఒక రతిబంధము

अत्यन्ताभावसम्पत्ति అత్యన్తాభావసమ్పత్తి

इ० सी० दृश्यस्य स्वरूपेणाप्यप्रतीतौ దృశ్య ప్రతీతియే లేకుండుట.

अधिकरणसिद्धान्त అధికరణసిద్ధాన్తః, अ० पु० सिद्धान्तविशेषे అన్య ప్రకరణసిద్ధిహేతువైన సిద్ధాంతవిశేషము

अभ्युपगमसिद्धान्त అభ్యుపగమసిద్ధాన్తః, अ० पु० न्यायाश्रयसिद्धान्तविशेषे న్యాయము నాశ్రయించియుండెడి సిద్ధాంతవిశేషము

थ २ థ 2

अथ అథ. अव्य० मङ्गले శుభము. अनन्तरे అంత, అంతట, తరువాత, आरम्भे ప్రారంభము, प्रश्ने ప్రశ్నించుట, कार्त्स्न्ये అంతకము, అంతు, సమస్తము, अङ्गीकारे అంగీకారము. अधिकारे అధికారము, समुच्चये సముచ్చయము. विकल्पे వికల్పము, सशये సంశయము; अन्वादेशे చెప్పినదానినే వేఱురీతిని చెప్పుట, प्रतिज्ञायाम् ప్రతిజ్ఞ. ? हेतौ కారణము; निदर्शने దృష్టాంతము. स्तुतौ స్తుతి. कण्ठसमीकृतौ కంఠమును సరి చేసికొనుట.

अथो అథో. अव्य० अधिकारभेदे అధికారవిశేషము. अप्यर्थे మఱియు. अथार्थेषु "అథ" చూ

अर्थ అర్థ. धा० (अर्थयते) उपयाच्ञायाम् యాచించుట.

अर्थ అర్థః, अ० पु० वित्ते ధనము. प्रकारे పద్ధతి. विषये విషయము. व्यवहारे వ్యవహారము. प्रयोजने ప్రయోజనము, शब्दानामभिधेये శబ్దముయొక్క అర్థము, अर्थशास्त्रे అర్థశాస్త్రము, मोक्षशास्त्रे మోక్షశాస్త్రము. वस्तुनि వస్తువు. हेतौ కారణము, निवृत्तौ మఱలుట; न्याये న్యాయము; अर्थनायाम् యాచించుట, अनुकूले అనుకూలము, अभिलाषे కోరిక, फले ఫలము; द्वितीयस्थाने లగ్నమునకు రెండవయిల్లు

अर्थात् అర్థాత్. अव्य० अर्थतइत्यर्थे 'అర్థతః' చూ

अर्थी అర్థీ, न्० त्रि० अनुजं विनि సేవకుఁడు. याचके యాచకుఁడు. धनिनि ధనవంతుఁడు. वादिनि వాది. सहाये తోడైనవాఁడు; अर्थयुक्ते అర్థసహితము.

अस्थि అస్థి, इ० न० कीकसे ఎముక, बीजे విత్తు

थ ३ థ 3

अतथा అతథా. अव्य० न तथेत्यर्थे అట్లుగాక

अतिथि అతిథిః, इ० त्रि० गृहागते అన్నార్థియై ఇంటికి వచ్చినవాఁడు, ఆగంతుకుఁడు; कोपे కోపము पु० कुशतनये కుశుని కుమారుఁడు, —थी —థీ. ई० सी० गृहागतायाम् అతిథియగు స్త్రీ

अत्यर्थम् అత్యర్థమ్, अ० न० अतिशये ఆధిక్యము. त्रि० तद्वति ఆధిక్యముగలది

अत्युक्था అత్యుక్థా. आ० सी० स्त्रीछन्दसि స్త్రీఛందస్సు

अनर्थ అనర్థః. अ० पु० हरौ విష్ణువు. त्रि० प्रयोजनरहिते ప్రయోజనము లేనిది, प्रतिकूले ప్రతికూలము; अर्थरहिते అర్థములేనిది

अनाथ అనాథః, अ० त्रि० स्वतन्त्रे స్వతంత్రుఁడు; नाथहीने దిక్కు లేనివాఁడు, అనద. —था —థా. आ० सी० विधवायाम् విధవ —स्था —స్థా. आ० सी० अनादरे ఆదరములేమి

अन्तस्थाः అన్తస్థాః. अ० पु० ब० यरलवेषु యరలవలు.

अन्यथा అన్యథా. अव्य० वितथे అసత్యము, अपरार्थे మఱియొకటి; दुष्टे చెడ్డది; अन्येन प्रकारेणेत्यर्थे మఱియొకవిధముగా.

अन्वर्थम् అన్వర్థమ్. अ० न० चुम्बनभेदे చుంబన (ముద్దు) విశేషము. त्रि० यथार्थे యథార్థమైనది; सार्थके అర్థముతోఁగూడినది.

अपथम् అపథమ్, अ० न० अव्य० अपमार्गे తప్పుత్రోవ. न० योनौ యోని. —न्था —న్థాః, न० पु० अपमार्गे తప్పుత్రోవ

अपार्थम् అపార్థమ్. अ० त्रि० अर्थशून्ये అర్థములేనిది. दुरर्थे తప్పర్థముగలది

अभ्रोत्थम् అభ్రోత్థమ్. अ० न० कुलिशे వజ్రాయుధము त्रि० अभ्रभवे మబ్బునఁబుట్టినది.

अमुथा అముథా. अव्य० एवप्रकारेणेत्यर्थे ఇట్లు. ఈ ప్రకారముగా.

अयथा అయథా. अव्य० उचितस्यान्यथात्वे తగనిపద్ధతి.

अर्थार्थी అర్థార్థీ. न० त्रि० इहामुत्र वा यद्भोगोपकरण तदभीप्सौ ఇహలోక సంబంధమయిన లేదా పరలోకసంబంధమైన భోగసాధనముల నభిలషించువాఁడు. भक्तविशेषे फलाभिलाषया यः भगवन्तं भजति तस्मिन् ఏదేని ఒక ఫలము నభిలషించి భగవంతుని భజించునట్టి భక్తుఁడు.

अल्पास्थि అల్పాస్థి. न० न० गिरिपीलुनि చిట్టీఁదు †.

अवस्था అవస్థా. आ० सी० देशकालकृतदशाविशेषे దేశకాలములచే నేర్పడిన దశ, स्थितौ స్థితి.

अव्यथ అవ్యథః, अ० पु० सर्पे పాము त्रि० निर्व्यथे దుఃఖములేనిది. —था —థా, अ० सी० हरीतक्याम् కరక †. चारट्याम् మెట్టతామర †. —थी థీ. न० पु० अश्वे గుఱ్ఱము.

अश्वत्थ అశ్వత్థః, अ० पु० बोधिद्रुमे రావి †, अर्के సూర్యుఁడు; अग्नौ అగ్ని, गर्दभाण्डे కలజువ్వి †. ससारवृक्षे సంసారవృక్షము न० जले నీరు —त्था —త్థా. आ० सी० आश्वयुजपूर्णिमायाम् అశ్వయుజపూర్ణిమ.

थ-सं० प्र० ధ-సం ప్ర

अग्निमन्थ అగ్నిమన్థః. अ० पु० श्रीपर्णे నెల్లి †.

अजवीथी అజవీథీ. ई० सी० दक्षिणमार्गे नक्षत्रविशेषाणा सज्ञाविशेषे దక్షిణమార్గమునఁగల నక్షత్రవిశేషములయొక్క ఒక సంజ్ఞ

अजहत्स्वार्था అజహత్స్వార్థా. आ० सी० अजहल्लक्षणायाम् 'అజహల్లక్షణ.' చూ

अतिकथ అతికథః. अ० त्रि० अश्रद्धेये శ్రద్ధవహింపఁగూడనిది नष्टधर्मे నశించినధర్మముగలది, नष्टे నశించినది —कथा —కథా, आ० सी० अपार्थभाषणे తప్పర్థముఁ జెప్పుట —पन्था —పన్థాః. न० पु० समीचीनकृतमार्गे చక్కఁబఱుపఁబడిన మార్గము, మంచి త్రోవ —रथ —రథః. अ० पु० अमितयोद्धरि పెక్కుమందితోఁ బోరు సలుపువాఁడు. అతిరథుఁడు

अध्वरथ అధ్వరథః. अ० पु० अध्वगमनोपयुक्तरथे ప్రయాణమున కుపయుక్తమగు బండి, दूते దూత

अनवस्थ అనవస్థః, अ० त्रि० प्रतिष्ठारहिते నిలుకడలేనిది —स्था —స్థా. आ० सी० उपपाद्योपपादकयोरविश्रान्तौ ప్రతిపాదించునది ప్రతిపాదింపఁబడునది యను వీనికి తెంపులేకుండుట, అనవస్థాదోషము, स्थित्यभावे నిలుకడలేమి

अनीकस्थ అనీకస్థః, अ० पु० रक्षिवर्गे 'రక్షివర్గః' చూ चिह्ने గుఱుతు, रणगते యుద్ధమున నిలిచినవాఁడు वीरमर्दले జయఢక్క. गजशिक्षणविचक्षणे ఏనుఁగులకు శిక్షణ నిచ్చుటలోనేర్పరి, सैन्यस्थे సైన్యమందున్నవాఁడు

अनुपथ. అనుపథః, अ० त्रि० अनुवर्तिनि అనుసరించి పోవువాఁడు, भृत्ये సేవకుఁడు —पथा —పథా. आ० सी० अनुसरणे 'అనుసరణము' చూ

अपत्यपथ అపత్యపథః. अ० पु० भगे యోని.

अपदस्थः అపదస్థః. अ० त्रि० स्वकर्मच्युते ధర్మమునుండి జాఱినవాఁడు

अपरथा అపరథా. अव्य० अन्यथेत्यर्थे మఱియొక విధముగా.

अपिकथम् అపికథమ్. अव्य० अङ्गीकारे అంగీకారము. ఆఁయనుట.

अप्रतिरथम् అప్రతిరథమ్. अ० न० यात्रामङ्गलसामनि యాత్రసేయునపుడు మంగళార్థము పఠించునట్టి ఒక సామ మంత్రము पुं० भटे భటుఁడు; हरौ విష్ణువు.

अप्सरोनाथ అప్సరోనాథః. अ० पुं० इन्द्रे అప్సరలతేఁడు, ఇంద్రుఁడు.

अभिमन्थ అభిమన్థః. अ० पुं० नेत्ररोगे కంటి జబ్బు

अरुणसारथि అరుణసారథిః. इ० पुं० सूर्ये సూర్యుఁడు

अर्धप्रस्थ అర్ధప్రస్థః. अ० पुं० कुडपद्वयपरिमाणे అర్ధ. రెండుమానికలు.

अर्धरथ. అర్ధరథః. अ० पुं० एकधन्वियुद्धाशक्ते ఒక్క విలుకానితోనైనను పోరాడలేనివాఁడు.

अवगथ అవగథః. अ० त्रि० प्रातस्स्नाते ప్రొద్దున స్నానము చేసినవాఁడు.

अवभृथ అవభృథః. अ० पुं० यज्ञान्तस्नाने యజ్ఞము పూర్తియైనపిదప చేయుస్నానము; दीक्षान्ते దీక్షముగిసినపిదపచేయుసంస్కారవిశేషము. 'దీక్షాన్తః' చూ

अवमतिथि. అవమతిథిః. इ० सी० तिथित्रययुक्ते वारे మూఁడు తిథులు గలసిన రోజు

अवसथ. అవసథః. अ० पुं० गृहे గృహము; ग्रामे గ్రామము. पाठशालायाम् పాఠశాల.

अवहित्थम् అవహిత్థమ్. अ० न० आकारगुप्तौ లజ్జా-భయాదులచే ఆకారమును కప్పిపుచ్చుట. -त्था -త్థా. आ० सी० व्यभिचारभावभेदे ఒక వ్యభిచారభావము, अवहित्थे 'అవహిత్థమ్' చూ

अवितथम् అవితథమ్. अ० न० सत्ये సత్యము; त्रि० तद्वति సత్యము గలది.

असमर्थ. అసమర్థః. अ० त्रि० सापेक्षे ఏదేనొకదానిపై ఆధారపడునట్టిది; अशक्ते శక్తిలేనివాఁడు.

द २ ద 2

अद् అద. धा० (अत्ति) भक्षणे భక్షించుట.

अद. అదః. अ० पुं० पुरोडाशे 'పురోడాశః' చూ स्० न० एतदर्थे ఇది; दूरवर्तिनोनिर्देशे అది. परोक्षे పరోక్షమయినది.

अदि అది. धा० (अन्दति) बन्धने బంధించుట.

अदृक् అదృక్. श० त्रि० अन्धे గ్రుడ్డివాఁడు. अज्ञे అజ్ఞాని.

अन्दू అన్దూః. ऊ० सी० अन्दुके 'అన్దుకః' చూ

अब्द అబ్దః. अ० पुं० संवत्सरे సంవత్సరము. जलदे మేఘము. सूर्ये సూర్యుడు मुस्तके తుంగముస్తెలు †. शैलभेदे ఒకకొండ दर्पणे అద్దము ?

अर्द అర్ద. धा० (अर्दति) गतौ గమనము. याचने యాచించుట. (अर्दति -ते -यति -यते) हिंसायाम् హింసించుట.

द ३ ద 3

अगद అగద. धा० (अगदयति) नीरोगत्वे జబ్బులేమి.

अगद అగదః. अ० पुं० औषधे మందు. आरोग्ये ఆరోగ్యము. त्रि० रोगरहिते రోగము లేనివాఁడు.

अगोदा అగోదా. आ० सी० करतोयानद्याम् కరతోయానది.

अग्निदृक् అగ్నిదృక్. श० पुं० शिवे అగ్నికంటి, శివుఁడు.

अङ्गदम् అఙ్గదమ్. अ० न० केयूरे సందికడియము, బాహుపురి. पुं० कपिभेदे అంగదుఁడు. -दा -దా. आ० सी० याम्यदिग्दन्तिभार्या-

याम् దక్షిణదిగ్గజముయొక్క భార్య.

अच्छोद. అచ్ఛోదః, अ० पु० कुबेरक्रीडासरसि కుబేరుఁడు క్రీడించు సరస్సు

अनन्द. అనన్దః, अ० त्रि० असुखे సుఖము లేనిది.

अनादिः అనాదిః, इ० पु० परमेश्वरे పరమేశ్వరుఁడు त्रि० आदिरहिते ఆదిలేనిది. विशुद्ध-चिदीश्वरजीवाविद्याभेदसम्बन्धेषु षट्सु శుద్ధచైతన్యము ఈశ్వరుఁడు జీవుఁడు మాయ (అవిద్య. లేక అజ్ఞానము) భేదము సంబంధము అనఁబడెడి యాఱు పదార్థములు

अन्नदा, అన్నదా. आ० स्त्री० अन्नपूर्णायाम् కాశీ-అన్నపూర్ణాదేవి

अन्नाद అన్నాదః, अ० त्रि० अन्नस्य भोक्तरि అన్నము దినెడివాఁడు, दीप्ताग्नौ మంచి జఠరాగ్నిగలవాఁడు. पु० हरौ విష్ణువు.

अन्यदा అన్యదా. अव्य० अन्यस्मिन् काले మఱియొకప్పుడు.

अन्यादृक् అన్యాదృక్, श० त्रि० अन्योपमे ఇతరుని పోలికగలవాఁడు.

अभेद అభేదః. अ० पु० ऐक्ये ఏకత్వము. ఐక్యము

अमन्द అమన్దః, अ० त्रि० धृष्टे దిట్ట దిట్టరి —न्दी—న్దీ. न० पु० मातृवाक्यपरिपालने తల్లి మాటను మీఱనివాఁడు

अमूदृक् అమూదృక్. श० त्रि० एतादृशे ఇట్టివాఁడు.

अम्बुदः అమ్బుదః, अ० पु० जलदे మేఘము. मुस्तायाम् తుంగముస్తెలు †

अर्धेन्दु అర్ధేన్దుః. उ० पु० गलहस्ते మెడబట్టి నెట్టుట, नखाङ्के నఖక్షతము, अर्धचन्द्रे అర్ధచంద్రుఁడు; अर्धचन्द्रबाणे అర్ధచంద్రబాణము; अर्धचन्द्राकारवस्तुनि అర్ధచంద్రునిఁబోలు వస్తువు

अर्बुदम् అర్బుదమ్, अ० न० दशकोटिसङ्ख्या-याम् పదికోట్లు. मासकीले మాంసపు ఉండ. न० वर्तुलफलार्धे గుండ్రముగా నుండెడి పండులోని సగము.

अलिन्द అలిన్దః, अ० पु० बहिर्द्वारप्रकोष्ठके వాకిటి ముందఱ నుండు చావడి నడవగది, द्वारबहिर्भागे వాకిటిముందరనుండుప్రదేశము. మోసల. హ(హా)జారము. మొగస(సా)ల.

अवेदम् అవోదమ్. अ० त्रि० किञ्चिदार्द्रे కొంచెము తడిసినది

अशब्द అశబ్దః. अ० प्र० अवेदमूलके వేదప్రామాణ్యములేనిది त्रि० निःशब्दे శబ్దము లేనిది. ब्रह्मणि బ్రహ్మము. ఆత్మ.

द ४ ద 4

अङ्गमर्द అఙ్గమర్దః. अ० पु० अङ्गसंवाहके ఒడలు పిసికెడు జెట్టివాఁడు

अजमोदा అజమోదా. आ० स्त्री० यवान्याम् ఒక ఓమము †. शाल्मलीनिर्यासे బూరుగుబంక.

अतिभेद అతిభేదః. अ० पु० अतिसारे అతిసారవ్యాధి. పాచనాలు.

अतिवाद అతివాదః, अ० पु० पारुष्ये అప్రియముగాఁ బలుకుట

अतृणाद అతృణాదః, अ० त्रि० सद्योजाते वत्से అప్పుడు పుట్టినదూడ.

अनुनाद అనునాదః अ० पु० प्रतिध्वनौ ప్రతిధ్వని. त्रि० अनुकरणध्वनिमति అనుకరణధ్వనిగల మృదంగాది వాద్యము. —पदम् —పదమ్. अ० न० पश्चाद्गमने వెంటవెళ్ళుట अव्य० सपर्यये వెంటనే —पदी —పదీ, न० त्रि० अन्वेष्टरि వెదకువాఁడు —मोद —మోదః, अ० पु० अनुमोदने ఆమోదించుట —वाद —వాదః, अ० पु० ज्ञातस्य कथने తెలిసినది చెప్పుట, कुत्सितेऽर्थे నిందితమైన విషయము, प्रमाणान्तरावगतस्यार्थस्य

शब्देनोक्तौ ఇతర ప్రమాణములచే నెఱిఁగిన యర్థమును స్వశబ్దములచేఁ జెప్పుట అనువదించుట —दी —దీ, न०पु०अनुवादके అనువదించువాడు, सगीतस्वरभेदे సంగీత స్వర సేవకుఁడు

अन्तर्वेदी అన్తర్వేదీ, ई०स०हरिद्वारात् प्रयागपर्यन्ते देशे హరిద్వారము మొదలు ప్రయాగ వఱకుగల దేశము. —स्वेद —స్వేదః, अ० पु० गजे ఏనుఁగు

अपनोद అపనోదః, अ०पु०दूरीकरणे తొలఁగించుట —मर्द —మర్దః, अ०पु०पीडायाम् బాధ, धान्यादिराशौ ధాన్యాదుల రాశి —वाद వాదః, अ० पु० निन्दायाम् నింద, आज्ञायाम् ఆజ్ఞ, सौहार्दे ప్రేమ विश्वसे నమ్మకము बाधके బాధించునట్టిది నిరాకరించునట్టిది, कारणस्वरूपातिरेकेण कार्यस्यासत्त्वावधारणे కారణమయినదానికంటె కార్యమయినది వేఱుగా లేదనెడి నిశ్చయము —शद —శదః, अ० पु० नीचे నీచుఁడు —शब्द —శబ్దః, अ० पु० असंस्कृते शब्दे సంస్కృతముగాని శబ్దము. అపశబ్దము అపభ్రంశము —सद —సదః, अ० पु० नीचे నీచుఁడు

अभिनन्द అభినన్దః, अ०पु० सुखलेशे అల్పసుఖము —नन्दी —నన్దీ न० पु० तालप्राणकलाभेदे తాళమునకు ప్రాణమువంటి యొకకళ —मर्द —మర్దః, अ० पु० पीडने ఒరపిడి, బాధించుట रणे యుద్ధము, मद्य మద్యము —वाद —వాదః अ० पु० प्रणामे నమస్కారము —ष्यन्द —ష్యన్దః, अ० पु० अतिवृद्धौ మిక్కిలి వృద్ధి, क्लेशे క్లేశము, దుఃఖము नेत्रव्याधौ కంటి జబ్బు

अभ्यामर्द అభ్యామర్దః,अ०पु०युद्धे యుద్ధము

अमर्यादा అమర్యాదా,आ०स०मर्यादाऽभावे మర్యాదలేమి मर्यादारहितस्त्रियाम् మర్యాద లేని మగువ

अमोघदृक् అమోఘదృక్, श० त्रि० यथार्थवीर्ये సత్యమయిన పరాక్రమముగలవాఁడు

अरविन्दम् అరవిన్దమ్, अ०न०पद्मे పద్మము†, नीलोत्पले నల్లకలువ †, रक्तकमले ఎఱ్ఱఁదామర †, सारसे బెగ్గురుపక్షి, ताम्रे రాగి

अरिमर्द అరిమర్దః,अ०पु०कासमर्दे కసింద†
—मेद —మేదః, अ०पु०विट्खदिरे దుర్గంధముగల చండ్ర, †, श्वेतबर्बूरे వెలితుమ్మ†

अरुणोदा అరుణోదా, आ०स० नदीभेदे ఒక నది

अरुन्तुद అరుంతుదః, अ० त्रि० मर्मस्पृशि ఆయములనొప్పించునట్టి మాట మొ

अर्थवाद అర్థవాదః, अ०पु० स्तुतौ ప్రకరణ ప్రతిపాద్యమయిన విషయమును మరల మరల ప్రశంసించుట, షడ్లింగములలో నైదవది.

अलगर्द అలగర్దః, अ० पु० जलव्याले నీరుపాము.

अवगाद అవగాదః,अ०पु०जलद्रोण्याम् పడవలోని నీరు తోఁడి పోసెడి కొయ్య పాత్ర.
—च्छेद —చ్ఛేదః, अ० पु० विरामे విరామము, सङ्कोचे సంకోచము, विशेषणत्वे విశేషగుణము परिच्छेदे హద్దు, మేర. —मर्द —మర్దః, अ०पु०पीडने బాధించుట. —वाद —వాదః अ० पु० आज्ञायाम् ఆజ్ఞ, निन्दायाम् నింద, विश्वासे నమ్మకము; कार्यमवलम्ब्य भषणे ఏదే నొక కార్యము నాశ్రయించి పలుకుట —साद —సాదః, अ०पु० दुःखे దుఃఖము. —स्कन्द —స్కన్దః, अ० पु० शिबिरे దండువిడిసిన చోటు, आक्रमणे ఆక్రమించుట, अवरोहणे దిగుట.

अविवाद అవివాదః अ०पु० विवादाभावे వివాదములేమి

अश्मभेद అశ్మభేదః, अ० पु० पाषाणभेदके

పిండిబంఠ †

अश्वकन्दा అశ్వకన్దా, आ० स अश्वगन्धायाम पెన్నేరు †.

अष्टपाद అష్టపాదః, अं० पुं० शरभे శరభ మృగము. लतायाम् సాలెపురుగు

अष्टापद అష్టాపదః अं० पुं० कैलासपर्वते కైలాస పర్వతము शरभमृगे శరభ(మా) మృగము ऊर्णनाभौ సాలెపురుగు. कीटके పసులఁగట్టెడు గుంజ प्रं०सुवर्णे బంగారు शारीणा फलके సొగటాలపాశి, చదరంగపుఁ బలక. -द्रा -దా. आ० सी० पूर्वभाद्रायाम् పూర్వభాద్ర ః: -दी -దీ, ई० सं० चन्द्रमल्लयाम् చంద్రమల్లె†.लतायाम सాలెపురుగు

असम्भेद అసమ్భేదః, अं० पुं० अविनाशे వినాశములేమి

असिमेद అసిమేదః, अं०पुं०विटखदिरे వెలితుమ్మ †.

अस्वच्छन्द అస్వచ్ఛన్దః. अं० त्रिं० पराधीने స్వాతంత్ర్యము లేనివాఁడు

अक्षपाद అక్షపాదః, अं०पुं०गौतमे న్యాయశాస్త్రకర్తయైన గౌతముఁడు.

अक्षस्पन्द అక్షస్పన్దః. अं० पुं० कपित्थे వెలఁగ †.

अपरिच्छद అపరిచ్ఛదః, अं०त्रिं०दरिद्रे దరిద్రుఁడు

अभिजातकोविद అభిజాతకోవిదః अं० पुं० जातकज्ञे జాతకమునెఱిఁగిన పండితుఁడు

अभ्यवस्कन्द అభ్యవస్కన్దః. अं०पुं०रिपेराक्रमणे శత్రువు నాక్రమించుట

अम्बुप्रसाद అమ్బుప్రసాదః. अं०पुं० कनके చిల్ల –

अयुग्मच्छद అయుగ్మచ్ఛదః,अं०पुं०सप्तपर्णे ఏడాకుల యరఁటి †

अर्कमच्छन्दि అర్కమచ్ఛన్దిః. इं० पुं० वेत्रे పేము †

अर्थमर्यादा అర్థమర్యాదా. आ० सी० सत्या कारणसामग्र्या कार्योत्पादने కారణసామగ్రి యుండఁగా కార్యమయినదానిని గల్పించుట

अलकनन्दा అలకనన్దా. आ० सं० कन्यकायाम కన్య गङ्गायाम् గంగ

अवच्छेदकावच्छेद అవచ్ఛేదకావచ్ఛేదః. अं० पुं० व्यापकत्वे వ్యాపకముగా నుండుట

अहिभयदा అహిభయదా. आ०सी०भूम्यामलक्याम् నేలయుసిరి †

अक्षविशारद అక్షవిశారదః अं० पुं० नलचक्रवर्तिनि నలచక్రవర్తి

द-सं० प्रं० ద-సం ప్ర

अक्षवृत्ताद. అక్షవృత్తాదః. अं०पुं०श्वेतयूकायाम् చీరపేను.

अदृष्टभेद అదృష్టభేదః. अं०पुं० गुणपरिणामे గుణముల పరిణామము

अद्वय(अद्वैत)वादी అద్వయ(అద్వైత)వాదీ न्० पुं० बुद्धदेवे బుద్ధభగవానుఁడు.

अधुसरच्छद. అధూసరచ్ఛదః.अं०पुं०कलहसे కలహంస.

अनहवादी అనహంవాదీ, न्० त्रिं० गर्वोक्तिरहिते గర్వములేకుండ మాటాడువాఁడు.

ध 2 ध्र २

अद्धा అద్ధా अव्यं० तत्त्वे నిజముగా. प्रत्यक्षे ప్రత్యక్షముగా, स्फुटे స్ఫుటము. अवधारणे నిర్ధారణము. अतिशये అధికము

अध అధః. अव्यं० पाताले పాతాళము. अधोभागे క్రింద भगे యోని

अधि అధి अव्यं०आधिक्ये మిక్కిలి. उपरि మీఁద अधिके అధికము, ईश्वरे ప్రభువు अधिकारे అధికారము. अधिष्ठान ఆధారముగాఁ జేసికొని. గురించి

अधी అధీః, ई० पुं०बुद्धिहीने మూఢుఁడు

अन्ध అన్ధ. धा० (अन्धयति–ते) दृष्ट्युपघाते గ్రుడ్డితనము. उपसहारे ఉపసంహరించుట

अन्ध అన్ధః, अ० पु० नेत्रनिग्रहयुतयतौ నేత్రేంద్రియ నిగ్రహముగల యతి न० अन्धकारे చీఁకటి अदर्शनात्मकाज्ञाने కనఁబడకుండుట యను అజ్ఞానము त्रि० नेत्रहीने చీకు, గ్రుడ్డి వాఁడు, గ్రుడ్డి స్త్రీ० न० अन्ने అన్నము

अन्धु అన్ధుః, उ० पु० कूपे బావి, నూయి.

अब्धि అబ్ధిః, इ० पु० समुद्रे సముద్రము, चतुस्सङ्ख्याया म् నాలుగు, सरसि కొలను

अर्ध అర్ధః, अ० पु० खण्डे ముక్క. न० स्थाने చోటు, समशे అర, అఱ, సగము, సవము, సాము సాబాలు, సమాన భాగము, रूप्यकार्धे అర్ధరూపాయి

ध ३ ధ 3

अगाधम् అగాధమ్. अ०न० रन्ध्रे రంధ్రము, గుంట त्रि० अतिनिम्ने మిక్కిలి లోఁతైనది, दुर्बोधाशये తెలియరాని భావము

अद्युद्धि అద్యుద్ధిః इ०सी० यज्ञपशुमेढ्रस्थानावयवे యజ్ఞపశువుయొక్క లింగ (మర్మ) స్థానావయవము.

अध्यर्धम् అధ్యర్ధమ్. अ० त्रि० सार्धे సగము అధికముగఁ గలది

अन्तर्धा అన్తర్ధా. आ० सी० | तिरोधाने మఱుఁ
अन्तर्धि అన్తర్ధిః. इ०पु० | గుపాటు, కప్పుట

अन्वाधि అన్వాధిః, इ०पु० अन्वाहिते 'అన్వాహితమ్' చూ बन्धके తాకట్టుపెట్టిన వస్తువు पश्चान्मानसव्यथायाम् పిమ్మట మనస్సునఁ గలుఁగుచుండుట పశ్చాత్తాపము

अबद्धम् అబద్ధమ్. अ० त्रि० अनर्थकवाचि పొసఁగనిమాట, बन्धनरहिते కట్టువడనిది

अबाधम् అబాధమ్. अ०त्रि० निरर्गले అడ్డు లేనిది.

अभिधा అభిధా. आ०सी० नाम्नि పేరు, भावनायाम् భావన. शब्दशक्तौ శబ్దశక్తి. అభిధా వృత్తి

अमेधा అమేధాః. स०त्रि० मूढे మూఢుఁడు

अम्बु(म्भो)धि అమ్బు(మ్భో)ధిః, इ० पु० समुद्रे సముద్రుఁడు जलाशये మడుఁగు

आर्ग्वध అర్గ్వధః, अ०पु० आरग्वधे రేలు

अवधि అవధిః, इ० पु० अवधाने ఎచ్చరిక. सीम्नि పరాకాష్ఠ, హద్దు, काले కాలము बिले రంధ్రము. तीरे ఒడ్డు

अविधि. అవిధిః, इ० पु० शास्त्राविहिते శాస్త్రవిహితముగానిది

अवैधम् అవైధమ్. अ० त्रि० विधिविवर्जिते శాస్త్రవిరుద్ధము

अशुद्ध అశుద్ధః, अ० त्रि० अज्ञानतत्कार्यमलयुक्ते అజ్ఞానము అజ్ఞానకార్యము అనెడి దోషములుగలవాఁడు, अपवित्रे అపవిత్రుఁడు, मलमूत्रादौ మలమూత్రాదులు

अष्टधा అష్టధా. अव्य० अष्टप्रकारे ఎనిమిది విధములుగా

असाधु అసాధుః, उ० त्रि० दुष्टे దుష్టుఁడు, దుష్టము, చెడ్డది

असिद्ध అసిద్ధః अ० पु० हेत्वाभासविशेषे ఒక అయోగ్య హేతువు त्रि० अपक्के పక్వము గానిది सिद्धिरहिते సిద్ధిలేనిది, సిద్ధముగానిది.

असिद्धि అసిద్ధిః. इ०सी० अनिष्पत्तौ నెఱవేఱకుండుట, సిద్ధింపమి

अस्कन्ध అస్కన్ధః. अ० पु० अप्रकाण्डवृक्षे బోదెలేనిమ్రాను, अभुजे భుజములులేనివాఁడు

अहधी అహంధీః, ई० सी० देहादावात्मबुद्धौ దేహాదులయందు నేననెడి బుద్ధి. त्रि० तद्वति దిగలఅవాఁడు, జీవుఁడు

ध ४ ధ 4

अधिकर्धि అధికర్ధిః, इ० पु० अधिकसम्पद्वति

మిక్కిలిసంపదగలవాఁడు

अनिरुद्ध అనిరుద్ధః, अं पुं उषापतौ అనిరుద్ధుఁడు, మన్మథపుత్రుఁడు. विष्णो चतुर्व्यूहेष्वन्यतमे విష్ణుదేవుని నాలుగు వ్యూహములలో నొకటి, అహంకారము, चरे వేఁగులవాఁడు त्रिं अनर्गले అడ్డులేనిది नं पश्वादिबन्धनरज्जौ పశువులు మొదలయినవానిని గట్టెడిత్రాడు మోకు.

अनुपधि. అనుపధిః, इं त्रिं निष्कपटे కపటములేనివాఁడు

अनुबन्ध అనుబన్ధః, अं पुं प्रकृतानुवर्तने ప్రకృతమ్మునునమసరించుట. विनश्वरे నశించునట్టిది, प्रकृतिप्रत्ययादिषु नश्वरांशे ప్రకృతి ప్రత్యయాదులయందు నశించెడి యక్షరము. मुख्यानुयायिनि शिशौ ముఖ్యులననుసరించి వెళ్ళుబాలుఁడు. इच्छातोऽपराधकरणे బుద్ధిపూర్వకముగా తప్పుచేయుట, बन्धे కట్టు पश्चाद्भाविशुभाशुभपरिणामे ముందు కలుగనున్న శుభాశుభ రూపమగు పరిణామము. अधिकारिसम्बन्धविषयप्रयोजनेषु అధికారి సంబంధ విషయప్రయోజనములు, लेशे స్వల్పము फलसाधने ఫలమునకు సాధనమయినది. वातादिदोषाणामप्राधान्ये వాతాది దోషములు అప్రధానముగానుండుట —बन्धी —బన్ధీ, ईं सीं हिक्कायाम् ఎక్కిళ్ళు तृष्णायाम् ఆశ नृं पुं सहचारिणि సహచరుఁడు, చెలికాఁడు. —बोध. —బోధః, अं पुं गतगन्धस्य पुनः प्रयत्नेनोद्बोधने పోయిన పరిమళమును మరల పుట్టించు సుగంధద్రవ్యము, కస్తూరి మొ पश्चाद्बोधे తరువాతఁగలిగెడి జ్ఞానము. —रुद्ध —రుద్ధః, अं त्रिं निबद्धे కట్టువడినవాఁడు —रोध —రోధః, अंपुं अनुवर्तने అనుసరించుట —राधा —రాధా, आंसीं नक्षत्रविशेषे అనూరాధ —विद्ध —విద్ధః, अं त्रिं खचिते చెక్కఁ(పొదుగఁ) బడినది.

अनूबन्ध అనూబన్ధః, अं पुं अनुबन्धे 'అనుబన్ధః' చూ

अनूराधा అనూరాధా, आं सीं नक्षत्रभेदे ఒకనక్షత్రము

अनेकधा అనేకధా, अव्यं अनेकप्रकारे అనేకవిధములుగా.

अन्नगन्धि అన్నగన్ధిః इंपुं अतिसारे విరేచనములగుట

अपराद्ध అపరాద్ధః అం త్రిం अपराधिनि నేరము చేసినవాఁడు लक्ष्याप्राप्ते గురితప్పినది —राध —రాధః, अंपुं आगसि దోషము, తప్పు, నేరము—राधी—రాధీ, नृं पुं कृतापराधे నేరము చేసినవాఁడు, भेददर्शिनि భేదదృష్టిగలవాఁడు —विद्ध —విద్ధః, अंपुं मातापितृभ्यां त्यक्ते पुत्रत्वपरिपालिते पुत्रे తల్లిదండ్రులచే విడువఁబడి యితరులచేఁ బుత్రునివలెఁ బోషింపఁబడిన కుమారుఁడు త్రిం प्रतिक्षिप्ते ఆక్షేపింపఁబడినది, ध्वस्ते నశించినది జారిపోయినది, त्यक्ते విడువఁబడినది

अपिनद्ध అపినద్ధః, अं त्रिं शरीरबद्धवस्त्रादौ శరీరమునఁగట్టఁబడిన వస్త్రము మొ

अब्धिवधू, అబ్ధివధూః, ऊं सीं नद्याम् ఏఱు

अभिराद्ध అభిరాద్ధః, अंत्रिं आराधिते సేవింపఁబడినవాఁడు —विधि.—విధిః, इं पुं तेनसहैक्याय దానితో సహ व्याप्तौ వ్యాపించుట —सन्ध —సన్ధః, अंपुं सत्यत्वाभिमाने సత్యమనెడి యభిమానము. —सन्धा—సన్ధా, आंसीं कथने చెప్పుట, वञ्चने మోసగించుట —सन्धि —సన్ధిః, इं पुं वञ्चने మోసగించుట उद्देशे ఉద్దేశ్యము

अमृतान्धा అమృతాన్ధాః, सूंपुं देवे అమృ

తంపుఁదిండిఁడు, వేలుపు

अम्भोनिधि అమ్భోనిధిః, ఇం॰పుం॰ जलनिधौ నీరుకుప్ప, సముద్రము, विष्णौ విష్ణువు

अरग्वध అరగ్వధః, అం॰పుం॰ आरग्वधे రేల †.

अर्कबन्धु అర్కబన్ధుః ఉం॰పుం॰ शाक्यबुद्धदेवे శాక్యవంశమునకుఁజెందినబుద్ధదేవుఁడు, पद्मे పద్మము †.

अर्थसिद्धि అర్థసిద్ధిః, ఇం॰పుం॰ पुत्रजीवे పుత్రజీవము †.

अलगर्ध అలగర్ధః అం॰పుం॰ अलगर्दे నీరుపాము

अवनद्धम् అవనద్ధమ్, అం॰న॰ निर्मिते నిర్మింపఁబడినది, चर्माच्छादितमर्दलादिवाद्ये చర్మవాద్యము, మద్దెలమొ —बुद्ध —బుద్ధః, అం॰ त्रिं॰ज्ञाते ఎఱుఁగఁబడినది. —बोध—బోధః, అం॰పుం॰ प्रबोधे మెలఁకువ, बोधने బోధించుట.—रुद्ध —రుద్ధః, అం॰ त्रिं॰ आच्छादिते మఱుఁగుచేయఁబడినది —रुद्ध—రుద్ధా, ఆం॰ सी॰अन्त पुरस्त्रियाम्అంతఃపురస్త్రీ योग्याया दास्याम् యోగ్యురాలైన దాసి —रोध — రోధః అం॰పుం॰ अन्त पुरे రాజాంతఃపురము, राजदारेषु అంతఃపుర స్త్రీజనము, प्रतिबन्धे అడ్డపాటు, तिरोधाने మఱుఁగుపాటు — ष्टब्धम्—ష్టబ్ధమ్ అం॰త్రిం॰ अविदूरे సమీపము, समाक्रान्ते ఆక్రమింపఁబడినది, अवलम्बिते పట్టుకొనఁబడినది

अविरोध అవిరోధః, అం॰పుం॰ विवादाभावे వివాదములేమి

अशीतिधा అశీతిధా, अव्य॰ अशीतिप्रकारे ఎనుబదివిధములుగా

अश्वगन्धा అశ్వగన్ధా, ఆం॰సీ॰ वराहकर्ण्याम् పెన్నేరు†.—मेध —మేధః అం॰పుం॰क्रतुराजि క్రతురాజము, ఒకయజ్ఞము.

असन्नद्ध అసన్నద్ధః, అం॰త్రిం॰ समुद्भूते పుట్టినట్టిది, पण्डितमन्ये పండితంమన్యుఁడు, अज्ञानि, गर्विते గర్వించినవాఁడు, अकृतसन्नाहे సిద్ధము కానివాఁడు —म्बद्धम्—మ్బద్ధమ్, అం॰ त्रिं॰ अनर्थकवाक्ये అర్థములేని మాట —म्बाध —మ్బాధః,అం॰త్రిం॰ परस्परपीडारहिते పరస్పరము బాధలేనిది.

ध - सं॰ प्र॰ ధ-సం ప్ర

अकृतबुद्धि అకృతబుద్ధిః, ఇం॰త్రిం॰शास्त्रादिभिरसंस्कृतबुद्धौ శాస్త్రిదార్యోపదేశాదులచే సంస్కరింపఁబడని బుద్ధిగలవాఁడు

अङ्गावबद्धम् అఙ్గావబద్ధమ్, అం॰న॰अङ्गाश्रितोपासने అంగ(ఒకభాగ)మునాశ్రయించియుండెడి ఉపాసన

अनुपलब्धि అనుపలబ్ధిః, ఇం॰सी॰ ज्ञानाभावे ఎఱుఁగమి, प्राप्त्यभावे లభింపకుండుట, प्रमाणभेदे (पदार्थाभावनिश्चयहेतुभूतायां पदार्थाप्रतीतौ)అభావప్రమాణము,పదార్థము లేదనెడి నిశ్చయమునకుఁగారణముగానుండెడియాపదార్థముయొక్క అప్రతీతి (కనఁబడకుండుట)

अपापविद्धम् అపాపవిద్ధమ్, అం॰ त्रिं॰धर्माधर्मविवर्जिते పుణ్యపాప రూపములగు నెట్టి కర్మలచేతను స్పృశింపఁబడనిది. బ్రహ్మము,ఆత్మ, तत्त्वविदि జ్ఞాని

अपूर्वविधि అపూర్వవిధిః, ఇం॰ పుం॰ प्रमाणान्तराप्राप्तस्य प्रापके विधौ ఇతరప్రమాణములచేఁదెలియఁబడనిదానిని తెలుపునట్టి విధివాక్యము.

अपेक्ष बुद्धि అపేక్షబుద్ధిః, ఇం॰सी॰ अयमेकोऽयमेकइत्याकारबुद्धौ అదియొకటి యిది యొకటి యనుబుద్ధి

अप्रतिबद्ध అప్రతిబద్ధః, అం॰త్రిం॰ स्वतन्त्रे స్వతంత్రుఁడు.

अभिसरब्ध అభిసంరబ్ధః, అం॰ త్రిం॰ कुपिते

కోపగించినవాఁడు.

अम्बुधीषुधि అమ్బుధీషుధిః, ఇం పుం शिवे సంద్రంపు టమ్ముల పొదితాల్పు, శివుఁడు.

–सरोध –సంరోధః, అం పుం समुद्रे సముద్రము.

अयुतसिद्धौ అయుతసిద్ధౌ, అం పుం ద్విం ययोर्मध्ये एकमपराश्रितमेव तिष्ठते तयो రెండింటి నడుమ నెయ్యది ఒకదాని నొకటి యాశ్రయించియుండునో అట్టివి, గుణి గుణములు, అవయవి - అవయవములు, క్రియా క్రియావంతములు, జాతి వ్యక్తులు, విశేష నిత్య ద్రవ్యములు.

अरिष्टदुष्टधी అరిష్టదుష్టధీః, ఈం త్రిం मरणहेतुभि परवशहृदये మరణ కారణములచే మతిచెడినవాఁడు.

अष्टादशधा అష్టాదశధా. अव्यं अष्टादशप्रकारे పదునెనిమిది విధములుగా.

असम्प्रज्ञातसमाधि అసంప్రజ్ఞాతసమాధిః, ఇం పుం सौषुप्तानन्दानुभूतिवत् निवृत्ते चेतोव्यापारे परमानन्दसाक्षात्कारे సకల మనోవృత్తులణఁగిపోయి సుషుప్తిసుఖానుభూతి వలెనుండు అద్వితీయానందసాక్షాత్కారము.

अहिरूपभृत् అహిరూపభృత్, త్రిం నం सर्पकञ्चुके పాముకుబుసము.

न २ న 2

अग्नि అగ్నిః, ఇం పుం पित्ते పిత్తము, स्वर्णे బంగారు, त्रिसङ्ख्यायाम् మూఁడు, भल्लातके జీడి†, चित्रके చిత్రమూలము†; कृत्तिकायाम् కృత్తిక, शक्रे ఇంద్రుఁడు, पूतात्मनि పవిత్రుఁడు, जठराग्नौ జఠరాగ్ని, जम्बीरे నిమ్మ† दक्षिणाग्निगार्हपत्याहवनीयेषु దక్షిణాగ్ని గార్హపత్యము ఆహవనీయము; दहने అంటరానివేల్పు, అగిని, అగ్గి, కిత్తు, చిచ్చు, నిప్పు, ముట్టఁగరాని బలియుఁడు

अग्नीत् అగ్నీత్, త్రిం పుం ऋत्विग्भेदे ఒక ఋత్విక్కు, यज्ञमण्डपभेदे ఒక యజ్ఞమండపము,

अघ्ना అఘ్నా, ఆం స్త్రీం गवि ఆవు, नौकायाम् ఓడ.

अत्नु అత్నుః, ఉం పుం सूर्ये సూర్యుఁడు.

अन అన, अव्यं अभावे లేదు కాదు. धां (अनिति, अन्यते) प्राणने జీవించుట.

अन అనః, అం పుం प्राणे ప్రాణము స్త్రీం నం शकटे బండి, मातरि తల్లి, जन्मनि పుట్టుక, अन्ने అన్నము

अना అనా, ఆం స్త్రీం आणके అణా.

अनु అను, अव्यं पश्चादर्थे వెనుక, తరువాత, सादृश्ये పోలిక, हीने తక్కువ; दैर्घ्ये పొడవు अनुक्रमे వరుస, सहार्थे కూడ, लक्षणे గుఱుతు, इत्थभूताख्याने ఇట్లున్నదని చెప్పుట, भागे వంతు, वीप्सायाम् 'వీప్స' చూ निकटे సమీపము, अन्वये అన్వయించుట, दयायाम् దయ, अवबोधे జ్ఞానము, अनुमतौ సమ్మతి, नियोगे ఆజ్ఞ, सान्त्वने ఓదార్చుట, सेवायाम् సేవ, आसक्तौ ఆసక్తి, सातत्ये ఎల్లప్పుడు, इच्छायाम् కోరిక, उपकारे మేలు, प्रोत्साहे ప్రోత్సాహము, अनुतापे పశ్చాత్తాపము, वासने వాసనకట్టుట; प्रसाधने అలంకరించుట, प्रश्ने అడుగుట, आचारे ఆచారము, आलोचने ఆలోచించుట, आनुकूल्ये అనుకూలత; मार्गणे వెదకుట, याचनायाम् యాచించుట; कल्याणे శుభము, आदरे ఆదరణ.

अनो అనో, अव्यं अभावे లేదు కాదు,

अन्नम् అన్నమ్, అం నం ओदने ఓగిరము, ఓరెము, కూడు, పసదనము, ప్రసాదము, బాతు, బువ్వ, బోనము, మెతుకు, వంటకము, సాదము, అన్నము. व्रीहियवादौ ధాన్యము, యవలు మొ पृथिव्याम् భూమి, उप-

करणे ఉపకరణము त्रिं० भक्षिते తినఁబడినది.

अप्न అప్నః, स्रुं०न० जले ఉదకము

न ३ న 3

अङ्कनम् అఙ్కనమ్, अं०न० सत्यासस्थाने అంకెలువేయుట, चिह्नीकरणे గుర్తువేయుట

अङ्गनम् అఙ్గనమ్, अं०प्रं० प्राङ्गणे ముంగిలి. याने వాహనము –ना–ना, आं०सी० कुबेरदिग्गजभार्यायाम उत्तर దిగ్గజముయొక్క భార్య. प्रशस्तावयवस्त्रियाम् చక్కని అవయవములుగల స్త్రీ

अजानन् అజానన్, त्रुं०त्रिं० अज्ञानि నెఱుఁగనివాఁడు.

अजिनम् అజినమ్, अं०न० चर्मणि చర్మము

अज्ञानम् అజ్ఞానమ్, अं०न० ज्ञानशून्यतायाम् ఎఱుఁగమి, प्रपञ्चोपादाने ప్రపంచోపాదానకారణము, अविवेके అవివేకము मानित्वदम्भित्वादिविंशतिगुणयुक्तत्वे అభిమానము దంభము మున్నగు గుణములు గలిగియుండుట: तम आदिपञ्चसु తమస్సు మోహము మహామోహము తామిస్రము అంధతామిస్రము అనునైదు. ज्ञानविरुद्धे జ్ఞానవిరుద్ధమయినది, అజ్ఞానము విపరీతదృష్టి ఆవరణ విక్షేపశక్తిద్వయవిశిష్టము అనాద్యనిర్వాచ్యము అనృతము సర్వానర్థమూలము ఆత్మాశ్రయము ఆత్మవిషయము అవిద్య మాయ అను మొదలగు శబ్దములకు వాచ్యమైనది

अज्ञानी అజ్ఞానీ, न्रुं०पुं० अविवेकिनि అజ్ఞాని, అవివేకి.

अञ्चनम् అఞ్చనమ్,अं०न० पूजायाम् పూజించుట.

अञ्जन అఞ్జనః, अं०पुं० वरुणदिग्गजे పశ్చిమదిగ్గజము, पञ्याम् బల్లి तिन्दुके నల్లతుమికి †. न० अज्ञाने అజ్ఞానము, उपाधौ ఉపాధి, सौवीरायञ्जने సౌవీరమున్నగు అంజనము, अक्तौ పూయుట, कज्जले కాటుక, मस्याम् మసి, సిరా, दीपशिखायाम् దీపపుకొడి –ना–ना, आं० सी० हनुमन्मातरि అంజనాదేవి, హనుమంతునితల్లి, उत्तरदिग्गजभार्यायाम उत्तరదిగ్గజముయొక్క భార్య पञ्याम् బల్లి

अञ्जनी అఞ్జనీ, ईं०सी०वायुभार्यायाम् ? వాయుభార్య, चन्दनादिलेपनयोग्यायाम् చందనాదులుపూయుటకుపయోగపడు స్త్రీ. कटुकायाम కటుకరోహిణి †.

अटनम् అటనమ్, अं०न० भ्रमणे సంచరించుట.–नि –नी–निः–नी, इं० ईं० सी० कार्मुकाग्रे కొప్పు, కోపు, వింటికొన.

अट्टनम् అట్టనమ్, अं० न० शस्त्रविशेषे ఒకఆయుధము.

अतिनु అతిను, उंत्रि नौकामतिक्रान्ते

अतिन అతినౌః, औं०त्रि ఓడను దాఁటినది

अदनम् అదనమ్, अं०न० भक्षणे తినుట

अदीन అదీనః, अं०पुं० गजे ఏనుఁగు त्रिं० धीरे ధీరుఁడు.

अद्मनि అద్మనిః, इं०पुं० पावके అగ్ని, अग्ने గుజ్జము.

अद्मिनी అద్మినీ, ईं०सी० दार्वम्बुपात्रे కొయ్యతోఁజేసిన నీటిపాత్ర, यज्ञे पशुभक्षणे యజ్ఞమునందలి పశుభక్షణము.

अधन అధనః, अं०त्रिं० कलत्रे భార్య: सुते కుమారుఁడు: दासे దాసుఁడు.

अधीन అధీనః, अं०त्रिं० पराधीने ఇతరులవశమున నున్నవాఁడు

अधुना అధునా, अव्यं० अस्मिन् काले ఇప్పుడు, ఈకాలము

अभ्यग्नि అభ్యగ్ని, अव्यं०अग्निमध्ये అగ్నినడుమ इं०न० अभ्यग्निकृते 'అభ్యగ్నికృతమ్' చూ

अनग्नि అనగ్నిః, इ॰पु॰ श्रौतस्मार्तकर्मर्हने శ్రుతిస్మృత్యుక్తము లయిన కర్మలనాచరింపని వాఁడు. अग्निसंस्कारर्हने అగ్నిసంస్కారము లేనివాఁడు

अनश्नन् అనశ్నన్, त॰ त्रि॰ अभुञ्जाने భుజింపనివాఁడు సాక్షి

अनुन्न అనున్నః, अ॰त्रि॰ अविद्धे రంధ్రము వేయఁబడనిది.

अनूनम् అనూనమ్ अ॰न॰ पूर्णे వెలితిలేనిది अनिश्चिते నిశ్చయింపఁబడనిది

अनेना అనేనాః, स॰ त्रि॰ अनघे పాపము లేనివాఁడు.

अपान అపానః, अ॰पु॰ गुदस्थवायौ గుదస్థానమునందుండెడి వాయువు बहिर्विनिर्गतवायौ వెలుపలకు విడుచుగాలి न॰ गुदे ముడ్డి. वृषणे వృషణము.

अफेनम् అఫేనమ్. अ॰ न॰ अहिफेने నల్లమందు.

अभिन्नम् అభిన్నమ్, अ॰त्रि॰ अखिले సమస్తము, भेदरहिते భేదములేనిది. వేఱుకానిది. అనన్యము.

अमना అమనాః. स॰त्रि॰ स्नेहशून्ये ప్రేమలేనివాఁడు, मनोरहिते మనస్సు లేనివాఁడు బ్రహ్మము. ఆత్మ

अमनि అమనిః, इ॰सी॰ मार्गे త్రోవ. गतौ గతి, నడక.

अम्लान అమ్లానః. अ॰ पु॰ महासहायाम పెద్దగోరింట† त्रि॰ निर्मले స్వచ్ఛము.

अयनम् అయనమ్. अ॰न॰ अर्धवत्सरे ఆఱుమాసముల కాలము. मार्गे త్రోవ गृहे ఇల్లు सूर्यदक्षिणोत्तरदिग्गतौ సూర్యుని ఉత్తర దక్షిణ దిక్కుల సంచారము. व्यूहप्रवेशमार्गे వ్యూహమునఁబ్రవేశించు మార్గము गगने నడక, स्थाने స్థానము. शास्त्रे శాస్త్రము आश्रये ఆధారము.

अयानम् అయానమ్. अ॰न॰ स्वभावे స్వభావము, अगमने నడకలేమి.

अरत्नि అరత్నిః. इ॰पुसं॰ निष्कनिष्ठमुष्टिहस्ते పిడికిమూర; कफोणौ మోఁచేయి

अर्चनम् అర్చనమ్. अ॰न॰ पूजायाम् పూజ त्रि॰ पूजाद्रव्ये పూజాద్రవ్యము -ना-నా. आ॰सी॰ पूजने పూజ

अर्जनम् అర్జనమ్. अ॰न॰ आर्जने సంపాదన; सङ्ग्रहे ప్రోఁగుచేయుట क्रयविक्रयादिरूपे व्यापारे క్రయవిక్రయాదిరూపమయిన వ్యాపారము

अर्जुन అర్జునః. अ॰पु॰ श्वेतवर्णे తెలుపురంగు. नदीसर्जे ఏఱుమద్ది† करवीरे గన్నేరు†. कार्तवीर्ये కార్తవీర్యుఁడు. कृष्णसखे వెన్నునంటు, వెన్నుమచ్చుదునీఁడు. అర్జునుఁడు मयूरे నెమిలి मातुरेकसुते తల్లికి ఏకైకపుత్త్రుఁడు न॰ तृणे ఒకవిధమైన గడ్డి सुवर्णे బంగారము नेत्ररोगे నేత్రరోగము. శుక్లాలగుట त्रि॰ शुभ्रे శుభ్రము. తెల్లనిది -नी-నీ. ई॰सी॰ गवि ఆవు उषायाम ఉషాదేవి बाहुदायाम् బాహుదానది, कुट्टन्याम् కుంటెనకత్తె

अर्तनम् అర్తనమ్ अ॰न॰ जुगुप्सायाम् ఏవగింపు, రోఁత.

अर्थनम्-ना అర్థనమ్-నా, अ॰ आ॰ स्न॰ याचनायाम् యాచించుట

अर्दनम् అర్దనమ్. अ॰न॰ पीटने పీడించుట. गमने వెళ్ళుట याचने యాచించుట हनने సంహరించుట.-ना-నా. आ॰ सी॰ याचनायाम् యాచన

अर्वना అర్వనాః, आ॰सी॰ नौकाधे పడవకొసగము

अर्वाना అర్వానా, आ॰सी॰ अर्वाणाके అర్వణా

अर्शोघ्न అర్శోఘ్నః. अ॰ पु॰ कन्दे కందా†. भल्लातके జీడి †. न॰गोरसे చల్ల -घ्नी-ఘ్నీ.

ई॰सी॰ तालमूल्याम् నేలతాడి† भल्लातके- జీడి †.

अवनम् అవనమ్, अ॰ न॰ प्रीणने తృప్తి నొందించుట.प्रीतौ సంతోషము. रक्षणे కాపాడుట –नि –నిః. इ॰ सी॰ भूम्याम् భూమి –नी–నీ. ई॰सी॰भूमौ భూమి. रक्षणकर्त्र्यम् రక్షకురాలు.

अविग्न అవిగ్నః. अ॰ पु॰ करमर्दके కలివె †.

अविघ्नम् అవిఘ్నమ్,अ॰त्रि॰ विघ्नरहिते విఘ్నము లేనిది.

अशन అశనః. अ॰पु॰ सर्जके వేఁగిస† न॰ अन्ने అన్నము. भक्षणे తినుట –ना –నా. आ॰सी॰ भोजनेच्छायाम् ఆఁకలి –निः–నిః, इ॰प्स॰ वज्रायुधे వజ్రాయుధము, निर्घाते పిడ్గు. పిడుగు, विद्युति మెఱపు. अश्मवर्षणे రాళ్ళవాన. उल्काविशेषे ఆకసమునుండి నక్షత్రమువలె పడునట్టి ఒకజ్యోతి

अश्मघ्न అశ్మఘ్నః. अ॰ पु॰ अश्मभेदिनि పిండిబండ† लज्जाल्वाम् అత్తపత్తి†.

अश्मन అశ్మనః.अ॰पु॰ अनूरौ అనూరుఁడు

अश्विनी అశ్వినీ. ई॰सी॰ नक्षत्रभेदे అశ్వినీనక్షత్రము –नौ –నౌ. न॰ पु॰द्वि॰ अश्विनीसुतयो అశ్వినీకుమారులు, దేవ వైద్యులు

असन అసనః, अ॰पु॰ अजकर्णे నల్లమద్ది†. जीवके వేఁగిస †. न॰ क्षेपणे విముట –ना–నా. आ॰सी॰ आमलक्याम् ఉసిరిక†

असिक्नी అసిక్నీ. ई॰ सी॰ अवृद्धायामन्तपुरप्रेष्याया दास्याम् ముదుసలిగాని యంతఃపురదాసి. नदीविशेषे ఒకనది

अस्त्यानम् అస్త్యానమ్,अ॰न॰ अपवादे నింద

अस्थानम् అస్థానమ్, अ॰त्रि॰अगाधे మిక్కిలి లోఁతుగలది. अनधिकारिणि అధికారము (అర్హత)లేనిది न॰ अयोग्यस्थाने యోగ్యముగాని ప్రదేశము.

अस्वप्न అస్వప్నః, अ॰ पु॰ देवतायाम् నిద్దురలేనిప్రోడ, వేలుపు. त्रि॰ अनिद्रे నిద్రలేనివాఁడు. आत्मनि ఆత్మ, బ్రహ్మము.

अहीन అహీనః, अ॰पु॰ क्रतुविशेषे ఒక యజ్ఞము.

न ४ న 4

अकल्कन అకల్కనః, अ॰त्रि॰वीतदम्भे దంబములేనివాఁడు

अकिंचन అకించనః अ॰ त्रि॰ निष्कामे కోరికలేనివాఁడు; दरिद्रे ఏమియులేనివాఁడు. దరిద్రుడు. ज्ञानिनि జ్ఞాని

अखण्डन. అఖణ్డనః. अ॰पु॰ काले కాలము.

अग्नीन्धनम् అగ్నీన్ధనమ్, अ॰न॰ अग्निकार्ये అగ్నికార్యము

अग्न्याधानम् అగ్న్యాధానమ్, अ॰ त्रि॰ अग्निहोत्रे అగ్నిహోత్రము.

अग्रदानी అగ్రదానీ न॰पु॰ पतितब्राह्मणे పతితుఁడైన బ్రాహ్మణుఁడు.

अचेतनम् అచేతనమ్, अ॰ त्रि॰ व्यक्ते వ్యక్తమగునది. దృశ్యము. प्रधाने ప్రకృతి जडे జడము

अच्छदन అచ్ఛదనః,अ॰पु॰ यतौ సన్న్యాసి.

अजननि అజననిః.इ॰सी॰ जननाभावे పుట్టుకలేమి, आक्रोशने తిట్టు

अजीवनि అజీవనిః. इ॰ सी॰ शापोत्थजीवनाभावे శాపముచే జీవనములేకపోవుట; जीवनाभावे జీవనములేమి. शापे శాపము.

अतिपन्न అతిపన్నః. अ॰त्रि॰ विज्ञाते ఎఱుఁగఁబడినది; अङ्गीकृते అంగీకరింపఁబడినది.

अत्यन्तीन అత్యన్తీనః. अ॰ त्रि॰ अतिशयितगतिशीले అధికమైనగతి(గమనము) గలవాఁడు.

अत्याधानम् అత్యాధానమ్. अ॰ न॰ अतिक्रमे క్రమము దప్పుట. उपश्लेषे సంయోగ

సంబంధము, उपरि स्थापने పైనఁబెట్టుట

अदर्शनम् అదర్శనమ్, अं०न० तिरोधाने లోపించుట, మఱుఁగుపడుట,అగపడకపోవుట, కంటఁబడకుండుట, పంచబంగాళ మగుట, విచ్చు మొగ్గగుట, विनाशे నశించుట त्रि० अतीन्द्रिये ఇంద్రియగోచరముకానిది

अद्यतन అద్యతనః अं० पुं० अतीतायारात्रेरन्त्य (यामद्वयेन)यामेनागामिन्या रात्रे पूर्व (यामद्वयेन) यामेन च सहिते दिवसे కడచిన రాత్రి (రెండుజాములతోను)మలిజాముతోను రాఁబోవురాత్రి (రెండుజాములతోను) తొలి జాముతోనుజేరినదినము,నేడు; त्रि०अद्यभवे నేఁటిది, ఈనాఁటిది, క్రొత్తది

अद्यश्वीनम् అద్యశ్వీనమ్, अं० त्रि० आसन्नमृत्युके మరణింపనున్నది నేఁడోరేపోఅగునట్టిది –ना–నా, आ० सी० आसन्नप्रसवायाम ప్రసవింపనున్న ఆవు మొ

अधिविन्ना అధివిన్నా, आ०सी० ज्येष्ठभार्यायाम् పెద్దభార్య

अधिशी(श्या)नम् అధిశీ(శ్యా)నమ్ अं०त्रि० घृतादिना द्रव्यस्पर्शे నేయిమున్నగువానితో పదార్థముల స్పృశించుట.–ष्ठानम्–ష్ఠానమ్, अं० न० पट्टणे పట్టణము, प्रभावे ప్రభావము. चक्रे బండి చక్రము, अध्यासने అధిష్ఠించుట, शरीरे శరీరము; अज्ञाते ब्रह्मणि ఎఱుఁగఁబడని బ్రహ్మము, अध्यस्तस्य स्वरूपे అధ్యసింపఁబడిన దానికి స్వరూప మయినది, कूटस्थचैतन्ये సాక్షిచైతన్యము, स्थाने స్థానము, ఉనికి; कल्पनाधारभूते కల్పనలకాధారభూతమయినది, इच्छाद्वेषसुखदु खचेतनाद्यभिव्यक्त्याश्रये ఇచ్ఛ ద్వేషము సుఖము దుఃఖము మున్నగు బుద్ధివృత్తుల స్ఫూర్తికి ఆధారమయినది.

अधीयान అధీయానః, अं०त्रि० पठति చదువుచున్నవాఁడు,वेदाध्ययनवति వేదపారాయణ చేయుచున్నవాఁడు

अध्यधीन అధ్యధీనః, अं०त्रि० अत्यन्तपरतन्त्रे బానిస.

अध्ययनम् అధ్యయనమ్, अं० न० पठने చదువుట, పారాయణచేయుట,ऋगादेरभ्यासे వేదాధ్యయనము.

अध्यशनम् అధ్యశనమ్, अं० न० अजीर्णोपरिभोजने జీర్ణముకాకయే భుజించుట

अध्यापनम् అధ్యాపనమ్, अं०न० पाठने చదివించుట, వేదములఁజదివించుట, విద్య నేర్పుట.

अध्याशनम् అధ్యాశనమ్, अं० न० अध्यशने 'అధ్యశనమ్' చూ

अध्वनीन అధ్వనీనః, अं०त्रि० पथिके బాటసారి.

अनशनम् అనశనమ్, अं० न० उपवासे ఉపవాసము त्रि० उपोषिते ఉపవసించినవాఁడు.

अनापन्न అనాపన్నః, अं०त्रि अप्राप्ते పొందఁబడనిది.

अनिङ्गनम् అనిఙ్గనమ్, अं० त्रि० निर्वातप्रदीपकल्पे గాలిలేనిచోటనున్న దీపము వంటిది, నిశ్చలము

अनीकिनी అనీకినీ, ई०सी० इभा 2187ఏనుఁగులు रथा 2187రథములు अश्वा 656 గుఱ్ఱములు भटा 10935భటులు - एभिर्युक्तसेनाविशेषे ఇవిగలసేనావిశేషము,सेनायाम् సేన.

अनुदिनम् అనుదినమ్, अव्य० दिनेदिने ప్రతిదినము.–द्विग्न –ద్విగ్నః, अं० त्रि० स्वस्थे స్తిమితము, స్వస్థత గలది. –ध्यानम्–ధ్యానమ్, अं०न०अनुचिन्तने అనుసరించిన చింతనము, अनुग्रहे అనుగ్రహము, आसक्तौ ఆసక్తి –पानम्–పానమ్, अं०न० भेषजाङ्गे पेयविशेषे ఔషధమునకు అంగముగా లోపలికిఁదీసికొనునట్టివస్తువు.–मानम्–మానమ్, अं० न० कल्पने కల్పన, प्रधाने పక్షలి.

स्मृतौ స్మృతి, अनुमितिकरणे (प्रमाणविशेषे) అనుమితికరణము (అనుమాన ప్రమాణము, పరామర్శజనితమైన జ్ఞానము) —ष्ठानम् —ష్ఠానమ్, అం॰ న॰ क्रियारम्भे అనుష్ఠించుట, ఆరంభము

अनूचान అనూచానః, అం॰ పుం॰ अनुवचनसमर्थे చదివినదానిని మరల అప్పగించుటలో సమర్థుఁడు साङ्गवेदविचक्षणे అంగములతోఁ గూడ వేదాధ్యయనము చేసిన పండితుఁడు త్రిం॰ सुविनीते చక్కఁగా శిక్షణపొందినవాఁడు వినయముగలవాఁడు, योग्ये తగినవాఁడు.

अन्तर्धानम् అన్తర్ధానమ్ అం॰ న॰ तिरोधाने మఱుఁగువడుట देहत्यागे శరీరమువదలుట, మృతి. —र्मना —ర్మనాః, స॰ త్రిం॰ दुःखितमनसि దుఃఖమునొందిన మనస్సుగలవాఁడు —र्वत्नी—ర్వత్నీ, ఈం॰ స్త్రీం॰ गर्भिण्याम् గర్భిణి —र्वह्नि —ర్వహ్నిః, ఇం॰ పుం॰ प्रलयाग्नौ ప్రళయాగ్ని.

अन्वाधानम् అన్వాధానమ్ అం॰ న॰ वैदिकाग्नौ समिदाधाने వైదికాగ్నియందు సమిధలనుంచుట.—सनम्—సనమ్, అం॰ న॰ शुश्रूषणे శుశ్రూష, उपासने ఉపాసన, स्नेहवस्तौ విరేచనమున కుపయోగించునట్టి మానెవత్తి, अनुशोचने పశ్చాత్తాపము, शिल्पादिगृहे శిల్పశాలను

अपघन అపఘనః, అం॰ పుం॰ देहे దేహము, शरीरावयवे దేహ-అవయవము త్రిం॰ घनशून्ये దిటవుచేనిది —जन —జనః, అం॰ పుం॰ दुर्जने దుర్జనుఁడు —दानम् —దానమ్, అం॰ న॰ अतिवृत्ते कर्मणि కడచినపని निन्द्यदाने చెడుదానము, परिशुद्धक्रियायाम् పవిత్రకార్యము खण्डने ఛేదించుట —ध्यानम्—ధ్యానమ్ అం॰ న॰ दुश्चिन्तने చెడుగుతలఁచుట. —मानम्—మానమ్, అం॰ న॰ अनादरे అవమానము —यानम యానమ్, అం॰ న॰ पलायने పాటి పోవుట —विघ्नम्—విఘ్నమ్, అం॰ త్రిం॰ निर्विघ्ने విఘ్నములేనిది —स्नानम् —స్నానమ్, అం॰ న॰ मृतस्नाने మరణ నిమిత్తక స్నానము

अपाचीनम् అపాచీనమ్, అం॰ త్రిం॰ विपर्यस्ते వ్యత్యస్తము, दक्षिणदिग्भवे దక్షిణదిక్కునఁ బుట్టినది —दानम्—దానమ్ అం॰ న॰ पञ्चमीकारके పంచమీ విభక్త్యర్థము —सनम् —సనమ్, అం॰ న॰ मारणे చంపుట

अपिधानम् అపిధానమ్ అం॰ న॰ आच्छादने కప్పుట త్రిం॰ पिधनहिते కప్పు(మఱుఁగు) తెనిది

अपोहनम् అపోహనమ్, అం॰ న॰ कामक्रोधादिव्याकुलचेतसा स्मृतिज्ञानयोरपगमने కామక్రోధాదిదోషములు మనస్సును కలఁచి వేయుటచే స్మృతియు జ్ఞానము మఱుఁగు పడిపోవుట

अप्रधानम् అప్రధానమ్ అం॰ న॰ गौणे గౌణము, ముఖ్యముగానిది.

अबिन्धन అబిన్ధనః, అం॰ పుం॰ बडबानले బడబాగ్నిః विद्युति మెఱుపు

अब्जयोनि అబ్జయోనిః, ఇం॰ పుం॰ चतुर्मुखे తమ్మిచూలి, బ్రహ్మ

अभिजन అభిజనః, అం॰ పుం॰ कुले కులము, सत्कुले ఉత్తమవంశము, जन्मभूमौ జన్మస్థానము, ख्यातौ ప్రసిద్ధి, कुलध्वजे వంశానుగతమగు బిరుదు(చిహ్నము). —ज्ञानम् —జ్ఞానమ్ అం॰ న॰ चिह्ने గుఱుతు; ज्ञानभेदे జ్ఞప్తికివచ్చుట. —डीनम् —డీనమ్, అం॰ న॰ पक्षिण अभिमुख्येन पुन पुन पतने పక్షి మరలమరలవచ్చిఎదురుగాబ్రాలుట —धानम् —ధానమ్. అం॰ న॰ नाम्नि పేరు. कथने చెప్పుట, शाब्दकोशे నిఘంటువు. —पन्न —పన్నః, అం॰ త్రిం॰ अपराधिनि తప్పుచేసినవాఁడు, अरिग्रस्ते శత్రువులచేనాక్రమింపఁబడినవాఁడు आभिमुख्येन प्राप्ते ఎదురుపడిన

వాఁడు; आपद्गते అపదనొందినవాఁడు; शर-
णार्थिनि శరణుజొచ్చినవాఁడు. अङ्गीकृते
అంగీకరింపఁబడినవాఁడు. लक्ष्यच्युतसाय-
कादौ గురితప్పిన బాణము మొ —मान
—మానః, अం పుం गर्वे గర్వము, अनात्म-
स्वात्मबुद्धौ దేహాదులయందు నేననెడి బుద్ధి.
हिंसायाम् హింస प्रणये ప్రేమ. ज्ञाने
జ్ఞానము —मानी —మానీ, న్ం పుం अभिमान-
युक्ते అభిమానముగలవాఁడు. —यानम् —
యానమ్, अం నం समीपगमने దగ్గరకుఁ
బోవుట. आक्रमणे ఆక్రమించుట

अभोजनम् అభోజనమ్. అం నం लङ्घने పస్తు.
తిండిలేకయుండుట

अभ्यञ्जनम् అభ్యఞ్జనమ్. అం నం తైలే నూనె
अभ्यङ्गे తైలమర్దనము मलापहनने
తలంటు —र्थना —ర్థనా. ఆం సీం प्रार्थना-
याम् వేఁడుకొనుట. —सनम् —సనమ్. అం
నం अभ्यासे అభ్యాసము, అలవాటు,
पौनःपुन्येन चिन्तने करणे च మరల మరల
ధ్యానించుట చేయుటయు.

अभ्याख्यानम् అభ్యాఖ్యానమ్. అం నం
मिथ्याऽभियोगे లేనిదానినారోపించిపలుకుట.
— दानम् — దానమ్. అం నం कार्यस्य
प्रधानारम्भे ప్రారంభించుట. —धानम् —
ధానమ్. అం నం अभिन्यासे ఉంచుట.
वह्न्यर्थं इध्मसंग्रहे అగ్నిహోత్రమునకై
సమిధలను ప్రోఁగుచేయుట.

अभ्युत्थानम् అభ్యుత్థానమ్. అం నం
गृहागतमहात्मानं प्रति कृतविनये ఇంటికి
వచ్చిన పెద్దలయెడఁ జూపఁబడు వినయము,
उत्थाने లేచుట. अभिवृद्धौ అభివృద్ధి;
उद्भवे ఉద్భవించుట, उद्यमे ప్రయత్నము.

अमदन అమదనః. అం పుం शिवे శివుఁడు.
निष्कामे కామరహితుఁడు.

अमैथुनः అమైథునః. అం పుం ब्रह्मचारिणि
బ్రహ్మచారి.

अम्भोजिनी అమ్భోజినీ. ఈం సీం परिव्याधे
నీటిప్రబ్బలి †. पद्मसमूहे పద్మములగుంపు.
तटाके తామరకొలను, पद्मवति देशे పద్మ
ములుగల దేశము

अम्लदन అమ్లాదనః. అం పుం कुरण्टके
పచ్చపూవుల గోరింట †. —निनी —నినీ.
ఈం సీం पद्मिन्याम् తామరకొలను पद्म
समूहे పద్మముల గుంపు चाङ्गेर्याम् పులి
చింత †

अयःपानम् అయఃపానమ్ అ నం नरक-
विशेषे ఒక నరకము, సలసల కరఁగిన
ఇనుమును ద్రావుట.

अयोघन అయోఘనః. అం పుం कूटे దాగలి,
लोहमुद्गरे సమ్మెట.

अरण्यानी అరణ్యానీ, ఈం సీం महारण्ये
పెద్దయడవి.

अर्ध (र्धा) शनम् అర్ధ(ర్ధా)శనమ్. అం నం
अर्धभोजने అర్ధాన్నము, సగముతిండి.

अर्धासनम् అర్ధాసనమ్. అం నం स्नेहदाने
మైత్రినెఱపుట अनिन्दने నిందింపమిఁ
గౌరవించుట.

अर्वाक्तन అర్వాక్తనః, అం త్రిం प्रामाण्य-
रहिते అప్రామాణికము, స్వకపోలకల్పి
తము. —चीन —చీనః. అం త్రిం पश्चा-
ज्जाते పిమ్మటఁ గలిగినది, ఈవలిది,
अधःस्थे క్రిందనుండునది

अर्शसान అర్శసానః, అం పుం अग्नौ అగ్ని.

अल्पतनु అల్పతనుః, త్రిం त्रिं वामने
పొట్టివాఁడు, दुर्बले బలహీనుఁడు.

अवच्छिन्नम् అవచ్ఛిన్నమ్. అం త్రిం सविरामे
విరామముగలది; सङ्कुचिते సంకుచితము;
विशिष्टे విశేషణము గలది, विभक्ते విభ
జింపఁబడినది. निश्चिते నిశ్చయింపఁబడినది.
—ज्ञानम् —జ్ఞానమ్. అం నం तिरस्कारे అవ

మానము —डीनम् —డీనమ్ अं॰ नं॰ पक्षिणामधोगमने పక్షులు క్రిందికి బ్రాలుట. —दानम् —దానమ్, अं॰ नं॰ खण्डने ఛేదించుట, త్రుంచుట. पराक्रमे పరాక్రమము; शुद्धकर्मणि సత్కార్యము उशीरे వట్టివేరు †. —धानम् —ధానమ్, अं॰नं॰ मनोयोगे మనోయోగము, ఎచ్చరిక —मानम् —మానమ్, अं॰ नं॰ अवज्ञायाम् అనాదరము, తెగడిక, తెగడుట. —लग्न —లగ్నః, अं॰ पुं॰ मध्ये నడుము. त्रिं॰ सलग्ने అంటుకొని యుండునది. पुं॰ स्तनन्धये చంటిబిడ్డ. नं॰ समीपे సమీపము —सन —సన్నః, अं॰ त्रिं॰ दु.खिते దుఃఖించినది, समाप्ते ముగిసినది. —सानम् —సానమ్, अं॰ नं॰ समाप्तौ ముగియుట, मृत्यौ మరణము, विरामे చాలించుట, सीमायाम् హద్దు. —स्थानम् —స్థానమ్, अं॰ नं॰ स्थितौ స్థితి, ఉనికి.

अवाचीनम् అవాచీనమ్, अं॰ त्रिं॰ दक्षिणदिग्भवे దక్షిణదిక్కునం బుట్టినది, अधोमुखे క్రిందు మొగము గలది; विपर्यस्ते వ్యత్యస్తము.

अविडीनम् అవిడీనమ్, अं॰ नं॰ पक्षिणामभिमुख्येन गमने పక్షులు ఎదురుగాం బోవుట.

अव्यञ्जन. అవ్యఞ్జనః, अं॰ पुं॰ शृङ्गहीनपशौ కొమ్ములులేనిపశువు. त्रिं॰ अस्फुटे స్పష్టము గానిది

अव्युत्पन्नः అవ్యుత్పన్నః, अं॰ त्रिं॰ मूर्खे మూర్ఖుడు, व्युत्पत्तिरहिते వ్యుత్పత్తిలేనిది

अश्मयोनि. అశ్మయోనిః, इं॰ पुं॰ ताम्रपत्रिकायाम् వృక్షవిశేషము †.

अश्मरीघ्नः అశ్మరీఘ్నః, अं॰ पुं॰ वरुणे ఉలిమిరి †.

अश्यमानः అశ్యమానః, अं॰त्रिं॰ भुज्यमाने భుజింపఁబడుచున్నట్టిది.

अश्विकिनी అశ్వికినీ, ईं॰ स्त्री॰ अश्विन्याम् అశ్విని.

असद्योनि అసద్యోనిః, इं॰ स्त्री॰ पश्वादियोने పశుపక్ష్యాదియోని, నీచజన్మ. —पत्न —పత్నః, अं॰ त्रिं॰ शत्रुरहिते శత్రువులు లేనివాఁడు. —हन. —హనః, अं॰पुं॰ शत्रौ పగవాఁడు, अमर्षणे ఓర్పులేనివాఁడు. नं॰ अमर्षे ఓర్పులేమి.

असृष्टान्नम् అసృష్టాన్నమ్, अं॰ त्रिं॰ अन्नदानहीने అన్నదానము లేనట్టిది.

अस्तमनम् అస్తమనమ్, अं॰ नं॰ सूर्यादर्शने అస్తమిల్లుట, సూర్యుఁడున్నగునది కనఁబడకుండుట

अहिफेनम् అహిఫేనమ్, अं॰ नं॰ कृष्णवर्णे भेषजभेदे అభిని, నల్లమందు. —ब्रध्न —బ్రధ్నః, अं॰पुं॰ रुद्रविशेषे ఒకరుద్రుఁడు, शिवे శివుఁడు.

अहिर्बुध्न అహిర్బుధ్నః, अं॰ पुं॰ शिवे శివుఁడు; रुद्रभेदे ఏకాదశరుద్రులలో నొకఁడు. —ध्नी —ధ్నీ, ईं॰ स्त्री॰ उत्तरभाद्रायाम् ఉత్తరభాద్ర *.

अक्षियोनि అక్షీయోనిః, इं॰ पुं॰ इन्द्रे ఇంద్రుఁడు.

न ५ న 5

अग्निवाहन అగ్నివాహనః, अं॰ पुं॰ पितृदेवताभेदे అగ్నివాహనుఁడను నొకపితృదేవత. नं॰ धूमे పొగ; मेषे అగ్గితత్తడి, జంటమొగము వేఁబువు తేజి, పొట్టేలు; छागे మేక.

अग्रसन्धानी అగ్రసన్ధానీ, ईं॰ स्त्री॰ जीवानां शुभाशुभकर्मलिखिते यमस्य पुस्तके జీవుల పుణ్యపాపకర్మలు వ్రాయఁబడియుండెడి యముని పుస్తకము.

अङ्गुलीमानम् అఙ్గులీమానమ్, अं॰नं॰ हस्त-

वितस्त्यादिमाने జేన మూర మున్నగు కొలత

अजगन्धिनी అజగన్ధినీ, ईं० सं० तिलपर्ण्याम् వాయింటా: अजशृङ्गयाम् జట్టుపు†

–वाहन –వాహనః, अ० पुं० अग्नौ అగ్ని. हंसे హంస

अजिनयोनि అజినయోనిః, इ० पुं० हरिणे లేడి.

अतिशायनम् అతిశాయనమ్, अं०नं० आधिक्ये అధిక్యము, హెచ్చు.–शोभन –శోభనః, अ० त्रिं० श्रेष्ठे ఉత్తముఁడు, अतिशयशोभायुक्ते మిక్కిలి రమ్యమైనది. –सन्धानम् –సన్ధానమ్, अ० नं० वञ्चनायाम् మోసము. –सर्जनम् –సర్జనమ్, अ० नं० वितरणे ఈవి, वधे చంపుట, विसर्जने విడిచిపెట్టుట. –सारनुत् –సారనుత్, द० पुं० कलिङ्गे కొడిసె †

अद्भुतस्वन అద్భుతస్వనః, अ० पुं० शिवे శివుఁడు

अधिवचनम् అధివచనమ్, अ० नं० नामधेये పేరు –वासन –వాసనః, अ० पुं० नागरङ्गे నారింజ †. नं० गन्धपुष्पाद्यैरङ्गसंस्कारे గంధపుష్పాదులచే శరీరమునలంకరించుట, देवतादिपूजने దేవతలు మున్నగువారిని బూజించుట.

अधुनातनम् అధునాతనమ్, अ० त्रिं० इदानीतने ఇప్పటిది.

अधोभुवनम् అధోభువనమ్, अं०नं० पाताले పాతాళము, క్రింది లోకము.

अध्यग्निधनम् అధ్యగ్నిధనమ్, अ० नं० अध्यग्निनि 'అధ్యగ్ని' చూ

अनध्ययनम् అనధ్యయనమ్, अ० नं० अनध्याये వేదపఠనాదులకిచ్చెడి సెలవు, అటవిడుపు, చదువరాని దినము –वधानम् –వధానమ్, अ० नं० प्रमादे ఏమఱుపాటు.

अनिलयन అనిలయనః, अ० त्रिं० ఆధారములేనిది, सर्वाधारे ब्रह्मणि సర్వాధారమయిన బ్రహ్మపదార్థము.

अनुकामीन అనుకామీనః, अ० त्रिं० युद्धे यथेष्टगामिनि యుద్ధమున స్వేచ్ఛగా సంచరించువాఁడు; कामगामिनि ఇచ్చవచ్చినట్లు బోవువాఁడు. –गमनम् –గమనమ్, अ०नं० पश्चाद्गमने వెంబడించుట, అనుసరించుట, सहगमने సహగమనము. –गवीन –గవీనః, अ० पुं० गोपाले గొల్లఁడు. –गामिनी –గామినీ, ईं०सं० अनुगमनकर्त्र्याम् అనుగమించునది, కూడపోవునది –दर्शनम् –దర్శనమ్, अं०नं० पुनः पुनरालोचने మరలమరల ఆలోచించుట (విచారణచేయుట) –धावनम् –ధావనమ్, अ० नं० अनुसन्धाने చింతనచేయుట. –पदीना –పదీనా, आ० स्त्रीं० पादायामवत्या पादुकायाम् కాలికిసరిపోవు చెప్పు. –मननम् –మననమ్, अं०नं० अनुमतौ అనుమతించుట. –लेपनम् –లేపనమ్, अ० नं० चार्चिक्ये పూయఁదగిన గంధాదులు, गन्धादिलेपने గంధాదులఁబూయుట. –वचनम् –వచనమ్, अं०नं० अनुवादे అనువాదము; आवृत्तिकरणे మరల మరల చదువుట చదివినదానిని మరల అప్పగించుట. –वर्तनम् –వర్తనమ్, अ० नं० अनुरोधे అనుసరించుట, सेवने సేవించుట. –वादिनी –వాదినీ, ईं० सं० अनुवादकर्त्र्याम् అనువదించునది, वीणाद्यनुकरणवाद्ये వీణ పిదేలు మొ –वासनन् –వాసనమ్, अ० नं० वैद्यकोक्तस्नेहवस्तौ వైద్యసంబంధ మయిన నూనెవత్తి धूपने సాంబ్రాణి మున్నగువానిని ధూపము వేయుట, स्नेहाद्यैरनुवासने అత్తరుమున్నగువానిచే పరిమళింపఁజేయుట. –विधानम् –విధానమ్, अ० नं० अनुवर्तने అనుసరించిపోవుట. –वेशनम्

—వేశనమ్, अ० न० ज्येष्ठेऽनूढेऽनुजस्य पाणिग्रहणे అన్న అవివాహితుఁడుగా నుండ తమ్ముఁడు పెండ్లి చేసికొనుట —व्रजनम् —వ్రజనమ్, अ० न० अनुव्रज्यायाम् సాఁగ నంపుట, వెంటఁబోవుట. —शासनम् —శాసనమ్, अ० न० आज्ञायाम् ఆజ్ఞ. उपदेशे ఉపదేశము, नियोगवचने నియమించెడి వాక్కు. —शीलनम् —శీలనమ్, अ० न० आलोचने ఆలోచించుట, पुनः पुनः सेवने మరల మరల సేవించుట, అభ్యసించుట —शोचनम् —శోచనమ్, अ० न० शोके శోకము, దుఃఖము. —सन्धानम् —సన్ధానమ్, अ० न० अन्वेषणे వెదకుట ग्रथने కూర్పు, अध्ययने అధ్యయనము, ध्याने ధ్యానము —सवनम् — సవనమ్, अव्य० सर्वदेत्यर्थे ఎల్లప్పుడు.

अन्तर्दधनम् అన్తర్దధనమ్, अ० न० सुराबीजे 'సురాబీజమ్' చూ

अन्नप्राशनम् అన్నప్రాశనమ్, अ० न० प्रथमान्नभक्षणरूपे संस्कारविशेषे పసిబిడ్డలకు మొట్టమొదట అన్నము బెట్టెడి ఒక సంస్కారము.

अपगमनम् అపగమనమ్, अ० न० अपगमे దుర్గతి. —नयनम् —నయనమ్, अ० न० अधः प्रापणे క్రింద వేయుట, दूरीकरणे దూరము చేయుట, తొలఁగించుట. —नोदनम् —నోదనమ్, अ० न० दूरीकरणे తొలఁగించుట. —रिच्छिन्नम् —రిచ్ఛిన్నమ్, अ० त्रि० असीमनि హద్దులేనిది, అఖండము, బ్రహ్మము, ఆత్మ —रिम्लान —రిమ్లానః, अ० पु० रक्ताम्लाने ఎఱ్ఱగోరింట †. —वर्जनम् —వర్జనమ్, अ० न० दाने ఇచ్చుట; मोक्षे మోక్షము, परित्यागे విడుచుట. —वर्तनम् —వర్తనమ్, अ० न० वक्रीभावे వంకరతనము. —सर्जनम् —సర్జనమ్, अ० न० परिवर्जने విడుపు. दाने ఈవి. आम्नाते చెప్పఁబడినది, मोक्षे మోక్షము, मारणे చంపుట. —सोपान —సోపానః अ० पु० हस्तिनखे 'హస్తినఖః' చూ

अपावर्तनम् అపావర్తనమ్, अ० न० पराङ्मुखीभावे పెడమొగము బెట్టుట, వెనుకకు మఱలుట.

अब्जवाहन అబ్జవాహనః, अ० पु० शिवे శివుఁడు —ना —నా. आ० स्त्री० लक्ष्म्याम् లక్ష్మీదేవి.

अभिगमनम् అభిగమనమ్, अ० न० आश्रयणे ఆశ్రయించుట. —नन्दन. —నన్దనః अ० पु० बुद्धभेदे ఒక బుద్ధుఁడు. न० स्तुतौ ప్రశంసించుట. त्रि० सर्वतोभावेनानन्दजनके సర్వవిధముల ఆనందకరమయినది. —निष्ठा (ष्ठा, स्ता) न —నిష్టా (ష్ఠా, స్తా) నః, अ० पु० अक्षरे అక్షరము, विसर्गे విసర్గము. —वादनम् —వాదనమ్, अ० न० पादौ स्पृष्ट्वा गोत्रनामोच्चारणपूर्वककृते नमस्कारे పాదములంటి గోత్రనామములఁబలికి నమస్కరించుట. —विमानम् —విమానమ్, अ० न० वैश्वानरात्मनि వైశ్వానరాత్మ, విరాట్టు. —वेदनम् —వేదనమ్, अ० न० आक्रान्तौ ఆక్రమించుట. भार्यान्तरपरिग्रहे వేఱు భార్యను పెండ్లియాడుట, योक्त्रे పలుపు. —शसनम् —శంసనమ్, अ० न० दोषारोपे దోషమునారోపించుట; अवमाने అవమానించుట. —षेचनम् —షేచనమ్, अ० न० अभिषेके 'అభిషేకః' చూ। —षेणनम् —షేణనమ్, अ० न० युद्धयात्रायाम् దండయాత్ర. —सन्धानम् —సన్ధానమ్, अ० न० वञ्चने మోసగించుట. —सर्जनम् —సర్జనమ్, अ० न० दाने దానము, ఈవి, वधे చంపుట

अभ्यासादनम् అభ్యాసాదనమ్, अ० न० रिपोरस्त्राद्यैर्निःशक्तीकरणे ఆయుధములు మున్నగువానిచే శత్రువును శక్తిలేనివాని

నిగాఁ జేయుట. शत्रोस्सम्मुखगमने శత్రువు నెదుర్కొనుట.

अमररत्नम् అమరరత్నమ్. अ० न० स्फटिके స్ఫటికము.

अमराशनम् అమరాశనమ్. अ० न० आज्ये నేయి; अमृते వేలుపులబువ్వ, అమృతము.

अमृतोत्पन्नम अमृతోత్పన్నమ్ अ० न० खर्परे तुत्थे మైలుతుత్తము. —न्ना —న్నా. आ० स्त्री० मक्षिकायम् ఈఁగె.

अयानयः న అయానయావః, अ० पु० शारे జూదపుసారె

अर्कचन्दनम् అర్కచన్దనమ్. अ० न० रक्तचन्दने ఎఱ్ఱచందనము†.—नन्दन —నన్దనః, अ० पु० सुग्रीवे సుగ్రీవుఁడు, कर्णे కర్ణుఁడు, शनौ శని, यमे యముఁడు.

अवकल्कनम् అవకల్కనమ్. अ०न० मिश्रीकरणे ఒకదానితో నొకటి కలుపుట, चिन्तने ఆలోచించుట —कुण्ठनम् —కుణ్ఠనమ్. अ० न० वेष्टने చుట్టుట, చుట్ట —क्लेदनम् —క్లేదనమ్. अ० न० किञ्चिदार्द्रत्वे కొంచెము తడియుట. —गणनम् —గణనమ్. अ०न० अवज्ञायाम् తిరస్కారము,లెక్కసేయకుండుట —गाहनम् —గాహనమ్. अ० न० निमज्जने మునుకవేయుట, अवलोडने ఆకళింత, బుద్ధికెక్కించుకొనుట. —गुण्ठनम् —గుణ్ఠనమ్, अ० न० योषाशिर प्रावरणक्रियायाम् స్త్రీలు మునుఁగు వేసికొనుట, మునుఁగు, स्त्रीमुखाच्छादनवस्त्रे ఘోషాస్త్రీలు ముఖముపైఁగప్పుకొనునట్టి ఒకవిధమయిన వస్త్రము, धूल्यादिम्रक्षणे ధూళిమున్నగువానిని మఱుఁగు పఱచుట, वेष्टने చుట్టుట, చుట్ట; मुद्राविशेषे ఒక ముద్ర. —द्योतनम् —ద్యోతనమ్, अ० न०प्रकाशे ప్రకాశము.त्रि० तद्वति ప్రకాశము గలది. —धूननम् —ధూననమ్. अ० न० तिरस्करणे తిరస్కరించుట, విదుల్చుట.

—धूलनम् —ధూలనమ్. अ० न० अवचूर्णने పొడిచేయుట. —नेजनम् —నేజనమ్, अ० न० प्रक्षालने కడుగుట, हस्तसंस्कारे చేతిని సంస్కరించుకొనుట,पिण्डप्रदानार्थमास्तृतकुशोपरिजलसेचने పిండప్రదానమునకై పఱచిన దర్భలపై ఉదకమును ప్రోక్షించుట. —मदिनम् —మదినమ్. अ०न० तिथिद्व (त्र) येन मिलितवारे రెండు (మూఁడు) తిధులు కలసిన రోజు. —मानना —మానా, आ० स्त्री० अवमाने అవమానము —मोटनम् —మోటనమ్. अ० न० परिवर्तने మార్పునొందుట, తిరుగుట. —मोटनी —మోటనీ. ई० स्त्री० परिवर्तनशीलायाम् మార్పునొందునట్టిది —रोधनम् —రోధనమ్. अ० न० राज्ञामन्त पुरे రాజాంతఃపురము, अवरोधकरणे అడ్డగించుట. —लम्बनम्, —లమ్బనమ్. अ० न० आश्रये ఆశ్రయము, పట్టు, हृदयस्थकफे హృదయమందలి కఫము —लुण्ठनम् —లుణ్ఠనమ్. अ० न० भूमौ पतित्वा इतस्ततो भ्रमणे పొర్లాడుట —लेपनम् —లేపనమ్. अ० न० विलेपने పూయుట, అలుకుట. —लेहनम् —లేహనమ్. अ० न० जिह्वयाआस्वादने నాకుట. —लोकनम् లోకనమ్. अ० न० दर्शने చూచుట, अनुसन्धाने ధ్యానించుట —लोडनम् —లోడనమ్. अ० न० विलोडने పరామర్శచేయుట. —सण्डीनम् —సణ్డీనమ్, अ० न० पक्षिणामध पतने పక్షులు క్రిందికిదిగ్రాలుట —सादनम् —సాదనమ్ अ० न० नाशे నాశము. शैथिल्यापादने శిథిలము చేయుట. —स्कन्दनम् —స్కన్దనమ్. अ० न० अवतरणे దిగుట; आक्रमणे ఆక్రమించుట; शिबिरे దండు విడిసినచోటు, अवगाहने ఆకళింత —स्यन्दनम् —స్యన్దనమ్, अ० न० नाट्ये నాట్యము. —स्रंसनम् —స్రంసనమ్. अ०

नं० अधः पतने క్రిందఁబడుట, జాఱుట

—हननम् —హననమ్, अं० नं० अवघाते దంచుట, దంపుట, దంపుడు, ताडने దెబ్బ.

—हेलनम् —ना —హేలనమ్ —నా, अं० आं० स्नं० तिरस्कारे తిరస్కరించుట.

अविद्यमाना అవిద్యమానా, आं०सीं० मायायाम् మాయ. त्रिं० अवर्तमाने లేనట్టిది.

अश्रद्दधान అశ్రద్దధానః, अं० त्रिं० श्रद्धाहीने శ్రద్ధ (చూ) లేనివాఁడు

अश्ववाहन అశ్వవాహనః, अं० पुं० कुबेरे తత్తడి నెక్కుడుదంట, కుబేరుఁడు.

अश्वाभिधानी అశ్వాభిధానీ, ईं० सां० अश्वबन्धनरज्ज्वाम् గుఱ్ఱమును గట్టెడి త్రాడు.

असितानन అసితాననః, अं० पुं० गोलाङ्गूले కొండముచ్చు.

अस्ररोधिनी అస్రరోధినీ, ईं० सीं० लज्जाल्वाम् అత్తపత్తి †.

अहिमर्दनी అహిమర్దనీ, ईं० सीं० रास्नायाम् సన్నరాస్నము †

न ६ న 6

अङ्गुलिमोटनम् అఙ్గులిమోటనమ్, अं० नं० मुकुट्याम् 'ముకుటీ' చూ

अदितिनन्दन అదితినన్దనః, अं० पुं० देवे దేవత.

अनन्तशयनः అనన్తశయనః, अं० पुं० शेषशायिनि శేషశాయి, విష్ణువు

अनवलोभनम् అనవలోభనమ్, अं० नं० संस्कारविशेषे సీమంతోన్నయనమునకుఁ బిమ్మట నాల్గవ మాసమునఁ జేసెడి యొక సంస్కారము.

अनादिनिधन అనాదినిధనః, अं० पुं० परमात्मनि పరమాత్మ. त्रिं० जन्ममरणरहिते आत्मनि పుట్టుట గిట్టుట లేనిది ఆత్మ.

अनूचानमानी అనూచానమానీ, नं० त्रिं० अनूचानमन्ये తననుఁ బండితునిఁగాఁదలంచువాఁడు.-

अन्तर्विगाहनम् అన్తర్విగాహనమ్, अं० नं० प्रवेशने ప్రవేశపెట్టుట

अभ्यवस्कन्दनम् అభ్యవస్కన్దనమ్, अं०नं० रिपोराक्रमणे శత్రువు నాక్రమించుట, बलादाक्रमणे దోపుడు. शत्रोस्सम्मुखगमने శత్రువునెదుర్కొనుట.

अमृतायमान అమృతాయమానః, अं० त्रिं० अमृतरसभरिते అమృతమువలె నున్నట్టిది. आनन्दामृतरसपुष्टे ఆనందమనెడి అమృతరసముచేఁ బుష్టినొందినది.

अम्बुप्रसादनम् అమ్బుప్రసాదనమ్, अं० नं० कतके చిల్లగింజ.

अरण्यवासिनी అరణ్యవాసినీ, ईं०सीं० अत्यम्लपर्ण्याम् పుల్లబచ్చలి †; कपित्थपत्रायाम् చేతలానికూర †.

अर्धाम्बुजासनम् అర్ధామ్బుజాసనమ్, अं०नं० रतिबन्धभेदे ఒక రతిబంధము.

अवरोधायनम् అవరోధాయనమ్, अं० नं० अन्तःपुरे అంతఃపురము.

असङ्गवचनम् అసఙ్గవచనమ్, अं० नं० तुरायणे అనాసక్తివాచకము

असिपत्रवनम् అసిపత్రవనమ్, अं०नं० नरकविशेषे ఒక నరకము.

अहिनिर्ल्वयनी అహినిర్ల్వయనీ, ईं० सीं० सर्पनिर्मोके పాముకుబుసము.

अक्षरसंस्थानम् అక్షరసంస్థానమ్, अं० नं० लिखिते వ్రాయఁబడిన యక్షరముల యాకారము, లిపి.

न-सं० प्र० న-సం ప్ర

अतीतद्वैतभानम् అతీతద్వైతభానమ్, अं०नं० प्रत्यगात्मनः साक्षात्कारे ప్రత్యగాత్మ సాక్షాత్కారము.

अधिकार्थवचनम् అధికార్థవచనమ్, అం నం స్తుతినిन्दाफलके अध्यारोपितार्थवचने తన ఉద్దిష్టవిషయమును స్తుతించుటదియు నితర మును నిందించుటదియు నగు వచనము, అర్థవాదము.

अन्वाहार्यवचन అన్వాహార్యవచనః, అంపుం दक्षिणाग्नौ దక్షిణాగ్ని

अश्वसेननृपनन्दन అశ్వసేననృపనన్దనః,అం పుం सनत्कुमारे సనత్కుమారుడు

अस्थिसन्नहनम् అస్థిసన్నహనమ్, అం నం ग्रन्थिमति నల్లేరు †

प २ ప 2

अप అప; अव्यं विपर्यये వ్యతిరేకము, विश्लेषे ఎడబాటు, ह्रस्वे హ్రస్వము, उद्घाटने తెఱచుట, वारणे అడ్డగించుట; अपकृष्टे తక్కువది, विकृतौ వికారము, वर्जने విడుచుట, विहीने హీనము चञ्चले చంచలము, चौर्ये దొంగతనము; निर्देशे చెప్పుట, हर्षे సంతోషము; निदर्शने నిదర్శనము.

अप. అపః, సుంనం यज्ञकार्ये యజ్ఞకార్యము; जले అప్పు, ఉదకము.

अपाक् అపాక్, చుం త్రిం दक्षिणदिग्भवे దక్షిణదిక్కునఁబుట్టినది.

अपि అపి, अव्यं गर्हायाम् నింద, समुच्चये చేరిక, प्रश्ने ప్రశ్న, शङ्कायाम् అనుమానము; सम्भावनायाम् ఊహ; अनुज्ञायाम् అనుజ్ఞ; अवधारणे నిశ్చయము, युक्तपदार्थे యుక్తమైన పదార్థము; पुनरर्थे మరల మఱియు, कामकारक्रियायाम् ఇచ్ఛవచ్చినట్లు చేయు పని.

अर्प అర్పః, అం పుం वेत्रे పేము †.

अल्पम् అల్పమ్, అం నం किञ्चिदर्थे అలపము, కొంచెము, త్రిం सूक्ष्मे అలిపిరి, సన్నము; स्वल्पे కొంచెము; नीचे నీచమైనది.

प ३ ప 3

अङ्घ्रिप, అఙ్ఘ్రిపః, అంపుం पादपे వృక్షము.

अजप అజపః, అం త్రిం असदध्येतरि తప్పుగాఁ బఠించువాఁడు, जपाभाववति జపము లేనివాఁడు. పుం छागपालके మేఁకల కాపరి. –पा –పా, ఆంసీం सन्ध्यावन्दनरहितायाम् సంధ్యావందనము లేని స్త్రీ; गायत्रीविशेषे అజపగాయత్రి, देवताविशेषे ఒక దేవత. –पात् –పాత్, దుం పుం पूर्वभाद्रपदे పూర్వభాద్ర ×.

अधिप अधिపః, అం త్రిం स्वामिनि ప్రభువు, యజమానుఁడు, राज्ञि రాజు.

अनुपम् అనుపమ్, అం త్రిం जलप्रायदेशे జలసమృద్ధిగల దేశము

अनूपम् అనూపమ్, అం త్రిం अनुपे 'అనుపమ్' చూ पङ्किले బురదనేల. పుం महिषे దున్న गजे ఏనుఁగు, मण्डूके కప్ప; दरीमुखे గుహాద్వారము, मयूरे నెమిలి, समुद्रे సముద్రము

अन्यपा అన్యపా, ఆంసీం ब्राह्मयाम् బ్రాహ్మి †

अपुष्प అపుష్పః, అం పుం उदुम्बरे మేడి †; पनसे పనస †, बिल्वे బిల్వము, మారేడు †.

अपूप అపూపః, అం పుం पिष्टके అప్పము, అప్పచ్చి, అప్పచి. పిండివంట, गोधूमे గోదుమలు †.

अरपा అరపాః, సుంత్రిం पापरहिते పాపము లేనివాఁడు.

अरूपम् అరూపమ్, అం త్రిం रूपरहिते రూపము లేనిది; कुत्सितरूपे వికారస్వరూపము ब्रह्मणि బ్రహ్మము, ఆత్మ

अर्मपि అర్మపిః, ఇం సీం कशायाम् కొరడా. [illegible]

अश्रपः అశ్రపః, अ० पु० राक्षसे రాక్షసుఁడు

अष्टपात् అష్టపాత్, द० पु० शरभमृगे శరభ మృగము, लूतायाम् సాలెపురుగు.

असृक्प అసృక్పః. अ० पु० राक्षसे రాక్షసుఁడు

अस्रप. అస్రపః, अ० पु० राक्षसे నల్లద్రావువాఁడు, రాక్షసుఁడు, मूलक्षे మూల ౘ, निर्ऋतौ నిర్ఋతి

अस्वपुट् అస్వపుట్, ष० पु० वायसे కాకి.

प ४ ప 4

अङ्गाधिप అఙ్గాధిపః, अ०पु० कर्णे కర్ణుఁడు.

अजैकपात् అజైకపాత్, द० पु० रुद्रभेदे ఏకాదశరుద్రులలోనొకఁడు. सी० पूर्वभाद्रपदे పూర్వభాద్ర ౘ.

अध पुष्पी అధఃపుష్పీ. ई० सी० शतपुष्पायाम् అడవిసదాప †, गोजिह्वायाम् బెండ †.

अधिक्षेप అధిక్షేపః, अ० पु० शापे తిట్టు, तिरस्कारे అవమానము, विसर्जने విడనాడుట.

अध्यारोपः అధ్యారోపః, अ० पु० सच्चिदानन्दानन्ताद्वयब्रह्मणि अज्ञानादिसकलजडसमूहस्यारोपणे సచ్చిత్సుఖానంతాద్వితీయ బ్రహ్మమునందు అజ్ఞానము మున్నగు సకల జడసమూహమును ఆరోపించుట, असर्पभूताया रज्जौ सर्पारोपवत् वस्तुन्यवस्त्वारोपे సర్పము కాని త్రాటియందు సర్పము నారోపించుటవలెనే వస్తువునందు (ఆత్మయందు) అవస్తువును (అనాత్మపదార్థమును) ఆరోపించుట.

अनातपः అనాతపః, अ० पु० छायायाम् నీడ.

अनिर्वाप అనిర్వాపః, अ० पु० बृहस्पतौ బృహస్పతి.

अनुकम्पा అనుకమ్పా. आ० सी० दयायाम् దయ, आनृशंस्ये సౌమ్య (మృదు) భావము.—कल्प —కల్పః, अ० पु० गौणविधौ ముఖ్యకల్పముకంటె తక్కువయైన విధి, గౌణవిధి —तप —తాపః अ०पु० पश्चात्तापे పశ్చాత్తాపము. —पुष्प —పుష్పః, अ० पु० शरे శరము, తెల్లి †. —रूपम् రూపమ్.— अ०त्रि० सदृशे సమానము, योग्ये తగినది —लाप —లాపః, अ० पु० मुहुर्भाषायाम् మరల మరల మాటాడుట. —लेप —లేపః. अ०पु० चन्दनाद्यनुलेपने గంధాదుల పూఁత.

अनेकप అనేకపః, अ० पु० द्विपे ఏనుఁగు.

अन्तरीपम् అన్తరీపమ్, अ० प्र० द्वीपे ద్వీపము

अन्धकूप అన్ధకూపః, अ० पु० कर्करान्धुके పాడువడిన నూయి. मोहे మోహము, नरकविशेषे ఒక నరకము.

अपत्रप. అపత్రపః, अ० पु० निर्लज्जे సిగ్గులేనివాఁడు. —त्रपा —త్రపా, आ० सी० अन्यतो लज्जायाम ఇతరులవలని సిగ్గు, लज्जायाम् సిగ్గు.—लाप —లాపః, अ०पु० अपह्नवे మోసపు మాటః प्रेम्णि ప్రేమ. —सर्प —సర్పః, अ० त्रि० चारे వేఁగులవాఁడు. पु० अहिभेदे ఒకసర్పము, पलायने పాఱిపోవుట.

अपान्नपात् అపాన్నపాత् | अपानपात् అపోనపాత్ | द० पु० देवविशेषे ఒక దేవత.

अप्रलम्बम् అప్రలమ్బమ్, अ० न० शीघ्रे శీఘ్రము. त्रि० तद्वति వేగము గలది.

अब्धिद्वीपा అబ్ధిద్వీపా. आ० सी भूमौ భూమి

अभिरूपः అభిరూపః, अ० त्रि० बुधे పండితుఁడు, मनोज्ञे అందమైనది; सदृशे సమానమైనది. पु० हरे శివుఁడు; विष्णौ విష్ణువు; चन्द्रे చంద్రుఁడు; कामे మన్మథుఁడు. —लाप —లాపః, अ० पु० शब्दे ధ్వని; सङ्कल्पाङ्गवाक्ये సంకల్పమున కంగముగా

-నుండు వాక్యము
–शाप –శాపః, अं पुं मिथ्यादोषारोपणे లేనిదోష మారోపించుట, शापे శపించుట, ఓట్టుట
अभ्रपुष्प అభ్రపుష్పః, अं पुं वेतसे ప్రబ్బలి †. नं जले నీరు
अम्बुबाष्पम అమ్బుబాష్పమ్, अं नं जलारामशाके నీరుతోటకూర .†
अर्कपुष्पी అర్కపుష్పీ, ईं स्त्रीं कुट्टुम्बिकायाम् ఒక మేడి †
अवलेप అవలేపః, अं पुं गर्वे గర్వము, दूषणे దూషణ, लेपने పూయుట, सङ्गे సంగము, ఆసక్తి –सर्प –సర్పః अं पुं चारे వేగులవాడు. –क्षेप –క్షేపః, अं पुं निन्दायाम् నింద.
अवाक्पुष्पी అవాక్పుష్పీ, ईं स्त्रीं कारवीच्याम् కప్పి. † ब्रह्मदण्ड्याम् బ్రహ్మదండి †; मङ्गल्यायाम् చిన్నసదాప †, शतपुष्पायाम् అడవిసదాప †
अविकम्प అవికమ్పః, अं त्रिं चलनरहिते కదలికలేనివాడు. –कल्प –కల్పః, अं त्रिं एकरूपे ఒక్కరూపముతోనుండునది आत्मनि ఆత్మ
अश्मपुष्पम् అశ్మపుష్పమ్, अं नं शैलेये రాతిపువ్వు, शिलाजतुनि సిలాజిత్తు
असद्रूप. అసద్రూపః, अं त्रिं अनृतस्वरूपे మిథ్యారూపము, మహదాది స్థూలాంతమయిన అనాత్మవస్తువు

प-सं० प्र० ప-సం ప్ర

अङ्गविक्षेप అఙ్గవిక్షేపః, अं पुं अङ्गहारे కరచరణాదులఁ గదలించుటగల నృత్యము.
अचलाधिप అచలాధిపః, अं पुं हिमवति హిమవంతుడు.
अजएकपात् అజఏకపాత్, द्रं पुं देवविशेषे ఒక దేవత.
अजातरिपु అజాతరిపుః उं पुं युधिष्ठिरे ధర్మరాజు.
अनन्तरूप. అనన్తరూపః, अं पुं विश्वरूपे విశ్వరూపుడు, విశ్వమయుడు.
अन्त्यकाश्यप అన్త్యకాశ్యపః, अं पुं वर्धमाने వర్ధమానుడు.
अन्धकारिपु అన్ధకరిపుః, उं पुं शिवे శివుడు सूर्ये సూర్యుడు, चन्द्रे చంద్రుడు, अग्नौ అగ్ని.
अभिसंताप అభిసంతాపః, अं पुं युद्धे యుద్ధము, अभिशापे నిందమోపుట
अमरपुष्पी అమరపుష్పీ, ईं स्त्रीं शतपुष्पायाम् అడవిసదాప †.
अमरसर्षपा అమరసర్షపా, आं स्त्रीं अजगन्धिन्याम् వాయింట †.
अरतत्रप అరతత్రపః, अं पुं शुनके కుక్క.
अर्कपादप అర్కపాదపః, अं पुं निम्बे వేము †.
असंबद्धप्रलाप అసంబద్ధప్రలాపః, अं पुं निष्प्रयोजनवर्णने నిష్ప్రయోజన వర్ణనము त्रिं तद्वति అట్టి వర్ణన గలది.

फ ఫ

अब्धिकफ అబ్ధికఫః, अं पुं समुद्रफेने సముద్రపునురుగు.

ब-सं० प्र० బ-సం ప్ర

अनम्बु అనమ్బుః, उं पुं चातके చాతకపక్షి.
अबि అబి, धां० (अम्बते) शब्दे శబ్దము.
अम्बा అమ్బా, आं स्त्रीं मातरि అమ, అమ్మ, అవ, అవ్వ, తల్లి, गौर्यम् పార్వతి, पाण्डोर्मातुस्स्वसरि పాండు రాజు పినతల్లి

अम्बु అమ్బు. उ० न० जले నీరు, ह्रीबेरे కురువేరు†; चतुर्थभवने లగ్నమునకు నాల్గవయిల్లు.

अर्ब అర్బ, धा० (अर्बति) गतौ గతి,నడక.

अलाबु –बू. అలాబుః–బూః, उ० ऊ० स्त्री० तुम्ब्याम् అనుగము, అనుగు, వదరు, సొల్లు, సొర†.

अवलम्ब అవలమ్బః. अ० पु० आधारे ఆధారము, పట్టు.

अश्वबडबौ అశ్వబడబౌ. अ० पु० द्वि० अश्वबडबाद्वये ఆఁడు మగ గుఱ్ఱముల జంట. न० अश्वाना बडबाना च सनूहे మగ గుఱ్ఱములయు ఆఁడు గుఱ్ఱములయు గుంపు.

अक्षिब అక్షిబః,अ०पु० आक्षिबे మునఁగ†.

अक्षीब అక్షీబః, अ० पु० अकृत्रिमेसामुद्रलवणे స్వతః కలిగిన సముద్రపుటుప్పు शिग्रौ మునఁగ †. त्रि०अमत्ते జాగరూకత గలవాఁడు

भ-सं०प्र० భ-సం ప్ర

अग्निगर्भ అగ్నిగర్భః. अ० पु० अग्निजारे అగ్నిజారము † ఔషధభేదము सूर्यकान्तमणौ సూర్య కాంతమణి; शमीवृक्षे జమ్మి †

अग्निभु అగ్నిభు, उ० न० जले నీరు. –भू –భూః. ऊ० पु० षण्मुखे అగ్గిమాలి, గాడుపుసంగడికాని కొడుకు, కుమారస్వామి.

अङ्गभू అఙ్గభూః, ऊ० पु० पुत्रे కుమారుఁడు, मन्मथे మన్మథుఁడు.

अचिरप्रभा అచిరప్రభా | आ० स्त्री० क्षणप्रभा-
अचिराभा అచిరాభా | याम् మెఱుఁపు.

अजनाभ అజనాభః. अ० पु० भारतवर्षस्य पूर्वनाम्नि భారతవర్షపు పూర్వనామము

अतिसौरभ అతిసౌరభః, अ० पु० सहकारे తియ్యమామిడి, మిక్కిలి పరిమళముగల మామిడి †.

अत्रिनेत्रभू అత్రినేత్రభూః, ऊ० पु० चन्द्रे చంద్రుఁడు, జడదారి (తపసి) కన్నుప

अदितिभम् అదితిభమ్. अ० न० पुनर्वस्वाम् పునర్వసు -ః.

अद्रिभित् అద్రిభిత్, द्० पु० इन्द्रे గట్టుదాయ; ఇంద్రుఁడు. –भू –భూః, ऊ० पु० आखुकर्ण्याम् ఎలుకచెవి †.

अधिभू. అధిభూః, ऊ०पु० स्वामिनि ప్రభువు

अनलप्रभा అనలప్రభా, आ० स्त्री० ज्योतिष्मत्याम् ఎక్కుడుదీఁగె†.

अनारम्भ అనారమ్భః. अ० पु० अननुष्ठाने అనుష్ఠింపకుండుట, చేయమి.

अनुत्तमाम्भ అనుత్తమామ్భః.स्०न० विषयदोषदृष्ट्या जनितविरक्तिसजाततुष्टिविशेषे విషయములయందలి దోషములను గమనించుటచే నేర్పడిన వైరాగ్యమువలనఁ గలిగిన ఒక తుష్టి (మనశ్శాంతి)

अपागर्भ అపాంగర్భః,अ०पु० अग्नौ అగ్ని

अप्रतिभ అప్రతిభః, अ० त्रि० अधृष्टे దిట్ట కానివాఁడు –भा –భా. आ० स्त्री० .उत्तरस्याप्रतिपत्तौ సమాధానములేమి

अभि० అభి, अव्य० लक्षणे గుర్తు इत्थम्भूताख्याने ఈ ప్రకారముగా ననుట, वीप्सायाम् 'వీప్స' మా अभिलाषे అభిలాష. लक्षणे లక్షణము; उपर्यर्थे మీఁద. आभिमुख्ये ఎదురుగా, आधिक्ये హెచ్చు सामीप्ये సమీపముగా, पृथक्तायाम् భిన్నత్వము, तिरस्कारे తిరస్కారము; सर्वतइत्यर्थे అన్ని వైపుల. पादपूरणे పాదపూరణము. धा० (अम्बते) शब्दे శబ్దము.

अभिनवोद्भिद् అభినవోద్భిత్, द० पु० अङ्कुरे మొలక.

अभिभू అభిభూః ऊ० त्रि० उपरिस्थिते

పైననుండువాఁడు

अभ्रमुवल्लभ. అభ్రమువల్లభః, अ० पु० इन्द्र-गजे ఐరావతము.

अमरप्रभु. అమరప్రభుః, उ० पु० विष्णौ విష్ణువు.

अम्बुभृत् అమ్బుభృత్, त्०पु० मेघे మేఘము, समुद्रे సముద్రము; मुस्तके తుంగముస్తెలు†.

अम्भ అమ్భః. स्० न० जले నీరు. देवे దేవత; मनुष्ये మనుష్యుఁడు, पितृदेवतायाम् పితృదేవత, असुरे రాక్షసుఁడు, ह्रीबेरे కురువేరు†. लग्नचतुर्थराशौ లగ్నమునకు నాల్గవస్థానము: आध्यात्मिकतुष्टयाम् ఆధ్యాత్మికమైన తుష్టివిశేషము

अम्भा అమ్భా, अव्य० गोध्वनौ అంబే, ఉంబ, అవు-అఅవు.

अम्भोधिवल्लभ అమ్భోధివల్లభః अ० पु० प्रवाले పగడము.

अरुणाभ. అరుణాభః, अ०पु० ईशाने శివుఁడు, रक्तकान्तौ ఎఱ్ఱనికాంతి.

अर्भ అర్భః, अ० पु० अर्भके శిశువు.

अलकप्रभा అలకప్రభా. आ० सी० कुबेरनगरे కుబేరుని పట్టణము.

अलिप्रभ అలిప్రభః, अ० पु० कृष्णवर्णे నలుపువన్నె.

अवष्टम्भ అవష్టమ్భః, अ० पु० स्तब्धतायाम् కదలక మెదలక యుండుట, हेम्नि బంగారము; गर्वे గర్వము; अवलम्बने ఆశ్రయము, प्रारम्भे ప్రారంభము, यत्ने ప్రయత్నము, सौष्ठवे పటుత్వము

अशुभम् అశుభమ్, अ० न० अमङ्गले కీడు, पापे పాపము त्रि० तद्वति అశుభము గలది पु० ससारे జననమరణాదిరూపమగు సంసారము.

अश्मगर्भम् అశ్మగర్భమ్. अ० प्र० हरिन्मणौ మరకతమణి

अहिभुक् అహిభుక్, ज्० पु० मयूरे నెమిలి; गरुडे గరుత్మంతుఁడు, नकुले ముంగిస; नाकुल्याम् సర్పాక్షి †, रास्नायाम् సన్నరాస్నము †.

अक्षिभ అక్షిభః, अ० पु० चूतभेदे ఒక మామిడి †.

अक्षोभ అక్షోభః, अ०पु०आलाने ఏనుఁగును గట్టెడి స్తంభము त्रि० क्षोभरहिते కలఁతలేనిది

म २ మ 2

अम అమ, धा० (अमति) गतिशब्दसम्भक्तिषु గమనము శబ్దము భక్తి (आमयति-ते) रोगे వ్యాధి.

अम అమః, अ०पु०रोगे రోగము. त्रि०आमे పచ్చిది, వండనిది.

अमा అమా, आ०सी० अमावास्यायाम् అమావాస్య: चन्द्रलोकस्थसूर्यदीधितौ చంద్రలోకమునఁగలసూర్యరశ్మి. अव्य०सहार्थे కూడ; समीपे దగ్గఱ

अमी అమీ, न्० त्रि० रोगिणि రోగి.

अर्म –र्म అర్మః –ర్మ, अ०न्०प्र० नेत्ररोगविशेषे ఒక కంటిజబ్బు (పొరవేయుట నరములుబ్బుట మాంసముపెరుగుట శుక్లాలగుట).

अश्मा అశ్మా, न्०पु० पाषाणे రాయి

अस्मि అస్మి, अव्य० अहमित्यर्थे నేను.

म ३ మ 3

अंशुमान् అంశుమాన్, त्०पु०सूर्ये సూర్యుఁడు, विष्णौ విష్ణువు: दयापरे దయఁగలవాఁడు, नैर्ऋते రాక్షసుఁడు, चन्द्रे చంద్రుఁడు.

अकर्म అకర్మ, न्० न० तूष्णींभावे ఊరకుండుట; मोक्षे మోక్షము, आत्मनि ఆత్మ, निष्क्रिये ब्रह्मणि నిష్క్రియమయిన బ్రహ్మ

పదార్థము. —र्मी —ర్మీ. न्० पु० ब्रह्मविदि బ్రహ్మవేత్త. आत्मनि ఆత్మ.

अकस्मात् అకస్మాత్, अव्य० अतर्किते అవచాటము, హఠాత్తుగా.

अकाम. అకామః, अ० त्रि० विरक्ते కోరికలు లేనివాఁడు, విరాగి.

अक्लम అక్లమః, अ० त्रि० सततव्यापारेऽप्यश्रान्ते నిరంతరము పనులఁజేయుచుండియు నలసట లేనివాఁడు

अगम· అగమః, अ०पु० वृक्षे వృక్షము, नगे కొండ. त्रि० स्थावरे సంచారము (నడక) లేనిది.

अग्रिम అగ్రిమః, अ० त्रि० ज्येष्ठे అన్న, नूतने క్రొత్తది, श्रेष्ठे శ్రేష్ఠుఁడు. —मा —మా, आ० स्त्री० ज्येष्ठभगिन्याम् అక్క

अजिह्म అజిహ్మః, अ० त्रि० ऋजौ వంకర లేనిది

अणिमा అణిమా, न्० पु० अणुत्वे विभूतिभेदे అష్టసిద్ధులలోనొకటి,మహద్రూపుఁడయ్యును సూక్ష్మరూపుఁడగుట.

अधम· అధమః, अ० पु० उपपतिभेदे ఒక జంకుమగఁడు त्रि० कुत्सिते నింధితుఁడు, न्यूने తక్కువది. न० दोषे దోషము. —मा —మా, आ०स्त्री०हितकारिण्यपिप्रिये अहितकारिण्या नायिकायाम् ప్రియుఁడు మేలు చేయువాఁడే యయ్యును కీడే చేయునాయిక అధమురాలు.

अधर्म అధర్మః, अ०पु०ब्रह्महत्यादि निषिद्धकर्मजन्ये पापे బ్రహ్మహత్య మున్నగు నిషిద్ధకార్యములచేఁ గలిగిన పాపము, धर्मविरोधिनि ధర్మ విరుద్ధమైనది. न० सर्वधर्मविवर्जिते ब्रह्मणि ధర్మ ధర్మములు లేని బ్రహ్మ పదార్థము, ఆత్మ, त्रि० ब्रह्मविदि బ్రహ్మవేత్త.

अध्यात्मम् అధ్యాత్మమ్, अ०न० आत्मवस्तुनि ఆత్మపదార్థము इन्द्रियसमूहे ఇంద్రియ సమూహము

अनम అనమః, अ० पु० द्विजे ద్విజుఁడు

अनात्मा అనాత్మా, न्० पु० शरीरादौ ఆత్మ (తాను) కానిది, శరీరము మొ

अनामा అనామా, न्० स्त्री० अनामिकायाम चिటికెన వ్రేలికి ప్రక్క వ్రేలు. त्रि० नामरहिते పేరులేనివాఁడు. पु० मलमासे అధిమాసము, మలమాసము, अर्शसि మూలవ్యాధి.

अनुमा అనుమా, आ० स्त्री० अनुमाने అనుమానము.

अन्तिम. అన్తిమః, अ०त्रि०चरमे కడపటిది पर स्मिन् పరాయిది

अपम అపమః, अ० पु० सूर्यगमनाधृतिर्यग्गोलरेखयाम् సూర్యుఁడు సంచరించుట కయిన అడ్డముగా నుండెడి ఖగోళ రేఖ

अभूमि అభూమిః, इ० स्त्री० अनुपयुक्तस्थाने ఉపయోగపడనితావు, अयोग्ये తగనిది.

अभ्रमु, అభ్రముః, उ० स्त्री० इन्द्रदिग्गजभार्यायाम् తూర్పుదిగ్గజముయొక్క భార్య

अमम అమమః, अ० पु० भाविजिनविशेषे రాఁబోవు నొక బుద్ధుఁడు त्रि० ममताहीने మమకారము లేనివాఁడు, నాది యనెడి భావము లేనివాఁడు

अर्चिष्मान् అర్చిష్మాన్, त्०पु०अग्नौ అగ్ని सूर्ये సూర్యుఁడు. त्रि० दीप्ते ప్రకాశము గలది.

अर्यम అర్యమా, न्० पु० सूर्य సూర్యుఁడు. पितृणां राज्ञि పితృ దేవతల రాజు, उत्तराफल्गुन्याम् ఉత్తర.

अलक्ष्मी అలక్ష్మీః, ई० स्त्री० कान्तिहीनतायाम् కాంతిలేమి, दरिद्रतायाम् దారిద్ర్యము. नरकसम्बन्धिन्यभाग्ये నరకసంబంధమైన అభాగ్యము.

अवम. అవమః, అం త్రిం चरमे కడపటిది, निकृष्टे నీచమైనది. नंतिथिद्व (त्र) ययुते दिने రెండు (మూఁడు) తిథులు కలసిన రోజు.

अशम అశమః, अंपुं सङ्कल्पप्रवाहानुपरमे సంకల్పము అణఁగకుండుట

अष्टम అష్టమః, अं त्रिं अष्टान पूरणे ఎనిమిదవది पुं अष्टमे भागे ఎనిమిదవ భాగము —मी —మీ, ईंसीं तिथिविशेषे అష్టమీతిథి, क्षीरकाकोल्याम् పిన్నపాల †.

असम అసమః, अंपुं बुद्धे బుద్ధుఁడు. त्रिं असमाने పాటిలేనిది: विषमे బేసి, సమము గానిది.

अस्तिमान् అస్తిమాన్, तं त्रिं धनिके ఉన్నవాఁడు, ధనవంతుఁడు.

अक्षमा అక్షమా, आंसीं असहने ఈర్ష్య, ఓర్వమి

म ४ మ 4

अकृतात्मा అకృతాత్మ, नं त्रिं अपरिशुद्धबुद्धियुक्ते అపవిత్ర హృదయుఁడు: శాస్త్రాచార్యోపదేశాదులచే సంస్కరింపఁబడని మనస్సు గలవాఁడు.

अग्निनामा అగ్నినామా, नं पुं भल्लातके జీడి †, चित्रके చిత్రమూలము †.

अग्निष्टोम అగ్నిష్టోమః, अं पुं यज्ञभेदे ఒకయజ్ఞము.

अङ्गजन्मा అఙ్గజన్మ, नं पुं कुमारे కుమారుఁడు, स्मारे మన్మథుఁడు.

अग्रजन्मा అగ్రజన్మ, नं पुं ब्राह्मणे తొలిజాతివాఁడు: బ్రాహ్మణుఁడు, ज्येष्ठे అన్న: चतुर्मुखे బ్రహ్మ.

अजनामा అజనామా, नं पुं मेषराशौ మేషరాశి.

अतिक्रम अतिక్రమః, अंपुं क्रमोल्लङ्घने అతి(క్రమించుట, మించుట, మీఱుట, క్రమము దప్పి ముందునకుఁ బోవుట: रणे शत्रून्प्रति निर्भीकस्य याने యుద్ధమున శత్రువులఁగూర్చి నిర్భయుఁడై నవానిపోకడ.

अतिभूमि అతిభూమిః, इं सीं आधिक्ये ఎక్కువ: अमर्यादायाम् అమర్యాద, మేర మీఱుట.

अत्याश्रम అత్యాశ్రమః, अं पुं परमहंसे పరమహంస, సన్న్యాసి: चतुर्थाश्रमे సన్న్యాసాశ్రమము. —मी —మీ, नंपुं परमहस परिव्राजके పరమహంస, సన్న్యాసి.

अधिक्रमः అధిక్రమః, अंपुं आक्रमणे ఆక్రమించుట. —गम् —గమః, अंपुं साक्षात्कारे సాక్షాత్కరించుట: प्राप्तौ ప్రాప్తించుట, పొందుట, स्वीकारणे స్వీకరించుట —यामि —యామి, अव्यं अर्धरात्रे इत्यर्थे నడిరేయియందు.

अधोमर्म అధోమర్మ, नंनं मलद्वारे ముడ్డి.

अनन्तात्मा అనన్తాత్మ, नंपुं नारायणे నారాయణుఁడు: ब्रह्मणि బ్రహ్మ

अनवम. అనవమః, अं त्रिं श्रेष्ठे శ్రేష్ఠము.

अनुक्रम అనుక్రమః, अंपुं यथाक्रमे క్రమమునననుసరించి పోవుట, अनुक्रमणिकायाम् విషయసూచిక. —गम —గమః, अं पुं अनुगतौ వెంటఁబోవుట. —त्तम. —త్తమః, अं त्रिं ईश्वरे ప్రభువు: मुख्ये ముఖ్యుఁడు: अधमे అధముఁడు —पम —పమః, अं त्रिं उत्तमे ఉత్తముఁడు. —पमा —పమా, आं सीं कुमुददिग्गजभार्यायाम् కుముదమనెడి దిగ్గజముయొక్క భార్య सुप्रतीकदिग्गजकरिण्याम् సుప్రతీకమనెడి దిగ్గజముయొక్క భార్య —लोम —లోమః, अंपुं यथाक्रमे క్రమము, ఎడమనుండి కుడికి పైనుండి క్రిందికిఁబోవు పద్ధతి.

अन्तरात्मा అన్తరాత్మ, नं पुं अन्त करणे

అంతఃకరణము, మనస్సు. सर्वान्तरे परमात्मनि సమస్తమునకు లోపలనుండెడి పరమాత్మ —र्यामी —ర్యామీ, న౦ పు౦ वायौ వాయువు· अन्तरनुप्रविश्य सर्वेषां भूतान नियन्तरि లోపల ప్రవేశించి సకలభూతములను నియమించువాఁడు. त्रि॰ मनोगतज्ञे మనస్సులో నున్న దాని నెఱిఁగెడివాఁడు

—वेमिः —శ్వమిః, ఇం పుం अजर्णे అజీర్ణము.

अन्यतमः అన్యతమః, అం త్రిం बहुष्वेकस्मिन् అనేకులలో నొకఁడు.

अपकर्म అపకర్మ, న౦ న౦ दुष्कार्ये నిందితమైనపని —क्रमः —క్రమః, అంపుం पलायने పాఱిపోవుట, अक्रमे అక్రమము. —गम —గమః, అం పుం दुर्गते దుర్గతి मृते మరణము दूरीभावे దూరమగుట

अप्रतिमः అప్రతిమః, అం త్రిం असदृशे సాటిలేనిది.

अबलिमा అబలిమా న౦ పు౦ देबल्ये దుర్బలత रोगादिना कृशीभावे రోగాదులచే కృశించుట.

अभिक्रमः, అభిక్రమః అం పుం युद्धे शत्रून् प्रति निर्भयस्य याने యుద్ధమున శత్రువులను గూర్చిన భయములేనివాని ప్రయాణము, आरोहणे ఎక్కుట, प्रारम्भे ప్రారంభించుట —राम —రామః, అం త్రిం सुन्दरे మనోహరము, प्रिये ప్రియము.

अभ्यागम అభ్యాగమః, అం పుం युद्धे యుద్ధము, आगमने వచ్చుట· समीपे సమీపము विरोधे వైరము, अभिघाते దెబ్బ, भोगे అనుభవించుట —स्वीकारे— అంగీకారము —अभ्युद्गमने ఎదుర్కొనుట.

अम्बुकूर्मः అమ్బుకూర్మః, అంపుం शिशुमारे మొసలి —जन्मा —జన్మా, న౦ పు౦ चन्द्रे చంద్రుఁడు शङ्खे శంఖము న౦ पद्मे పద్మము† त्रि॰ जलजाते నీటఁబుట్టినది

अयोनाम అయోనామ, న౦ న౦ मरिचे మిరియము†.

अरिदम అరిందమః, అం పుం शत्रुजेतरि శత్రువుల నణఁచినవాఁడు, धीरे ధీరుఁడు, खड्गे ఖడ్గము, मार्ताण्डे సూర్యుఁడు, गरुडे గరుత్మంతుఁడు.

अर्कनामा అర్కనామా, న౦ పు౦ अर्कपर्णे జిల్లేడు†

अर्थक्रमः అర్థక్రమః, అంపుం क्रमनिर्णये క్రమనిర్ణయము

अर्धयामः అర్ధయామః, అంపుం वारवेलायाम् వారవేళ· यामार्धे సగముజాము, कालवेलायाम् కాలవేళ, कुलिकवेलायाम् కులికవేళ. —रश्मि —రశ్మిః, ఇంపుం द्वादशयष्टिके हारे పండ్రెండుపేటల ముత్యాలహారము.

अल्पशमी అల్పశమీ, ఈం స్త్రీం शमीरे చిలజమ్మి †.

अवगम అవగమః, అంపుం माने ప్రమాణము, फले ఫలము.—नाम —నామః, అంపుం प्रणामे నమస్కారము·

अश्वनाम అశ్వనామ, న౦ న౦ नैर्ऋतिभागसद्मनि నైరృతిదిక్కునఁగల యిల్లు

अश्वलोमा అశ్వలోమా, న౦ పు౦ सर्पविशेषे ఒకపాము

ఖ౦డ౦ మ 5

अकृष्टकर्मा అకృష్టకర్మా, న౦ త్రి౦ परिशुद्धकर्मणि సత్కర్మలఁజేయువాఁడు.

अन्तराराम అన్తరారామః, అం త్రిం अन्तरेवारामयुक्ते వెలుపలి విషయములతోఁ గాక లోపలనే క్రీడించెడివాఁడు

अन्तिकतमम् అన్తికతమమ్, అం త్రిం अत्यन्तसमीपस्थे చాల దగ్గఱనున్నది

अपोढकर्मा అపోఢకర్మా, న౦ త్రి౦ त्यक्तव्यापारे కర్మలను విడిచినవాఁడు.

अभ्युपगम అభ్యుపగమః. अ० पुं० अङ्गीकारे అంగీకరించుట. समीपगमने సమీపించుట.
अम्भसाभ्रम. అమ్భసాంభ్రమః, अ० पुं० आवर्ते నీటిసుడి.
अय प्रतिमा అయఃప్రతిమా, आ० सं० स्थूणायाम् ఇనుపవిగ్రహము
अरिष्टनेमि అరిష్టనేమిః इ० पुं० विष्णौ విష్ణువు. बुद्धगणान्तरे ఒక బుద్ధగణము मुनिविशेषे ఒకముని. गरुडे గరుత్మంతుఁడు. మేలిమ్పు పులుఁగు.
अवन्ति(न्ती) सोमम् అవన్తి (న్తీ) సోమమ్, अ० न० तण्डुलोदके పులికడుగు. కలి.
अवसेकिम అవసేకిమః, अ० पुं० वटके వడ, వడియము.
अशीतितम అశీతితమః, अ० त्रि० अशीतीनां पूरणे ఎనుబదవది.
अशोकाष्टमी అశోకాష్టమీ, ई० सी० चैत्रशुक्लाष्टम्याम् చైత్రశుద్ధ-అష్టమి.

म-सं०प्र० మ-సం ప్ర

अकृताभ्यागम అకృతాభ్యాగమః, अ० पुं० अकृतयो सुकृतदुष्कृतयो अकस्मात्फलदातृत्वे పుణ్యపాపములఁ జేయకయే వాని ఫలము వచ్చుననెడి దోషము
अतिवर्णाश्रमी అతివర్ణాశ్రమీ, न० पुं० आत्मदर्शनेन वर्णाश्रमाचारातीते ఆత్మదర్శనముచే వర్ణాశ్రమాచారముల కతీతుఁడయినవాఁడు.
अतुल्यविक्रम అతుల్య విక్రమః, अ० पुं० सिंहे సింహము.
अपदशक्षमः అపదంశక్షమః, अ० पुं० शिग्रौ మునుగ †
अपहतपाप्मा అపహతపాప్మా, न० पुं० धर्माधर्मविलक्षणे आत्मनि ధర్మమునకును అధర్మమునకును విలక్షణముగానుండెడియాత్మ
अपान्तरतम అపాన్తరతమః, स० पुं० व्यासभगवद्रूपेणावतीर्णे ऋषिविशेषे వ్యాసభగవానుని రూపమున నవతరించిన యొక ఋషి.
अभयडिण्डिम అభయడిణ్డిమః, अ० पुं० रणतूर्ये రణభేరి.
अमृतनिर्गम. అమృతనిర్గమః, अ० पुं० चन्द्रे చంద్రుఁడు.
अरुणोदयसप्तमी అరుణోదయ సప్తమీ, ई० सी० माघशुक्लसप्तम्याम् మాఘశుద్ధసప్తమి, రథసప్తమి.
असमानयानकर्मा అసమానయానకర్మా, न० पुं० सन्धे प्रभेदे సంధివిశేషము

य २ య 2

अग्र्य అగ్ర్యః, अ० पुं० ज्येष्ठे అన్న. त्रि० प्रधाने ముఖ్యమైనది.
अग्र्या అగ్ర్యా. आ० स० ज्येष्ठभगिन्याम् అప్ప, అక్క.
अघ्न्य అఘ్న్యః, अ० पुं० प्रजापतौ ప్రజాపతి.
अघ्न्या అఘ్న్యా, आ० सी० गवि గోవు
अङ्क्य అఙ్క్యః, अ० पुं० हरीतक्याकृतिमर्दले కరకకాయవలెనుండు మద్దెల.
अट्या అట్యా. आ० सी० पर्यटने సంచరించుట.
अत्य అత్యః, अ० पुं० अश्वे గుఱ్ఱము.
अद्य అద్య. अव्य० वर्तमानदिने ఈరోజు, నేఁడు, ఈవేళ.
अन्त्य అన్త్యః, अ० पुं० चण्डाले చండాలుఁడు; मुस्तायाम् నిడుముస్తె† त्रि० अधमे నీచము, चरमस्थे చివరనున్నది, वृद्धे ముదసలి, रेवत्याम् రేవతి, मीनराशौ మీనరాశి, सहस्रलक्षकोटिषु వేయిలక్షలకోట్లు
अन्यत् అన్యత్, अव्य० अन्यार्थे అన్యమైనది.
अन्यम అన్యమ్, अ० त्रि० इतरस्मिन् అన్నెము మఱియొకటి, ఇతరము. पुं० పెఱవాఁడు,

లాతివాఁడు, వింతవాఁడు, ఎదవాఁడు, కదవాఁడు, ఒండొకఁడు, తక్కినవాఁడు, వేఱొకఁడు; असदृशे సాటిలేనిది; सदृशे సమమైనది; अत्यन्तविलक्षणे మిగుల విలక్షణమైనది.

अन्या అన్యా. आ० स्त्री० शृङ्गाररसप्रधानपरकीयनायिकायाम् శృంగారరస ప్రధానయగు పరకీయనాయిక పరాయిది.

अय అయ. धा० (अयते) गतौ గమనము, నడక.

अयः అయః, अ० पु० शुभावहे विधौ క్షేమకరమయిన విధి; गमने నడక; पाशकस्य गमने పాచికల నడక; द्यूतकृतां प्रदक्षिण गमने జూదరుల సవ్యగతి. स०न० आनन्दे ఆనందము; अन्ने అన్నము; लोहे ఇనుము.

अयाः అయాః, स० पु० अग्नौ అగ్ని.

अयि అయి, अव्य० अनुनये ఊఱడించుట; प्रश्ने ప్రశ్నించుట; संबोधने సంబోధించుట, ఓయియనుట, अनुरागे అనురాగము.

अयुक् అయుక్, ज० त्रि० विषमे సమముకానిది, బేసి.

अये అయే, अव्य० स्मरणे తలంచుకొనుట, विषादे దుఃఖము; क्रोधे కోపము, सम्भ्रमे తొట్రుపాటు, सम्बुद्धौ సంబోధించుట, ఓయీయనుట.

अर्घ्यः అర్ఘ్యః. अ० पु० मूल्ये వెల; पूजाविधौ పూజించుట. त्रि० पूजार्हजलादिके పూజకుపయోగపడు నీరు మున్నగునది, पूज्ये పూజింపఁదగినది.

अर्च्यः అర్చ్యః. अ० त्रि० पूज्ये పూజింపఁదగినవాఁడు.

अर्थ्यः అర్థ్యః. अ०त्रि० पण्डिते పండితుఁడు; गुरौ గురువు; काम्ये కోరఁదగినది; अर्थादनपेते అర్థమునుండి తప్పిపోనిది, न्याय्ये న్యాయముతోఁగూడినది. न० शिलाजतुनि సిలాజిత్తు.

अर्ध्यम् అర్ధ్యమ్. अ० त्रि० अर्धभवे అర్ధము నుండి కలిగినది.

अर्यः అర్యః. अ० पु० वैश्ये వైశ్యుఁడు; स्वामिनि ప్రభువు, सौविदल्ले అంతఃపుర రక్షకుఁడు. त्रि० श्रेष्ठे శ్రేష్ఠుఁడు.

अर्या అర్యా. आ० स्त्री० वैश्यस्त्रियाम् వైశ్య జాతి స్త్రీ; स्वामिन्याम् యజమానురాలు.

अर्यी అర్యీ. ई०स्त्री वैश्यस्यभार्यायाम् వైశ్యుని భార్య.

अश्व्यम्, అశ్వ్యమ్, अ० त्रि०अश्वहिते గుఱ్ఱములకు హితమైనది.

अक्ष्यम् అక్ష్యమ్. अ० न० सौवर्चललवणे సౌవర్చలలవణము. त्रि० अक्षिहिते కంటికి హితమైనది.

य ३ య 3

अकायम् అకాయమ్, अ०त्रि० अशरीरे శరీర రహితుఁడు; लिङ्गदेहरहिते సూక్ష్మదేహము లేనివాఁడు, ఆత్మ.

अकार्यम् అకార్యమ్. अ० त्रि० कर्तुमयोग्ये చేయరానిది, నిందితకార్యము.

अकुप्यम् అకుప్యమ్. अ०न० स्वर्णरजतात्मके धने బంగారు వెండిరూపమున నున్న ధనము.

अक्रियः అక్రియః. अ० त्रि० कर्मत्यागिनि కర్మల వదలినవాఁడు; कुकर्मविशिष्टे అప్రశస్తమయిన పనులఁజేయువాఁడు; क्रियारहिते నిష్క్రియము, ఆత్మ.

अक्लेद्यः అక్లేద్యః. अ० पु० परमात्मनि పరమాత్మ. त्रि० क्लेदनानर्हे తడుపరానిది.

अगम्यम् అగమ్యమ్, अ०त्रि०अज्ञेये ఎఱుఁగరానిది; गमनायोग्ये పొందరానిది.

अगस्त्य. అగస్త్యః. अ० पु० कुम्भसम्भवे అగస్త్యుడు; मुनिद्रुमे అగిసి, అగిసి, అగిసె.

అగినియ, అవిని, అవిసె, అవిసియు†.

अग्नायी అగ్నాయీ. ई० स्त्री० अग्निपत्न्याम् స్వాహాదేవి, అగ్నిభార్య: त्रेतायुगे త్రేతాయుగము.

अग्राम्य: అగ్రామ్యః. अ० त्रि० कार्यकुशले పనులలో నేర్పరి.

अग्राह्य అగ్రాహ్యః. अ०त्रि० परमात्मनि పరమాత్మ; ग्रहणायोग्ये గ్రహింపరానిది, పట్టపడనిది.

अग्रिय: అగ్రియః, अ० पु० ज्येष्ठे అన్న. त्रि० प्रधाने ప్రధానమైనది.

अग्रिया అగ్రియా. आ० स्त्री० ज्येष्ठभागिन्याम् అక్క.

अग्रीय: అగ్రీయః, अ०त्रि० श्रेष्ठे శ్రేష్ఠుడు; ज्येष्ठे అన్న.

अघायु: అఘాయుః. उ०पु० पापशीले పాపి; सर्पे పాము; काके కాకి, चमरीवाले చామరము, करवाले ఖడ్గము.

अचिन्त्यम् అచిన్త్యమ్. अ० त्रि० चिन्तयितुमशक्ये ఇట్టిదని చింతింపరానిది. मनसोऽविषये మనస్సున కందనిది. బ్రహ్మము.

अच्छेद्य: అచ్ఛేద్యః. अ० पु० परमात्मनि పరమాత్మ. त्रि० छेदनानर्हे ఛేదింపరానిది.

अजया అజయా; आ० स्त्री० कलञ्जे గంజాయి†: गुण्डालायाम् తీగెగలిజి†.

अज (ञ्ज)न्यम् అజ(జ్ఞ)న్యమ్. अ० न० उत्पाते ఉత్పాతము, మారి తెవులు మొ॥

अजर्यम् అజర్యమ్. अ० न० स्नेहे స్నేహము, ప్రేమ.

अजायु: అజాయుః. उ० पु० औषधे ఔషధము.

अज्ञेयम् అజ్ఞేయమ్. अ० त्रि० ज्ञानाविषये ఎఱుఁగరానిది.

अटाटया అటాట్యా, आ० स्त्री० पर्यटने సంచరించుట.

अणव्यम् అణవ్యమ్. अ० त्रि० अणुभवनोचितक्षेत्रे చిఱువడ్లు పండెడి పొలము.

अणीयान् అణీయాన్. स० त्रि० सूक्ष्मतरे మిగుల సూక్ష్మమైనది.

अतीत्य అతీత్య, अव्य० अतिक्रम्येत्यर्थे దాఁటి.

अत्यय: అత్యయః. अ० पु० विनाशे వినాశము; अतिक्रमे అతిక్రమించుట; दण्डे శిక్ష; दोषे తప్పు, कृच्छ्रे కష్టము; अतिगमने తెప్పగా వెళ్ళుట.

अत्यायम् అత్యాయమ్. अ० न० अतिगमने అధికమైన గమనము.

अत्रत्य. అత్రత్యః. अ० त्रि० अत्र स्थिते ఇచ్చటనున్నవాఁడు.

अदाह्य: అదాహ్యః, अ० पु० परमात्मनि పరమాత్మ त्रि० दहनानर्हे దహింపరానిది.

अदिव्या అదివ్యా: आ० स्त्री० मालत्यादिनायिकाजातौ మాలతి మున్నగు నాయికా జాతి.

अदृश्यम् అదృశ్యమ్. अ० न० दृष्टृरूपेऽधिष्ठानचैतन्ये ద్రష్టృరూపము, అధిష్ఠానమయిన చైతన్యము. त्रि० इन्द्रियाग्राह्ये ఇంద్రియములకు గోచరము గానిది.

अद्वयम् అద్వయమ్, अ० त्रि० सजातीयविजातीयस्वगतभेदशून्ये ब्रह्मणि సజాతీయ విజాతీయస్వగత భేదశూన్యమైన (రెండవది యేదియులేని) బ్రహ్మపదార్థము. पु० बुद्धे బుద్ధుఁడు.

अधिज्य. అధిజ్యః, अ०त्रि० अधिगुणे ఎక్కుపెట్టఁబడినది (ధనుస్సు).

अधृष्य. అధృష్యః, अ० त्रि० प्रगल्भे ప్రతిభగలవాఁడు, ఎదిరింపరానివాఁడు. –ष्या –ష్యా, आ० स्त्री० नदीभेदे ఒకనది.

अध्याय: అధ్యాయః, अ० पु० सर्गे సర్గ, అఙ్గము. గ్రంథమునందొక భాగము, ప్రక

రణము; अध्ययने అధ్యయనము, పఠనము. त्रि॰ ध्यानर्हे ने ధ్యానరహితుఁడు.?
—स्या—స్యా. आ॰ सी॰ इष्टानिष्टकार्यविचारणे ఇష్టానిష్టకార్యవిచారణ, మంచిచెడ్డ లాలోచించుట.

अध्वन्य॰ అధ్వన్యః, अ॰ त्रि॰ पथिके బాటసారి.

अध्वर्यु. అధ్వర్యుః, उ॰पु॰यजुर्वेदज्ञऋत्विजि యజుర్వేదము నెఱిఁగిన ఋత్విక్కు.

अनयः అనయః,अ॰पु॰श्वेतसर्षपे తెల్లావాలు†.

अनन्यः అనన్యః, अ॰ त्रि॰ सर्वभोगनिस्स्पृहे సకలభోగములయెడ విరక్తినొందినవాఁడు; अभेददर्शिनि అభేదదృష్టిగలవాఁడు, జ్ఞాని; अद्वितीये రెండవదిలేనివాఁడు; परमात्मनि పరమాత్మ.

अनयः అనయః, अ॰ पु॰ विपत्तौ ఆపద, व्यसने వ్యసనము;अशुभदैवे దురదృష్టము, अविनीतौ అవినీతి.

अनर्घ्यम् అనర్ఘ్యమ్, अ॰त्रि॰अमूल्ये అమూల్యము, విలువలేనిది.

अनात्म्यम् అనాత్మ్యమ్, अ॰ त्रि॰ रागादिदोषरहिते రాగముమున్నగు దోషములులేనిది.

अनार्य॰ అనార్యః, अ॰त्रि॰ दुर्जने దుష్టుఁడు.

अनित्यम् అనిత్యమ్, अ॰ त्रि॰ बाधयोग्ये బాధింపఁబడఁదగినది, అస్థిరము; दृश्ये దృశ్యము, గోచరమగునట్టిది.

अनुध्या అనుధ్యా, आ॰सी॰अनुध्याने 'అనుధ్యానమ్' చూ

अनूद्यम् అనూద్యమ్, अ॰त्रि॰अवक्तव्ये బయల్పఱుపరానిది, చెప్పఁగూడని గురునామధేయము మొ।

अन्यायः అన్యాయః, अ॰ पु॰ न्यायाभावे అన్నెము, అవనాయము, న్యాయములేమి
—य्यम् —య్యమ్, अ॰ त्रि॰ न्यायादपेते న్యాయముఁదప్పినది

अन्येद्यु అన్యేద్యుః, अव्य॰ अन्यस्मिन्नहनि మఱియొక రోజు.

अन्योऽन्यम् అన్యోఽన్యమ్,अ॰त्रि॰अलङ्कारभेदे అన్యోన్యాలంకారము, परस्परार्थे పరస్పరము, ఒండొరులు, ఒకటి నొకటి.

अन्वय అన్వయః, अ॰ पु॰ कुले వంశము, पदाना परस्परेण सबन्धे పదములకుఁగల పరస్పర సంబంధము, పొందిక; कार्ये कारणानुवृत्तौ కార్యమైనదానియందు కారణమైనది అనువర్తించుట; द्रव्यस्वामिसम्बन्धे ద్రవ్యమునకు యజమానునకుఁ గల సంబంధము; तत्सत्तानियतसत्ताकत्वे కారణమైనది యుండిననే కార్యమైనది యుండుట.

अपत्यम् అపత్యమ్, अ॰ न॰सताने బొట్టియ, బొట్టె, బొట్టెఁడు, సంతానము; पुत्रे కొడుకు.

अपथ्यम् అపథ్యమ్. अ॰ त्रि॰ रोगयभोज्ये రోగులుతినఁగూడనిది.

अपाङ्क्त्यः అపాఙ్క్త్యః, अ॰ त्रि॰ पतितक्लीबन स्तिकादिषु पङ्क्तिभोजनानर्हेषु పంక్తిభోజనానర్హులు, పతితులు నపుంసకులు నాస్తికులు మొ

अपाच्यम् అపాచ్యమ్, अ॰ त्रि॰ दक्षिणदिग्भवे దక్షిణదిక్కునఁ బుట్టినది; पाकानर्हे వండఁదగనిది.

अपाय. అపాయః, अ॰पु॰विश्लेषे ఎడఁబాటు; नाशे నాశము; लये లీనమగుట; हानौ చెఱుపు.

अपीच्यम् అపీచ్యమ్, अ॰ त्रि॰ अतिसुन्दरे మిగుల సుందరము.

अपूप्यम् అపూప్యమ్, अ॰ त्रि॰ अपूपीये 'అపూపీయమ్' చూ

अप्यय॰ అప్యయః, अ॰ पु॰ परब्रह्मणि పరబ్రహ్మము, नाशे నాశము; लये లీనమగుట.

अप्राग्रयम् అప్రాగ్ర్యమ్, अ॰ त्रि॰ अप्रधाने

ప్రధానముకానిది.

अबाध्यम् అబాధ్యమ్, అం త్రిం सत्ये సత్యమయినది; इतरप्रमाणमుచే బాధింపరానిది

अबाह्यः అబాహ్యః, అం త్రిం आभ्यन्तरे లోపలిది; प्रत्यगात्मनि ప్రత్యగాత్మ.

अभयम् అభయమ్, అం నం शुभे శుభము, उशीरे వట్టివేరు†; गर्भवासादिदुःखाभावरूपे मोक्षे గర్భవాసాది దుఃఖము లేని మోక్షము; आत्मदर्शने ఆత్మానుభూతి, ఆత్మదృష్టి. త్రిం भयशून्ये భయములేనిది, विरक्ते వైరాగ్యముగలవాఁడు, शास्त्रोपदिष्टेऽर्थे सन्देहं विनाऽनुष्ठाननिष्ठे శాస్త్రముపదేశించినట్టి విషయమును నిస్సందేహముగా అనుష్ఠించునట్టివాఁడు. పుం यात्रायोगान्तरे ఒక యాత్రాయోగము, आत्मनि ఆత్మ.
—या —యా. ఆం స్త్రీం हरीतक्याम् కరక†.

अभव्यः అభవ్యః, అం త్రిం अविनीते వినయము లేనిది; निर्भाग्ये దురదృష్టము గలది [illegible]

अभक्ष्य· అభక్ష్యః, అం త్రిం ग्राम्यकुक्कुटसूकरादिषु తినఁగూడనిపదార్థములు, ఊరఁగోడి ఊరఁబంది మొ।

अभिख्या అభిఖ్యా. ఆం స్త్రీం कान्त्याम् కాంతి; कीर्त्याम् కీర్తి; नाम्नि పేరు. —ध्या —ధ్యా. ఆం స్త్రీం परद्रव्याभिलाषे పరద్రవ్యాభిలాష; विषयप्रार्थनायाम् విషయముల వాంఛించుట; ग्रहणेच्छायाम् తీసికొనవలెననెడి కోరిక; स्वस्य बहुत्वसंकल्पे నేననేకముగా నయ్యెదను గాక యనెడి సంకల్పము.

अभेद्यम् అభేద్యమ్, అం నం वज्रे వజ్రము త్రిం अभेदनीये భేదింపరానిది

अभ्रियम् అభ్రియమ్, అంత్రిం मेघभवे మేఘమునుండి కలిగిన జలము మొ

अमर्त्य. అమర్త్యః, అం పుం देवे దేవత; आत्मनि ఆత్మ.

अमात्यः అమాత్యః, అం పుం मन्त्रिणि మంత్రి. త్రిం सहभवे కూడనుండెడివాఁడు.

अमूल्यम् అమూల్యమ్, అం త్రిం मूल्यरहिते వెలలేనిది.

अमृष्य అమృష్యః, అం పుం शत्रौ శత్రువు.

अमेध्यम् అమేధ్యమ్, అంనం मले మలము; अयज्ञार्हेऽशुचिमांसादौ యజ్ఞమునకుపయోగపడని అపరిశుద్ధమైన మాంసము మొ త్రిం अपवित्रे పవిత్రముగానిది.

अमेयम् అమేయమ్, అం త్రిం इयानिति मातुमशक्ये పరిమితిలేనిది; निर्विषये ब्रह्मणि ప్రమాణమున కందని బ్రహ్మపదార్థము.

अम्मयम् అమ్మయమ్, అం త్రిం जलमये నీటివికారము.

अयाज्य· అయాజ్యః, అంత్రిం व्रात्ये సంస్కారములేనివాఁడు.

अयेय. అయేయః, అంత్రిం अयातव्ये వెళ్ళఁగూడనిది; गानं विनैव साध्ये వెళ్ళకయే సాధింపఁదగినది.

अयोध्य అయోధ్యః, అంత్రింयुद्धानर्हे పోరసలుపరానిది. —ध्या —ధ్యా.ఆంస్త్రీంसाकेतनगरे సాకేతపట్టణము.

अरण्यम् అరణ్యమ్, అం నం विपिने కాన, అడవి; सन्न्यासिनां दशनामसु अन्यतमे సన్న్యాసుల దశనామములలో నొకటి; आश्रमे ఆశ్రమము.పుంकट्फले గుమ్ముడు†

अलक्ष्यम् అలక్ష్యమ్; అం నం लक्ष्याभावे అలకన, అలాకు, ఉలక, ఉలకిన, చుల్కన త్రిం लक्ष्यविरुद्धे లక్ష్యముగానిది.

अल्पायु అల్పాయుః, షం పుం छागे మేఁక. త్రిం स्वल्पायुषि కొద్ది ఆయుష్యము గల

వాఁడు.

अल्पीयान् అల్పీయాన్, स्‌ं त्रिं अल्पतरे మిక్కిలి స్వల్పమైనది.

अवद्य· అవద్యః, अं त्रिं निकृष्टे నీచమైనది; निन्द्ये నిందింపఁదగినది. नं चिह्ने గుఱుతు.

अवध्यः అవధ్యః, अं त्रिं वधानर्हे చంపఁదగనిది; अनर्थकवचसि పొసఁగని మాట.

अवन्ध्यः అవన్ధ్యః, अं त्रिं फलवद्वृक्षे గొడ్డు వోక ఫలించునట్టి చెట్టు.

अवर्ण्यम् అవర్ణ్యమ్, अं नं उपमाने ఉపమానము. त्रिं वर्णनायोग्ये వర్ణింపఁదగనిది.

अवश्यम् అవశ్యమ్, अव्यं निश्चये నిశ్చయముగా; अशक्यनिवारणे అగత్యము, అనివార్యముగా; प्रयत्ने ప్రయత్నపూర్వకముగా. त्रिं अनायत्ते అధీనముగానిది.

अवस्त्यम् అవస్త్యమ్, अं नं गृहे ఇల్లు.

अवाच्यम् అవాచ్యమ్, अं नं दुर्वचने అనరానిమాట. त्रिं अनिन्दिते నిందితముగానిది; अवक्तव्ये చెప్పనలవిగానిది.

अवाप्यम् అవాప్యమ్, अं त्रिं प्राप्ये పొందఁదగినది.

अविद्या అవిద్యా, आं स्त्रीं अनात्मस्वात्मबुद्धौ తాను గానివానియందు తాననెడి బుద్ధి; अतस्मिंस्तद्बुद्धौ అదికానిదానియందదియనెడి బుద్ధి; विपर्यये వ్యతిరేకజ్ఞానము; मिथ्याज्ञाने మిథ్యాజ్ఞానము; अग्निहोत्रादिलक्षणे कर्मणि అగ్నిహోత్రాదిరూపమయిన కర్మ; मलिनसत्त्वप्रधानायाम् మలినసత్త్వము ప్రధానముగాఁ గల ఒక తత్త్వము; आत्माज्ञाने ఆత్మనెఱుఁగమి. अनित्याशुचिदुःखानात्मासु नित्यशुचिसुखात्मख्यातौ అనిత్యమైనవాని (దేహేంద్రియాది విషయముల) యందు నిత్యములనియు మలినమైనవాని యందు పరిశుద్ధములనియు దుఃఖకరమైన వానియందు సుఖకరములనియు అనాత్మ యందు తాననియుఁ గల బుద్ధి. अनादिभावरूपायाम् అనాదిగా నుండునట్టిది; विद्यानाश्यायाम् విద్యచే నశింపఁజేయఁదగినది; अज्ञाने 'అజ్ఞానమ్' చూ

अवेद्यः అవేద్యః, अं पुं गोवत्से ఆవుదూడ. त्रिं अज्ञेये ఎఱుఁగరానిది.

अव्ययम् అవ్యయమ్, अं नं लिङ्गविभक्तिवचनरहिते शब्दविशेषे లింగవిభక్తివచనశూన్యమగు శబ్దవిశేషము, అవ్యయము. पुं विष्णौ విష్ణువు; आत्मज्ञानमन्तरेणानुच्छेद्ये संसारवृक्षे ఆత్మజ్ఞానముచేఁ దక్కమఱొక్కదానిచే ఛేదింపరాని సంసారవృక్షము. त्रिं जननमरणादिशून्ये परमात्मनि జన్మమరణాదిరహితమయిన పరమాత్మ.

अशक्यम् అశక్యమ్, अं त्रिं असाध्ये అశక్యము, తరముకానిది, సాధింపరానిది.

अशय्यः అశయ్యః, अं पुं तापसान्तरे ఎన్నడును పరుండుట యనునది లేని ఒక తాపసుఁడు.

अशोच्यम् అశోచ్యమ్, अं त्रिं शोचितुमयोग्ये దుఃఖింపరానిది.

अशोष्यः అశోష్యః, अं पुं परमात्मनि పరమాత్మ. त्रिं शोषणानर्हे ఎండింపరానిది.

अश्वयुः అశ్వయుః, उं स्त्रीं अश्विन्याम् అశ్విని *.

अश्वयुक् అశ్వయుక్, जं स्त्रीं अश्विन्याम् అశ్విని *. पुं आश्विने ఆశ్వయుజమాసము. त्रिं अश्वयुजि जाते వీనియందుఁబుట్టిన వాఁడు.

अश्वीयम् అశ్వీయమ్, अं नं अश्वसमूहे గుఱ్ఱముల గుంపు. त्रिं अश्वहिते గుఱ్ఱములకు హితమైనది.

असङ्ख्य· అసఙ్ఖ్యః, अं त्रिं गणनारहिते లెక్కపెట్టుటకు వీలుకానిది.

असत्यम् అసత్యమ్. అం త్రిం मिथ्याभूते ఉనికిలేనిది, మిథ్యయయినది. నం अनृते కల్ల, దబ్బఱ, బద్దు, బొంకు, హుళక్కి, హుళిక్కి, దబ్బు, బొల్లు, దబ్బఱ, టాటోటు, టాటోటు, బొందు, రవళి, తవళి, జూదు, అబద్ధము.

असभ्य. అసభ్యః. అం త్రిం सभायामनर्हे स्त्रीवर्णनादि సభయందుఁదగని స్త్రీవర్ణనము మొ॥ सभायामनुपयुक्त సభయందుపయోగపడనిది; खले దుష్టుఁడు.

असह्यः అసహ్యః, అంపుం शत्रौ విరోధి. త్రిం असहितव्ये ఓర్వము...రోఁత. అసహ్యము; సహింపరానిది.

असाध्यः అసాధ్యః. అం త్రిం अप्रतिक्रिये ప్రతిక్రియలేనిది; असाधनीये సాధింపరానిది.

असुर्यः అసుర్యః. అం త్రిం असुरेभ्यो हिते అసురులకు హితమైనది, असुरसम्बन्धिनि అసురులకు సంబంధించినది. పుంబం लोकविशेषेषु అసుర్యము లనఁబడు లోకములు.

असूया అసూయా. ఆం స్త్రీం व्यभिचारभावभेदे ఒక వ్యభిచార భావము; गुणेषु दोषारोपणे గుణములున్నను దోషము నారోపించుట. –युः –యుః. ఉంపుం असूयायुते అసూయగలవాఁడు,

अस्तेयम् అస్తేయమ్. అం నం परस्वहरणराहित्ये దొంగిలింపమి.

अस्थायम् అస్థాయమ్. అం త్రిం अगाधे మిక్కిలి లోఁతుగలది.

अस्थायी అస్థాయీ, న్‌ం త్రిం अस्थिरे స్థిరము కానిది.

अस्वर्ग्यम् అస్వర్గ్యమ్. అం త్రిం स्वर्गहेतुधर्मविरोधिनि స్వర్గకారణమయిన ధర్మమునకు విరుద్ధమయినది

अहंयुः అహంయుః, ఉం త్రిం अहंकारयुते అహంకారముగలవాఁడు.

अहल्यः అహల్యః అం త్రిం हलाकृष्यक्षेत्रे దున్నరానినేల, देशभेदे ఒకదేశము. –ल्या –ల్యా. ఆంస్త్రీం गौतमभार्यायाम् గౌతముని భార్య. అహల్య.

अहार्यः అహార్యః. అం పుం पर्वते కొండ. త్రిం हर्तुमशक्ये తీసికొనిపోరానిది; अभेद्ये భేదింపరానిది.

अह्नाय అహ్నాయ, अव्यం शीघ्रे వేగముగా.

अक्षद्यूः అక్షద్యూః. ఊం పుం द्यूतकृति జూదరి. –य. –యః. అం త్రిం अखिले సమస్తము; क्षयरहिते నాశము లేనిది. అక్కజము.

अक्षोभ्यः అక్షోభ్యః, అం పుం विष्णौ విష్ణువు; शिवे శివుఁడు. త్రిం अप्रधृष्ये ఎదుర్కొనరానివాఁడు.

य ४ య 4

अकर्मण्यः అకర్మణ్యః. అంత్రిం क्रियासु मन्दे పనులయందలసుఁడు, సోమరి.

अग्निकार्यम् అగ్నికార్యమ్. అంనం अग्न्युपासने అగ్నికార్యము, అగ్న్యుపాసన.

अग्निचित्या అగ్నిచిత్యా, ఆంస్త్రీం अग्निचयने అగ్నిచయనము

अग्रगण्यः అగ్రగణ్యః. అం త్రిం अग्रे गणनीये శ్రేష్ఠుఁడు, మొదటలెక్కింపఁదగినవాఁడు.

अङ्कविद्या అఙ్కవిద్యా, ఆంస్త్రీం गणितशास्त्रे గణితశాస్త్రము. –शय्या –శయ్యా.ఆంస్త్రీం श्मशाने శ్మశానము; भूशय्यायाम् భూమిపైని పడక; मृतौ చావు.

अजानेय అజానేయః. అం పుం उत्तमाश्वे ఉత్తమజాతి గుఱ్ఱము. త్రిం निर्भये భయములేనిది. ?–पत्या –పత్యా. అం స్త్రీం ब्रह्मपुर्याम् బ్రహ్మలోకము. ?–वयुक् –వయుక్

जः पुं विषमे బాణమునకుఁ జిక్కని మృగము.

अतिदीप्यः అతిదీప్యః, अं पुं रक्तचित्रके ఎఱ్ఱచిత్రమూలము†. –मृत्युः –మృత్యుః, उं पुं मोक्षे మోక్షము. –शयः –శయః, अं पुं अतिमात्रे అధిక్యము, హెచ్చు.

अतीन्द्रियम् అతీన్ద్రియమ్, अं त्रिं अप्रत्यक्षे ఇంద్రియగోచరము గానిది, मनसि మనస్సు; परमात्मनि పరమాత్మ.

अत्यन्ताय అత్యన్తాయ, अव्यं अतिशये హెచ్చు

अद्वितीयः అద్వితీయః, अं त्रिं केवले ఒంటరి; अद्वैते 'అద్వైతమ్' చూ

अधःक्रिया అధఃక్రియా, आं स्त्रीं अपमाने అవమానించుట.

अधरेद्युः అధరేద్యుః, अव्यं अधरेऽह्नि క్రిందటి దినము; परस्मिन्नहनि మఱుసటి దినము.

अधश्शय्या అధశ్శయ్యా, आं स्त्रीं अखट्वाशयने క్రిందఁబరుండుట.

अध(ध्व)शल्यः అధః(ధ్వ)శల్యః, अं पुं अपामार्गे ఉత్తరేను †

अधिनायः అధినాయః, अं पुं गन्धे గంధము

अनध्यायः అనధ్యాయః, अं पुं अनध्ययने 'అనధ్యయనమ్' చూ –न्वयः –న్వయః, अं पुं अलङ्कारभेदे అనన్వయాలంకారము. –पायी –పాయీ, न्ं त्रिं अपायरहिते అపాయములేనిది; नित्ये నిత్యము; निश्चले చలనములేనిది. –वद्यम् –వద్యమ్, अं त्रिं प्रशस्ते ప్రశస్తమైనది. –सूयः –సూయః; अं त्रिं असूयाशून्ये అసూయలేనివాఁడు. –सूया సూయా, आं स्त्रीं अत्रिपत्न्याम् అత్రిమునిభార్య. –सूयुः –సూయుః, उं त्रिं अनिन्दके నిందింపనివాఁడు.

अनामयम् అనామయమ్, अं नं आरोग्ये ఆరోగ్యము; अविद्यातत्कार्यात्मकरोगरहिते मोक्षाख्ये पुरुषार्थे అజ్ఞానముగాని అజ్ఞానకార్యముగాని లేని మోక్షమనఁబడెడి పురుషార్థము; आत्मरूपे ఆత్మస్వరూపము. त्रिं रोगरहिते రోగములేనివాఁడు.

अनिर्देश्यम् అనిర్దేశ్యమ్, अं त्रिं निर्देष्टुमशक्ये ఇట్టిదట్టిదని చెప్పరానిది; वाचामगोचरे ब्रह्मणि వాక్కునకందని బ్రహ్మపదార్థము. –र्वाच्यम् –ర్వాచ్యమ్, अं त्रिं वाचामगोचरे ఇట్టిదట్టిదని చెప్పనలవిగానిది, పరమాత్మ. –वार्यम् –వార్యమ్, अं त्रिं निवारितुमशक्ये నివారింపరానిది.

अनुगुण्यः అనుగుణ్యః, अं पुं आनाये వల. –ध्येयः –ధ్యేయః, अं त्रिं अनुग्राह्ये అనుగ్రహింపఁదగినది. –नयः –నయః, अं विनये వినయము; सान्त्वने ఓదార్చుట; प्रार्थने ప్రార్థించుట. –नेयः –నేయః, अं त्रिं अनुनयार्हे వినయముచూపఁదగిన వాఁడు ఓదార్పఁదగినవాఁడు ప్రార్థింపఁదగిన వాఁడు. –भाव्यः –భావ్యః, अं त्रिं अनुभवविषये అనుభవమునకు వచ్చునట్టిది. –मेयः –మేయః अं त्रिं अनुमातुं योग्ये అనుమానింపఁదగినది. –यायी –యాయీ, न्ं त्रिं सदृशे సమానుఁడు; पश्चाद्गामिनि అనుయాయి, వెంటవెళ్లువాఁడు. –रथ्या –రథ్యా, आं स्त्रीं पृथक्मार्गे వేఱుదారి, కాలిత్రోవ. –वाक्या –వాక్యా आं स्त्रीं देवताह्वानमन्त्रविशेषे దేవతాహ్వానము చేయునట్టి ఋక్కు. –वेश्यः –వేశ్యః, अं त्रिं अन्तर्गृहवासिनि లోపలిఇంటిలోనుండు వాఁడు. –व्रज्या –వ్రజ్యా, आं स्त्रीं गच्छतोऽनुगमने వెళ్ళుచున్నవానివెంటఁబోవుట, సాఁగనంపుట. –शयः –శయః, अं पुं

पश्चात्तापे పశ్చాత్తాపము; अनुबन्धे అనుబంధము, సంబంధము, చేరిక, दीर्घद्वेषे దీర్ఘద్వేషము;द्वेषे ద్వేషము, शास्त्रोक्ते कर्मणि శాస్త్రవిహితమయిన కర్మ. –शयी –శయీ, ई॰सी॰ पादरोगविशेषे ఒక కాలిజబ్బు. न्॰त्रि॰ वेदविहितकर्मानुष्ठातरि వేదవిహిత కర్మల ననుష్ఠించువాఁడు, जीवे జీవుఁడు. –शायी –శాయీ, न्॰ पु॰ जीवे జీవుఁడు. –सृत्य –సృత్య, अव्य॰अनुसरणं कृत्वेत्यर्थे అనుసరించి, తొట్టి.

अनौचित्यम् అనౌచిత్యమ్, अ॰न॰अयोग्यत्वे అయోగ్యత; असत्ये అసత్యము. –पम्यम् –పమ్యమ్, अ॰त्रि॰आत्मरूपे ఆత్మస్వరూపము; उपमानरहिते పోలికలేనిది, न॰उपमानराहित्ये పోలికలేమి.

अन्तरायः అన్తరాయః, अ॰ पु॰ विघ्ने విఘ్నము, यागे యాగము; चित्तविक्षेपे చిత్తచాంచల్యము; व्याधिस्त्यानसंशयप्रमादालस्याविरतिभ्रान्तिदर्शनालब्धभूमिकत्वानवस्थितिरूपेषु योगविघ्नेषु వ్యాధి సాధనలేమి సంశయము ఏమఱుపాటు మాంద్యము విషయాసక్తి మిథ్యాజ్ఞానము యోగభూమిక లభింపమి (పట్టు చిక్కకుండుట) మనస్సునకు నిలుకడలేమి యనెడి యోగవిఘ్నములు. –रीयम् –రీయమ్, अ॰न॰ अधोवस्त्रे దోవతి, కట్టుబట్ట. –शय्या –శయ్యా, आ॰सी॰ श्मशाने శ్మశానము; भूमिशय्यायाम् భూమిపైన పరుండుట; मृतौ మరణము.

अन्नमय అన్నమయః, अ॰ पु॰ स्थूलशरीरे స్థూలదేహము; पञ्चीकृतपञ्चभूतकार्यात्मकस्थूलसमष्ठ्याम् విరాట్స్వరూపము, పంచీకృత పంచభూతముల కార్యమైన సమష్టిస్థూల శరీరము.

अन्योदर्य. అన్యోదర్యః, अ॰ पु॰ वैमात्रेये సవతితల్లికొడుకు. –न्यस्य –న్యస్య, अव्य॰ परस्परार्थे పరస్పరము, ఒండొరులు.

अन्ववाय. అన్వవాయః, अ॰ पु॰ कुले వంశము. –ष्टक्यम् –ష్టక్యమ్, अ॰ त्रि॰ अन्वष्टकाया कर्तव्ये श्राद्धादौ అన్వష్టక (మూ) యందుఁ జేయఁదగిన శ్రాద్ధము మొ

अन्वाचय. అన్వాచయః, अ॰पु॰ मुख्यसिद्धौ अप्रधानस्य निष्पत्तौ ముఖ్యమైనది యుండగా అప్రధానమైన దాని నిష్పత్తి (సిద్ధి), చకారార్థ విశేషము. –धेयम् –ధేయమ్, अ॰ न॰ स्त्रीवित्ते ఆఁడుదాని సొత్తు. –हार्यम् –హార్యమ్, अ॰ न॰ मासिके నెలనెలకు చేయునట్టి పిండపితృయజ్ఞము, దర్శశ్రాద్ధము; इष्टिदक्षिणायाम् యజ్ఞదక్షిణ.

अन्वेष्टव्य. అన్వేష్టవ్యః, अ॰ त्रि॰ ज्ञातव्ये ఎఱుఁగదగినది, एषितव्ये వెదకఁదగినది.

अपक्रयः అపక్రయః, अ॰ पु॰ मूल्ये వెల, ధర. –क्रिया –క్రియా, आ॰ सी॰ द्रोहे చెఱుపు ?–गल्भ्य. –గల్భ్యః, अ॰ पु॰ शङ्करे శివుఁడు, निर्दोषे దోషరహితుఁడు. –चय॰ –చయః, अ॰ पु॰ पूर्वावस्थापेक्षया हीनत्वे హాని, తగ్గుదల; पुष्पादिच्छेदने పుష్పాదులఁగోయుట. –च्छाय॰ –చ్ఛాయః, अ॰ त्रि॰ छायारहिते నీడలేనిది. पु॰ देवे దేవత. –जय. –జయః, अ॰ पु॰ पराजये ఓటమి, ఓటు, ఓటము, ఓడిపోవుట –नेयः –నేయః, अ॰त्रि॰निरस्ये నిరసింపఁ (తొలగింపఁ)దగినది. –न्याय. –న్యాయః, अ॰ पु॰ अन्याये అవనాయము, అన్యాయము –भय –భయః, अ॰ त्रि॰ गतभये భయము లేనివాఁడు. –मित्य –మిత్య, अव्य॰ अपमानमङ्गीकृत्य అనాదరము నంగీకరించి. –मित्यम् –మిత్యమ్, अ॰न॰ ऋणे అప్పు. –मृत्यु॰ –మృత్యుః, उ॰ पु॰ दुर्म-

रणे చెడు చావు; आकस्मिकमरणे హఠాత్తుగాఁ గలిగిన మరణము. –रेद्युः –రేద్యుః, अव्य० अपरेऽह्नि మఱునాఁడు మఱియొక రోజు. –सव्यम् –సవ్యమ్, अ० त्रि० प्रतिकूले ప్రతికూలమైనది; दक्षिणे కుడి, కుడిది, వలపల. न० पितृतीर्थे పితృతీర్థము.

अपाङ्क्तेय అపాఙ్క్తేయః, अ० त्रि० अपाङ्क्त्ये 'అపాఙ్క్త్యః' చూ॥ –श्रय. –శ్రయః, अ० त्रि० आश्रयशून्ये ఆశ్రయము లేనివాఁడు. पु० मध्ये నడిమి, अङ्गणावरणे ముంగిటి-ఆవరణము; चन्द्रातपादौ చంద్రప్రకాశము మొ ఉల్లోచే మేలుకట్టు. ?

अपूपीयम् అపూపీయమ్. अ० त्रि० अपूपार्थके गोधूमपिष्टादौ భక్ష్యమున కుపయుక్తమగునట్టి గోదుమపిండి మొ॥

अप्रतर्क्यम् అప్రతర్క్యమ్. अ० त्रि० तर्कितुमशक्ये ఊహింపరానిది, ఊహకందనిది, अनुमानाविषये शब्दगम्ये परमात्मनि పరమాత్మ. –धृष्यः –ధృష్యః. अ० त्रि० अचाल्ये కదలింప(ఎదిరింప)రానిది. –मेयः –మేయః, अ० त्रि० अचिन्त्यप्रभावे ఊహింపరాని ప్రభావముగలవాఁడు; इदमित्थमिति परिच्छेत्तुमशक्ये మేరలేనిది; फलाव्याप्ये చిదాభాసవ్యాప్తిలేనిది; स्वप्रकाशचैतन्ये స్వతఃస్ఫురణముగలచైతన్యము; प्रमाणागोचरे परमात्मनि ఏ ప్రమాణమునకును విషముగాని పరమాత్మ.

अप्रामाण्यम् అప్రామాణ్యమ్, अ० न० प्रामाण्याभावे ప్రామాణ్యములేకుండుట.

अब्रह्मण्यम् అబ్రహ్మణ్యమ్, अ० न० अवध्य इत्युक्तौ అయ్యో పాపము, చంపకుమనుట.

अभिधेयम् అభిధేయమ్, अ० न० नाम्नि పేరు. त्रि० वाच्ये శబ్దముచేఁ దెలుపఁదగినది. –नयः –నయః, अ० पु० अन्तर्गतभावस्य व्यञ्जकेऽङ्गचेष्टाविशेषे లోపలి భావమును వ్యక్తము చేయునట్టి ఒకవిధమయిన అంగచేష్ట, అభినయించుట. –प्रायः –ప్రాయః, अ० पु० आशये అభిప్రాయము, తలంపు. –वाद्यः –వాద్యః, अ० त्रि० अभिवादनार्हे పాదములంటి గోత్రనామోచ్చారణపూర్వకముగా నమస్కరింపఁదగినవాఁడు. –वान्या –వాన్యా, आ० स्त्री० मृतवत्सगवि దూడలు బ్రదుకని యావు. –षह्य –షహ్య. अव्य० प्रसह्य బలాత్కారముగా.

अभुजिष्या అభుజిష్యా. आ० स्त्री० स्वातन्त्र्यसहितायाम् స్వాతంత్ర్యముగల స్త్రీ.

अभ्यमित्र्यः అభ్యమిత్ర్యః, अ० पु० शत्रोरभिमुखगामिनि శత్రువు వెదుర్కొని పోవువాఁడు.

अभ्युदय. అభ్యుదయః, अ० पु० पराक्रमे పరాక్రమము; वृद्धिश्राद्धे వృద్ధిశ్రాద్ధము. వివాహాదులయం దభ్యుదయమును గూర్చి చేయఁబడునట్టి కర్మ; धनाद्यभिवृद्धौ ధనాదుల యభివృద్ధి, సంసారము నందలి మేలు. –पायः –పాయః, अ० पु० स्वीकारे స్వీకరించుట.

अमानस्यम् అమానస్యమ్, अ० न० प्रसूतिव्याधिकृतकष्टे ప్రసూతివ్యాధిచేఁ గలిగిన కష్టము; पीडायाम् బాధ. त्रि० तद्वति బాధగలది. –व(वा)स्या –వ(వా)స్యా. आ० स्त्री० दर्शे అమాస, అమవస, అమావాస్య.

अयज्ञिय. అయజ్ఞియః, अ० त्रि० यज्ञानर्हे యజ్ఞమునకుఁ బనికిరానిది. पु० माषे మినుము †.

अयानयम् అయానయమ్. अ० न० द्यूतिना स्थलविशेषे జూదరుల యొక స్థలము; तेषां गतिविशेषे జూదరుల ఒక పోకడ.

? अरिवर्यम् అరివీర్యమ్. अ० न० कलहे అరివేరము, అర్వేరము, కలహము.

अर्कप्रिया అర్క-ప్రియా, आ० सी० जपायाम् దాసాని †.

अर्धकुड्यम् అర్ధకుడ్యమ్, अ० न० कुड्यार्धे అర్ధగోడ, సగముగోడ.

अर्धोदयः అర్ధోదయః, अ० पु० पर्वविशेषे ఒక పర్వము, మాఘమాసము అమావాస్య ఆదివారము శ్రవణనక్షత్రము, వ్యతీపాత యోగము ఇవి కలసిన కాలవిశేషము.

अर्हणीय అర్హణీయః, अ० त्रि० पूज्ये పూజింపఁదగినవాఁడు. –शय्या –శయ్యా, आ० सी० अपामार्गे ఉత్తరేను †.

अलंक्रिया అలంక్రియా, आ० सी० अलंकरणे అలంకరించుట.

अलिप्रियम् అలిప్రియమ్, अ० न० रक्तोत्पले ఎఱ్ఱకలువ †.

अवक्रय అవక్రయః, अ० पु० भाटके బాడిగ, అద్దె; मूल्ये వెల; राजग्राह्ये द्रव्ये కప్పము, పన్ను. –क्रिया –క్రియా, आ० सं० दोषे తప్పిదము. –चय –చయః, अ० पु० पुष्पफलादीना छेदने పూలు పండ్లు మున్నగు వానిని కోయుట. –च्छेद्यम् –చ్ఛేద్యమ్, अ० न० अवच्छेदावच्छेदकोभयनिरूपणीये అవచ్ఛేదావచ్ఛేదకముల రెండింటిచే నిరూపింపఁదగినది. –धार्यः –ధార్యః, अ० त्रि० निर्धारणीये నిర్ధారణ సేయఁదగినది –नाय –నాయః, अ० पु० निपातने క్రిందికిఁబడఁద్రోయుట. –न्तय. –న్తయః, इ० पु० ब० मालवेषु మాలవ దేశము. –र्घ्यम् –రార్ధ్యమ్, अ० त्रि० अवरार्धभवे చివరిసగమునుండి కలిగినది. –श्याय –శ్యాయః, अ० पु० नीहारे మంచు; गर्वे గర్వము. –सथ्यः –సథ్యః, अवसथे 'అవసథః' చూ ? –साढ्य –సాఢ్యః, अ० पु० अम्बुकूर्मे ఉలుచమీను. –साय. –సాయః, अ० पु० शेषे మిగులుట; समाप्तौ ముగింపు; निश्चये నిశ్చయము –स्वन्यः –స్వన్యః, अ० पु० मयूरे నెమిలి शङ्करे శివుఁడు, राक्षसे రాక్షసుఁడు; अमृते అమృతము. –हार्य –హార్యః, अ० त्रि० समर्पणीये సమర్పింపఁదగినది, కానుక दण्डनीये దండింపఁదగినది.

अविकार्यः అవికార్యః, अ० त्रि० निर्विकारे జనన మరణాది వికారములు లేనిది, ఆత్మ –ज्ञेय –జ్ఞేయః, अ० त्रि० ज्ञातुमशक्ये ఎఱుఁగరానిది न० प्रमाणान्तरानवग्राह्ये ఏ ప్రమాణముచేతను గ్రహింపఁబడనిది, పరమాత్మ. –नयः –నయః, अ० पु० विनयाभावे వినయములేమి. त्रि० अविनीते నీతి లేనివాఁడు.

अशनाया అశనాయా, आ० सी० बुभुक्षायाम् ఆఁకలి.

अशास्त्रीयम् అశాస్త్రీయమ్, अ० त्रि० शास्त्रेणाविहिते శాస్త్ర విహితము గానిది.

? अश्वभक्ष्या అశ్వభక్ష్యా, अ० सी० पिण्डखर्जूर्याम् ముద్దఖర్జూరము

अष्टाङ्गार्घ्य అష్టాఙ్గార్ఘ్యః, अ० पु० न० रक्षीरकुशाग्रदधिघृतयवतण्डुलश्वेतसर्षपाख्याष्टद्रव्यघटितपूजोपकरणविशेषे నీరు పాలు కుశాగ్రములు పెరుఁగు నేయి యవలు బియ్యము తెల్లావాలు అనెడి యెనిమిది ద్రవ్యములతోఁ జేరిన యొక పూజోపకరణము; नीरक्षीरकुशाग्रघृतमधुदधिरत्नकरवीररक्तचन्दनैर्देयेसूर्यार्घ्ये నీరు పాలు కుశాగ్రములు నేయి తేనె పెరుఁగు రత్నములు గన్నేరుపూలు ఎఱ్ఱ చందనము అను వీనితో సూర్యుని కీయఁ బడెడి యర్ఘ్యవిశేషము.

असङ्ख्येय అసఙ్ఖ్యేయః, अ० पु० परमात्मनि పరమాత్మ; हरौ విష్ణువు; सङ्ख्यातुमशक्ये లెక్కింపరానిది.

? असश्रया అసంశ్రయా, आ० सी० रदन्त्याम्

రుదంతి †.

अस्तमयः అ స్త మ య ః, अं पुं प्रलये ప్ర ళ య ము; अदर्शने కనఁబడకుండుట, ग्रहाणा सूर्यप्रत्यासत्तौ సూ ర్య ని తో గ్రహ ముల చేరిక.

अस्वाध्याय· అస్వాధ్యాయః, अं पुं अध्ययनवर्जिते వేదాధ్యయనముచేయనివాఁడు.

अहंक्रिया అహంక్రియా, आं स्रीं अहंकारे అహంకారము.

अहिभयम् అ హి భ య మ్, अं नं राज्ञा स्वपक्षजातभये రాజులకు తమపక్షము వలని భయము. –र्बुध्न्यः –ర్బుధ్న్యః, अं पुं शिवे శివుఁడు.

य ५ య 5

अग्नेषोमीयम् అగ్నీషోమీయమ్, अं नं हविर्विशेषे అగ్నీషోమమనెడి యజ్ఞసంబంధమయిన హవిస్సు.

? अग्रायणीयम् అ గ్రా య ణీయ మ్, अंनं वादभेदे వాద విశేషము.

अतिमङ्गल्य. అ తి మ ఙ్గ ల్యః, अंपुं बिल्वे మారేడు†.

अधिकर्तव्यम् అ ధి క ర్త వ్య మ్, अं त्रिं अधिकरणयोग्यविषये అ ధి క ర ణ యోగ్య మైన విషయము.

अध्यवसायः అ ధ్య వ సా య ః, अं पुं निश्चये నిశ్చయము; उत्साहे ఉత్సాహము; बुद्धौ బుద్ధి.

अध्यात्मविद्या అధ్యాత్మవిద్యా, आंस्रींआत्मतत्त्वविद्यायाम् ఆ త్మ త త్త్వబోధకమయిన విద్య, బ్రహ్మవిద్య.

अध्वगभोग्य. అ ధ్వ గ భో గ్యః, अं पुं मधुद्रुमे ఇప్ప†: आम्रातके అంబాళము†.

अनवराध्यः అనవరార్ధ్యః, अं त्रिं मुख्ये ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు.

अनुपात्याय: అనుపాత్యయః, अं पुं पर्याये క్రమమువనుసరించుట.

अन्तरिन्द्रियम् అ న్త రి న్ద్రి య మ్, अं नं अन्त.करणे అన్తఃకరణము, మనస్సు.

अन्तावसायी అన్తావసాయీ, नं पुं नापिते మంగలి, श्वपचे చండాలుఁడు; मुनिभेदे ఒకముని.

?अन्यतरस्याम् అన్యతరస్యామ్,अव्यं वाऽर्थे విభాష, వికల్పము.

अन्यतरेद्यु. అన్యతరేద్యుః, अव्यं अन्यतरस्मिन्नहनि రెండురోజులలో నొ క రో జు; अन्यस्मिन्नहानि మఱొకరోజు.

अन्योन्याश्रयः అన్యోన్యాశ్రయః, अं त्रिं अन्योन्यापेक्षे పరస్పరము ఒక దానిని బట్టి మఱియొకటి యుండుట; तर्कविशेषे తర్కవిశేషము; दोषविशेषे ఒక దోషము.

अन्वाजेकृत्य అ న్వా జే కృ త్య, अव्यं दुर्बलस्य बलं समाधायेत्यर्थे బలహీనునకు బలమును గలిగించి.

अपराविद्या అపరావిద్యా, आंस्रीं साङ्गवेदेषु ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అథర్వవేదము శిక్ష వ్యాకరణము ఛందస్సు నిరుక్తము జ్యోతిషము కల్పము.

अपरिहार्यम् అపరిహార్యమ్, अंत्रिं परिहर्तुमशक्ये తొలఁగింపరానిది.

अपेतकृत्यः అపేతకృత్యః, अंत्रिं कर्तव्यशून्ये క ర్త వ్య ము లే ని వాఁ డు, కృతకృత్యుఁడు.

अपौरुषेयम् అ పౌ రు షే య మ్, अं त्रिं न केनापि पुरुषेण प्रणीते ఏ పురుషుని చేతను నిర్మితముగానట్టిది.

अभिगन्तव्यः అభిగన్తవ్యః,अंत्रिं सेवितव्ये సేవింపఁబడఁ (ఆశ్రయింపఁ) దగినది.

अभ्यमित्रीयः అ భ్య మి త్రీ య ః, अं पुं अभ्यमित्र्ये 'అభ్యమిత్ర్యః' చూ॥

अभ्यसनीयः అభ్యసనీయః, अं॰त्रिं॰ अभ्यासयोग्ये అభ్యసింపఁదగినది.

अरण्यधान्यम् అరణ్యధాన్యమ్, अं॰ नं॰ नीवारे నీవారధాన్యము.

अरुणोदयः అరుణోదయః, अं॰ पुं॰ सूर्योदयात्पूर्वं मुहूर्तद्वये సూర్యోదయమునకు ముందు నాలుగుగడియలు.

अलकप्रिय అలకప్రియః, अं॰ पुं॰ मर्जके వేఁగిస†.

अवस्थात्रयम् అవస్థాత్రయమ్, अं॰ नं॰ जाग्रत्स्वप्नसुषुप्तेषु జాగ్రత్తు స్వప్నము సుషుప్తి.

अवीचिमयः అవీచిమయః, अं॰ पुं॰ नरकविशेषे ఒక నరకము.

अव्यवहार्यम् అవ్యవహార్యమ్, अं॰ त्रिं॰ वाङ्मनसयोरविषये వాక్కునకు మనస్సునకు అందనిది; व्यवहारायोग्ये వ్యవహారమునకుఁ దగనిది.

असमवायी అసమవాయీ, नं॰ त्रिं॰ सम्बन्धरहिते సంబంధములేనిది, వేఱుపడఁదగినది; समवायसम्बन्धशून्ये जात्यादौ సమవాయసంబంధములేని జాతి-మొ॥;- असमवायिकारणे అసమవాయికారణము.

असुरसन्ध्या అసురసన్ధ్యా, आं॰सीं॰ सन्ध्याकाले అసురసంజె(సందె), రక్కసులుతిరుగు కాలము.

असुराह्वयम् అసురాహ్వయమ్, अं॰ नं॰ कांस्ये కంచు.

असूर्यंपश्या అసూర్యంపశ్యా, आं॰ सीं॰ राजान्तःपुरस्त्रियाम् అంతఃపుర వాసిని, ఎండ కన్నెఱుఁగని స్త్రీ.

य-सं॰ प्रं॰ య-సం। ప్ర॥

अतिथिसपर्या అతిథిసపర్యా, आं॰सीं॰ भोजनमज्जनाद्यतिथिसेवायाम् అతిథిసేవ, మనుష్యయజ్ఞము.

अधर्मास्तिकायः అధర్మాస్తికాయః, अं॰ पुं॰ धर्मप्रतिबन्धकृति ధర్మమునకాటంకమును గలుగఁజేయునది.

अनन्तविजयः అనన్తవిజయః, अं॰पुं॰ युधिष्ठिरशंखे ధర్మరాజుశంఖము.

अनिर्वचनीयम् అనిర్వచనీయమ్, अं॰ त्रिं॰ वाक्यागम्ये ఇదమిత్థమనిచెప్పరానిది.

अन्यतस्त्यजायी అన్యతస్త్యజాయీ, नं॰त्रिं॰ परतपे శత్రువుల జయించునట్టివాఁడు.

अरविन्दालया అరవిన్దాలయా, आं॰सीं॰ पद्मालयायाम् లక్ష్మీదేవి.

अलकानिलयः అలకానిలయః, अं॰पुं॰ कुबेरे కుబేరుఁడు.

अलोकाकाशास्तिकायः అలోకాకాశాస్తికాయః, अं॰पुं॰ लोकानांबहिर्भूताकाशे లోకములకు వెలుపలనుండెడి యాకాశము.

अवमूर्धशय· అవమూర్ధశయః, अं॰त्रिं॰ अधोमुखशायिनि తలక్రిందుగాఁబరుండునట్టివాఁడు.

अवस्थाचतुष्टयम् అవస్థాచతుష్టయమ్, अं॰नं॰ बाल्यकौमारयौवनवार्धक्येषु బాల్యము కౌమారము యౌవనము వార్ధక్యము; जाग्रत्स्वप्नसुषुप्तितुरीयावस्थासु జాగ్రదవస్థ స్వప్నావస్థ సుషుప్త్యవస్థ తురీయావస్థ.

र २ ర 2

अग्रम् అగ్రమ్, अं॰ नं॰ उपरि పైభాగము; पुरोभागे ముందుగా, ఎదుట; आलम्बने ఆధారము; समूहे గుంపు; ग्रासचतुष्टये నాలుగు పిడుచల పరిమాణము గల భిక్షాన్నము; वृक्षादिशिरसि కొన, తుద, సుద, వృక్షదుల కొన; कर्षचतुष्टये నాలుగు కర్షముల యెత్తు, పలము. त्रिं॰ अधिके హెచ్చైనది; प्रथमे మొదటిది; प्रधाने ముఖ్యము.

अग्रे అగ్రే, अव्यं॰ प्रधाने ప్రధానము,

ముఖ్యము.

अङ्घ्रि అఙ్ఘ్రిః, ఇం పుం पादे పాదము. అడుగు; द्विसङ्ख्यायाम् రెండు, वृक्षमूले చెట్టు వేరు.

अत्र అత్ర. अव्यं अधिकरणे అధికరణము. ఆధారము, चिन्तने ఆలోచించుట; द्रोहचिन्तने ద్రోహమునుతలంచుట, अस्मिन्नित्यर्थे దీనియందు. ఇచ్చట. ఇక్కడ. ఇచ్చోట. ఇచట. ఇచటు. ఇచోటు. ఇచ్చటు. ఇచోట. ఇచ్చోటు, ఇచ్చోటు; निर्व्यापारे పనిలేమి.?

? अत्रम् అత్రమ్. अं नं परमान्ने పాయసము.

अत्रि అత్రిః. इं पुं ऋषिविशेषे అత్రి సప్తర్షులలో నొకఁడు.

अद्रिः అద్రిః, इं पुं पर्वते పర్వతము. वृपे వృక్షము; सप्तसंख्यायाम् ఏడు; सूर्ये సూర్యుఁడు.

अन्त्राम् అన్త్రమ్. अं नं पुरीतति ప్రేగు, ప్రేవు. పేగు.

अन्ध्र అన్ధ్రః. अंपुं देशभेदे ఒక దేశము; अन्त्यजविशेषे ఒక సంకరజాతివాఁడు

अभ्रఅభ్ర.धां(अभ्रति)गतौ గమనము,నడక

अभ्रम् అభ్రమ్. अंनं आकाशे ఉప్పరము, పైభాగము. ఆకాశము; मेघे మేఘము; स्वर्णे సువర్ణము; अभ्रकधातौ అభ్రకము; स्वर्गे స్వర్గము. पुं प्रभायुक्ते కాంతిమంతము.

अभ्रि —भ्री అభ్రిః —భ్రీ इं ईं स्त्रीं काष्ठकुद्दाले అబక, లవబాదు బు త్రవ్వునట్టి కొయ్యగుద్దలి; कुद्दाले గుద్దలి.

अम्र అమ్రః. अव्यं शीघ्रे వేగము; आधुनिके ఇప్పటిది. अं पुं चूते మామిడి†. नं चूतफले మామిడిపండు.

अरम् అరమ్. अंनं आयुधधारायाम् కత్తియంచు; चक्राङ्गे బండికంటి యాకు; वेगे వేగము; ब्रह्मलोकस्थसरे विशेषे బ్రహ్మలోకమునఁగల యొక సరస్సు; जिनाना कालचक्रस्य द्वादशारो జైనుల కాలచక్రపుఁ బండ్రెండవ భాగము, जिनानामष्टादशतीर्थंकरे జైనుల పదునెనిమిదవ తీర్థంకరుఁడు. पुं शत्रौ విరోధి, शिवे శివుఁడు, पल्लवे చిగురుటాకు. अव्यं अग्रे ముందుగా; प्रवाहे వాఁగు; अलमर्थे చాలుననుట. अल्पे కొంచెము; निश्चये నిశ్చయము; निरुपद्रवे ఉపద్రవము లేనిది त्रिं वेगवति వేగము గలది.

अरा అరా. आं स्त्रीं चक्राङ्गे బండికంటి యాకు.

अरि అరి. नृं नं रथाङ्गे చక్రము.

अरि అరిః. इंपुं शत्रौ విరోధి; षट्सङ्ख्यायाम् ఆఱు; खदिरे చండ్ర†.

अरुः అరుః. उं स्. नं मर्मणि జీవస్థానము. पुं व्रणे పుండు. గాయము. पुं रक्तखदिरे ఎఱ్ఱచండ్ర†;-अर्के జిల్లేడు†.

अरे అరే. अव्यं नीचसंबोधने ఓరీయనుట; रुषाह्वाने కోపముతోఁబిలుచుట; अपाकरणे నిరాకరించుట; असूयायाम् అసూయ.

अश्रम् అశ్రమ్. अं नं नेत्रजले కన్నీరు. पुं आयुधधारायाम् కత్తియంచు.

अश्रि. అశ్రిః. इं स्त्रीं आयुधधारायाम् కత్తియంచు, कोणे మూల.

अश्रु అశ్రు. उं नं सात्त्विकभावभेदे ఒక సాత్త్వికభావము. ఆనందబాష్పము; नेत्रजले కన్నీరు.

अस्त्रम् అస్త్రమ్. अं नं यज्ञे प्रयोज्यमन्त्रविशेषे యజ్ఞములోఁ బ్రయోగింపఁదగిన యొక మంత్రము, बाणाद्यायुधे బాణము మొదలగు నాయుధము, चापे ధనుస్సు; खड्गे ఖడ్గము.

अस्त्री అస్త్రీ. नृं त्रिं धनुर्भर విలుకాఁడు; अस्त्रयुते అస్త్రము గలవాఁడు,

अस्रम् అస్రమ్. अ० नं० रुधिरे రక్తము, अश्रुणि కన్నీరు. पुं० क्लेशे దుఃఖము; कोणे మూల; कचे తలవెండ్రుక.

अस्री అస్రీ. न्० त्रिं० अस्रवति అస్రము గలది

अस्रु అస్రు. उ० नं० अश्रुणि కన్నీరు.

र ३ ర 3

अक्रा అక్రా. आ० स्त्री० आमलक्याम् ఉసిరిక†.

अगरी అగరీ, ई० स्त्री० देवताले దేవదాడి†.

अगरु అగరు. उ० नं० सुगन्धकाष्ठके ఊదువత్తి; चन्दनभेदे చందనవిశేషము.

अगारम् అగారమ్. अ० नं० गृहे ఇల్లు.

अगुरुः అగురుః, उ० नं० बिम्बच्छदायाम् ఇరుగుడు†. पुं० वंशके ఒక సుగంధద్రవ్యము, అగలు, అగురు. पुं० कृष्णागुरुणि నల్లయగురు; हिङ्गुले ఇంగిలీకము; लघ्वक्षरे హ్రస్వాక్షరము, లఘువు. त्रिं० भाररहिते తేలికయయినది; गुरुरहिते గురువులేనివాడు.

अग्निध्रा అగ్నిధ్రా, आ० स्त्री० अग्निकार्ये అగ్నికార్యము

अग्नीध्रः అగ్నీధ్రః, अ० पुं० ऋत्विक्भेदे ఒక ఋత్విక్కు.

अघोरः అఘోరః, अ० पुं० जम्बुके నక్క; रुद्रभेदे ఒక రుద్రుఁడు. त्रिं० अभयानके సౌమ్యమైనది. –रा –రా. आ०स्त्री० भाद्रपदकृष्णचतुर्दश्याम् భాద్రపద కృష్ణ చతుర్దశి.

अङ्कुरः అఙ్కురః, अ० पुं० अभिनवोद्भिदि మొక్క, మొక, మొటిక, మొసు, నిసువు, మొలక; रक्ते నెత్తురు; लोम्नि వెండ్రుక; जले నీరు.

अङ्कूरः అఙ్కూరః, अ० पुं० अभिनवोद्भिदि మొలక.

अङ्गरी అఙ్గరీ, ई० स्त्री० कोलनासिकायाम् ఏంకిణి†.

अङ्गारः అఙ్గారః, अ० पुं० धङ्गराजे గుంటకలగర†, अलाते కొఱవి, నిప్పు, బొగ్గు, ఇంగ(ి)లము. पुं० अङ्गारके కుజుఁడు. –री –రీ. ई० स्त्री० हसन्त्याम् నిప్పుల కుంపటి.

अङ्गिरा అఙ్గిరాః, स्० पुं० ऋषिविशेषे సప్తర్షులలోనొకఁడు, అంగిరసుఁడు; बृहस्पतौ దేవగురువు, प्रभवादिषु षष्ठे वत्सरे అంగిరస నామ సంవత్సరము.

अचरम् అచరమ్. अ० त्रिं० स्थिरे స్థిరమయినది. पुं० स्थावरे స్థావరము, కదలిక లేని వృక్ష పర్వతాదులు.

अचिरा అచిరా. आ० स्त्री० अर्हतां मातृविशेषे ఒక అర్హతులమాత –रात् –రాత్. अव्य० शीघ्रे శీఘ్రముగా.

अच्छिद्रम् అచ్ఛిద్రమ్, अ० त्रिं० छिद्ररहिते ఛిద్రము (దోషము) లేనిది, –द्रा –ద్రా. आ० स्त्री० धामार्गवे చేఁతిబీఱ†.?

अजर. అజరః, अ० त्रिं० जरारहिते ముదిమి లేనిది. पुं० आत्मनि ఆత్మ; देवे దేవత. –रा –రా. आ० स्त्री० जीर्णदारुणि ఒక బొద్దికూర†; गृहकन्यकायाम् కలబంద†. –स्रम् –స్రమ్, अ० त्रिं० नित्ये నిత్యమయినది नं० सन्तते ఎడతెగని యునికి. अव्य० सातत्ये ఎల్లప్పుడు.

अजान्त्री అజాన్త్రీ, ई० स्त्री० बस्तान्त्र्याम बొద్దికూర†.

अजिरम् అజిరమ్. अ० नं० गृहपुरःप्रदेशे ముంగిలి; शरीरे శరీరము, शब्दादिविषयेषु శబ్దము స్పర్శము మున్నగు విషయములు; मण्डूके కప్ప; पवने వాయువు; सितोशीरे తెల్లవట్టివేరు†; त्रिं० शीघ्रगन्तरि వేగముగాఁ బోవువాఁడు. –रा –రా. आ० स्त्री० नद्याम्

నది; चण्डायाम् దుర్గాదేవి.

अञ्जीरम् అఞ్జీరమ్. అం నం वृक्षभेदे అంజూరు†.

अण्डीरः అణ్డీరః. అం पुं पुरुषे పురుషుఁడు; शक्ते శక్తిగలవాఁడు; नपुंसके నపుంసకుఁడు.?

? अतन्त्राम् అతన్త్రమ్. అం त्रिं स्वातन्त्र्यरहिते అదంత్రము. స్వాతంత్ర్యము లేనిది.

अतीन्द्रः అతీన్ద్రః. అం पुं विष्णौ విష్ణువు.

अदभ्रम् అదభ్రమ్, అం त्रिं अनल्पे అధికము.

अद्मरः అద్మరః. అం त्रिं बह्वाशिनि తిండిపోతు.

अधरः అధరః, అం నం भगे యోని. पुं अधोऽशनवासिस క్రిందిపెదవి; ओष्ठे అదరము. కెమ్మోవి, మోవి. వాతెఱ. పెదవి. त्रिं अनूर्ध्वे క్రిందిది; हीने తక్కువది. —रा —రా. आं स्त्री॰ अधोदिशि క్రిందిదిక్కు; नीचायाम् నీచురాలు. —रात् —రాత్. అవ్య॰ अधोभागे క్రింద...

अधिराट् అధిరాట్, జ్ం पुं सार्वभौमे చక్రవర్తి.

अधीरः అధీరః. అం त्रिं कातरे పిఱికి, పంద; चञ्चले చపలుఁడు. —रा —రా. आं स्त्री॰ नायिकाभेदे అధీరయనునొక నాయిక; विद्युति మెఱపు.

अध्युष्ट्रः అధ్యుష్ట్రః. అం त्रिं उष्ट्रवाहनयुक्तरथादौ ఒంటెలు గట్టిన రథము మొ

अध्वरः అధ్వరః. అం पुं यज्ञे యజ్ఞము; सावधाने హెచ్చరికగలవాఁడు; वसुभेदे అష్టవసువులలో నొకఁడు.

अनभ्राट् అనభ్రాట్. జ్ం पुं मेघे మేఘము.

अनिद्रम् అనిద్రమ్. అం त्रिं लयावस्थास्पर्शशून्ये परमात्मनि నిద్ర (లయావస్థ) తో స్పర్శలేని పరమాత్మ. ఆత్మ.

अनूरः అనూరుః. ఉం పుం सूर्यसारथौ సూర్యుని సారథి, అనూరుఁడు.

अन्तरम् అన్తరమ్. అం नं अवधौ హద్దు; अवकाशे అవకాశము. సందు; चित्ते మనస్సు; अधोवस्त्रे కట్టుబట్ట, बहिरर्थे వెలుపల, स्वीये తనది, विरहे విరహము; रन्ध्रे బెజ్జము, अन्यार्थे మఱొకటి; अन्तर्धौ మఱుఁగు; भेदे భేదము. విశేషము. అంతరువు; आत्मनि ఆత్మ; क्षणे క్షణము; अवसरे సమయము. అవసరము; तादर्थ्ये అందులకై; व्यतिक्रमे అతిక్రమించుట; विनाऽर्थे లేకుండ. విడచి; मध्ये నడుమ; सदृशे సమానము. —रा —రా. अव्यं॰ मध्ये నడుమ; समीपे సమీపము; विनार्थे లేనిదే, లేక. విడచి. —रे —రే. अव्यं॰ मध्ये నడుమ.

अन्यत्र అన్యత్ర. अव्यं॰ व्यतिरेके వ్యతిరేకము; विनाऽर्थे లేకుండ. విడచి.

अपत्रः అపత్రః. అంపుం करीरे వెఱుతురు†. —त्रम् —త్రమ్. अव्यं॰ आधिक्ये మిక్కిలి. ఎక్కువగా. అం नं गजस्य पश्चिमे भागे పాదము మొదలు తోఁకవఱకుగల ఏనుఁగు యొక్క వెనుక భాగము त्रिं चरमे వెనుకటిది; इतरस्मिन् మఱియొకటి; अर्वाचीने ఈవలిది; निकृष्टे తక్కువది, कार्ये కార్యము; समीपस्थे దగ్గఱనుండునది. —रा —రా. आं स्त्री॰ भवान्याम् పార్వతి;. जरायौ మావి; पश्चिमदिशि పడమటిదిక్కు.

अपाग्रम् అపాగ్రమ్. అం त्रिं उपसर्जने అప్రధానమైనది. —त्रम् —త్రమ్. అం नं विद्यातपोहीने విద్యతపస్సులేనివాఁడు. అమోగ్యుఁడు. నిందితుఁడు. —रम् —రమ్. అం नं अपरतीरे ఈవలియొడ్డు; त्रिं उत्तरावधिवर्जिते అపారము. అవారి. అవ్వారి. మితిలేనిది. దరిలేనిది; अनन्तमहिमनि అఖండమయిన మహిమగలది.

अप्सराः అప్సరాః, స్త్రీం सीं स्वर्वेश्यायाम् అచ్చర, అప్సరస, దేవవేశ్య.
अब्जारिः అబ్జారిః, ఇంపుంचन्द्रे చంద్రుఁడు.
अभरुक् అభరుక్, జ్ఞం पुं जम्बुके నక్క.
अभीरः అభీరః, अं पुं गोपे గొల్లఁడు —రః —రః, ఉం सीं नारायण्याम् పిల్లపీఁచర †; कार्ष्याम् ప్రాఁచి తీఁగె †. त्रिं निर्भये భయములేనివాఁడు, धीरे పండితుఁడు.
अभ्यग्रः అభ్యగ్రః, अंत्रिंसमीपे సమీపము.
अमत्रम् అమత్రమ్, अं नं पात्रे పాత్ర, కడవ గిన్నె మొ। —रः —రః, अं पुं देवे దేవత; अमरसिंहे అమరసింహుఁడు; स्नुह्याम् జెముడు †; पारदे పాదరసము अस्थिसंहारे నల్లేరు †, वकुले పొగడ †; विक्रमादित्यसभास्थितनवरत्नान्तर्गते रत्ने విక్రమాదిత్యుని సభలోఁగల నవరత్నములలో నొకఁడు. त्रिं मरणवर्जिते చావులేనిది, ఆత్మ, బ్రహ్మము. —रा —రా, आंसीं इन्द्रपत्तने ఇంద్రుని పట్టణము; नील्याम् నీలి†; गृहकन्यकायाम् కలబంద †; जरायौ మావి; इन्द्रवारुण्याम् పెద్దపాపర †; स्थूणायाम् స్తంభము; नाभिनाल्याम् నాభినాడి, బొడ్డు-కాడ; गुडूच्याम् తిప్పతీఁగె †; सहायाम् గోరింట †; दूर्वायाम् గఱిక †; वटे మఱ్ఱి †; शेषपत्तने ఆదిశేషుని పట్టణము.
अमात्रः అమాత్రః, अंत्रिंकार्यकारणभावशून्ये तुरीये परमात्मनि కార్యకారణభావములులేని తురీయమగు పరమాత్మ; निर्धने ధనరహితుఁడు; परीच्छेदशून्ये మేరలేనిది.
अमित्रः అమిత్రః, अं पुं शत्रौ విరోధి.
अमुत्र అముత్ర, अव्यंपरलोके పరలోకము, अमुष्मिन्नित्यर्थे దీనియందు, ఇచట.
अम्बर అమ్బర, धां (अम्बयति—ते) आच्छादने కప్పుట; सवरणे చుట్టుకొనుట. —रम् —రమ్, अं नं आकाशे ఆకాశము; अनुस्वारे సున్న; वस्त्रे బట్ట; व्यसने వ్యసనము; कार्पासे ప్రత్తి; सुगन्धिद्रव्यविशेषे ఒక పరిమళ ద్రవ్యము; लग्नात् दशमस्थाने లగ్నమునకు పదియవ-యిల్లు, सुगन्धद्रव्ये అంబరు, సుగంధ ద్రవ్యము.
अम्बुरः అమ్బురః, अंपुंद्वाराध.काष्ठे కడపద్రాను.
? अयारः అయారః, పంపుం नाट्यचतुर्दशाङ्गभेदे పదునాలుగునాట్యాంగములలో నొకటి.
अयोग्रम् అయోగ్రమ్, अं नं मुसले రోఁకలి.
अरर అరర, धां (अरयति—ते)आरया भेदने ఆరెతో రంధ్రము వేయుట—కట్టుట. — रम् —రమ్, अं नं कवाटे తలుపు; आच्छादने కప్పు. प्रं ? लोहे ఇనుము. पुं सोमे చంద్రుఁడు, विष्णौ విష్ణువు. —रि —రి, इं नं कवाटे తలుపు. —री —రీ, न्रं पुं कवाटे తలుపు. —रुः —రుః, उं स्त्रं पुं शत्रौ విరోధి; आयुधे ఆయుధము; गमनशीले గతిశీలము; अलंकारे అలంకారము? —रे —రే,अव्यंआशुसबुद्धे త్వరగాఁబిలుచుట.
अरित्रम् అరిత్రమ్, अं नं केनिपातके ఓడనడుపు తెడ్డు.
अरेरे అరేరే, अव्यं नीचसंबोधने నీచముగాఁబిలుచుట, తక్కువవానిని బిలుచుట; रुषाह्वाने కోపముతోఁబిలుచుట.
अलारम् అలారమ్, अं नं कवाटे తలుపు
अवरम् అవరమ్, अं त्रिं अर्वाचीने వెనుకటిది; निकृष्टे తక్కువది; कार्ये కార్యము. नं गजान्त्यजङ्घदिदेशे ఏనుఁగుయొక్క వెనుకటి మోఁకాలు మున్నగు ప్రదేశము. —रा —రా, आं सीं पार्वत्याम् పార్వతి.
अवाग्रम् అవాగ్రమ్, अं त्रिं नम्रे క్రిందికి వంగినట్టిది. —रम् —రమ్, अं प्रं अर्वा-

करे ఇవతలి యొడ్డు.

अविग्रः అవిగ్రః, अं पुं करमर्दके వలివెః†.

अवीरा అవీరా. आं स्त्रीं निष्पतिसुतायाम् మగఁడు బిడ్డలు లేనిది, బాలవిధవ.

अशित्रम् అశిత్రమ్. अं त्रिं चोरे దొంగ. पुं हव्यान्ने హోమము చేయఁదగిన యన్నము. -र. -రః, अं पुं अग्नै అగ్ని; असुरे రాక్షసుఁడు; भास्करे సూర్యుఁడు; वायौ గాలి. नं हीरके వజ్రమణి. -रा: -రాః, सं त्रिं शिरोरुह ने శిరస్సులేని శరీరము, మొండెము.

अश्मरः అశ్మరః, अं त्रिं पाषाणसम्बन्धिनि బాతికిసంబంధించినది. -री -రీ, ईं स्त्रीं मूत्रकृच्छ्रे మూత్రము బంధించుట, శుక్రము ఘనీభవించి మూత్రద్వారమున బాయిగా నేర్పడుట.

अश्मीरः అశ్మీరః, अं पुं अश्मर्याम् 'అశ్మరీ' చూ॥

अश्वद्रुः అశ్వద్రుః, उं पुं बर्बूरे తుమ్మ†.

अश्वारिः అశ్వారిః, इं पुं महिषे దున్న.

असरुः అసరుః, उं पुं क्षुपे పొట్టికొమ్మలును ఆకులును గల వృక్షవిశేషము.

असारः అసారః, अं. पुं एरण्डे ఆముదము†. नं अगुरुणि అగురు. त्रिं तूलादिनिस्सारवस्तुनि దూది మున్నగు నిస్సార పదార్థము.

असुरः అసురః, अं पुं सूर्ये సూర్యుఁడు; राक्षसे రాక్షసుఁడు. -रा -రా, आं स्त्रीं रात्रौ రాత్రి; मेषादिराशौ మేషము మొదలైన రాశి.

अस्ताद्रिः అస్తాద్రిః, इं पुं चरमगिरौ పడమటికొండ.

अस्थारम् అస్థారమ్, अं नं गम्भीरे లోఁతైనది.

अस्थिरः అస్థిరః, अं त्रिं चञ्चले నిలుకడ లేనిది.

अस्वरः అస్వరః. अं त्रिं असौम्यस्वरे వినసొంపుగాని స్వరము (బొంగురుగొంతుక) గలవాఁడు.

अहेरुः అహేరుః, उं पुं नारायण्याम् పిల్లపీచర†.

अक्षरम् అక్షరమ్, अं नं मोक्षे ముక్తి; प्रणवे ఓంకారము; धर्मे ధర్మము; प्रकृतौ ప్రకృతి; तपसि తపస్సు; क्रतौ యాగము; गगने ఆకసము; परमात्मनि పరమాత్మ; अपामार्गे ఉత్తరేను†; अकारादिक्षकारान्तवर्णे అక్షరము, అచ్చరము, అచ్చులు హల్లులు. पुं शिवे శివుఁడు; विष्णौ విష్ణువు; ब्रह्मणि బ్రహ్మ; जीवे జీవుఁడు. त्रिं नाशरहिते నాశము లేనిది.

र ४ ర 4

अंशुधरः అంశుధరః, अं पुं सूर्ये సూర్యుఁడు. त्रिं प्रभाविशिष्टे ప్రకాశముగలది.

अकूपारः అకూపారః, अं पुं अश्वमुखमीने గుఱ్ఱపు మూతిమీను; कूर्मराजे ఆదికూర్మము; कमठे తాఁబేలు; समुद्रे సముద్రము

अकूवारः అకూవారః, अं पुं समुद्रे సముద్రము.

अगोचरः అగోచరః, अं त्रिं इन्द्रियाविषये ఇంద్రియములకు గ్రాహ్యముగానిది, తెలియరానిది.

अग्निजारः అగ్నిజారః, अं पुं रक्तचित्रके ఎఱ్ఱ చిత్రమూలము †; औषधभेदे ఒక ఔషదము. -मित्रः -మిత్రః, अं पुं वायौ అగ్నిచెలి, గాలి. -यन्त्रम् -యన్త్రమ్, अं नं अग्नियन्त्रविशेषे తుపాకి పిస్తోలు మొ॥ -होत्रः -హోత్రః, अं पुं अग्नौ అగ్ని नं हविषि నేయి, హవిస్సు; नित्यकर्मविशेषे నిత్యకర్మలలో నొకటి.

–होत्रं –హోత్రి, न्ंपुं अग्निचयनकर्तरि అగ్నిచయనము చేసినవాఁడు.

अग्र(ग्रे)सर. అగ్ర(గ్రే)సరః, अं त्रिंपुरोगामिनि ముందుపోవువాఁడు, శ్రేష్ఠుఁడు.

अग्रहार. అగ్రహారః, अं पुं विप्रग्रामे బ్రాహ్మణులుండు పేట.

अङ्गहार అఙ్గహారః, अंपुंअङ्गविक्षेपे 'అఙ్గవిక్షేపః' చూ –हरि –హారి, न्ं नं रङ्गस्थले రంగభూమి.

अङ्गीकार. అఙ్గీకారః, अंपुंअङ्गीकृतौ ఒప్పుకొనుట, కాని, మంచిది, వల్లె, ఇయ్యకొనుట, ఒడంబడుట, ఒప్పుట,-మైకొనుట.

अङ्गुलित्रम् అఙ్గులిత్రమ్, अंनंअङ्गुलिकवचे వ్రేలితొడుపు, అత్తెము

? अच्छंग्गार అచ్ఛంకార, अंपुं क्रयात्पूर्वं देयमूल्यस्यांशदाने అచ్చారము, అచ్చుకారము, బయానా.

अजगरः అజగరః, अं पुं वाहसे పెనుఁబాము.

अजागर· అజాగరః, अंपुं भृङ्गराजे గుంటకలగర†.

अतिकृच्छ्रम् అతికృచ్ఛ్రమ్, अं नं त्रिदिनं पाणिपूर्णान्नभोजनं त्रिदिनमेकैकग्रास त्रिदिनमुपवास. यस्मिन् तस्मिन् వ్రతవిశేషము, మూఁడు రోజులు పట్టెడన్నము చొప్పునను మూఁడురోజు లొక్కొక్క పిడుచయన్నమును భుజించి మూఁడురోజు లుపవసించుట. –खर· –ఖరః, अं पुं मुञ्जेक्षौ కాకివెదురు †. –चरः –చరః, अंत्रिंशीघ्रगे వేగముగా వెళ్ళువాఁడు. –चरा –చరా, आं सीं पद्मचारिण्याम् మెట్టతామర †. –चार· –చారః, अं पुं शीघ्रगमने వేగముగాఁ బోవుట; अकाले ग्रहाणा परराशिगमने క్రమముఁ దప్పి కుజాదిగ్రహములు ముందరి రాశికిఁబోవుట. –च्छत्र· –చ్ఛత్రః, अं पुं छत्राकारतृणे గొడుగుగడ్డి †. –च्छत्रा –చ్ఛత్రా, आंसींशतपुष्पायाम् పెద్ద సదాప †. –तराम् –తరామ్, अव्यं अत्यन्तमित्यर्थेमిక్కిలి. –मात्रम्–మాత్రమ్, अंनं अतिशये అధిక్యము. त्रिं तद्वति అధిక్యముగలది. –रात्र· –రాత్రః, अंपुं यज्ञमेदे ఒక యజ్ఞము. –सारः –సారః, अं पुं द्रवमलनिस्सरणरोगे విరేచనము లగుట, పాచనాలు. –स्फिर –స్ఫిరః,अं त्रिं अतिशयितस्फूर्तिशालिनि చక్కఁగా స్ఫురించునట్టిది, अतिवृद्धे మిగులముదుసలి.

अतीसार· –री అతీసారః –రీ, अं न्ं पुं अतिसारे పాచనాలు.

अत्याकारः అత్యాకారః, अं पुं तिरस्कारे అవమానము. त्रिं महादेहे గొప్ప యాకారము గలది.

अद्रिसार. అద్రిసారః, अंपुंलोहे ఇనుము. त्रिं अतिकठिने మిగుల కఠినము.

? अवनाश्रम् అధనాశ్రమ్, अं नं इन्द्रधनुषि ఇంద్రధనుస్సు.

अधश्चरः అధశ్చరః, अं पुं चोरे దొంగ. त्रिं अधोगामिनि క్రింద సంచరించునది.

अधिकार అధికారః, अं पुं विधिपुरुषसंबन्धे శాస్త్రవిధికిని పురుషునకునుగల సంబంధము; राज्ञां छत्रधरणादिव्यापारे రాజసంబంధమగు ఛత్రధారణాది రూపమైన వ్యవహారము, अधिकृतदेशादौ అధికారముగల దేశము మొదలైనది, प्रकरणे ప్రకరణము; स्वामित्वे యజమానత్వము; अनुवृत्तौ అనువృత్తి. –कारी –కారీ, न्ंपुं साधनचतुष्टयविशिष्टे प्रमातरि సాధన చతుష్టయ సంపత్తిగల ప్రమాత. त्रिंअधिकारविशिष्टे అధికారముగలవాఁడు. –च्छत्र. –చ్ఛత్రః, अंपुं द्रोणे తుమ్మి †.

अधीश्वर అధీశ్వరః, अंपुंवृद्धे బుద్ధుఁడు;

चक्रवर्तिनि చక్రవర్తి. –री –రీ, ई० स्त्री० चक्रवर्तिन्याम् చక్రవర్తిని.

अध्याहारः అధ్యాహారః, अं० पुं० ऊहे ఊహ. తక్కువను పూర్తిచేయుటకై వేఱుపదమును తెచ్చికొనుట.

अनगार. అనగారః, अं० पुं० ऋषौ ఋషి. ముని त्रिं० गृहहीने ఇల్లులేనివాఁడు. –न्तरम् –న్తరమ్. अव्यं० अं० नं० पश्चादर्थे పదఁపడి. పిదపన్, తర్వాతన్, తరువాయి, వెన్క, అంతటన్, పిమ్మటన్, తరువాతన్, వెనుకన్, అంతన్. त्रिं० चिदेकरसे परमात्मनि అఖండచిన్మాత్రస్వరూపమయినపరమాత్మ, छिद्रशून्ये రంధ్రము లేనిది, अव्यवहिते వ్యవధానము (ఎడము) లేనిది, సంనిహితము; समीपे సమీపము. –परम् –పరమ్. अं० त्रिं० कार्यसम्बन्धविधुरे प्रत्यगभिन्ने ब्रह्मणि కార్యమయినది లేనిదిగానుండెడి ప్రత్యగభిన్నమగు పరబ్రహ్మము; इतरशून्ये ఇతరములేనిది. –क्षरम् –క్షరమ్, अं० नं० अवाच्यवाचि అనరానిమాట, తిట్టు.

अनाचारः అనాచారః, अं० पुं० आचाराभावे ఆచరింపమి, शास्त्रविरुद्धकर्मकरणे చెడునడవడి, దురాచారము, శాస్త్రవిరుద్ధమగు కార్యము నాచరించుట. त्रिं० तद्वति అదిగలవాఁడు. –दरः –దరః, अं० पुं० अवमाने అవమానము, సరకు సేయకుండుట, ఉటట, లక్ష్యపెట్టకుండుట.

अनीश्वरः అనీశ్వరః, अं० त्रिं० निरीश्वरवादिनि నిరీశ్వరవాది, నాస్తికుఁడు, ईश्वररहिते ప్రభువులేనిది.

अनुकारः అనుకారః, अं० पुं० रूपाद्यनुकरणे పోలుట, వేషభాషాదుల ననుకరించుట; उपमायाम् పోలిక; अनुकूलकरणे అనుకూలకార్యము. –कारी –కారీ, नं० त्रिं० अनुकरणकर्तरि అనుకరణముగలవాఁడు. –गिरम् –గిరమ్, अव्यं० गिरेस्समीपे కొండయొద్ద –चरः –చరః, अं० त्रिं० सहाये కూడ వెళ్ళువాఁడు; भृत्ये సేవకుఁడు. –त्तरः –త్తరః, अं० त्रिं० दक्षिणे కుడిది, దక్షిణపు దిక్కుది, प्रतिवाक्यरहिते మాఱుమాట లేనివాఁడు; स्थिरे స్థిరమైనది, श्रेष्ठे గొప్పది, अधमे నీచము; अनतिशये తక్కువది. –दारः –దారః, अं० पुं० धर्मपत्नीयुते ధర్మపత్ని వెంటఁగలవాఁడు त्रिं० लोभिनि పిసినిగొట్టు, त्यागसम्पन्ने త్యాగసంపన్నుఁడు. –यात्रा –యాత్రా, आ० स्त्री० अनुगतौ వెంబడించిపోవుట. –शर –శరః, अं० पुं० राक्षसे రాక్షసుఁడు. –सारः –సారః, अं० पुं० अनुसरणे అనుసరించుట, क्षुद्रे తెల్లతుమ్మ †. –सारी –సారీ, नं० त्रिं० अनुसृत्य वर्तमाने అనుసరించియుండువాఁడు. –स्वारः –స్వారః, अं० पुं० बिन्दौ బిందువు. సున్న. –हारः –హారః, अं० पुं० रूपाद्यनुकरणे రూపాదుల ననుకరించుట.

अन्तःपुरम् అన్తఃపురమ్, अं० नं० शुद्धान्ते అంతిపురము, అంతిపురి, రాజపత్నులుండెడిచోటు.

अन्तर्द्वारम् అన్తర్ద్వారమ్, अं० नं० गृहाभ्यन्तरगूढद्वारे ఇంటిలోపలి రహస్యద్వారము, पक्षद्वारे ప్రక్కవాకిలి.

अन्धकारः అన్ధకారః, अं० पुं० ध्वान्ते ఇరులు, చీఁకువాలు, చీఁకటి; अज्ञाने అజ్ఞానము. –रिः –రిః, इं० पुं० अन्धकारिपौ శివుఁడు.

अन्यतरः అన్యతరః, अं० त्रिं० अन्यस्मिन् మఱొకఁడు; द्वयोरेकस्मिन् ఇరువురిలో నొకఁడు.

अपकारः అపకారః, अं० पुं० द्वेषे ద్వేషము, अनिष्टे చెఱుపు. –कारी –కారీ, नं० त्रिं० धूर्ते వంచకుఁడు; अपकारके చెఱుపు చేయువాఁడు. –चार. –చారః, अं० पुं० अहिता-

चरणे అప్రియముచేయుట; वर्णधर्मव्यतिकरे వర్ణధర్మముల సాంకర్యము; दोषे నేరము, अविनये నమ్రత లేకుండుట, అవినీతి —चारी —చారీ. न्ं त्रिं तद्वति అదిగలవాఁడు. —रत्र —రత్ర. अव्यं पश्चादर्थे విమ్మట, వెనుక. —सर —సరః, अं पुं अपसरणे 'అపసరణమ్' చూ —हार· —హారః, अं पुं पूर्वावस्थापेक्षया हीनत्वे వెనుకటికంటె హీనదశ, తగ్గుదల; चौर्ये దొంగతనము; सगोपने దాఁచిపెట్టుట; धनस्वाम्यनुपयोगिव्यये ధనస్వామికుపయోగపడని (దుర్) వ్యయము. —स्कर· —స్కరః, अंपुं चक्रभिन्न युगादिरथावयवे చక్రముతప్ప నొగ కాడి మున్నగు రథ సామగ్రి —स्मार. —స్మారః, अंपुं त्रय-स्त्रिंशद् व्यभिचारभावभेदे ముప్పదిమూఁడు వ్యభిచారభావములలో నొకటి, తెలివు మఱవు మాటలు; मूर्छारोगे మూర్ఛారోగము, भूतविक्रियायाम् భూత వికారము. —स्मारी స్మారీ. न्ं त्रिं तद्वति అదిగలవాఁడు. —स्वर. —స్వరః, अं पुं स्वरविपर्यये స్వరము తప్పుట.

अप्सुचर అప్సుచరః, अं पुं मत्स्ये చేఁప. त्रिं जलचरे జలచరము.

अब्दसार· అబ్దసారః, अं पुं कर्पूरविशेषे ఒక కర్పూరము.

अभिघार: అభిఘారః, अंपुं आज्ये నేయి; अभितस्सेचने అభిఘరించుట, అంతటను చల్లుట. —चर· —చరః, अं पुं दासे దాసుఁడు; सहाये తోడవచ్చినవాఁడు. —चार: —చారః, अंपुं हिंसाकर्मणि వేద విహితమైన హింసారూపమగు హోమాది కర్మము; मारणादिफलके तान्त्रिकप्रयोग विशेषे తాంత్రిక ప్రయోగవిశేషము. మారణము మోహనము స్తంభనము విద్వేషణము ఉచ్చాటనము వశీకరణము మొ —नेत्री నేత్రీ, ఈంసీం अभिनयकर्त्र्याम् నటి, అట కత్తె. అభినయించు స్త్రీ. —मर. —మరః, अं पुं वधे చంపుట; स्वबलसाधने తనకు బలమునుచేకూర్చుకొనుట, प्राणनिरपेक्षतया द्रव्यहेतोः गजादिभिर्युद्धंकुर्वति ద్రవ్యము నుద్దేశించి ప్రాణములను లక్ష్యపెట్టక ఏనుఁగు మున్నగువానితోఁ బోరు సలుపువాఁడు; युद्धे యుద్ధము, स्वबलसाध्वसे తనసైన్యమువలని భయము. —सर: —సరః, अंत्रिं अनुचरे అనుచరుఁడు; —सार: —సారః, अंपुं सहाये అనుచరుఁడు, बले సైన్యము; युद्धे యుద్ధము; साधने సాధనము; स्त्रीपुरुषयोः अन्यतरस्य अन्यतरार्थं संकेतस्थानगमने స్త్రీగాని పురుషుఁడుగాని యొకరికై యొకరు సంకేతస్థానమునుగూర్చి వెళ్ళుట. —हार: —హారః, अंपुं सन्नाहे యుద్ధమునకై సిద్ధపడుట, अभियोगे పగదెదిరించుట; मद्यपे కల్లుద్రాగువాఁడు; आभिमुख्येन ग्रहणे ఎదురుగాఁబోయి తీసికొనుట, चौर्ये దొంగతనము.

अभ्यन्तरम् అభ్యన్తరమ్, अं नं दिङ्मध्ये దిక్కుల మధ్యభాగము; मध्ये మధ్యప్రదేశము; क्रमभङ्गे అబందర, క్రమముచెడుట ? —मित्र: —మిత్రః, अं पुं अभ्यमित्र्ये 'అభ్యమిత్ర్యః' చూ

अभ्यागार· అభ్యాగారః, अं पुं आरम्भे ప్రారంభము. —हार: —హారః, अं पुं चौर्ये దొంగతనము, దోపుడు.

अभ्रसार: అభ్రసారః, अ ंपुं कर्पूरे కర్పూరము.

अमराद्रि· అమరాద్రిః, इं पुं सुमेरौ మేరు పర్వతము.

अमीधुर: అమీధురః, अंपुं मेषे పొట్టేలు.

अम्बुपत्रा అమ్బుపత్రా, आंसीं उच्चटायाम्

వట్రువముత్తై †.

अम्भस्सा (स्मा)रम् అమ్భస్సా(స్మా)రమ్, अं०न० मुक्तायाम् ముత్తెము. –श्चार. –శ్చారః, अ० पु० जलप्रवाहे అంపాచారము, జలప్రవాహము.

अम्भोधर. అమ్భోధరః, अ० पु० जलधरे మేఘము.

अम्लसार. అమ్లసారః, अ० पु० अम्लवेतसे పుల్లప్రబ్బలి †; हिन्ताले గిలకతాడి † न० काञ्जिके पुలికడుగు, కలి.

अयस्कार अయస్కారః, अ० पु० कर्मारे కమ్మరి.

? अरिभद्र. అరిభద్రః, अ० पु० गर्भशत्रौ ముఖ్య శత్రువు.

अरुष्कर. అరుష్కరః, अ० पु० भल्लातके జీడి †, त्रि० व्रणकृति పుండుచేయునది.

अर्थतूरः అర్థతూరః, अ० पु० युद्धादेवादनयोग्यवाद्यविशेषे రణభేరి.

अर्थशास्त्रम् అర్థశాస్త్రమ్, अ०न० चाणक्यादिप्रणीते नीतिशास्त्रे భూమిధనాదుల గూర్చి విశదపఱచునట్టి చాణక్యాదులచే విరచితమయిన నీతిశాస్త్రము.

अर्धकृच्छ्रम् అర్ధకృచ్ఛ్రమ్, अ०प्र० कृच्छ्रार्धे కృచ్ఛ్రములో సగము. –चन्द्र –చన్ద్రః, अ०पु० अर्धचन्द्राकारे स्त्रीणा ललाटाभरणविशेषे అర్ధచంద్రాకారమయిన స్త్రీల నొసటినగ, मयूरचन्द्रके నెమలిపురికన్ను; अष्टमीचन्द्रे అష్టమిచంద్రుఁడు. अर्धेन्दु 'అర్ధేన్దుః' చూ –चन्द्रा –చన్ద్రా. आ०सी० सुषेणिकायाम् నల్లతెగడ †. –मात्रा మాత్రా. आ०सी० ब्रह्मरूपिण्याम् देव्याम् బ్రహ్మస్వరూపిణియయిన దేవి. प्रणवचतुर्थपादे ఓంకారములోని నాల్గవ పాదము; परमपदे పరమపదము, కైవల్యము. –रात्र –రాత్రః, अ० पु० निशीथे అర్ధమరేయి, నడిరేయి. –हारः –హారః, अ० पु० चतुःपञ्चाशद्यष्टिके हारे ఏఁబదినాలుగుపేటల ముత్యాలహారము.

अलंकारः అలంకారః, अ०पु०आभरणे ఆభరణము, సొమ్ము, నగ, सरिगमादिवर्णसन्दर्भे సరిగమాది వర్ణముల కూర్పు उपमाद्यलङ्कारेषु ఉపమ మొదలగు నలంకారములు; अलङ्करणे అలకరించుట, కైసేఁత, సింగారించుట.

? अलसान्द्रः అలసాన్ద్రః, अ० पु० राजमाषे అలచంద, అలసంద, అలసంది, అలసందె†

अलिञ्जरः అలిఞ్జరః, अ०पु०मणिके పెద్దబాన, కాఁగు.

अल्पसरः అల్పసరః, स०न० पल्वले పచ్చిక పడియ, చిన్నమడుగు.

अवकरः అవకరః, अ०पु०सम्मार्जन्यादिक्षिप्ते धूल्यादौ చీపురుతోఁ దుడిచిన కసవు మొ –चक्र చక్రః, अपु० पक्षिविशेषे ఒక పక్షి. –तारः –తారః, अ० पु० भगवतो मत्स्यकूर्माद्यवतारे మత్స్య కూర్మాద్యవతారము; पुष्करिण्यादौ కొనేఱు మొదలయినది, तीर्थे తీర్థము; नद्यादीनां स्नानयोग्यप्रदेशे నీళ్ళరేవు. अवरोहे దిగుట; दशसञ्ज्ञायाम् పదియను సంజ్ఞ, जन्मनि పుట్టుక; भूमिकायाम् భూమిక, పీఠిక, अनुवादे అనువాదము, तरणे దాఁటుట; सोपाने మెట్టు. –धर –ధర, धा० श्रुण्विल्यर्थे అవధారు, వినుమనుట. –सर –సరః, अ० पु० सगतिविशेषे అవసరసంగతి; वत्सरे సంవత్సరము; तत्तत्कार्योचितसमये అవసరము, ఆయాకార్యము నాచరించుటకుఁదగిన సమయము; मन्त्रभेदे మంత్రవిశేషము, वृष्टौ వర్షము; प्रस्तावे ప్రస్తావము; आवश्यकतायाम् అవశ్యకత.? –स्कर. –స్కరః, अ०पु०पुरीषे మలము, गुह्ये గోప్యస్థానము, युगादिरथावयवे కాడి మొదలగు రథ సామగ్రి; पादुकायाम् పావుకోళ్ళు; गूढे రహస్య

మైనది. —स्तार: —స్తారః. అం పుం यवनिकायाम् తెర; आस्तरणे చాప పఱపు మొ

. —हार: —హారః, అంపుం ग्राहे తంతునాగము. లతాకారముగాఁ జుట్టుకొని ప్రాణిహింస జేయునట్టి ఒక మత్స్యము; चोरे దొంగ. द्यूतयुद्धादिविश्रामे జూదము యుద్ధము మున్నగువానియందలి విశ్రాంతి; नक्रे మొసలి. निमन्त्रणोपनेतव्यद्रव्ये నిమంత్రించుటకుఁ దీసికొని పోఁదగిన గంధపుష్పాది పదార్థము, धर्मान्तरे ధర్మ విశేషము.

अवाक्शिराः అవాక్శిరాః, సుంత్రిం अधोमुखे క్రిందు మొగముగలవాఁడు.

अवान्तर. అవాన్తరః, అం త్రిం प्रधानान्तपातिनि ప్రధానమైనదానియందిమిడియుండునది.

अविकारी అవికారీ, నంత్రిం कूटस्थे परमात्मनि నిర్వికారముగానుండునది, పరమాత్మ, ఆత్మ. —चार: —చారః, అం పుం अन्याये అన్యాయము; विवेकाभावे వివేచన చేయకుండుట. త్రిం तद्वति విచారములేనివాఁడు

—दूरम् —దూరమ్. అం నం अव्यं सामीप्ये దగ్గఱ త్రిం समीपे సమీపమైనది

अशरीर. అశరీరః, అంపుం भिन्न रूपेणाकाशकल्पे परमात्मनि స్వరూపములేనట్టి ఆకాశమువలెనే యుండునట్టి పరమాత్మ, త్రిం शरीररहिते శరీరములేనిది, జ్ఞాని.

अश्मसार: అశ్మసారః, అపుం लोहे ఇనుము,

अश्वखुरा అశ్వఖురా. ఆం స్త్రీం अपराजितायाम् విష్ణుక్రాంత †. —खुरी —ఖురీ, ఈం స్త్రీం आस्फोटायाम् తెల్లదింటెన †. —तर —తరః, అం పుం गन्धर्वविशेषे ఒక గంధర్వుఁడు; देवयोनिसर्पविशेषे దేవజాతిసర్పవిశేషము, वेगसरे కంచరగాడిద —तरी —తరీ, ఈం స్త్రీం वेसरस्त्रियाम् ఆఁడు కంచరగాడిద

—मार: —మారః, అంపుం करवीरे గన్నేరు†

—वार: —వారః, అం పుం अश्वारोहे గుఱ్ఱపు రౌతు.

असमग्र: అసమగ్రః, అం త్రిం अपूर्णे పూర్ణము గానిది.

असिपत्र. అసిపత్రః, అం పుం नरकभेदे ఒక నరకము, इक्षौ చెఱకు †, खड्गकोशे కత్తియొఱ, गुण्डनामकतृणे ఒక తుంగగడ్డి †; आत्मघातुके చంపవచ్చినవాఁడు, ఆతతాయి.

—पत्री —పత్రీ, ఈం స్త్రీం सिंहुण्डे ఆకుజెముడు †. —पुत्री —పుత్రీ, ఈం స్త్రీం छुरिकायाम् చూరకత్తి.

असृक्कर అసృక్కరః, అం పుం शरीरस्थरसधातौ శరీరమందలి రసమనెడి యొక ధాతువు.

असृग्दर అసృగ్దరః, అం పుం प्रदरे ప్రదరము, రక్తప్రదరరోగము —ग्ध(ग्व)रा —గ్ధ(గ్వ)రా, ఆం స్త్రీం त्वचि చర్మము

अस्तिक्षीरा అస్తిక్షీరా, ఆం స్త్రీం क्षीरवत्याम् పాలుగలది

अस्तुकार అస్తుంకారః అం పుం अङ्गीकारे అంగీకరించుట

अस्थिहार అస్థిహారః, అం పుం शिवे శివుఁడు

अस्नाविरम् అస్నావిరమ్, అం త్రిం शिरारहिते నాడులు (స్నాయు శరీరము) లేనిది, ఆత్మ.

अहङ्कार: అహఙ్కారః, అం పుం गर्वे గర్వము, దర్పము, अहंबुद्धौ అహంబుద్ధి. अहङ्काराख्ये तत्त्वविशेषे అవ్యక్తాది తత్త్వత్రయములో నొకటి, అహంకారము. जीवे జీవుఁడు, చిదాభాసము. —कारी —కారీ, నం త్రిం अहङ्कारयुते అహంకారముతోఁ గూడినది, देहाभिमानिनि దేహాభిమాని.

—र्जर —ర్జరః, అం పుం संवत्सरे సంవత్సరము —कर —కరః, అం పుం दिनकरे సూర్యుఁడు

अहिच्छत्रम् అహిచ్ఛత్రమ్, అం నం छत्राके

अमृतसोदर అమృతసోదరః, అం పుం इन्द्राश्वे ఇంద్రుని గుఱ్ఱము, అశ్వే గుఱ్ఱము

अर्धनारीश्वरः అర్ధనారీశ్వరః, అం పుం उमामहेश्वरे సాంబశివుఁడు.

अर्धलक्ष्मीहरि అర్ధలక్ష్మీహరిః, ఇం పుం लक्ष्मीनारायणे లక్ష్మీనారాయణుఁడు.

अवाङ्म(मा)नसगोचरम् అవాఙ్మ(ఙ్మా)నసగోచరమ్, అం త్రిం वाङ्मनसयोरविषये మనస్సునకు వాక్కునకు అందనిది, బ్రహ్మము, ఆత్మ.

असमीक्ष्यकारी అ స మీ క్ష్య కా రీ, నం త్రిం अविचार्य कर्तरि చక్కఁగా ఆలోచింపక పనులఁజేయువాఁడు.

असिताभ्रशेखर అసితాభ్రశేఖరః, అం పుం बुद्धभेदे ఒక బుద్ధుఁడు.

ल २ ల 2

अम्ल· అమ్లః, అంపుం अम्लरसे పులుసు. त्रिं तद्वति పుల్లనిది.

अम्लः అమ్లః, అం పుం रसविशेषे పులుసు; अम्लवेतसे పుల్లప్రబ్బలి †. నం तक्रे మజ్జిగ త్రిం अम्लरसवति పుల్లనిది.

अम्ला అమ్లా, ఆంసీం चिञ्चायाम् చింత †

अम्ली అమ్లీ, ఈంసీం चाङ्गेर्याम् పులిచింత†

अल అల, ధాం (अलति-ते) भूषणपर्याप्तिवारणेषु భూషణము పర్యాప్తి వారణము ('అలమ్' చూ)

अलम् అలమ్, అం నం वृश्चिकपुच्छाग्रशूके తేలుకొండి; हरिताले హరిదళము. अव्यं भूषणे అలంకారము, पर्याप्तौ చాలుననుట, शक्तौ సమర్థత; अत्यर्थे ఆధిక్యము, वारणे అడ్డగించుట; पूर्णत्वे పరిపూర్ణత; अवधारणे నిర్ధారణ, निरर्थके నిరర్థకము, వ్యర్థము, निषेधे నిషేధించుట.

अलि అలిః, ఇంపుం कोकिले కోయిల, काके కాకి, अलिनि 'అలి' చూ शब्दे కిణత.? సీం सुरायाम् కల్లు.

अलिल् అలిల్, లం పుం सतत गगनचारिणि पक्षिविशेषे క్రిందికి దిగక సదా ఆకాశము నందే సంచరించునట్టి ఒక పక్షి.

अलि అలీ, నంపుం वृश्चिके తేలు, भृङ्गे తుమ్మెద.

अले అలే, అవ్యం सम्बोधने సంబోధించుట.

अल्ला అల్లా, ఆంసీం परदेवतायाम् పరదేవత; मातरि తల్లి.

ल ३ ల 3

अशुल అంశులః, అం పుం चाणक्यमुनौ చాణక్యముని, मुनौ ముని.

असल అంసలః, అం త్రిం मासले బలిసినవాఁడు.

अकाल. అకాలః, అం పుం कालाशुद्धौ అకాలము, కాలశుద్ధిలేమి. త్రిం तत्रजाते అకాలమునఁగలిగినది; शुभ्रे శుభ్రమైనది.

अखिलम् అ ఖి ల మ్, అం త్రిం सर्वस्मिन् సమస్తము.

अङ्कोल అఙ్కోలః, అం పుం निकोचके ఊఁడుగు †.

[1] अङ्कोला అఙ్కోలా, ఆంసీం तक्कोलायाम् తక్కోలము †.

अङ्गुल అఙ్గులః, అం పుం वात्स्यायनमुनौ వాత్స్యాయనముని. నం अङ्गुष्ठे బొటనవ్రేలు; अष्टयवोदरप्रमाणे అంగుళము, ఎనిమిది యవోదరముల ప్రమాణము.

अङ्गुलि-ली అఙ్గులిః-లీ, ఇం ఈం సీం करशाखासु వేలు, వ్రేలు, చేతివ్రేళ్లు, पादशाखासु కాలివ్రేళ్ళు, हस्तिगुण्डाग्रे ఏనుఁగు తొండపు కొన.

अचल. అచలః, అం పుం पर्वते కొండ, शङ्कौ గుంజ, మేకు, शिवे శివుఁడు; आत्मनि ఆత్మ; सप्तसु ఏడు; चिदाकाशे బ్రహ్మము, చిదాకా

ళము. त्रिं निश्चले కదలికలేనిది.

अचला అచలా, आं सीं भूम्याम् భూమి.

अज्झलम् అజ్ఝలమ్, अं नं फलके డాలు. पुं अङ्गारे నిప్పు. ?

अञ्चलम् అఞ్చలమ్, अं पुं वस्त्रान्ते కొంగు, కొంగు, చుంగు, పైట, పయ్యెట, పయంట, పయ్యెద పయ్యెద, చెఱుగు, చీర కొంగు, పంచెయంచు.

अञ्जलि అఞ్జలిః, इं पुं सगतप्रसृतिद्वये దోయిలి, దోసిలి, చేమోడుపు, కై మోడ్పు; प्रसृतिद्वयपरिमाणे దోసెడు, कुडवे మానిక, कुडवपरिमाणे मానెడు.

अण्डालु అణ్డాలుః, उं पुं मत्स्ये చేప.

अतलम् అతలమ్, अं नं भूलोकादधोलोके భూలోకమునకుక్రింది లోకము. त्रिं उपरितने పైది, మీఁదిది; अप्रतिष्ठिते ప్రతిష్ఠితముగానిది.

अतुल అతులః, अं पुं तिलके బొట్టుగు†. त्रिं निरुपमे సాటిలేనిది

अत्यम्ला అత్యమ్లా, आं सीं वनबीजपूरे అడవిమాదీఫలము†.

अत्याल అత్యాలః, अं पुं रक्तचित्रके ఎఱ్ఱ చిత్రమూలము†

अनल అనలః, अं पुं अग्नौ అగ్ని; वसुविशेषे అష్టవసువులలో నొకఁడు; कृत्तिकायाम् కృత్తికలు, चित्रके చిత్రమూలము†; भल्लातके జీడి†; पित्ते పిత్తము; (अ) नल नामसंवत्सरे (అ) నలనామసంవత్సరము, वासुदेवे విష్ణువు; जीवे జీవుఁడు. त्रिं अपरिमिते చాలునులనుట (పరిమితి) లేనిది.

अनलि. అనలిః, इंपुंबके బకపుష్పము†. अतस्याम् అగిసె †.

अनिलः అనిలః, अं पुं वायौ వాయువు, स्वातिनक्षत्रे స్వాతి :.

अन्दोल అన్దోలః, अंपुं आन्दोलिकायाम् పల్లకి.

अन्धुल, అన్ధులః, अंपुंशिरीषे దిరిసెన†.

अपलम् అపలమ్, अंनं पशुबन्धनकाष्ठे పసులఁగట్టెడి గుంజ. त्रिंमासरहिते మాంసములేనిది, దుర్బలము.

अफल అఫలః,अंत्रिंवन्ध्यवृक्षे గొడ్డుమ్రాను, ఫలింపని వృక్షము; निष्फले ఫలములేనిది; सुखादिशून्ये సుఖాదులులేనిది. पुं झाबुके పక్కి †, इन्द्रे ఇంద్రుఁడు; मेषे పొట్టేలు. –ला –లా, अंसींपानीयवल्याम् ఆరె †; भूम्यामलक्याम् నేలయుసిరిక †; घृतकुमार्याम् పిన్నగోరింట †.

अबल. అబలః, अंत्रिंदुर्बले బలములేనిది. पुंवरुणे ఉలిమిరి †. नंबलाभावे బలములేమి. –ला –లా, आं सीं स्त्रियाम् స్త్రీ.

अमलम् అమలమ్,अंत्रिंनिर्मले నిర్మలము, దోషరహితము. नं अभ्रके అభ్రకము; सातलायाम् సంబరేను †.

अमूलम् అమూలమ్, अंत्रिंमूलहीने మూలము(మొదలు)లేనిది, प्रमाणशून्ये ప్రమాణము లేనట్టిది. –ला –లా, आं सीं अग्निशिखायाम् 'అగ్నిశిఖా' చూ

अरलु అరలుః, उंपुंशोणके దుండిగము†

अराल. అరాలః, अंपुंसर्जरसे సర్జరసము; मत्तगजे మదపుటేనుఁగు. त्रिं वक्रे వంకరయైనది. –ला –లా, आं सीं वेश्यायाम् వేశ్య.

अरिला అరిలా, आं सीं मात्रावृत्तभेदे ఒక వృత్తము.

अर्गलम् –ला అర్గలమ్ –లా, अं आं त्रिं कवाटमध्यस्थ दण्डविशेषे తలుపునకువేసెడు అడ్డకొయ్య, గడియ, గడె, గడెమ్రాను; कल्लोले గొప్పయల; रोधके అడ్డు అడ్డగించునది; देवीस्तोत्रविशेषे దేవీస్తోత్ర విశేషము. नं कवाटे తలుపు. –ली –ళీ, ईं सीं

कवाटविष्कम्मे గడియమాౖను.

अलले అ ల లే, अव्य० सम्बोधने సంబో ధించుట.

अविला అవిలా, आ०सी०मेष्याम् గొఱ్ఱె.

अवेल. అవేలః, अ०त्रि० अपलापे మఱుఁగు మాట; सीमारहिते హద్దులేనిది, वेलाशून्ये సమయములేనిది. –ला –లా, आसी०अनुचितकाले తగనికాలము; चूर्णगुवाके పోఁక పొడి.

अश्लीलम् అశ్లీలమ్,अ०त्रि०पामरोक्तौ పామర వాక్యము; लज्जादिजनके वाक्ये సిగ్గుమున్నగునవి కలిగించుమాట; काव्यदोषविशेषे ఒక కావ్య దోషము; निन्दारूपाया वाचि నిందారూపమైన వాక్కు. त्रि० अश्रीकरे శ్రీకరముగానిది.

अश्वलः అశ్వలః, अ०पु०ऋषिभेदे ఒకఋషి.

अष्ठीला అష్ఠీలా, आ० सी० वातव्याधिविशेषे బొడ్డుక్రింద బాతిముద్దవలె నుండు నొక వాతవ్యాధి, वर्तुले पाषाणखण्डे గుండ్రముగానుండు బాతిముక్కు: मूत्राघातरोगभेदे మూత్రము నడ్డగించు నొక వ్యాధి.

असलम् అసలమ్, अ० न० लोहे ఇనుము, अस्त्रमन्त्रविशेषे ఒక అస్త్రమంత్రము.

अह्वल అహ్వలః, अ० त्रि०भल्लातके జీడి†, अविह्वले విహ్వల (చూ) ము గానిది.

ल ४ ల 4

अंशुमाली అంశుమాలీ,न्०पु०सूर्ये సూర్యుఁడు.

अग्निजाल అగ్నిజాలః, अ० पु० रक्तचित्रके ఎఱ్ఱ చిత్రమూలము †. –ज्वालः –జ్వాలః, अ० पु० अग्निशिखायाम् నిప్పులమంట. –ज्वाला –జ్వాలా, आ० सी० धातक्याम् ఆరె †; वह्निशिखायाम् నిప్పులమంట, लाङ्गलिक्याम् నాఁగేటి చాలుకూర †, गजपिप्पल्याम् గజపిప్పలి †.

अङ्कपालिः అఙ్కపాలిః, इ० सी० क्रोडप्रान्ते ఒరో (తొమ్ము) భాగము; उपमातरि దాది, आलिङ्गने కౌఁగిలి. –पाली –పాలీ, ई०सी० वेदिकायाम् వేదిక, ఒక గంధ ద్రవ్యము, अङ्कपाल्याम् 'అఙ్కపాలిః' చూ

अचापलम् అచాపలమ్, अ० न० चापलाभावे నిశ్చలత, చాపల్యములేమి.

अच्छभल्ल. అచ్ఛభల్లః, अ० पु० भल्लूके ఎలుఁగుగొడ్డు.

अजापाल· అజాపాలః, अ० पु० अजाजीवे మేఁకలకాపరి.

अजामिल అజామిలః, अ० पु० अजामीले అజామిళుఁడు.

१ अट्टशाला అట్టశాలా, आ०सी०पाकगृहे అడసాల, వంటయిల్లు.

अतिबल అతిబలః, अ० त्रि० महाबलवति గొప్ప బలముగలవాఁడు. –बला –బలా, आ०सी० बलायाम् చిట్టాముదము †, अस्त्रविद्याविशेषे అతిబల యను అస్త్రవిద్య. –वेलम् –వేలమ్, अ०न०अतिशये అధిక్యము. त्रि०तद्वति అధిక్యముగలది; वेलामतिक्रान्ते వేళమించినది. अव्य० वेलाऽतिक्रमे వేళమించుట.

अद्रिकीला అద్రికీలా, आ० सी० भूम्याम् భూమి.

अनर्गलम् అనర్గలమ్. अ०त्रि०निरर्गले అడ్డులేనిది.

अनाकालः అనాకాలః, अ० पु० दुर्भिक्षे काले కఱవుకాలము. –कुलम् –కులమ్, अ०त्रि० एकाग्रे నిశ్చలము, असङ्कीर्णवचने సంకీర్ణము గానిమాట. –विलम् –విలమ్,अ०न०निर्मले స్వచ్ఛము.

अनुकूलः అనుకూలః, अ० पु० नायकभेदे ఒక్క నాయికయందే అనురాగముగలనాయకుఁడు, विष्णौ విష్ణువు. त्रि० तत्तदिच्छानु-

चरणशीले అనుగలము అనుకూలుఁడు, ఆ యావాని యిచ్ఛననుసరించి పోవువాఁడు, अनुरक्ते అనురాగముగలవాఁడు: सहाये తోడ్పడువాఁడు न० अलंकारभेदे ఒక యలంకారము. –ला –లా, आ० सी० दन्त्याम् దంతి †.

अन्तकाल· అన్తకాలః, अ० पु० मरणसमये మరణసమయము. –पाल. –పాలః,अ०पु० द्वारपालेద్వారపాలకుఁడు. –रालम्–రాలమ్. अ० न० अभ्यन्तरे 'అభ్యన్తరమ్' చూ संकीर्णवर्णे సంకీర్ణమైన అక్షరము.

अपष्ठुलम् అపష్ఠులమ్; अ० त्रि० प्रतिकूले ప్రతికూలము; भिन्ने వేఱైనది.

अमङ्गल అమఙ్గలః, अ०पु० एरण्डे ఆముదము †. त्रि०मङ्गलहीने అశుభము: अशुभ सूचके అశుభమును సూచించునట్టిది

अमृणालम् అమృణాలమ్, अ० न० वीरणमूले అవురువేరు †.

अम्बुताल అమ్బుతాలః,अ०पु०शैवालेనాఁచు.

अम्लफल అమ్లఫలః,अ०पु०चिञ्चायाम्చింత†

? अर्कवल्ली అర్కవల్లీ. ई० सी० मञ्जिष्ठायाम् మంజిష్ఠ†.

अर्कोपल అర్కోపలః, अ०पु०सूर्यकान्तमणौ సూర్యకాంతమణి †.

अर्तगलः అర్తగలః, अ० पु० नीलझिण्ट्याम् నల్లపూవుల గోరింట †.

अलवालम् అలవాలమ్, अ०न० आलवाले చెట్లపాదు.

अवचूलः అవచూలః, अ० पु० अवचूडे 'అవచూడః' చూ –लीला –లీలా, आ० सी० अवज्ञायाम् అలక్ష్యము, अनायासे అనాయాసము, తేలిక. –हेलम् –హేలమ్, अ०त्रि० तिरस्कारे అవమానము.

अविकलम् అవికలమ్, अ० त्रि० अव्याकुले వ్యాకులముగానిది; अविसंवादिनि ప్రమాణము ననుసరించునది. –रल –రలః, अ० त्रि० सान्द्रे దట్టమయినది.

अश्वलाला అశ్వలాలా, आ० सी० ब्रह्मसर्पे హాలాహలసర్పము. –वाल: –వాలః, अ० पु० काशे రెల్లు †.

असङ्कुलः అసఙ్కులః, अ० पु० विस्तृते मार्गे విశాలమార్గము. त्रि०परस्पराविरुद्धेపరస్పర విరుద్ధముగానిది.

अस्थिमाली అస్థిమాలీ, न्० पु० रुद्रे శివుఁడు.

अक्षमाला అక్షమాలా, आ० सी० जपमालायाम् జపమాల, अरुन्धत्याम् అరుంధతి; वर्णमालायाम् అక్షరమాల; उपनिषद्भेदे ఒక ఉపనిషత్తు.

ल ५ ల 5

अशुमत्फला అంశుమత్ఫలా, आ० सी० कदल्याम् అరఁటి †.

अङ्गारवल्ली అఙ్గారవల్లీ.ई०सी०करञ्जभेदे నిప్పువన్నె కానుగు †; गुञ्जायाम् గురివెంద †.

अचलकीला అచలకీలా, आ० सी० भूमौ భూమి.

अञ्जनाचलः అఞ్జనాచలః, अ० पु० अञ्जनाद्रौ కాటుకకొండ.

अदनशील· అదనశీలః, अ० त्रि० बह्वाशिनि తిండిపోతు.

अनर्थमूलम् అనర్థమూలమ్, अ० न० अज्ञाने అజ్ఞానము.

अपुष्पफलः అపుష్పఫలః, अ०पु०पनसोदुम्बरादिवनसतौ పూవకయే కాయునట్టి పనస మేడి మొదలైనవి, వనస్పతులు †.

अप्राप्तकालम् అప్రాప్తకాలమ్.अ०न०अवयवविपर्यासवचने అవయవ విపర్యాసముగల వాక్యము, वादिदोषभेदे ఒక వాదిదోషము. त्रि० अप्राप्तसमये సమయమురానిది.

अब्धिमेखला అబ్ధిమేఖలా, आ०सी० भूम्याम्

భూమి.

अभुक्तमूल అభుక్తమూలః, అ० ప్రం ज्येष्ठान्त्यघटीचतुष्टयविशिष्टमूलानक्षत्रस्याद्यघटिकाचतुष्टये జ్యేష్ఠానక్షత్రముయొక్క చివరి నాలుగు గడియలతోఁగూడిన మూలానక్షత్రముయొక్క మొదటి నాలుగు గడియలు; ज्येष्ठान्त्यैकघटीसहितमूलाद्यघटिकाद्वये జ్యేష్ఠ చివరి గడియతోఁగూడిన మూలమొదటి రెండు గడియలు, ज्येष्ठान्त्यघटिकार्धसहितमूलाद्यघटिकार्धे జ్యేష్ఠ చివరి అరగడియతోఁగూడిన మూల మొదటి యరగడయ; ज्येष्ठान्त्यपञ्चघटिकासहित-मूलाद्यष्टघटिकाखिति च मतभेदः జ్యేష్ఠ చివరి అయిదు గడియలతోఁగూడిన మూల మొదటి యెనిమిది గడియలనియు మతభేదము గలదు.

अमृतफलम् అమృతఫలమ్, అ० न० भक्ष्यविशेषे పాలు పిండి కలిపి చేసినపిండివంట. पु० पटोले చేఁతిపొట్ల†: पारेवते ఈఁద†. –फला –ఫలా, आ० सी० द्राक्षायाम् ద్రాక్ష†: आमलक्याम् ఉసిరిక†. –वल्ली –వల్లీ, इ० सी० गुडूच्याम् తిప్పతీఁగ †.

अमृताफलम् అమృతాఫలమ్, అ० न० पटोले చేఁతిపొట్లకాయ.

? अम्बुदफली అమ్బుదఫలీ, ई० सी० प्रसादन्याम् మూలుగు †.

अरालवालः అరాలవాలః, అ० पु० अलकेषु ముంగురులు.

अर्धपिप्पली అర్ధపిప్పలీ, ई० सी० पिप्पल्यर्धे పిప్పలిలో సగము.

? अर्बुदफल. అర్బుదఫలః, అ० पु० चूतभेदे ఒకానొక మామిడి †.

अवकोकिलः అవకోకిలః, అ० त्रि० कोकिलावकृष्टे पुष्पस्तबकादौ కోయిలచే లాగఁబడిన పూలగుత్తి మొ॥.

अष्टमङ्गल. అష్టమఙ్గలః, అ० पु० श्वेतोरः खुरपुच्छमुखपृष्ठकेशवति तुरङ्गे తెల్లని గిట్టలు రొమ్ము ముఖము తోఁక జూలుగల గుఱ్ఱము. न० ब्राह्मणगोवह्निसुवर्णघृतसूर्यजलनृपेषु బ్రాహ్మణుఁడు గోవు అగ్ని బంగారము నేయి సూర్యుఁడు జలము రాజు.

अष्टाकपाल. అష్టాకపాలః, అ० पु० अष्टसु कपालेषु संस्कृते पुरोडाशे ఎనిమిది యజ్ఞపాత్రలయందు సంస్కరింపఁబడిన పురోడాశము, यत्र पुरोडाश. पक्त्वा हूयते तस्मिन् यज्ञे పురోడాశమును పక్వముచేసి హోమముచేయుటగల యజ్ఞ విశేషము.

अक्षधूर्तिल. అక్షధూర్తిలః, అ० पु० वृषभे ఎద్దు.

ल - सं० प्र० ల - సం। ప్ర

अधिकरणविचालः అధికరణవిచాలః, అ० पु० द्रव्यस्य सङ्ख्यान्तरापादने ఒకరాశిని అనేకముగాఁ జేయుట అనేకముగా నున్నవానిని ఏకముగాఁ జేయుట.

अनंशुमत्फला అనంశుమత్ఫలా, आ० सी० कदल्याम् అరఁటి †.

अनादिजटिलः అనాదిజటిలః, అ० पु० शिवे శివుఁడు.

अलिकुलसंकुलः అలికులసంకులః, అ० पु० कुब्जे † 'కుబ్జః' చూ। –ला –లా, आ० सी० कुब्जिकायाम् గొజ్జఁగ†: सप्तलायाम् విరజాజి †.

व २ వ 2

अध्वा అధ్వా, न् ० पु० मार्गे త్రోవ; काले కాలము; आकाशे ఆకాశము, अवयवे అవయవము, అంశము; हिंसके హింసించువాఁడు, संस्थाने సంనివేశము, अवस्कन्दे శిబిరము.

अन्वक् అన్వక్, च् ० त्रि० अनुगामिनि కూడ

వెళ్లువాఁడు న० अनुपदे వెంట

अन्वा అన్వా, న్౦త్రి౦अनुगामिनि కూడవెళ్ళు వాఁడు.

अर्व అర్వ, ధా० (अर्वति) हिंसायाम् హింసించుట.

अर्वा అర్వా, న్० पु० महेन्द्रे దేవేంద్రుఁడు; अश्वे గుఱ్ఱము परिमाणभेदे గోకర్ణ (అవుచెవి) పరిమాణము. త్రి० त्रि० नीचे అలవ, నీచుఁడు.

अर्वाक् అర్వాక్, अव्य० अवरकाले ఇటీవల, ఇవతలికాలము, अवरदेशे ఇవతలి దేశము; पश्चात्काले తరువాత; मध्यकाले మధ్యకాలము. చ్० त्रि० तत्रभवे వీనియందుండునది, विपर्यस्ते విరుద్ధము.

अव అవ, अव्य० ज्ञाने జ్ఞానము; नियोगे నియోగించుట, व्याप्तौ వ్యాపించుట, पराभवे పరాభవించుట; आलम्बने ఆధారము, పట్టు ईषदर्थे కొంచెము; शुद्धयाम् శుద్ధి. निश्चये నిశ్చయించుట; अवज्ञायाम् అవమానము, अधोऽर्थे క్రింద. ధా० (अवति) रक्षण-गतिकान्तिप्रीतितृप्त्यवगमप्रवेशश्रवणसामर्थ्य याचनक्रियेच्छादीप्त्यालिङ्गनहिंसाऽऽदान-भागवृद्धिषु రక్షించుట గతి శోభ ప్రీతి తృప్తి జ్ఞానము ప్రవేశము వినుట సమర్థత యాచన చేయుట ఇచ్ఛ తేజస్సు ప్రాప్తి ఆలింగనము హింస గ్రహించుట భాగించుట వృద్ధి.

अवः అవః, अव्य०अवरार्थे ఇవతల, पश्चादर्थे పిమ్మట. (प्रथमापञ्चमीसप्तम्यर्थेषु ఇది ప్రథమా పంచమీ సప్తమీవిభక్త్యర్థములయందు వర్తించును.) స్० न० रक्षणे కాపాడుట; यशसि కీర్తి; अन्ने అన్నము; धने ధనము.

अवाक् అవాక్, చ్० त्रि० मूके మూఁగ. न० ब्रह्मणि బ్రహ్మము. अव्य० दक्षिणकाले దక్షిణ(వెనుకటి, పిమ్మటి)కాలము; दक्षिण-दिशि దక్షిణదిక్కు; दक्षिणदेशे దక్షిణ దేశము, तद्भवे వీనియందుఁబుట్టినది, अधोदेशे క్రింది ప్రదేశము. (प्रथमापञ्चमीसप्तम्यर्थेषु ఇది ప్రథమా పంచమీ సప్తమ్యర్థములలో వర్తించును.)

अवाङ् అవాఙ్, చ్०त्रि० अधोमुखे తలవంచుకొనినవాఁడు. नम्रे నమ్రతగలవాఁడు వంగినది; दक्षिणदेशभवे దక్షిణదేశమునఁ బుట్టినది; दक्षिणकालभवे దక్షిణ (పిమ్మటి) కాలమునఁబుట్టినది. दक्षिणदिग्भवे దక్షిణదిక్కునఁబుట్టినది. पु० दक्षिणदिशि దక్షిణదిక్కు; दक्षिणदेशे దక్షిణ దేశము, दक्षिणकाले దక్షిణ (పిమ్మటి) కాలము.

अवि. అవిః, इ० पु० पर्वते పర్వతము; सूर्ये సూర్యుఁడు; अर्कपर्णे జిల్లేడు †; नाथे నాథుఁడు, मेषे పొట్టేలు; छागे మేఁక.कम्बले కంబళి; मूषके ఎలుక; ? प्राकारे ప్రాకారము; पवने వాయువు. स० मेष्याम् గొఱ్ఱె.लज्जायाम् సిగ్గు. ? भुवि కపుబొమ్మ ; रजस्वलायाम् రజస్వల స్० न० रक्षणे కాపాడుట; गतौ గతి.

अवी అవీః, ई०स० रजस्वलायाम् ముట్టుది: लज्जायाम् సిగ్గు.

अश्व అశ్వః, अ०पु० तुरङ्गे ఎక్కి(క్కు) రింత, కత్తలాని,కత్తళఁడు, జక్కు,తట్టువ, తత్తడి, తురికి, తేజి, తేజీ, నదగఁడు, పటాణి, బాబా, మావు, రవాలు, వారువము, వార్వము, వావురము, గుఱ్ఱము; पुरुषजातिभेदे ఒక పురుషజాతి; अग्निभेदे ఒక అగ్ని; सप्ताङ्क ఏడు. त्रि०व्यापके వ్యాపించునది ? न० अन्ने అన్నము.

? अश्वा అశ్వా, आ० स्री० बडबायाम् ఆఁడుగుఱ్ఱము, గోడిగ; वल्यायाम् పెన్నేరు †.

अश्वी అశ్వీ, ई० स्री० नृपजातिपुरुषप्रियस्त्री-

-जातिभेदे వృషభయోని (జాతి) పురుషునకు ప్రియమైన అశ్వయోని (జాతి) స్త్రీ: अश्वत्रियाम् ఆఁడు గుఱ్ఱము. न्ं पुं अश्वारोहे గుఱ్ఱపురౌతు, अश्वयुक्ते గుఱ్ఱము గలవాఁడు.

व ३ వ 3

अज्ञवम् అజ్ఞవమ్, अं नं शुष्कफले ఎండబెట్టిన పండు, వరుగు.

आजिह्व. అజిహ్వః,अंपुंमेके కప్ప; भिक्षौ జిహ్వేంద్రియ నిగ్రహముగల యతి. त्रिं जिह्वाशून्ये నాలుకలేనిది మూఁగ.

अजीव అజీవః,अंत्रिंमृते మృతుఁడు,जीवरहिते జీవుఁడులేనిది, विषण्णे దుఃఖితుఁడు.?

अटवि –वी అటవిః–వీ, इंईं स्रीं अरण्ये కాన. కారు. అడవి.

अतीव. అతీవ. अव्यं अतिशये మిక్కిలి.

अथर्वा అథర్వా. न्ं पुं ऋषिविशेषे అథర్వఋషి; अथर्ववेदे అథర్వవేదము.

अथवा అ థ వా, अव्यं तथा नोचेदित्यर्थे అట్లుకా(లే)నిచో; पक्षान्तरे इत्यर्थे మఱియొకపక్షమున

अद्यत्वम् అద్యత్వమ్. अं नं एतद्दिनवृत्तित्वे నేఁటిస్థితి. वर्तमानत्वे ఇప్ప టిస్థి తి.

अधवा అధవా, आं स्रीं विधवायाम् భర్త లేనిది. విధవ.

अध्रुवः అధ్రువః. अं त्रिं अनित्ये అస్థిరము, चञ्चले చంచలము, अनिश्चिते నిశ్చయములేనిది. फलजनकतानियमशून्ये ఫలప్రదమగుట యనెడి నియమము లేనిది. नं कर्मणि కర్మ

अनड्वान् అనడ్వాన్, हं पुं वृषभे ఎద్దు. ऋषिविशेषे ఒకఋషి

अनन्वक् అనన్వక్. चं त्रिं अननुगते ఒకటివనుసరించి వెళ్ళనిది

अनाश्वान् అనాశ్వాన్, सं त्रिं अशनमकुर्वाणे భుజింపనివాఁడు; भोगरहिते అనుభవింపనివాఁడు.

अपक्वम् అ ప క్వ మ్. अं त्रिं आमे పండనిది వండనిది ప చ్చి ది. हेतुरहिते హేతువులేనిది, पूर्वकालादिभिन्ने పూ ర్వ కా ల ము పూర్వదేశము పూర్వదిక్కు అను వీనికివేఱైనది, प्रमाणान्तराग्राह्ये ఇతరప్రమాణముచే ఎఱుఁగఁబడనట్టిది, బ్రహ్మము, ఆత్మ.

अपूर्वम् అ పూ ర్వ మ్. अं त्रिं अदृष्टपूर्वे అపురూపము, అ బ్బు ర ము, పూర్వము చూచియుండనట్టిది, अविदिते ఎఱిఁగియుండనట్టిది; आश्चर्ये వింత గొలుగొలుపునట్టిది; नं पूर्वभावेकारणसंस्पर्शशून्ये परमात्मनि త న కుఁ గా ర ణ మయినదేదియు లే న ట్టి పరమాత్మ; कालान्तरभाविफलोत्पादिकायां कर्मशक्तयाम् కాలాంతరమునఁ గలుగనున్న ఫలమునకుఁ గారణముగా నుండెడి కర్మశక్తి; यागकाले एव सूक्ष्मत्वेनोत्पन्नफले యాగకాలమునందే సూ క్ష్మ రూ ప ము న నుత్పన్నమయిన ఫ ల ము (అనికొందఱు).

अभव అ భ వః. अं पुं शिवे శి వుఁ డు. भवाभावे పుట్టుకలేమి; विनाशे నా శ ము, मोक्षे మోక్షము. त्रिं जन्मरहिते జన్మలేనివాఁడు, शिवभिन्ने శివేతరము. అశుభము.

अभावः అభావః. अं पुं नाशे నా శ ము, असत्तायाम् లేమి; मरणे మరణము. त्रिं रत्यादिभावशून्ये ఆలంకారికులు వచించెడి రత్యాదిభావములు లేనిది; भावशून्ये భావము లేనిది మిథ్యయైనది.

अमीवम् అమీవమ్, अं नं पापे పాపము; दुःखे దుఃఖము. त्रिं रोगे వ్యాధి.

अयव అయవః, अं पुं मलजातकृमिभेदे మ ల మం ద లి పురుగు; पितृकार्ये పితృకార్యము; शत्रौ శ త్రు వు, कृष्णपक्षे కృష్ణపక్షము. त्रिं असंबद्धे కలయికలేనిది.

अयवान् అ య వా న్, స్త౦ पु० अर्धमासे పక్షము, అరనెల. त्रि० भाग्यवति భాగ్యవంతుఁడు.?

अर्काह्व. అ ర్కా హ్వ ః, अ० पु० अर्कपर्णे జిల్లేడు†; हस्तक्षे హ స్త-.

अर्णवः అర్ణవః, अ० पु० सूर्ये సూర్యుఁడు; इन्द्रे ఇంద్రుఁడు, समुद्रे సముద్రము त्रि० अर्णोयुक्ते జలముగలది.

अशिश्वी అశిశ్వీ, ई०सी०वन्ध्यायाम् గొడ్రాలు

अश्ववित् అశ్వవిత్, द० पु० नले నలమహా రాజు. त्रि० अश्वविद्यान्विते అశ్వవిద్యగల అశ్వలక్షణము లు పొందిన ......

अष्ठीवत्-वान् అ ష్ఠీ వ త్-వాన్, त० प्र० जानुनि మోఁకాలు.

असवः అసవః, उ०पु०ब० प्राणेषु ఉసులు, ప్రాణములు.

अत्तवित् అక్షవిత్, द० पु० व्यवहारज्ञे వ్యవహారకుశలుఁడు; द्यूतज्ञे జూదములో నిపుణుఁడు.

?अक्षवी అక్షవీ, न०पु०उत्साहने లొద్దుగు†.

अक्षिव అక్షివః, अ० पु० अक्षीवे 'అక్షీవః' చూ

अक्षीवः అక్షీవః, अ०पु०शिग्रौ మునగ†. न० सामुद्रलवणे స ము ద్ర పు ఉప్పు. त्रि०अमत्ते మత్తుఁడుకానివాఁడు

व ४ వ 4

अग्निजिह्व. అగ్నిజిహ్వః, अ० त्रि० अग्निमुखे దేవత; विष्णौ విష్ణువు. —जिह्वा–జిహ్వా, आ० सी० कराल्यादग्निज्वालासु క రా ళీ దూమినీ శ్వేతా లోహితా నీ ల లో హి తా సువర్ణా పద్మరాగా అను ఏడు అగ్నిజ్వాలలు; लाङ्गल्याम् నాఁగేటిచాలుకూర†, योगभेदे ఒకయోగము.?

?अग्रधन्वा అగ్రధన్వా, न०पु०इन्द्रे ఇంద్రుఁడు.

अचलत्विट् అ చ ల త్వి ట్, ष० पु० कोकिले కో యి ల. –द्विट् –ద్విట్ ष० पु० इन्द्रे ఇంద్రుఁడు.

अज(जी)क(का)वम् అజ(జీ)క(కా)వమ్, अ० प्र० शिवधनुषि శివుని విల్లు.

अजग(गा)व అజగ(గా)వః, अ०प्र० शिवधनुषि శివుని విల్లు.

अजाजीव. –वी అ జా జీ వః –వీ, अ० न० पु० छागपालके మేఁ క ల కా ప రి; अजैः जीवनकर्तरि మేఁకల(క్రయవిక్రయాదుల) చేత జీవనముచేయువాఁడు.

?अणुभावा అ ణు భా వా, आ० सी० विद्युति మెఱుపు.

अतिखट्व. అతిఖట్వః अ० त्रि० खट्वामतिक्रान्ते మ ం చ ము నతిక్రమించియున్న వాఁడు –जवः –జవః, अ० त्रि० अतिशीघ्रगामिनि మిగులవేగముగా వెళ్ళువాఁడు.

अत्रभवान् అత్రభవాన్, त० त्रि० पूज्ये పూజ్యుఁడు.

?अदनव అదీనవః, अ० पु० दोषे తప్పు.

अनार्जवः అనార్జవః, अ० पु० रोगे రోగము. न० कौटिल्ये కుటిలత్వము. त्रि० कुटिले కుటిలుఁడు.

अनीकवान् అనీకవాన్, त० पु० अश्वमेधाश्वे అశ్వమేధపుగుఱ్ఱము त्रि०ससैन्ये సైన్యము గలవాఁడు; सुखिनि సుఖవంతుఁడు.

अनुजीवी అనుజీవీ, न० त्रि० सेवके సేవకుఁడు आश्रिते ఆ శ్ర యిం చి న వాఁ డు. –पूर्वः –పూ ర్వః, अ० पु० परिपाट्याम् అనుక్రమము, वेदे వేదము. –प्लवः –ప్లవః, अ० त्रि० अनुगे వెంటవెళ్ళువాఁడు; सहाये తోడైనవాఁడు; दासे సే వ కుఁ డు. –भव –భవః, अ० पु० स्मृतिभिन्नज्ञाने- స్మరణముకంటె భిన్నమైన జ్ఞానము; साक्षात्कारे

సాక్షాత్కారము, भोगे అనుభవించుట
—भाव. —భావః, अं० पुं० तेजसि తేజస్సు, माहात्म्ये మహత్తు: सात्त्विकादिभावबोधकभ्रूविक्षेपादौ సాత్త్వికాది భావ (మనో వికార) ములను దెల్పు ముఖ వికాసము మొదలైనది; राज्ञा प्रभावे రాజులకుసంబంధించిన ప్రభావము, निश्चये నిశ్చయము, सता मतिविनिश्चये సజ్జనులమనోవిశ్చయము; अनुभवे అనుభవము. —भावी —భావీ, न्० त्रिं० साक्षात्कारादिजनके ప్రత్యక్షముగావించువాఁడు, पश्चात् जाते పిమ్మటఁ గలిగినది తమ్ముఁడు మొ —श्रवः —శ్రవః, अं० पुं० वेदे వేదము. ?—सवम् —సవమ్, अं० नं० त्रिकालेषु మూఁడు వేళలు.

अन्तर्भावः అన్తర్భావః, अं० पुं० अन्तर्गतत्वे ఇమిడియుండుట లోపలనుండుట.

अन्तस्सत्वा అన్తస్సత్వా, आं० सी० गर्भिण्याम् గర్భిణి.

अन्यपूर्वा అన్యపూర్వా, आं० सीं० एकस्मै वागादिना दत्तायां पुनरन्येन विवाहितायाम् మొదట ఒకనికి మనోవాక్కాయములచే నీయఁబడి పిదప మఱొకనిచే పెండ్లి యాడఁబడినది.

अपह्नव. అపహ్నవః, अं० पुं० अपलापे మఱుఁగుమాట లేనిదానినున్నట్లు చెప్పుట, स्नेहे స్నేహము.

अपाटवम् అపాటవమ్, अं० नं० रोगे వ్యాధి, असमर्थतायाम् అసమర్థత. त्रिं० तद्वति అదిగలది

अपूर्वत्वम् అపూర్వత్వమ్, अं० नं० अपूर्वतायम् 'అపూర్వతా' చూ अपूर्वभावे అపూర్వ (చూ) ము యొక్కస్థితి.

अभिकृत्वा అభికృత్వా, न० त्रिं० आभिमुख्येन कर्तरि ఎదుటఉండిచేయువాఁడు. —युग्वा(ज्वा) —యుగ్వా (జ్వా) न्० त्रिं० अभियोगकर्तरि అభియోగ(చూ)ముచేయువాఁడు.

अभिद्रव అభిద్రవః, अं० पुं० वेगेनगमने పఱుగెత్తుట పాఱిపోవుట. —नवः —నవః, अं० त्रिं० नूतने క్రొత్తది. पुं० स्तुतौ స్తోత్రము.
—प्लव ప్లవః, अं० पुं० उपप्लवे ఉపద్రవము; यागभेदे ఒక యాగము; सूर्ये సూర్యుఁడు.
—भवः —భవః, अं० पुं० अनादरे ఆదరణలేమి; पराजये ఓటమి, तिरस्कारे అవమానము, रोगादिना जडीभावे రోగాదులచే మొద్దువారుట. —लावः —లావః, अं० पुं० छेदने కోయుట, త్రుంచుట. —षवः —షవః, अं० पुं० सोमरसादिस्रावणे సోమరసాదులను స్రవింపఁజేయుట; स्नने స్నానము; यज्ञे యజ్ఞము; सुराकरणे కల్లు తయారుజేయుట, निष्पीडने పిండుట, सोमपाने సోమపానము, अङ्गुल्याम् వ్రేలు; यज्ञाङ्गस्नाने యజ్ఞమునకంగమైన స్నానము, काञ्जिके కలి.?

अमानित्वम् అమానిత్వమ్, अं० न० विद्यमानैरविद्यमानैर्वा गुणैरात्मनः श्लाघनाभावे ఉన్నగుణములతోఁగాని లేనిగుణములతోఁగాని తనను పొగడికొనకుండుట.

अमूर्तवित् అమూర్తవిత్, न्० त्रिं० शून्यवादिनि శూన్యవాది.

अमृतत्वम् అమృతత్వమ్. अं० नं० मोक्षे మోక్షము, मरणाभवे చావులేమి.

अमृताह्वम् అమృతాహ్వమ్, अं० न० फलवृक्षभेदे ఒక ఫలవృక్షము.

अयोगव. అయోగవః, अं० पुं० शूद्रात् वैश्यकन्यायामुत्पन्ने శూద్రునకు వైశ్యకన్యయందుఁ బుట్టినవాఁడు.

अरण्यश्वा అరణ్యశ్వా, न्० पुं० वृके తోఁడేలు.

अर्धनावम् అర్ధనావమ్, अं० नं० नौकार्धे సగముదోనె.

अलिजिह्वा అలిజిహ్వా. आं० सी० उपजिह्वायाम् కొండనాలుక.

अलोलुप्त्वम् అలోలుప్త్వమ్. अ० न० विषय सन्निध नेऽविक्रियत्वे విషయములు సమీపమునందుండినను నిర్వికారముగానుండుట.

अवयव అవయవః, अ० पु० अङ्गे అంగము; द्रव्यारम्भके द्रव्ये పదార్థము పుట్టుటకు కారణమైన వస్తువు; देहे దేహము; अंशे అంశము, वाक्ये వాక్యము; ग्रन्थे గ్రంధము, उपकरणे ఉపకరణము –यवी –యవీ. न्० त्रि० अवयवयुक्ते అవయవము(లు)గలది

अवाग्भवम् అవాగ్భవమ్. अ० त्रि० अवाचि भवे దక్షిణదిగ్దేశకాలములయందుఁబుట్టినది.

अष्टकृत्वः అష్టకృత్వః. अव्य० अष्टवारमित्यर्थे ఎనిమిదిమార్లు.

अष्टश्रवाःअష్టశ్రవాః, स० पु० चतुर्मुखे బ్రహ్మ.

असभव అసంభవః. अ० पु० लक्षणदोषविशेषे ఒక లక్షణదోషము, అసంభవము, सम्भवाभावे సంభవింపమి, కలుగమి. त्रि० तद्वति సంభవించుటలేనిది. –भवत्–భవత్. त्० त्रि० असंभवे वस्तुनि లేనట్టిది.

असुराह्वम् అసురాహ్వమ్. अ०न० कांस्ये కంచు

असौष्ठवम् అసౌష్ఠవమ్, अ० न० सौष्ठवाभावे చక్కఁదనము లేమి. त्रि० तद्वति చక్కఁదనములేనిది.

अस्फुटवाक् అస్ఫుటవాక్. च० त्रि० अव्यक्तवाचि అస్పష్టమైనవాక్కులు గలది.

अहर्दिवम् అహర్దివమ్. अ० न० अहन्यहनि ప్రతిదినము, నానాఁడు.

अक्षदेवी అక్షదేవీ, न्० पु० द्यूतकारे జూదమాడువాఁడు.

व ५ వ 5

अत्यन्ताभावः అత్యన్తాభావః, अ० पु० त्रैकालिकसंसर्गावच्छिन्नप्रतियोगिताकेऽभावविशेषे ఎచ్చటను ఏకాలమునందును బొత్తిగా లేకుండుట.

अन्त पदवी అన్తఃపదవీ, ई० स्त्री० सुषुम्नायाम् సుషుమ్నానాడి.

अन्यथाभावः అన్యథాభావః अ० पु० पृथक्त्वायाम् వేఱుపడుట వేఱుగానుండుట.

अन्योन्याभाव. అన్యోన్యాభావః. अ०पु० तादात्म्यावच्छिन्नप्रतियोगिताकेअभावविशेषे ఘటము పటముగాదు పటము ఘటముగాదనుట మొ ఒకదానియందు మఱొకదానికిఁ గలలేమి.

अन्वाजेकृत्वा అన్వాజేకృత్వా. अव्य० दुर्बलस्य बलं समाधायेत्यर्थे బలహీనునకు బలమును గలిగించి.

अपसलवि అపసలవి. अव्य० पितृतीर्थे పితృతీర్థము బొటన వ్రేలు చూపుడువ్రేలు - వీని మధ్యప్రదేశము.

अपुनर्भवः అపునర్భవః, अ० पु० मोक्षे మోక్షము, జన్మరాహిత్యము; पुनर्जन्माभावे మరల పుట్టుక లేమి. त्रि० मुक्ते ముక్తినొందినవాఁడు.

?अब्धिपल्लव అబ్ధిపల్లవః, अ० पु० विद्रुमे పగడము.

अभिजनवान् అభిజనవాన్, त्० त्रि० आसप्तपुरुष श्रोत्रियत्वादिसम्पन्ने ఏడు తరములుగాశ్రోత్రియత్వమమున్న గునవిగలవాఁడు.

?अभ्रमार्दवः అభ్రమార్దవః, अ०पु० मूलके ముల్లంగి †.

अमृतस्रवा అమృతస్రవా. आ० स्त्री० रुदन्त्याम् రుదంతి†.

अमृतोद्भवः అమృతోద్భవః, अ० पु० समुद्रे సముద్రము; खर्परीतुत्थे పాలతుత్తము, बिल्वे మారేడు†.

अर्धजाह्नवी అర్ధజాహ్నవీ, ई०स्त्री० कावेर्याम् కావేరినది.

अविनाभावः అవినాభావః, अ० पु० व्यापकमृते न भावः य तस्मिन् విడువకుండుట,

వ్యాప్తి.

अव्ययीभावः అవ్యయీభావః, अ० पुं० पूर्वपदार्थप्रधाने समासविशेषे పూర్వపదార్థముప్రధానముగఁగల ఒక సమాసము.

अशीतिकृत्वः అశీతికృత్వః, अव्य० अशीतिवारमित्यर्थे ఎనుబదిమార్లు.

अश्रेषाभवः అశ్రేషాభవః, अ० पुं० केतुग्रहे కేతువు.

अश्वषड्गवम् అశ్వషడ్గవమ్, अ० न० अश्वाना षट्के అఱుగుఱ్ఱములు.

व-सं० प्र० వ-సం ప్ర

अङ्गमेजयत्वम् అఙ్గమేజయత్వమ్, अ० न० अङ्गकम्पने శరీరము వణఁకుట; चञ्चल्ये చంచలత్వము.

अनवस्थितत्वम् అనవస్థితత్వమ్, अ० न० लब्धायामपि समाधिभूमौ प्रयत्नशैथिल्याच्चित्तस्य तत्राप्रतिष्ठितत्वे సమాధ్యవస్థ సిద్ధించినను వఱియత్నలోపముచే మనస్సు అందు నిలుకడ లేనిదిగా నుండుట.

अनुलोमभवः అనులోమభవః, अ० पुं० अनुलोमजाते 'అనులోమజాతః' చూ

अन्तरप्रभवः అన్తరప్రభవః, अ० त्रिं० संकीर्णवर्णे సంకరజాతివాఁడు.

अन्तराभवसत्त्वम् అన్తరాభవసత్త్వమ్, अ० न० अन्तरपिशाचे అంతరపిశాచము, యాతనాశరీరము.

अमृतसंभवा అమృతసంభవా, आ० सी० गुडूच्याम् తిప్పతీఁగె†. —यावः —యావః, अ० पुं० पक्वान्नविशेषे ఒక పిండివంట.

अम्बुधिप्रसवा అమ్బుధిప్రసవా, आ० सी० घृतकुमारिकायाम् పిన్నగోరింట †.

अयथार्थानुभवः అయథార్థానుభవః, अ० पुं० संशयविपर्ययादिदूषिते ज्ञाने సంశయ విపరీతాది భావనలచే దూషితమైనజ్ఞానము, భ్రమజ్ఞానము.

अव्यवसायवान् అవ్యవసాయవాన్, त० त्रिं० उद्यमेन निश्चयेन वा रहिते ప్రయత్నముగాని నిశ్చయముగాని లేనివాఁడు

अष्टारचक्रवान् అష్టారచక్రవాన్, त०पुं० मञ्जुघोषे మంజుఘోషుఁడు, జినవిశేషము.

श ० श 2

अंश· అంశః, अ० पुं० भागे కోరు, పాలు, భాగము; राशेरवयवे మేషాది రాసులయందొకభాగము, वस्तुन एकदेशे వస్తువునందే కాంశము, అవయవము, विभाज्ये విభజింపఁదగినది; विभाज्ये अङ्के విభజింపఁదగినయంకె, ?आदित्यभेदे ద్వాదశాదిత్యులలో నొకఁడు; सगोत्रांशे సంగోత్రాంశము. स्कन्धे స్కంధము, మూఁపు, असंयते కట్టఁబడనిది.

अंशुः అంశుః, उ० पुं० किरणे కిరణము लेशे సూక్ష్మాంశము; सूत्रे దారము; प्रकाशे ప్రకాశము, స్పష్టము; प्रभायाम् కాంతి; वेगे వేగము; रवौ సూర్యుఁడు.?

अर्शम्-र्शः అర్శమ్-ర్శః. अ०सु०न०दुर्नामके మూలవ్యాధి. अ० त्रिं० पापिनि పాపి.

अश అశ. धा०(अश्नाति)भोजने భుజించుట.

अशू అశూ. धा०(अश्नुते)व्याप्तौ వ్యాపించుట; सङ्घाते సమూహము.

श ३ శ 3

अङ्कुश. అఙ్కుశః, अ०पुं०सृणौ అంకుశము. అంకుశము; आटङ्के అడ్డు.

अङ्कुशी అఙ్కుశీ, ई०सी० फलाद्याहृतिसाधने దోఁటి. बद्धमातरि బౌద్ధమాత.

अत्याशा అత్యాశా. आ सी० दुराशायाम् అడియాస, పేరాస.

अदेश అదేశః, अ०पु० अननुकूलदेशे అనువుగానిచోటు. निन्द्यदेशे నిందిత ప్రదేశము.

अधीश· అధీశః, अ० त्रि० चक्रवर्तिनि చక్రవర్తి, अधिपतौ అధిపతి.

अनिशम् అనిశమ్, अ० न० सतते ఎడతెగని యునికి. त्रि०तद्वति ఎడతెగని యునికిగలది. निशारहिते రాత్రి లేనిది. अव्य० सातत्ये ఎల్లప్పుడు.

अनीश: అనీశః, अ०पु०हरौ విష్ణువు. त्रि० अस्वतन्त्रे స్వతంత్రతలేనివాఁడు; ईश्वरहीने ప్రభువులేనివాఁడు. –शा –శా, आ० स्त्री० दीनभावे దైన్యము.

अपशु· అపశుః, उ० पु० गोऽश्वभिन्ने पशौ గోవుగుఱ్ఱముకంటె ఇతరమైన జంతువు –शुक् –శుక్, च्०पु० आत्मनि ఆత్మ. त्रि० दुःखरहिते దుఃఖములేనిది.

अभीशु: అభీశుః, उ० पु० प्रग्रहे పగ్గము, किरणे కిరణము; अङ्गुलौ వ్రేలు, बाहौ చేయి.

अभ्याश. అభ్యాశః, अ० पु० समीपे అంచ, అంజ, సమీపము; शीघ्रे వేగముగా. अवश्यमेव తప్పకుండ, నిశ్చయముగా.

अयश అయశః, स्० न० अकीर्तौ అపకీర్తి त्रि० यशोहीने కీర్తిలేనివాఁడు.

अर्घेश: అర్ఘేశః, अ० पु० शिवे శివుఁడు.

अल्पश· అల్పశః, अव्य० किंचित्किंचिदित्यर्थे కొంచెకొంచెముగా.

अवश: అవశః, अ० त्रि० परतन्त्रे పరాధీనుఁడు; परवशे స్వాధీనతతప్పినవాఁడు. स्० त्रि० अपवादे అపవాదు

अष्टश అష్టశః, अव्य० अष्टाष्टेति वीप्सायाम् ఎనిమిదేసి.

अस्पर्श. అస్పర్శః, अ० त्रि० स्पर्शाभाववति స్పర్శలేనిది. ब्रह्मणि బ్రహ్మము पु० स्पर्शाभावे స్పర్శలేమి.

अक्षेश: అక్షేశః, अ० पु० हृषीकेशे విష్ణువు.

श ४ శ 4

अण्डकोश: అణ్డకోశః, अ० पु० मुष्के వృషణము.

अतिदेश: అతిదేశః. अ० पु० अन्यत्र श्रुतस्यान्यत्रान्वये ఒకచో వినఁబడిన యర్థమును మఱొకచో అన్వయించుట, शास्त्रभेदे శాస్త్రవిశేషము.

अनुक्रोश అనుక్రోశః, अ० पु० करुणरसे జాలి, దయారసము –वंश. –వంశః, अ० पु० वंशावल्याम् వంశావళి.

अन्यादृश అన్యాదృశః, अ० पु० अन्योपमे ఇతరుని పోలిక గలవాఁడు.

अन्वादेश అన్వాదేశః, अ० त्रि० कथितानुकथने చెప్పినదానినే వేఱు రీతిని చెప్పుట; अनुवादे అనువాదము.

अपक्रोश అపక్రోశః, अ० पु० निन्दने నిందించుట. –दंश –దంశః, अ० पु० अवदंशे 'అవదంశః' చూ –दिशम् –దిశమ్, अ० न० अव्य० दिक्कोणे మూలదిక్కు. –देश: –దేశః, अ० पु० मिषे నెపము, వంక; स्थाने స్థానము; प्रसिद्धौ ప్రసిద్ధి; लक्ष्ये గుఱి, निमित्ते కారణము; उपदेशे ఉపదేశము, अनुचितदेशे అయోగ్యస్థానము. –भ्रंश: –భ్రంశః, अ०पु० शास्त्रशिक्षारहितवाचि అపశబ్దము. निपतने జాఱుట, भाषाभेदे తద్భవ తత్సమాదిరూపమగు భాష.

अप्रकाश. అప్రకాశః, अ०पु० विजने ఏకాంతము, गोपने దాఁచిపుచ్చుట. त्रि० प्रकाशरहिते వెల్లడికానిది ప్రకాశము లేనిది.

अभिमर्श అభిమర్శః, अ०पु० घर्षणे ఒరపిడి; स्पर्शे తాఁకుట.

अमूदृश. అమూదృశః, अ० त्रि० अमूदृशि ఇట్టివాఁడు ఇట్టిది అట్టివాఁడు అట్టిది.

अमृताश: అమృతాశః, अ०पु० विष्णौ విష్ణువు; अमृतान्धसि దేవత,

अम्बुकीश అమ్బుకీశః, अ० पु० शिशुमारे మొసలి.

अवकाश అవకాశః, अ० पु० देशरूपे कालरूपे अन्तरे వీలు ఎడము, సందు. —केशी —కేశీ, न्० त्रि० अफलवृक्षे గొడ్డు మ్రాను, अल्पकेशयुक्ते కొద్దిజుట్టుగలవాఁడు. —दंश —దంశః, अ० पु० उपसेचने ఊరుఁగాయ; मद्यपानरुचिजनकभक्षणद्रव्ये కల్లు త్రాగువేళ నంజుకొను మాంసము మొ —मर्श —మర్శః, अ० पु० नाटकसन्ध्यन्तरे ఒక నాటకసంధి, आलोचनायाम् ఆలోచన.

अविनाशी అవినాశీ, न्० त्रि० अविक्रियात्मनि నిర్వికారముగా నుండునట్టి ఆత్మ; नित्ये స్థిరమయినది.

अशीतांशुः అశీతాంశుః, उ० पु० उष्णरश्मौ సూర్యుఁడు.

अष्टदिश अష్టదిశః, श० स्त्री० ब० अष्टदिशासु దచ్చికడలు, ఎనిమిదిదిక్కులు

अष्टादश అష్టాదశ, न्० त्रि० ब० साष्टदशसङ्ख्यायाम् పదునెనిమిది; ततसङ्ख्येये పదునెనిమిది వస్తువులు. —श. —శ, अ० त्रि० अष्टादशानां पूरणे పదునెనిమిదవది.

अहर्निशम् అహర్నిశమ్, अ० न० अहोरात्रे రేపగలు, రేయింబవళ్లు.

श ५ श 5

अञ्जनकेशी అఞ్జనకేశీ, ई० स्त्री० नल्याम् గువ్వగుత్తిగడ్డి †.

अतलस्पर्शम् అతలస్పర్శమ్, अ० त्रि० अगाधे మిక్కిలిలోఁతైనది.

अतिरोमश అతిరోమశః, अ०पु० वनच्छागे అడవిమేఁక; बृहत्कपौ పెనుకోఁతి.

अनङ्गदशाः అనఙ్గదశాః, आ० स्त्री० ब० दृङ्मनस्सङ्गसङ्कल्पजागरकृशतारतिह्रीत्यागोन्मादमूर्छान्तेषु పది మన్మథ దశలు, కామముతో చూచుట మనస్సు యొక్క చేరిక సంకల్పించుట నిద్రపట్టకుండుట చిక్కిపోవుట (అన్నాదులు) సయింపకుండుట సిగ్గు విడుచుట పిచ్చి మూర్ఛ (సొమ్మసిల్లుట) చావు.

अनुपूर्वश. అనుపూర్వశః, अव्य० अनुक्रमे అనుక్రమము.

अभिनिवेश అభినివేశః, अ०पु० पञ्चक्लेशेष्वन्यतमे(मरणभये) పంచక్లేశములలో నొకటి, మరణభయము; प्रवेशे ప్రవేశము, చొరవ; आग्रहे పట్టుదల; आसक्तौ ఆసక్తి, अभिप्राये అభిప్రాయము. ?

अर्धनारीश. అర్ధనారీశః, अ०पु० साम्बशिवे సామేనుమగువ దేవర, సాంబశివుఁడు.

श - सं० प्र० శ - సం। ప్ర

अखण्डपरशु अఖణ్డపరశుః, उ० पु० परशुरामे పరశురాముఁడు, विष्णौ విష్ణువు.

अङ्गुलिसन्देश అఙ్గులిసందేశః, अ०पु० अङ्गुलिमोटने చిటికవేయుట వ్రేలిసైగ.

अभूताभिनिवेशः అభూతాభినివేశః, अ० पु० असत्यास्तित्वनिश्चये లేని దానియందున్నదనెడి నిశ్చయము.

अव्याकृताकाशः అవ్యాకృతాకాశః, अ०पु० हृदयाकाशे హృదయాకాశము, బుద్ధిగుహ

ष २ ష 2

? अर्षः అర్షః, अ०पु० पिण्डालौ దారకందము †.

अष అష, धा०(अषति—ते) गतिदीप्त्यादानेषु గమనము ప్రకాశము గ్రహణము

ष ३ ష 3

अङ्कुषः అఙ్కుషః, अ० पु० अङ्कुशे అంకుశము.

अङ्कूषः అఙ్కూషః अ० पु० नकुले ముంగిస; बाणे బాణము.

अनुषक् అనుషక్, अव्य० परिपाट्याम् అనుక్రమము.

अभीषाक् అభీషాక్. चु०त्रि० अभिभवकर्तरि అభిభవ(మా)ము చేయువాఁడు. –षाट् –షాట్. हृं० पुं० शत्रुजेतरि శత్రువుల ఓడించువాఁడు; సహనశీలేఁడర్పుగలవాఁడు, –षु –షుః, उ० पुं० किरणे కిరణము कामे కామము, अनुरागे అనురాగము, प्रग्रहे పగ్గము. कल्पादौ కల్పాది. त्रि० इच्छति కోరుచున్నట్టివాఁడు.

अभ्यु (भ्यू. भ्ये. भ्यो) ष. అభ్యు(భ్యూ. భ్యే, భ్యో) షః, अ० पुं० ईषद्दग्धे अन्ने కొంచెముగా పక్వమయిన గుగ్గిళ్ళు మొ भर्जिते వేఁచినట్టిది.

अभ्रेष అభ్రేషః, अ० पुं० न्याय्ये న్యాయ్యము, ఉచితము, निश्चले చలనములేనిది.

अमर्ष అమర్షః, अ० पुं० व्यभिचारिभावभेदे ఒక వ్యభిచారి భావము, क्रोधे కోపము; परोत्कर्षासहनरूपे चित्तवृत्तिविशेषे ఇతరుల గొప్పనుజూచి ఓర్వలేనట్టి ఒక మనోవృత్తి: कृतापराधेऽसमर्थस्य द्वेषे వేరము చేసినవానిపై అసమర్థునకుఁగల ద్వేషము.

अमिषम् అమిషమ్, अ० न० सुखे సుఖము. त्रि० मिषशून्ये నెపము లేనిది.

अरिष అరిషః अ० पुं० अपानमासजे रोगे ఒక మూలవ్యాధి; आसारे జడివాన.

अरुषः అరూషః, अ० पुं० सूर्ये సూర్యుఁడు, सर्पे పాము.

अविष అవిషః, अ०पुं० समुद्रे సముద్రము; राजनि రాజు. त्रि० निर्विषे విషము లేనిది; रक्षके రక్షకుఁడు –षा –షా. आ० स्त्री० अतिविषयाम् అతివస†. –षी –షీ, ई० स्त्री० नद्याम् నది.

अशेषः అశేషః. अ० त्रि० निश्शेषे మిగులనిది, समाप्ते ముగిసినది.

अश्रेषा అశ్రేషా, आ० स्त्री० आश्रेषायाम् ఆశ్రేష న.

ष ४ ష 4

अटर(रू)ष. అటర(రూ)షః, अ०पुं० वाजिदन्तके అడ్డసరము†.

अतिविषा అతివిషా, आ० स्त्री० विश्वायाम् అతివస†. –शेष. –శేషః, अ० त्रि० अवशिष्टे మిగిలినది

अनिमि(मे)ष అనిమి(మే)షః, अ०पुं० देवे తెలుగంటి. దేవత, विष्णौ విష్ణువు. काले కాలము; महाकाले శివుఁడు; मत्स्ये చేఁప. त्रि० क्रियाशून्ये క్రియలేనివాఁడు.

अनुकर्ष. అనుకర్షః. अ०पुं० रथाधःस्थितदारुणि బండినొగక్రింది కోడిపీఁట, अवकर्षणे ఈడ్చుట లాగుట, अन्यस्थलात् अन्वयार्थं पदाद्याकर्षणे అన్వయించుటకై ఒకచోటఁ జెప్పిన పదము మొదలైన వానిని మఱొకచోటికిఁ దీసికొని వచ్చుట –तर्ष –తర్షః, अ०पुं० सुरापानपात्रे కల్లుముంత, अभिलाषे కోరిక; सुरापाने మద్యపానము; मद्ये కల్లు, पिपासायाम् త్రాగుకోరిక.

अपकर्ष అపకర్షః, अ० पुं० हीनदशायाम् క్షీణించుట, తగ్గుదల, स्वकर्तव्यकालात् पूर्वकालकरणे చేయవలసిన సమయమున కంటె ముందుగా నే చేయుట; अन्वयार्थ पदाद्याकर्षणे అన్వయించు నిమిత్తము పదాదుల నన్యస్థలమునుండి తెచ్చికొనుట; आकर्षणे ఆకర్షించుట. –विषा –విషా, आ० स्त्री० अतिविषायाम् అతివస†

अभिलाषः అభిలాషః, अ० पुं० इच्छायाम् అభిలషించుట, కోరిక, भोग्यवस्तुनि అనుభవింపఁదగిన వస్తువు, सङ्गमेच्छायाम् సంగమింప వలెననెడి కోరిక, వలపు: लोभे లోభము. –लाषी –లాషీ, न्० त्रि० तद्वति

అభిలాష గలవాఁడు.

अभ्रंकष. అభ్రంకషః, అం పుం वायौ గాలి. త్రిం अत्युन्नते మిక్కిలి యెత్తైనది.

अमानुष అమానుషః, అం త్రిం अमनुष्यकृते మనుష్య కృతముగానిది अमनुष्यसम्बन्धिनि మనుష్యసంబంధము గానిది.

अम्बरिष అమ్బరిషః, అం న్రం भर्जनपात्रे మంగలము. –रीष. –రీషః, అం పుం नाभागतनये నాభాగుని కుమారుఁడు, అంబరీషుఁడు, नरकभेदे ఒక నరకము, किशोरे బాలుఁడు; सूर्ये సూర్యుఁడు, विष्णौ విష్ణువు; शिवे శివుఁడు, आम्रातके అంబాళము†. पश्चात्तापे పశ్చాత్తాపము. న్రం भर्जनपात्रे మంగలము, వేఁపుడు చట్టి ? रणे యుద్ధము, तृणे తృణము †; वर्णे వర్ణము.

अम्बुभूष. అమ్బుభూషః. అం పుం वरुणे వరుణుఁడు.

? अलम्बुष అలమ్బుషః. అం పుం वमने వాంతి. असुरभेदे ఒక రక్కసి. –षा –షా. ఆం సీం स्वर्वेश्याविशेषे ఒక యప్పరస, मुण्डयमुచిట్టికూర†; लज्जालुाम् అత్తపత్తి†

अवकर्ष· అవకర్షః. అం పుం बलादाकर्षणे బలవంతముగా లాగుట. –मर्ष. –మర్షః, అం పుం आलोचने ఆలోచించుట; नाटकसन्धिभेदे ఒక నాటకసంధి. भेदकधर्माभावे భేదించు ధర్మము లేమి; अभेदे భేదము లేమి; ऐक्ये ఐక్యము

अविशेष అవిశేషః, అం పుం पञ्चतन्मात्रेषु పంచతన్మాత్రలు; త్రిం समाने సమానము.

अव्यथिष అవ్యథిషః, అం పుం समुद्रे సముద్రము, सूर्ये సూర్యుఁడు. –षी –షీ, ఈం సీం भुवि భూమి, निशि రాత్రి.

असमेषुः అసమేషుః, ఉం పుం पञ्चशरे మన్మథుఁడు.

प - सं ग्रं ष - సం ప్ర।

अग्रेदिधिषु –षू అగ్రేదిధిషుః, –షూః, ఉం ఊంపుం पुनर्भूभर्तरि మారుమనువుదాని మగఁడు ఊం సీంज्येष्ठायामनूढाय विवाहितस्त्रियाम् అక్కకంటె ముందుగా పెండ్లి చేసికొనిన యాఁడుది.

अनन्तशीर्ष అనన్తశీర్షః, అం పుం परमेश्वरे పరమేశ్వరుఁడు, वासुकौ వాసుకి. –शीर्षा –శీర్షా. ఆం సీం वासुकेः पत्न्याम् వాసుకి భార్య.

अभिषिषेणयिषु. అభిషిషేణయిషుః, ఉంత్రిం सेनयाऽभियातुमिच्छति సేనతో నెదుర్కొనఁదలఁచినవాఁడు.

स २ స 2

अस అంస. धां(असयति–ते–असापयति) समाघाते 'సమాఘాతః' చూ॥

अस అంసః, అం న్రం स्कन्धे భుజశిరస్సు, మూఁపు; अंशे అంశము.

अस అస. धां 'अष' पश्य 'అష' చూ। (अस्ति) भुवि ఉండుట.

अप्स. అప్సః. అంపుంरसे జలమందలి రసము; रूपे రూపము.

? अस. అసః, అంపుంअन्यस्मिन् ఇతరుఁడు.

असत् అసత్, త్ంనం अव्यक्ते ब्रह्मणि బ్రహ్మము; अव्यक्तप्रकृतौ మూలప్రకృతి;. अस्फुटनामरूपके అస్పష్టమైన నామరూపములుగలది. త్రింदुष्टे దుష్టుఁడు; अप्रशस्ते అసదు, హసదు, అల్పము, నిందితము, सत्तारहिते ఉనికి లేనిది, सद्भिन्ने సత్ (చూ) భిన్నము: अश्रद्धयाकृते होमादौ అశ్రద్ధతోఁ జేసిన హోమము దానము మొ పుం इन्द्रे ఇంద్రుఁడు.

असन् అసన్, त्० पुं० असाधौ అసాధువు. నాస్తికుఁడు, దుష్టుఁడు.

असि అసి, अव्य० युष्मदर्थे నీవనుట.

असिः అసిః, इ० पुं० खड्गे ఖడ్గము, श्वासे శ్వాస. त्रि० क्षिप्ते చిమ్మఁబడినది.

असी అసీ, ई० सी० काशी स्थितनदीभेदे కాశీ క్షేత్రమునఁగలయొకనది.

असु అసు, धा० (अस्यति) क्षेपणे విసరివేయుట; 'अस्' पश्य 'అస్' చూ

असु· అసుః, उ० पुं० प्राणे ఉసులు, ప్రాణము; चित्ते మనస్సు, कालभेदे కాలవిశేషము; तापे తాపము; पञ्चवायुषु ప్రాణమున్నగు నైదువాయువులు

असूञ् అసూఞ్. धा० (असूयते) उपतापे రోగము.

असृक् అసృక్, ज० न० रक्ते నెత్తురు; कुङ्कुमे కుంకుమము. षोडशे योगे పదునాఱవ యోగము.

असौ అసౌ, स० त्रि० विप्रकृष्टे దూరమున నున్నవాఁడు; तस्मिन् ఎవఁడో వాఁడు, అతఁడు; एतस्मिन् ఇట్టి ఇతఁడు; अपुरोवर्तिनि परोक्षे ज्ञाते वस्तुनि పరోక్షముగా నెఱుఁగఁబడిన దూరవస్తువు. सी० एतस्याम् అట్టియీమె. अव्य० परलोके పరలోకము.

स ३ స 3

अञ्जसः అఞ్జసః, अ० त्रि० अवक्रे ఋజువైనది, వంకరలేనిది. –सा –సా, अव्य० साक्षात् సాక్షాత్తుగా; तत्त्वे నిజముగా, आलस्यासहने ఆలస్యము నోర్వమి; शीघ्रतायाम् తొందరగా; ?आर्जवे నిష్కాపట్యము; अनायासे శ్రమలేకుండ.

अतसः అతసః, अ० पुं० वायौ వాయువు, आत्मनि ఆత్మ. न० शणसूत्रजातक्षौमवस्त्रे జనపనారతో నేసిన దుకూలము, प्रहरणे దెబ్బ.?

अतसी అతసీ, ई० सी० उमायाम् అగిసి, అగిసె, అవిసి, అవిసె (నల్లపూవులయగిసె)†, शणे జనము†.

अत्यास· అత్యాసః, अ० पुं० व्यतिक्रमे అతిక్రమించుట.

अध्यास· అధ్యాసః, अ०पुं० अतस्मिंस्तद्बुद्धौ అధ్యాసము, ఒక దానియందు మఱొకటి తోఁచుట, ఒకటి మఱొకటిగాఁ గనఁబడుట, అవిద్య, భ్రమ.

अन्तसत् అన్తసత్. द०पुं० शिष्ये శిష్యుఁడు; शिशौ శిశువు. त्रि० समीपस्थे దగ్గఱ నుండువాఁడు.

अभ्यासः అభ్యాసః, अ०पुं० अभ्यसने అభ్యసము, అభ్యసించుట, అలవాటు, शराभ्यासे బాణము వేయనేర్చుట; पुन पुन करणे మరల మరల చేయుట; पुन पुन·प्रयोगे ప్రయోగించి యున్నట్టిదానిని మరల మరల ప్రయోగించుట, दृढतरसंस्कारे మిగులదృఢమైన సంస్కారము. प्रकरणप्रतिपाद्यस्य तन्मध्ये पौन पुन्येन प्रतिपादने షడ్విధలింగములలో నొకటి, ఆయాప్రకరణ మునఁబ్రతిపాదింపఁదగిన దానిని ప్రకరణము-నడుమ మరల మరల ప్రతిపాదించుట; एकस्मिन् प्रतिमादावालम्बने सर्वत. समाहृत्य चेतसः पुन पुन स्थापने అన్నివైపుల నుండి మనస్సును మఱలించి ప్రతిమ మున్నగు ఒక ఆలంబనమునందు మరల మరల విలుపుట; परिचये 'పరిచయః' చూ समीपे సమీపము.

अमस. అమసః, अ० पुं० काले కాలము; रोगे రోగము; मूर्खे మూర్ఖుఁడు

अमास అమాంసః, अ० त्रि० दुर्बले బలహీనుఁడు, मासरहिते మాంసములేనిది.

अम्भसस्· అమ్భస్సుః, ऊ० पुं० धूमे పొగ.

अर्पिस అర్పిసః, अ०पुं०हृदये హృదయము;

अग्रमासे 'అగ్రిమాంసమ్' చూ
अर्शस· అర్శసః, अ० त्रिं अर्शोरोगवति మూలవ్యాధిగలవాఁడు
अलस. అలసః, अ० त्रिं सुकुमारे సుకుమారుఁడు, क्रियासु मन्दे అలుచు, సోమరి. पुं० पादरोगभेदे ఒక కాలి జబ్బు वृक्षभेदे వృక్షవిశేషము —सा —సా. आ० स्त्री० हसपद्याम् హంసపాది†.
अवस. అవసః, अ० पुं० सूर्ये సూర్యుఁడు, नृपे రాజు; अर्कपर्णे జిల్లేడు †, पाथेये దారిబత్తెము.
अवासाः అవాసాః, सॖं० त्रिं० दिगम्बरे దిసమొలవాఁడు, बौद्धभेदे ఒక బౌద్ధుఁడు.
असुस्. అసుసూః, ऊं० पुं० बाणे బాణము
अहिंसा అహింసా, आ० स्त्री० त्रिकरणै· परपीडावर्जने హింసింపమి, మనోవాక్కాయములచే నే ప్రాణిని నొప్పింపకుండుట; विष्णुप्रीतिकरे पुष्पविशेषे విష్ణుప్రీతికరమైన ఒక పుష్పము.

स ४ స 4

अग्रमासम् అగ్రమాంసమ్, अ० नं० वृक्कायम् 'వృక్క' చూ
अट्टहास అట్టహాసః, अ०पुं०वीररौद्ररसजात: हासे వీర రౌద్రరసములచేఁ గలిగిన నవ్వు महाहासे పెద్దనగవు; ध्वनिविशेषे పెదబొబ్బ, అరపు. —सी —సీ, न्ं० त्रिं तद्वति అదిగలవాఁడు. पुं० शिवे శివుఁడు.
?अतिरसः అతిరసః, अ० पुं० भक्ष्यभेदे అటిసె, అటిసియ. —हास. —హాసః, अ० पुं०सशब्दहासे పకపక నవ్వుట.
अधिमासः అధిమాసః, अ० पुं० अधिकमासे అధికమాసము, మలమాసము. —वासः —వాసః, अ० पुं० देवतास्थापनादिकर्मणि దేవతాస్థాపనాదిరూపమైన కర్మ, జలాధివాసము క్షీరాధివాసము మొ निवासे నివాసము, ఉనికి, गन्धमाल्यादिसत्कृतौ గంధమాల్యాదుల సంస్కారము; श्राद्धपूर्वदिने అతివాసము, శ్రాద్ధమునకు ముందటి రోజు.
अनायास. అనాయాసః, अ०पुं०अक्लेशे శ్రమలేమి; प्रयत्नाभावे యత్నింపమి, अल्पप्रयासे మితిగల శ్రమ. त्रिं० प्रयत्नशून्ये ప్రయత్నింపనివాఁడు.
अनुप्रास· అనుప్రాసః, अ०पुं०शब्दालङ्कारविशेषे ఒకశబ్దాలంకారము. —वासः —వాసః, अ० पुं० सौरभे పరిమళించుట, పరిమళము; वस्तिकर्मणि వస్తి, షట్క్రియలలో నొకటి
अन्तर्हास. అన్తర్హాసః, अ०पुं० गूढहासे లోనననవ్వుకొనుట त्रिं०तद्वतिఅదిగలవాఁడు. —वासी —వాసీ, न्० पुं० अन्तेवासिनि అంతేవాసి.
अन्तेवसन् —वासी అన్తేవసన్ —వాసీ. न्ं० न्०पुं०शिष्ये శిష్యుఁడు. त्रिं० समीपस्थे దగ్గఱనున్నవాఁడు.
अपहासः అపహాసః, अ० पुं० अकारणहास्ये నిష్కారణముగా నవ్వుట, చెడునవ్వు.
अपीनसः అపీనసః, अ०पुं० पीनसरोगे పీనసరోగము, పడిసెము.. त्रिं० तद्रहिते అదిలేనివాఁడు.
अप्सरस. అప్సరసః, सॖं० स्त्री० ब० ऊर्वश्यादिस्वर्वेश्यासु అచ్చరలు, వేలుపుమచ్చగంటులు, తెఱఁగంటి యన్నులు, వేల్పుచెలులు, ఊర్వశి మొదలయిన దేవవేశ్యలు, అప్సరసలు.
? अप्सरसा అప్సరసా, आ०स्त्री०स्वर्वेश्यायाम् దేవవేశ్య, అప్సరస.
अभिलास అభిలాసః, अ० पुं० अभिलाषे అభిలాష.
अभ्रमासी అభ్రమాంసీ, ई०स्त्री० जटामास्याम् జటామాంసి †.

अमामसी –मासी –वसी –वासी అమామసీ –మాసీ –వసీ –వాసీ. ఈంसी०अमावास्यायाम् అమావాస్య. అమవస. అమాస.

अमृतसू అమృతసూః, ఊం पुं सुधांशौ చంద్రుడు. सी० देवमातरि అదితి.

अलम्बुसाः అలమ్బుసాః, अं पुं बं देशविशेषे ఒక దేశము.

अवध्वंस అవధ్వంసః, अं पुं परित्यागे పరిత్యజించుట, निन्दने నిందించుట, चूर्णिते పొడిచేయఁబడినది· –भास –భాసః,अं०पुं ज्ञाने జ్ఞానము; प्रकाशे ప్రకాశించుట. मिथ्याज्ञाने భ్రాంతి జ్ఞానము. –हासः –హాసః, अं पुं परिहासे ఎగతాళి, मृदुहासे చిఱునగవు

अविदूसम् అవిదూసమ్, अं नं मेषीक्षीरे గొఱ్ఱెపాలు. –श्वासा –శ్వాసా, आं सीं चिरप्रसुतायां गवि తఱపియావు ?

अश्वोरसम् అశ్వోరసమ్, अं नं मुख्याश्वे ప్రధానమయిన గుఱ్ఱము

स ५ స 5

अग्निनिर्यास. అగ్నినిర్యాసః, अं पुं अग्निजारे 'అగ్నిజారః' చూ

?अङ्घ्रिपनस. అఙ్ఘ్రిపనసః, अं०पुं०शणे వేరుపనస †.

अच्युतावासः అచ్యుతావాసః, अं०पुं० अश्वत्थे రావి †·

अधिकमास. అధికమాసః, अं०पुं०अधिमासे 'అధిమాసః' చూ

अनुरहसम् అనురహసమ్, अं०त्रिं० निर्जनदेशानुगते నిర్జన ప్రదేశము ననుసరించినది, రహస్యము.

अन्ध(न्धा)तमसम् అన్ధ(న్ధా)తమసమ్,अं०नं० गाढान्धकारे కటికి (కాఱు, చిమ్మ)చీఁకటి, नरकभेदे ఒకనరకము. –सा –సా, आं० सीं० रात्रौ రాత్రి.

अन्योन्याध्यास. అన్యోన్యాధ్యాసః, अं० पुं० तादात्म्याध्यासे పరస్పరాధ్యాసము, ఒకదానిధర్మములు మఱొకదానియందు అన్యోన్యము ఆరోపింపఁబడుట.

अमृतरस· అమృతరసః,अं०पुं० परमात्मनि పరమాత్మ; –सा –సా, आं० सीं० कपिलद्राक्षायाम् నల్లద్రాక్ష †.

अम्बुवेतस అమ్బువేతసః, अं०पुं०जलवेतसे నీరుప్రబ్బలి †.

अम्लपनस అమ్లపనసః, अं० पुं० लिकुचे గజనిమ్మ †. –वेतस: –వేతసః, अं० पुं० आम्लवेतसे పుల్లప్రబ్బలి †.

अवतमसम् అవతమసమ్. अं० नं० क्षीणान्धकारे మసక. మసకన, మునిచీఁకటి, చిఱుచీఁకటి.

?अविमरीसम् అవిమరీసమ్. अं०नं०मेषीक्षीरे గొఱ్ఱెపాలు.

स - सं० प्र० స - సం। ప్ర

अपेतराक्षसी అపేతరాక్షసీ,ఈం०सी० तुलस्याम् తులసి †.

अप्रस्तुतप्रशंसा అప్రస్తుత ప్రశంసా. आं०सीं० अलङ्कारविशेषे ఒక అర్థాలంకారము.

अभिनवतामरसम् అభినవతామరసమ్, अं नं० छन्दोभेदे ఒక వృత్తము.

अर्थान्तरन्यास అర్థాన్తరన్యాసః, अं० पुं० अलङ्कारभेदे ఒక అర్థాలంకారము.

अक्षरविन्यास. అక్షరవిన్యాసః, अं०पुं० लिपौ లిపి, వ్రాఁత.

असमञ्जसम् అసమఞ్జసమ్, अं० त्रिं० असमीचीने యుక్తము కానిది. पुं० सगरपुत्रे సగరపుత్రుఁడు.

ह २ హ 2

अंह అంహః, సం० नं० दुःखे దుఃఖము,

स्वधर्मत्यागे స్వధర్మమును విడచుట, पापे పాపము.

अर्ह అర్హ, धा० (अर्हति–यति–यते)पूजायाम् పూజించుట.

अर्हः అర్హః, अ० पु० विष्णौ విష్ణువు; शिवे శివుఁడు. इन्द्रे ఇంద్రుఁడు, गतौगతి, నడక, योग्यत्वे యోగ్యత్వము, पूजने పూజించుట. त्रि० योग्येअరుహుఁడు, యోగ్యుఁడు; पूज्ये పూజనీయుఁడు.

अर्हन् అర్హన్, त्० पु० जिने జినుఁడు; क्षपणे క్షపణకుఁడు; सिद्धे సిద్ధుఁడు, बुद्धे బుద్ధుఁడు; ऋषिभेदे ఒక ఋషి. त्रि० पूज्ये పూజ్యుఁడు.

अर्हा అర్హా, आ० स्त्री० पूजायाम् పూజ.

अह అహ, अव्य० प्रशंसायाम् అహా, ఔరా, స్తుతి; क्षेपणे విసరుట, ప్రేరేపించుట; वियोगे ఎడఁబాటు; विनिग्रहे నిగ్రహించుట, आचारातिशये ఆచారాధిక్యము, पूजायाम् పూజ. धा० (अह्नोति) व्याप्तौ వ్యాపించుట.

अहम् అహమ్, अव्य० अहंकारे అము, అహంకారము. द० त्रि अहंकारे అము, అహంకారము, అహంవృత్తి, अस्मदर्थे నేను; जीवे చిదాభాసుఁడు, జీవుఁడు, नित्योपलब्धिस्वरूपे प्रत्यगात्मनినిత్యానుభవస్వరూపమయిన ప్రత్యగాత్మ.

अहः అహః, न्० न० रात्रौ రాత్రి, दिने దినము, పగలు; विष्णौ విష్ణువు: अहरभिमानिदेवे అహరభిమానిదేవత.

अहि అహి, धा० (अहते) गतौ గమనము, నడక. (अंहयति–ते) आप्यायने 'ఆప్యాయనమ్' చూ॥

अहि. అహిః, इ० पु० सर्पे సర్పము; राहौ రాహువు; पथिके బాటసారి; वञ्चके మోసకాఁడు; आहन्तरि 'అహన్తృ' చూ खले దుష్టుఁడు, वृत्रासुरेవృత్రాసురుఁడు; व्यापके వ్యాపించునది, सूर्ये సూర్యుఁడు; जले నీరు, सीसके సత్తు, సీసము, आश्लेषायाम्ఆశ్లేష, ?वप्रे కోట, रिपौ శత్రువు, वज्रायुधे వజ్రాయుధము. त्रि० व्याप्ते వ్యాపించినది भुवि భూమి, गवि గోవు.

अहे అహే, अव्य० वियोगे ఎడఁబాటు, क्षेपे నింద.

अहो అహో, अव्य० आश्चर्ये అహాహ, అహో, ఆశ్చర్యము; विकल्पात्मकसंशये అవునా కాదా యనెడి సంశయము, विषादे చింత, धिगित्यर्थे తిరస్కారము, शोके దుఃఖము; असूयायाम् అసూయ; करुणायाम् దయ: सम्बोधने పిలుచుట, प्रशंसायाम् పొగడుట,पादपूरणेపాదపూరణము?

ह ३ హ 3

अग्रह. అగ్రహః, अ० पु० अपरिग्रहे 'అపరిగ్రహః' చూ

अजहा అజహా, आ० स्त्री० कपिकच्छवाम् దూలగొండి †.

?अडहु అడహుః, उ०पु० लिकुचेగజనిమ్మ.

अत्यूह అత్యూహః, अ० पु० अतिवितर्के లెస్సగా తర్కించుట; कालकण्ठखगे భరత పక్షి. त्रि० बहुतर्कवति హెచ్చుగా నూహించునది –हा –హా, आ० स्त्री० नीलिकायाम् నీలి †.

अनीह. అనీహః, अ० त्रि० ईहारहिते ఇచ్ఛ లేనివాఁడు, निश्चेष्टे కదలికలేనివాఁడు.

अनेहा అనేహా, स्० पु० काले కాలము, సమయము, दशायाम् అవస్థ, వయస్సు त्रि० अहिंसनीये హింసింపఁదగనివాఁడు.

अन्धाहि. అన్ధాహిః, इ० पु० मीनभेदे ఒక చేప.

अन्यर्हि అన్యర్హి, अव्य० अन्यदेत्यर्थे మఱియొకప్పుడు.

अन्वहम् అన్వహమ్, अव्य० प्रत्यहमित्यर्थे ప్రతిదినము.

अपोहः అపోహః, अ० पु० त्यागे త్యాగము, విడుపు, अतद्व्यावृत्तौ 'అతద్వ్యావృత్తిః' చూ अपोहने 'అపోహనమ్' చూ विपरीततर्के విపరీతమైన తర్కము

अमुर्हि అముర్హి, अव्य० अमुष्मिन् काले అట్టి యీ సమయము.

अरुहा అరుహా, आ० स्त्री० भूधात्र्याम् నేలయుసిరిక †.

अवहः అవహః, अ० पु० वायुविशेषे ఒక వాయువు.

असुहृत् అసుహృత్, द्व० पु० शत्रौ విరోధి.

अहह–हा అహహ–హా, अव्य० अद्भुते అహహ, అహహా అహోహ, ఔరా, ఆశ్చర్యము; खेदे దుఃఖము; परिक्लेशे కష్టము, प्रकर्षे అతిశయము, सबोधने సంబోధించుట

अहिहा అహిహా, न्० पु० इन्द्रे ఇంద్రుఁడు, गरुडे గరుడుఁడు.

?अहोही అహోహీ, अव्य० आश्चर्ये ఆశ్చర్యము

ह ४ హ 4

अग्निरुहा అగ్నిరుహా, आ० स्त्री० भूरिफेनायाम् సంబరేను †.

अग्निवाहः అగ్నివాహః, अ० पु० छागे మేఁక; धूमे పొగ; मेषे పొట్టేలు

?अग्निसहः అగ్నిసహః, अ० पु० मेके కప్ప.

अतिगुहा అతిగుహా, आ० स्त्री० विदारिगन्धायाम् ముయ్యాకు పొన్న †. –रुहा –రుహా, आ० स्त्री० स्थलपद्मिन्याम् మెట్టతామర †.?

–सहः –సహః, अ० त्रि० अतिसहिष्णौ మిక్కిలి యోర్పుగలవాఁడు ?

अनडु(ड्वा)ही అనడు(డ్వా)హీ, ई० स्त्री० गवि ఆవు.

अनुग्रहः అనుగ్రహః, अ० पु० तारकासु నక్షత్రములు, अनुग्रहणे అనుగ్రహించుట, फलदाने ఫలమునిచ్చుట, अनिष्टपरिहारपूर्वकेष्टसाधने అనిష్టపరిహారపూర్వకముగా ఇష్టమును సాధించుట; आनुकूल्ये అనుకూలపడుట.

अनोकहः అనోకహః, अ० पु० वृक्षे వృక్షము.

अन्तर्दाहः అన్తర్దాహః, अ० पु० कोष्ठसन्तापे కడుపులోనిమంట.

? अन्यवाहः. अ० पु० वायसे కాకి.

अपवाहः, అపవాహః, अ० पु० दूरीकरणे తొలఁగించుట, తీసివేయుట; स्थानान्तरप्रापणे అన్యస్థలమునకుఁ జేర్చుట.

अभिग्रहः అభిగ్రహః, अ० पु० आभिमुख्येन योजने యుద్ధాదులలో నెదురుగాఁబోయి యాక్రమించుట, प्रकाशचौर्ये కొల్ల, దోఁపిడి, దోఁపు, దోఁపుడు; गौरवे గౌరవము; युद्धे యుద్ధము, अभियोगे 'అభియోగః' చూ

–द्रोहः –ద్రోహః, अ० पु० अक्रोशे తిట్టు; द्रोहे ద్రోహము, अपकारे అపకారము.

अभ्रलिहः అభ్రంలిహః, अ० पु० वायौ గాలి. त्रि० मेघस्पर्शिनि మేఘములఁ దాకునట్టిది, మిక్కిలియెత్తైనది.

? अभ्ररोहम् అభ్రరోహమ్, अ० न० वैडूर्यमणौ వైడూర్యమణి.

अम्बु(म्भो)रुहम् అమ్బు(మ్భో)రుహమ్, अ० न० जलरुहे పద్మము †.

अम्बुवाहः అమ్బువాహః, अ० पु० मेघे మేఘము, मुस्तके తుంగముస్తెలు †.

? अलिसुहृत् అలిసుహృత్, द्व० पु० कुन्दे మొల్ల †.

अवगाहः అవగాహః, अ० पु० कूपसमीपस्थजलद्रोण्याम् నూతియొద్దనుండు నీళ్ళగాడి; अवलोडने అకళించుట, అకళింత; स्नाने స్నానము; स्नानगृहे స్నానముచేయు గది. अन्तःप्रवेशे లోనఁ బ్రవేశించుట. –ग्रहः

-గ్రహః, అం పుం अनावृष्टयाम् అనావృష్టి, వానలేమి; ज्ञानभेदे జ్ఞాన విశేషము, गजललाटे ఏనుఁగునొసలు, स्वभावे స్వభావము, व्यवधाने వ్యవధానము, విరామము; प्रतिबन्धे అడ్డు; निग्रहे నిగ్రహించుట.

अवग्राह. అవగ్రాహః, అం పుం शापे శాపము, अवग्रहे 'అవగ్రహః'చూ -दाहम् -దాహమ్, అం నం लामज्जके వట్టివేరు†. పుం अवदहने దాహము, దహించుట, కాల్చుట -दोहः -దోహః, అం పుం क्षीरे పాలు, दोहने పిదుకుట, పిండుట. -रोहः -రోహః, అం పుం शाखाशिफायाम् కొమ్మయందుఁ బుట్టిన యూడ; मूलादग्रगतलतायाम् చెట్టు మొదటి నుండి చివరవఱకు ప్రాఁకిపోయిన తీఁగె†, अवतरणे దిగుట; कटयाम् మొల, పిఱుఁదు; लतोद्गमे తీఁగవేయుట, स्वर्गे స్వర్గము.-रोही -రోహీ, న్ం పుం वटे మఱ్ఱి †, सगीतालङ्कारभेदे ఒక సంగీతాలంకారము. త్రిం अवरोहयुते అవరోహ (చూ) ము గలది. -लेहः -లేహః, అం పుం लेह्यौषधे లేహ్యము, ఔషధవిశేషము; जिह्वया आस्वादने నాకుట.

अश्ववाह. అశ్వవాహః, అం పుం सादिनि గుఱ్ఱపురౌతు.

अश्वारोहः అశ్వారోహః, అం పుం अश्वारूढे రౌతు, సాని, సాహిణీ, గుఱ్ఱపు రౌతు. -हा -హా, ఆం స్త్రీం अश्वगन्धायाम् పెన్నేరు †.

असद्ग्रहः అసద్గ్రహః, అం పుం हठे హఠము, దురాగ్రహము; दुष्टग्रहे పాపగ్రహము, मिथ्याज्ञाने మిథ్యాజ్ఞానము.-ग्राह.-గ్రాహః, అం పుం अशुभनिश्चये అమంగళకరమైన నిశ్చయము.

असम्मोहः అసమ్మోహః, అం పుం प्रत्युत्पन्नेषु कर्तव्येष्वव्याकुलतया विवेकेन प्रवृत्तौ కర్తవ్యములు పెక్కులు పైనఁబడినను వ్యాకులతనొందక వివేకముతోఁ బ్రవర్తించుట.

अस्थिस्नेह అస్థిస్నేహః, అం పుం मज्जायाम् ఎముకలలోని క్రొవ్వు.

ह ५ హ 5

अनवग्रह· అనవగ్రహః, అం త్రిం प्रतिबन्धशून्ये ఆటంకములేనిది పుం वर्षप्रतिबन्धाभावे వర్షాటంకములేమి

अन्तःप्रवाहा అన్తఃప్రవాహా, ఆం స్త్రీం सरस्वतीनद्याम् సరస్వతీనది.

अन्तर्विगाह అన్తర్విగాహః, అం పుం अन्तः प्रवेशे లోపల ప్రవేశించుట.

अपरिग्रह· అపరిగ్రహః, అం పుం असग्रहे సంగ్రహింపమి; अस्वीकारे స్వీకరింపమి, परिव्राजि సంన్యాసి త్రిం परिग्रहहीने పరిగ్రహములేనివాఁడు.

¹अपहलिह· అపహంలిహః, అం పుం बलीवर्दे ఎద్దు.

अस्थिविग्रह అస్థివిగ్రహః, అం పుం नन्दिकेश्वरे నందికేశ్వరుఁడు, अमासले బక్క చిక్కినవాఁడు.

अहिविषहा అహివిషహా, న్ం పుం नागच्छदायाम् నల్లవిష్ణుక్రాంత†.

क्ष २ క్ష 2

अक्ष. అక్షః, అం పుం रुद्राक्षे రుద్రాక్షము†; इन्द्राक्षे ఇంద్రాక్షము†; भद्राक्षे భద్రాక్షము†; ज्ञाने జ్ఞానము; सर्पे పాము, व्यवहारे వ్యవహారము, विभीतके తాండ్ర†, षोडशमाषतुलामाने పదునాఱు మాషముల(ఎనుబది గురిగింజల) యెత్తు గలది; जात्यन्धे పుట్టుగ్రుడ్డి गरुडे గరుత్మంతుఁడు, रावणसुते రావణుని ఒక కొడుకు, पाशके కవఱ, పాచిక; कर्षचक्रे కత్తులసాన; व्याप्तौ వ్యా

పించుట, आत्मनि ఆత్మ; केशे తలవెంట్రుక, कटे చాప; परिपणे మూలధనము, द्यूतभेदे ఒకజూదము; रथचक्रे బండి చక్రము, शकटे బండి, आत्मज्ञे ఆత్మవేత్త; ज्ञातार्थे తెలియఁబడిన యర్థము (సంగతి), भल्लूके ఎలుఁగు బంటి; नारिकेलशिरसि కొబ్బరిచెట్టు మొవ్వు; नाभ्ये బండియిరుసు నం इन्द्रिये ఇంద్రియము, सौवर्चले సౌవర్చలలవణము, तुत्थे మైలుతుత్తము; तुषे పొల్లు, नेत्रे కన్ను, राशिचक्राङ्गे రాశిచక్ర-అవయవము.

अक्षि అక్షి, इं नं नेत्रे కన్ను.

अक्षी అక్షీ, नं पुं रथे రథము.

अक्षू అక్షూ, धा० (अक्षति, अक्ष्णोति) व्याप्तौ వ్యాపించుట

क्ष ३ క్ష 3

अचक्षुः అచక్షుః, सं पुं मन्दचक्षुषि మందదృష్టిగలవాఁడు; अन्धे గుడ్డి.

अध्यक्षः అధ్యక్షః, अं त्रिं नियन्तरि నియమించువాఁడు; व्यापके వ్యాపించినవాఁడు ग्रामाद्यधिकारिणि గ్రామాదుల యధికారి, प्रत्यक्षे గోచరమైనట్టి విషయము; ज्ञाने జ్ఞానము पुं क्षरिकायाम् పాల †

अनिक्षुः అనిక్షుః, उं त्रिं इक्षुसदृशे చెఱకువంటిది చెఱకుకానిది; कृष्णेक्षौ నల్లచెఱకు.

अन्वक्षम् అన్వక్షమ్, अं त्रिं अनुगते కూడవెళ్ళునది; प्रत्यक्षे ఎదుటనున్నట్టిది अव्यं अक्ष्णोस्समीपे కంటియెదుట.

अन्वेक्षा అన్వేక్ష, आं स्त्रीं अन्वेषणे వెదకుట, विचारणे విచారించుట.

अपाक्षम् అపాక్షమ్, अं त्रिं प्रत्यक्षे ప్రత్యక్షము, గోచరమగునట్టిది.

अपेक्षा అపేక్ష, आं स्त्रीं कार्यनिमित्तयोरन्योन्याभिसम्बन्धे కార్యకారణములకుఁగల పరస్పర సంబంధము. ఒకదానిని బట్టి మఱొకదానికిఁ గల యునికి; इच्छायाम् కోరిక, अनुरोधे 'అనురోధః' చూ

अब्भक्ष. అబ్భక్షః, अं पुं जलव्याले నీరుపాము. त्रिं जलाहारिणि జలమే ఆహారముగాఁ గలవాఁడు.

?अवाक्ष. అవాక్షః, अं त्रिं रक्षके రక్షించునట్టివాఁడు.

अवेक्षा అవేక్ష, आं स्त्रीं अवधाने హెచ్చరిక, दर्शने చూచుట, जागरणे మెలకువ.

क्ष - सं० प्र० క్ష - సం ప్ర।

?अग्निवृक्ष. అగ్నివృక్షః, अं पुं विकङ्कते కానరేగుచెట్టు.

अङ्गरक्षा అఙ్గరక్ష, आं स्त्रीं कञ्चुके అంగరేకు, చొక్కాయ.

अत्यध्यक्षम् అత్యధ్యక్షమ్, अं त्रिं अतीन्द्रिये ఇంద్రియములకు గోచరముకానిది.

अदभ्रचक्षुः అదభ్రచక్షుః, सं नं ज्ञाननेत्रे జ్ఞానమనెడి కన్ను.

अनपेक्ष అనపేక్షః, अं त्रिं निरपेक्षे అపేక్ష (ఆశ) లేనివాఁడు,

अनुजिघृक्षा అనుజిఘృక్ష, आं स्त्रीं अनुग्रहीतुमिच्छायाम् అనుగ్రహింపవలెననెడి కోరిక.

-क्षुः -క్షుః, उं त्रिं तद्वति అదిగలవాఁడు

अन्तरि(री)क्षम् అన్తరి(రీ)క్షమ్, अं नं. आकाशे ఆకాశము, మిన్ను भूलोकस्वर्गयोर्मध्यवर्तिनि आकाशप्रदेशे భూమికిని స్వర్గమునకును నడుమనుండు ఆకాశప్రదేశము.

?अन्तरिक्षक्षित् అన్తరిక్షక్షిత్, तं पुं वायौ వాయువు.

अपरपक्ष అపరపక్షః, अं पुं कृष्णपक्षे కృష్ణపక్షము, शेषपक्षे రెండింట మిగిలిన పక్షము

अपरोक्षम् అపరోక్షమ్, अं त्रिं प्रत्यक्षे

ప్రత్యక్షము, ఇంద్రియములకు గోచరమగు నట్టిది.

अप्रत्यक्षम् అప్రత్యక్షమ్. అం త్రిం अतीन्द्रिये ఇంద్రియములకు గోచరముకానిది.

अमूदृक्षम् అమూదృక్షమ్, అం త్రిం अमूदृशे అటువంటిది ఇటువంటిది.

अम्लवृक्ष· అమ్లవృక్షః, అం పుం चिञ्चायाम् చింత చెట్టు

अवलक्ष అవలక్షః,అం పుం శ్వేతే తెల్లుపువన్నె. త్రిం तद्वति తెల్లనిది.

अस्थिभक्ष అస్థిభక్షః, అం పుం శ్వం पक्षिभेदे ఒక పక్షి, शुनके కుక్క

अक्षवृक्ष అక్షవృక్షః, అం పుం रुद्राक्षवृक्षे రుద్రాక్షల చెట్టు.

आ १ ఆ 1

आ ఆ. ఆం सी॰ उमायाम् పార్వతి, इज्यायाम् యాగము.

आ ఆ, अव्य॰ करुणायाम् దయ; स्मृतौ స్మరించుట, वाक्ये వాక్యము, वाक्यपूरणे వాక్యపూరణము; आक्षेपे ఆక్షేపించుట, अद्भुते ఆశ్చర్యము, हर्षे సంతోషము, भावनायाम् భావించుట; निन्दायाम् నిందించుట, वितर्के సంశయము; कोपसंगतो కోపసంబంధము, समुच्चये సముచ్చయము, स्वीकारे అంగీకరించుట; ईषदर्थे కొంచెము, क्रियायोगे ఉపసర్గ सीमायाम् హద్దు,व्याप्तौ వ్యాపించుట, नारायणबीजे నారాయణబీజము.

उत्सादितः ఉత్సాదితః, అంత్రింउन्मूलिते పెకలింపఁబడినది. -रितम् -రితమ్, అం త్రిం दूरीकृते దూరముచేయఁ (పాఱవేయఁ) బడినది; चालिते కదలింపఁబడినది.

उदसक्तुः ఉదసక్తుః, ఉం పుం उदकमिश्रित सक्तौ నీటితోఁ దడిపిన పేలపిండి.

उदावर्तः ఉదావర్తః, అం పుం रोगभेदे ఒక రోగము; उदकावर्ते నీటిసుడి; योनिरोगभेदे ఒకయోనిరోగము. -वृत्तः -వృత్తః, అంత్రిం ऊर्ध्वनीते పైకితీసికొనిపోఁబడినది. -स्थितः -స్థితః, అం పుం द्वारपाले ద్వారపాలకుఁడు; अध्यक्षे అధ్యక్షుఁడు; चारविशेषे ఒకగూఢచారుఁడు; नष्टसंन्यासे సంన్యాసము చెడినవాఁడు. -हृतः -హృతః, అం త్రిం सम्यगुपन्यस्ते చక్కఁగా ఉపన్యసింపఁబడినది; कथिते చెప్పఁబడినది.

उदीरितः ఉదీరితః, అంత్రింकथिते చెప్పఁబడినది; उद्दीपिते ప్రకాశింపఁబడినది; उद्घोषिते చాటఁబడినది; उद्गते బయల్వెడలినది. प्रेरिते ప్రేరేపింపఁబడినది. उद्रिक्ते ఉద్రేకించినది. నంकथने చెప్పుట.

उद्ग्राहितः ఉద్గ్రాహితః, అంత్రిం उपन्यस्ते ఉపన్యసింపఁబడినది; बद्धे కట్టఁబడినది; ग्राहिते గ్రహింపఁబడినది; प्रत्यायिते బుద్ధికెక్కింపఁబడినది; उदीर्णे 'ఉదీర్ణః' చూ॥

उद्घाटितः ఉద్ఘాటితః, అంత్రింप्रकाशिते వెల్లడింపఁబడినది; अपावृते తెఱవఁబడినది.

उद्घुषितम् ఉద్ఘుషితమ్, అంత్రిం कृतोद्घोषे చాటింపుచేయఁబడినది. నంशब्देन प्रकटिता-

भिप्राये वाक्ये మొ॥.

उद्घोषितः ఉద్ఘోషితః, अ॰ त्रि॰ कृतोद्घोषे చాటింపుచేయఁ(బెట్టుగా పలుకఁ)బడినది.

उद्दीपितः ఉద్దీపితః, अ॰ त्रि॰ प्रकाशिते ప్రకాశింపఁబడినది; उत्तेजिते ఉత్తేజము నొందింపఁ (పేరేపింపఁ) బడినది.

उद्देशतः ఉద్దేశతః, अ॰य॰ एकदेशनेत्यर्थे ఏకదేశముగా.

उद्भावितः ఉద్భావితః. अ॰ त्रि॰ उत्थापिते పైకిలేపఁ(నిలుపఁ)బడినది. —सितः —సితః अ॰त्रि॰प्रकाशिते ప్రకాశింపఁబడినది.

उद्वाहितः ఉద్వాహితః, अ॰ पु॰ परिणीते పెండ్లియాడినవాఁడు.

उद्वेजितः ఉద్వేజితః,अ॰त्रि॰कृतोद्वेगे కలఁత పెట్టఁబడినది.

उन्नमितः ఉన్నమితః, अ॰ त्रि॰ उत्तोलिते పైకెత్తఁబడినది, ऊर्ध्वीकृते ఎత్తు చేయఁబడినది.

उन्मथितः ఉన్మథితః,अ॰त्रि॰कृतघर्षणे ఒరపిడి చేయఁబడినది; हिंसिते చంపఁబడినది.

उन्मिषितः ఉన్మిషితః, उन्मीलितः ఉన్మీలితః, } अ॰ त्रि॰ विकसिते వికసించినట్టిది; प्रकाशिते ప్రకాశించినది.

उन्मूलितः ఉన్మూలితః, अ॰ त्रि॰ उत्पाठिते పెకలింపఁబడినది.

उपकर्ता ఉపకర్తా, ऋ॰ त्रि॰ उपकारकारिणि ఉపకారమును చేయువాఁడు; प्रतिकर्तरि ప్రతిక్రియచేయువాఁడు. —कृतः —కృతః, अ॰ त्रि॰कृतोपकारे ఉపకారము చేయఁబడినవాఁడు. न॰उपकारे ఉపకారము. —कृतिः —కృతిః, इ॰ सी॰ उपकारे ఉపకారము. —कृती —కృతీ,न्॰त्रि॰उपकारिणि ఉపకారి. —क्लृप्त —క్లృప్తః,अ॰त्रि॰विन्यस्ते ఉంచఁబడినది; उपभोगार्थं समर्थे అనుభవింప సమర్థము; नियते నియమముగలది. —क्रान्तः —క్రాన్తః, अ॰ त्रि॰ विस्तृते విస్తరించినది; आरब्धे ఆరంభించినది. —खातम् —ఖాతమ్, अव्य॰ खातसामीप्ये इत्यर्थे ఖాత (చూ) సమీపమున; खते इत्यर्थे ఖాతమునందు. —गतः —గతః, अ॰ त्रि॰ स्वीकृते అంగీకరింపఁబడినది; आसन्ने సమీపించినట్టిది; ज्ञाते ఎఱుఁగఁబడినది; प्राप्ते లభించినది. न॰ प्राप्तौ ప్రాప్తిః उपगमे 'ఉపగమః' చూ —गतिः —గతిః, इ॰सी॰ उपाये ఉపాయము; उपगमे 'ఉపగమః' చూ। —गन्ता —గన్తా, ऋ॰त्रि॰उपगमयुते ఉపగమ(చూ)ము గలవాఁడు. —गाता —గాతా, ऋ॰ पु॰ उद्गातृसहाये ఉద్గాత(చూ)కు సహాయకుఁడు. त्रि॰समीपे गानकर्तरि సమీపమున గానము చేయువాఁడు. —गीतिः —గీతిః, इ॰ सी॰ आर्यावृत्तभेदे ఆర్యావృత్త విశేషము. —घातः —ఘాతః, अ॰पु॰ रोगे రోగము; अपकारे అపకారము; ताडने కొట్టుట, దెబ్బ; नाशने నశింపఁజేయుట, कर्मायोग्यतासम्पादने కర్మకు అయోగ్యతనుసంపాదించుట; करणापाटवे ఇంద్రియ పాటవములేమి, पापसमूहे పాపరాశి; होमभेदे ఒక హోమము. —घाती —ఘాతీ, न्॰त्रि॰ नाशके నశింపఁజేయువాఁడు; पीडके పీడించువాఁడు. —चितः —చితః, अ॰ त्रि॰ दग्धे కాలినది; समृद्धे వృద్ధినొందినది, समाहिते హెచ్చరికగలది, दिग्धे పూయఁ (అలుకఁ) బడినది; पुष्टे పోషింపఁబడినది; सञ्चिते కూడఁబెట్టఁబడినది. —चितिः —చితిః, इ॰ सी॰ वृद्धौ అభివృద్ధి; उन्नतौ ఔన్నత్యము, पूजायाम् పూజ. —जातिः —జాతిః, इ॰ सी॰ वृत्तविशेषे ఒక వృత్తము. —ज्ञातम् —జ్ఞాతమ్, अ॰ त्रि॰ विनोपदेशेन ज्ञाते ఉపదేశములేకయే స్వతః తెలిసికొనఁబడినది. —तप्ता —తప్తా,ऋ॰त्रि॰ उपतापकारिणि शत्रुरोगादौ సంతాపకరము

లగు శత్రురోగాదులు; संतापे సంతాపము·
–द्रुतः –ద్రుతః, అం त्रिं व्याकुले వ్యాకుల
చిత్తుఁడు. –धातुः –ధాతుః, ఉం पुं स्वर्ण
माक्षिकादिषु सप्तसु స్వర్ణమాక్షికతారమాక్షిక
తుత్థకాంస్యరీతి సిందూరశిలాజతులు; स्तन्य-
रजोवसाखेददन्तकेशौजस्सु षट्सु స్తన్యము
రజస్సువస స్వేదము దంతములు కేశములు
ఓజస్సు. –धृतिः –ధృతిః, ఇం सीं किरणे
కిరణము; धारणे ధరించుట. –ध्वस्तः
–ధ్వస్తః अं त्रिं नष्टे నశించినది; मिश्रिते
మిశ్రముచేయఁబడినది. –नतः –నతః, అం
त्रिं उपनतियुते ఉపనతి(చూ)గలది. –नति.
–నతిః, ఇం सीं नमने వంగుట నమ్రత;
उपगतौ సమీపించుట; प्राप्तौ ప్రాప్తించుట.
–नीतः –నీతః, అం त्रिं कृतोपनयने వడుగు
చేసికొనినవాఁడు; प्रापिते పొందింపఁబడినది;
समर्पिते సమర్పింపఁబడినది; ज्ञाते ఎఱుఁగఁ
బడినది. –नेता –నేతా, ఋం त्रिं उपनायके
రెండవనాయకుఁడు; उपनयनकर्तरि ఉపనయ
నము చేసెడివాఁడు; उपहारनेतरि కానుక
నిచ్చెడివాఁడు. –न्यस्तः –న్యస్తః, అం त्रिं
कृतोपन्यासे ఉపన్యాస(చూ)ము చేసినట్టిది
–पतिः –పతిః, ఇం पुं जारे ఱంకుమగఁడు.
–पत्तिः –పత్తిః, ఇం सीं सङ्गतौ సంగతి
సంబంధపడుట; षड्विधलिङ्गेष्वन्यतमे షడ్విధ
లింగములలో నొకటి. అద్వితీయ వస్తుసాధ
నమునందు వికారము వాచారంభణమాత్రమే
అనెడి (ఇత్యాది) యుక్తి; युक्तौ యుక్తి,
समाधाने సమాధానము; हेतौ హేతువు;
उपाये ఉపాయము; प्राप्तौ ప్రాప్తించుట,
सिद्धौ సిద్ధించుట –पातः –పాతః, అంपुं
हठादागतौ హఠాత్తుగా వచ్చిపడుట; फलो-
न्मुखत्वे ఫలమీయసిద్ధపడుట, नाशे నాశము.
–पाती –పాతీ, న్ం त्रिं तद्वति ఇవి గలది
–प्लुत. ప్లుతః, అం त्रिं मृदिते మర్దింపఁ
బడినది; पीडिते బాధింపఁబడినది, प्लवमाने
తేలునట్టిది. –भुक्तः–భుక్తః, అం त्रिं कृतानु-
भवे అనుభవింపఁబడినది. –भुक्तिः –భుక్తిః,
ఇం सीं उपभोगे ఉపభోగ(చూ)ము.
–माता –మాతా, ఋం सीं मातृतुल्यासु
తల్లితో సమానమైన వాండ్రు మేనత్త మేన
మామ భార్య అత్త తల్లితోఁబుట్టువు అన్న
భార్య మొ घात्र्याम् దాది त्रिं उपमान
कर्तरि ఉపమానించువాఁడు. –मातिः
–మాతిః, ఇం सीं उपमाने ఉపమానము;
हिंसायाम् హింస. –मितः –మితః, అం
त्रिं सादृश्यानुयोगिनि పోల్పఁబడినది.
–मितिः –మితిః, ఇంसीं उपमाने పోలిక;
अलङ्कारभेदे ఉపమానాలంకారము. –मेतः
–మేతః, అం पुं साले మద్ది †. –यन्ता
–యన్తా, ఋంपुं पत्यौ పెనిమిటి. त्रिं संय-
मनकर्तरि సంయమముచేయువాఁడు. –यात.
–యాతః, అంत्रिं समीपं गते సమీపించిన
వాఁడు. –युक्तः –యుక్తః, అంत्रिं उचिते
తగినది, యోగ్యమైనది; रचिते చేయఁబడి
నది, भुक्ते వాడుకొనఁబడినది అనుభవింపఁ
బడినది. –रक्तः రక్తః, अं पुं राहुग्रस्ते
सूर्ये चन्द्रे च రాహువుచేఁ బట్టుకొనఁబడిన
సూర్యుఁడుచంద్రుఁడు; राहौ రాహువు. त्रिं
आसक्ते ఆసక్తిగలవాఁడు; व्यसनपीडिते
ప్రతికూలదైవాదులచే బాధింపఁబడినవాఁడు;
व्यसनेष्वासक्ते వ్యసనములలోఁ జిక్కుకొని
నవాఁడు; रञ्जनद्रव्येण रक्ते రంగువేయఁబడి
నది; उपाधिगुणयुक्तवत् प्रतीते ఉపాధియొ
క్క గుణములుగలవాఁడుగా కనఁబడువాఁడు.
–रतः –రతః, अं त्रिं सर्वैषणाविनिर्मुक्ते
परिव्राजि సమస్తమైన ఏషణ(చూ)ల నుండి
విడువఁబడిన సంన్యాసి, मृते మృతినొందిన
వాఁడు; विरते విరామము జెందినవాఁడు;
निवृत्ते మఱలినవాఁడు; उपरतियुते ఉపరతి

గలవాఁడు.—रतिः—రతిః,ఇం సీం विषयेभ्य इन्द्रियाणां निवारणे విషయము లనుండి ఇంద్రియములను మఱలించుట; विरतौ విరామము; मृतौ చావు; लभ्यप्राप्तावौदासीन्ये లభింపఁదగినదానిప్రాప్తియందుదాసీనత;विहितकर्मणां विधानतः त्यागरूपे संन्यासे విహితకర్మలను విధానము ననుసరించి త్యజించుట యనెడి సంన్యాసము, नास्त्यकृत. कृतेन इति बुद्धौ కర్మలచే మోక్షములేదనెడి బుద్ధి; वृत्तेः बाह्यानालम्बने వృత్తి బాహ్య విషయముల నాలంబముగా చేసికొనకుండుట. —वक्ता —వక్తా, ऋం पुం यज्ञे उपद्रष्टरि యజ్ఞములోని యుపద్రష్ట. —वस्तम् —వస్తమ్, అం నం उपवासे ఉపవాసము. —वस्तिः —వస్తిః,ఇం సీం आश्रित्य जीवने ఆశ్రయించి జీవించుట. —वीतम् —వీతమ్, అం నం वामभुजस्थापिते ब्रह्मसूत्रे సవ్యముగా వేసికొనిన జందెము. —वीती —వీతీ, న్ం పుం तद्वति అది గలవాఁడు. —शान्तः —శాన్తః, అం త్రిం सम्यगबाधिते చక్కఁగా ఉపశమించినట్టిది. —शान्तिः —శాన్తిః, ఇం సీం उपशमे ఉపశమము. —श्रुतम् —శ్రుతమ్, అం త్రిం अङ्गीकृते అంగీకరింపఁబడినది. —श्रुति —శ్రుతి, अव्यం कर्णसमीपे इत्यर्थे చెవిమొద్ద. —श्रुतिः —శ్రుతిః, ఇం సీం शुभाशुभसूचक वचसि కార్యార్థియై వెళ్లుకాలమున మొట్టమొదట వినునట్టి శుభాశుభ సూచకమైన వాక్కు,శకునవిశేషము; समीपश्रवणे సమీపమునందలి శ్రవణము. —सत्ता —సత్తా, ऋం త్రిం आसन्ने సమీపము. अनुगते వెంబడించినవాఁడు; सेवके సేవకుఁడు. —सत्तिः —సత్తిః, ఇం సీం सेवायाम् సేవ; प्रतिपादने తెలియఁజెప్పుట; संबन्धे సంబంధము; अनुगतौ అనుగమించుట. —स्कृतः —స్కృతః, అం త్రిం अलङ्कृते అలంకరింపఁబడినది, संहृते చక్కఁగాచేరినది; संस्कृते సంస్కరింపఁబడినది; विकृते వికారము గలది; अध्याहृते అధ్యాహారము చేయఁబడినది. —स्कृतिः —స్కృతిః, ఇం సీం हिंसने హింస. —स्थाता —స్థాతా, ऋం త్రిం उपासके ఉపాసించువాఁడు; उपनते 'ఉపనతః' చూ। सकालोपगते సకాలమునకు వచ్చినవాఁడు. पुం ऋत्विक्भेदे ఒక ఋత్విక్కు. —स्थितः —స్థితః, అం త్రిం प्राप्ते లభించినట్టిది; समीपस्थिते సమీపమునన్నవాఁడు; समीपागते దగ్గఱకువచ్చినవాఁడు;अनार्षे ఆర్షముగానిది; सेविते సేవింపఁబడినది. నం सेवने సేవించుట; उपस्थाने స్మరణము. —स्थितम्—ता —స్థితమ్—తా, అం ఆం స్తం छन्दोभेदे ఒక ఛందస్సు —स्थितिः —స్థితిః, ఇం సీం उपस्थाने 'ఉపస్థానమ్' చూ —हृतः —హృతః, అం త్రిం तिरस्कृते తిరస్కరింపఁబడినది; दूषिते దూషింపఁబడినది; विघट्टिते ఒరపిడి చేయఁబడినది; अशुद्धद्रव्ये అపరిశుద్ధ పదార్థము; उत्पातग्रस्ते కీడునొందినవాఁడు; नष्टे నశించినది. —हृतिः —హృతిః, ఇం సీం उपघाते 'ఉపఘాతః' చూ अपाटवे పటుత్వము లేమి; प्रतिहनने హింస; नाशे నాశము. —हर्ता —హర్తా, ऋం త్రిం परिवेषणकर्तरि వడ్డించువాఁడు; उपहारदातरि కానుక నిచ్చువాఁడు. —हस्तः —హస్తః, అం పుం प्रतिग्रहे దానము బట్టుట. —हितः —హితః, అం త్రిం आहिते ఉంచఁబడినది; अर्पिते అర్పింపఁబడినది; समीपस्थापिते దగ్గఱనుంచఁబడినది; आरोपिते ఆరోపింపఁబడినది; उपाधिसंगते ఉపాధితోఁ జేరినది. —हृतः —హృతః, అం త్రిం दत्तोपहारे కానుక ఈయఁబడినవాఁడు.

उपाकृतः ఉపాకృతః, అం పుం यज्ञे विशसनार्थं अभिमन्त्रितपशौ యజ్ఞమున బలియిచ్చుటకు సంస్కరింపఁబడిన పశువు, उपद्रवे ఉపద్రవ

ము. त्रि॰ उपद्रुते ఉపద్రవమును పొందినది; आरब्धे ప్రారంభింపఁబడినది. न॰ प्रारम्भे ప్రారంభము: उपाकरणे 'ఉపాకరణమ్' చూ। –कृतिः –కృతిః, इ॰ सी॰ उपाकर्मणि ఉపాకర్మ. –गतः –గతః, अ॰ त्रि॰ अङ्गीकृते అంగీకరింపఁబడినది; समीपागते దగ్గఱకు వచ్చినది. –रत. –రతః, अ॰ त्रि॰ प्रतिनिवृत्ते మఱలినవాఁడు. –वृत्तः –వృత్తః, अ॰ त्रि॰ पुनरागते మఱలివచ్చినవాఁడు: श्रमपरिहाराय लुठिते ऽश्वे శ్రమ తొలఁగుటకై పొర్లాడెడి గుఱ్ఱము. –श्रितः –శ్రితః, अ॰ त्रि॰ शरणं गते శరణుచొచ్చినవాఁడు; कृताश्रये ఆశ్ర యింపఁబడినవాఁడు. –सितः –సితః, अ॰ त्रि॰ सेवितगुर्वादौ సేవింపఁబడినగురువుమొ –हृतः –హృతః, अ॰ त्रि॰ ताडिते కొట్టఁ బడినది. –ह्वितः –హితః, अ॰ पु॰ अग्न्युत्पाते తోఁకచుక్క మున్నగునవి, అగ్ని-ఉత్పాత ము. त्रि॰ संयोजिते కూర్పఁబడినది. आरोपिते ఆరోపింపఁబడినది.

उपेक्षिता ఉపేక్షితా, ऋ॰ त्रि॰ उपेक्षाकर्तरि ఉపేక్ష (చూ) చేయువాఁడు.

उपोद्घातः ఉపోద్ఘాతః, अ॰ पु॰ उदाहारे ఉదాహరణ, ఉపోద్ఘాతము, प्रारम्भे ఆరంభము. –षितम् –షితమ్, अ॰ न॰ उपवासे ఉపవాసము. त्रि॰ तद्वति ఉపవసించినవాఁడు.

उभयतः ఉభయతః, अव्य॰ पार्श्वद्वये ఇరు ప్రక్కలన్, ఇరుగెలకులన్, ఇరువంకలన్, ఇరుదెసన్, ఇరుచక్కియందున్, ఇరుపక్కియలందున్, ఇరుగ్రేవలన్, ఇరుగడన్, ఇరుదెసలు, ఇరువంకలు, ఇర్వంకలు, ఇరుమైలలు, ఇరుగ్రేవలు, ఇరుగడలు, సూరెలు, उभयस्मात् రెండిటినుండి.

उमापतिः ఉమాపతిః, इ॰ पु॰ शिवेवलि(మంచు) మల్లుఁడు, కప్పుపైదువ పెనిమిటి, శివుఁడు. –पिता –పితా, ऋ॰ पु॰ हिमवति హిమవంతుఁడు. –सुतः సుతః, अ॰ पु॰ कार्तिकेये కుమారస్వామి, गणपतौ వినాయకుఁడు.

उरीकृतः ఉరీకృతః, अ॰ त्रि॰ ऊरीकृते 'ఊరీకృతః' చూ

उरोहस्तः ఉరోహస్తః, अ॰ पु॰ बाहुयुद्धभेदे ఒక బాహుయుద్ధము.

उर्वरितः ఉర్వరితః, अ॰ त्रि॰ अवशिष्टे మిగిలినది; शेषिते మిగుల్పఁబడినది

उल्कापातः ఉల్కాపాతః, अ॰ पु॰ आकाशात् अग्निशिखावत्तेजःपाते ఆకసమునుండి అగ్నిజ్వాలవలె పడునట్టి తేజో విశేషము.

उल्लङ्घितम् ఉల్లఙ్ఘితమ్, अ॰ त्रि॰ अतिक्रान्ते అతిక్రమింపఁ (దాఁటఁ) బడినది. –लितः –లితః, अ॰ त्रि॰ आन्दोलिते ఊఁపఁబడినది: चलिते చలించినట్టిది. –सितः –సితః, अ॰ त्रि॰ उद्धते గర్వితుఁడు; प्रकाशिते ప్రకాశించినది; हृष्टे సంతోషించినది.

उल्लिखितः ఉల్లిఖితః, अ॰ त्रि॰ उत्कीर्णे ఒరపిడి చేయఁబడినది; उपरिलिखिते పైవ్రాయఁబడినది; तनूकृते చెక్కఁ (సూక్ష్మముచేయఁ) బడినది, चित्रिते చిత్రింపఁబడినది; कथिते చెప్పఁబడినది. –ङ्गितः –ఙ్గితః, अ॰ त्रि॰ भङ्गिभिरेव सम्यगवज्ञाते అభినయాదులచేత నేచక్కఁగా నెఱుఁగఁబడినది.

उषापतिः ఉషాపతిః, इ॰ पु॰ अनिरुद्धे అనిరుద్ధుఁడు.

उष्णवातः ఉష్ణవాతః, अ॰ पु॰ मूत्राघातविशेषे ఒక మూత్రవ్యాధి.

ऊ - सं॰ प्र॰ ఊ-సం॥ ప్ర।

उत्तरपुरस्तात् ఉత్తరపురస్తాత్, अव्य॰ ईशानकोणे ఈశానమూల (प्रथमापञ्चमीसप्तम्यर्थेषु ఇది ప్రథమాపంచమీసప్తమ్యర్థములలో వర్తించును). –राशापतिः –రాశాపతిః, इ॰ पु॰ कुबेरे కుబేరుఁడు.

उत्पलावती ఉత్పలావతీ. ई॰ सी॰ अप्सरोभेदे ఒక అప్సర.
उत्पतनिपता ఉత్పతనిపతా, आ॰ सी॰ उत्पत निपत इति उच्यते यस्यां क्रियायाम् 'ఎగురుము పడుము అని యే క్రియయందు చెప్పఁబడునో అది.
उत्सवसङ्केत· ఉత్సవసఙ్కేతః, अ॰पुं॰संकरजातिभेदे ఒక సంకరజాతి.
उत्साहशक्तिः ఉత్సాహశక్తిః, इ॰ सी॰ राज्ञा शक्तिविशेषे ఉత్సాహ (కర్తవ్య కార్యములయందు స్థిరప్రయత్నరూపమైన) శక్తి.
उदधिसुता ఉదధిసుతా. आ॰ सी॰ लक्ष्म्याम् పాలకడలి బిడ్డ, లక్ష్మీదేవి. –धिसुतः –ధిసుతః, अ॰ पुं॰ चन्द्रे చంద్రుఁడు. –वसितम् –వసితమ్, अ॰ न॰ गृहे ఇల్లు.
उदीच्यवृत्तिः ఉదీచ్యవృత్తిః.इ॰सी॰ वैतालीयभेदे ఒక వైతాళీయచ్ఛందస్సు
उदुम्बरावती ఉదుమ్బరావతీ, ई॰सी॰नदीभिदि ఒకనది.
उन्नतानतः ఉన్నతానతః, अ॰ त्रि॰ बन्धुरे ఎగుడుదిగుడు. ఒడుదుడుకు, చూఁడు. మిట్టపల్లములుగా నుండు స్థానము మొ॥
उपकल्पितः ఉపకల్పితః अ॰ त्रि॰ समर्पिते సమర్పింపఁబడినది. –चरितः –చరితః.अ॰ त्रि॰सेविते సేవింపఁబడినది; लक्षणयाबोधिते లక్షణచే బోధింపఁబడినది. –धाभृतः –ధాభృతః; अ॰पुं॰करभेदे ఒకపన్ను. –धूपितः –ధూపితః. अ॰त्रि॰ धूपिते ధూపమువేయఁబడినది; आसन्नमरणे చావనున్నవాఁడు; पीडिते బాధింపఁబడినవాఁడు; –धूमितः –ధూమితః, अ॰ त्रि॰ जातधूमे పొగలేచినట్టిది; यात्राऽयोग्यदिग्भेदे యాత్రకుఁదగనియొకదిక్కు. –निपातः –నిపాతః, अ॰पुं॰ समं पागमने దగ్గఱకువచ్చుట; हठादागमने హఠాత్తుగా వచ్చుట. –निहितः –నిహితః अ॰त्रि॰ उपनिधित्वेन स्थापिते द्रव्ये దాఁచియుంచిన సొమ్ము; निहिते ఉంచఁబడినది. –पादितः –పాదితః, अ॰ त्रि॰ सम्यक्कथिते చక్కఁగాఁ జెప్పఁబడినది, समर्थिते సమర్థింపఁబడినది. –बृंहितः –బృంహితః, अ॰ त्रि॰वर्धिते బహుళముచేయఁ (వృద్ధిపొందింపఁ)బడినది. –याचितः –యాచితః, अ॰ त्रि॰ स्वेष्टार्थसिद्धये देवाय देये वस्तुनि ఇష్టసిద్ధికై దేవునకీయఁబడుపదార్థము, మ్రొక్కుబడి, प्रार्थिते ప్రార్థింపఁబడినది. न॰प्रार्थनायाम् ప్రార్థన. –योगिता –యోగితా, आ॰ सी॰ आनुकूल्ये ప్రయోజనము. –लक्षितः –లక్షితః, अ॰त्रि॰बोधिते తెలుపఁబడినది; ज्ञाते ఎఱుఁగఁబడినది. –सद्व्रतम् –సద్వ్రతమ్, अ॰ न॰ पयोव्रते పయోవ్రతము; –सम्पत्ति –సమ్పత్తిః. इ॰सी॰ नूतनत्वेन प्राप्तौ క్రొత్తగా ప్రాప్తించుట; अनुरूपात्मभावे సమానమైన రూపమును బడయుట. –हसितम् –హసితమ్, अ॰ न॰ उपहासे ఎగతాళి.
उररीकृतः ఉరరీకృతః, अ॰ त्रि॰ ऊरीकृते 'ఊరీకృతః' చూ –कृतिः –కృతిః, इ॰ सी॰विस्तृतौ విస్తరించుట; अङ्गीकारे అంగీకారము.

थ - सं॰प्र॰ థ - సంప్ర

उक्थम् ఉక్థమ్, अ॰ न॰ स्तोत्रविशेषे ఒక స్తోత్రము; साममन्त्रभेदे ఒక సామమంత్రము; प्राणे ప్రాణము; महाव्रताख्ये यज्ञे प्रधानभूतशस्त्रे మహావ్రతమను యజ్ఞమందు ప్రధానముగానుండు శస్త్రము. पुं॰यज्ञविशेषे ఒక యజ్ఞము.
उक्था ఉక్థా, आ॰सी॰ एकाक्षरवृत्ते ఏకాక్షరవృత్తము; होत्रायां ऋचि హోత్రయను ఋక్కు.

उक्थी ఉక్థీ, न्० पु० शस्त्रस्तावके ఉక్థమను శస్త్రమును స్తుతించువాఁడు; शस्त्रस्तुत्ये ఉక్థమను శస్త్రముచే స్తుతింపఁబడు ఇంద్రాది దేవత.

उत्तस्थूः ఉత్తస్థూః, ऊ० त्रि० उत्थिते లేచినది.

उत्थः ఉత్థః, अ० पु० उत्थाने లేచుట, బయలువెడలుట. त्रि० उत्थिते లేచినట్టిది; जाते పుట్టినట్టిది.

उत्पथः ఉత్పథః, अ० पु० अपमार्गे నిందితమార్గము, తప్పుత్రోవ, मार्ग(धर्म)मतिक्रान्ते మార్గ-(ధర్మ)-ము నతిక్రమించినవాఁడు.

उत्तरपथः ఉత్తరపథః, अ० पु० अर्चिरादिमार्गे అర్చిరాదిమార్గము. —सक्थम् —సక్థమ్, अ० न० ऊरोरुत्तरभागे తొడకు కుడివైపు.

उदमन्थः ఉదమన్థః, अ० पु० जलविलोडने నీళ్లు కెలుకుట.

उदरग्रन्थिः ఉదరగ్రన్థిః, इ० पु० गुल्मरोगे గుల్మరోగము, బల్ల (కడుపులో బల్లపెరుఁగుట).

उदरथिः ఉదరథిః, इ० पु० सूर्ये సూర్యుఁడు; समुद्रे సముద్రము.

उद्गीथ. ఉద్గీథః, अ० पु० प्रणवे ఓంకారము, सामगानावयवभेदे సామగాన-అవయవవిశేషము; पञ्चभागात्मकसाम्नः द्वि (तृ)तीयभागे ఐదుభాగములుగల సామవేదపు ద్వి (తృ)తీయభాగము; साम्नामुद्गाने సామములను బిగ్గరఁగా గానముచేయుట; सामविशेषे ఒకసామము.

उद्ग्रन्थः ఉద్గ్రన్థః, अ० त्रि० बन्धनोन्मुक्ते బంధమునుండి విడువఁబడినవాఁడు. पु० उन्मोचने విడుపు, उत्कृष्टेग्रन्थे ఉత్తమమైన గ్రంథము.

उद्रथः ఉద్రథః, अ० पु० कुक्कुटे కోడి.

उन्मन्थः ఉన్మన్థః, अ० पु० मारणे చంపుట, हिंसने హింసించుట.

उन्माथ. ఉన్మాథః, अ० पु० कूटयन्त्रे వ్యాఘ్రాదులను బట్టెడు బోను మొ. हिंसने హింసించుట.

उपलब्धार्थः ఉపలబ్ధార్థః, अ० त्रि० अनुभूते అనుభవింపఁబడినది. —लब्दार्था —లబ్ధార్థా, आ० सी० आख्यायिकायाम् ఆఖ్యాయిక (కథ). —वसथः —వసథః, अ० पु० ग्रामे గ్రామము; यागपूर्वदिवसे యాగమునకు ముందటిరోజు.

उपस्थः ఉపస్థః, अ० पु० कर्मेन्द्रियभेदे కర్మేంద్రియములలో నొకటి (స్త్రీపురుషుల గుహ్యావయవము). उत्सङ्गे ఒడి, अन्तराले మధ్యప్రదేశము; सर्वाङ्गुलिभिः भूमिमाश्रित्य स्थितौ కాలివ్రేళ్లపైనిలఁబడుట. त्रि० समीपस्थिते దగ్గఱనున్నవాఁడు.

उभयथा ఉభయథా, अव्य० उभयप्रकारे రెండువిధములుగా.

द-सं० प्र० ద-సం। ప్ర

उच्छेदः ఉచ్ఛేదః, अ० पु० विनाशे వినాశము; समूलोत्पाटने మొదలంట పెల్లగించుట; विनाशने నశింపఁజేయుట. —दी —దీ, न्० त्रि० तद्वति అదిగలవాఁడు.

उत्क्लेदः ఉత్క్లేదః, अ० पु० वमनोपस्थिताविवेत्यर्थे వాంతివచ్చినట్లుండుట. —दी —దీ, न्० त्रि० क्लेदकारके తడుపునది.

उत्खेदः ఉత్ఖేదః, अ० पु० छेदने ఛేదించుట.

उत्तरदः ఉత్తరదః, अ० त्रि० प्रत्युत्तरदायिनि ప్రత్యుత్తరమిచ్చువాఁడు. —दिक् —దిక్, श० सी० उत्तरस्यां दिशायाम् ఉత్తరదిక్కు.

उत्तरभाद्रपदा ఉత్తరభాద్రపదా, आ० सी० नक्षत्रविशेषे ఉత్తరభాద్ర *.

उत्तरवादी ఉత్తరవాదీ, न्० त्रि० प्रतिवादिनि ప్రతివాది. —वेदिः —వేదిః, इ० सी० तीर्थभेदे ఒకతీర్థము.

उत्तानपादः ఉత్తానపాదః, అం పుం ध्रुवपितरि ధ్రువుని తండ్రి.

उत्पादः ఉత్పాదః, అం పుం उत्पत्तौ ఉత్పత్తి. త్రిం उत्क्षिप्तपादे ఎదిల్చిన కాళ్లు గలవాఁడు. –दी –దీ, న్ం త్రిం उत्पत्तिमति ఉత్పత్తి గలది, उत्पादके పుట్టించునది.

उदक् ఉదక్, చ్ం త్రిం उदीचिभवे ఉత్తర దిక్కునఁ బుట్టినది; उत्तरदेशभवे ఉత్తర దేశమునఁ బుట్టినది; उत्तरकालोत्पन्ने తరువాతఁబుట్టినది. अव्यं उदञ्च् पदस्य 'ఉదఙ్' చూ। प्रथमापञ्चमीसप्तम्यर्थेषु ఇది ప్రథమా పంచమీసప్తమ్యంతార్థములలో వర్తించును.

उदग्रदन् ఉదగ్రదన్, న్ం త్రిం उच्चदन्तयुक्ते ఎత్తుపళ్లుగలవాఁడు.

उदङ् ఉదఙ్, अव्यं उत्तरदिशि ఉత్తరదిక్కు; उत्तरदेशे ఉత్తరదేశము; उत्तरकाले ఉత్తర కాలము, పిమ్మట. చ్ం త్రిం उदक् इत्यर्थे 'ఉదక్' చూ।

उदन्–दम् ఉదన్–దమ్, న్ంఅంనం उदके నీరు.

उदबिन्दुः ఉదబిన్దుః, ఉం పుం जलबिन्दौ నీటి బొట్టు.

उदृक् ఉదృక్, చ్ంస్త్రీం उत्तमायां ऋचि ఉత్తమ ఋక్కు; उदये ఉదయించుట.

उदर्दः ఉదర్దః, అంపుం रोगभेदे ఒక రోగము.

उद्भिदः ఉద్భిదః, అం త్రిం उद्भेदके పైకి భేదించుకొనివచ్చునట్టిది. పుం तरुगुल्मलतादौ చెట్లుచేమలు మొ

उद्भेदः ఉద్భేదః, అంపుం रोमाञ्चे గగుర్పాటు. उद्भियोत्पत्तौ పైకి భేదించుకొని వచ్చుట; प्रकाशे ప్రకాశము; मेलने కలుపుట.

उद्वेदिः ఉద్వేదిః, ఇం త్రిం उन्नतवेदिके ఎత్తైన అరుఁగులుగలది.

उन्दी ఉన్దీ, ధాం (उनत्ति) क्लेदने తడుపుట

उन्नादः ఉన్నాదః, అం పుం उच्चशब्दे గొప్ప శబ్దము (అఱపు).

उन्मदः ఉన్మదః, అంత్రింउद्गतमदे మదించినవాఁడు.

उन्मादः ఉన్మాదః, అంపుం अनङ्गदशाभेदे ఒక అనంగదశ (చూ): रोगभेदे ఒక రోగము; व्यभिचारिभावभेदे వ్యభిచారిభావ విశేషము; चित्तविभ्रमे ఉన్మా(మ్మా)దము, కయివు, కైవు, తిక్క, త్రిక్క, పిచ్చ, పిచ్చితనము, రింబ, రిమ్మ, వెంగళితనము, వెకలితనము, వెడఁగుతనము, వెఱ్ఱి, వేఁదుఱు, వేలాకోలము, సీసము, పిచ్చి –दी –దీ, న్ం త్రిం तद्वति పిచ్చివాఁడు.

उपदा ఉపదా, ఆం స్త్రీం उत्कोचे లంచము; उपायने కానుక. –दाः –దాః, ఆం త్రిం उत्कोचदातरि లంచమిచ్చువాఁడు. –दिक् –దిక్, శ్ం స్త్రీం विदिशि మూలదిక్కు: –दी –దీ, ఈం స్త్రీం बन्दायाम् బదనిక †; कीटभेदे చెదపురుగు. –दृक् –దృక్, శ్ం త్రిం उपरि स्थित्वा द्रष्टरि పైనుండి చూచువాఁడు, సూర్యుఁడు చంద్రుఁడు మొ

उपपदम् ఉపపదమ్, అం నం पदसमीपपदे పదమునకు సమీపమునందు పదము; शर्मवर्मादिके पदे శర్మవర్మాది వ్యావర్తకపదము; लेशे స్వల్పము; समभिव्याहृतस्वार्थपोषकपदे అర్థపోషకమగు (ప్ర సం మొ) పదము. –पादः –పాదః, అంపుం उपपत्तौ ఉపపత్తి (చూ) –पादी –పాదీ, న్ం త్రిం उपपादनशीले చక్కఁగాఁ జెప్పునట్టివాఁడు. –मर्दः –మర్దః, అం పుం घर्षणे రాయిడి; वधे చంపుట, निन्दायाम् నింద; आलोडने ఆలోడన (చూ)ము; हिंसने హింసించుట; धर्मान्तरोत्पादने ఇతర గుణమును గలుగఁజేయుట; धान्यादेर्निष्पलीकरणे ధాన్యాదులను చెత్తలేకుండ శుభ్రపఱచుట.

उपदृषदम् ఉపదృషదమ్, अव्यं पाषाण इत्यर्थे

జాతియందు; तत्सामीप्ये జాతియొద్ద. —नदम्—दि—నదమ్–ది.अव्यं०नद्यामित्यर्थे నదియందు; नद्याःसामीप्ये నదియొద్ద.

उपलभेदी ఉపలభేదీ, न्ं पुं० पाषाणभेदिनि పిండిబండ దుబ్బు †.

उपवादः ఉపవాదః, अं० पुं० अपवादे నింద. —वेदः —వేదః, अं०पुं० वेदसदृशेषु आयुर्वेदादिषु వేదమువంటివైయగు ఆయుర్వేదము ధనుర్వేదము గాంధర్వవేదము అస్త్రశస్త్ర విద్య. —सदः —సదః, अं०पुं०यागभेदे ఒక యాగము. —सदी —సదీ, ईं०सी० सन्ततौ సంతతి,ధార. —सुन्दः —సున్దః,अं०पुं०दैत्यभेदे ఒకరాక్షసుఁడు.

उरश्छदः ఉరశ్ఛదః, अं०पुं०कवचे కవచము; कुचे స్తనము.

उर्द ఉర్ద, धा० (ऊर्दते) माने क्रीडायां च తూఁచుట (కొలచుట) క్రీడించుట (ఆడుట), आस्वादने చవిచూచుట.

उष्णनदी ఉష్ణనదీ, ईं०सी० वैतरण्याम् వేఁడి యేఱు, వైతరణీనది.

ध - सं० प्रं० ధ - సం ప్ర

उग्रगन्धः ఉగ్రగన్ధః, अं०पुं०चम्पके సంపెంగ†; कट्फले ఉఁడు†; अर्जके తెల్లగగ్గెర†; लशुने వెల్లుల్లి †. नं० रामठे ఇంగువ. —न्धा —న్ధా, आं० सी० अजमोदायाम् ఒక ఓమము †; वचायाम् వస †; छिक्किकायाम् చికిౕక †; अजगन्धिकायाम् వాయింట†

उच्छ्वासरोधः ఉచ్ఛ్వాసరోధః, अं० पुं० यौके ఊపిరికట్టు, ఊపిరిపుచ్చనీక నొప్పించెడిజబ్బు.

उड्याणबन्धः ఉడ్యాణబన్ధః, अं०पुं०उड्डियाणे 'ఉడ్డియాణః' చూ

उत्तब्धः ఉత్తబ్ధః, अं० त्रिं० उत्तम्भिते పైకి లేపఁబడినది, ऊर्ध्वावस्थिते లేచినది, నిలఁబడినది.

उत्सेधः ఉత్సేధః, अं० पुं० औन्नत्ये ఎత్తు, పొడవు,शरीरे శరీరము. त्रिं०उन्नते ఎత్తైనది.

उदधिः ఉదధిః, इं० पुं० समुद्रे మున్నీరు, సముద్రము, घटे కడవ; मेघे మేఘము; सूर्ये సూర్యుఁడు

उदारधीः ఉదారధీః, ईं०पुं० विष्णौ విష్ణువు. सीं०उत्कृष्टबुद्धौ దొడ్డబుద్ధి. त्रिं०तद्वति అది గలవాఁడు.

उद्बद्धः ఉద్బద్ధః, अं० त्रिं० कृतोद्बन्धने ఉరితీయఁ(ఉచ్చువేయఁ)బడినది. —न्धः —న్ధః, अं० पुं० पाशादिना गलादिबन्धने ఉచ్చు, జువ్వ, ఉరి.

उद्बुद्धः ఉద్బుద్ధః, अं०त्रिं० विकसिते వికసించినట్టిది; कृतोद्दीपने सस्कारे ఉద్దీపితమైన సంస్కారము; प्रबुद्धे తెలిసినవాఁడు; जागरिते మేలుకొనినవాఁడు.

उद्बोधः ఉద్బోధః, अं०पुं० अल्पज्ञाने స్వల్పజ్ఞానము; जागृतौ మేలుకువ; स्मृतौ స్మరించుట; संस्कारोद्दीपने సంస్కారము నుద్దీపింపఁజేయుట.

उन्नद्ध ఉన్నద్ధః, अं०त्रिं०उत्कटे అతిశయించినది,उद्बद्धे ఉరితీయఁ(ఉచ్చువేయఁ)బడినది.

उपधा ఉపధా, आं०सी०अमात्यादिपरीक्षायाम् మంత్రిమున్నగువారిని (రాజు) పరీక్షించుట; पदोपान्त्यवर्णे పదములోని చివరివర్ణమునకు వెనుకటి వర్ణము; स्थापने ఉంచుట; छले కపటము, उपाये ఉపాయము; उपाधौ ఉపాధి. —धिः —ధిః, इं० पुं० कपटे కపటము, रथचक्रे రథచక్రము.

उपनिधिः ఉపనిధిః, इं० पुं० समीपेऽन्यस्य रक्षायै विश्वासार्पितवस्तुनि ఇతరుని యొద్ద దాఁచనిచ్చిన సొమ్ము; न्यासे దాఁచనిచ్చుట.

—बन्धः—బన్ధః, अं०पुं०बन्धने బంధించుట; आसनभेदे ఆసన విశేషము; संख्याविशेषेण

सम्बन्धप्रतिपादने సంఖ్యావిశేషముతో సంబంధమును దెలుపుట.

उपरुद्धः ఉపరుద్ధః, అం త్రిం मूत्रादिवेगवति మలమూత్రాదుల వేగముగలవాఁడు; कृतोपरोधे ఉపరోధ(చూ)ము చేయఁబడినది -रोधः -రోధః, అం పుం अनुरोधे అనుసరించుట; आवरणे కప్పుట, प्रतिरोधे అడ్డగించుట. -लब्धः -లబ్ధః, అం త్రిం प्राप्ते పొందఁబడినది, ज्ञाते ఎఱుఁగఁబడినది. -लब्धा -లబ్ధా, ఋం పుం आत्मनि ఆత్మ. త్రిం प्राप्तरि పొందువాఁడు; ज्ञातरि ఎఱుఁగువాఁడు. -लब्धि. -లబ్ధిః, ఇం స్త్రీం बुद्धौ బుద్ధిః प्राप्तौ లభించుట; ज्ञाने తెలివి, వృత్తిజ్ఞానము.

उपाधिः ఉపాధిః, ఇం పుం धर्मचिन्तायाम् ధర్మచింత; कुटुम्बपोषके కుటుంబపోషకుఁడు; विशेषणे విశేషణము; अन्यथा प्रकाशनरूपे कपटे ఒక విధముగా నున్న వస్తువును మఱొక విధముగాఁ గనఁబఱచుటయే స్వరూపముగఁగల కపటము; अन्यस्मिन् स्वधर्मारोपसाधने विशेषणभेदे అన్యమైన దానియందు తన ధర్మము నారోపించుటకు సాధనముగా నుండెడి ఒక విశేషణము; उपलक्षणरूपे विशेषणे ఉపలక్షణరూపమైన విశేషణము; उपनामनि ఉపనామము(శర్మ వర్మాదులు- భట్ట-ఆచార్య మిశ్రాదులు); पदार्थभेदे ఒక పదార్థము, अयथार्थव्यवहृतौ అపత్యవ్యవహారము.

उपालब्धः ఉపాలబ్ధః, అం త్రిం तिरस्कारेण निन्दिते తిరస్కారపూర్వకముగా నిందింపఁబడినది.

उषर्बुधः ఉషర్బుధః, అం పుం अग्नौ అగ్ని.

न २ న 2

उनः ఉనః, అం త్రిం निकृष्टे నీచము, తక్కువది.

उन्नः ఉన్నః, అం త్రిం आर्द्रे తడిసినది; दयापरे దయగలవాఁడు.

न ३ న 3

उच्छन्नम् ఉచ్ఛన్నః, అం త్రిం नष्टे నశించినది; आच्छन्ने కప్పఁబడినది; लुप्तप्राये లుప్తమైనట్టిది.

उच्छिन्नम् ఉచ్ఛిన్నః, అం త్రిం समूलं नाशिते సమూలముగా నాశము చేయఁబడినది; विदलिते ఖండింపఁ(బ్రద్దలు సేయఁ)బడినది.

उच्छूनम् ఉచ్ఛూనః, అం త్రిం वर्धिते వృద్ధి నొందినది; उन्नते ఎత్తైనది.

उज्झनम् ఉజ్ఝనమ్, అం నం त्यागे ఉజ్జగ, ఉజ్జగము, ఉజ్జన, ఉజ్జనము, విడుపు.

उञ्छनम् ఉఞ్ఛనమ్, అం నం उञ्छे 'ఉఞ్ఛః' చూ॥

उड्डीनम् ఉడ్డీనమ్, అం నం पक्षिगतिविशेषे పక్షి యెగురుట. పుం पारवते ఒడ్డీఁడు, పావురాయి.

उत्तानम् ఉత్తానః, అం త్రిం ఇంకువ, దిబ్బ, మిట్ట, మిఱ్ఱు, మెండు, మెట్ట, మెరక, మేడు, వెలిగడ, లోఁతులేనిది, పల్లముగానిది; ऊर्ध्वमुखे వెలికిలినది.

उत्थानम् ఉత్థానమ్, అం నం उद्भवे పుట్టుట; उत्साहे ఉత్సాహము; प्रबोधे మేలుకువ; सेनायाम् సేన, चैत्ये 'చైత్యమ్' చూ। पुस्तके పుస్తకము; प्राङ्गणे ముంగిలి, मलवेगे మలవేగము; तन्त्रे రాజ్యతంత్రము; रणे యుద్ధము; मलोत्सर्जने మలవిసర్జనము; हर्षे సంతోషము; उद्योगे ప్రయత్నము; समाप्तौ సమాప్తి; पुरुषप्रमाणे నిలివెడు; ऊर्ध्वपतने ఎగురుట; ऊर्ध्वभवनचेष्टायाम् లేచుట, నిలఁబడుట, నిలువఁబడుట, నిలుచుట, నిలుచుండుట.

उत्पन्नः ఉత్పన్నః, అం త్రిం जाते పుట్టినవాఁడు, కలిగినది, ఉత్పత్తి (చూ) నొందినది.

उत्सन्नः ఉత్సన్నః, అం త్రిం नष्टे నశించినది;

अल्पायाससाध्ये స్వల్పప్రయాసతో సాధింపఁ దగినది; ऊ छिन्ने 'ఉచ్ఛిన్నః' చూ॥

उदानः ఉదానః,అం పుం कण्ठदेशस्थवायौ కంఠ ప్రదేశమునందుండు వాయువు; नाभौ బొడ్డు; सर्पभेदे ఒక పాము.

उद्घनः ఉద్ఘనః, అం పుం तक्षणसाधने तक्ष्य-काष्ठाधोनिक्षिप्तकाष्ठे దాతికఱ్ఱ, దాతిమ్రాను, దాదుంగ, చెక్కఁబట్టి కొయ్యకు క్రిందవేయు కొయ్య.

उद्दानम् ఉద్దానమ్,అం నం बन्धने కట్టుట. పుం उद्यमे ప్రయత్నము; अन्तिकायाम् పొయ్యి; बडबानले బడబాగ్ని: मध्ये నడుము; लग्ने లగ్నము.

उद्धानम् ఉద్ధానమ్. అం నం अन्तिकायाम् పొయ్యి. త్రిం वमिते క్రక్కఁబడినది; उद्गते బయల్వెడలినది.

उद्ध्मानम् ఉద్ధ్మానమ్, అం నం अन्तिकायाम् పొయ్యి.

उद्यानम् ఉద్యానమ్, అం నం उद्गमे లేచుట; निस्सरणे బయలువెడలుట; प्रयोजने ప్రయోజనము; राज्ञः साधारणे वने నందవనము. సింగారపుఁదోట, హౌసుతోఁట, ఆటతోఁట, ఆరాము, అరియము, అరెము, ఎల్లరు విహరింపఁదగిన రాజోద్యానవనము.

उद्विग्न ఉద్విగ్నః, అం త్రిం क्षुभिते కలఁత నొందినవాఁడు; भीते భయపడినవాఁడు; उद्वेगयुते ఉద్వేగ(చూ)ముగలవాఁడు.

उन्दनम् ఉన్దనమ్. అం నం क्लेदने తడుపుట.

उन्मनाः ఉన్మనాః, సం త్రిం उत्के 'ఉత్కః' చూ —नी —నీ. ఈం సీం योगिनः अवस्था-विशेषे ప్రపంచమును సాక్షిమాత్రుఁడుగా నుండి చూచుచు సంకల్పము నున్మీలించుట చేత సిద్ధించెడి యోగియొక్క ఒక అవస్థ. ఉన్మన్యవస్థ.

उन्मानम् ఉన్మానమ్. అం నం तुलामाने తూఁచుట, తూఁగఁజేయుట, తూనికవేయుట, తూనిక; द्रोणपरिमाणे ద్రోణ (చూ) పరిమాణము; परिमाणे పరిమాణము, తూఁకము, तुलादौ త్రాసు మొ

उपघ्नः ఉపఘ్నః, అం పుం अन्तिकाश्रये సమీపాశ్రయము.

उपानाः ఉపానాః, సం త్రిం कृत्रिमशकटे బొమ్మబండి; पितृसदृशे తండ్రివంటివాఁడు. —नत् —నత్, హం సీం पादरक्षायाम् చెప్పులు.

उशनाः ఉశనాః, సం పుం शुक्राचार्ये శుక్రాచార్యుఁడు.

न ४ న 4

उग्रसेनः ఉగ్రసేనః, అం పుం कंसजनके కంసుని తండ్రి, ఉగ్రసేనుఁడు.

उच्चाटनम् ఉచ్చాటనమ్, అం నం उत्पाटने పీఁకివేయుట; विश्लेषणे వేఱుచేయుట; वैरिण एकदेशानवस्थाकरणे శత్రువు నొకచోట నిలువకుండునట్లు చేసెడి అభిచారవిశేషము. తఱుముట, రొప్పుట, తోలుట; వీచుట. వెడలించుట, వెడలఁబన్నుట, వెలారించుట, వెలారుచుట; వెలార్చుట. వెళ్లఁగొట్టుట, ఉచ్చాటనము; तस्य साधने कर्मणि దానికి సాధనమైన కర్మ.

उच्छादनम् ఉచ్ఛాదనమ్, అం నం उत्सादने నలుఁగుబెట్టుట; अच्छादने కప్పుట.

उज्जय(यि)नी ఉజ్జయ(యి)నీ, ఈం సీం पट्टण-विशेषे అవంతి, ఒకపట్టణము, విక్రమాదిత్యుని రాజధాని.

उज्जासनम् ఉజ్జాసనమ్, అం నం मारणे చంపుట.

उज्जिहानः ఉజ్జిహానః, అం త్రిం उद्गच्छति పైకి ఎగురుచున్నట్టిది.

उज्जीवनम् ఉజ్జీవనమ్. అం నం नाशप्रायतां गत्वा पुनः जीवने తెప్పిఱిల్లుట, जीवने బ్రదుకుట.

उज्ज्वलनम् ఉజ్జ్వలనమ్, అం నం उद्दीप्तौ ప్రజ్వరించుట; वैशद्ये విశదముగానుండుట

उड्डयनम् ఉడ్డయనమ్, అం నం पक्षिणामूर्ध्व गमने పక్షులు పైకెగురుట.

उड्डीयनम् ఉడ్డీయనమ్, అం నం उत्पतने పైకి యెగురుట.

उत्कासनम् ఉత్కాసనమ్, అం నం कफोत्सारणे కఫమును వెడలఁగ్రక్కుట.

उत्कीर्तनम् ఉత్కీర్తనమ్, అం నం सकीर्तने బిగ్గరఁగా కీర్తించుట, సంకీర్తనము.

उत्क्रोशनम् ఉత్క్రోశనమ్, అం నం उत्क्रोशे 'ఉత్క్రోశః' చూ।

उत्खननम् ఉత్ఖననమ్, అం నం उन्मूलने పెల్లగించుట.

उत्तम्भनम् ఉత్తమ్భనమ్, అం నం अवलम्बने ఆశ్రయించుట; तत्साधने ఆశ్రయ సాధనము.

उत्तेजनम्-ना ఉత్తేజనమ్-నా, అం ఆం నం प्रेरणायाम् ప్రేరేపించుట व्यग्रकरणे తీవ్రము చేయుట, उद्दीपने ప్రకాశింపఁజేయుట; तीक्ष्णीकरणे తీక్ష్ణముచేయుట, వాఁడిచేయుట.

उत्तोलनम् ఉత్తోలనమ్, అం నం ऊर्ध्वनयने లేపుట, పైకివేయుట.

उत्थापनम् ఉత్థాపనమ్, అం నం उन्नतीकरणे లేపుట, లేవఁజేయుట, నిలఁబెట్టుట, నిలఁబడునట్లుచేయుట, चालने కదలించుట, प्रबोधने మేలుకొలుపుట, उद्वमने వెళ్లఁగ్రక్కుట.

उत्पतनम् ఉత్పతనమ్, అం నం उत्पत्तौ జన్మించుట; उद्गतौ ఎగురుట, పైకిపోవుట; क्रीडायाम् ఆట; उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ। –लिनी –లినీ, ఈం సీం कैरविण्याम् కలువలుండు సరస్సు; कुवलयसमुदाये కలువల గుంపు कुवलययुतलतायाम् కలువలుగల తీఁగె †. –वनम् –వనమ్, అం నం यज्ञियपात्रादिसंस्कारभेदे యజ్ఞపాత్రాదుల సంస్కార విశేషము.

उत्पाटनम् ఉత్పాటనమ్, అం నం व्रणबाधाभेदे ఒక వ్రణబాధ; उन्मूलने పెల్లగించుట, పీఁకుట, పుచ్చుట, పెకలించుట, పె(మొ)ఱికుట, ఉన్మూలించుట. –दनम् –దనమ్, అం నం उत्पत्तिकरणे ఉత్పాదించుట, ఉత్పత్తి చేయుట. –ना –నా, ఆం సీం भावनायाम् భావన; क्रियायाम् క్రియ, కర్మ.

उत्प्लवनम् ఉత్ప్లవనమ్, అం నం उल्लङ्घने దాఁటుట; उपरिप्लवने ఈఁదుట, తేలియాడుట.

उत्सञ्चनम् ఉత్సఞ్చనమ్, అం నం उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ॥ –र्जनम् –ర్జనమ్, అం నం दाने ఈవి; वर्जने విడుచుట, वैदिकानां क्रियाभेदे వైదికుల ఒక కర్మ.

उत्सादनम् ఉత్సాదనమ్, అం నం समुल्लेखे ఒరపిడిచేయుట, రాచుట; उद्वाहने మోయుట; कषायद्रव्येण देहस्नेहापसारणे నలుఁగుబెట్టుట; उत्सारणे 'ఉత్సారణం' చూ। नाशने నశింపఁజేయుట. पुं लोध्रे లొద్దుగు †. –हनम् –హనమ్, అం నం उत्साहजनने ఉత్సాహముగలిగించుట.

उदञ्चनम् ఉదఞ్చనమ్, అం నం शरावे మూఁత, మూఁకుడు; ऊर्ध्वक्षेपणे ఎగఁజిమ్ముట. त्रिं तद्वति ఎగఁజిమ్మువాఁడు पुं भाण्डे పాత్ర. –धानः –ధానః, అం పుం मेघे మేఘము; घटे కడవ. –पानम् –పానమ్, అం నం कूपे బావి, क्षुद्रजलाशये చెలమ కుంట. –मानः –మానః, అం పుం मानभेदे మాన విశేషము, ఆఢకమునం దేఁబదవవంతు. –यनम् –యనమ్, అం నం उदये ఉదయించుట; समाप्तौ ముగింపు. पुं अगस्त्ये అగస్త్యుఁడు; वृषभराजे వృషభరాజు; वत्सराजे వత్సరాజు; उदयनाचार्ये ఉదయనాచార్యుఁడు. –सनम् –సనమ్, అం నం निरसने నిరసించుట; उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ –स्थानम् –స్థా

నమ్, అం నం उदकप्लाविते स्थाने నీటితో తడుపఁబడిన స్థానము; जलवासे ఉదక నివాసము.

उदासीन: ఉదాసీనః, అం त्रिं विजिगीषोः शत्रुमित्रभूमितोऽव्यवहिते జయింపఁగోరు వానికి శత్రువుగాని మిత్రుఁడుగానికాని వాఁడు; मध्यस्थे తటస్థుఁడు; राजभेदे రాజ విశేషము; उपेक्षके ఊర(మిన్న)కుండు వాఁడు.

उदीचीनम् ఉదీచీనః, అం त्रिं उदक्भवे 'ఉదక్'(చూ) జాతుఁడు (కలిగినది).

उद्घाटनम् ఉద్ఘాటనమ్, అంనం घटीयन्त्रे ఏతాము, రాట్నము; कवाटादीनामपावृतौ ఉద్ఘాటించుట, తెఱప, తెఱచుట, తలుపు మున్నగువానిని తెఱచుట, బయల్పఱచుట; तत्साधने తెఱచెడి సాధనము. —नी —నీ, ఈం సీం उद्घाटनकर्त्र्याम् తెఱచునట్టి స్త్రీ.

उद्दीपनम् ఉద్దీపనమ్, అంనం प्रकाशने ప్రకాశింపఁజేయుట; विभावविशेषे ఉద్దీపింపఁజేయుట, రసాదుల కాలంబనముగా నుండు చేష్ట మొ॥ उत्तेजने 'ఉత్తేజనం' చూ।

उद्धूननम् ఉద్ధూననమ్, అం నం उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ। —पनम् —పనమ్, అం నం धूपकर्मणि ధూపమువేయుట; तत्साधने द्रव्ये ధూపద్రవ్యము, నేయి గుగ్గిలము సంబ రేను మొ। —लनम् —లనమ్, అంనం व्यञ्जनोपकरणचूर्णे కూరలకుపయోగించు పొడి, మసాలా.

उद्बन्धनम् ఉద్బన్ధనమ్, అం నం उद्बन्धे ఉరి, ఉద్బంధించుట.

उद्भावनम् ఉద్భావనమ్, అంనం कल्पने ఉద్భావించుట, కల్పించుట, उत्पादने కలిగించుట; चिन्तने ధ్యానము; उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ

उद्भेदनम् ఉద్భేదనమ్, అంనం उद्भेदे 'ఉద్భేదః' చూ

उद्यमनम् ఉద్యమనమ్, అం నం उत्क्षेपणे 'ఉత్క్షేపణం' చూ उत्तोलने 'ఉత్తోలనం' చూ

उद्यापनम् ఉద్యాపనమ్, అం నం व्रतादीनां समापने వ్రతాదుల సమాప్తి చేయుట, ఉద్యాపనము, వెదలించుట.

उद्वपनम् ఉద్వపనమ్, అంనం दाने ఇచ్చుట, उद्यमने 'ఉద్యమనం' చూ —र्तनम् —ర్తనమ్, అం నం उत्सादने నలుఁగు బెట్టుట; तत्साधनद्रव्ये నలుఁగుబిండి, చిక్క సము, నలుఁగు, నఱుఁగుడు, సున్ని; उद्गमे లేచుట; विलेपने పూఁత, పూయుట; घर्षणे ఒరపిడి, రాచుట, उल्लुण्ठने మఱుఁగు మాట. —र्धनम् —ర్ధనమ్, అంనం अन्तर्हासे లోపలి నవ్వు; वृद्धतासम्पादने వృద్ధి నొందించుట. త్రిం तद्वति వృద్ధినొందించునది. —सनः —సనః, అం త్రిం वस्त्ररहिते వివస్త్రుఁడు, దిగంబరుఁడు —हनम् —హనమ్, అం నం विवाहे వివాహము; उत्तोल्य वहने పైకెత్తికొని మోయుట, ఉద్వహించుట.

उद्वाच(द)नम् ఉద్వాచ(ద)నమ్, అం నం उच्चैरावेदने బిగ్గరఁగా విన్నవించుకొనుట, మొఱ. —सनम् —సనమ్, అం నం मारणे చంపుట; निष्कासने తొలఁగించుట, विसर्जने విడుచుట; संस्कारभेदे ఒక సంస్కారము, ఉద్వాసనము (ఎత్తివేయుట).

उद्वाहनम् ఉద్వాహనమ్ అంనం विवाहे పెండ్లియాడుట, द्विवारकृष्टभूमौ రెండుచాళ్లదున్నిన నేల; उन्नयने పైకెత్తికొనుట; स्थानान्तर नयने తీసికొనిపోవుట; उद्धारणसाधने పైకెత్తెడిసాధనము. —ह(हि)नी —హ(హి)నీ, ఈంసీం रज्जौ త్రాడు.

उद्वेजनम् ఉద్వేజనమ్, అం నం उद्वेगे వ్యాకులత. —ष्टनम् —ష్టనమ్, అంనం हस्तपादयोः

बन्धने హస్తపాదముల బంధించుట; उपश्लेषे ఏకదేశసంబంధము. त्रिं उन्मुक्तबन्धने బంధమునుండి విడువఁబడినవాఁడు.

उन्नमनम् ఉన్నమనమ్. अं नं उन्नये పైకెత్తుట; उन्नतौ ఎత్తు; यन्त्रकर्मभेदे ఒక యంత్రక్రియ. –यनम् –యనమ్, अं नं वितर्के ఊహించుట; उन्नये పైకెత్తుట; पूतभृत्पात्रे పూతభృత్తు. ఒకపాత్ర. त्रिं क्षोभके కలఁతపెట్టునది; उन्नमितनेत्रे కన్నెత్తినవాఁడు

उन्मज्जनम् ఉన్మజ్జనమ్. अं नं प्लवने తేలియాడుట. –थनम् –థనమ్. अं नं हिंसने హింస; उन्मर्दने 'ఉన్మర్దనం' చూ॥ यन्त्रकर्मभेदे ఒక యంత్రకర్మ. त्रिं तद्वति అదిగలవాఁడు. –दनः –దనః, अं त्रिं कामातुरे కామపీడితుఁడు. –थनम् –థనమ్, अं नं मारणे చంపుట, दण्डादिना ऊर्ध्वतः ताडने పై భాగమున దండాదులతో కొట్టుట. ताडनसाधने అట్టి సాధనము.

–र्दनम् –ర్దనమ్, अं नं वायुप्रसादनार्थे व्यापरभेदे వాత పీడానివృత్తికై గ్రుద్దుట तादृशे क्रियाभेदे అట్టి క్రియా విశేషము; तत्साधने द्रव्ये అట్టిదానిసాధనము; उद्घर्षणे 'ఉద్ఘర్షణం' చూ

उन्मादनः ఉన్మాదనః, अं पुं मन्मथबाणविशेषे ఒకమన్మథ బాణము. त्रिं उन्मादकारके ఉన్మాదముఁగలిగించునది.

उन्मीलनम् ఉన్మీలనమ్, अं नं विकसने వికసించుట; चक्षुरादेः पुटभेदे నేత్రాదులఁ దెఱచుట.

उन्मूलनम् ఉన్మూలనమ్, अं नं उद्गतमूलकरणे పెల్లగించుట, పెకలు(లిం)చుట, పెకల్చుట, పెగలుచుట, ఉన్మూలించుట.

उपच्छन्नः ఉపచ్ఛన్నః, अं त्रिं गूढे దాఁచఁబడినది. –जनः –జనః; अं त्रिं उन्नतौ అభివృద్ధిః उत्पत्तौ ఉత్పత్తి; मिथुनसंयोगेन जाते స్త్రీపురుషులకలయికచేఁ గలిగినది. –जानु –జాను, अव्यं जानुसमीपे మోఁకాలియొద్ద. –दानम् –దానమ్, अं नं उपदायाम् 'ఉపదా' చూ –धानम् –ధానమ్. अं नं शिरोधाने ఒరగు, ఒఱగు, ఒరగుబిల్ల (ళ్ల), ఒఱుగు, తలగడ, తలయంపి, తలాటి, తలాడ, తలాఁడు, తలాఁపి, తలాఁపు, తల్లడ, తల్లపి, దురాడము, బాలీసు, బిల్ల, లోడు; उपबर्हणे దిండు, ద్రిండు, బటువు, బటువుబిల్ల, సురమాలి; विषे విషము, विशेषणे విశేషణము; समीपस्थापने దగ్గఱనుంచుట; मन्त्रभेदे మంత్ర విశేషము; प्रणये ప్రేమ; व्रतभेदे వ్రతవిశేషము, विशेषे విశేషము. –पत्नी –పత్నీ; ईं स्त्रीं भोगस्त्रियाम् ఉంపుడము, తొడుసు, ఉంపుటాలు. –पन्नम् –పన్నమ్, अं त्रिं प्राप्ते ప్రాప్తమైనది; युक्तियुक्ते యుక్తియుక్తము सत्कारयुक्ते సంస్కారము గలది; उत्पन्ने పుట్టినది. –मानम् –మానమ్, अं नं अलङ्कारभेदे ఒకయలంకారము, उपमायाम् పోలిక, కయివడి(కన్), కవుడవు, కైవడి, కైవశీ, చాయ, పురుడు, పోని, పోలిక, మాడ్కిన్, మాదిరి. –वनम् –వనమ్, अं नं आरामे తోఁట. अव्यं वनसमीपे इत्यर्थे వనముదగ్గఱ; वने इत्यर्थे వనమునందు. –शुनम् –శునమ్, अव्यं शुनके इत्यर्थे కుక్కయందు; शुनकसमीपे इत्यर्थे కుక్కయొద్ద. –सन्नः –సన్నః, अं त्रिं उपस्थिते సమీపమున నున్నవాఁడు; समीपगते దగ్గఱకు వచ్చినవాఁడు; उपसेवके సమీపించి సేవచేయువాఁడు; अनुकूले అనుకూలుఁడు. –स्थानम् –స్థానమ్, अं नं उपेत्य स्थितौ సమీపించియుండుట, अनुसधाने స్మరించుట, उपसेवने సమీపించి సేవించుట, ఉపాసించుట; उपसमर्पणे సమీపించి సమర్పించుట; आनती-

करण योपस्थितौ నమస్కరింపసమీపించుట; समीपस्थाने సమీపస్థానము; उपासनाधारे गृहादौ ఉపాసనాధారమైన గృహము మొ

–हन्तुः –హన్తృః, उ० त्रि० उपहन्तरि నాశముచేయువాఁడు. –ह्वानम् –హ్వానమ్, अ०न० आह्वाने పిలుచుట, आवाहने 'ఆవాహనమ్' చూ।

पाख्यानम् ఉపాఖ్యానమ్, अ०न० पूर्ववृत्तकथने పూర్వ చరిత్ర కథనము; विशेषकथने విశేషించి చెప్పుట, ग्रन्थभेदे ఉపాఖ్యానప్రతిపాదకమైన గ్రంథవిశేషము; कथने చెప్పుట

–ञ्जनम् –ఞ్జనమ్, अ० न० लेपने అలుకుట పూయుట. अञ्जनाधारे हस्तादौ అలుకనాధారమైన హస్తము మొ

पादानम् ఉపాదానమ్, अ० न० ग्रहणे గ్రహించుట; कार्यान्विते कारणे ఘటశరావాదులకు మృత్తిక కటక ముకుటాదులకు సువర్ణము ఇత్యాది కార్యముతోఁగూడిన కారణము; तुष्टिभेदे ఆధ్యాత్మికమైన ఒక తుష్టి; प्रत्याहारे ఇంద్రియనిగ్రహము.

पायनम् ఉపాయనమ్, अ० न० उपगमने సమీపించుట, उपहारे 'ఉపహారః' చూ

–सनम् –సనమ్, अ० न० धनुर्विद्याभ्यासे విలువిద్య నేర్చుకొనుట; ध्याने ధ్యానము సేవనే సేవచేయుట, मनने మననము; आसने కూర్చుండుట. –सना –సనా, आ० स्त्री० सेवायाम् సేవ, ध्याने ధ్యానము. –सीनः –సీనః, अ० त्रि० समीपस्थे దగ్గఱనున్నవాఁడు; कृतोपासने ఉపాసనచేసినవాఁడు.

उमावनम् ఉమావనమ్, अ०न० पुरभेदे కోటితపురము.

उल्लङ्घनम् ఉల్లఙ్ఘనమ్, अ० न० अतिक्रमणे అతిక్రమించుట, దాఁటుట. –सनम् –సనమ్, अ० न० उल्लासे ఉల్లాసము; रोमाञ्च గగుర్పాటు.

ल्लापनम् ఉల్లాపనమ్, अ० न० वृत्यादिना व्याख्याने వృత్తిమున్నగువానితో వ్యాఖ్యానించుట.

उल्लुञ्चनम् ఉల్లుఞ్చనమ్, अ०न० कृन्तने కత్తిరించుట, उन्मूलने పెకలించుట. –ण्ठनम् –ణ్ఠనమ్, अ० न० उल्लुण्ठायाम् మఱుఁగుమాట.

उल्लेखनम् ఉల్లేఖనమ్, अ० न० वमने వాంతి; खनने త్రవ్వుట; इदं कर्तव्यमित्यादिनाखसंकल्पितार्थप्रतिपादकवाक्योच्चारणे ఇది కర్తవ్యము అని తాను సంకల్పించిన అర్థమును దెలియఁజేయు వాక్యము నుచ్చరించుట; चिह्नकरणे గీయుట గుర్తువేయుట; घर्षणे ఒరపిడి, రాయిడి.

उह्यमानः ఉహ్యమానః, अ० त्रि० क्रियमाणवहने మోయఁబడుచున్నట్టిది.

न ५ న 5

उड्डीयमानः ఉడ్డీయమానః अ०त्रि० उड्डयनं कर्तरि ఎగురుచున్నట్టిది. त्रि०तच्छीले అట్టి స్వభావముగల పిట్ట మొ।

उत्पाद्यमान. ఉత్పాద్యమానః, अ०त्रि० क्रियमाणोत्पादने పుట్టింపఁబడుచున్నట్టిది.

उदगयनम् ఉదగయనమ్, अ०न० उत्तरायणे ఉత్తరాయణము.

उद्विग्नमनाः ఉద్విగ్నమనాః, स०त्रि० सोद्वेगहृदये కలఁతనొందిన మనస్సుగలవాఁడు.

उपक्रोशनम् ఉపక్రోశనమ్, अ०न० निन्दायाम् నిందించుట. –गमनम् –గమనమ్, अ०न० उपगमे 'ఉపగమః' చూ। –गूहनम् –గూహనమ్, अ०न० आलिङ्गने కౌఁగలించుకొనుట. –घातिनी –ఘాతినీ, ई० स्त्री० वेहद्गर्भायाम् ఈచుకపోయిన ఆవు మొ। –च्छन्दनम् –చ్ఛన్దనమ్, अ०न० सान्त्वेनप्रार्थने మధురవాక్కులతో ప్రార్థించుట; उपमन्त्रणे ఉపమంత్ర

ఱ(మా)ము. —जीवनम् —జీవనమ్, అం నం जीविकायाम् వృత్తి, वृत्त्याद्यर्थमाश्रये జీవనమునకై ఆశ్రయించుట. —ढौकनम् —ఢౌకనమ్, అం నం उपहारे 'ఉపహారః' చూ —तापनम् తాపనమ్, అం త్రిం सन्तापकरे సంతాపమును కలిగించునది.

उपनयनम् ఉపనయనమ్, అం నం द्विजत्वप्रापके संस्कारभेदे ద్విజత్వమును గలిగించెడి యొకసంస్కారము, వడుగు, వడువు, समीपप्रापणे సమీపమునకుఁ దీసికొనిపోవుట; कर्मभेदे ఆ యా విద్యాగ్రహణసాధనమైన కర్మవిశేషము. —नहनम् —నహనమ్, అం నం बन्धने బంధించుట; तत्साधने वस्त्रादौ కట్టుకొనెడివస్త్రము మొ —नायनम् —నాయనమ్, అం నం उपनयने వడుగు. —नाहनम् —నాహనమ్, అం నం श्लेपादिबन्धने వ్రణములకు ఉపయోగించెడి మలామ మొ —निधानम् —నిధానమ్, అం నం उपनिधौ 'ఉపనిధిః' చూ —पादनम् —పాదనమ్, అం నం सम्यक्कथने చక్కఁగాఁ జెప్పుట; युक्त्यासमर्थने యుక్తితో సమర్థించుట; प्रापणे పొందించుట. —प्रदानम् —ప్రదానమ్, అం నం उत्कोचे లంచము; दानोपाये దానోపాయము. —यमनम् —యమనమ్, అం నం संयमने సంయమము; अग्नेरधस्स्थापने అగ్నిక్రింద నుంచుట, बन्धनसाधने బంధనసాధనము దర్భ మొ। विवाहे పెండ్లి —यमिनी —యమినీ, ఈం సీం अग्न्याधानाङ्गसिकतादौ అగ్న్యాధాన సాధనమైన యిసుక మొ॥ —याचनम् —యాచనమ్, అం నం प्रार्थनायाम् ప్రార్థించుట, యాచన. —रितनः —రితనః, అం త్రిం ऊर्ध्वभवे పైనఁగలిగినది. —लेपनम् —లేపనమ్, అం నం उपलेपे 'ఉపలేపః' చూ। —वर्णनम् —వర్ణనమ్, అం నం सम्यक् कीर्तने చక్కఁగా కీర్తించుట. —वर्तनम् —వర్తనమ్, అం నం देशे దేశము; सजलस्थले నీళ్లుగల ప్రదేశము. —वासनम् —వాసనమ్, అం నం उपसेवने 'ఉపసేవనమ్' చూ। —वाहनम् —వాహనమ్, అం నం समीपनयने దగ్గఱకుఁ దీసికొనిపోవుట. —वेशनम् —వేశనమ్, అం నం स्थितौ కూర్చుండుట; स्थापने నిలువఁబెట్టుట. —व्याख्यानम् —వ్యాఖ్యానమ్, అం నం विस्पष्टकथने మిగుల స్పష్టముగాఁ జెప్పుట; फलमाहात्म्योपासनाप्रकारादिकथने ఫలము మాహాత్మ్యము ఉపాసనము వీని ప్రకారమును జెప్పుట. —शमनम् —శమనమ్, అం నం उपशमे ఉపశమ(మా)ము; निवारणे అడ్డగించుట. —शिङ्घनम् —శింఘనమ్, అం నం आघ्राणे వాసనచూచుట. —संख्यानम् —సంఖ్యానమ్, అం నం सूत्रानुक्तस्य अर्थस्य वार्तिकाद्यैःकथने సూత్రమునఁ జెప్పఁబడని యర్థమును వార్తికాదులచేఁ జెప్పుట; वाक्यभेदे ఒకవాక్యము. —सव्यानम् —సంవ్యానమ్, అం నం अधोंशुके దోవతి, కట్టుబట్ట. —सदनम् —సదనమ్, అం నం सेवायाम् సేవ, अनुगमनेन प्राप्तौ అనుసరించుటచే లభించుట. अव्यं सदनसामीप्ये ఇంటియొద్ద सदने इत्यर्थे ఇంటియందు. —सम्पन्नः —సమ్పన్నః, అం త్రిం प्राप्ते లభించినట్టిది; मृते మరణించినట్టిది. —सर्जनम् —సర్జనమ్, అం నం अप्रधाने ప్రధానము గానిది; उत्पाते ఉత్పాతము; संमार्गसाधने తుడిచెడి సాధనము; शब्दभेदे శబ్దవిశేషము. —सेचनम् —సేచనమ్, అం నం उपसेके 'ఉపసేకః' చూ उपदंशे ఊరుఁగాయ; आहुतिसाधने ఆహుతి సాధనము త్రిం उपसेचके జలాదులచే మృదువుగాచేయువాఁడు. —सेवनम् —సేవనమ్, అం నం उपभोगप्रसङ्गे అనుభవింపఁగోరిక; अत्यासक्तौ మిక్కిలి యిచ్ఛ; सेवने సేవించుట. —स्त(ष्ट)म्भनम् —స్త(ష్ట)

మ్బనమ్, అంనం आलम्बने పట్టు, स्थितौ నిలుచుట; सहकारे సాహాయ్యము. –स्थापनम् –స్థాపనమ్. అంనం उपस्थितिजनने ఉపస్థితి(చూ)కలిగించుట. त्रिं तद्वति అది గలది. –स्पर्शनम् –స్పర్శనమ్, అం నం उपसर्शे 'ఉపస్పర్శః' చూ

उपाध्यायानी ఉపాధ్యాయానీ, ईं सीं उपाध्यायस्य भार्यायाम् ఒజ్జసాని, సోమిదమ, ఉపాధ్యాయుని భార్య. –लम्भनम् –లమ్భనమ్, అంనంउपालम्भे 'ఉపాలమ్భః' చూ —वर्तनम्–పవర్తనమ్, అం నం पुनरागमने మఱలివచ్చుట; भूमौलुठने నేలపైపొర్లాడుట.

न-सं प्रं న-సం ప్ర

उच्छिष्टचाण्डालिनी ఉచ్ఛిష్టచాణ్డాలినీ, ईंसीं मातङ्गदेवीमूर्तिभेदे మాతంగి దేవియొక్క ఒకమూర్తి.

उच्छिष्टभोजनः ఉచ్ఛిష్టభోజనః, అంత్రిం यज्ञशिष्टाशिनि యజ్ఞశేషమును భుజించువాఁడు. –मोदनम् –మోదనమ్, అం నం मधूच्छिष्टे మైనము.

उत्तमफलिनी ఉత్తమఫలినీ, ईंसीं दुग्धिकायाम् చిఱుపాల †. –रफल्गुनी –రఫల్గునీ, ईंसीं नक्षत्रविशेषे ఉత్తర ✱.

उत्पादशयनः ఉత్పాదశయనః, అంపుంटिट्टिभे లకుముకి పిట్ట, शिशौ శిశువు.

उत्साहवर्धनः ఉత్సాహవర్ధనః, అంపుంवीररसे వీరరసము.

उद्गारशोधनः ఉద్గారశోధనః, అం పుం कृष्णजीरके నల్లజిలకఱ †.

उपनिबन्धनम् ఉపనిబన్ధనమ్. అంనంसंपादन साधने సంపాదించు సాధనము; ग्रथने కూర్చుట. –निवपनम् –నివపనమ్. అం నం समिदाधानादिक्रियायाम् సమిధలనుంచుట మున్నగు క్రియ. –निवेशनम् –నివేశనమ్, అం నం निवासने నివసింపఁజేయుట; स्थापने నిలుపుట, निवेशने ప్రవేశపెట్టుట. –संयमनम् –సంయమనమ్. అం నంसम्यक्बन्धने చక్కఁగా బంధించుట, तत्साधने దాని సాధనము. –समाधानम् –సమాధానమ్, అం నం राशीकरणे రాశిగా చేయుట; समिधः प्रक्षिप्य ज्वालने సమిధలు వేసి ప్రజ్వలింపఁజేయుట.

उभयवेतनः ఉభయవేతనః, అం పుం दूतभेदे తన ప్రభువునుండియు రహస్యముగా శత్రురాజునుండియు జీతముఁ దీసికొనెడి యొక దూత.

प-सं प्रं ప-సం ప్ర

उडु (डू) पः ఉడు (డూ) పః. అం ప్రం प्लवे కట్టుమ్రాను, తె(తే)టిక, తేపిక, తెప్ప, తేప, ఒక పడవ, चर्मावनद्धनौके తోలు గప్పిన పడవ. पुं चन्द्रे చుక్కల ఱేఁడు, చంద్రుఁడు.

उडुपुष्पम् ఉడుపుష్పమ్, అం నం जपायाम् దాసనము †.

उत्कम्पः ఉత్కమ్పః, అంపుంउत्कम्पने వణఁకిపోవుట. त्रिंतद्वति అదిగలవాఁడు.

उत्तरभाद्रपत् ఉత్తరభాద్రపత్, द्वंसीं उत्तरभाद्रपदायाम् ఉత్తరభాద్ర ∴.

उत्सर्पी ఉత్సర్పీ. नंत्रिंऊर्ध्वं प्रसारिणि పైకి వ్యాపించునది; अतिशयिते అతిశయించినది.

उत्क्षेपः ఉత్క్షేపః, అం పుం ऊर्ध्वक्षेपणे పైకిఁ జిమ్ముట. त्रिंतद्वति పైకిఁ జిమ్మువాఁడు.

उद्वापः ఉద్వాపః,అంపుంउत्पाटने పెకలించుట; उद्धरणे ఉద్ధరించుట; उत्क्षेपे ఎగురఁగొట్టుట; संचीयमाने ప్రోగుచేయఁబడునట్టిది; मुण्डने గొఱుగుట.

उद्वेपः ఉద్వేపః, అం పుంउत्कम्पे 'ఉత్కమ్పః' చూ।

उप ఉప. अव्यं हीनार्थे తేమి తక్కువ; अन्तिके సమీపము; आरम्भे ప్రారంభము; दाने ఈవి; सादृश्ये సామ్యము; व्याप्तौ వ్యాపించుట; पूजायाम् పూజ; आचार्यकरणे ఆచార్యకృత్యము; शक्तौ సామర్థ్యము; दोषे దోషము; अधिके ఎక్కువ; मरणे చావు; अत्यये అతిక్రమించుట; सामीप्ये దగ్గఱ; सतोगुणान्तराधाने సంస్కారము గలిగించుట; निदर्शने నిదర్శనము; क्रियाभेदे క్రియావిశేషము; वीप्सायाम् వీప్స(చూ): अध्ययने చదువు.

उपकूप: ఉపకూపః, अंपुं आहावे 'ఆహావః' చూ। –कूपम् –కూపమ్, अव्यं कूपसामीप्ये బావి యొద్ద; कूपे इत्यर्थे బావియందు. –जल्पी –జల్పీ, नं त्रिं उपदेशके ఉపదేశించువాఁడు. –जाप: –జాపః, अं पुं भेदोपाये భేదోపాయము, उपांशुजपे ఉపాంశు(చూ) జపము. –ताप: –తాపః, अं पुं पीडने బాధించుట; रोगे రోగము; तापे తాపము; त्वरायाम् తొందర; अशुभे అశుభము. –तापी –తాపీ, नं त्रिं तद्वति అది గలవాఁడు.

उपनिक्षेप: ఉపనిక్షేపః, अंपुं उपनिधौ 'ఉపనిధిః' చూ॥

उपपू: ఉపపూః, रं सीं शाखानगरे పేట. –पृक् –పృక్, चं त्रिं समीप्येन संपृक्ते సమీపముగా తడుపఁబడినది.

उपलेप: ఉపలేపః, अंपुं उपलेपने పూయుట అలుకుట; सर्वेन्द्रियावसादने అన్ని యింద్రియములు శిథిలమగుట. –क्षेप: –క్షేపః, अं पुं आक्षेपे ఆక్షేపము; समीपे निक्षेपणे దగ్గఱనుంచుట. –सर्पी –సర్పీ, नं त्रिं समीपगन्तरि సమీపించువాఁడు.

उलपम् ఉలపమ్, अंनं गुल्मिन्याम् పొద†. नं उलुपे 'ఉలపః' చూ॥

उलप: ఉలపః, अं पुं तृणभेदे మృదువుగా నుండెడి యొక తృణము

उलूपी ఉలూపీ, नंपुं शिशुमारे పెడకమొసలి; शिशुके ఉలస. ఉలచమీను. ईं सीं नागकन्याभेदे అర్జునుని భార్య. ఒకనాగకన్య.

उषप: ఉషపః, अं पुं सूर्ये సూర్యుఁడు; अग्नौ అగ్ని.

उष्मपा: ఉష్మపాః, आंपुं पितृगणविशेषे ఒక పితృగణము.

ब బ

उत्पलशारिबा ఉత్పలశారిబా, आं सीं गोप्याम् మామెన †.

उत्पिब: ఉత్పిబః, अं त्रिं उद्धृत्य पायिनि ఎత్తిత్రాగువాఁడు.

उम्बी ఉమ్బీ, ईं सीं यव(गोधूम)भक्ष्यभेदे యవ(గోదుమ)ల కుడుము.

उरुबु: ఉరుబుః, उं पुं एरण्डे ఆముదము†.

उल्बम् ఉల్బమ్, अंनं जरायौ మావి; गर्ते గుంట.

भ భ

उज्जृम्भ: ఉజ్జృమ్భః, अं पुं विकासे వికాసము; स्फुटने విచ్చుట; जृम्भे ఆవులింత. त्रिं प्रकाशान्विते ప్రకాశముగలది; उज्जृम्भायुते ఉజ్జృంభ(చూ) గలది. –म्भा –మ్భా, आं सीं विकासे వికాసము; जृम्भे ఆవులింత.

उत्तमाम्भ: ఉత్తమామ్భః, सं नं तुष्टिविशेषे తొమ్మిదివిధములైన తుష్టులలో నొకటి.

उद्ग्राभ: ఉద్గ్రాభః, अंपुं उद्ग्राहे 'ఉద్గ్రాహః' చూ।

उद्भित् ఉద్భిత్, दं पुं यागविशेषे ఒకయాగము. त्रिं तरुगुल्मलतादौ భూమిని పెల్లగించుకొని పుట్టెడి చెట్లు చేమలు మొ

उपकुम्भम् ఉపకుమ్భమ్, अव्यं॰ कुम्भसामीप्ये కడవయొద్ద; कुम्भे इत्यर्थे కడవయందు.

उपभृत् ఉపభృత్, त्‌॰ सी॰ स्रुग्भेदे होमपात्रे ఒక హోమపాత్ర (స్రుక్కు).

उपलम्भः ఉపలమ్భః, अ॰पुं॰लाभे లాభము; ज्ञाने జ్ఞానము. –ष्टम्भः –ష్టమ్భః, अ॰पुं॰ पतनप्रतिरोधे ఊఁత, ఆసరా; आलम्बने ఊఁతగొనుట; आडम्बरे ఆడంబరము, आधिक्ये ఎక్కువ. न॰स्तम्भे స్తంభము. –स्तम्भः –స్తమ్భః, अ॰पुं॰उपष्टम्भे 'ఉపష్టమ్భః' చూ। स्थितौ నిలఁబడుట; सहकारे సాయము.

उपालम्भः ఉపాలమ్భః, अ॰ पुं॰ दुर्वाक्ये దూషించుట; परपक्षदूषणे ఇతర పక్షము వాక్షేపించుట; निन्दापूर्वके तिरस्कारे నిందాపూర్వకముగా తిరస్కరించుట.

उभ ఉభ, धा॰ (उभति) पूरणे నింపుట.

उभे–भौ ఉభే–భౌ, अ॰त्रिं॰द्वि॰द्वयोः ఇద్దఱు రెండు.

उम्भः ఉమ్భ, धा॰ (उम्भति) पूरणे నింపుట.

उम्भिः ఉమ్భిః, इ॰त्रिं॰पूरके నింపునది.

उल्लाभः, ఉల్లాభః, अ॰पुं॰उल्लोचे 'ఉల్లోచః' చూ

म २ మ 2

उन्मा ఉన్మా. आ॰सी॰ ऊर्ध्वमाने తూఁచుట.

उमा ఉమా, आ॰ सी॰ पार्वत्याम् పార్వతి, अतस्याम् అగిసె †, हरिद्रायाम् పసుపు†; कीर्तौ కీర్తి; कान्तौ కాంతి; शान्तौ శాంతి.

उष्मः ఉష్మః, अ॰ पुं॰ ग्रीष्मे ऋतौ గ్రీష్మ ఋతువు, आतपे ఎండ; स्वेदे చెమట, ఉక్క.

उष्मा ఉష్మా. न्‌॰पुं॰ऊष्मणि 'ఊష్మా' చూ

म ३ మ 3

उत्क्रमः ఉత్క్రమః, अ॰पुं॰ व्युत्क्रमे విలోమ (విపరీత) క్రమము; उत्क्रान्तौ 'ఉత్క్రాన్తిః' చూ।

उत्तमः ఉత్తమః, अ॰ पुं॰ हरौ విష్ణువు, ध्रुवसोदरे ధ్రువుని తమ్ముఁడు, तृतीयमनौ మూఁడవమనువు, वैशिकाख्यनायके వైశికుఁడనెడి నాయకుఁడు त्रिं॰उत्कृष्टे శ్రేష్ఠుఁడు, మిన్న, మేటి; अन्त्ये చివరిది. सं॰ त्रिं॰ तमोऽतीते తమస్సు నతిక్రమించినది. –मा –మా, आ॰सी॰ अहितकारिण्यपि प्रिये हितकारिण्यां नायिकायाम् ప్రియుఁడు తనకు అపకారముచేసినను ప్రియము నే చేసెడి నాయిక; दुग्धिकायाम् చిఱుపాల †. उत्कृष्टस्त्रियाम् ఉత్తమురాలు. –माम् –మామ్, अव्य॰ उत्तरामित्यर्थे 'ఉత్తరామ్' చూ

उद्गमः ఉద్గమః, अ॰पुं॰उद्भवे పుట్టుక; ऊर्ध्वगमने పైకిఁబోవుట; उदये ఉదయించుట; उन्नतौ అభివృద్ధి.

उद्दामः ఉద్దామః, अ॰ त्रिं॰ महति గొప్పది; बन्धरहिते బంధములేనిది; निर्गले అడ్డులేనిది; गम्भीरे లోఁతైనది. पुं॰ वरुणे వరుణుఁడు; पञ्चचत्वारिंशदक्षरवृत्ते 45 అక్షరములుగల వృత్తము.

उद्भ्रमः ఉద్భ్రమః; अ॰ पुं॰ समन्तात् भ्रमणे అంతటను తిరుగుట; उद्वेगे వ్యాకులత.

उद्यमः ఉద్యమః, अ॰ पुं॰ उद्योगे జతనము, ప్రయత్నము; प्रयासे పరిశ్రమ; उत्तोलने పైకెత్తుట.

उद्यामः ఉద్యామః, अ॰ पुं॰ पाशे పాశము త్రాడు.

उपमः ఉపమః, अ॰त्रिं॰ उपमेये పోల్చఁదగినది; समीपे సమీపము. –मा –మా, आ॰ सी॰ अलङ्कारभेदे ఒక అర్థాలంకారము सादृश्ये పోలిక; उपमानप्रमाणे ఉపమాన ప్రమాణము. –मात् –మాత్, द्‌॰ सी॰

स्थूणायाम् కట్టుఁగంబము.

उत्त्रिमः ఉత్త్రిమః, అం త్రిం वपनजाते వపన(ము)మువలనఁ గలిగినది.

म ४ మ 4

उच्चैस्तमाम् ఉచ్చైస్తమామ్, अव्यं औन्नत्यातिशये మిక్కిలిఅధికము(హెచ్చు)గామిక్కిలి పైఁగా మిక్కిలిబిగ్గరఁగా. –मः –మః, అం త్రిం अत्युन्नते మిక్కిలి యున్నతము.

उदग्भूमः ఉదగ్భూమః, అం త్రిం उत्कृष्ट(उन्नत) भूमिके देशे మంచి (ఉన్నత) భూమి గల దేశము.

उदुत्तमः ఉదుత్తమః, అం త్రిం अत्युत्तमे మిక్కిలి యుత్తముఁడు.

उपक्रमः ఉపక్రమః, అం పుం प्रथमे प्रारम्भे తొలుత మొదలుపెట్టుట, ఉపక్రమించుట. ज्ञात्वा आरम्भे ఎఱిఁగి ప్రారంభించుట; सामाद्युपाये సామదానాది-ఉపాయము; चिकित्सायाम् వైద్యము, विक्रमे పరాక్రమము; धर्माद्यैः परीक्षणे ధర్మ-అర్థాదులచేత పరీక్షించుట; षड्विधलिङ्गेष्वन्यतमे తాత్పర్యమును నిర్ణయించెడి ఒక హేతువు. షడ్విధ లింగములలో మొదటిది; आरभ्यमाणे ఆరంభింపఁబడునది. –गमः –గమః, అం పుం अङ्गीकृतौ అంగీకరించుట; समीपगमने సమీపించుట, ज्ञाने జ్ఞానము. –धर्मः –ధర్మః, అంపుం हीनधर्मे అప్రధాన ధర్మము –नाम –నామ, న్ంనం उपाह्वये ఇంటిపేరు. త్రిం तद्वति అదిగలది. –यमः –యమః, అంపుం विवाहे వివాహము. –यामः –యామః, అంపుం यज्ञपात्रभेदे ఒక యజ్ఞపాత్ర; तद्देवे దాని దేవత, विवाहे వివాహము. –रमः –రమః, అం పుం वैराग्ये వైరాగ్యము; नाशे నశించుట; निवृत्तौ మఱలుట. నం उपरतौ ఉపరతి. –रामः –రామః, అంపుం उपरमे 'ఉపరమః' చూ. संन्यासे సంన్యాసము. –रामम् –రామమ్. अव्यं रामसामीप्ये రాముని యొద్ద. –शमः –శమః, అంపుం इन्द्रियाणां संयमे ఇంద్రియ నిగ్రహము; वैराग्ये వైరాగ్యము, रोगोपद्रवशान्तौ రోగము ఉపద్రవము-వీని శాంతి; निवृत्तौ మఱలుట.

उपाकर्म ఉపాకర్మ, న్ంనం कर्मभेदे సంవత్సరాంతమున మరల వేదాధ్యయనము చేయుటగల (అధీత వేదములు తేజోవంతములగుటకై చేయు) ఒక కర్మ; उपाकरणे 'ఉపాకరణమ్' చూ –गमः –గమః, అంపుం उपगमे 'ఉపగమః' చూ॥

उपोत्तमम् ఉపోత్తమమ్, అం త్రిం उपान्त्ये 'ఉపాన్త్యమ్' చూ॥

उरुक्रमः ఉరుక్రమః, అం పుం विष्णौ వామనమూర్తియగు విష్ణువు; ऋषभदेवे ఋషభదేవుఁడు.

उशत्तमः ఉశత్తమః, అం త్రిం कामयमाने కోరుచున్నవాఁడు.

उष्णरश्मिः ఉష్ణరశ్మిః, ఇం పుం सूर्ये వేఁడివెలుఁగు, ఇవము సూడు, చలిదాయ, సూర్యుఁడు.

म-सं०प्रं మ-సం।ప్ర।

उत्तरपश्चिमा ఉత్తరపశ్చిమా, ఆం సీం वायुकोणे వాయుమూల. –मः –మః, అంపుం तद्देशे దానికి సంబంధించిన దేశము. త్రిం तत्र वर्तिनि అందుండువాఁడు.

उन्नतभूमिः ఉన్నతభూమిః, ఇంసీం उन्नतायां क्षितौ మిట్ట, మిఱ్ఱు, మెరక, ఎత్తైన నేల.

उपमेयोपमा ఉపమేయోపమా, ఆంసీం अलङ्कारभेदे ఒక యలంకారము.

उपसंयमः ఉపసంయమః, అంపుం उपसंहारे ఉపసంహరించుట, ముగింపు; सम्यक्नियमे

చక్కఁగానియమించుట, बन्धने బంధించుట.

उष्णोपगमः ఉష్ణోపగమః, అం పుం ग्रीष्मेऋतौ గ్రీష్మ ఋతువు.

य २ య 2

उक्थ्यः ఉక్థ్యః, అం త్రిం शास्त्रस्तुते ఉక్థ మను శస్త్రముతో స్తుతింపఁదగినవాఁడు. उक्थसाधने शस्त्रे ఉక్థసాధనమైన శస్త్రము.

उख्यम् ఉఖ్యమ్, అం త్రిం उखासंस्कृते కుండలో వండిన (సంస్కరించిన) పదార్థము.

उज्ज्यम् ఉజ్జ్యమ్, అం నం आरोपितज्याके धनुषि ఎక్కువెట్టఁబడిన విల్లు.

उथ्यः ఉథ్యః, అం పుం नदे నదము.

उप्यम् ఉప్యమ్, అం త్రిం वपनीये విత్తఁదగిన వడ్లు మొ॥

उम्यम् ఉమ్యమ్, అం నం अतसीभवनोचित-क्षेत्रे అగిసెచెట్లు పెరిగెడిపొలము.

य ३ య 3

उच्चयः ఉచ్చయః, అం పుం नीव्याम् కోక ముడి; पुष्पादिच्छेदने పుష్పాదులఁగోయుట; चये సమూహము, उद्धृत्यावचिते ఎత్తికోయఁబడినది.

उच्चार्यः ఉచ్చార్యః, అం త్రిం उच्चारणीये ఉచ్చరింపఁదగినది.

उच्छेद्यः ఉచ్ఛేద్యః, అం త్రిం उच्छेदयोग्ये ఉచ్ఛేద(ము)ము చేయఁదగినది. —ष्यः —ష్యః, అం త్రిం अवशेषणीये ఉచ్ఛిష్టము గావింపఁదగినది.

उच्छ्र(च्छ्रा)यः ఉచ్ఛ్ర(చ్ఛ్రా)యః, అం పుం औन्नत्ये ఎత్తు, పొడవు; उच्चद्रव्याङ्के హెచ్చువేయు అంకె.

उच्छ्रित्य ఉచ్ఛ్రిత్య, अव्यं उच्छ्रयं कृत्वेत्यर्थे ఎత్తుచేసి పొడిగించి హెచ్చువేసి.

उड्डीय ఉడ్డీయ, अव्यं उड्डयनं कृत्वा పైకెగిరి.

उतथ्यः ఉతథ్యః, అం పుం बृहस्पत्यग्रजे బృహస్పతియన్న.

उत्कृत्य ఉత్కృత్య, अव्यं छित्वा ఛేదించి.

उत्क्रम्य ఉత్క్రమ్య, అవ్యం उत्क्रमणं कृत्वा ఉత్క్రమించి (మరణించి)

उत्तार्यम् ఉత్తార్యమ్, అం త్రిం उल्लङ्घनीये దాఁటఁదగినది; उद्गमनीये వెడలఁగ్రక్కఁదగినది.

उत्थाय ఉత్థాయ, अव्यं उत्थानं कृत्वा లేచి, నిలువఁబడి. —प्यः —ప్యః, అం త్రిం उत्थापनयोग्ये ఉత్థాపన(ము)ము చేయఁదగినది.

उत्पत्य ఉత్పత్య, अव्यं उद्गमनं कृत्वा పైకెగిరి. —श्यः —శ్యః, అం త్రిం उन्मुखे తలయెత్తికొనినవాఁడు; ऊर्ध्वप्रेक्षके పైకి(నఁ)జూచువాఁడు; ऊर्ध्वदृष्टौ ఊర్ధ్వదృష్టి(పైచూపు)గలవాఁడు.

उत्पाद्यः ఉత్పాద్యః, అం త్రిం उत्पादयितुं योग्ये కలిగిం(పుట్టిం)పఁదగినది.

उत्सर्या ఉత్సర్యా, ఆం స్త్రీం ऋतुमत्यां गवि ఎదమైన గోవు.

उत्सृज्य ఉత్సృజ్య, अव्यं त्यक्त्वा విడిచి.

उदक्या ఉదక్యా, ఆం స్త్రీం रजस्वलायाम् ముట్టయినస్త్రీ. —द्या —ద్యా, ఆం స్త్రీం तैलपिपीलिकायाम् ఎఱ్ఱచీమ. —न्या —న్యా, ఆం స్త్రీం पिपासायाम् దప్పి. —न्युः —న్యుః, ఉం త్రిం पिपासौ దప్పిగలవాఁడు.

उदयः ఉదయః, అం పుం उदयाचले ఉదయగిరి, తూరుపుమల, తొలిగట్టు, పొడుపుగుబ్బలి, పొడుపుఁదిప్ప, మొదటికొండ, తూర్పుఁగొండ; उद्गतौ ఉదయించుట, పుట్టుట; लग्ने లగ్నము; गृहभेदे ఒక గృహము, वृद्धौ అభివృద్ధి सूर्यादीनामुद्गमे సూర్యాది గ్రహములుదయించుట. —र्यः —ర్యః, అం త్రిం उदरभवे కడుపునఁ బుట్టినది.

उदीच्यः ఉదీచ్యః, అం పుం शरावत्याः पश्चिमोत्तरदेशे శరావతీ నదికి పడమటను ఉత్తరము

వను గల దేశవిశేషము; कर्मान्ते కర్మావసానము; तत्र कर्तव्ये అందుచేయఁదగినది, उदक्भवे ఉదక్ (చూ) భవము(కలిగినది).
उद्देश्यः ఉద్దేశ్యః, అం త్రిం अनुसधेये అనుసంధింపఁ (ఉద్దేశింపఁ)దగినది, ఉద్దేశ్యము; अनुवाद्ये అనువదింపఁదగినది.
उद्धयः ఉద్ధయః, అం త్రిం उद्धृत्य पानकर्तरि ఎత్తి త్రాగువాఁడు.
उद्वयाः ఉద్వయః, స్లం త్రిం अतिक्रान्तवयसि వయసుదాఁటినది.
उद्वास्यः ఉద్వాస్యః, అం త్రిం उद्वासनयोग्ये ఉద్వాసన(చూ)ముచేయఁదగినది.
उन्नयः ఉన్నయః, అంపుంउन्नयने పైకెత్తుట.
उन्नायः ఉన్నాయః, అంపుంउन्नयने పైకెత్తుటః वितर्के ఊహ; उच्चये ఉచ్ఛ్రయము, రాశి.
उन्नेयः ఉన్నేయః, అంత్రింउत्तोलनीये పైకెత్తఁదగినది; उद्भावनीये ఊహింపఁదగినది
उपाख्या ఉపాఖ్యా, ఆంసీం प्रत्यक्षे ప్రత్యక్షము;निरुक्तौ నిర్వచించుట. —न्त्यम् —న్త్యమ్, అం త్రిం अन्त्यसमीपे కడపటిదానికి దగ్గఱ (వెనుక)నున్నది. —न्त्या న్త్యా, ఆం సీం उत्तरभाद्रपदायाम् ఉత్తరభాద్ర *. —यः —యః. అం పుంसाधने సాధనము; प्रयुक्त-धनप्राप्तिसाधने ऋणदातृव्यापारमेदे ఇచ్చిన అప్పు రాఁబట్టుకొనెడి క్రియావిశేషము; उपक्रमे ఉపక్రమము, उपगमे 'ఉపగమః' చూ। सामदानमेददण्डोपायेषु సామదానభేద దండోపాయములు; उपगतौ వెరవు, సుఱవు, సూటి, అనువు, ఇమ్ము, ఉపమ, ఎత్తు, ఎత్తుగడ, ఒడికము, ఒఱపు, కీలు, జతనము, తెఱకువ, దీమసము, నెప్పు, పొక్కి, మందు, మేవడి, వజ్జి, వయినము, వయిపు వలను, వళవు, వెరవు, వెదువు, వైనము, వైపు, ఉపాయము. —यी యీ, న్లం త్రింतद्वति ఉపాయముగలవాఁడు. —स्यः —స్యః, అం త్రిం आराध्ये సేవింపఁదగినది, ध्येये ధ్యానింపఁదగినది. —स्य —స్య, అవ్యం उपासनां कृत्वा ఉపాసనచేసి.
उपेयः ఉపేయః,అంత్రింउपायसाध्ये ఉపాయ (చూ) ముచే సాధింపఁదగినట్టిది. —क्ष्यः —క్ష్యః, అం త్రిం उपेक्षणीये ఉపేక్ష(చూ) చేయఁదగినది.
उपोष्य· ఉపోష్యః,అంత్రింउपवासयोग्ये ఉపవసించుటకుఁదగినవాఁడు. उपवासेन यापनीये पुण्यदिनादौ ఉపసింపఁదగిన పుణ్య దినము మొ
उभयः ఉభయః, అంత్రింఏం द्ववयवे రెండవయవములుగలది, జంట, జత. —ये —యే. అంత్రింబం उभयेषु ఇద్దఱు, రెండు, జత.
उरस्यः ఉరస్యః, అం పుం पुत्रे కొడుకు.
उर्वर्यः ఉర్వర్యః,అంత్రింउर्वरायांजाते ఉర్వర (చూ) యందుఁగలిగినవాఁడు. పుం रुद्रमेदे ఒక రుద్రుఁడు.
उलप्यः ఉలప్యః, అం త్రిం उलपभवे ఉలప (చూ)మునఁ గలిగినది. పుం रुद्रमेदे రుద్ర విశేషము.
उल्लङ्घ्य ఉల్లఙ్ఘ్య, అవ్యం अतिक्रम्य అతిక్రమించి, దాఁటి. —ङ्घ्यः —ఙ్ఘ్యః, అం త్రిం अतिक्रमणयोग्ये అతిక్రమింపఁ(దాఁటఁ)దగినది.
उल्लोप्यम् ఉల్లోప్యమ్,అంనం लौकिकगीतिमेदे ఒక లౌకిక గీతి.
उशेन्यः ఉశేన్యః, అం త్రిం कमनीये మనోహరము.
उषस्यम् ఉషస్యమ్. అం త్రిం उषसि जाते ఉషఃకాలమునఁ గలిగినది.

य ४ య 4

उच्चैःकृत्य ఉచ్చైఃకృత్య, అవ్యంउच्चैःकृत्वेत्यर्थे బిట్టు (అప్రియము)గాఁబలికి.

करणम् కరణమ్, అం నం परमेश्वरे పరమేశ్వరుఁడు, इन्द्रियेषु ఇంద్రియములు, नाट्यविशेषे నృత్యభేదము. वर्णाना स्पष्टतादौ వర్ణము మున్నగునవి స్ఫుటముగా నుండుట మొ असाधारणकारणे అసాధారణకారణము. गीतभेदे గానవిశేషము. गणके లెక్కలువ్రాయువాఁడు, కరణము, व्रतबन्धे ఉపనయనము; हस्तलेपे చేతిపూఁత, रतिबन्धे సురతబంధము; साधने సాధనము. सस्थाने తాళవ్యవస్థాపకమైన తాదనవిశేషము बवादिकरणे బవ మున్నగు పంచాంగకరణము, देहे శరీరము, रथबन्धे రథబంధము कारणे హేతువు चित्ते మనస్సు; साधकतमे ప్రధానసాధనము, పనిముట్టు. क्षेत्रे వరిమడి पद्मायासने పద్మాసనము మొ कर्मणि కర్మ చేయుట, ఒనరించుట, కావించుట, సలుపుట. కర్మ. पुं शूद्राविशो सुते వైశ్యునకు శూద్రస్త్రీయందుఁ బుట్టిన కొడుకు; व्रात्यात् क्षत्रियात् सवर्णायामुत्पन्ने వ్రాత్యుఁడైన క్షత్రియునకు సవర్ణస్త్రీయందుఁ బుట్టినవాఁడు

करणी కరణీ, ఈంసీం वृक्षभेदे ఒకవృక్షము, शूद्रविशोः सुतायाम् వైశ్యునకు శూద్రస్త్రీయందుఁ బుట్టిన కూఁతురు.

करिणी కరిణీ, ఈంసీం गजस्त्रियाम् ఆఁడేనుఁగు, देवताभेदे ఒక దేవత. बीजगणितोक्ते क्रियाविशेषे బీజగణితోక్తమైన. క్రియావిశేషము.

करुण. కరుణః, అంపుం रसभेदे నవరసములలో నొకటి, కరుణరసము, बुद्धभेदे ఒక బుద్ధుఁడు, परमेश्वरे పరమేశ్వరుఁడు; वृक्षभेदे వృక్షవిశేషము; सर्वभूताभयदातरि परमहंसपरिव्राजके సకలభూతములకభయదానముచేసిన పరమహంసపరివ్రాజకుఁడు, సంన్యాసి त्रिं सदये దయగలవాఁడు, दीने జాలిపడఁదగినవాఁడు.

करुणा కరుణా, ఆంసీం लक्ष्म्याम् లక్ష్మీదేవి. परदुःखप्रहाणेच्छायाम् ఒరుల కష్టములఁ దొలఁగింపవలెననెడి యిచ్ఛ, दुःखितेषु दयायाम् దుఃఖితులయెడ జాలి, దయ. –णी –ణీ, ఈం సీం पुष्पवृक्षभेदे ఒక పుష్పవృక్షము న్ంత్రిం दयालौ దయగలవాఁడు.

करेणु కరేణుః, ఉం పుం गजे ఏనుఁగు; कर्णिकारे కొండగోఁగు†. సీం हस्तिन्याम् ఆఁడేనుఁగు, ओषधीभिदि ఒక ఓషధి. –णूः –ణూః, ఊంసీం गजस्त्रियाम् ఆఁడేనుఁగు.

कर्णोर्ण కర్ణోర్ణః, అంపుం मृगभेदे ఒకమృగము.

कर्पण కర్పణః, అం పుం आयसे शस्त्रभेदे లోహనిర్మితమైన ఒక ఆయుధము

कर्मिणी కర్మిణీ, ఈం సీం व्यापारयुक्तायाम् स्त्रियाम् కర్మలుచేయు స్త్రీ.

कर्षणम् కర్షణమ్, అంనం आकर्षणे ఆకర్షించుట, లాగుట. शोषणे ఎండించుట. पीडने బాధించుట, कृषिकर्मणि కృషి, వ్యవసాయము, సేద్యము. –णि –ణిః, ఇంసీం कुलटायाम् కులట (చూ). –णी –ణీ, ఈంసీం क्षीरिण्याम् పాలు†.

कर्षिणी కర్షిణీ. ఈంసీం कविकायाम् గుఱ్ఱపు కళ్లెము. क्षीरिकायाम् పాలు†; आकर्षणकर्त्र्याम् ఆకర్షించునది

कल्याणम् కల్యాణమ్, అంనం शुभे శుభము; सुवर्णे బంగారము, विवाहे వివాహము, పెండ్లి, పెండిలి; मोक्षे మోక్షము. त्रिं शुभयुते శుభముగలది. –णी –ణీ, న్ంత్రిం कल्याणयुते కల్యాణ (చూ) ము గలవాఁడు. ఈంసీం गवि గోవు माषपर्ण्याम् కారుమినుము†; मङ्गलमूर्त्याम् మంగళస్వరూపిణి.

कवोष्णम् కవోష్ణమ్, అంనం कोष्णे 'కోష్ణమ్'

చూ॥

कषणः కషణః, अ० त्रिं० शलाटौ పచ్చికాయ. न० घर्षणे రాయిడి; चालने కదలించుట.

काकणम् కాకణమ్, अ० न० महाकुष्ठभेदे ఒక పెద్దకుష్టు.

काकिणी కాకిణీ, ई० स्त्री० कर्ष(माष)चतुर्थभागे కర్ష(మాష)ములో నాల్గవభాగము; विंशतिवराटकेषु ఇరువది గవ్వలు; गञ्जायाम् గురుగింజ; काकन्याम् 'కాకని' చూ॥

कारणम् కారణమ్, अ० न० जगदुपादाननिमित्तकारणे परमेश्वरे జగత్తునకు ఉపాదానకారణమును నిమిత్తకారణము నయిన పరమేశ్వరుఁడు, हेतौ కతము, అక్కఱ,కోపు, జోలి, నెపము, నెవము, నేపము, పట్టు, వయినము, వైనము,పదబు,హేతువు; करवाद्यभेदे ఒకచేతివాద్యము, उद्देश्ये ఉద్దేశ్యము; उत्तरभेदे ఉత్తరవిశేషము; साधने సాధనము; इन्द्रिये ఇంద్రియము; देहे దేహము; अव्यक्ते बीजभावे బీజావస్థ, అవ్యక్తము; कर्मणि కర్మ; गीतभेदे ఒక గానము; वधे చంపుట. पुं० गणके కరణము. —णा —ణా, आ० स्त्री० यातनायाम् తీవ్రవేదన; नरकबाधायाम् నరకబాధ; हिंसायाम् హింస; प्रेरणायाम् ప్రేరణ, చేయించుట.

कार्मणम् కార్మణమ్, अ० न० मूलकर्मणि 'మూలకర్మ' చూ॥ योगविद्यायाम् యోగవిద్య; मलभेदे త్రివిధమలములలో నొకటి; मन्त्रतन्त्रादियोजने మంత్రతంత్రాదులప్రయోగము; वाचिकं श्रुत्वा क्रियमाणे कर्मणि మాట విని చేసెడి కర్మ. त्रिं० कर्मठे 'కర్మఠః' చూ॥

काशिष्णुः కాశిష్ణుః, उ० त्रिं० प्रकाशशीले ప్రకాశించు స్వభావము గలది. [గజ్జెలు.

किङ्कणी కిఙ్కణీ, ई० स्त्री० क्षुद्रघण्टिकायाम्

किङ्किणी కిఙ్కిణీ, ई० स्त्री० विकङ्कते పుల్లవెలఁగ†; क्षुद्रघण्टिकायाम् గజ్జియ, చిఱుగంట, బిరుజు, బురజ, మువ్వ, మూవ, గజ్జెలు; अम्लरसायां द्राक्षायाम् పుల్లద్రాక్ష†; जलजम्ब्वाम् నీరునేరేడు†; देवीस्तुतिभेदे ఒక దేవీస్తోత్రము; कट्याभरणविशेषे కట్యాభరణవిశేషము, మొలగజ్జెలు.

किरणः కి

सूर्यचन्द्रादिकिरणे సూర్య చంద్రాదుల కిరణము, కళుకు, చేయి, తళుకు, త్రాడు, నిగ్గు, మొంకు, మినుకు, మెఱుఁగు, వెలుఁగు.

कुतृणम् కుతృణమ్, अ० न० वारिपर्ण्याम् నాఁచు.

कुर्वाणः కుర్వాణః, अ० त्रिं० भृत्ये సేవకుఁడు; कुर्वति చేయుచున్నవాఁడు.

कुवेणिः —णी కువేణిః —ణీ, इ० ई० स्त्री० मत्स्यधान्याम् చేపలఁబట్టి వేయు బుట్ట.

कृकणः కృకణః, अ० पुं० ककरे కక్కెర; कृमौ క్రిమి; क्रकरे క్రకరవాయువు.

कृपणः కృపణః, अ० त्रिं० अतिलोभवति పిసినిగొట్టు; मन्दे మందమతి; कुत्सिते నిందితుఁడు; महाव्यसनप्राप्ते दीने మిక్కిలి చింతను పొందిన దీనుఁడు. पुं० कृमौ క్రిమి. न० दैन्ये దీనత్వము.

कृपाणः కృపాణః, अ० पुं० खड्गे ఖడ్గము. —णी —ణీ, ई० स्त्री० कर्तर्याम् కత్తెర; छुरिकायाम् చిన్నకత్తి, బాకు. [గలది.

कृमिणः కృమిణః, अ० त्रिं० कृमियुक्ते క్రిములు

कृषाणः కృషాణః, अ० पुं० कर्षके సేద్యకాఁడు.

कोङ्कणः కోఙ్కణః, अ० पुं० ब० देशभेदे ఒక దేశము. न० शस्त्रभेदे ఒక శస్త్రము. —णा —ణా, आ० स्त्री० परशुरामजनन्याम् పరశురామునితల్లి, రేణుక.

कौङ्कणः కౌఙ్కణః, अ० पुं० कोङ्कणदेशनृपे కోంకణదేశపురాజు; कोङ्कणदेशे కోంకణదేశము.

कौङ्किणम् కౌఙ్కిణమ్, अ० न० कोङ्कणदेशे కొంకణదేశము.

क्रकणः క్రకణః, अ० पु० क्रकरे కకెర.

क्रमणः క్రమణః, अ० पु० चरणे అడుగు. न० पादन्यासे అడుగుపెట్టుట.

क्रयणम् క్రయణమ్, अ० न० क्रये కొనుట.

ण ४ ణ 4

कटव्रणः కటవ్రణః, अ०पु० भीमे భీముఁడు. పోరుతీఁటగలాఁడు. [కఱకువాయిపిట్ట.

कटुक्वाणः కటుక్వాణః, अ०पु० टिट्टिमे లకుముకి

कण्ठमणिः కణ్ఠమణిః, इ० पु० काकले మెడపీఁకె, कण्ठेधार्ये मणिभेदे కంఠమున ధరింపఁదగిన యొక మణి.

कथाप्राणः కథాప్రాణః, अ० पु० नाटकाचार्ये నాటకాచార్యుఁడు.

करपर्णः కరపర్ణః, अ० पु० रक्तैरण्डे ఎఱ్ఱాముదము†; भिण्डातके ఒక కాయకూర†.

कराङ्गणम् కరాఙ్గణమ్, अ० न० राजग्राह्यधनादानस्थाने పన్ను చెల్లించు స్థానము.

करीषिणी కరీషిణీ, ई० स्त्री० गोमयाधिष्ठातृदेव्यां श्रियाम् గోమయాధిష్ఠానదేవి, లక్ష్మి.

कर्णाकर्णिः కర్ణాకర్ణిః, इ० पु० कर्णपरम्परया श्रवणयोग्ये अन्योन्यकथने విన్కిడివడుప.

कर्षापणः కర్షాపణః, अ०पु० कार्षापणे 'కార్షాపణః' చూ॥

कषमाणः కషమాణః, अ० त्रि० कण्डूयमाने గోకికొనుచున్నవాఁడు.

कलापूर्णः కలాపూర్ణః, अ० पु० चन्द्रे చంద్రుఁడు. त्रि० कलाभिः पूर्णे కళలతోనిండినవాఁడు. [పెనర†.

काकपर्णी కాకపర్ణీ, ई० स्त्री० मुद्गपर्ण्याम् పిల్ల

काण्डवीणा కాణ్డవీణా, आ० स्त्री० चाण्डालवीणायाम् మాలవీణె; शरमय्यां वीणायाम् శరమయావీణ.

कामगुणः కామగుణః, अ० पु० रागे అనురాగము; विषये భోగసాధనపదార్థము; आभोगे పరిపూర్ణత, సమృద్ధి.

कारयिष्णुः కారయిష్ణుః, उ० त्रि० कारयितरि చేయించునట్టివాఁడు.

कार्षापणः కార్షాపణః, अ० पु० कर्षपरीमिते मुद्रितरजत(ताम्र)टङ्के కర్షమెత్తు గల వెండి (రాగి)నాణెము, षोडशपणात्मके मानभेदे పదునాఱు పణముల పరిమాణము గలది: पणपरिमाणे పణ(చూ)పరిమాణము.

कालकर्णी కాలకర్ణీ, ई० स्त्री० अलक्ष्मीभेदे జ్యేష్ఠాదేవి. –पर्णः –పర్ణః, अ०पु० तगरे నందివర్ధనము†.

कीटमणिः కీటమణిః, इ०पु० खद्योते మిణుఁగుఱుఁబురుగు.

कीशपर्णः –र्णी కీశపర్ణః –ర్ణీ, अ० ई० (स०) अपामार्गे ఉత్తరేను†. [తెల్లతెగడ†.

कुटरुणा కుటరుణా, आ० स्त्री० त्रिवृतायाम्

कुमारिणी కుమారిణీ; ई०स्त्री० चण्ड्याम् కాళి.

कुलवर्णा కులవర్ణా, आ० स्त्री० रक्तत्रिवृतायाम् ఎఱ్ఱతెగడ†. [దుర్వాసమహర్షి.

कुशारणिः కుశారణిః, इ० पु० दुर्वासोमुनौ

कृतक्षणः కృతక్షణః, अ० त्रि० लब्धावकाशे అవకాశము లభించి (వీలుచిక్కి)నవాఁడు.

कृष्णचूर्णम् కృష్ణచూర్ణమ్, अ० न० लोहमले ఇనుపచిట్టెము. –पर्णी –పర్ణీ, ई० स्त्री० कृष्णतुलस्याम् కృష్ణతులసి†. –वर्णः–వర్ణః, अ०पु० राहौ రాహువు; शूद्रे శూద్రుఁడు; कालवर्णे నల్లుపువన్నె. त्रि० तद्वति నల్లనివన్నెగలది. –वेणा –వేణా, आ० स्त्री० नदीभेदे ఒక నది, కృష్ణ.

केलिकीर्णः కేలికీర్ణః, अ०पु० उष्ट्रे ఒంటె.

केशपर्णी కేశపర్ణీ, ई० स्त्री० अपामार्गे ఉత్తరేను†.

कैरविणी కైరవిణీ, ई० स्त्री० कुमुदयुक्तपुष्क-

रिण्यादौ కలుపలు గల కొలను మొ॥

कोणकुणः కోణకుణః, అం పుం उत्कुणे 'ఉఱుఁకుణః' చూ॥

कोपयिष्णुः కోపయిష్ణుః, ఉం త్రిం परस्य कोपकारके ఒరులకుకోపముగలిగించువాఁడు.

कौद्रवीणम् కౌద్రవీణమ్. అం త్రిం कोद्रवक्षेत्रे అల్లు పండెడి పొలము.

कौल्माषीणम् కౌల్మాషీణమ్. అం త్రిం कुल्माषोत्पत्तियोग्य क्षेत्रे కూళధాన్యము పండెడి పొలము.

क्रियमाणम् క్రియమాణమ్, అం నం अनुष्ठीयमाने చేయఁబడుచున్నట్టిది. [కుడు†.

क्रोडपर्णी క్రోడపర్ణీ, ఈం సీం बृहत्याम् వాఁ

ण ५ ణ 5

कटिभूषणम् కటిభూషణమ్, అం నం कट्याभरणे బంగారు(వెండి)మొలత్రాడు బంగారు (వెండి) గజ్జెలమొలత్రాడు ఒడ్డాణము మొ॥

कटुरोहिणी కటురోహిణీ, ఈంసీం कटुक्याम् కటుకరోహిణి†.

कटो(ण्डो)लवीणा కటో(ణ్డో)లవీణా, ఆంసీం चाण्डालवीणायाम् మాలవీణ.

कण्टकश्रेणिः కణ్టకశ్రేణిః, ఇం సీం कण्टकार्याम् ముండ్లములక†.

कण्ठभूषणम् కణ్ఠభూషణమ् } अं नं कण्ठ-
कण्ठाभरणम् కణ్ఠాభరణమ్ } भूषायाम् అడ్డిగలు అఱా అఱుు ఉత్తండము ఉత్తండాలు కంటసరి కంటె కట్టాణిగుండ్లు కుతికంటు గోదుమపూసలు గోళ్లకుతికంటు తరగతిగుండ్లు తీఁగె తీఁగెమెదనూలు నాగవడగలదండ నాగవడగలు నాను నానుక్రోవి పట్టెడ పలకసరి పలుకసరి పుంజాలదండ పైఁడికంటి బిరికి మల్లెమొగ్గలు మెదనూలు సరడు మొ।

कन्दरोहिणी కన్దరోహిణీ, ఈంసీం गुडूचीभेदे ఒక తిప్పతీఁగె†. -शूरणः -శూరణః, అం పుం सूरणे కంద†. [కొలపొన్న†.

कपित्थपर्णी కపిత్థపర్ణీ, ఈం సీం पृश्निपर्ण्याम्

कपोतबाणा కపోతబాణా, ఆం సీం नल्याम् నళి†. -वर्णा -వర్ణీ, ఈంసీం सूक्ष्मैलायाम् సన్నయేలకి†. [కన్నము.

करघर्षणः కరఘర్షణః,

करणत्राणम् కరణత్రాణమ్, అం నం शिरसि శిరస్సు.

करभूषणम् కరభూషణమ్. అంనం हस्तभूषणे ఒత్తులు కడియములు కనుపులగుండ్లు గాజులు గొలుసులు గోఁట్లు చేఃట్లు తోడాలు పాటీలు పోఁచీలు బొద్దలు ముంగామురుగులు మురిడీగొలుసులు మురుగులు సూదిగములు మొ। [చేయఁబడనున్నది.

करिष्यमाणः కరిష్యమాణః, అంత్రిం कर्तव्ये

करीरकुणम् కరీరకుణమ్, అం నం करीरस्य पाके కరీర(చూ)పాకము (పండుట).

कर्णदर्पणः కర్ణదర్పణః, అం పుం ताटङ्के చెవికమ్మ. -भूषणम् -భూషణమ్. అం నం అంటుజోడు కత్తెరబావిలీ కుంచెన కుంచెవకుచ్చులు కుంపెన గుమ్మెతీలు చెవులపూలు జూమికీలు దుద్దులు వడగ పోఁగులు బవిరబావిలీ బావిలీగొలుసు బిల్ల బు(బొ)గడ మద్దికాయలు మురువు రారేక(రావిరేక)మొ॥

कर्पूरतृणम् కర్పూరతృణమ్. అంనం तृणभेदे కప్పురపుగడ్డి -मणिः -మణిః, ఇం పుం रत्नभेदे ఒక రత్నము.

कल्किपुराणम् కల్కిపురాణమ్, అం నం अनुभागवते ఒక ఉపపురాణము.

काचलवणम् కాచలవణమ్. అంనం सौवर्चले సౌవర్చలవణము, గాజుప్పు, నల్లఉప్పు.

काण्डवारिणी కాణ్డవారిణీ, ఈం సీం दुर्गायाम् దుర్గాదేవి. [कायाम् పెన్నేరు†.

कामरूपिणी కామరూపిణీ ఈంసీం अश्वगन्ध-

कारणगुणः కారణగుణః, अ॰पुं॰ उपादानगुणे ఉపాదానకారణము యొక్క గుణము.

काललवणम् కాలలవణమ్. अ॰नं॰ बिडालवणे ఆట్టుప్పు.

कृतलक्षणः కృతలక్షణః, अ॰पुं॰ श्रीहरौ శ్రీ విష్ణువు. त्रि॰ त्यागशौर्यादिगुणप्रसिद्धे త్యాగశౌర్యాది గుణములచేఁ బ్రసిద్ధుఁడు, कृतचिह्ने గుర్తువేయఁబడినది.

कृष्णलवणम् కృష్ణలవణమ్' अ॰नं॰ सौवर्चले సౌవర్చలలవణము. –विषाणा –విషాణా, आ॰स्त्री॰ यजमानकण्डूयनसाधने యజ్ఞకర్త యజ్ఞకాలమున గోఁకికొనెడి జింకకొమ్ము.

कौरवायणिः కౌరవాయణిః, इ॰ पुं॰ कौरवे 'కౌరవః' చూ। [కొఁగిలించి.

क्रोडीकरणम् క్రోడీకరణమ్. अ॰नं॰ आलिङ्गने

क्रौञ्चदारणः క్రౌఞ్చదారణః, अ॰ पुं॰ षण्मुखे కొంచమల (కొంచగుబ్బలి) వ్రక్కలించిన వన్నెకాఁడు (బలుదిట్ట), కుమారస్వామి.

ण - सं॰प्र॰ ణ - సం॥ ప్ర॥

कपोतचरणा కపోతచరణా, आ॰स्त्री॰ नल्याम् వశ†. [वाल्मीकौ వాల్మీకి.

कविरामायणः కవిరామాయణః. अ॰ पुं॰

काञ्चनकारिणी కాఞ్చనకారిణీ. ई॰स्त्री॰ नारायण्याम् పిల్లపీఁచర†.

कारणकारणम् కారణకారణమ్, अ॰नं॰ मूलप्रकृतेरधिष्ठाने परब्रह्मणि మూలప్రకృతికి అధిష్ఠానముగా నుండు పరబ్రహ్మము.

कारणगुणोद्भवगुणः కారణగుణోద్భవగుణః. अ॰पुं॰ कारणगुणपूर्वके गुणे కారణగుణము పూర్వముగఁ గల గుణము [స్పర్శము రూపము రసము గంధము ద్రవత్వము స్నేహ(జిడ్డు)గుణము వేగము గురుత్వము (బరువు) ఏకత్వము నానాత్వము పరిమాణము స్థితిస్థాపకసంస్కారము].

कुमारकल्याणम् కుమారకల్యాణమ్, अ॰ नं॰ घृतभेदे ఒక ఘృతము (లేహ్యము).

कूटकार्षापणः కూటకార్షాపణః. अ॰ पुं॰ कृत्रिमरौप्यमुद्रादौ దొంగనాణెము.

कृन्तविचक्षणा కృన్తవిచక్షణా. आ॰ स्त्री॰ क्रियाभेदे విచక్షణ! కృన్త అని పలించుట గల క్రియ.

त २ త 2

कतः కతః, अ॰ पुं॰ कतके చిల్ల†.

कति కతి. इ॰ त्रि॰ ब॰ संख्यापरिमाणप्रश्ने ఎన్ని, ఎందఱు.

कन्तः కన్తః,अ॰त्रि॰ सुखयुक्ते సుఖముగలది.

कन्तुः కన్తుః. उ॰ पुं॰ मन्मथे మన్మథుఁడు; कुसूले గాదె. नं॰ हृदये హృదయము. त्रि॰ सुखिनि సుఖముగలవాఁడు.

कर्त కర్త. धा॰ (कर्तति –यति) शैथिल्ये కత్తిరించుట.

कर्ता కర్తా, ऋ॰त्रि॰ उत्पादके ఉత్పత్తిచేయువాఁడు; अनुष्ठातरि చేయువాఁడు; कारकविशेषे షట్కారకములలో నొకటి: क्रियाश्रये క్రియకు ఆశ్రయము; छेदके కత్తిరించువాఁడు. पुं॰ दाहे తాపము; चिदाभासे అంతఃకరణమువందలి చిదాభాసము, చిదాభాసుఁడు; परमेश्वरे పరమేశ్వరుఁడు.

कातिः కాతిః. इ॰स्त्री॰ स्तवे స్తోత్రము.

कातुः కాతుః. उ॰पुं॰ कूपे బావి.

कर्तृ కర్తృ, ऋ॰नं॰ कारके చేయునది; छेदके కత్తిరించునది; क्षुद्रखड्गे చాకు.

कान्तः కాన్తః. अ॰ पुं॰ चन्द्रे చంద్రుఁడు; भर्तरि భర్త; वसन्ततौ వసంతఋతువు; वासुदेवे వాసుదేవుఁడు;रक्तकरवीरे ఎఱ్ఱగన్నేరు†. त्रि॰ मनोहरे సొంపైనది; अभीष्टे ఇష్టమైనది; गृहविशेषे సుందరగృహము. नं॰ कुङ्कुमे కుంకుమము; लोहभेदे ఒక లోహ

ము; सुखस्य अन्ते సుఖము యొక్క అంతము.

कान्ता కాన్తా, आ° सी° प्रियायाम् స్త్రీ: सुन्दर्याम् అందకత్తె: प्रियङ्गौ ప్రేంకణము†; मुस्तामेदे నాగరముస్తె†: रेणुकायाम् రేణుక†; बृहदेलायाम् పెద్దయేలకి†: प्रियपत्न्याम् ప్రియమైన భార్య.

कान्तिः కాన్తిః. इ° सी° चन्द्रप्रियाभेदे చంద్రుని ఒక ప్రియురాలు; दुर्गायाम् దుర్గ: कामशक्तिभेदे కోరిక: सौन्दर्ये అందము: चन्द्रकलाभेदे ఒక చంద్రకళ: लक्ष्म्याः अनुचरदेवीभेदे లక్ష్మీదేవి యొక్క ఒక అనుచరదేవత; शोभायाम् కళకు, చాయ చికిలి, జిగి, జోతి, దాలు, తళుకు, తళ్కు, నిగ, నిగ్గు మించు, మిన, మినుకు, మిన్కు, మెఱపు, మెఱుగు, రంగు, వన్నె, కాంతి; दीप्तौ వెలుగు, सौन्दर्यगुणभेदे ఒక సౌందర్యగుణము.

कित కిత, धा° (चिकित्सति –ते) रोगापनयने చికిత్సచేయుట. (केतयति) निवासे నివసించుట.

किन्ता కిన్తా, आ° सी° कुत्सितत्वे నిందిత భావము.

किन्तु కిన్తు. अव्य° प्रागुक्तविरुद्धार्थे వెనుక చెప్పినదానికి విరుద్ధార్థము, కాని అనుట; किंपुनरित्यर्थे ఇంక చెప్పున దేమిటియనుట

कीर्तिः కీర్తిః. इ° सी° यशसि యశస్సు. అసము, కీర్తి, పేరు, పొగడిత, పొగడ్త, బిరిసి, బ్రైని; प्रसादे అనుగ్రహము; शब्दे ధ్వని; पङ्के బురద; विस्तृतौ విస్తారము, दीप्तौ ప్రకాశము; प्रख्यातौ ప్రసిద్ధి: मातृकाविशेषे ఒక మాతృక.

कुतः కుతః. अव्य° कस्मादित्यर्थे ఎందువలన, ఎక్కడనుండి: कथमित्यर्थे ఎట్లనుట: आलापे మఱుగుమాట.

कुतूः కుతూః, ऊ° सी° चर्ममये स्नेहपात्रे నూనె పోయు తోలుసిద్దె.

कुन्तः కున్తః, अ°पु° प्रासायुधे ఈటె, గద, చివ్వ. బల్లెము: चण्डभावे మిక్కిలికోపము; गवेधुकायाम् అడవిగోదుమలు†: क्षुद्रकीटभेदे ఒక క్రిమి.

कुन्तिः కున్తిః, इ°पु° देशभेदे ఒక దేశము.

कुन्ती गुग्गुलौ గుగ్గులము†: पाण्डवमातरि పాండవులతల్లి.

कृतम् కృతమ్. अव्य° अलमर्थे చాలుననుట; निषेधे వలదనుట. अ°न° सत्ययुगे కృతయుగము; फले ఫలము; कर्मणि కర్మ: हविषि హవిస్సు; स्तोमभेदे ఒక స్తోమము (స్తోత్రము): चतुरङ्कयुक्ते पाशकभेदे నాలుగు అంకె గల ఒకపాచిక. पु° दासभेदे ఇంత కాలము నీకు దాసుడ నని అంగీకరించిన సేవకుడు. त्रि° शिक्षिते శిక్షణ పొందిన వాడు; संस्कृते సంస్కరింపబడినది; हिंसिते హింసచేయబడినది; विहिते చేయబడినది: संपादिते సంపాదింపబడినది; चतुस्संख्यायाम् నాలుగు: जनिते పుట్టింపబడినది; अभ्यस्ते అభ్యసింపబడినది; पर्याप्ते చాలినది.

कृतिः కృతిః. इ° सी° विंशतिवर्णच्छन्दसि ఇరువది యక్షరములుగల యొక ఛందస్సు; विंशतिसंज्ञायाम् ఇరువది; पुरुषप्रयत्ने పురుషప్రయత్నము; करणे చేయుట: क्रियायाम् రచన, కృతి; हिंसायाम् హింస.

कृती కృతీ, न्° त्रि° पण्डिते పండితుడు; कृतार्थे కృతార్థుడు, पुण्यवति పుణ్యాత్ముడు.
धा° (कृन्तति) छेदने ఛేదించుట. (कृणत्ति) वेष्टने చుట్టుకొనుట.

कृते కృతే. अव्य° चतुर्थ्यर्थे కొఱకు, నిమి[త్తము.

कृत्तम् కృత్తమ్. अ° त्रि° छिन्ने ఛేదింపబడినది; चेष्टिते చేష్టగలది.

कृत्तिः కృత్తిః, इ०सी० मृगादिचर्मणि మృగాదులతోలు; त्वचि త్వక్కు, తాట; कृत्तिकायाम् కృత్తిక*; भूर्जपत्रे బుజపత్తిరి†. [చుట.

कॄत కౄత, धा०(कीर्तयति) संशब्दने కీర్తిం

कॢप्तः కॢప్తః, అం త్రిం रचिते చేయఁ(కల్పింపఁ) బడినది; नियते నియమింపఁబడినది; छिन्ने ఛేదింపఁబడినది.

कॢप्तिः క్లృప్తిః, इ० सी० कल्पने కల్పించుట, చేయుట; अवधारणे నిశ్చయము, नैयत्ये నియమము గలిగియుండుట.

केत కేత, धा० (केतयति –ते) श्रावणे వినిపించుట; निमन्त्रणे च నిమంత్రణము; आमन्त्रणे పిలుచుట.

क्रान्तः క్రాన్తః, अ०पु० अश्वे గుఱ్ఱము; न० पदे పాదము; क्रमणे 'క్రమణః' చూ త్రిం अतीते కడచినది; आक्रान्ते ఆక్రమింపఁబడినది

क्रान्ता క్రాన్తా, आ०सी० बृहत्याम् వాఁకుడు.

क्रान्तिः క్రాన్తిః, इ०सी० क्रमणे 'క్రమణః' చూ॥ अपगमे తప్పినడచుట; आक्रमणे ఆక్రమించుట.

क्लान्तः క్లాన్తః. अ० त्रि० श्रमंगते బడలికఁ జెందినవాఁడు వాడిపోయినది. [పోవుట.

क्लान्तिः క్లాన్తిః, इ० सी० श्रमे బడలిక వాడి

क्लीतः క్లీతః, अ० पु० अग्निप्रकृतिके कीटभेदे అగ్నిపురుగు. न० अधार्ष्ट्ये దిటవులేమి.

क्लृप्तः క్లృప్తః, అం త్రిం रचिते రచింపఁ(చేయఁ) బడినది; कल्पिते కల్పింపఁబడినది; विहिते విధింపఁబడినది, निर्मिते నిర్మింపఁబడినది; वापिते గొటిగింపఁబడినది.

त ३ త 3

कङ्कतः కఙ్కతః, अ०पु० कोशातके బీఱ†; द्विशिरस्सर्पे రెండుతలలపాము. –तम्–ती –తమ్–తీ, अ०ई०न० कङ्कतिकायाम् దువ్వెన.

कणितम् కణితమ్, अ० न० आर्तनादे పీడితుల యఱపు. त्रि० तत्कर्तरि ఆర్తనాదము చేయువాఁడు. ['కణ్డూః' చూ॥

कण्डूतिः కణ్డూతిః, इ० सी० कण्डूयाम्

कथंता కథంతా, आ० सी० किंप्रकारतायाम् ఏ ప్రకారంబైన స్థితి.

कथितम् కథితమ్, अ० त्रि० उक्ते చెప్పఁబడినది, वाच्ये अर्थे వాచ్యమైన యర్థము; किञ्चिद्रूपेण प्रतिपादिते ఏదేనొకరూపమునఁ జెప్పఁబడినది. पु० विष्णौ విష్ణువు.

कन्दोतः కన్దోతః, अ०पु० कुमुदे తెల్లకలువ†.

कपोतः కపోతః, अ०पु० पारावते పావురము; वनकपोते కానపావురము, గువ్వ; मूषिकभेदे ఒక యెలుక. –ती –తీ, ई०सी० कपोतस्त्रियाम् ఆఁడుపావురము ఆడుగువ్వ; यूपभेदे కూలమువంటికొనగల ఒక యూపము.

कमिता కమితా, ऋ०त्रि० कामुके కాముకుఁడు.

कम्पितम् కమ్పితమ్, अ०न० कम्पे వణఁకు, కదలిక; चालने కదలించుట. त्रि० कम्पयुते కదలికగలది; चालिते కదలింపఁబడినది.

कर्मान्तः కర్మాన్తః, अ०पु० कृष्टभूमौ దున్నిన పొలము; धान्यादिसंग्रहस्थाने కళ్లము, ధాన్యాదులను ప్రోఁగుచేయుచోటు; कर्मावसाने కర్మసమాప్తి. [చూ।

कर्शितः కర్శితః, अ०त्रि० ग्लानिंगते 'గ్లపితః'

कर्षितः కర్షితః. अ० त्रि० कृतकर्षणे కర్షణ (చూ)ము గలది.

कलितः కలితః, अ० त्रि० ज्ञाते ఎఱుఁగఁబడినది; बद्धे కట్టఁబడినది; धृते ధరింపఁబడినది; मेदिते పగులఁగొట్టఁబడినది; प्राप्ते పొందఁబడినది; सङ्क्रान्ते సంక్రమించినట్టిది; गृहीते గ్రహింపఁబడినది; विचारिते విచారింపఁబడినది; गणिते లెక్కింపఁబడినది; उक्ते చెప్పఁబడినది. न० ज्ञानबन्धनादौ ఎఱుఁగుట కట్టుట పగులగొట్టుట పొందుట గ్రహించుట విచారించుట లెక్కించుట

చెప్పుట సంక్రమించుట.

कल्पान्तः కల్పాన్తః, అం పుం प्रलये ప్రళయము.

कल्पितः కల్పితః, అం పుం सज्जितगजे సిద్ధపఱచిన యేనుఁగు. त्रिं रचिते రచింపఁబడినది; आरोपिते ఆరోపింపఁ(అధ్యసింప)బడినది; व्यञ्जिते వ్యక్తముచేయఁబడినది; कृत्रिमसंज्ञया परिभाषिते కృత్రిమసంజ్ఞతోఁ జెప్పఁబడినది.

कविता కవితా, ఆం స్త్రీం कवित्वे కయిత, కయితము, కైత, కవిత్వము

कक्षतुः కక్షతుః, ఉం పుం तरुभेदे ఒక చెట్టు.

काचितः కాచితః, అం త్రిం शिक्यारोपिते ఉట్టియందుంచఁబడినది.

कापोतम् కాపోతమ్, అం నం कपोतसमूहे పావురాల(గువ్వల)గుంపు; सौवीराञ्जने సౌవీరాంజనము; सर्जिकाक्षारे సర్జక్షారము. పుం कपोतवर्णे పావురపువన్నె. త్రిం तद्वति అదిగలది; कपोतसम्बन्धिनि పావురమునకు సంబంధించినది. –ती –తీ, ఈం స్త్రీం ओषधीभेदे ఒక ఓషధి.

कामितम् కామితమ్, అం త్రిం अभिलषिते కోరఁబడినది. నం अभिलाषे కోరిక.

कारितः కారితః, అం త్రిం कारणाय प्रेरिते చేయింపఁబడినవాఁడు. –ता –తా, ఆం స్త్రీం स्वयमेव ऋणिकेनाङ्गीकृतायामधिकवृद्धौ అప్పు తీసికొనినవాఁడంగీకారపూర్వకముగానిచ్చెడి యెక్కువ వడ్డి.

कार्यता కార్యతా, ఆం స్త్రీం कर्तव्यतायाम् కర్తవ్యముగా నుండుట; कृतिसाध्यतायाम् చేయశక్యమైయుండుట.

काष्ठतट् కాష్ఠతట్. క్షం పుం रथकारे వడ్రంగి. త్రిం काष्ठतक्षणकर्तरि కట్టెలు చెక్కువాఁడు.

कासृतिः కాసృతిః, ఇం స్త్రీం कुत्सितगतौ నిందితమైనగతి (మార్గము).

काङ्क्षितम् కాఙ్క్షితమ్, అం త్రిం कामिते 'కామితమ్' చూ॥

किमुत కిముత, అవ్యం किंपुनरित्यर्थे ఇఁకఁ జెప్పవలయునా?, చెప్పవలసినపనిలేదనుట; वितर्के ఊహ; विकल्पे వికల్పము; प्रश्ने ప్రశ్నించుట; अतिशये అధికము.

किमूत కిమూత. అవ్యం

किरातः

शिवे కిరాతవేషధారియైన శివుఁడు; वनेचरे म्लेच्छविशेषे అడవిద్రిమ్మరి, ఎఱుక, ఎఱుకు, బొటిగాఁడు, వట్రవాఁడు, బోయి, సింగఁడు, బోయ, ఒక మ్లేచ్ఛజాతివాఁడు; देशविशेषे కిరాతదేశము; अश्वरक्षके అశ్వపాలకుఁడు; मीनभेदे ఒక చేఁప; भूनिम्बे నేలవేము†. త్రిం अल्पतनौ అలివిరి, బక్కవాఁడు. వం वेदानध्ययनादिना वृषलत्वं प्राप्तेषु क्षत्रियेषु వేదాధ్యయనాదులు లేనందున శూద్రత్వమునుబొందిన క్షత్రియులు. –तिः –తిః, ఇం స్త్రీం दुर्गायाम् దుర్గ; गङ्गायाम् గంగ. –ती –తీ, ఈం స్త్రీం कुट्टन्याम् కుంటెనకత్తె, गङ्गायाम् గంగ; किरातवेषधारिण्यां दुर्गायाम् కిరాతవేషధారిణి యైన పార్వతి; चामरग्राहिण्यां दास्याम् చామరము బట్టెడి దాసి.

कीर्तितः కీర్తితః, అం త్రిం कथिते చెప్పఁబడినది; ख्याते కీర్తి (ప్రఖ్యాతి) గలవాఁడు.

कीलितः కీలితః, అం త్రిం बद्धे కట్టఁబడినవాఁడు; निखातकीले పాఁతినమేకు గలది. నం बन्धे కట్టు.

कुञ्चितः కుచితః, అం త్రిం परिमिते పరిమితిగలది.

कुञ्चितम् కుఞ్చితమ్, అం నం तगरपुष्पे నందివర్ధనపుష్పము. త్రిం वक्रे వంకరయైనది; सङ्कोचिते సంకుచితము చేయఁబడినది.

कुटितम् కుటితమ్, అం త్రిం कुटिले వంకరయైనది.

कुट्टितः కుట్టితః, అం త్రిం छेदिते ఛేదింపఁబడి

నది. नं छेदितेपक्वमांसभेदे వండి కోసిన మాంసపుముక్క.

कुण्ठित. కుణ్ఠితః, అం त्रिं कुण्ठीभूते కుంటుపడినది, దెబ్బతినినది, మొక్కవోయినది; कुण्ठे 'కుణ్ఠః' చూ॥

कुत्सितः కుత్సితః, అం त्रिं निकृष्टे కుచ్ఛితుఁడు, అడిగొంటు, అడిగొట్టు, ఉక్కివుఁడు, ఉలిపి, ఉలిపిగొట్టు, ఏతరి, ఒఱపిడి, కఱటి, కల్లరీఁడు, కూళ, కూళఁడు, గడుసు, గరాసు, గొంటరి, గొంటు, చిఱుమువాఁడు, చెడుగు, చెనఁటి, చెన్నఁటి, టాటోటు, టాటోటుకాఁడు, తవరికాఁడు, తక్కులాఁడు, తులువ, దోసకారి, నాలిబూతము, నాలిముచ్చు, పలువ, పిసాళి, పెఱగాయ, ప్రాచీనవిత్తు, బేరజము, మొండికట్టె, మొక్కలి, మొక్కలికాఁడు, మొక్కలీఁడు, రేవఁడు, లంది, లండీ, లందు, లందుబోతు, సుడియ, టక్కరి, కుత్సితుఁడు (నిందితుఁడు). नं कुष्ठे చెంగల్వకోష్టు†: कुत्सायाम् నింద.

कुपितः కుపితః, అంత్రిం क्रुद्धे 'క్రుద్ధః' చూ।

कुरुतः కురుతః, అం पुं वेणुपात्रे వెదురుపాత్ర(గొట్టము).

कुलूताः కులూతాః, అంపుం బం देशभेदे ఒక దేశము; तद्राजेषु ఆ దేశప్రభువులు.

कुवृत्तिः కువృత్తిః, ఇం స్త్రీం निन्दिताचरणे నిందితప్రవర్తన. త్రింतद्वति అదిగలవాఁడు.

कुशि(षि)तः కుశి(షి)తః, అం త్రిం जलमिश्रिते నీటితోఁ గలసినది.

कुष्ठितः కుష్ఠితః, అం త్రిం जातकुष्ठे కుష్ఠు వచ్చినవాఁడు.

कुसितः కుసితః, అంపుం जनपदे గ్రామము. త్రిం कुसीदके 'కుసీదకః' చూ॥ ईषत् बद्धे ఇంచుక బంధింపఁబడినది.

कुसृतिः కుసృతిః, ఇంస్త్రీం शाठ्ये కపటము; इन्द्रजाले గారడి; कुवृत्तौ 'కువృత్తిః' చూ॥

कूजितम् కూజితమ్, అం నం पक्षिशब्दे పక్షి(ల)కూఁత; अव्यक्तशब्दे అస్పష్టధ్వని.

कूणितः కూణితః, అంత్రిం सङ्कुचिते ముడుచుకొనినది.

कृतान्तः కృతాన్తః, అంపుం यमे యముఁడు; भरण्याम् భరణి*; शनौ శని; शनिवारे శనివారము; सिद्धान्ते సిద్ధాంతము, తీర్పు; वेदान्तशास्त्रे వేదాంతశాస్త్రము; दैवे పురాకృతకర్మ; पापे పాపము· प्रारब्धे ప్రారబ్ధము; द्विसंज्ञायाम् రెండు. -न्ता -న్తా, ఆంస్త్రీం रेणुकायाम् రేణుక†.

कृष्टोप्तम् కృష్టోప్తమ్, అం త్రిం कृष्टक्षेत्रे उप्तधान्ये దున్నినపొలములో విత్తినధాన్యము.

केनतिः -ती కేనతిః-తీ, ఇంఈంస్త్రీం मन्मथपत्न्याम् రతిదేవి, स्मरलीलायाम् కామవిలాసము.

केवर्तः కేవర్తః, అం పుం कैवर्ते బెస్త.

कैरातः కైరాతః, అం పుం बलवत्पुरुषे బలవంతుఁడు. నం चन्दनभेदे ఒకచందనము. पुं भूनिम्बे నేలవేము†. త్రిం किरातसम्बन्धिनि కిరాతసంబంధమైనది.

कैवर्तः కైవర్తః, అంపుం धीवरे గాలకాఁడు, జాలకాఁడు, జాలరి, తీవరుఁడు, తూలి, తూలికాఁడు, పట్టపువాఁడు, పెనుమీనువేఁటరి, మాలికాఁడు, వలఁతేఁడు, బోయ; वेश्यागर्भे क्षत्रियौरसजाते వేశ్య యందు క్షత్రియునకుఁ బుట్టిన కొడుకు, బెస్తవాఁడు, బెస్త. -र्ती -ర్తీ, ఈంస్త్రీం कैवर्तपत्न्याम् బోయత, బోయెత, కైవర్తునిభార్య; मुस्तकभेदे కైవర్తిముస్తె.

कौलूतः కౌలూతః, అం త్రిం कुलूतदेशजाते కులూతదేశమునఁ గలిగినది. పుం तद्देशप्रभौ ఆ దేశప్రభువు.

क्रन्दितम् క్రన్దితమ్, అం నం रोदने ఏడ్చుట; आह्वाने పిలుచుట; योधानां चीत्कृतौ యో

ధుల చీత్కారము (బొబ్బరింత).

क्रशितः క్రశితః, अं०त्रि० कृशीकृते కృశింపఁ జేయఁబడినది.

क्रेङ्कितम् క్రేఙ్కితమ్, अं०न० अव्यक्तशब्दभाषणे గుసగుసలు, రహస్యసంభాషణము.

क्लिशितः క్లిశితః, अं० त्रि० क्लेशयुक्ते క్లేశము గలది; उपतापिते ఉపతాప(మ)ముగలది.

क्लेशितः క్లేశితః, अं० त्रि० क्लेशयुक्ते క్లేశము నొందినవాఁడు.

क्वणितम् క్వణితమ్, अं०न० ध्वनौ ధ్వని.

क्वथितम् క్వథితమ్, अं०त्रि० निष्पक्वे చక్కఁగా కాఁగిన కషాయము; अतिशयपक्वे చిమిడినది, ఎక్కువగా ఉడికినది. —ता —తా, आं०सी० वेशवारयुते पक्वतक्रे మెంతిమజ్జిగ, మజ్జిగపులుసు.

त ४ త 4

कंसारातिः కంసారాతిః, इं०पुं० कृष्णे మామ దాయ, కృష్ణుఁడు

ककुद्मती కకుద్మతీ, ईं०सी० श्रोणौ పిఱుఁదు; कट्याम् మొల. —द्मती —ద్మతీ, ईं० सीं० छन्दोभेदे ఒక ఛందస్సు. [జుట్టు, కొప్పు.

कचहस्तः కచహస్తః, अं० पुं० केशपाशे

कचाचितः కచాచితః, अं० त्रि० विकीर्णकेशे

कञ्चुकितः కఞ్చుకితః, अं० त्रि० जातकञ्चुके కంచుక(మ)ము గలవాఁడు.

कटुङ्कता కటుఙ్కతా, आं० सी० नित्यकर्मसमाचारनिष्ठुरत्वे నిత్యకర్మ నుష్ఠాననిష్ఠ. —तिका —తికా, आं० सी० कटुतुम्ब्याम् చేఁదిసొర. [ర్పాటుగలది.

कण्टकितः కణ్టకితః, अं० त्रि० पुलकिते గగు

कण्डूयिता కణ్డూయితా, ऋं०त्रि० कण्डूयमाने గోఁకికొనెడివాఁడు.

कण्वसुता కణ్వసుతా, आं०सी० शकुन्तलायाम् శకుంతల (విశ్వామిత్రపుత్రిక).

कथम्भूतः కథమ్భూతః, अं० त्रि० किंप्रकारप्राप्ते ఏపద్ధతి నున్నట్టిది; कीदृशे ఎట్టివాఁడు.

कथीकृतः కథీకృతః, अं० त्रि० कथामात्रावशेषिते పేరుమాత్రమే మిగిలినట్టిది.

कदर्थितः కదర్థితః, अं० त्रि० कुत्सितार्थीकृते నిందితపదార్థము

कन्दलता కన్దలతా, आ० सी० मालाकन्दे మాలాకందతీ. [ఒక తిప్పతీఁగె.

कन्दामृता కన్దామృతా. आं० सी० गुडूचीभेदे

कन्यापतिः కన్యాపతిః, इं० पुं० वरे పెండ్లికొడుకు, जामातरि అల్లుఁడు. —भर्ता —భర్తా, ऋं०पुं० जामातरि అల్లుఁడు; षण्मुखे కుమారస్వామి.

कपिचूतः కపిచూతః, अं० पुं० आम्रातके అంబాళము.

कबलितः కబలితః, अं० त्रि० भुक्ते భుజింపఁబడినది; व्याप्ते వ్యాపించినట్టిది; कृतग्रासे ఆహారముగాఁ జేసికొనఁబడినది.

कमलाप्तः కమలాప్తః, अं० पुं० सूर्ये తమ్మిచుట్టము, సూర్యుఁడు. [అస్త్రము.

करमुक्तम् కరముక్తమ్, अं०न० अस्त्रभेदे ఒక

करम्बितम् కరమ్బితమ్, अं० त्रि० मिश्रिते కలసినది.

करालितम् కరాలితమ్, अं० त्रि० पीडिते బాధింపఁబడినది; भीषिते భయపెట్టఁబడినది. —घातः —ఘాతః, अं०पुं० चपेटाघाते చెంపదెబ్బ, చెం(లెం)పకాయ.

करिपोतः కరిపోతః, अं० पुं० गजशिशौ ఏనుఁగుపిల్ల. —रतम् —రతమ్, अं० नं० रतिबन्धभेदे ఒక రతిబంధము.

कर्णलता కర్ణలతా, आं०सी० कर्णपाल्याम् చెవితమ్మె. —स्रोतः —స్రోతః, सं०न० कर्णमले గులిమి.

कर्मकर्ता కర్మకర్తా, ऋं० पुं० प्राप्तकर्तृत्वभावे

कर्मणि కర్తృత్వభావమును బొందిన కర్మ.

कर्णीसुतः కర్ణీసుతః, अंपुं कंसासुरे కంసుఁడు; मूलदेवे స్తేయ(దొంగతనము)శాస్త్రప్రవర్తకుఁడైన మూలదేవుఁడు.

कलधूतम् కలధూతమ్, अंनं रजते వెండి. –धौतम् –ధౌతమ్, अं नं रजते వెండి; सुवर्णे బంగారు. पुं कलध्वनौ 'కలధ్వనిః' చూ॥

कलावती కలావతీ, ईंसीं तुम्बुरुवीणायाम् తుంబురుని వీణె; श्रीराधामातरि రాధతల్లి, వృషభానుని భార్య; अप्सरोभेदे ఒకయప్సర; आगमोक्तदीक्षाविशेषे ఆగమప్రోక్తమైన ఒక దీక్ష.

कल्पलता కల్పలతా, आं सीं स्वर्णकल्पितलताकारे दानविशेषे బంగారుతీఁగె, ఒక మహాదానము.

कल्यवर्तः కల్యవర్తః, अं पुं प्रातर्भोजने ప్రాతఃకాలభోజనము, చద్దికుడుపు.

कवयिता కవయితా, ऋं त्रिं कवनकर्तरि కవనముచేయువాఁడు కవి.

काकणन्ती కాకణన్తీ, ईंसीं गुञ्जायाम् గురివెంద†. –तिक्ता –తిక్తా, आं सीं काकाङ्ग्याम् కాకిదొండ†; गुञ्जायाम् గురివెంద†. –माता –మాతా, ऋंसीं काकमाचिकायाम् కామంచి†. –रुतम् –రుతమ్, अं नं काकशब्दे కాకియఱపు, ఒక శకునము.

काण्डतिक्तः కాణ్డతిక్తః, अंपुं भूनिम्बे నేలవేము†.

कान्दिग्भूतः కాన్దిగ్భూతః, अंत्रिं कान्दिशीके 'కాన్దిశీకః' చూ॥

कामदूती కామదూతీ, ईंसीं कामदूतिकायाम् 'కామదూతికా' చూ॥ –पतिः –పతిః, इं सीं रत्याम् రతిదేవి. –यिता –యితా, ऋंत्रिं कामुके 'కాముకః' చూ॥ –लता –లతా, आं सीं शिश्ने మగగుఱి. –वती –వతీ, ईं सीं दारुहरिद्रायाम् మ్రానిపసుపు†. –वृतः –వృత్తః, अंत्रिं यथेच्छाचारिणि స్వేచ్ఛాచారి. –वृत्तिः –వృత్తిః, इं सीं कामस्यचेष्टिते కామచేష్ట; स्वेच्छाचारे స్వేచ్ఛాచారము. त्रिं तद्वति అదిగలవాఁడు. –वृन्ता –వృన్తా, आंसीं पाटलायाम् కలిగొట్టు†. –शक्तिः –శక్తిః, इंसीं मन्मथपत्नीभेदे ఒక మన్మథపత్ని. –सुतः –సుతః, अं पुं अनिरुद्धे అనిరుద్ధుఁడు, మరుబిడ్డ.

कारयिता కారయితా, ऋं त्रिं कर्तृप्रेरके చేయించెడివాఁడు.

कारागुप्तः కారాగుప్తః, अं त्रिं बन्द्याम् [బంది (చూ).

कालकृतः కాలకృతః, अंपुं सूर्ये సూర్యుఁడు; आधिभेदे ఆధి(చూ)విశేషము.

कालङ्कृतः కాలఙ్కృతః, अंत्रिं कासमर्दे కసింద†. –युक्तः –యుక్తః, अंपुं संवत्सरभेदे ఒక సంవత్సరము. –वृन्तः –వృన్తః, अं पुं कुलत्थे 'కులత్థః' చూ। –वृन्ती –వృన్తీ, ईं सीं पाटलायाम् కలిగొట్టు†.

कालातीतम् కాలాతీతమ్, अंनं कालातिक्रमे కాలాతిక్రమము. त्रिं तद्वति అదిగలది. पुं हेत्वाभासभेदे ఒక హేత్వాభాసము.

काष्ठतन्तुः కాష్ఠతన్తుః, उं पुं कोशकारे పట్టుపురుగు; काष्ठस्थे कीटभेदे ఒక కట్టెపురుగు.

किंकार्यता కింకార్యతా, आं सीं किंकर्तव्यविमूढतायाम् ఏదిచేయవలెనో తోఁచకుండుట.

किंकिरातः కింకిరాతః, अं पुं पीताम्लाने పచ్చగోరింట†; रक्ताम्लाने ఎఱ్ఱగోరింట†; अशोके అశోకము†; मन्मथे మన్మథుఁడు; शुके చిలుక; पिके కోయిల; पुष्पभेदे పుష్పవిశేషము.

किंनिमित्तम् కింనిమిత్తమ్, अं त्रिं किमर्थवति ఏమి ప్రయోజనము గలది. अव्यं किमर्थमित्यर्थे ఎందు కనుట.

किंवदन्तिः –न्ती కింవదన్తిః –న్తీ, इं ईं स्त्रीं जनश्रुतौ నానాడి, నానుడు, వానోడు, పుబ్బు, వైఁడి, దాసము, సామిత, సామెత, నానుడి, జను లను(లాడు)కొను మాట.

कीटमाता కీటమాతా, आं स्त्रीं हंसपद्याम् హంసపాది†.

कुटीकृतम् కుటీకృతమ్, अंनं वक्रगृहे వేరా.

कुट्ट(ट्टि)मितम् కుట్ట(ట్టి)మితమ్, अं नं स्त्रीणा हावभेदे ఇష్టమేయయ్యును అప్రీతిని నటించుట, స్త్రీల విలాసవిశేషము.

कुण्ठीकृतम् కుణ్ఠీకృతమ్, अं त्रिं कुण्ठिते కుంటువడినది.

कुमुद्वती కుముద్వతీ, ईंस्त्रीं कुमुदलतायाम् కలువతీఁగె†; कुशपत्न्याम् కుశుని భార్య; कुमुदनागभगिन्याम् నైరృతిదిగ్గజముతోఁబుట్టువు; कुप्रीतियुक्तायाम् చెడ్డసంతోషముగలది.

कुम्भरेताः కుమ్భరేతాః, स्‌ंपुं अग्निभेदे ఒక అగ్ని; कुम्भजे 'కుమ్భజః' చూ॥

कुरुपतिः కురుపతిః, इंपुं युधिष्ठिरे ధర్మరాజు.

कुरुबिस्तः కురుబిస్తః, अं पुं चतुःपलपरिमितसुवर्णे పలమెత్తు బంగారము.

कुलकान्ता కులకాన్తా, आं स्त्रीं कुलस्त्रियाम् 'కులస్త్రీ' చూ॥ –तन्तुः –తన్తుః, उं पुं कुलावलम्बने కులమునకాశ్రయమైనవాఁడు. –पतिः –పతిః, इंपुं मुनीनां दशसाहस्रमन्नदानादिपूर्वकमध्यापयितरि मुनिभेदे పదివేలమంది మునులకు అన్నదానాదిపూర్వకముగా విద్యనేర్పెడి ఒకముని; कुलश्रेष्ठे కులనాయకుఁడు. –व्रतम् –వ్రతమ్, अं नं वंशक्रमेण कर्तव्ये व्रते వంశపారంపర్యముగా అనుష్ఠించెడి వ్రతము.

कुशावती కుశావతీ, ईं स्त्रीं कुशस्य राजधान्याम् కుశుని రాజధాని. –वर्तः –వర్తః अंपुं गङ्गावतारतीर्थे గంగాద్వారము.

कुष्ठकेतुः కుష్ఠకేతుః, उं पुं भूम्याहुल्ये కంబిఫలము, కుప(చూ)విశేషము†. –हन्ता –హన్తా, ऋं पुं हस्तिकन्दे ఏనుఁగుకందర†; अवल्गुजे కారుగచ్చు†.

कुहरितम् కుహరి(తమ్) కోకిలగానము; ध्वनौ ధ్వని; मणिते 'మణితమ్' చూ॥ त्रिं कृतच्छिद्रे రంధ్రము వేయఁబడినది.

कूलवती కూలవతీ, ईं स्त्रीं तटिन्याम् నది.

कृतहस्तः కృతహస్తః, अं त्रिं कृतपुङ्खे అంపకాఁడు, గుఱికాఁడు, సూటికాఁడు. 'కృతపుఙ్ఖః' చూ॥

कृताकृतम् కృతాకృతమ్, अं नं कार्यकारणयोः కార్యకారణములు; असंपूर्णकार्ये చేసిచేయనిపని. पुं परमेश्वरे కార్యకారణరూపుఁడు, పరమేశ్వరుఁడు. –र्थता –ర్థతా, आंस्त्रीं कृतकृत्यतायाम् సాఫల్యము, కృతకృత్యుఁడగుట.

कृपाद्वैतः కృపాద్వైతః, अंपुं बुद्धभेदे ఒక బుద్ధుఁడు.

कृपीपतिः కృపీపతిః, इंपुं द्रोणाचार्ये ద్రోణాచార్యుఁడు. –सुतः –సుతః, अंपुं अश्वत्थाम्नि అశ్వత్థామ.

कृमिशुक्तिः కృమిశుక్తిః, इं स्त्रीं जलशुक्तौ కప్పచిప్ప.

कृष्णगतिः కృష్ణగతిః, इं स्त्रीं धूमादिमार्गे ధూమాదిమార్గము, పితృయానము. –दन्ता –దన్తా, आंस्त्रीं काश्मर्याम् గుమ్ముడు†. –वृन्ता –వృన్తా, आंस्त्रीं कुबेराक्ष्याम् కలిగొట్టు†; माषपर्ण्याम् కారుమినుము.

केशहस्तः కేశహస్తః, अंपुं केशसमूहे జుట్టు.

कोणाघातः కోణాఘాతః, अंपुं वाद्यसंघाते వాద్యసముదాయము.

कोपलता కోపలతా, आं सीं चित्रपर्ण्याम् కోలపొన్న; त्रिपुटायाम् తెల్లతెగడ; कर्णस्फोटायाम् 'కర్ణస్ఫోటా' చూ।

कौतस्कुतः కౌతస్కుతః, अंत्रिं कुतस्कुतो भवे దేనిదేనినుండి కలిగినది.

कौलपतः కౌలపతః, अंत्रिं कुलपतिसम्बन्धिनि కులపతి (చూ) సంబంధమైనది.

क्रान्तिवृत्तम् క్రాన్తివృత్తమ్, अंनं क्रान्तिवलयाकारे वृत्तक्षेत्रे క్రాంతివలయాకారమైన వృత్తక్షేత్రము.

क्रियाशक्तिः క్రియాశక్తిః,इंसीं जगदुत्पत्तिसाधने परमेश्वरशक्तिविशेषे బ్రాహ్మీ,సృష్టికి కారణమైన ఒక పారమేశ్వరీశక్తి.

क्रूरधूर्तः క్రూరధూర్తః, अं पुं कृष्णधत्तूरे నల్లఉమ్మెత్త†. [ఱుఁడు.

क्रूराकृतिः క్రూరాకృతిః, इं पुं रावणे రావ

क्रोडीकृतः క్రోడీకృతః, अं त्रिं विषयीकृते గోచరముచేసి కావఁబడినది. –कृतिः –కృతిః, ईं सीं आलिङ्गने కౌఁగిలింత.

क्रौञ्चारातिः క్రౌఞ్చారాతిః,इंपुं क्रौञ्चदारणे క్రౌంచమలఁగొట్టినజాణఁడు,కుమారస్వామి.

त ५ त 5

कण्टकिलता కణ్టకిలతా, आं सीं त्रपुष्याम् ముఱుదోస†.

कन्यकाजातः కన్యకాజాతః, अंपुं कानीने 'కానీనః' చూ॥ –पतिः –పతిః, इं पुं जामातरि అల్లుఁడు. [సూర్యుఁడు.

कपिलद्युतिः కపిలద్యుతిః, इं पुं सूर्ये

कपोतवृत्तिः కపోతవృత్తిః, इं सीं कपोततुल्यायां संचयरहितजीविकायाम् పావురమువలెనే కూడఁబెట్టుటలేనివృత్తి.

करिगर्जितम् కరిగర్జితమ్, अंनं बृंहिते పీనుఁగుల అఱుపు.

करेणुसुतः కరేణుసుతః, अं पुं पालकाव्ये मुनौ గజశాస్త్రప్రవర్తకుఁడైన పాలకావ్యుఁడనెడి ముని.

कर्णवर्जितः కర్ణవర్జితః,अंत्रिं बधिरे చెవిటి. पुं चक्षुःश्रवसि పాము.

कलशी(सी)सुतः కలశీ(సీ)సుతః, अं पुं कुम्भजे 'కుమ్భజః' చూ॥

कलहायितः కలహాయితః,अंत्रिं कृतकलहे కలహముపెట్టుకొనినవాఁడు.

कामकारतः కామకారతః, अव्यं स्वेच्छामात्रेणेत्यर्थे స్వేచ్ఛగా మెలఁగుట.

कामुककान्ता కాముకకాన్తా, आंसीं माधव्याम् పూవులగురివెంద†.

कालप्रभातम् కాలప్రభాతమ్, अंनं शरदृतौ శరదృతువు. –प्रवृत्तिः –ప్రవృత్తిః,इंसीं खण्डकालस्य व्यवहारारम्भे ఖండకాలము యొక్క వ్యవహారప్రారంభము.

काव्यार्थापत्तिः కావ్యార్థాపత్తిః, इं सीं अलङ्कारभेदे ఒక అర్థాలంకారము.

किट्टवर्जितम् కిట్టవర్జితమ్,अंनंशुक्ले వీర్యము.

किराततिक्तः కిరాతతిక్తః, अं पुं भूनिम्बे నేలవేము†.

किलकिञ्चितम् కిలకిఞ్చితమ్, अं नं स्त्रीणां भावभेदे స్త్రీలశృంగారభావ(చేష్టా)విశేషము. –किलितम् –కిలితమ్, अं नं शौर्येण गर्जिते సింహనాదము.

कुञ्जरारातिः కుఞ్జరారాతిః, इंपुं सिंहे ఏనుఁగుగొంగ, సింహము.

कुटजगतिः కుటజగతిః, इं सीं छन्दोभेदे ఒక ఛందస్సు.

कुतोनिमित्तम् కుతోనిమిత్తమ్, अं त्रिं किंनिमित्ते 'కింనిమిత్తమ్' చూ॥

कुमुदवती కుముదవతీ, ईंसीं कुमुदिन्याम् 'కుముదినీ' చూ॥

कुमुदाहितः కుముదాహితః, अं पुं सूर्ये కలువలదాయ, సూర్యుఁడు.

कुररीरुता కురరీరుతా, आ०सी० वृत्तभेदे ఒక వృత్తము.

कुलदेवता కులదేవతా, आ०सी० कुलक्रमेणोपास्यदेवतायाम् ఇలువేలుపు. ఇలువేల్పు. వంశపారంపర్యముగా ఉపాసింపఁబడెడి దేవత; मातृभेदे షోడశమాతృకలలో నొకతె.

कुलपर्वतः కులపర్వతః, अ० पु० महेन्द्रादिशैलेषु सप्तसु మహేంద్రము మలయము సహ్యము శక్తిమంతము ఋక్షము వింధ్యము పారియాత్రము. –प्रसूतः –ప్రసూతః, अ० त्रि० कुलीने 'కులీనః' చూ।

कूटसङ्क्रान्तिः కూటసంక్రాన్తిః, इ० सी० मिथ्यासंक्रान्तौ నడిరేయికి మీఁదవచ్చిన సంక్రాంతి. ['ప్రతీకారః' చూ

कृतानुकृतम् కృతానుకృతమ్, अ०न० प्रतीकारे

कृत्तिकासुतः కృత్తికాసుతః, अ० पु० चन्द्रे చంద్రుఁడు; षाण्मातुरे ఆర్గురతల్లుల కొమరుఁడు, కుమారస్వామి.

कृशानुरेताः కృశానురేతాః, स०पु० शिवे శివుఁడు.

कृष्णकापोती కృష్ణకాపోతీ, ई०सी० ओषधिभेदे ఒక యోషధి. –त्रिवृता –త్రివృతా, आ०सी० पालिन्याम् నల్లతెగడ†. –लोहितः –లోహితః, अ० पु० कृष्णरक्तमिश्रितवर्णे నలుపు ఎఱుపు గలసిన వన్నె. त्रि० तद्वति అదిగలది

केसरिसुतः కేసరిసుతః, अ० पु० हनुमति హనుమంతుఁడు. [కైవడిముస్తె.

कैवर्तमुस्तम् కైవర్తముస్తమ్, अ०न० कुटन्नटे

कोङ्कणासुतः కోఙ్కణాసుతః, अ० पु० परशुरामे పరశురాముఁడు. [భీష్ముఁడు.

कौणपदन्तः కౌణపదన్తః, अ० पु० भीष्मे

कौमुदीपतिः కౌముదీపతిః, इ० पु० चन्द्रे వెన్నెలరాయఁడు, చంద్రుఁడు.

क्रीडाकिरातः క్రీడాకిరాతః, अ० पु० शिवे శివుఁడు.

क्रोधमूर्छितः క్రోధమూర్ఛితః, अ०त्रि० अतिकोपने మిక్కిలికోపి.

त द त 6

कण्टकप्रावृता కణ్టకప్రావృతా, कुमारकायाम् కలబంద.

कथितपदता కథితపదతా, आ० सी० वाक्यदोषभेदे పౌనరుక్త్యము.

कलहान्तरिता కలహాన్తరితా, आ० सी० पतिमवमत्य पश्चात्तापसमन्वितायां नायिकायाम् నాయకునవమానించి పశ్చాత్తాపపడెడు నాయిక.

कामावशा(सा)यिता కామావశా(సా)యితా, आ० सी० सत्यसंकल्पतायाम् సత్యసంకల్పత్వము, ఒక సిద్ధి.

किम्पुरुषार्थता కిమ్పురుషార్థతా, आ० सी० कुत्सितपुरुषार्थत्वे పుణ్యమూపురుషార్థమూ లేకుండుట

कुटुम्बव्यापृतः కుటుమ్బవ్యాపృతః, अ० त्रि० अभ्यागारिके 'అభ్యాగారికః' చూ॥

कुमारललिता కుమారలలితా, आ० सी० वृत्तभेदे ఒక వృత్తము.

कुलपुरोहितः కులపురోహితః, अ०पु० वंशपुरोहिते వంశపారంపర్యముగావచ్చెడి పురోహితుఁడు.

कुल्माषाभिषुतम् కుల్మాషాభిషుతమ్, अ०न० काञ्जिके పులికడుగు, కలి.

केलिकिलावती కేలికిలావతీ, ई०सी० मन्मथपत्न्याम् రతిదేవి.

कैलासपर्वतः కైలాసపర్వతః, अ०पु० रजतगिरौ తెల్లగుబ్బలి, మదికానుగట్టు(మల), ముక్కంటిమల(యిల్లు), విసపుమేఁతరిదిలు ఱెంకి, వెండికొండ(గుండు), వెండిమించుకొండ, వెలిగొండ(తిప్ప). కెలాసగిరి.

थ २ ధ 2

कत्थ కత్థ, धा० (कत्थते) श्लाघायाम् పొగడ్త, పొగడుకొనుట

कथ కథ, धा० (कथयति –ते) वाक्यप्रबन्धे చెప్పుట, వాక్యరచన.

कथम् కథమ్, अव्य० केनप्रकारेणेत्यर्थे ఎటు, ఎటులు, ఎటువలెన్. ఎట్లు, ఎట్టులు, ఎట్టువోలెన్, ఏది, ఏదీ, ఎట్లు; हर्षे సంతోషము; निन्दायाम् నింద; प्रश्ने అడుగుట; सम्भावनायाम् ఊహ; सम्भ्रमे తొట్రుపాటు.

कथा కథా, आ०सी० प्रबन्धकल्पनायाम् కత, కద, కాదంబర్యాదిరూపమైన ప్రబంధరచన, ఇంచుక సత్యముగలచరిత్ర; पक्षप्रतिपक्षोपन्यासेन विचारणायाम् వాదప్రతివాదపూర్వకమగు విచారణ; कथने చెప్పుట.

कन्था కన్థా, आ० सी० भित्तौ గోడ; सूत्रग्रथितजीर्णवस्त्रखण्डे అంటెలు, గంత, బొంత, పప్పళి పచ్చడము, చిటిగిన గుడ్డపేలికలు కూర్చి కుట్టిన బట్ట, బొంత.

कुथ కుథ, धा० (कुथ्यति) पूतीभावे కంపుకొట్టుట. (कुथ्नाति) संश्लेषणे కూడిక; सङ्क्लेशे దుఃఖము.

कुथः కుథః, अ०पु० कुशे దర్భ; वेणौ వెదురు; करिकम्बले 'పరిస్తోమః' చూ। कीटे పురుగు; प्रतस्नायिनि द्विजे ప్రాతస్స్నానముచేయు ద్విజుఁడు.

कुथा కుథా, आ० सी० कन्यायाम् కన్య; करिकम्बले 'పరిస్తోమః' చూ॥

कुथि కుథి | धा० (कुन्थति) हिंसासंक्लेशनयोः
कुन्थ కున్థ | హింసించుట, కష్టపెట్టుట.

कुन्थुः కున్థుః. उ०पु० बौद्धभेदे ఒకబౌద్ధుఁడు.

कोथः కోథః, अ० पु० नेत्ररोगभेदे ఒకనేత్రరోగము; भगन्दररोगोपद्रवभेदे భగందరరోగ-ఉపద్రవవిశేషము; गलने జాఱుట. त्रि० गलिते జాఱినది; मथिते మథింపఁబడినది.

क्रथ క్రథ | धा० (क्रथति. क्रथति. क्राथयति)
क्रथ క్రథ | हिंसायाम् హింసించుట.

क्राथः క్రాథః, अ० पु० मारणे చంపుట.

क्रोथः క్రోథః, अ० पु० हनने చంపుట.

क्लथ క్లథ. धा० (क्लथति) हिंसायाम् హింసించుట. [ఇంకిపోవునట్లు కాఁచుట.

क्वथे క్వథే. धा० (क्वथति) निष्पाके నీరు

क्वाथ. క్వాథః, अ०पु० द्रवनिष्पाके చిక్కఁగా కాఁచుట; अतिदुःखे మిక్కిలి దుఃఖము; व्यसने వ్యసనము.

थ ३ ధ 3

कंसास्थि కంసాస్థి. न०न० कांस्ये కంచు.

ककुत्स्थः కకుత్స్థః. अ०पु० पुरञ्जयाख्ये सूर्यवंशीयराजविशेषे పురంజయుఁ డనెడి ఒక సూర్యవంశపురాజు (వృషభరూపధారి యైన ఇంద్రుని మూఁపురము నధిష్ఠించినవాఁడు).

कतिथ. కతిథః, अ०त्रि० कियत्संख्यापूरणे ఎన్నవవాఁడు ఎన్నవది.

कदर्थः కదర్థః, अ०त्रि० कुत्सितपदार्थे నిందితమైన పదార్థము.

कपि(बि)त्थः కపి(బి)త్థః, अ० पु० दधित्थे వెలఁగ, వెలంగ†. [కొల్లి.

कयस्था కయస్థా, आ०सी० काकोल्याम् కారు

कक्षोत्था కక్షోత్థా, आ० सी० भद्रमुस्तायाम् నాగముస్తెలు†.

काकुत्स्थः కాకుత్స్థః, अ० पु० ककुत्स्थे 'కకుత్స్థః' చూ॥ अ०पु० श्रीरामे శ్రీరాముఁడు. त्रि० ककुत्स्थवंशोद्भवेषु కకుత్స్థవంశజులు.

कापथः కాపథః, अ०पु० दुष्टमार्गे చెడుత్రోవ. न० उशीरे వట్టివేరు.

कायस्थः కాయస్థః, अ०पु० गणके కరణము, లెక్కలు వ్రాయువాఁడు; परमात्मनि పర

మాతృ. -स्था -స్థా, आ०सी० हरीतक्याम् కరక†; तुलस्याम् తులసి†; एलायाम् ఏలకి†; आमलक्याम् ఉసిరిక†, काकोल्याम् కాకుకొల్లి†.
कीमर्थम् కిమర్థమ్. अ०त्रि० किमर्थवति ఏమి ప్రయోజనము గలది. अ०व्य० कस्मै प्रयोजनायेत्यर्थे దేనికి, ఎందులకు, ఏం, ఏలా, ఎందుకు.
कुनाथः కునాథః, अ० पुं० कुत्सितपालके ఎం దుకుదైన పాలకుడు; भूपे రాజు.
कुपथः కుపథః, अ०पुं० कापथे చెడుత్రోవ.
कुलत्थः కులత్థః. अ० पुं० ताम्रबीजे ఉల వలు†. -त्था -త్థా, आ०सी० वनकुलत्थे అడవిఉలవలు†; कुलत्थाञ्जने కులత్థాంజనము.
कूटस्थम् కూటస్థమ్, अ० नं० व्याघ्रनखे నఖము†. त्रि० सर्वकालेषु एकरूपतया वर्तमाने అన్నికాలములయందును ఒక్కరూప ముగ నుండునట్టిది; अज्ञानतत्कार्याधिष्ठाने అజ్ఞానమునకును తత్కార్యమునకును అధి ష్ఠానమైనది; परमात्मनि పరమాత్మ; अक्षरपुरुषे అక్షరపురుషుడు, మూలప్రకృతి; विषयसन्निधावपि विकारशून्ये విషయ (దృశ్య)ములు సన్నిధానమున నున్నను వికారమును బొందనిది; अयोघनवत्स्थिते కూటము (దాగలి) వలెనుండునది.
कृतार्थः కృతార్థః. अ०पुं० कृतकृत्ये కృతకృ త్యవాడు, కర్తవ్యమును నెఱవేర్చినవాడు
कोश(ष)स्थः కోశ(ష)స్థః. अ०पुं० शङ्खादिके जन्तुभेदे శంఖాదిజంతువిశేషము, గుల్లలు కప్పుచిప్పలు మొ॥
कौलत्थः కౌలత్థః, अ० त्रि० कुलत्थसंस्कृते ఉలవలచే సంస్కరింపబడినది.
क्रत्वर्थ. క్రత్వర్థః, अ०त्रि० क्रतूपकारके క్రతు వున కుపయుక్తమగునది.
क्रियार्थ· క్రియార్థః, अ०त्रि० कर्तव्यविधिबोधके वेदादिवाक्यभेदे కర్తవ్యమును దెలి పెడి వేదాదివాక్యవిశేషము.
क्लमथः క్లమథః, अ० पुं० श्रमे ఆయాసము (బడలిక) వాడిపోవుట.

थ - सं० प्र० థ - సంయుక్తము॥

कटिप्रोथः కటిప్రోథః
'స్ఫిక్' చూ॥
कटुग्रन्थि కటుగ్రన్థి, इ० नं० पिप्पलीमूले పిప్పలివేరు, शुण्ठमूले సొంటివేరు.
कतिपयथ. కతిపయథః, अ० त्रि० कतिथे 'కతిథః' చూ
कपिरथः కపిరథః, अ०पुं० श्रीरामे హనుమ రాతు, శ్రీరాముడు; कपिध्वजे 'కపిధ్వజః' చూ।
करिपथः కరిపథః, अ०पुं० गजगमनयोग्यमार्गे ఏనుగు పోదగిన దారి, రాజవీధి; देशभेदे ఒక దేశము.
कर्णगूथम् కర్ణగూథమ్, अ० नं० कर्णमले గులిమి, कर्णरोगभेदे ఒక కర్ణరోగము
कर्णीरथः కర్ణీరథః, अ०पुं० मनुष्यवाह्ये याने మనుష్యులుమోయు వాహనము, పల్లకి మొ।
कर्मग्रन्थिः కర్మగ్రన్థిః, इ०पुं० अज्ञानजन्यवासनारूपे दोषे అవిద్యాజనితమైన వాసనా రూపమగు దోషము.
कर्परिकातुत्थम् కర్పరికాతుత్థమ్, अ० नं० कर्पर्याम् 'కర్పరి' చూ।
कामतिथिः కామతిథిః, इ०सी० त्रयोदश्याम् త్రయోదశి. -प्रस्थः -ప్రస్థః, अ० पुं० कामगिरिप्रस्थे కామగిరి యొక్క నెత్తము.
कारापथः కారాపథః, अ०पुं० लक्ष्मणपुत्रयोरङ्गदचन्द्रकेत्वोर्देशे లక్ష్మణపుత్రులైన అంగ దుడు చంద్రకేతువు పరిపాలించిన దేశము.
कालग्रन्थिः కాలగ్రన్థిః, इ० पुं० संवत्सरे సంవత్సరము. -नाथः -నాథః, अ० पुं०

महादेवे శివుఁడు.

कुलतिथि. కులతిధిః, इं०स० ४-८-१२-१४ तिथिषु 4-8-12-14-వ తిథులు.

कुलाकुलतिथिः కులాకులతిధిః, इं० स० २-६-१० तिथिषु 2 6-10 వ తిథులు.

कृ(क्रि)मिकोशोत्थम् కృ (క్రి) మికోశోత్థమ్, अ० न० कौशेयवस्त्रे పట్టుబట్ట.

कृ(क्रि)मिग्रन्थिः కృ(క్రి)మిగ్రన్థిః इं० पुं० सन्धिगतरोगभेदे ఒక సంధిరోగము.

कृष्णसारथिः కృష్ణసారథిః, इं० पुं० अर्जुने అర్జునుఁడు; दारुके దారుకుఁడు.

कैलासनाथ. కైలాసనాథః, अ० पुं० शिवे వెండికొండదుఁడు, శివుఁడు: कुबेरे కుబేరుఁడు.

कौण्डोपरथ. కౌణ్డోపరథః, अ०पुं० आयुध-जातिसङ्घे ఆయుధజాతిసంఘము.

क्रीडारथः క్రీడారథః, अ०पुं०क्रीडार्थे याने క్రీడాశకటము, 'కమ్బలివాహ్యకమ్' చూ॥

द २ ద 2

कद. కదః, अ०पुं० जलदे మేఘము; सुखदे సుఖకరము.

कदा కదా,अव्य०कस्मिन्काले इत्यर्थेఎన్నఁడు, ఎపుడు, ఎప్డు, ఎప్పుడు.

कदि కది, धा० (कन्दति)आह्वाने పిలుచుట, रोदनेఏడ్చుట (कन्दते) वैक्लव्येభయపడుట; वैकल्ये వికలమగుట.

कन्द. కన్దః, अ०पुं० मेघे మేఘము; योनि-रुग्भेदि ఒక యోనిరోగము; कर्पूरे కర్పూరము. त्रि० पद्मालतादिकन्दे మోసు, వేరు, తామర మున్నగువాని గడ్డ(దుంప); सस्य मूले పైరువేరు,सूरणेకంద†, लशुनेవెల్లుల్లి†.

कन्दी కన్దీ, न्० पुं० सूरणे కంద†. त्रि० कन्दयुक्ते కంద (చూ) గలది,

कन्दुः కన్దుః, उ०स० भर्जनपात्रे బొరుసు, మంగలము,మంద, వేఁపుడుచట్టి: स्वेदन्याम् పెనము.

कर्द కర్ద, धा० (कर्दति) कुत्सिते शब्दे కడుపులో ప్రేవు లరచుట.

कर्दः కర్దః, अ०पुं० पङ्के అడుసు.

कार्न्दः కార్న్దః, अ०त्रि० कन्दसंबन्धिनि కంద (చూ) సంబంధమైనది.

किन्दी కిన్దీ, न्०पुं० अश्वे గుఱ్ఱము.

कीदृक కీదృక్.श०त्रि० कीदृशेఎటువంటివాఁడు, ఎట్టివాఁడు, ఎట్టువాఁడు,ఏలాటివాఁడు,ఎట్టిది.

कुन्द. కున్దః,अ०पुं० विष्णौ విష్ణువు,निधिभेदे ఒక నిధి, चक्रभ्रमौ కత్తులసాన: करवीरे గన్నేరు†; वर्षपर्वतभेदे ఒకవర్షపర్వతము; कुन्दुरौ 'కున్దురుః' చూ। न० पद्मे తామర†: माघ्ये తోఁటమొల్ల,మల్లియ, మల్లె, మొల్ల†.

कुन्दुः కున్దుః, उ०पुं० मूषके ఎలుక; कुन्दुरौ 'కున్దురుః' చూ॥

कुर्द కుర్ద, धा० (कूर्दते) क्रीडायाम् ఆడుట.

केन्दुः కేన్దుః, उ०पुं० तिन्दुके తుమ్మికి†.

क्रद క్రద, धा० (क्रदते) वैक्लव्ये బెదరుట; वैकल्ये వికలమగుట.

क्रदि క్రది | धा० (क्रन्दति, क्लन्दति) आह्वाने
क्लदि క్లది | పిలుచుట; रोदनेఏడ్చుట (क्रन्दते, क्लन्दते) 'क्रद'पश्य 'క్రద' చూ

क्रन्द క్రన్ద, धा० (आक्रन्दयति –ते) सातत्यरोदने నిరంతరదుఃఖము,

क्लद క్లద, धा०(क्लदते) 'क्रद'पश्य'క్రద'చూ॥

क्लिदि క్లిది, धा० (क्लिन्दति –ते) परिदेवने ఏడ్చుట.

क्लिद्क్లిదూ,धा०(क्लिद्यति)आर्द्रीभावेతడియుట.

क्लेदः క్లేదః, अ० पुं० आर्द्रतायाम् ఇవము కొమట, తోఁగుట, నానుట, తడియుట.

क्लेदा క్లేదా. न्०पुं० चन्द्रे చంద్రుఁడు.

क्लेदुः క్లేదుః, उ० पुं० चन्द्रे చంద్రుడు;

संनिपाते సంనిపాతము.

द ३ ద 3

ककन्दः కకన్దః, अ०पु० सुवर्णे బంగారు; नृपे రాజు.

ककुदः కకుదః, अ०प्र० ककुदि 'కకుత్'చూ॥

कणादः కణాదః, अ० पु० वैशेषिकशास्त्रकृति కణభుక్కు. ఒక ముని, వైశేషికశాస్త్రకర్త; स्वर्णकारे అగసాలె.

कद्वदः కద్వదః, अ०त्रि० गर्ह्यवादिनि నిందర్హమైన మాటలు గలవాఁడు.

कपर्दः కపర్దః, अ०पु० कपर्दके 'కపర్దకః'చూ॥

कपर्दी కపర్దీ, न्०पु० शिवे జడముడిజంగము, శివుఁడు; जटायुक्ते జడదారి, జడలుదాల్చిన వాఁడు.

कर्णान्दुः –न्दूः కర్ణాన్దుః –న్దూః, उ०ऊ०स्त्री० कर्णपाल्याम् చెవికమ్మ.

कर्णेन्दुः కర్ణేన్దుః, उ०पु० अर्धचन्द्राकृतिकर्णभूषणे అర్ధచంద్రాకారముగల చెవిపోఁగు.

कर्मन्दः కర్మన్దః, अ० पु० भिक्षुसूत्रकारके ऋषिभेदे భిక్షుసూత్రములు రచించిన ఒక ముని. –न्दी –న్దీ, न्०पु० यतौ సంన్యాసి. ब० भिक्षुसूत्राध्यायिषु భిక్షుసూత్రములనధ్యయనముచేయువారు, యతులు.

कलादः కలాదః, अ०पु० स्वर्णकारे కంసాలి.

कलिन्दः కలిన్దః, अ०पु० शैलभेदे ఒకకొండ; सूर्ये సూర్యుఁడు; विभीतके తాండ్ర†.

काकन्दिः –न्दी కాకన్దిః –న్దీ, इ० ई० स्त्री० देशभेदे ఒక దేశము.

काकुदम् కాకుదమ్, अ० न० तालुनि దౌడ.

काकेन्दुः కాకేన్దుః, उ०पु० काकतिन्दुके చిట్టితుమికి†.

कागदः కాగదః, अ०प्र० लेखनाधारे पत्रभेदे కాకి(గి)త(ద)ము, కాగదము (పత్రము).

कान्तिदम् కాన్తిదమ్, अ० न० घृते నేయి; पित्ते పిత్తము. त्रि० कान्तिप्रदे కాంతినొసఁగునది. –दा –దా, आ०स्त्री० सोमराज्याम्, కారుగచ్చ†.

कामदः కామదః, अ०पु० हरे శివుఁడు; हरौ విష్ణువు, त्रि० अभीष्टप्रदे కోర్కులనొసఁగువాఁడు. –दा –దా, आ०स्त्री० कामधेनौ కామధేనువు.

कामोदा కామోదా, आ०स्त्री० रागिणीभेदे ఒక

कालिन्दम् కాలిన్దమ్, अ० न० फलवृक्षभेदे కర్బూజా†. त्रि० कलिन्दजाते కళిందపర్వతమునఁ బుట్టినది.

कालिन्दी కాలిన్దీ, ई०स्त्री० यमुनायाम् యమునానది, हस्तिकायाम् చిఱుతేకు†; रक्तत्रिवृति ఎఱ్ఱతెగడ†; श्रीकृष्णभार्यायाम् శ్రీకృష్ణుని భార్యలలో నొకతె. [దము.

कावादः కావాదః, अ०पु० वाक्कलहे వాగ్వాదము.

कुकु(कू)दः కుకు(కూ)దః, अ० त्रि० सालङ्कृतकन्यादातरि సొమ్ములుపెట్టి కన్యను దానముచేయువాఁడు.

कुणिन्दः కుణిన్దః, अ०पु० शब्दे ధ్వని.

कुण्डोदः కుణ్డోదః, अ०पु० गिरिभेदे ఒకకొండ.

कुपिन्दः కుపిన్దః, अ०पु० कुविन्दे సాలె.

कुमुदः కుముదః, अ०पु० दक्षिण(नैरृत)दिग्गजे దక్షిణ(నైరృతి) దిగ్గజము; सर्पभेदे ఒక సర్పము; विष्णुपारिषदभेदे ఒక విష్ణుపార్షదుఁడు; हरौ విష్ణువు, कपिभेदे ఒకవానరుఁడు; कर्पूरे కర్పూరము, शैलभेदे ఒకకొండ; दैत्यभेदे ఒక రాక్షసుఁడు; ध्रुवकभेदे సంగీతాంగమైన ధ్రువకవిశేషము. न० सितोत्पले తెల్లకలువ†; पद्मे పద్మము†; रक्तपङ्कजे ఎఱ్ఱదామర†; रजते వెండి. –दा –దా, आ० स्त्री० गम्भार्याम् గుమ్ముడు†; कुम्भ्याम् కుంభి†; धातक्याम् అరె†; वारिपर्ण्याम् నాఁచు; सालपर्ण्याम् ముయ్యాకుపొన్న†. –दी –దీ, ई० स्त्री० कट्फले కుంభి†.

कुवादः కువాదః,अ०त्रि० पिशुने కొండెకాఁడు.

कुलिन्दाः కులిన్దాః अ०पु०ब० देशभेदे ఒక దేశము; तद्राजेषु ఆ దేశప్రభువులు.

कुविन्दः కువిన్దః, अ० पु० तन्तुवाये సాలె.

कुशी(षी,सी)दम् కుశీ(షీ,సీ)దమ్, अ० न० वृद्धिजीविकायाम् వడ్డీవ్యాపారము; रक्तचन्दने ఎఱ్ఱచందనము.

कुसिदः కుసిదః, अ०त्रि० वृद्धिजीविनि వడ్డిచే బ్రదుకువాఁడు; कुसीदे వడ్డీవ్యాపారము.

कूकुदः కూకుదః,अ०त्रि०कुकुदे'కుకుదః'చూ

कोविदः కోవిదః,अ०पु० पण्डिते పండితుఁడు; निपुणे నేర్పరి.

कौमुदः కౌముదః, अ०पु० कार्तिकिके కార్తిక మాసము. -दी -దీ,ई०स्त्री० चन्द्रिकायाम् వెన్నెల, शरत्पूर्णिमायाम् శరత్కాలపూర్ణిమ; दीपोत्सवतिथौ దీపోత్సవతిథి; उत्सवे ఉత్సవము; कार्तिकोत्सवे కార్తికోత్సవము.

कौमोदी కౌమోదీ, ई० स्त्री० विष्णुगदायाम् విష్ణుదేవునిగద.

क्रव्यादः క్రవ్యాదః, अ० पु० अग्निभेदे ఒక అగ్ని; राक्षसे పొలసుదిండి, పొలసుదిండి పోతు, రాక్షసుఁడు; निर्ऋतौ నిరృతి; सिंहे సింహము; श्येने డేగ. त्रि० मासाशिनि పొలసుదిండి, మాంసభక్షకుఁడు

क्रूरदृक् క్రూరదృక్, श०त्रि० पिशुने కొండెకాఁడు. पु० शनौ శని; कुजे కుజుఁడు. स्त्री० क्षुताख्यदृष्टौ క్రూరదృష్టి; पापग्रहदृष्टौ పాపగ్రహము యొక్క దృష్టి.

द ४ ద 4

कचामोदम् కచామోదమ్, अ०न० गन्धद्रव्यभेदे ఒక గంధద్రవ్యము.

कटुकन्दः కటుకన్దః, अ०पु० शिग्रौ మునగ†; आर्द्रके అల్లము†;लशुने వెల్లుల్లి†. -च्छदः -చ్ఛదః, अ० पु० तगरे నందివర్ధనము†.

-मोदम् -మోదమ్, अ०न० जवादिनामसुगन्धद्रव्ये జవ్వాజి, జవ్వాది.

कठमर्दः కఠమర్దః, अ० पु० शिवे శివుఁడు (కష్టజీవనమును మర్దించువాఁడు).

कण्टपादः కణ్టపాదః, अ० पु० विकङ्कते పుల్లవెలఁగ†.

कदम्बदः కదమ్బదః,अ०पु० सर्षपे ఆవాలు†.

कन्यावेदी కన్యావేదీ, न्०पु० जामातरि అల్లుఁడు.

करच्छदः కరచ్ఛదః, अ० पु० शाखोटे బఱుకు†; सिन्दूरपुष्प्याम् సిందూరపుష్పి†.

करमर्दः కరమర్దః, अ० पु० पानीयामलके రాసిఉసిరిక†. -मर्दी -మర్దీ, ई० स्त्री० करमर्दके కలివె†. न्०पु०करञ्जे కానుగు†; पानीयामलके రాసిఉసిరిక. [ఉసిరిక.

करामर्दः కరామర్దః, अ० पु० करमर्दे రాసి

कलनादः కలనాదః, अ० पु० राजहंसे రాజహంస; कलकण्ठे 'కలకణ్ఠః' చూ॥

कविवेदी కవివేదీ, न्०त्रि० काव्यवेत्तरि కవి.

काकच्छदः -दिः కాకచ్ఛదః -దిః, अ०इ० पु० खञ्जनभेदे ఒక కాటుకపిట్ట. -पदः -పదః, अ० पु० रतिबन्धभेदे ఒక రతిబంధము. न० काकपदपरिमाणे కాకిపాదమంత; लेखनत्रुटिसूचके रेखाभेदे అంచపదము, వ్రాతలోనిపొరపాటు సూచించుగుర్తు(×).

-मर्दः -మర్దః, अ०पु० विषमुष्टौ ముషిణి.

काञ्चि(ञ्ची)पदम् కాఞ్చి(ఞ్చీ)పదమ్, अ० न० जघने మొల.

कामप्रदः కామప్రదః, अ० पु० रतिबन्धभेदे ఒక రతిబంధము; कमदे 'కామదః' చూ।

काष्ठकन्दः కాష్ఠకన్దః, अ० पु० कन्दभेदे కఱ్ఱపెండలము†.

कासकन्दः కాసకన్దః, अ०पु० कासालौ జిలకంద†. -मर्दः -మర్దః, अ० पु० अरिमर्दे కసివెంద, కారకసివింద,బలుసు, కసింద†;

वेशवारभेदे ఒక సంబారము.

किक्किकसादः కిక్కిసాదః, अ० पु० सर्पभेदे ఒక పాము. [కిన్నపుదొంగ.

कुड्यच्छेदी కుడ్యచ్ఛేదీ, न्०पु० सन्धिचोरे

कुणिपदी కుణిపదీ, ई०सी० क्रियासु मन्दपादयुक्तायाम् పనులలో వెనుకంజవేయు స్త్రీ.

कुरुविन्दः కురువిన్దః, अ० पु० मुस्तायाम् తుంగముస్తె; दर्पणे అద్దము; हिङ्गुले ఇంగిలీకము; माषे మినుములు†; कुल्माषे అరమినుములు†. न० पद्मरागे పద్మరాగము; काचलवणे గాజుప్పు; माणिक्ये మాణిక్యము.

कुशबिन्दुः కుశబిన్దుః, उ०पु० देशभेदे ఒక దేశము.

कृतवेदी కృతవేదీ, न्०त्रि० कृतज्ञे కృతజ్ఞుఁడు.

कृष्णकन्दम् కృష్ణకన్దమ్, अ० न० रक्तोत्पले ఎఱ్ఱకలువ†. —भेदा —दी —భేదా —దీ.आ० ई०सी० रोहिण्याम् కటుకరోహిణి†.

कोकनदम् కోకనదమ్, अ०न० रक्तपद्मे కెందమ్మి. ఎఱ్ఱదామర†; रक्तोत्पले చెంగలువ. ఎఱ్ఱకలువ†. [కంద†.

कोलकन्दः కోలకన్దః. अ०पु० पुटकन्दे పుట

क्रतुच्छदः క్రతుచ్ఛదః, अ०पु० बुद्धभेदे ఒక బుద్ధుఁడు.

क्रियापादः క్రియాపాదః, अ० पु० साध्यार्थसाधनरूपे तृतीयपादे పూర్వపక్షోత్తరపక్షములకంటె భిన్నమై సాధ్యార్థసాధనరూపమైన మూఁడవపాదము. —वादी —వాదీ. न्०त्रि० वादिनि వాది.

क्रोडपादः క్రోడపాదః, अ०पु० कूर्मे తాఁబేలు.

क्रौञ्चपदा క్రౌఞ్చపదా, आ०सी० वृत्तभेदे ఒక వృత్తము.

द - सं०प्र० . ద - సం।ప్ర।

कदम्बवादी కదమ్బవాదీ,न्०पु०नीपे కడిమి†.

कनकाङ्गदम् కనకాఙ్గదమ్, अ० न० सुवर्णकेयूरे బంగారు బాహుపురి. —दी —దీ. न्० पु० विष्णौ విష్ణువు.

कनिष्ठपदम् కనిష్ఠపదమ్, अ० न० वर्गमूले బీజగణితోక్తమైన వర్గమూలము.

कमनच्छदः కమనచ్ఛదః, अ० पु० कङ्के రాపులుఁగు.

कमलभिदा కమలభిదా,आ०सी०कमलपाटल

कर्कशच्छदः కర్కశచ్ఛదః. अ० पु० पटोले చేఁదుపొట్ల†; शाखोटे పకు. —दा —దా. आ० सी० कोशातक्याम् బీర†.

क(का)लानुनादी క(కా)లానునాదీ, न्० पु० भ्रमरे తుమ్మెద; चटके ఊరపిచ్చుక; कपिञ्जले కముజు. चातके వానకోయిల.

कान्ताङ्घ्रिदोहदः కాన్తాఙ్ఘ్రిదోహదః, अ०पु० अशोके అశోకము†.

कालपरिच्छेद. కాలపరిచ్ఛేదః,अ०पु० कालेन परिच्छित्तौ కాలముచేత నేర్పడెడి పరిచ్ఛేదము ఒకకాలమునందుండి మఱొకకాలమునందు లేకుండుట.

क्रकचच्छदः క్రకచచ్ఛదః, अ०पु० केतक्याम् మొగలి†. —पादः —పాదః, अ०पु० सरटे తొండ.

ध - सं०प्र० ధ - సం।ప్ర।

कण्ठबन्धःకణ్ఠబన్ధః,अ०पु० उद्बन्धे'ఉద్బన్ధః' చూ॥ [విధములుగా.

कतिधा కతిధా. अव्य० कतिप्रकारेणेत्यर्थे ఎన్ని

कन्धः కన్ధః, अ०पु० मेघे మేఘము.

कन्धिः కన్ధిః. इ०पु० जलधौ సముద్రము. सी० शिरोधौ మెడ. [యము†.

कफविरोधी కఫవిరోధీ, न्०पु० मरिचे మిరి

कबन्धम् కబన్ధమ్. अ०न० जले నీరు. पु० क्रियायुक्ते शिरोहीनकलेवरे కదలికగల తలలేని మొదలు(మొండెము); शिरोहीनकलेवरे అట్ట, మొండెము, మొండియము,

మొండె, మొట్టె, మొండెము पुं उदरे పొట్ట; मेघे మేఘము; धूमकेतौ తోఁకచుక్క; राक्षसभेदे కబంధుఁడు, ఒక రాక్షసుఁడు; राहौ రాహువు. [తాలి' చూ

करधिः కరధిః, इं सीं करताल्याम् 'కర

करिबन्धः కరిబన్ధః, अं पुं आलाने 'అలానమ్' చూ —स्कन्धम् —స్కన్ధమ్.अंनं गजसमूहे ఏనుఁగులగుంపు

कर्कन्धूः కర్కన్ధూః,ऊंसीं बदर्याम् రేఁగు† —न्धु —న్ధు, उंनं तत्फले రేఁగిపండు.

कर्णवेधः కర్ణవేధః, अं पुं संस्कारभेदे చెవులుకుట్టుట, ఒక సంస్కారము.

कर्मबन्धः కర్మబన్ధః, अंपुं संसारे సంసారము. [అకుకూరం†.

कलन्धुः కలన్ధుః, उं पुं घोल्याम् గోళి,ఒక

कलशो(सो)दधिः కలశో(సో)దధిః, इंपुं क्षीरसमुद्रे పాలసముద్రము.

कलानिधिः కలానిధిః, इंपुं चन्द्रे జంటదంటచౌకములపాళ్ల తెలిముద్ద, చంద్రుఁడు

कल्यजग्धिः కల్యజగ్ధిః, इं सीं कल्यवर्ते 'కల్యవర్తః' చూ॥

काण्डसन्धिः కాణ్డసన్ధిః,इंपुं पर्वणि కనుపు.

कामधुक् కామధుక్, हंसीं कामधेनौ కామధేనువు.त्रिं काम्यप्रदे కోర్కులనిచ్చువాఁడు

कामवृद्धिः కామవృద్ధిః, इंपुं क्षुपभेदे క్షుప (చూ) విశేషము.

कामान्धः కామాన్ధః, अंपुं पिके కోయిల. त्रिं कामवस्तविवेके కామముచే వివేకము నశించినవాఁడు. —न्धा —న్ధా. आं सीं कस्तूर्याम् కస్తూరి. [మామిడి†

कामायुधः కామాయుధః, अं पुं आम्रे

कालगन्धः కాలగన్ధః, अं पुं कालागुरुणि నల్లయగురు; काललेशे అల్ప కాలము, कालचन्दने నల్లచందనము†.

कालसंरोधः కాలసంరోధః, अंपुं चिरकालावस्थाने ఒక్కచోట చాలకాల ముండుట.

कालस्कन्धः కాలస్కన్ధః, अं पुं तिन्दुके నల్లతుమికి†; तमाले చీఁకటి†; उदुम्बरे మేడి†; जीवके వేఁగిస†; अरिमेदे వెలిచంద్ర†.

किन्धी కిన్ధీ, नंपुं अश्वे గుఱ్ఱము.

किष्किन्धः కిష్కిన్ధః, अं पुं देशभेदे ఒక దేశము, गिरिभेदे ఒకకొండ. —न्धा —న్ధా, आंसीं वालिराजधान्याम् వాలిరాజధాని. —न्धा —న్ధా —न्धी —న్ధీ,आंईंसीं तत्रत्यगुहायाम् అందున్న గుహ.

कीलालधि.కీలాలధిః,इंपुंसमुद्रे సముద్రము.

कुम्भसन्धिः కుమ్భసన్ధిః, इंपुं गजकुम्भमध्यभागे ఏనుఁగుతలపై నుండు రెండు మాంసపిండముల మధ్యస్థానము.

कुरुवृद्धः కురువృద్ధః, अं पुं भीष्मपितामहे భీష్ముఁడు. ['కులస్త్రీ' చూ।

कुलवधूः కులవధూః, ऊंसीं कुलस्त्रियाम्

कुष्ठगन्धि కుష్ఠగన్ధి,इंनं एलेयेనూఁగుదోస†.

कुसीदवृद्धि కుసీదవృద్ధిః, इं सीं कुसीदरूपाया वृद्धौ వడ్డీరూపమైన యధివృద్ధి.

कुसुमायुधः కుసుమాయుధః, अं पुं पुष्पधन्वनि మన్మథుఁడు (పూవిలుకాఁడు).

कूटायुधम् కూటాయుధమ్, अं नं कूटशस्त्रे ఆయుధమువలె కనఁబడని కత్తికట్టె మొ॥

कृतधीः కృతధీః, अंत्रिं अभ्यासेन संस्कृतान्तःकरणे స్థిరచిత్తుఁడు, అభ్యాసముచే సంస్కరింపఁబడిన మనస్సు గలవాఁడు.

कृतवेधः కృతవేధః, अंपुं कृतवेधके తెల్లబీఱ (నేతిబీఱ).

कृमिजग्धम् కృమిజగ్ధమ్, अं नं अगुरुचन्दने అగురు...

कृष्णगन्धः కృష్ణగన్ధః, अंपुं शिग्रौ ములగ†. ...—गन्धा —గన్ధా. आं सीं कीटभेदे ఒక ... —स्कन्धः —స్కన్ధః, अंपुं

तमाले చీకటి†. [మాంసి†.
केशधृत् కేశధృత్, త్ం పుం जटामांस्याम् జటా
केशबन्धः కేశబన్ధః, అం పుం धम्मिल्ले కీలు గంటు, కీల్గంటు, కొండె, క్రొమ్ముడిగంటు, చెంపకొప్పు, చొల్లియము, జాఱుముడి, జొల్లెము, చొల్లెము, జొల్లెము, వెద, కీల్ముడి, క్రొమ్ముడి, నూనెముడి, వెనుగంటు, వెన్ను గంటు 'ధమ్మిల్లః' చూ॥
केशवायुधम् కేశవాయుధమ్, అం నం रथाङ्गे చక్రము. పుం आम्रे మామిడి†.
कोकबन्धु కోకబన్ధుః, ఉం పుం सूर्ये జక్కవల యంటు(తేడు), సూర్యుఁడు.
कोश(ष)वृद्धि కోశ(ష)వృద్ధిః, ఇం పుం कुरण्टके గోరింట†. సీం वृषणवृद्धौ బుడ్డ; धनसंचयवृद्धौ ధనరాశివృద్ధిచేయుట.
कौशिकायुधम् కౌశికాయుధమ్, అం నం इन्द्रचापे ఇంద్రునిధనుస్సు.
क्रुद्धः క్రుద్ధః, అం త్రిం कुपिते అలిగినవాఁడు, కనలినవాఁడు, కినిసినవాఁడు, కోపగించిన వాఁడు.
क्रुध క్రుధ, ధాం (क्रुध्यति)कोपे కోపించుట.
क्रुधा క్రుధా, ఆం సీం कोपे 'కోపః' చూ॥
क्रूरगन्धः క్రూరగన్ధః, అం పుం गन्धके గంధకము. —धा —న్ధా, ఆం సీం कन्थायाम् కంథారి†. [చెడివాఁడు.
क्रोद्धा క్రోద్ధా, ఋం త్రిం क्रोधकर्तरि కోపగిం
खुर· ఖురః, अ० पु० पशूना शफे గొరిజ, గొరిజియ, గొరిజె, గొరిసె, డెక్క, గిట్ట खट्वापादे మంచపుకోడు, नख्य म् గవి†, नापिताश्त्रभेदे మంగలికత్తి

खुरी ఖురీ, ई०सी० खुरे గిట్ట

खोर· ఖోరః, अ०पु० खञ्जे కుంటి.

खोर्ऋ ఖోర్ఋ, धा० (खोरति) 'खोल्' पश्य 'ఖోల్ఋ' చూ

ख ३ ఖ 3

खङ्कुर· ఖఙ్కురః,अ०पु० अलके ముంగురులు.

खचर ఖచరః, अ० पु० मेघे మేఘము, वायौ గాలి; सूर्ये సూర్యుఁడు, राक्षसे రాక్షసుఁడు; ग्रहे గ్రహము; गन्धर्वे గంధర్వుఁడు. गीतभेदे ఒక గీతము. ब० देशभेदे ఒక దేశము त्रि० आकाशगामिनि ఆకాశమున సంచరించునట్టిది.

खचारी ఖచారీ, न्०पु० षण्मुखे కుమారస్వామి. त्रि० खचरे 'ఖచరః' చూ॥

खण्डर: ఖణ్డరః,अ०त्रि० खण्डसन्निकृष्टे ఖండ (ము) సమీపము.

खण्डाभ्रम् ఖణ్డాభ్రమ్, अ० न० दन्तक्षतभेदे దంతక్షతవిశేషము; छिन्नाभ्रे మేఘపుతునుక.

खण्डीर: ఖణ్డీరః, अ० पु० पीतमुद्गे పచ్చపెసలు†

खदिर: ఖదిరః, अ०पु० इन्द्रे ఇంద్రుఁడు, चन्द्रे చంద్రుఁడు; दन्तधावने చిత్తరేను, చిరిమాను, కదరము, చండ్ర†.

खदिरा -री ఖదిరా -రీ, आ०ई०स्री० लज्जाल्वाम् అత్తపత్తి†.

खनित्रम् ఖనిత్రమ్, अ०न० भूमेः अवदारणे గడ్డపలుగు, పలుగు, గుంటకపలుగు, గునపము, గడ్డపార.

खपुर: ఖపురః, अ०त्रि० अलसे మందుఁడు. पु० पूगे పోఁక† व्याघ्रनखे పులిగోరు†: भद्रमुस्तके తుంగముస్తె†. न० गन्धर्वनगरे గంధర్వనగరము, घटे కుండ, आकाशगामिनि दैत्यपुरविशेषे ఆకాశసంచారము గల ఒక అసురపట్టణము, हरिश्चन्द्रपुरे హరిశ్చంద్రుని పట్టణము.

खर्जुरम् ఖర్జురమ్, अ०न० रजते వెండి.

खर्जूर· ఖర్జూరః, अ० पु० खले దుష్టుఁడు; वृश्चिके తేలు, फलवृक्षभेदे ఈతచెట్టు, కజూ(జ్జు,జ్జూ)రము, గజ్జురము, పేరీఁదు, ఖర్జూరము†. न० हरिताले హరిదళము; रजते వెండి. -री -రీ, ई०सी० खर्जूरप्रभेदे ఈఁదు, ఈఁద, ఈఁదు, చిట్టీత, చిట్టీఁదు, ఈఁత†.

खर्पर ఖర్పరః, अ० पु० भिन्नमृत्पात्रखण्डे కుండపెంకు, कपाले కప్పెర, బిచ్చపుచిప్ప; चोरे దొంగ. धूर्ते మోసకాఁడు. न० कर्पर्याम् 'కర్పరీ' చూ॥ -री -రీ, ई०सी० कर्पर्याम् 'కర్పరీ' చూ

खर्बुरा ఖర్బురా, आ०सी० तरद्याम् తరది†.

खव रि ఖవారి, इ० न० खजले ఆకాశమునుండి పడిన (క్రిందఁబడని) జలము,దివ్యోదకము [దేశము.

खशीर ఖశీరః, अ० पु० ब० देशभेदे ఒక

खहर ఖహరః, अ० पु० राशिभेदे గణితశాస్త్రోక్తమైన ఒక రాశి

खादिर· ఖాదిరః,अ०पु० यूपे యూపస్తంభము त्रि० खदिरविकृतौ చండ్రసంబంధమైనది.

खार्कार. ఖార్కారః, अ० पु० गार्दभशब्दे ఓండ్రించుట, ఓండ్రపెట్టుట, ఓండ్ర, గాడిద

-కూఁత.

खिखि(ङ्खि)र. ఖిఖి(ఙ్ఖి)రః, अ॰पु॰ शिवामेदे ఒకనక్క: खट्वाङ्गे శివుని ఆయుధభేదము, ह्रीबेरे కురువేరు†.

खिदिर ఖిదిరః, अ॰ पु॰ चन्द्रे చంద్రుఁడు

खुरप्र. ఖురప్రః,अ॰पु॰ क्षुरप्रे'క్షురప్రః'చూ

खेचर. ఖేచరః, अ॰पु॰ पारदे పాదరసము, विद्याधरे విద్యాధరుఁడు, शिवे శివుఁడు; अश्वे గుఱ్ఱము, मेषादिराशौ మేషము మున్నగు రాసులు. त्रि॰ खचरे 'ఖచరః'చూ॥ न॰ कासीसे అన్నభేది; तुणे గడ్డి -री -రీ, ई॰सी॰ मुद्रामेदे ఖేచరీముద్ర

खेसर. ఖేసరః, अ॰पु॰ अश्वखरजे వేసడ(ర)ము, కంచ(చ)రగాడిద.

ख ४ ఖ ।

खगवक्त्र. ఖగవక్త్రః, अ॰पु॰ लकुचे గజనిమ్మ†; -शत्रु -శత్రుః, उ॰पु॰ पृश्निपर्ण्याम् కోలపొన్న, श्येने పక్షిరాంగ,డేగ.

खगेश्वर. ఖగేశ్వరః, अ॰पु॰ गरुडे పక్షిరాయఁడు, పులుఁగులదొర, గరుత్మంతుఁడు.

खञ्जकारि ఖఞ్జకారిః, इ॰पु॰ धान्यमेदे ఒక ధాన్యము.

खड्गिमार. ఖడ్గిమారః, अ॰ पु॰ लतामेदे కత్తివంటి ఆకులు గల ఒక లత.

खण्डधारा ఖణ్డధారా, आ॰ सी॰ कर्तर्याम् కత్తెర. -सर. -సరః, अ॰पु॰ सिताखण्डे కండచక్కెర.

खद्यपत्री ఖద్యపత్రీ,ई॰सी॰ खदिरे చండ్ర†.

खनयित्री ఖనయిత్రీ, ई॰सी॰ अस्त्रमेदे ఒక ఆయుధము.

खरधार ఖరధారః, अ॰त्रि॰ तीव्रधारे अस्त्रमेदे ప్రవాదులను ఛేదించెడి ఒక కత్తి -पत्र -పత్రః,अ॰पु॰ मरुवके మరువము†. शाके తేకు†; क्षुद्रतुलस्याम् భూతులసి† यावन ले బొన్న†. तिलके బొట్టుగు†; कुशे దర్భ. -पत्री -పత్రీ, ई॰सी॰ गोजिह्वायाम् బెండ†; फल्गौ కాకిమేడి†. -पात्रम् -పాత్రమ్, अ॰न॰ लोहपात्रे లోహపాత్ర. -मञ्ज -మఞ్జః, अ॰त्रि॰ अत्यन्तशोधके చక్కఁగా శుద్ధిచేయునది. -स्वरा -స్వరా, आ॰सी॰ वनमल्लिकायाम् అడివిమల్లె†

खरागरी ఖరాగరీ,ई॰सी॰देवताले దేవతాడి†.

खलाधारा ఖలాధారా, आ॰सी॰ तैलपायिकायाम् గబ్బిలము.

खलीकार ఖలీకారః, अ॰पु॰ अपकारे అపకారము. भर्त्सने బెదరించుట.

र - सं॰प्र॰ ర - సం ప్ర

खट्वाङ्गधर ఖట్వాఙ్గధరః अ॰ पु॰ शिवे శివుఁడు. -मुद्रा -ముద్రా,आ॰सी॰ मुद्रामेदे ఒక ముద్ర.

खण्डखर्जूरम् ఖణ్డఖర్జూరమ్, अ॰ न॰ खण्डपक्के खर्जूरफले ముద్దఖర్జూరము; स्वादुखर्जूरे తేనె(తియ్య)ఖర్జూరము. -शर्करा -శర్కరా,आ॰सी॰फाणिते కలకండ,కండచక్కెర.

खदिरसारः ఖదిరసారః, अ॰पु॰ खदिरनिर्यासजे सारे చండ్రచిగురుసారము, కాఁచు.

खरमञ्जरि· -री ఖరమఞ్జరిః -రీ,इ॰ई॰सी॰ अपामार्गे ఉత్తరేను†.

ल - सं॰प्र॰ ల - సం-ప్ర

खकुन्तल· ఖకున్తలః, अ॰ पु॰ व्योमकेशे మినుసిగదయ్యంబు, శివుఁడు.

खगोल ఖగోలః, अ॰ पु॰ आकाशमण्डले గ్రహాద్యాధారమైనఆకాశమండలము,గోళాకారమైన ఆకాశముయొక్క పరిధి.

खजलम् ఖజలమ్, अ॰ न॰ हिमे మంచు; खवारिणि 'ఖవారి' చూ॥

खञ्जखेल. ఖఞ్జఖేలః,अ॰पु॰खञ्जने కాటుకపిట్ట.

खड्गफलः ఖడ్గఫలః, अ० पु० खड्गकोशे కత్తియొఱ.

खण्डकालुः ఖణ్డకాలుః, उ० पु० आलुविशेषे చక్కెరకంద†. -ताल. -తాలః, अ०पु० तालभेदे ఏకతాళము. -पालः -పాలః, अ०पु० शूद्रायां क्षत्रियाज्जाते క్షత్రియునకు శూద్రస్త్రీయందుఁ బుట్టినవాఁడు, खाण्डिके 'ఖాణ్డికః' చూ గుడవికారనిర్మాతరి బెల్లము చేయువాఁడు.

खण्डलः ఖణ్డలః, अ० त्रि० खण्डधरे ఖండ(చూ)ము గ్రహించువాఁడు.

खण्डाली ఖణ్డాలీ, ई०स्त्री० कासारे సరస్సు; कामुकस्त्रियाम् కాముకురాలు; मानभेदे ఒక మానము. [मेघे మేఘము.

खतमालः ఖతమాలః, अ० पु० धूमे పొగ;

खमूली ఖమూలీ,ई०स्त्री०कुम्भिकायाम् నాచు

खरदला ఖరదలా, आ० स्त्री० फल्गौ కాకిమేడి†. -नालम् -నాలమ్, अ०न० पद्मे పద్మము†. -शालम् -శాలమ్, अ० न० खरशालायाम् గాడిదలపాల. त्रि० तत्रभवे అచటఁ గలిగినది. [యుట

खल ఖల, धा० (खलति) सचये ప్రోగుసే

खलः ఖలః, अ० पु० सूर्ये సూర్యుఁడు, औषधमर्दनपात्रे సన్నికల్లు; खडे 'ఖడః' చూ॥ तमाले చీఁకటి†. धत्तूरे ఉమ్మెత్త† तिलकल्के తెలకపిండి. पु० भुवि భూమి धान्यमर्दनस्थाने కళ్లము; स्थाने చోటు, धूलिराशौ దుమ్ముప్రోగు. त्रि० अधमे అధముఁడు; कर्णेजपे కొండెకాఁడు; क्रूरे క్రూరుఁడు: नीचे నీచుఁడు; इतरे ఇతరుఁడు; दुर्जने అల్పుఁడు, ఉలిపికట్టె(గొట్టు), చేట్లకావి, తుచ్ఛ, తుచ్ఛు, పొట్లవి, దుర్జనుఁడు.

खलकुलः ఖలకులః,अ०पु०कुलत्थे ఉలవలు†.

खलिः -लि ఖలిః -లీ, इ०ई०स्त्री० तैलकिट्टे నూనెమడ్డి.

खलु ఖలు, अव्य० अनुनये ఓదార్చుట; जिज्ञासायाम् కదా, తెలిసికొనఁగోరిక, नियमे నియమము; निश्चये నిశ్చయము; निषेधे నిషేధము. मानेకొలత, वीप्सायाम् వ్యాప్తిః वाक्यपूरणे వాక్య పూ ర ణ ము. वाक्यालङ्कारे వాక్యాలంకారము, पादपूरणे పాదపూరణము.

खलुक् ఖలుక్, ज०पु० अन्धकारे చీఁకటి.

खलेवाली ఖలేవాలీ, ई० स्त्री० मेधिकाष्ठे 'మేధిః' చూ॥

खल्लः ఖల్లః, अ० पु० औषधमर्दनपात्रे కల్వము, కలువము, సన్నికల్లు, మందులు నూఱెడిరాతిపాత్ర; चर्मपात्रे తోలుతిత్తి: चर्मणि తోలు, गर्ते గోయి, चातके వానకోయిల: निम्ने గొల్లము, పల్లము. वस्त्रभेदे వస్త్రవిశేషము (కొల్లాయి)

खल्ली ఖల్లీ, ई०स्त्री० हस्तपादावमर्दनाख्यरोगे చేతులుకాళ్లు మర్దించుకొనునట్టి ఒకరోగము.

खवल्ली ఖవల్లీ, ई०स्त्री० खलतायाम् ఆకాశవల్లి, నాచు. [గసాలు†.

खसतिलः ఖసతిలః, अ० पु० खसखसे గస

खाखसतिलम् ఖాఖసతిలమ్,अ०न० खसबीजे గసగస(సా)లు. [పుదొంగ

खानिलः ఖానిలః, अ० पु० सन्धिचोरे కన్న

खिलम् ఖిలమ్, अ०त्रि० अकृष्टभूमौ దున్నని నేల; शून्ये శూన్యము, न्यूने తక్కువయయినది: सारसङ्क्षिप्ते पूर्वत्रानुक्ते परिशिष्टे మొదట చెప్పనిదానిని సారముసంగ్రహించి చెప్పెడి పరిశిష్టము, శ్రీసూక్తశివసంకల్ప హరివంశాదులు. पु० नारायणे నారాయణుఁడు.

खुरली ఖురలీ, ई०स्त्री० शराभ्यासे విలువిద్య నేర్చుట; शस्त्रप्रयोगे బాణము వేయుట; अभ्यासे అలవాటు

खुल्लः ఖుల్లః, अ०त्रि० क्षुद्रे నీచుఁడు, अल्पे

గొట్టు, అల్లుఁడు. कनिष्ठे కడగొట్టు వాఁడు. नं नद्याम् నది†

खेल· ఖేలః, अं पुं खेलने ఆట.

खेला ఖేలా, आंसीं क्रीडयाम् క్రీడ, ఆట. धा० (खेलायति) विलासे క్రీడ.

खेऽलिः ఖేఽలిః, इंसीं खगे పక్షి, गीते గీతము, పాట, बाणे బాణము; सूर्ये సూర్యుఁడు. त्रिं आकाशगामिनि ఆకసమునఁ దిరుగునది.

खेल् ఖేల్ృ, धा० (खेलति) चलने కదలుట.

खोल् ఖోలః, अं त्रिं खञ्जे కుంటి వృద్ధే ముదుసలి.

खोलिः ఖోలిః, इं सीं तृणे గడ్డి.

खोल् ఖోల్ృ, धा० (खोलति) गतिप्रतिघाते కుంటుట.

ख्य ఖ్య

खट्वा ఖ్యాా, आं सीं मञ्चे కంకటి, మంచము, व्रणबन्धमेदे ఒక పుంటికట్టు

खरत्वक् ఖరత్వక్, चूंसीं लज्जालुमेदे ఒక అత్తపత్తి†.

खराश्वा ఖరాశ్వా, आंसीं दीप्ये ఓమము†

—ह्वा —హ్వా, आंसीं अजमोदायाम् ఒక ఓమము†.

खर्व ఖర్వ, धा० (खर्वति) दर्पे మదించుట.

खर्वः ఖర్వః, अंत्रिं ह्रस्वे కుఱుచయైనది: वामने పొట్టివాఁడు पुं निधिमेदे ఒకనిధి; सहस्रकोटिसंख्यासंख्येययो వేయి కోట్లు कुब्जके 'కుబ్జకః' చూ

खर्वा ఖర్వా, आंसीं ह्रस्वगवि పొట్టియావు.

खलेयवम् ఖలేయవమ్, अव्यं खलेस्थितयवकाले కల్లములో యవ లుండు వేళ.

खल्व ఖల్వః, अंपुं निष्पावे అనుములు†, चणके సెనగలు†.

खव ఖవ, धा०(खौनाति)'खच'पश्य'ఖచ'చూ॥

खसभवा ఖసంభవా, आंसीं आकाशमांस्याम् సూక్ష్మజటామాంసి†.

खाडवम् ఖాడవమ్, अंनं एलामलककोलालवणशुण्ठीमातुलुङ्गरसशर्करासंस्कृते चूर्णमेदे ఏలకులు ఉసిరిక రేఁగు ఉప్పు సొంటి మాదిఫలరసము చక్కెర - వీనిచే సంస్కరింపఁబడిన ఒక చూర్ణము.

खाण्डवम् ఖాణ్డవమ్, अं नं वनविशेषे ఇంద్రుని ఒక వనము, पुरमेदे ఒక పట్టణము. त्रिं खण्डविकारयुक्ते కండచక్కెరతోఁగూడినది.

खेव् ఖేవ్ృ, धा० (खेवते) सेवने సేవించుట.

श శ

खट्वाश ఖట్వాశః, अं पुं खन्धमार्जारे పునుఁగుపిల్లి.

खण्डपरशु ఖణ్డపరశుః, उंपुंविष्णौविష్ణువు; परशुरामे పరశురాముఁడు, शिवे శివుఁడు.

खण्डपर्शु ఖణ్డపర్శుః, उंपुं खण्डामलके 'ఖణ్డామలకమ్' చూ॥ चूर्णलेपिनि సున్నము పూయువాఁడు; भग्नदन्तहस्तिनि దంతములు విఱిఁగిన యేనుఁగు; राहौ రాహువు, शिवे శివుఁడు; परशुरामे గండగొడ్డలితాల్పు, పరశురాముఁడు.

खलि(ले)श· ఖలి(లే)శః, अंपुं मत्स्यमेदे ఒక చేప.

खश· ఖశః,अंपुंबं देशमेदे ఒకదేశము: आदौ क्षत्रियेषु पश्चात् कर्मलोपात् शूद्रतामापन्नेषु మొదట క్షత్రియులై యయ్యుకర్మలోపముచే శూద్రత్వము నొందినవారు (దస్యుపదవాచ్యులు)

खशा ఖశా, आं सीं मुरायाम् మురః†; यक्षरक्षोप्सरोमातरि యక్షులయు రక్కసులయు అప్సరలయు తల్లి.

ष ష

खडयूषः ఖడయూషః, అం पु० कपित्थमरिचादिभिः संस्कृते तक्रविशेषे వెలగపండు మిరియాలమున్నగునవి వేసి చేసిన మజ్జి పులుసు.

खड्गकोष. ఖడ్గకోషః,అంపుం खड्गपत्रे 'ఖడ్గపత్రమ్' చూ॥ कोशे ఒఱ, కత్తిమొఱ

खलुरेष. ఖలురేషః, అం पु० मृगभेदे ఒక మృగము. [చుట

खुष ఖష, धा०(खषति) हिंसायाम् హింసిం

खिलेषु ఖిలేషుః, ఉం పుం हरिवंशे హరివంశ (గ్రంథ)ము.

स స

खचमसः ఖచమసః, అంపుం चन्द्रे వేలుపుల బోనము, చంద్రుడు.

खट्वासः ఖట్వాసః,అంపుం खट्वाशे పునుగుపిల్లి

खरणसः ఖరణసః, అం त्रि० तीक्ष्णनासिके వాడిముక్కువాడు.

खलेबुसम् ఖలేబుసమ్, अव्य० खलेस्थितबुसकाले కళ్లములో పొల్లు ఉండువేళ

खश्वास. ఖశ్వాసః, అంపుం वायौ మింటి యూర్పు, గాలి.

खसः ఖసః, అం पु० पामनि గజ్జి, చీట, आत्यात्क्षत्रियात्सवर्णायामुत्पन्ने సంస్కార హీనుడైన క్షత్రియునకు సవర్ణస్త్రీయందు బుట్టినవాడు, ఒక సంకరజాతి; रोगभेदे జాడ్యము, ఒక రోగము; खशे 'ఖశః' చూ॥

खसा ఖసా, ఆంసీం खशायाम् 'ఖశా' చూ।

खस(खा)खस ఖస్(ఖా)ఖసః, అంపుం खसतिले గసగసాలు†.

खस्खसरसः ఖస్ఖసరసః, అం पु० अहिफेने నల్లమందు. [ముక్కువాడు.

खुरणसः ఖురణసః, అం त्रि० खुरणसि బుఱ్ఱ

ह హ

खण्डकाद्यलौह॰ ఖణ్డకాద్యలౌహః, అం पु० औषधभेदे ఒక ఔషధము.

खरग्रहः ఖరగ్రహః, అంపుం खरशाले గాడిదలసాల.

खाङ्गाहः ఖాఙ్గాహః, అం पु० श्वेतपिङ्गलाश्वे తెలుపువన్నెయు గోరోజనపువన్నెయుగల గుఱ్ఱము.

खुङ्गाह ఖుఙ్గాహః, అంపుం कृष्णपिङ्गलश्वेतवर्णे अश्वे నలుపు తెలుపు గోరోజనపువన్నెయుగల గుఱ్ఱము. ['ఖాఙ్గాహః' చూ॥

खेङ्गाह ఖేఙ్గాహః అం पु० खाङ्गाहे

क्ष క్ష

खकक्षा ఖకక్షా, ఆంసీం गगनपरिधौ సూర్యరశ్మిప్రచారమునకవధిగానుండెడి బ్రహ్మాండసుషిరము, ఆకాశపరిధి.

खड्गपरीक्षा ఖడ్గపరీక్షా, ఆంసీం కత్తిపరికించుట, ఖడ్గరూపఘటనాదులచే శుభాశుభములనెఱుగుట కుపయుక్తమైన పరీక్ష.

ग గ

गः గః, అం पु० गणपतौ గణపతి; गन्धर्वे గంధర్వుడు; गुर्वक्षरे గురువు(అక్షరము); स्वरभेदे ఒక స్వరము. न० गीते గానము. -त्रि० (पदान्ते) गामिनि పదాంతమున గతిగలది, వెళ్లువాడు; गातरि గాయకుడు.

गम् గమ్, अव्य० सर्वविघ्नशमने महत्तरे गणपतिबीजे సమస్త విఘ్నములనణచునదియు మహత్తరమునగు బీజము, గణపతి

బీజము.

गा గా, आ० सी० गाथायाम् 'గాథ' చూ॥ धा० (जिगाति) स्तुतौ స్తుతించుట.

गीः గీః, र्० सी० वाण्याम् వాణి, వాక్కు; स्तुतौ స్తుతి.

गाङ् గాఙ్, धा० (गाते) गतौ గతి.

गु గు, धा० (गुवति) पुरीषोत्सर्गे ఏరుగుట.

गुः గుః, उ० पु० अन्धकारे అంధకారము, అజ్ఞానము; (पदान्ते) किरणयुक्त పదాంతమున కిరణములు గలవాఁడు.

गुङ् గుఙ్, धा० (गवते) अव्यक्तशब्दे అస్పష్టముగాఁ బలుకుట. [ఏరుగు

गू గూః, ऊ०सी० मले మలము, विष्ठायाम्

गृ గృ, धा० (गरति) सेचने తడుపుట. (गारयते) विज्ञाने ఎఱుఁగుట, विज्ञापने విన్నవించుట.

गॄ గౄ, धा० (गिरति, गिलति) निगरणे మ్రింగుట (गृणाति) शब्दे ధ్వనించుట.

गै గై, धा० (गायति) शब्दे ధ్వనించుట, గానము.

गौ. గౌః, ओ०पु० किरणे కిరణము. गोमेधे यज्ञे గోమేధ మనెడు యజ్ఞము; चन्द्रे చంద్రుఁడు; सूर्ये సూర్యుఁడు; स्वर्गे స్వర్గము; वज्रे వజ్రాయుధము; वज्राग्रे వ జ్ర ము वृषभे 'వృషభః' చూ पशौ పశువు; सी० धेनौ ఆవు, ఆఁబసి, కుఱ్ఱి, తొఱ్ఱు పయిరము, పైరము, పసులు, పెయ్య పేయ, లేఁగటియావు, గిడ్డి, తొడుకు, మొదవు, గోవు इन्द्रिये ఇంద్రియములు नेत्रे కన్ను मातरि తల్లి; नवसंज्ञायाम् తొమ్మిది, बाणे బాణము; भूमौ భూమి. लोमनि వెంద్రుక. वाचि వాక్కు; दिशि దిక్కు. बं० जले జలము.

ग्मा గ్మా, आ०सी० भूमौ భూమి

ग्लै గ్లై, धा० (ग्लायति) हर्षक्षये సంతోషహాని, क्लमे బడలిక, వాడిపోవుట.

ग्लौः గ్లౌః, औ०पु० चन्द्रे చంద్రుఁడు, कर्पूरे కర్పూరము.

ग्लौम् గ్లౌమ్, अव्य० भूबीजे భూమిబీజము.

क २ క 2

गोका గోకా, आ० सी० गवादौ ఆవు మొ॥ (గోశబ్దార్థములు)

क ३ క 3

गङ्ग(ङ्गा,ङ्गि)का గఙ్గ(ఙ్గా,ఙ్గి)కా, आ० सी० गङ्गायाम् గంగ.

गङ्गुक గఙ్గుకః, अ० पु० कङ्गौ కొఱ్ఱలు.

गञ्जिका గఞ్జికా, आ०सी० गञ्जायाम् కల్లంగడి.

गडक. గడకః, अ०पु० मत्स्यशिशौ చేఁపపిల్ల; मत्स्यभेदे బెల్ల.

गडु(ड्डु,ड्डू)कः గడు(డ్డు,డ్డూ)కః, अ०पु० कनकालुकायाम् బంగారుగిండి.

गणकः గణకః, अ०त्रि० संख्याकारके లెక్కబెట్టువాఁడు. त्रि० गणेन क्रीते మొత్తమిచ్చి కొనఁబడినది. पु० दैवज्ञे జోస్యుఁడు; सङ्कीर्णजातिभेदे (कायस्थे) ఒక సంకరజాతి (కరిణీకుఁడు, లెక్కవాఁడు, సంప్రతి, కరణము).

गणिका గణికా, आ०सी० करिण्याम् ఆఁడేనుఁగు अग्निमन्थे కూరనెల్లి; यूथिकायाम् అడవిమొల్లి, वेश्यायाम् వేశ్య.

गण्डकः గణ్డకః, अ०पु० खड्गे मृगे ఖడ్గమృగము, ग्रन्थौ ముడి, स्फोटकरोगे స్ఫోటక వ్యాధి; गण्डे 'గణ్డః' చూ॥ —की —కీ, ई० सी० शालग्रामशिलोत्पत्तिस्थानभूत नदीमिदि గండకీనది, సాలగ్రామశిలలు కలిగిన యొక నది; तदधिष्ठातृदेवीभेदे దానికధిష్ఠానదేవత, గండకీదేవి.

गण्डिकः గణ్డికః, इ० पु० क्षुद्रपाषाणादौ గా

డిగ, గోలీవంటి చిఱుకాయి, గులకఱాయి
మొ॥ -का -కా, आ०सी० क्षुद्रशैले తిప్ప, చిన్నకొండ; क्षुद्रगण्डपाषाणे గుండు, గండశిల.

गन्धकः గన్ధకః, अ०पु० उपधातुभेदे గంధకము, గంధకము; शिग्रौ మునుగ†.

गन्धिक గన్ధికః, अ०पु० गन्धके గంధకము. गन्धवणिजि 'గంధవణిక్' చూ

गभीका గభీకా, आ०सी० वृक्षभेदे గుమ్ముడు†; तत्फले గుమ్ముడుపండు.

गमकः గమకః, अ०त्रि० गमयितरि పొందించువాఁడు, बोधके తెలుపునది पु० स्वरभेदे సంగీతగమకము.

गर्जकः గర్జకః, अ०पु० शालमत्स्ये ఒకచేఁప.

गर्तिका గర్తికా, आ०सी० तन्तुवायगृहे సాలెవాని సాల.

गर्भकः గర్భకః, अ०पु० केशमध्यस्थितेमाल्ये సిగదండ. न० रात्रिद्वये రెండురాత్రులు.

गलकः గలకః, अ० पु० गडके ఒక చేఁప

गल्लकः గల్లకః, अ० पु० मद्यपानपात्रे కల్లుత్రాగెడిపాత్ర, इन्द्रनीलमणौ ఇంద్రనీలమణి

गल्वर्कः గల్వర్కః, अ०पु० पद्मरागे కెంపు; गल्लके 'గల్లకః' చూ [పొరవేత్త

गाणिकः గాణికః, अ० त्रि० गणसूत्रज्ञे గణ

गाथकः గాథకః, अ०त्रि० गायके గాయకుఁడు

गान्धिकः గాన్ధికః, अ० पु० गन्धवणिजि 'గన్ధవణిక్' చూ॥ न० गन्धद्रव्ये సుగంధద్రవ్యము. -का -కా, आ० सी० कीटभेदे ఒక పురుగు. [వట్టిది.

गामुकः గాముకః, अ०त्रि० गमनशीले వెళ్ల

गायकः గాయకః, अ०त्रि० गानकर्तरि గాణ, -గాణుఁడు, పాటరి, బ(ల)యకాఁడు, సీకారి, పాటకాఁడు, तादृशे नटे అట్టి వ టుఁ డు, गन्धर्वे గంధర్వుఁడు.

गायिका గాయికా, आ० सी० गानकर्त्र्याम् పాటకత్తె नट्याम् ఆటకత్తె. [చెట్టు.

गिन्दुक గిన్దుకః, अ०पु० कन्दुके బంతి; वृक्षे

गिरिक గిరికః, अ०पु० शिवे శివుఁడు. त्रि० गिरिजाते కొండను బుట్టినది. -का -కా, आ०सी० बालमूषिकायाम् చిట్టెలుక.

गीतिका గీతికా, आ०सी० वृत्तभेदे గీతి, ఒక వృత్తము गाथाविशेषे ఒక గ్రామ్యగాథ, गीतौ గానము.

गुच्छक గుచ్ఛకః, अ०पु० गुच्छे 'గుచ్ఛః' చూ॥ धान्यभेदे గుత్తులు, ఒక ధాన్యము: रीढाकरञ्जे గుత్తిసెమిలుగు†. न० ग्रन्थिपर्णे మాచిపత్రి†.

गुञ्जकृत् గుఞ్జకృత్, अ०पु० भ्रमरे తుమ్మెద.

गुञ्जिका గుఞ్జికా, आ०सी० गुञ्जायाम् 'గుఞ్జా' చూ

गुटिका గుటికా, आ०सी० वटिकायाम् గుళిక, గోలి, ఉండ, వటియము, जपसङ्ख्यानसाधने పూస, మణి.

गुडकः గుడకః, अ० पु० गुडपक्वे బెల్లముతో వండినది, गोलाकारे पदार्थे ఉండ, गुडे బెల్లము. [आलस्ये మాంద్యము.

गुडाका గుడాకా, आ० सी० निद्रायाम् నిద్ర;

गुडिका గుడికా, आ०सी० गुटिकायम् 'గుటికా' చూ॥ [చునది, గుణించెడివాఁడు.

गुणक గుణకః, अ०त्रि० गुणनकारके గుణిం

गुणिका గుణికా, आ०सी० उच्छूनदेहे వృద్ధినొందిన(ఉబ్బిన) దేహము.

गुण्डकः గుణ్డకః, अ० पु० धूलौ దూళి, कलोक्तौ అ వ్య క్త మ ధు ర ధ్వ ని, स्नेहपात्रे నూనెపాత్ర. त्रि० मलिने మలినము.

गुण्डिक గుణ్డికః, अ०पु० चूर्णीकृते तण्डुलादौ బియ్యపుపిండి, ముగ్గుపిండి. [పత్రి†.

गुत्थकम् గుత్థకమ్, अ०न० ग्रन्थिपर्णे మాచి

गुत्सकः గుత్సకః, अ०पु० ग्रन्थपरिच्छेदे గ్రంథభాగము. स्तबके గుత్తి गुच्छे 'గుచ్ఛః' చూ।

गुलिका గుళికా, आ०सी० गुटिकायाम् 'గుటికా'

मा गुडादियुक्तकूष्माण्डव्यञ्जने బెల్లము మున్నగునవి వేసి వండిన గుమ్మడికాయకూర; रोगभेदे వడగడ్డలు. [పోఁకచెట్టు.

गु(गू)वाक: గు(గూ)వాకః, अं०पुं० क्रमुके

गुह्यकः గుహ్యకః, अं पुं० देवयोनिविशेषे कुबेरनिधिरक्षके मणिभद्रादौ దేవయోనివిశేషము, గుహ్యకులు, కుబేరనిధిరక్షకు లగు మణిభద్రాదులు; पक्वान्नभेदे ఒకపక్వాన్నము

गृह्यक. గృహ్యకః, अं०पुं० गृह्ये 'గృహ్యః' చూ॥

गेन्दु(ण्डु, ण्डू)क: గేన్దు(ణ్డు,ణ్డూ)కః, अं०पुं० कन्दुके 'కన్దుకః' చూ॥

गैरिकम् గైరికమ్, अं०नं० उपधातुभेदे(रक्त धातौ) జేగురు, జేవురు, కావి, सुवर्णे బంగారు. त्रि० गिरिजे కొండనుపుట్టినది

गोधिका గోధికా, आ० स्त्री० गोधायाम् ఉడుము, ఏపరి, తెల్లమేపరి, ఉడుము निहाकायाम् నీటియుడుము, నీరుడుము.

गोपकः గోపకః, अं०त्रि० गोपे అలఁగాపరి, అలఁగాపు, కాటిపాపఁడు, కిలారి, కీలారి, గొల్లకి(కీ)లారి, గొల్లఁడు, గొల్లఁపసిగాపు, పసులకాపరి, పసులవాఁడు, వ్రేఁడు, గొల్లవాఁడు, గోపాలకుఁడు, बहुग्रामाध्यक्षे పెక్కుగ్రామములకధిపతి. रक्षके రక్షకుఁడు

गोपका గోపకా, आ० स्त्री० रक्षणकर्त्र्याम् కాపాడునట్టి స్త్రీ.

गोपिका గోపికా, आ० स्त्री० गोपस्त्रियाम् గొల్లత; గొల్లది, గొల్లెత, మందప్రోయాలు, వ్రేత, గోపస్త్రీ.

गोप्यक. గోప్యకః, अं०पुं० दासीपुत्रे దాసికొడుకు, भृत्ये సేవకుఁడు; रक्षणीये రక్షింపఁదగినవాఁడు, अप्रकाशनीये వెల్లడింపఁదగనిది.

गोरङ्कु. గోరఙ్కుః, उं पुं० पक्षिभेदे గొరంకి, గొరవ(వం)క, గొరువంక, గోరఁగోరంక, గోరఁకి, గోర(రు)వంక, గోరింక, గోర్వంక, బట్టికాఁడు, సారె, గోరంకి, प्रतिभुवि జామీనుదారు, పూఁటకాఁపు.

गोरिका గోరికా, आ०स्त्री० गोरङ्कौ గోరువంక.

गोलक గోలకః, अं०पुं० गुडे బెల్లము; गोले బొంగరబోలు, अलिञ्जरे పెద్దదాన, विधवाजारजसुते విధవకు జారునివలనఁ బుట్టినవాఁడు, कलाये బటాణి†. पिण्डे ముద్ద,గడ్డ गोले 'గోలః' చూ॥ नं० गोलोके గోలకము: इन्द्रियाधिष्ठानभेदे నేత్రశ్రోత్రాది గోళములు

गोलोक: గోలోకః, अं० पुं० वैकुण्ठोर्ध्वस्थश्रीकृष्णस्थाने బ్రహ్మాండములకవ్వల నుండు వైకుంఠలోకమునకు మీఁదిలోకము, మురళీకృష్ణునిస్థానము; గోలోకము (श्रीकृष्णस्य नित्यधामनि శ్రీకృష్ణునినిత్య(నిజ)ధామము.

गौञ्जिक: గౌఞ్జికః, अं०पुं० स्वर्णकारे కంసాలి.

गौडिकः గౌడికః, अं त्रि० गुडकृतभक्ष्यादौ బెల్లముతో చేసిన భక్ష్యము మొ॥ पुं० इक्षौ చెఱకు. नं० मद्यभेदे మద్యవిశేషము.

गौणिकः గౌణికః, अं०त्रि० गुणसाधने గుణసాధనము; गुणज्ञे గుణవేత్త, गुणग्रन्थपाठके గుణగ్రంథము చదువువాఁడు, गुणकृते గుణములచేత నేర్పడినది पुं० गुणे గుణము.

गौपिकः గౌపికః, अं०पुं० गोपिकापत्ये గొల్లపిల్లవాఁడు.

गौरिक గౌరికః, अं० पुं० श्वेतसर्षपे తెల్లావాలు†. त्रि० श्वेते తెల్లనిది.

गौलिक: గౌలికః,अं०पुं० मोक्षे మొక్కము†.

गौल्मिक గౌల్మికః, अं० पुं० गुल्मे नियुक्ते సైన్యరక్షణస్థానవిశేషమున నియోగింపఁబడినవాఁడు

ग्रन्थकृत् గ్రన్థకృత్, तृं० त्रि० ग्रन्थकर्तरि పొత్తపుఁగూరువరి, గ్రంథకర్త.

ग्रन्थिकः గ్రన్థికః, अं० पुं० वेणौ వెదురు†; करीरे వెదురు†; दैवज्ञे జ్యోతిష్కుఁడు;

सहदेवे సహదేవుఁడు. ग्रं गुग्गुलौ గుగ్గిలము†. नं ग्रन्थिपर्णे మాచిపత్రి†; ग्रन्थीके 'గ్రన్థికమ్' చూ॥

ग्रन्थीकम् గ్రన్థికమ్, अं नं पिप्पलीमूले పిప్పలిదుంప

ग्रामिकः గ్రామికః, अं पुं ग्रामाध्यक्षे గ్రామరక్షణమందు నియోగింపఁబడినవాఁడు, గ్రామికుఁడు.

ग्राहक గ్రాహకః, अं पुं विषवैद्ये విషవైద్యుఁడు; श्येने డేగ, सितावरे ఒకకూర†. त्रिं ग्रहीतरि తీసికొనువాఁడు, గ్రహించువాఁడు, ज्ञापके తెలుపునది.

ग्राहुक గ్రాహుకః, अं त्रिं ग्रहणशीले గ్రహించునట్టిది.

ग्रैष्मक గ్రైష్మకః, अं त्रिं ग्रीष्मर्तुभवे గ్రీష్మఋతువునఁ గలిగినది.

ग्रैष्मक. గ్రైష్మికః, अं त्रिं ग्रीष्मधर्मज्ञे గ్రీష్మధర్మవేత్త.

क ४ క 4

गजढक्का గజఢక్కా, आं स्त्रीं हस्तिमदसूचनार्थकृतशब्दायां गजोपरिस्थढक्कायाम् ఇది మదపుటేనుఁగు - అని సూచించుటకై అట్టి యేనుఁగుమీఁద మ్రోయింపఁబడెడి ఢంకా.

गडेरि(लि)का గడ్డరి(లి)కా, आं स्त्रीं मेषानुगन्त्र्या मेषपङ्क्तौ గొఱ్ఱెను వెంబడించు గొఱ్ఱెలమంద, अज्ञातागममूले धारावाहिनि (न्यायभेदे) శ్రుతిప్రమాణము తెలియఁగక ఒకరినొకరు పరించి ఒకరునడచుట, గొఱ్ఱెదాటు.

गणेरुका గణేరుకా, आं स्त्रीं कुट्टन्याम् 'కుట్టని' చూ॥

गद्याण(न,ल)क. గద్యాణ(న,ల)కః, अं पुं अष्टचत्वारिंशत् गुञ्जापरिमाणे 48గురిగింజల యెత్తు.

गन्धशाकम् గన్ధశాకమ్, अं नं गौरसुवर्णशाके తెల్లరేఁ†.

गन्धादिकम् గన్ధాదికమ్, अं नं तृणकुङ्कुमे ఒక కుంకుమము.

गभीरिका గభీరికా, आं स्त्रीं बृहत् ढक्कायाम् పెద్దఢంకా, నగారా. [చిఱుసెనగలు†.

गभोलिकः గభోలికః, अं पुं क्षुद्रचणके

गम्भरिका గమ్భారికా, आं स्त्रीं गम्भार्याम् గుమ్ముడు†.

गम्भीरिका గమ్భీరికా, आं स्त्रीं नदीभेदे ఒక నది; गम्भीराया नद्याम् లోఁతుగల యేఱు; नाडीभेदे ఒక నాడి; नेत्ररोगभेदे ఒక నేత్రవ్యాధి. [ములగవిత్తు.

गरात्मकम् గరాత్మకమ్, अं नं शिग्रुबीजे

गरावि(यि)का గరావి(యి)కా, आं स्त्रीं लाक्षायाम् లక్క. [ఒక వ్యాధి.

गर्दभिका గర్దభికా, आं स्त्रीं रोगभेदे మండు,

गर्भपाकी గర్భపాకీ, न्ं पुं आशुव्रीहौ షష్టికధాన్యము. 'ఆశువ్రీహిః' చూ

गर्मुटिका గర్ముటికా, आं स्त्रीं धान्यभेदे ఒక ధాన్యము.

गलन्तिका గలన్తికా, आं स्त्रीं कर्कर्याम् కలంత, గంగ, గరిగె, గలఁతియ, గిండి, జారీ, కొమ్ముచెంబు; स्वल्पवारिधारायुते पात्रे కొద్దిబిందారగలపాత్ర, గళంతిక.

गलितकः గలితకః, अं पुं नाट्यभेदे ఒక నాట్యము

गवाधि(षि)का గవాధి(షి)కా, आं स्त्रीं लाक्षायाम् లక్క —विकम् —వికమ్, अं नं गोमेषयोस्समाहारे గోవు పొట్టేలును. —ह्निकम् —హ్నికమ్, अं नं गो दिनभक्ष्ये ఆవు-దినబత్తెము. —ल्रुक —లూకః, अं पुं गवये मृगे గవయమృగము.

गवी(वे)धुका గవీ(వే)ధుకా, आं स्त्रीं अरण्यगोधूमे అడవిగోధుమలు†.

गवेधु(रु)कम् గవేధు(రు)కమ్, अ० न० गैरिके గైరిక (మా) ధాతువు. –शका –शिका –శకా –శికా, आ०स्त्री० लताभेदे ఒక లత (బుడమ).

गवेडकम् గవైడకమ్, अ० न० गवाविके 'గవావికమ్' చూ [వీటి†.

गाङ्गेरुकी గాఙ్గేరుకీ, ई० स्त्री० नागबलायाम्

गान्धर्विकः గాన్ధర్వికః, अ०त्रि० सङ्गीतकुशले గొంతుమేళగాడు, సంగీతపండితుఁడు.

गारुडिक. గారుడికః, अ० पु० विषवैद्ये విష వైద్యుఁడు.

गावेधुकम् గావేధుకమ్, अ०त्रि० गवेधुकाविकारे అడవిగోదుమలకు సంబంధించినది.

गिरिय(या)क· గిరియ(యా)కః, अ० पु० गिन्दुके 'గిన్దుకః' చూ॥

गुग्गुलुकः గుగ్గులుకః,अ०त्रि० गुग्गुलुविक्रेतरि గుగ్గిలపువర్తకుఁడు.

गुणनिका గుణనికా, आ०स्त्री० पठनावृत्तौवల్లె వేయుట; शून्ये శూన్యము, नृत्ये నృత్యము. मलायाम् మాల; अभ्यासे అభ్యాసము.

गुदपाक గుదపాకః, अ० पु० गुदव्याधिभेदे మలముతో చీముమున్నగునవి స్రవించుట.

गुरुण्टकः గురుణ్టకః, अ० पु० तिलमयूरे మయూరవిశేషము. [पल्ययाम् బల్లి.

गृहा(हो)लिका గృహా(హో)లికా, आ०स्त्री०

गोकण्टक· గోకణ్టకః, अ० पु० गोक्षुरके పల్లేరు†; विकङ्कतेపుల్లవెలఁగ†. विषमोन्नते .సరిగాలేక యెత్తైయుండు ప్రదేశము; स्थपुटे 'స్థపుటః' చూ॥

गोकुलिकः గోకులికః, अ०पु० केकरे మెల్ల కంటివాఁడు; पङ्कस्थगव्युपेक्षके_ఆడుసులో బడిన యావు నుపేక్షించువాఁడు.

गोचारक· గోచారకః, अ० त्रि० गोरक्षके ఆలకాపరి

गोतीर्थक గోతీర్థకః, अ० पु० छेदभेदे ఒక శస్త్రచికిత్స.

गोधूमकः గోధూమకః, अ०पु० सर्पभेदे ఒక సర్పము.

गोपायकः గోపాయకః,अ०त्रि० रक्षके రక్షించువాఁడు. –लक –లకః, अ०पु० शिवे శివుఁడు; गोपाले 'గోపాలః' చూ –लिका –లికా, आ० स्त्री० गोपपत्न्याम् గొల్లని భార్య; शारिवायाम् మామెన†: कीटभेदे ఒక పురుగు. [मस्तके నందికొరస్సు·

गोपुटिकम् గోపుటికమ్, अ० न० शिववृषभ-

गोपुरक గోపురకః, अ०पु० गवापूरके గోవులను నింపువాఁడు, कुन्दुरौ 'కున్దురుః' చూ॥ न० गोपुरे గోపురము.

गोमक्षिका గోమక్షికా, आ०·स्त्री० दंशभेदे జోరీఁగ, అడవీఁగ.

गोमूत्रिका గోమూత్రికా, आ० स्त्री० तृणभेदे ఒక గడ్డి: चित्रालंकारभेदे ఒకకవిత, చిత్రాలంకారము: गोमूत्रतुल्ये प्रचारादौ గోమూత్రమువంటి నడక, మొ॥

गोमेदक గోమేదకః, अ० पु० पीतमणौ గోమేదకము, పసుపువన్నెగల ఒక మణి: गोमेदे 'గోమేదః' చూ

गोरक्षकः గోరక్షకః,अ०त्रि० गोपालके 'గోపాలకః' చూ [వంక.

गोराटिका గోరాటికా. आ०स्त्री० गोरङ्कौగోరు

गोलत्तिका గోలత్తికా, आ०स्त्री० वनचरपशुस्त्रीभेदे ఒక వనచరస్త్రీపశువు.

गोलोमिका గోలోమికా,आ०स्त्री० पृश्निपर्ण्याम् కోలపొన్న†.

गोशीर्षक· గోశీర్షకః, अ०पु० द्रोणपुष्प्याम् ఏనుఁగుతుమికి†, गोशीर्षे 'గోశీర్షః' చూ॥

गोस्थानकम् గోస్థానకమ్, अ० न० गोष्ठे 'గోష్ఠమ్' చూ [వల్లెరు, పల్లేరు†.

गोक्षुरकः గోక్షురకః, अ०पु० गोकण्टके

गोक्षोडकः గోక్షోడకః, अ०पु०प्रतुदे ఒకపక్షి.

गौदानिकम् గౌదానికమ్, अ० त्रि० गोदानव्रतसम्बन्धिधनिनि గోదానవ్రతసంబంధమైనది.
गौपुच्छिक గౌపుచ్ఛికః, अ० त्रि० गोपुच्छेनक्रीते గోపుచ్ఛముచేత కొనఁబడినది; गोपुच्छेन तारके గోపుచ్ఛముచేత దాఁటించువాఁడు.
गौमयिक गౌమయికః, अ० त्रि० गोमयेननिर्वृत्ते గోమయముతో బనట్టిది.
गौरशाक గౌరశాకః, अ० पु० मधुकभेदे ఒక అతిమధురము†.
गौरार्द्रकम् గౌరార్ద్రకమ్, अ० न० स्थावरविषभेदे ఒక పాషాణ(విష)ము.
गौराहिक గౌరాహికః, अ० पु० निर्विषे सर्पभेदे విషముండని ఒక పాము.
गौशतिकः గౌశతికః, अ० त्रि० गोशतस्वामिनि నూఱు-ఆవుల ఆసామి.
ग्रहणकम् గ్రహణకమ్, अ० न० ग्राहके शास्त्रे గ్రహింపఁజేయు శాస్త్రము.
ग्रामटिका గ్రామటికా, आ० स्त्री० स्वल्पग्रामे కుగ్రామము, చిన్నపల్లె.
ग्रामेयकः గ్రామేయకః, अ० पु० ग्रामभवे గ్రామమునఁ గలిగినది.
ग्रैवेयकम् గ్రైవేయకమ్, अ० न० कण्ठभूषणे 'కణ్ఠభూషణమ్' చూ

क ५ క 5

गगनोल्मुकः గగనోల్ముకః, अ० पु० खोल्मुके 'ఖోల్ముకః' చూ। [గుఁడింది,రావి†.
गजभक्षक. గజభక్షకః, अ० पु० अश्वत्थे ఏనుఁ
गणकर्णिका గణకర్ణికా, आ० स्त्री० इन्द्रवारुण्याम् పెద్దపాఁపర†. –चक्रकम् –చక్రకమ్, अ० न० धार्मिकाणां सम्भूय भोजने ధార్మికులు (పెద్దలు) పలువురు ఒకచోఁ గూడి చేయు భోజనము. –नायिका –నాయికా आ० स्त्री० दुर्गायाम् దుర్గ. –पीठकम् –పీఠకమ్, अ० न० वक्षसि రొమ్ము. –रूपक –రూపకః, अ० पु० श्वेतार्के తెల్లజిల్లేడు†. –हासकः –హాసకః, अ० पु० चोरे చోర(చూ)ము†.
गणिकारिका గణికారికా, आ० स्त्री० अग्निमन्थे కూరనెల్లి†. –पिटका –పిటకా, आ० स्त्री० जिनानां द्वादशाचाराङ्गादिषु జైనుల 12ఆచారాంగాదులు.
गण्डफलकम् గణ్డఫలకమ్, अ० न० विस्तीर्णगण्डे విశాలమైన చెక్కిళ్లు –मालिका –మాలికా, आ० स्त्री० लज्जालुवाम् అత్తపత్తి†.
गतनासिक గతనాసికః, अ० त्रि० विघ्रे 'విఘ్రః' చూ॥ –भर्तृका –భర్తృకా, आ० स्त्री० विधवायाम् విధవ; प्रोषितभर्तृकायाम् 'ప్రోషితభర్తృకా' చూ –सन्नकः–సన్నకః, अ० पु० निर्मदगजे మదముడిగినయేనుఁగు.
गतागतिकः గతాగతికః, अ० त्रि० गत्वा आगते పోయివచ్చినట్టిది, पक्षिगतिभेदे పక్షుల ఒక గమనము.
गन्धका(हा)रिका గన్ధకా(హా)రికా, आ० स्त्री० सैरन्ध्रयाम् 'సైరంధ్రి' చూ
गन्धके(चे)लिका గన్ధకే(చే)లికా, आ० स्त्री० कस्तूर्याम् కస్తూరి. –खेड(ल)क –ఖేడ(ల)కః, अ० पु० भूतृणे చిప్పకసవు. –मूष(षि)कः –మూష(షి)కః, अ० पु० गन्धमूष्याम् చుంచు. –र्वलोकः –ర్వలోకః, अ० पु० गुह्यकविद्याधरलोकमध्यवर्तिनि लोके గుహ్యకలోకమునకుపైన విద్యాధరలోకము నకుక్రింద ఉండు లోకము. –वृक्षकः –వృక్షకః, अ० पु० साले మద్ది. [బారంగి.
गर्दभशाकः గర్దభశాకః, अ० पु० भार्ग्याम्
गर्भपातक रक्तशिग्री

गलेचोपक: గలేచోపక,अं०त्रिं०कण्ठे कर्तनीये కుత్తుకకత్తిరింపఁదగినవాఁడు.

गातागतिक: గాతాగతికః, अं०त्रिं० गमनागमननिष्पन्ने రాకపోకలచే బనట్టిది.

गिरिकण्टक: గిరికణ్టకః, अं०पुं० वज्रे గట్టు దాయ,వజ్రాయుధము. –कर्णिका –కర్ణికా, आं० सीं० भूमौ భూమి, श्वेतापामार्गे తెల్ల యుత్తరేను†, शङ्खिन्यां కట్లతీఁగె†. –पुष्पकम् –పుష్పకమ్, अं० नं० शिलाजतुनि సిలాజిత్తు. –मल्लिका –మల్లికా, आं०सीं० कुटजे కొండమల్లె, కొడిసె†.

गुच्छ(त्स)दन्तिका గుచ్ఛ(త్స)దన్తికా, आं० सीं० कदल्याम् అరఁటి. –मल्लिका –మల్లికా, आं०सीं० धान्यभेदे గుత్తిమల్లెలు, ఒక ధాన్యము. –मूलिका –మూలికా, आं० सीं० गुण्डालिन्याम् ఒక గడ్డి†.

गुणवृक्षक: గుణవృక్షకః, अं०पुं० नौकास्तम्भे ఓడకంబము. [మిణుఁగురుపురుగు.

गुह्यदीपक. గుహ్యదీపకః, अं० पुं० खद्योते

गूढपुष्पक: గూఢపుష్పకః, अं० पुं० वकुले పొగడ†. –वल्लिका –వల్లికా, आं० सीं० अङ्कोटे ఊడుగు†.

गृहकारक: గృహకారకః,अं०पुं० वर्णसंकरभेदे ఇండ్లుగట్టెడి ఒక సంకరజాతి –कूलक: –కూలకః, अं०पुं० चिञ्चिडे ఒక కూర†. –गोधि(लि)का –గోధి(లి)కా, आं०सीं० पल्लयाम् బల్లి. –पोतक: –పోతకః, अं० पुं० वेश्मभुवि 'వేశ్మభూః' చూ. –माचिका –మాచికా, आं०सीं० जतुकायाम् చీకురువాయి. –वाटिका –వాటికా, आं०सीं० गृहान्तिकारामे ఇంటితోఁట.

गृहायनिक: గృహాయనికః, अं० पुं० गृहस्थे ఇంటివాఁడు, గృహస్థుఁడు.

गोकिराटिका గోకిరాటికా, आं० सीं० शारिकायाम् గోరువంక.

गोजागरिकम् గోజాగరికమ్, अं०नं० मङ्गले ప్రశస్తాచరణము. पुं० कण्टकारे'కణ్టకారః' చూ भक्ष्यकारके పిండివంటలుచేయువాఁడు.

गोधावीणाका గోధావీణాకా, आं०सीं० गोधाचर्मनद्धवीणायाम् ఉడుముతోలు బంధించిన వీణె.

गोवृन्दारकम् గోబృన్దారకమ్, अं० नं० श्रेष्ठे गवि శ్రేష్ఠమైన గోవు (ఎద్దు).

गोमचर्चि(तल्लि)का గోమచర్చి(తల్లి)కా,आं० सीं० गवोद्घे 'గవోద్ఘః' చూ

गोमयोदकम् గోమయోదకమ్, अं० नं० समार्जनीशोधितभूमिभागे सम्प्रोक्षणायोचितगोमयाप्सु కలయంపి, కలవదము,చానవి, చాపి, పేఁడనీళ్లు, కలాఁపి. [రేఁడు†.

गोहरीतकी గోహరీతకీ, ईं०सीं० बिल्वे మా

गौडवास्तुकम् గౌడవాస్తుకమ్, अं०नं० वास्तुकभेदे ఒక చక్రవర్తికూర†.

गौरुतल्पिक: గౌరుతల్పికః, अं०पुं० गुरुतल्पगते గురుపత్నిని బొందినవాఁడు.

गौलक्षणिक: గౌలక్షణికః, अं०त्रिं० गोलक्षणज्ञे గోలక్షణవేత్త.

गौसहस्रिक. గౌసహస్రికః, अं०त्रिं० गोसहस्रस्वामिनि వేయిగోవుల ఆసామి.

ग्रहचिन्तक: గ్రహచిన్తకః, अं० पुं० दैवज्ञे జోస్యుఁడు. –नायक: –నాయకః, अं०पुं० सूर्ये సూర్యుఁడు,अर्कपर्णे జిల్లేడు†, शनौ శని.

ग्रामयाजक: గ్రామయాజకః, अं० पुं० ग्रामपुरोहिते గ్రామపురోహితుఁడు (నిందితబ్రాహ్మణుఁడు). –हासक: –హాసకః,अं०पुं० भगिनीपतौ తోఁబుట్టువుపెనిమిటి.

ग्रावरोहक: గ్రావరోహకః, अं० पुं० अश्वगन्धायाम् పెన్నేరు†.

क – सं० प्र० క – సం ప్ర

गतानुगतिक: గతానుగతికః, अं० त्रिं० गम-

नानुरूपगमनयुक्ते ఒకరి నడక ననుసరించిన నడకగలది.

गन्धपलाशिका గన్ధపలాశికా, आं॰सी॰ हरिद्रायाम् పసుపు†. -पिशाचिका -పిశాచికా, आं॰ सी॰ धूपे వాసనగల పొగ. -फणिज्झक -ఫణిజ్ఝకః, अ॰ पुं॰ रक्ततुलस्याम् ఎఱ్ఱతులసి†. -रसाङ्गक -రసాఙ్గకః, अ॰ पुं॰ श्रीवेष्टे 'శ్రీవేష్టః' చూ -र्वहस्तक -ర్వహస్తకః, अ॰पुं॰ एरण्डे ఆముదము†.

गाण्डि(ण्डी)वकार्मुकः గాణ్డి(ణ్డీ)వకార్ముకః, अ॰पुं॰ अर्जुने అర్జునుఁడు.

गातानुगतिकः గతానుగతికః, अ॰त्रि॰ गमनानुरूपगमननिष्पन्ने ఒకరి నడక ననుసరించిన నడకగలదా(వా)నిచేత ఐనట్టిది

गारुत्मतपत्रिका గారుత్మతపత్త్రికా, आ॰ सी॰ पाठालतायाम् పాఠ, ఒక లత.

गार्दभरथिकः గార్దభరథికః, अ॰त्रि॰ गर्दभयुक्तरथगमनयोग्ये గాడిదలుగట్టిన బండిలో వెళ్లఁదగినవాఁడు.

गुडकुष्माण्डकम् గుడకుష్మాణ్డకమ్, अ॰ नं॰ औषधभेदे ఒక ఔషధము. -भल्लातक -భల్లాతకః, अ॰पुं॰ औषधभेदे ఒక ఔషధము. [गृहे దేరా.

गुणलयलिका గుణలయలికా, आं॰सी॰ वस्त्र-

गुण्डारोचनिका గుణ్డారోచనికా, आं॰ सी॰ काम्पिल्ये కంపిల్లము†.

गृहसंवेशकः గృహసంవేశకః, अ॰ पुं॰ वास्तुविद्योपजीविनि వాస్తువిద్యచే బ్రదుకువాఁడు. [टीमेदे ఒక దోస†.

गोपकर्कटिका గోపకర్కటికా, आं॰सी॰ कर्क

गोमयच्छत्रिका గోమయచ్ఛత్త్రికా, आं॰सी॰ शिलीन्ध्रे పుట్టగొడుగు.

ग्रहशृङ्गाटकम् గ్రహశృఙ్గాటకమ్, अ॰ नं॰ ग्रहयोगभेदे ఒక గ్రహయోగము.

ग्राम(म्य)मद्गुरिका గ్రామ(మ్య)మద్గురికా, आ॰ सी॰ ग्रामयुद्धे ఊరిపోరు, शृङ्गयाम् శృంగి(చూ)మత్స్యము.

ख ఖ

गण्डलेखा గణ్డలేఖా, आ॰सी॰ प्रशस्तगण्डस्थले మిక్కిలి చక్కని చెక్కిలి, చెక్కుటద్దము.

गन्धमुखा-खी గన్ధముఖా -ఖీ, आ॰ई॰ } सी॰
गन्धाखु గన్ధాఖుః, उ॰ }
गन्धमूषिके కంపెలుక, చుంచు, చుండు, చెంచు, మూఁగెలు, చుంచె(డె)లుక.

गर्दभशाखी గర్దభశాఖీ, ई॰ सी॰ भार्ग्याम् బారంగి†. [कुलिके కులికము†.

गृध्रनखी గృధ్రనఖీ, ई॰सी॰ बदर्याम् రేఁగు†;

गोखा గోఖా, आं॰सी॰ नखे గోరు.

गोमुख గోముఖః, अ॰पुं॰ वाद्यभेदे గోముఖాకారవాద్యము. पुं॰ नक्रे మొసలి, महादेवगणान्तरे శివగణవిశేషము, यक्षभेदे ఒక యక్షుఁడు नं॰ कुटिलाकारलेपने గోముఖాకారముగా అలుకుట; जपमालाभित्तिकायाम् జపమాలసంచి; सुरङ्गाभेदे ఒక సొరంగము -खी -ఖీ, ई॰सी॰ नदीभेदे ఒక నది, गुहाभेदे హిమాలయమునుండి భూమిపై గంగపడినట్టి గుహ. [వీథి.

ग्राममुखः గ్రామముఖః, अ॰पुं॰ हट्टे అంగడి

ग గ

गङ्गा గఙ్గా, आं॰सी॰ सर्वतीर्थमय्यां नदीमतल्लिकायाम् అంచలవిడిది, అడుగుపుట్టువు, కడలివెలఁది, కూఁతుబిడ్డ, చదలేఱు, జడదారిచెవిబుగ్గ, జాలంచలవిడిది, తలయేఱు, తెనియదువదివేపురముగిత్రోవ, తెలియేఱు, నేమంబుగన్నమన్నివితల్లి, పులుమాలినపతితల్లి, పెరుమాళ్లడుగుబుగ్గ, పొందామరలపంట, బంగారుతామరపంటచేను

మిన్నువాఁక, మిన్నుకొలఁకు, మిన్నేఱు, మివ్వాఁక, ముత్తెరువులాఁడి, ముత్రోవదిమ్మరి, ముయ్యేఱు, మెట్టుచాలు, తెప్పవేయవిమూఁకమెప్పుకేళాకూళి, వినువాఁక, వెన్నునడుగుపావ, వెల్లివాఁకి, వేలుపుటేఱు, వేల్పుటేఱు, సతతపనులఁ జెంకి, కదలివెలఁదుక, కఱకంఠుతలయేఱు, కూఁతురిబిడ్డ తాతపనఁటివెల్లి, తెలివాఁక, తెల్లుకానుపు పవతితల్లి, గంగానది, तदधिष्ठातृदेवतायाम् దాని కధిష్ఠానదేవత, గంగాదేవి; नद्याम् నది, भगवद्विभूतिभेदे ఒక భగవద్విభూతి हिमवत्कन्याभेदे హిమవంతుని ఒకపుత్రిక

गन्धमृग· గన్ధమృగః, అంపుం गन्धमार्जाले ఒత్తెకుపిల్లి, కమ్మఁబిల్లి, చ(చె)ట్టపుమెకము, పున్గుఁబిల్లి, బూతపిల్లి, పునుఁగుపిల్లి, कस्तू-रीमृगे కస్తురిమెకము, కస్తురిపిల్లి, కస్తూరీమృగము [ఒకలత

गरुडवेगा గరుడవేగా, ఆం స్త్రీం लताभेदे

गर्ग గర్గః, అం పుం गण्डूपदे ఎఱ్ఱ; तालभेदे ఒక తాళము. वृषभे ఎద్దు, सर्पभेदे ఒకపాము ज्योतिषसंहिताप्रवर्तके मुनिभेदे జ్యోతిషసంహితను ప్రవర్తింపఁజేసిన యొక ఋషి मुनिभेदे ఒకముని, ब्रह्ममानसपुत्रभेदे బ్రహ్మదేవుని ఒక మానసపుత్రుఁడు.

गाङ्गम् గాఙ్గమ్, అం త్రిం गङ्गासम्बन्धिनि గంగకు సంబంధించినది.

गात्रभङ्गा గాత్రభఙ్గా, ఆంస్త్రీం शूकशिम्ब्याम् దూలగొండి†. [నుండి వచ్చినట్టిది

गार्ग. గార్గః, అం పుం गार्ग्यादागते గార్గ్యుని

गार्गी గార్గీ, ఈంస్త్రీం वाचक्नव्यां ब्रह्मविदुत्त-मायाम् వాచక్నవి (వచక్నుని పుత్రిక), బ్రహ్మము నెఱిఁగినవారిలో ఉత్తమురాలు, గార్గి, दुर्गायाम् దుర్గ. [యకుఁడు.

गिरिशृङ्ग గిరిశృఙ్గః, అంపుం गणपतौ వినా

गुरुतल्पग. గురుతల్పగః. అంపుం गुरुभार्या-गमनकर्तरि గురుభార్యను (సవతితల్లిని) పొందినవాఁడు.

गूढमार्ग గూఢమార్గః, అం పుం सुरङ्गायाम् సొరంగము, భూమధ్యమార్గము.

गूढाङ्गः గూఢాఙ్గః, అంపుం कूर्मे తాఁబేలు.

गोगोयुगम् గోగోయుగమ్, అం నం गोयुग्मे రెండు గోవులు (ఎద్దులు).

गोत्रभाग· గోత్రభాగః. అం పుం एकगोत्र-जातानां भागे సగోత్రుల పరస్పరవిభాగము

गोमृग గోమృగః అం పుం गवये గవయమృగము.

गोशृङ्ग. గోశృఙ్గః, అం పుం बर्बरे బారంగి†.

गोसर्ग గోసర్గః, అంపుం प्रातःकाले ప్రాతఃకాలము.

गौराङ्ग. గౌరాఙ్గః, అం పుం विष्णौ విష్ణువు; श्रीकृष्णे శ్రీకృష్ణుఁడు; नवद्वीपस्थशचीपुत्रे గౌరాంగుఁడు, నవద్వీపమునఁగల శచికుమారుఁడు. [शुनके కుక్క.

ग्राम(म्य)मृग గ్రామ(మ్య)మృగః, అంపుం

घ ఘ

गलौघ. గలౌఘః, అంపుం कण्ठरोगभेदे ఒక కంఠవ్యాధి.

गवोद्घः గవోద్ఘః, అంపుం उत्तमवृषभे శ్రేష్ఠమైన యెద్దు, प्रशस्ताया गवि ఉత్తమగోవు.

च చ

गवची గవచీ, ఈం స్త్రీం इन्द्रवारुण्याम् పెద్దపాఁపర†.

गवाची గవాచీ, ఈంస్త్రీం मत्स्यभेदे ఒకచేఁప.

गात्रसङ्कोची గాత్రసఙ్కోచీ, న్ పుం जाहके 'జాహకః' చూ॥ [లవంగపుపట్ట.

गुडत्वचा గుడత్వచా, ఆం స్త్రీం गुडत्वचि

गुलुञ्छः గులుఞ్ఛః, అంపుం स्तबके గుత్తి.

गुडु(डू)ची గుడు(డూ)చీ, ఈంస్త్రీం लताभेदे

సోమిద, తిప్పతీఁగె.

गूढवर्चाः గూఢవర్చాః,స్త్రీం.పుం मण्डूके కప్ప

गोची గోచీ, ఈం.స్త్రీం. गवाच्याम् ఒక చేఁప;

हिमवत्पत्न्याम् మేనక. [దళము

गोरोचम् గోరోచమ్, అం.నం. हरिताले హరి

ग्रुचु గ్రుచు | ధాం (ग्रोचति, ग्लोचति) स्तेय-
ग्लुचु గ్లుచు | करणे దొంగిలించుట.

ग्लुञ्चु గ్లుఞ్చు, ధాం (ग्लुञ्चति) गतौ గతి.

ఛ ఛ

गच्छ గచ్ఛః, అం.పుం వృక్షే వృక్షము, पद-सद्मे स्थाने పదము, స్థానము.

गुच्छः గుచ్ఛః, అం.పుం ग्रन्थपरिच्छेदे గ్రంథ భాగము; द्वात्रिंशद्यष्टिके हारे 32 పేటల హారము, धान्यमेदे గుత్తులు, ఒక ధాన్యము पुष्पफलादिस्तबके పూలు పండ్లు మున్నగు వాని గుత్తి स्तम्बे తృణాదులగంట పొద, मयूरपुच्छे నెమిలిపింఛము, मल्लिकादौ మల్లెము गुच्छकरञ्जे గుత్తికానుగు†, स्तबके కుచ్చు, గుది, గొత్తు, గుత్తి.

गुलुच्छ· –ञ्छ· గులుచ్ఛః –ఞ్ఛః, అం పుం स्तबके గుత్తి

गोपुच्छः గోపుచ్ఛః, అం.పుం गोलाङ्गूलकपौ కొండముచ్చు; हारमेदे ఒక హారము

ज – सं प्रं జ – సం ప్ర

गगनध्वज గగనధ్వజః, అం పుం मेघे మేఘము; सूर्ये మింటిటెక్కెము, సూర్యుఁడు

गज గజ, ధాం(गजति) शब्दे ధ్వనిచేయుట मदने మదించుట. (गाजयति –ते) शब्दे ధ్వనించుట.

गजि గజి, ధాం (गञ्जति) शब्दे ధ్వనించుట

गजः గజః,అం.పుం हस्तिनि అత్తి,ఇభదంతి, ఏనిక, ఏన్గు, చెయ్యిగలమెకము, చేగలమెకము, చేటచెవులమెకము, పలు(వెల్ల)మ్ముల మెకము, రెంటత్రాగుడు, రెంటత్రాగుడుమెకము, హత్తి, ఎక్కుడుమెకము, గబ్బుచెంపమెకము, గొప్పబొ (య) జ్జమెకము, గొరు, బలునంజ(హజ్జ)మెకము, బలితలమెకము, సిబ్బె(బ్బె)మే(మ)నిమెకము, ఏనుఁగు, अष्टसु ఎనిమిది, औषध-पाकार्थे गर्तमेदे ఔషధము వండుటకయిన ఒక గోయి, वास्तुन मानमेदे వాస్తుమానములలో నొకటి, हस्तद्वयपरिमाणे రెండు మూరలు,గజము; मानमेदे మానవిశేషము; माने కొలత.

गञ्ज· గఞ్జః,అం.పుం तिरस्कारे తిరస్కారము. प्रं खनौ గని; गोष्ठागारे పసులకొట్టము; भाण्डागारे బండారము, पामरगृहे పామరుని యిల్లు, हट्टे అంగడివీథి, मद्यभाण्डे కల్లుకుండ.

गञ्जा గఞ్జా, ఆం స్త్రీం मदिरागृहे కల్లంగడి.

गदाग्रज గదాగ్రజః, అం పుం बलरामे బలరాముఁడు; श्रीकृष्णे గదుఁడనువానియన్న, శ్రీకృష్ణుఁడు.

गन्धज्ञा గన్ధజ్ఞా, ఆం.స్త్రీం. नासिकायाम् ముక్కు.

गन्धधूमज. గన్ధధూమజః, అం.పుం खादुना-मगन्धद्रव्ये స్వాదు, ఒక గంధద్రవ్యము.

गन्धबीजा గన్ధబీజా, ఆం.స్త్రీం मेथिकायाम् మెంతులు†. –राजः –రాజః, అం పుం महिषगुग्गुलौ కణగుగ్గిలము†; पुष्पवृक्षमेदे ఒకపూలచెట్టు, जवादिनामगन्धद्रव्ये జవ్వాది; लवङ्गलतायाम् లవంగపుఁదీగె నం. चन्दने చందనము. –राजी –రాజీ, ఈం స్త్రీం नख्याम् నఖి†.

गरुडध्वजः గరుడధ్వజః, అం పుం विष्णौ పక్కిడాల్వేలుపు, విష్ణువు.

गरुडाग्रजः గరుడాగ్రజః, అం పుం अनूरौ గరుడియన్న, అనూరుఁడు(వు).

गर्ज గర్జ, ధాం (गर्जति, गर्जयति –ते) शब्दे గర్జించుట.

गर्जः గర్జః, అం॰ पुं॰ गजघीङ्कारे ఏనుఁగుగీఁక,
गर्जायाम् 'గర్జా' చూ

गर्जा గర్జా, ఆ॰ स्त्री॰ मेघ दिध्वनौ మేఘ
ములధ్వని, గర్జించుట.

गर्जि. గర్జిః, इ॰पुं॰ मेघध्वनौ ఉఱుము.

गवराज గవరాజః, अ॰पुं वृषभे ఎద్దు

गाधिज. గాధిజః, अ॰ पुं॰ गाधेये విశ్వామి
త్రుఁడు.

गिरिजम् గిరిజమ్, अ॰नं॰ अभ्रके అభ్రకము.
अश्मपुष्पे రాతిపువ్వు; लोहे లోహము;
शिलाजतुनि సిలాజిత్తు. त्रि॰ पर्वतसम्भूते
కొండనుబుట్టినది. पुं॰ गैरिके 'గైరికః' చూ॥
लोध्रे లొద్దుగు†, मधुके అతిమధురము†
गौरशाके తద్భేదము†: –जा –జా, आ॰
स्त्री॰ पार्वत्याम् గట్టురాపట్టి, పార్వతి; मातु
लुङ्गयाम् మాదీఫలము, మా దీ ఫ ల ము†,
क्षुद्रपाषाणभेदिन्याम् పిండిబంద దుబ్బు†,
त्रायमाणायाम् కలుకానుగు†, कार्याम् వాఁ
కుడు†, मल्लिकायाम् మల్లె†; गिरिकदल्याम्
కొండయరఁటి†: गङ्गायाम् గంగ.

गिरिराजः గిరిరాజః, अ॰पुं॰ हिमाद्रौ హిమ
వంతుఁడు

गुज గుజ, धा॰(गुजति)शब्दे ధ్వనిచేయుట.

गुजि గుజి, धा॰ (गुञ्जति) अव्यक्त शब्दे
అస్పష్టముగాఁ బలుకుట.

गुञ्जः గుఞ్జః, अ॰पुं॰ पुष्पस्तबके పూలగుత్తి.
गुञ्जने 'గుఞ్జనమ్' చూ॥

गुञ्जा గుఞ్జా, आ॰स्त्री॰ लवणाकरभूमौ ఉప్పు
పండెడు భూమి; कले కలధ్వని (చూ),
कृष्णलायाम् గురిజ, గురివెంద, పూసల
గురివెంద†: तत्फले గురిగింజ,గురిజపూస
पटहे తప్పెట, गोधूमद्वयमाने రెండు గోదు
మలయెత్తు, मानभेदे నాలుగు యవలయెత్తు.
मद्यगृहे కల్లంగడి, चर्चायाम् విచారణ.

गुडबीज గుడబీజః, अ॰पुं॰ क्षुद्रचणके చిఱు
సెనగలు† [భవనవిశేషము.

गुहराज గుహరాజః, अ॰ पुं॰ प्रासादभेदे

गुह्यबीज గుహ్యబీజః, अ॰पुं॰ भूतृणे చిప్ప
కసవు

गूढज గూఢజః,अ॰पुं॰पुत्रभेदे పుత్రవిశేషము.

गृज గృజ } धा॰ (गर्जति, गृञ्जति) शब्दे
गृजि గృజి } గర్జించుట. [యువు.

गृध्रराज. గృధ్రరాజః, अ॰पुं॰ जटायौ జటా

गृहज గృహజః, अ॰ पुं॰ दासभेदे గృహ
మందు దాసికిఁ బుట్టినవాఁడు.

गोज గోజః, अ॰ पुं॰ सकीर्णजातिभेदे ఒక
సంకరజాతి नं॰ गोच्छागक्षीरविकारे ఆవు
మేక-వీనిపాలకు సంబంధించినది त्रि॰ गोः
जाते గోవునుండి కలిగినది [మీ' చూ

गोजा గోజా, आ॰ स्त्री॰ गोलोम्याम् 'గోలో

गोजित् గోజిత్, त्॰पुं॰ भूपे రాజు.

गोजि· –जी గోజిః –జీ, इ॰ ई॰ स्त्री॰ गो-
जिह्वायाम् బెండ†. [ద్వః' చూ॥

गोतल्लज గోతల్లజః, अ॰पुं॰ गवोद्वृषे 'గవో

गोत्रज గోత్రజః, अ॰पुं॰ सगोत्रे జ్ఞాతి.

गोरसजम् గోరసజమ్, अ॰नं॰ तक्रे మజ్జిగ.

गोराजः గోరాజః, अ॰ पुं॰ श्रेष्ठवृषभे మంచి
యెద్దు.

गोव्रज. గోవ్రజః,अ॰पुं॰गोसमूहे ఆలమంద:
गोगतिस्थाने ఆవులు సంచరించు చోటు;
गोष्ठे మంద.

गौरीज. గౌరీజః, अ॰ पुं॰ षण्मुखे కుమార
స్వామి नं॰ अभ्रके అభ్రకము.

ग्रहराज. గ్రహరాజః, अ॰ पुं॰ सूर्ये గేము
ఱేఁడు, సూర్యుఁడు. चन्द्रे చంద్రుఁడు;
गुरौ బృహస్పతి. [(చూ)ము.

ग्रामज గ్రామజః, अ॰ त्रि॰ ग्राम्ये గ్రామ్య

ग्रामयाजी గ్రామయాజీ, न्॰पुं॰ ग्रामयाजके
'గ్రామయాజకః' చూ॥

ग्रीष्मजा గ్రీష్మజా, आ॰ स्त्री॰ लवल्याम्

లవలి†, नवमल्लिकायाम् విరజాజి†.

ग्रहभीतिजित् గ్రహభీతిజిత్, त्रिं०पुं० पीडायाम् 'పీడ' చూ

ट - संप्रं ట - సం ప్ర

गजचिर्भटा గజచిర్భటా, आं०स्त्री० विशालायाम् పెద్దపాపర†.—र्भिट —ర్భిటః, अं० पुं० गोडुम्बायाम् చిన్నపాపర† —टा–टी —టా —టీ आं०ईं०स्त्री० विशालायाम् పెద్ద పాపర†.

गजपुटः గజపుటః, अं० पुं० औषधपाकार्थे हस्तमितखातगर्ते ఔషధపాకమునకైన గజ ముగుంట.

गणकूटः గణకూటః,अं०पुं० वैवाहिके गणरूपे कूटे వివాహసంబంధమైన గణకూటము

गन्धकुटी గన్ధకుటీ, ईं०स्त्री० मुरायाम् మురి† —शटी —శటీ,ईं०स्त्री०शठ्याम् కచోరము†.

गन्धोत्कटा గన్ధోత్కటా, आं० स्त्री० दमनके దవనము†

गर्गाटः గర్గాటః,अं०पुं० मत्स्यभेदे ఒకచేప.

गर्वाटः గర్వాటః, अं० पुं० द्वारपाले ద్వారపాలకుడు. [వెదకువాడు.

गविष्टिः గవిష్టిః,इं०पुं० गवामन्वेष्टरि గోవుల

गाङ्गटः గాఙ్గటః,अं०पुं० मत्स्यभेदे ఒకచేప.

गाढमुष्टिः గాఢముష్టిః,इं०पुं० खड्गे ఖడ్గము त्रिं० लोभिनि గట్టిపిడికిలివాడు, లోభి

गाडावटी గాడావటీ, ईं०स्त्री० चतुरङ्गमध्यक्रीडाविशेषे చదరంగము-నడుమను ఆడెడి ఒక యాట.

गृष्टिः గృష్టిః,इं०स्त्री०काश्मर्याम् గుమ్ముడు†, बदरे రేగు†. बदरायाम् పాచితీగె; सकृत्प्रसूतायाम् ఒక్కకాన్పుగలది; गोगृष्ट्याम् 'గోగృష్టిః' చూ॥

गृहतटी గృహతటీ, ईं० स्त्री० वीथ्याम् వీధి

गोकिराटा గోకిరాటా, आं० स्त्री० गोरङ्कौ గోరువంక.

गोगृष्टिः గోగృష్టిః, इं० स्त्री० सकृत्प्रसूतायां गवि ఒకతూరి యీనిన ఆవు.

गोरक्षकर्कटी గోరక్షకర్కటీ, ईं० स्त्री० क्षुद्रकर्कट्याम् బుడమదోస†.

गोरटः గోరటః,अं०पुं०दुर्खदिरे వెలిచండ్ర†.

गोवाटः గోవాటః, अं०पुं० गोष्ठे గోశాల.

गोष्ट గోష్ట, धा०(गोष्टते) सघाते ప్రోగగుట.

गोपघोण्टा గోపఘోణ్టా, आं०स्त्री० बदरीभेदे ఒక రేగు†; हस्तिकोलौ ఏనుగరేగు, గొర (పెద్ద)రేగు†. विकङ्कते పుల్లవెలగ†.

गोपालकर्कटी గోపాలకర్కటీ, ईं०स्त्री० क्षुद्रकर्कट्याम् బుడమదోస†. [యేంకి†.

गोपुटा గోపుటా, आं०स्त्री० स्थूलैलायाम् పెద్ద

गोष्ठेपटुः గోష్ఠేపటుః, उं०पुं० गोष्ठेश्वेडिनि 'గోష్ఠేక్ష్వేడీ, చూ

गौरीपट्टः గౌరీపట్టః, अं० पुं० शिवलिङ्गस्थे गौरीपूजास्थाने శివలింగముక్రింది నుండు గౌరీపూజాస్థానము.

ग्रन्थकुटी గ్రన్థకుటీ,ईं०स्त्री० पुस्तकशालायाम् పుస్తకశాల, लेख्यस्थाने కార్యాలయము (ఆఫీసు)

ग्रामकूटः గ్రామకూటః,अं०पुं०शूद्रे శూద్రుడు

ग्राम्यकर्कटी గ్రామ్యకర్కటీ,ईं०स्त्री०कूष्माण्डे గుమ్మడి† [ग्रीवायाम् మెడగంట.

ग्रीवाघण्टा గ్రీవాఘణ్టా, आं०स्त्री० ग्रीवास्थित-

ठ ఠ

गन्धकाष्ठम् గన్ధకాష్ఠమ్, अं० नं० अगुरुकाष्ठे అగురుచెక్క; गन्धदारुणि గంధపుచెక్క; अगुरुचन्दने అగురుచందనము, चन्दनभेदे శంబరచందనము

गरिष्ठः గరిష్ఠః, अं० त्रिं० गुरुतमे మిక్కిలి గొప్పది మిక్కిలిదుర్భరము.

गाङ्गेष्ठी గాఙ్గేష్ఠీ, ईं० स्त्री० लताभेदे ఏటిమొ

ద్ధునమందు ఒక లత.

गुदौष्ठ గుదౌష్ఠః, अ०पु० गुदावयवभेदे ఒక గుద-అవయవము

गुठि గుఠి, धा० (गुण्ठयति) वेष्टने చుట్టుకొనుట.

गोगोष्ठम् గోగోష్ఠమ్, अ०न० गोष्ठे గోశాల.

गोष्ठम् గోష్ఠమ్, अ०न० गोष्ठीश्राद्धे గోష్ఠీశ్రాద్ధము, गोस्थानके కి(క్రి)ారము, కోన, పసి, మంద తొట్టిపట్టు, దొడ్డి, పసులకొట్టము, ఆవులుండెడిమంద, గోశాల, चिदधिष्ठिताहङ्कारे ఆత్మాధిష్ఠితమైన అహంకారము. पु० सभायाम् సభ.

गोष्ठि గోష్ఠిః, इ०सी० गोष्ठ्याम् గోష్ఠి.

गोष्ठी గోష్ఠీ, ई०सी० पोष्यवर्गे పోషింపఁదగిన వర్గము; सलापे పరస్పరసంభాషణము; सभायाम् సభ; समूहे గుంపు.

गौरपृष्ठ గౌరపృష్ఠః, अ०पु० यमपारिषदभेदे యముని ఒక సభ్యుఁడు. [దేర్పడినది.

गौष्ठम् గౌష్ఠమ్, अ०त्रि० गोष्ठीजाते గోష్ఠియం

गौष्ठी గౌష్ఠీ, ई०सी० गोष्ठ्याम् గోష్ఠి

प्रसिष्ठ ప్రసిష్ఠః, अ०त्रि० प्रसितृतमे మిక్కిలి భక్షించువాఁడు

ड - सं०प्र० డ - సం-ప్ర

गड గడి, धा० (गडति) सेचने తడుపుట

गड గడః, अ०पु० मत्स्यभेदे ఒక చేప, लवणभेदे ఒక ఉప్పు. विघ्ने ఆటంకము; व्यवधाने ఎడము, परिखायाम् అగడ్త; देशभेदे ఒక దేశము [క్రియ

गडि గడి, धा० (गण्डति) वदनैकदेशे కపోల

गडि గడిః, इ० पु० दम्ये 'దమ్యః చూ अलसे गवादौ మాంద్యముగలయెద్దు గుడ్డము మొ

गडु గడుః, उ० पु० कुब्जे మఱుగుజ్జు; गण्डूपदे ఎఱ్ఱ मासग्रन्थौ కంతి, కణఁతి, तत्तुल्यव्यर्थपदार्थे అట్టినిరర్థకవస్తువు, शल्यास्त्रे ఎముక-ఆయిదము.

गण्ड గణ్డః, अ० पु० अपाये అపాయము. कपोले చెక్కిలి, खड्गे मृगे ఖడ్గమృగము. स्फोटके కురుపు, गजकपोले ఏనుఁగుచెక్కిలి; ग्रन्थौ ఒడలిబుడుపులు. ग्रहयोगभेदे ఒక గ్రహయోగము; चिह्ने గుఱుతు, योगभेदे ఒక పంచాంగయోగము, पिटके గడ్డ, వ్రణము; बुद्बुदे బుడగ; मूलादिनक्षत्राणा दण्डभेदे మూల మున్నగు నక్షత్రముల దుష్టాంశము; वीथ्यङ्गे ఒక రూపకాంగము; वीरे వీరుఁడు, हयभूषणे అశ్వాలంకారము

गण्डभेरुण्ड. గణ్డభేరుణ్డః, अ० पु० शीर्षद्वययुते खगे రెండుతలలపక్షి.

गण्डि. గణ్డిః, इ० पु० तरुस्कन्धे చెట్టుబోదె.

गण्डु -ण्डू గణ్డుః -గణ్డూః, उ०ऊ०पुं० उपधाने దిండు, शरीरग्रन्थौ ఒడలిబుడుపులు.

गन्धभा(मु)ण्ड. గన్ధభా(ము)ణ్డః, अ० पु० लताभेदे ఒక తీఁగె.

गरुड గరుడః, अ०पु० खगेश्वरे గరుడి, క్రీడిచెలితేరు, గరుటామంతుఁడు, గరుటాలమంతుఁడు, గరుటి, చిలువతిండి, చిలువమేఁతరి, చుక్కనుదుటిపిట్ట, తల్లివేసటఁబాపినదంట, తుట్టెపురుగుగొంగ, తెలిగంటిబోనముతెచ్చినలావరి, పెలిమోముపక్కి, తొడలులేనివానిసైఁదోడు, నల్లనయ్యరవాణ, పక్కిరాయఁడు, పాఁపమేపరి, పాములవేటఁగాఁడు, పులుఁగులదొర, పులుఁగుబొల్లఁడు, పులుఁగుఱేఁడు, పెందిరువడి, బొల్లిగ(గ్ర)ద్ద, బొల్లినెమ్మొగముపిట్ట, మరునయ్యతేజి, మేలిమ్మపులుఁగు, వెన్నుపడగ, వెన్నుగరదము, గరుత్మంతుఁడు, व्यूहभेदे గరుడవ్యూహము, प्रासादभेदे భవనవిశేషము.

गर्दभाण्ड. గర్దభాణ్డః, अ०पु० प्लक्षे జువ్వి†; वृक्षभेदे కలజువ్వి‡ [బొడ్డు.

गर्भण्ड గర్భణ్డః, अ०पु० नाभिगुडके కాయ

गलगण्ड గలగణ్డః, अ० पु० कण्ठरोगभेदे ఒక కంఠరోగము (గొదబిళ్లలు).

गलेगण्डः గలేగణ్డః,अ०पु० पक्षिभेदेఒకపక్షి.

गवेडु గవేడుః,उ०सी०गवेधौ'గవేధుః' చూ॥

गाण्ड. –ण्डी గాణ్డః –ణ్డీ, अ०ई०पुं०स० ग्रन्थौ గ్రంథి, ముడి

गारुडम् గారుడమ్,अ०प्र० पुराणान्तरे గరుడపురాణము, व्यूहभेदे గరుడవ్యూహము मरकते గరుడపచ్చ, మరకతమణి, विषहरमन्त्रभेदे గారుడమంత్రము, अस्त्रभेदे గారుడాస్త్రము; विषशास्त्रे విషశాస్త్రము, सुवर्णे బంగారు त्रि० गरुडसम्बन्धिनि గరుడసంబంధమైనది –डी –డీ, ई० सी० लताभेदे పాతాళగరుడి†. विद्याभेदे విషహరవిద్య.

गिरिगुड. గిరిగుడః, अ० पु० कन्दुके బంతి.

गुड గుడ, धा०(गुडति)रक्षायाम् కాపాడుట

गुड గుడః, अ० पु० इक्षुपाके అచ్చు, బెలికడము, బెల్లము: गोले గుండు గోళము గోలి; ग्रासे కబళము; हस्तिसन्नाहे ఏనుఁగును సిద్ధముచేయుట.

गुडा గుడా, आ०सी० कार्पास्याम् ప్రత్తి†: उशीर्याम् ఒక బెల్లు†, गुटिकायाम् గుళిక, ఉండ: अङ्गुष्ठतर्जनीयोगे చిన్ముద్ర; स्नुह्याम् జెముడు†. [కొనుట.

गुडि గుడి,धा०(गुण्डयति –ते) वेष्टने చుట్టు

गुण्ड గుణ్డః, अ०पु० असिपत्रे వమ్మగడ్డి†, चूर्णने చూర్ణముచేయుట. त्रि० चूर्णीकृते పొడిచేయఁబడినది.

गूढनीडः గూఢనీడః,अ०पु०खञ्जने కాటుకపిట్ట.

गृहनीडः గృహనీడః, अ०पु० चटके పిచ్చుక.

गेहेश्वेडी గేహేక్ష్వేడీ, न्०त्रि० भीरौ పంద.

गोडः గోడః, अ०पु० नाभौ బొడ్డు: मासगुडके ఒదలిబుడుపు.

गोण्डः గోణ్డః, अ०पु० नीचजातिभेदे గవుండు, ఒక నీచజాతి, वृद्धनाभौ ఉబుకుబొడ్డు. त्रि० तद्वति ఉబుకుబొడ్డువాఁడు

गोप्रकाण्ड. గోప్రకాణ్డః, अ० पु० गवोद्धृषे 'గవోద్ధః' చూ॥

गोष्ठेश्वेडी గోష్ఠేక్ష్వేడీ, न्०त्रि० सभाप्रगल्भे సభయందు గొప్ప ప్రతిభగలవాఁడు.

गौड. గౌడః, अ० पु० देशभेदे ఒకదేశము. ब० तद्देशस्थेषु అందుండు జనులు. त्रि० गुडविकारे గుడవికారము.

गौडी గౌడీ, ई० सी० काव्यरीतिभेदे ఒక కావ్యరీతి: रागिणीभेदे ఒక స్త్రీరాగము: सुराभेदे ఒక మద్యము. [నపుంసకుఁడు

ग्रामषण्ड· గ్రామషణ్డః, अ०पु० षण्डे నపుం

ढ ఢ

गाढम् గాఢమ్, अ०न० तीव्रे తీవ్రము, అతిశయము, दृढे గాటము, దృఢము. त्रि० तद्वति తీవ్రత (దార్ఢ్యము) గలది, अवगाढे మునిఁగినది; सेविते సేవింపఁబడినది.

गुणसमूढ గుణసంమూఢః, अ०पु० गुणकार्येषु देहादिषु आत्माभिमानवति గుణకార్యములైన దేహాదులయందు ఆత్మత్వ (నేనని) బుద్ధిగలవాఁడు.

गूढम् గూఢమ్, अ० त्रि० गुप्ते గుట్టు, దాఁచఁబడినది: दुरवगाहे దుర్బోధమైనది. न० पुरीषे మలము.

गोलीढः గోలీఢః,अ०पु०मोक्षे మొక్కము†.

ण २ ణ 2

गण గణ, धा० (गणयति) లెక్కపెట్టుట.

गणः గణః, अ०पु० गणपती గణపతి, चोरे చోరము†: जन्मनक्षत्रानुसारेण देवमनुष्यादिपारिभाषिके జన్మనక్షత్రము లనుబట్టి యేర్పడెడి దేవమనుష్య రాక్షసగణములు, धातुसमूहे ధాతువు(క్రియ)లగణము: प्रमथे

రుద్రానుచరులు,ప్రమథగణము, संख्यायाम् లెక్క, समूहे సమూహము, गजा 27 ఏనుఁగులు रथा 27 రథములు अश्वा 81 గుఱ్ఱములు पद तय - 135 కాలిబంట్లు- एभिर्युतसैन्ये-ఇవి గల సేన, ध्रुवादिनक्षत्रविशेषसमूहे ధ్రువాదిసంజ్ఞగల నక్షత్రవిశేష సమూహము वणिक्समूहे వర్తకసమూహము. स्वपक्षे తనపక్షము. वाक्ये వాక్యము

गणि గణిః, ఇం సీం गणने గణించుట, లెక్కించుట

गिष्णु గిష్ణుః, ఉం పుం गायने పాటకాఁడు, सामादिगायके సామాదులను గానముచేయువాఁడు

गीर्णम् గీర్ణమ్, అం త్రిం गिलिते మ్రింగఁబడినది, वर्णिते వర్ణింపఁబడినది, स्तुते స్తుతింపఁబడినది.

गीर्णि గీర్ణిః, ఇం సీం गिलने మ్రింగుట, वर्णने వర్ణించుట. स्तुतौ స్తుతించుట.

गुण గుణ, ధాం(गुणयति)आमन्त्रणे పిలుచుట.

गुणः గుణః, అం పుం आत्मगुणेषु 'ఆత్మగుణాః' చూ अप्रधाने అప్రధానము, अप्रधानधर्मभेदे ఒకఅప్రధానధర్మము, धर्मभेदे ఒక ధర్మము. अभ्यासे అభ్యాసము; माधुर्यादिषु మాధుర్యాది ఆలంకారికగుణములు, विशेषणे విశేషణము; वट्याम् 'వటీ' చూ दोषान्यधर्मे దోషమునకంటె భిన్నమైన ధర్మము, विद्यादौ విద్య మొ॥ विवेकवैराग्यादौ వివేకము వైరాగ్యము మొ॥ प्रधाननिर्वाहके अङ्गे ప్రధానమైనదాని కంగము; सादृश्यादिषु సాదృశ్యము మొ विवारादिबाह्यप्रयत्नेषु శక్తములైన వివారాదిబాహ్యప్రయత్నములు, आवृत्तौ ~నము, మడుగు, మడుపు, మడ్గు, మణుఁగు, మణువు, రెట్టి(ద్విగుణము త్రిగుణము మొ), इन्द्रिये ఇంద్రియము; उत्कर्षे ~ప్రతనము. धनुष मौर्व्याम् ~నము, అరి, అల్లె, అల్లియ, ఎక్కు, ఎక్కుడు, ~నయము, తెగ, నారి, మోపు, వల్లియ, వింటినారి, तन्तौ దారము, त्यागादौ త్యాగము మొ॥ त्रिषु మూఁడు; नये నీతి; पाचके వంటవాఁడు, भीमसेने భీముఁడు; रज्जौ త్రాడు, वस्तुधर्मे వస్తుధర్మము; शब्दस्पर्शादौ శబ్దము స్పర్శము మొ॥ त्रिषु మూఁడు, शमदमादिषु శమము దమము మొ। शुक्लादौ తెలుపు మొ। शौर्यादौ శౌర్యము మొ श्लेषादिकाव्यगुणेषु శ్లేష మున్నగు కావ్యగుణములు, अष्टविधवीर्ये శీతవీర్యము ఉష్ణవీర్యము మొ सत्त्वादौ సత్త్వము రజస్సు తమస్సు; राज्ञा सन्धिविग्रहादौ సంధి విగ్రహముయానము మొ ज्ञानविद्यादिषु జ్ఞానము విద్య మొ रूपादिषु రూపము మున్నగు 24 పదార్థములు, अकारे అకారము, एकारे ఏకారము; ओकारे ఓకారము. త్రిం गुणिते ఇనుమడించినది.

गुणा గుణా,ఆం సీం सप्तलायाम् సంబరేను†: दूर्वायाम् గఱిక†. [ముగలది

गुणी గుణీ, న్ం త్రిం गुणविशिष्टे గుణ(చూ)

गूर्णः గూర్ణః, అం త్రిం प्रशस्ते ప్రశస్తము; उद्युक्ते ప్రయత్నించినవాఁడు; हिंसिते హింసింపఁబడినది; गते గతిగలది.

गृह्णन् గృహ్ణన్, న్ం త్రిం ग्रहणं कुर्वति గ్రహించుచున్నట్టివాఁడు.

गेष्ण. గేష్ణః, అం పుం पर्वणि కనుపు अवयवभेदे ఒక అవయవము.

गेष्णु· గేష్ణుః, ఉం పుం गिष्णौ 'గిష్ణుః' చూ॥

गोणी గోణీ, ఈం సీం धान्याधारभस्त्रिकायाम् గోనియ, గోనె, గోనెసంచి, गोणीपरिमाणे గోనెఁడు, शाण्याम् 'శాణీ' చూ॥ छिद्रवस्त्रे చిల్లులబట్ట, द्विशूर्पात्मके मानभेदे రెండు చేటల పరిమాణము.

गौण గౌణః, అం త్రిం अमुख्ये అముఖ్యము: अप्रधाने कर्मादौ అప్రధానమైన కర్మము गौण्या प्रवृत्ते शब्दे గౌణీ(చూ)లక్షణచేత ప్రవర్తించిన శబ్దము.

गौणी గౌణీ, ఈం స్త్రీం लक्षणाभेदे సాదృశ్య లక్షణ లక్ష్య సంబంధరూపమైన లక్షణ సాదృశ్యమూలకమైన లక్షణము

ग्य ణ్య

ग्याण గ్యాణః, అం పుం ग्याणके "గ్యాణకః" చూ

ग्रणम् గ్రణమ్, అం నం भक्षणे భక్షించుట सेचने తడుపుట, विषे విషము.

गर्भिणी గర్భిణీ, ఈం స్త్రీం गर्भवत्याम् చూలాలు, వేవిళ్లుగలది, గర్భవతి

गर्हणम् –णा గర్హణమ్ –ణా, అం ఆం నం निन्दायाम् గర్హించుట, నింద.

गार्भिणम् గార్భిణమ్, అం నం गर्भिणीसमूहे గర్భిణుల సమూహము.

गीर्बा(र्वा)णः గీర్బా(ర్వా)ణః, అం పుం देवे పలుకులబ్బినమేటి, దేవత.

गुरणम् గురణమ్, అం నం उद्यमे ప్రయత్నము, हननाद्यर्थमुद्यमे హింసాదులుచేయ ప్రయత్నించుట.

गुर्विणी గుర్విణీ, ఈంస్త్రీం गर्भिण्याम् గర్భిణి

गूरणम् గూరణమ్, అంనం उद्यमे ప్రయత్నము

गूषणा గూషణా, ఆం స్త్రీం मयूरपिच्छचन्द्रे నెమిలిపురికన్ను. [పొగాకు†.

गृध्राण గృధ్రాణః, అం పుం धूम्रपत्रायाम्

गृहणी గృహణీ, ఈంస్త్రీం काञ्जिके పులికడుగు.

गृहिणी గృహిణీ, ఈం స్త్రీం भार्यायाम् గేస్తురాలు, భార్య.

गोकर्णः గోకర్ణః, అం పుం अश्वतरे కంచరగాడిద, ऋषिभेदे ఒక ఋషి: गणदेवताभेदे ఒక గణదేవత: गवये కడంజు, కడఁజు, కణఁజు, కణజు, కదితి, కణితి, ఒక మృగము: विस्तृताङ्गुष्ठानामिकापरिमाणे లొడిత, లొడితెలి, रुद्रभेदे ఒక రుద్రుఁడు: पात्रभेदे గోకర్ణము, ఒకపాత్ర, सर्पे పాము; क्षेत्रभेदे ఒక క్షేత్రము –र्णी –ర్ణీ, ఈంస్త్రీం मूर्वायाम् చాఁగ† [గోసమూహము.

गोगण గోగణః,అంపుం गोसमूहे గోవ,మంద,

गोपाणि గోపాణిః, ఇంపుం वज्रपाणौ ఇంద్రుఁడు

गोफणा గోఫణా, ఆం స్త్రీం व्रणबन्धनभेदे ఒక పుండుకట్టు.

गोरणम् గోరణమ్, అం నం उद्यमे ప్రయత్నము; हननार्थमुद्यमे చంపఁ ప్రయత్నించుట.

ग्रसिष्णु గ్రసిష్ణుః, ఉంత్రిం ग्रसनशीले మ్రింగునట్టివాఁడు; परमेश्वरे పరమాత్మ. పుం प्रलयकाले ప్రళయకాలము

ग्रहणम् గ్రహణమ్, అం నం आदरे ఆదరించుట; इन्द्रिये ఇంద్రియము, शब्दे శబ్దము: सूर्यचन्द्रयोः राहुणा ग्रसने సూర్యచంద్రులను రాహువు మ్రింగుట, करे చేయి; धीगुणे (ज्ञाने) తెలిసికొనుట, चक्षुषा राहुदर्शने రాహువు కంటికగపడుట, हस्तयो व्यापारे అందుట, అంది(దు)కొనుట, అప్పళించుట, ఎత్తుట, ఏలుట, ఏలుకొనుట, కముచుట, కయికొనుట, కైకొనుట, కొనుట, క్రోలుట, గెబ్బుట, చేకొనుట, చేపట్టుట, తొడుకుట, పట్టుట, పుచ్చుట, పుచ్చుకొనుట, పుడు(చు)కుట, పట్టుకొనుట, గ్రహించుట, बन्द्याम् చెఱనున్న ప్రాణి, बन्धने బంధించుట, स्वीकारे తీసికొనుట; उपलब्धौ అగపడుట, అబ్బుట, చిక్కుట, చిక్కువడుట, చేపడుట, తగులుట, తగులుపడుట, తగులొనుట, తగుల్పడుట, తవులుట, దొఱకుట, పట్టువడుట. –णि –णी –ణిః –ణీ, ఇం ఈం స్త్రీం अतिसारे 'అతిసారః' చూ॥

ग्रामणम् గ్రామణమ్, అం నం ग्रामणीसम्ब-

न्धिनि గ్రామణి (చూ) సంబంధమైనది.
ग्रामणी. గ్రామణీః, ई० पु० विष्णौ విష్ణువు.
भोगिनि భోగి, नापिते మంగలి त्रि०
ग्रामाध्यक्षे గ్రామాధిపతి श्रेष्ठे శ్రేష్ఠుఁడు.
सी० नील्याम् నీలి†, वेश्यायाम् వేశ్య
ग्रामिणी గ్రామిణీ, ई० सी० नील्याम् నీలి†,
ग्रामयुक्तायाम् గ్రామ(చూ)ముగలది.
ग्रामीणः గ్రామీణః, अ० पु० काके కాకి.
शुनके కుక్క: ग्राम्यसूकरे ఊరఁబంది
त्रि० ग्रामसम्भूते గ్రామమునఁ బుట్టినట్టిది
పల్లెటూరివాఁడు. —णा —ణా, आ० सी०
नील्याम् నీలి†. पालङ्क्ये 'పాలఙ్క్యమ్' చూ॥
ग्राहिणी గ్రాహిణి, ई०सी० क्षुद्रदुरालभायाम्
చిన్నరేగడిదూలి†, प्रतिकूलायाम् ప్రతికూల
మైనస్త్రీ: ताम्रमूलायाम् తీఁటకసింద†.

ग ४ గ 4

गजकर्ण గజకర్ణః, अ० पु० गणपतौ వినా
యకుఁడు —कर्णी —కర్ణీ, ई०सी० ओष-
धीभेदे ఒక ఓషధి. —कृष्णा —కృష్ణా, आ०
सी० गजपिप्पल्याम् గజపిప్పలి†.
गणाग्रणी గణాగ్రణీః, ई०पु० गणपतौ వినా
యకుఁడు. [రోగము.
गदाग्रणी: గదాగ్రణీః, ई०पु० क्षयरोगे క్షయ
गन्धतृणम् గన్ధతృణమ్, अ०न० भूतृणे చిప్ప
కసవు.
गन्धवणिक् గన్ధవణిక్, ज०पु० क्षत्रियायाम-
म्बष्ठाज्जाते (गन्धवाणिजे) అంబష్ఠునకు
క్షత్రియస్త్రీయందుఁ బుట్టినవాఁడు, సుగంధ
ద్రవ్యము లమ్మువాఁడు.
गन्धिपर्ण· గన్ధిపర్ణః, अ०पु० सप्तच्छदे ఏడా
కులయరఁటి†.
गवेषणा గవేషణా, आ० सी० अन्वेषणायाम्
వెదకుట: धर्माद्यन्वेषणायाम ధర్మాదులను
విచారించుట; गो अन्वेषणे గోవును ('గాః'
చూ) వెదకుట. —ण· —ణః, अ० त्रि०
तद्वति అదిగలవాఁడు. अन्वेष्टरि వెదకువాఁడు.
गावल्गणि. గావల్గణిః, इ० पु० गवल्गणसुते
सञ्जये గవల్గణునికొడుకు, సంజయుఁడు.
गिरिकर्णी గిరికర్ణీ, ई०सी० आस्फोटायाम्
దింటెన†, यवासे తీఁటకసింద†. —काण
—కాణః, अ० त्रि० गिरिणा एकनेत्रहीने నేత్ర
రోగముచే ఒక కన్ను పోయినవాఁడు.
गुडतृ(त्रि)णम् గుడతృ(త్రి)ణమ్, अ० न०
इक्षौ చెఱకు.
गृहमणि· గృహమణిః, इ०पु० दीपे గీము
మాణికము, దీపము —स्थूणम् —స్థూణమ్,
अ० न० गृहालम्बनस्तम्भे ఇంటికంబము,
మొగరము. [పాలనురుఁగు†.
गोजापर्णी గోజాపర్ణీ, ई०सी० दुग्धफेनायाम्
गोदारणम् గోదారణమ్, अ० न० कुद्दाले
గుద్దలి, लाङ्गले నాఁగలి.
गोलवणम् గోలవణమ్, अ०न० गोदेयपरि-
मितलवणे గోవునకు పెట్టఁదగినంత ఉప్పు.
ग्रन्थिपर्णम् గ్రన్థిపర్ణమ్, अ०न० चोरे చోర
ము†, स्थौणेये గంఠిపనము, పచ్చాకు, మా
చిపత్రి†. —र्णी —ర్ణీ, ई० सी० जतुकायाम्
కొరింద†; गण्डदूर्वायाम् తెల్లగఱిక†.
ग्राम्यायणिः గ్రామ్యాయణిః, इ०पु० ग्राम्यस्य
पुत्रे మూఢునికొడుకు.

ग - सं० प्र० గ - సం ప్ర

गणेशभूषणम् గణేశభూషణమ్, अ० न०
सिन्दूरे సిందూరము.
गन्धकचूर्णः గన్ధకచూర్ణః, अ०पु० चूर्णभेदे
గంధకప్రధానమైన ఒక చూర్ణము. —सा-
रणः —సారణః, अ० पु० बृहन्नल्याम् నభి
(చూ)విశేషము†. [ర్యుఁడు.
गभस्तिपाणिः గభస్తిపాణిః, इ०पु० सूर्ये సూ
गरुडोत्तीर्णम् గరుడోత్తీర్ణమ్, अ०न० मरकते

మరకతమణి.

गर्भिण्यवेक्षणम् గర్భిణ్యవేక్షణమ్, अ० न० गर्भिणीपरिचर्यायाम् గర్భిణీస్త్రీకిచేసెడి పరిచర్య.

गात्रावरणम् గాత్రావరణమ్, अ० न० कवचे [కవచము.

गृहावग्रहणी గృహావగ్రహణీ, ई० स्त्री० देहल्याम् గడప

गोधूमचूर्णम् గోధూమచూర్ణమ్, अ० न० गोधुमाना चूर्णे గోదుమలపిండి మైదాపిండి.

गौरसुवर्णम् గౌరసువర్ణమ్, अ०न० पत्रशाके ఒక ఆకుకూర†; आरग्वधभेदे తెల్లతేల†.

त २ త 2

जारद्गवी జారద్గవీ,ईंस्त्रीं ज्येष्ठानूराधाविशाखावीथ्याम् జ్యేష్ఠ అనూరాధ విశాఖ-ఇవియుండు మార్గము. ['జితకాశి' చూ॥
जिताहव జితాహవః, अंपुं जितकाशिनि
जिवाजिवः జివాజివః
जीव(व)जीव జీవ(వం)జీవః — अंपुं चकोरे చకోర(మూ)ము
जीवच्छव· జీవచ్ఛవః,अंप्तं जीवन्मृते మను పినుఁగు.
ज्वालाजिह्व జ్వాలాజిహ్వః, अंपुंअग्नौ అగ్ని

व ५ వ 5

जलजाजीव జలజాజీవః,अंपुं जलजीविनि జాలరి.
जलविषुवम् –वत् జలవిషువమ్ –వత్, अत्‌ंनं मेषतुलाराश्योः మేషరాశి తులారాశి
जायानुजीवी జాయానుజీవీ, न्‌ं पुं नटे నటుఁడు, बके వక్కపులుఁగు.

श ४

जगदीश జగదీశః, अं पुं नारायणे జగమేలే పరమాత్మ, విష్ణువు.
जलकेश జలకేశః, अंपुं शैवाले నాఁచు. –राशि. –రాశిః. इंपुं समुद्रे నీటికుప్ప, సముద్రము
जलाकाश జలాకాశః, अं पुं जलप्रतिबिम्बिताकाशे నీటిలో ప్రతిబింబించిన యాకాశము; जलावच्छिन्नआकाशे జలములోనుండెడి యాకాశము. [समुद्रे సముద్రుఁడు
जलेश జలేశః, अंपुं वरुणे వరుణుఁడు;
जाङ्गलदेश. జాఙ్గలదేశః, अं पुं कुरुदेशसमीपस्थे देशे కురుదేశము యొద్దఁగల దేశము.
जाति(ती)कोशम् - शी జాతి(తీ)కోశమ్ –శీ, अंईंक्लं जतीफले జాజికాయ.
जातिभ्रंश జాతిభ్రంశః, अंपुं हिंसायाम् హింస, लशुनमद्यादिसेवने వెల్లుల్లిమద్యము-పీవిని సేవించుట; मित्रे कुटिलत्वे మిత్రుని మోసగించుట, पुंसि मैथुने పురుషునితో రమించుట.
जितकाशि జితకాశిః, इंत्रिं लोमिनि లోమి, योधभेदे పిడికిటిబలముగల ఒకయోధుఁడు –शी –శీ, न्‌ंत्रिं युद्धे प्राप्तविजये యుద్ధ

మున జయించినవాఁడు.

जिह्माशी జిహ్మాశీ, న్० त्रि० मन्दभोजिनि మెల్లగా భుజించువాఁడు.

जीवितेश. జీవితేశః, అ०पु०चन्द्रे చంద్రుఁడు; जीवनौषधे బ్రతికించెడు మందు: प्राणनथे జీవుఁడు, ప్రాణేశ్వరుఁడు; प्रिये భర్త. यमे యముఁడు: सूर्ये సూర్యుఁడు త్రి० जीवितेश्वरे జీవితేశ్వరుఁడు

ष - सं०प्र० ష - సం ప్ర

जङ्गमविषम् జఙ్గమవిషమ్, అ०न० सर्पादिप्राणिनाविषे సర్పవృశ్చికాదిప్రాణులవిషము

जलषाट् జలాషాట్, హ్० त्रि० जलसोढरि జలమును సహించునది.

जष జష, धा० (जषति) हिंसायाम् హింస

जाति(ती)कोष -षी జాతి(తీ)కోషః -షీ, అ०प्र०ई०सी० जातीफले జాజికాయ.

जातुषम् జాతుషమ్, అ० त्रि० जतुनिर्मिते లక్కతోఁ జేసినట్టిది.

जिगमिषा జిగమిషా, आ०सी० गन्तुमिच्छायाम् వెళ్లఁగోరిక. -षु -షుః, उ०त्रि० तद्वति అదిగలవాఁడు.

जिगीषा జిగీషా, आ० सी० अतिशये ఆధిక్యము: उद्यमे ప్రయత్నము, जेतुमिच्छायाम् గెలువఁగోరిక. -षु. -షుః, उ०त्रि० तद्वति గెలువఁగోరినవాఁడు.

जिजीविषा జిజీవిషా, आ०सी० जीवितुमिच्छायाम् బ్రదుకఁగోరిక. -षु -షుః, उ० त्रि० तद्वति అదిగలవాఁడు.

जिषु జిషు, धा० (जेषति) सेचने తడుపుట

जिहीर्षा జిహీర్షా, आ०सी० हर्तुमिच्छायाम् హరింపఁగోరిక. -र्षु -ర్షుః, उ० त्रि० तद्वति అదిగలవాఁడు.

जुष జుష, धा० (जोषति, जोषयति -ते) परितर्कणे ఊహ హింస; परितर्पणे తృప్తి

जुषन् జుషన్, तृ०त्रि० सेवमाने సేవించుచున్నవాఁడు. [సంతోషము సేవ.

जुषी జుషీ, धा० (जुषते) प्रीतिसेवनयोः

जूष జూష, धा० (जूषति -ते) हिंसायाम् హింస. [కందికట్టు మొ॥

जूष జూషః అ०प्र० मुद्गादियूषे పెసరకట్టు

जेषृ జేషృ, धा० (जेषते) गतौ గతి.

जोष జోషః, అ०पु० प्रीतौ సంతోషము, सेवने సేవించుట.

जोषम् జోషమ్, अव्य० तूष्णीमर्थे మౌనముగా, ఊరక. अव्य० न० सुखे సుఖము, సుఖముగా. [योषायाम् జోటి, స్త్రీ.

जोषा -षित् జోషా -షిత్, आ० तृ० सी०

ज्योतिषम् జ్యోతిషమ్. అ०न० वेदाङ्गविशेषे జోస్యము, ఒకవేదాంగము, సూర్యాదిగ్రహగతులు మున్నగువానిని దెలిపెడి శాస్త్రము. -षी -షీ, ई०सी० तारायाम् నక్షత్రము. न्०त्रि० दैवज्ञे జోసి, జోస్యుఁడు.

. स - सं० प्र० స - సం ప్ర

जगन्निवास జగన్నివాసః, అ० पु० वासुदेवे నారాయణుఁడు. [జటామాంసి†.

जटामासी జటామాంసీ, ई०सी० मास्याम्

जतुरस జతురసః, అ०पु० अलक्तके లత్తుక.

जर्त्स జర్త్స, धा० (जर्त्सति) भर्त्सने బెదరింపుమాట; उत्क्रोशने ఉరుకుట, रक्षणे కాపాడుట.

जलमसि జలమసిః, इ०पु० मेघे మేఘము.

जलरस జలరసః, అ०पु० लवणे ఉప్పు.

जलराक्षसी జలరాక్షసీ, ई०सी० सिंहिकायाम् సింహిక యను రాక్షసి.

जलवासम् జలవాసమ్, అ०न० उशीरे వట్టివేరు†; विष्णुकन्दे విష్ణుకందు†.

जलसरसम् జలసరసమ్, అ०न० सरोभेदे ఒక సరస్సు

जलहास జలహాసః, అ०पु० फेने నురుఁగు;

समुद्रफेने సముద్రపునురుఁగు.

जलोच्छ्वास జలోచ్ఛ్వసః, అం॰పుం॰परीवाहे అలుగ, ఆలుఁగు, అలువు, అల్గు, కలుఁజు, మరిగొమ్మ, నీటియలుఁగు. अधिकजलस्य सर्वतो वहने జలమువృద్ధినొంది అంతటను ప్రవహించుట.

जलौकस. జలౌకసః, అం॰పుం॰ जलौकायाम् జలగ

जवसम् జవసమ్, అం॰నం॰ यवसे 'యవసమ్' చూ

जसि జసి, धा॰ (जसति, जसयति - ते) रक्षणे కాపాడుట; मोक्षणे విడిపించుట.

जसु జసు, धा॰ (जस्यति) मोक्षणे విడిపించుట (जसति, जासयति – ते) हिंसायाम् హింసించుట. ताडने కొట్టుట, अनादरे పరాభవము. [శబ్దో.

जातीरसम् జాతీరసమ్, అం॰నం॰ बोले బోలెం

जात्याभासः జాత్యాభాసః, అం॰త్రిం॰ मायोत्पन्ने रज्जुसर्पादौ మిథ్యగాఁబుట్టిన రజ్జుసర్పము మొ [मेदे ఒక సర్పోవంకము.

जालसरसम् జాలసరసమ్, అం॰నం॰ सरोवर-

जिघत्सा జిఘత్సా, ఆం॰సీం॰ अत्तुमिच्छायाम् తినఁగోరిక; क्षुधायाम् ఆఁకలి –त्सु –త్సుః, ఉం॰త్రిం॰ तद्वति అదిగలవాఁడు.

जिघांसा జిఘాంసా, ఆం॰సీం॰ हन्तुमिच्छायाम् హింసింపఁగోరిక. –सु –సుః, ఉం॰త్రిం॰तद्वति అదిగలవాఁడు. పుం॰शत्रौ శత్రువు

जिज्ञासा జిజ్ఞాసా, ఆం॰సీం॰ ज्ञातुमिच्छायाम् తెలిసికొనఁగోరిక; तदर्थविचारे అందులకై విచారణచేయుట –सु –సుః, ఉం॰ త్రిం॰ तद्वति అదిగలవాఁడు; आत्मज्ञानार्थिनि ఆత్మ నెఱుఁగఁగోరినవాఁడు, ముముక్షువు.

जिहासा జిహాసా, ఆం॰సీం॰ हातुमिच्छायाम విడువఁగోరిక. –सु –సుః, ఉం॰త్రిం॰तद्वति అదిగలవాఁడు.

जीवनावास జీవనావాసః, అం॰పుం॰ वरुणे వరుణుఁడు. शरीरे శరీరము.

जीवसू జీవసూః, ఊం॰సీం॰ जीवत्तोकाय म् 'జీవత్తోకా' చూ

जुगुप्सा జుగుప్సా, ఆం॰సీం॰ दोषेक्षणादिमिर्गर्हायाम् దోషములను గమనించి రోయుట (जुगुप्सने 'జుగుప్సనమ్' చూ)

ज्ञानाभ्यास. జ్ఞానాభ్యాసః, అం॰పుం॰ श्रवण दीना असकृदावृत्तौ మఱలమఱల శ్రవణమననాదులఁజేయుట [(చూ).

ज्ञीप्सा జ్ఞీప్సా, ఆం॰సీం॰ जिज्ञसायाम् జిజ్ఞాస

ज्यायसी జ్యాయసీ, ఈం॰సీం॰ अतिप्रशस्तायाम् మిక్కిలి శ్రేష్ఠమయినది, अतिवृद्धायाम् పండుముసలిది.

ज्योतिष्कासा జ్యోతిష్కాసా, ఆం॰ సీం॰ ज्योतिष्मत्याम् 'జ్యోతిష్మతీ' చూ॥

ह - सं॰प्र॰ హ - సం ప్ర

जगद्वहा జగద్వహా, ఆం॰ సీం॰ धरित्र्याम् భూమి.

जयावह జయావహః, అం॰త్రిం॰ जयसपादके జయమునొసఁగునది. –हा– హా,ఆం॰సీం॰ भद्रदन्त्याम् భద్రదంతి†.

जलयन्त्रगृहम् జలయన్త్రగృహమ్, అం॰నం॰ चतुःपार्श्वे जलयुक्ते जलमध्ये निर्मितगृहे నలుదెసల జలముండునటుల నీటినడుమను గట్టిన భవనము; जलयन्त्रयुते गृहे జలయంత్ర(చూ)ము గల యిల్లు समुद्रगृहे ఓడ, నావ (స్టీమరు).

जलरुहम् జలరుహమ్, అం॰త్రిం॰ जलरुहि జలజము, పద్మము మొ॥ –वाहः –వాహః, అం॰పుం॰ वारिवाहे మేఘము. త్రిం॰ जलहारे 'ఒలహారః' చూ.

जलहम् జలహమ్, అం॰నం॰स्वल्पे जलयन्त्रगृहे చిన్న జలయంత్రగృహ(చూ)ము.

जलेरुहम् –रोही జలేరుహమ్ –రోహీ, అం॰

न्० त्रि० जलरुहि జలరుహ(మూ)ము
–वाहः –వాహః, अ० पु० जलमज्जनेन तत्स्थपदार्थोत्तोलके నీటిలోమునిఁగి అందుఁగల వస్తువులను పైకిఁదీయువాఁడు. [మూ
जहा జహా, आ० सी० कण्डूरायाम् 'కణ్డూర'
जहु జహుః, उ० पु० अपत्ये బిడ్డ
जीमूतवाही జీమూతవాహీ, न्० पु० धूमे పొగ
जुहू జుహూః, ऊ सी० प्राग्देशे తూర్పుదెస; यज्ञपात्रभेदे స్రుక్కు, ఒక యజ్ఞపాత్ర.
जेहृ జేహృ, धा० (जेहते) प्रयत्ने ప్రయత్నించుట; गतौ గతి (ప్రాప్తి)
ज्ञानापोह ज्ञानापోహః, अ० पु० विस्मरणे విస్మృతి, మఱపు
ज्वरापहा జ్వరాపహా, आ० सी० बिल्वपत्र्याम् బిల్వపత్రి; बिल्वशुण्ड्याम् బిల్వశుంఠి.

क्ष - सं० प्र० క్ష - సం ప్ర

जगच्चक्षुः జగచ్చక్షుః, स्० पु० सूर्ये జగము కన్ను, సూర్యుఁడు.
जगत्साक्षी జగత్సాక్షీ, न्० पु० परमेश्वरे పరమేశ్వరుఁడు. सूर्ये సూర్యుఁడు.
जनचक्षु. జనచక్షుః, स्० पु० सूर्ये సూర్యుఁడు.
जलकाङ्क्षः –क्षी జలకాఙ్క్షః –క్షీ, अ० न्० पु० गजे ఏనుఁగు. ई० सी० हस्तिन्याम् ఆఁడేనుఁగు.
जलद्राक्ष। జలద్రాక్ష, अ० सी० शालिञ्चयाम् ఒక కూర†. [పిప్పలి†.
जलाक्षी జలాక్షీ, ई० सी० जलपिप्पल्याम् నీరు
जक्षజక్ష, धा० (जक्षति, जक्षिति) भक्षहसनयो భక్షించుట నవ్వుట. [మదమెక్కువాఁడు.
जक्षन् జక్షన్, न्० त्रि० भक्षण कुर्वति భక్షించు
जक्षि జక్షి, धा० (जङ्क्षते) दाने దానము·
जक्षि జక్షిః, इ० सी० भक्षणे తినుట.
जातोक्ष జాతోక్షః, अ० पु० युववृषे మోయఁదగినయీడువచ్చినకోడె, కాఁడిపట్టినయెద్దు.
जालाक्ष జాలాక్షః, अ० पु० गवाक्षे 'గవాక్షః' మూ
जिघृक्षा జిఘృక్షా, आ० सी० ग्रहीतुमिच्छायाम् తీసికొనఁగోరిక. –क्षु –క్షుః, उ० त्रि० तद्वति అదిగలవాఁడు.
ज्ञानचक्षुः జ్ఞానచక్షుః, स्० न० ज्ञाननेत्रे జ్ఞాన(మూ)నేత్రము पु० तद्वति అదిగలవాఁడు.
ज्योत्स्नावृक्ष జ్యోత్స్నావృక్షః, अ० पु० दीपस्तम्भे దీప స్తంభము.

झ १ ఝ 1

झ ఝః, अ० पु० झिण्टीशे శివుఁడు ఏకారము. झञ्झानिले గాలివాన. दैत्यराजे రాక్షసరాజు ध्वनौ ధ్వని, ఝుంకారము. उच्चवाते ప్రచండమైన వాయువు; वृष्टीवर्षमु; देवगुरौ బృహస్పతి. त्रि० नष्टे చెడిపోయినది.
झम् ఝమ్, अव्य० भूतनाशकरे बीजे భూతములఁ గొట్టివేసెడి యొక బీజాక్షరము.
झॄ ఝౄ, धा० (झृणाति) वयोहानौ ముదియుట.
झॄष् ఝౄష్, (झीर्यति)
झ्यु ఝ్యు, धा० (झ्यवते) गतौ గతి.

क - सं० प्र० క - సం ప్ర

झढक· ఝఢకః, अ० पु० अन्त्यजवर्णभेदे ఒక కడజాతి.
झम्पाक· ఝమ్పాకః, अ० पु० वानरे కోఁతి.
झर्झरक ఝర్ఝరకః, अ० पु० कलियुगे కలియుగము. –रिका –రికా, आ० सी० निस्तुषमाषचूर्णकृतापूपभेदे పొట్టులేని మినుపపిండితోఁ జేసినఅప్పడము तारादेव्याम् తారాదేవి.
–रीक· –రీకః, अ० पु० शरीरे శరీరము.
झल्लकम् ఝల్లకమ్, अ० न० कांस्यनिर्मितकर-

ताले కంచుతాళము.

झल्लिका ఝల్లికా, आ०सी० दीप्तौ ప్రకాశము, आतपे ఎండ; उद्वर्तनमले నలుగుబిండి ముటికి. [నృత్యవిశేషము

झल्लीषकम् ఝల్లీషకమ్, अ० न० नृत्यभेदे

झषाङ्कः ఝషాఙ్కః, अ० पु० मीनकेतने మీనుమొసలి సిడెంబుల మేటి, अनिरुद्धे అనిరుద్ధుఁడు. [నేలయుసిరిక†

झाटिका ఝాటికా, आ० सी० तामलक्याम्

झाबुक ఝాబుకః, अ० पु० पिचुले సన్నని యాకులుగలవక్కి†. [కాల్చినయిటుక.

झामकम् ఝామకమ్, अ०न० दग्धेष्टकायाम्

झार्झरिक ఝార్ఝరికః, अ० त्रि० झर्झरे 'ఝార్ఝరః' చూ [పండు.

झिङ्गाकम् ఝిఙ్గాకమ్, अ० न० फलभेदे ఒక

झिरि(री)का ఝిరి(రీ)కా }
झीरुका ఝీరుకా } आ०सी० झिल्लिकायाम् చిమట.

झिल्लि(ल्ली)का ఝిల్లి(ల్లీ)కా, आ०सी० कीटभेदे ఇలకోడి, చిమ్మెట, రిల్లు, చిమట, చిమ్మిట, చిమ్మట, ఈలపురుగు; आतपरुचौ ఎండ వెలుతురు, वर्त्याम् వత్తి. तारादेव्याम् తారా దేవి.

ग గ

झिङ्गी ఝిఙ్గీ, ई०सी० जिङ्गिन्याम् ఒకచెట్టు†

च చ

झर्च ఝర్చ, धा० (झर्चति) उक्तौ చెప్పుట; भर्त्सने బెదరింపుమాట

छ ఛ

झर्छ ఝర్ఛ, धा० (झर्छति) 'झर्च' पश्य 'ఝర్చ' చూ

झ ఝ

झञ्झा ఝఞ్ఝా, आ०सी०ध्वनिभेदे ఝుమ్మనెడి ధ్వని, ताद्दशध्वनियुते प्रचण्डवाते తీవ్రతతోఁగూడిన అట్టి ధ్వనిగల వాయువు.

झर्झ ఝర్ఝ, धा० (झर्झति) 'झर्च' पश्य 'ఝర్చ' చూ

झिञ्झी ఝిఞ్ఝీ, ई०सी० झिल्लिकायाम् చిమట.

ट ట

झट ఝట, धा०(झटति)सङ्घते ప్రోగువడుట.

झटा ఝటా, आ०सी० शीघ्रे వేగము. भूम्यामलक्याम् నేలయుసిరిక†.

झटि ఝటిః, इ०पु०क्षुद्रतृणभेदे ఒకచిఱుగడ్డి.

झाटः ఝాటః, अ० पु० कुञ्जे పొదరిల్లు; कान्तारे పోరానిత్రోవ. व्रणादीना मार्जने పుండుమున్నగువానిని తుడిచెడి కుంచె. न० समूहे గుంపు.

झाटा ఝాటా, आ०सी० यूथिकायाम् అడవి మొల్ల†; तामलक्याम् నేలయుసిరిక†.

झिण्टी ఝిణ్టీ, ई०सी०सैरेयके ములుగోరింట, గోరింట†

झुण्टः ఝుణ్టః, अ०पु० गुल्मे పొద; स्तम्बे బోదెలేని చిన్నచెట్టు†.

ठ ఠ

झल(झिल्ली)कण्ठ. ఝల(ఝిల్లీ)కణ్ఠః, अ०पु० गृहकपोते పెంపుడుపావురము; पारावते పావురము.

ड డ

झोड ఝోడః. अ०पु० पूगभेदे ఒకపోఁక†.

ण ణ

झङ्कारिणी ఝఙ్కారిణీ,ई०सी गङ्गायाम् గంగ.

झणझणा ఝణఝణా, आ०सी० शब्दभेदे ఒక ధ్వని, तद्वति అట్టి ధ్వనిగలది.

त త

झङ्कृता ఝఙ్కృతా, ఆ॰సీ॰ तारादेव्याम् తారాదేవి. -ति -తిః, ఇ॰సీ॰ कांस्यतालादिध्वनौ కంచువాద్యములమ్రోఁత.

झग(गि)ति ఝగ(గి)తి, अव्य॰ शीघ्रार्थे వేగముగా.

झङ्कारितम् ఝఙ్కారితమ్, అ॰త్రి॰ झङ्कृयुते ఝంకారముగలది न॰ जलकणवर्षणे తుంపురులవాన.

झञ्झावात ఝఞ్ఝావాతః, అ॰పుం॰ सवृष्टिवायौ కసరు, కసురు, వానగాలి, గాలివాన, తుపాను.

झषकेतु ఝషకేతుః, ఉ॰పుం॰ झषाङ्के 'ఝషాఙ్కః' చూ

झाङ्कृत ఝాఙ్కృతః, అ॰పుం॰ क्षारभेदे ఒక గాజు, चरणालङ्कारभेदे ఒకపాదాభరణము, అందె.

झान्त ఝాన్తః, అ॰త్రి॰ भुक्ते భుజించినది

झटि(डि)ति ఝటి(డి)తి, अव्य॰ शैघ्र्ये జడితి, త్వరగా.

झर्झरावती ఝర్ఝరావతీ, ఈ॰ సీ॰ गङ्गायाम् గంగ.

न న

झगझगायमान ఝగఝగాయమానః, అ॰త్రి॰ देदीप्यमाने మిఱుమిట్లు గొలుపుచున్నట్టిది

झषाशनः ఝషాశనః, అ॰ పుం॰ शिशुमारे మొసలి.

झिङ्गिनी ఝిఙ్గినీ, ఈ॰సీ॰ उल्कायाम् 'ఉల్కా' చూ॥ वृक्षभेदे జింగిని†.

प ప

झम्प. -म्पा ఝమ్పః -మ్పా, అ॰ఆ॰సీ॰ स्वेच्छाधीने सपातपतने జంపు, గంతు, దుముకుట, దూఁకుట, దూఁకుడు.

झम्पी న॰పుం॰ वानरे కోఁతి.

ब బ

झाबु ఝాబుః, ఉ॰పుం॰ झाबुके 'ఝాబుకః' చూ॥

म మ

झमु ఝము, ధా॰(झमति) अदने భక్షించుట

र - सं॰ प्र॰ ర - సం ప్ర

झङ्कारः ఝఙ్కారః, అ॰పుం॰ भ्रमरादिध्वनौ తుమ్మెదలు మున్నగువాని ధ్వని.

झण(न)त्कारः ఝణ(న)త్కారః, అ॰ పుం॰ कङ्कणादिध्वनौ కంకణాదులధ్వని.

झर -रा -रि ఝరః -రా -రిః, అ॰ఆ॰ ఇ॰సీ॰ पर्वतोद्गतजलप्रवाहे జక్కర, కొండకాలువ, వాఁక, వాఁగు, వ్రంత, సెల, సెలయేఱు.

झर्झर ఝర్ఝరః, అ॰పుం॰ ऋजीषे 'ఋజీషమ్' చూ कलियुगे కలియుగము; वाद्यभेदे ఉడుక, ఒక వాద్యము पटहे తమ్మట, वेत्रदण्डे పేముకఱ్ఱ कांस्यवाद्ये కంచువాద్యము, జేగంట, जलपात्रभेदे జలపాత్రవిశేషము; नदभेदे ఒక నదము. -रा -రా, ఆ॰సీ॰ वेश्यायाम् వేశ్య -री -రీ, ఈ॰సీ॰ तारादेव्याम् తారాదేవి, झर्झरिकायाम् 'ఝర్ఝరికా' చూ वारिपात्रभेदे ఒకజలపాత్ర. हुडुक्के ఉడుక. న॰పుం॰ शिवे శివుఁడు.

झलरी ఝలరీ, ఈ॰సీ॰ बालकुन्तले బాలకేశములు; झर्झरे ఉడుక.

झल्लरा -री ఝల్లరా -రీ, ఆ॰ఈ॰సీ॰ छत्राद्यालम्बितकूर्चे జాలరు, జంపు, జగజంపు, జల్లి, జాలీ, జొంపము, గొడుగు మున్నగువానిక్రింద వ్రేలాడెడి కుచ్చులు, शुद्धे పరిశుద్ధము, क्लेदे తడియుట; वाद्यभेदे ఒక వాద్యము, हुडुक्के ఉడుక, बालकेशेषु బాలకే

కేశములు.

झषोदरी ఝషోదరీ, ई॰ स्त्री॰ व्यासमातरि వ్యాసునితల్లి, మత్స్యగంధ.

झामरः ఝామరః, अ॰पु॰ तर्कुशाणे కదురు నూఱెడి సాన.

झार्झर ఝార్ఝరః, अ॰ त्रि॰ झर्झरवादके ఝర్ఝరవాద్యము మ్రోయించువాఁడు.

झिरिः री– ఝిరిః–రీ,इ॰ई॰स्त्री॰झिल्लिकायाम् చిమట.

झुमरि. ఝుమరిః, इ॰ स्त्री॰ रागिणीविशेषे ఒక స్త్రీరాగము.

ल ల

झञ्झानिल ఝఞ్ఝానిలః, अ॰पु॰ झञ्झावाते 'ఝఞ్ఝావాతః' చూ

झलज्झला ఝలజ్ఝలా, आ॰स्त्री॰ कर्णास्फाले 'కర్ణాస్ఫాలః' చూ

झला ఝలా, आ॰स्त्री॰ आतपोर्मौ ఎండవెలుతురు; कन्यायाम् కన్య.

झल्लः ఝల్లః, अ॰पु॰ सवर्णाया व्रात्यात् क्षत्रिय त् जाते సంస్కారరహితక్షత్రియుని వలన సవర్ణస్త్రీయందుఁ బుట్టినవాఁడు

झल्ली ఝల్లీ,ई॰स्त्री॰वाद्यभेदे ఝర్ఝరవాద్యము

झल्लोल ఝల్లోలః,अ॰पु॰तर्कुलासके రాట్నము

झाटल ఝాటలః,अ॰पु॰मोक्षे మొక్కము†

–ली –లీ, ई॰स्त्री॰ जाटली జాటలి†.

झाटामला ఝాటామలా, आ॰ स्त्री॰ तामलक्याम् నేలయుసిరిక†.

झालिः ఝాలిః,इ॰स्त्री॰चोष्यविशेषे మామిడిపండు పిండి ఉప్పు ఆవాలు ఇంగువ వేసి చేసిన ఒక పులుసు

झिल्लि ఝిల్లిః, इ॰पु॰ वाद्यभेदे ఒకవాద్యము

झिल्ली ఝిల్లీ, ई॰स्त्री॰ झिल्लिकायाम् 'ఝిల్లికా' చూ

झूलि ఝూలిః, इ॰पु॰ पूगभेदे ఒకపోఁక†, दुष्टदैवश्रुतौ అశుభసూచకమగు మాటను వినుట.

व వ

झमित्वा ఝమిత్వా | अ॰व्य॰ भुक्त्वेत्यर्थे
झान्त्वा ఝాన్త్వా | భుజించి.

श శ

झम्पाशी ఝమ్పాశీ, ई॰ स्त्री॰ मत्स्यरङ्गे మత్స్యరంగము, ఒక పిట్ట.

झिण्टीश ఝిణ్టీశః, अ॰पु॰ एकारे ఏకారము; शिवे శివుఁడు.

ष ష

झष ఝష, धा॰ (झषति) हिंसायाम् హింసించుట. (झषति –ते) आदानसंवरणयोः తీసికొనుట చుట్టుకొనుట (కప్పుట)

झष ఝషః, अ॰पु॰ तापे తాపము, मकरे మొసలి, मत्स्ये చేప. न॰ खिले శిథిలమైనది; वने వనము.

झषा ఝషా, आ॰स्त्री॰ नागबलायाम् బీలు†.

स స

झरसी ఝరసీ, ई॰ स्त्री॰ शाकभेदे చేఁతరా(లా)సికూర†.

ञ ఞ

ञ ఞః, अ॰पु॰ गायने పాటకాఁడు; ध्वनिभेदे ఘర్ఝరధ్వని: वाममतौ వక్రబుద్ధి वृषभे ఎద్దు; शुक्रे శుక్రుఁడు

ञम् ఞమ్, अव्य॰ मृत्युप्रमथने बीजे మృత్యువును కొట్టివేసెడి యొక బీజాక్షరము.

ट १ ట 1

ट. టః, अं॰ पुं॰ वामने వామనుఁడు, పొట్టి వాఁడు, पादे పాదము, ध्वनौ ధ్వని.

टम् టమ్, अं॰नं॰ करङ्के కరంక(చూ)ము, टङ्कारे టంకారము; टगणे టగణము. अव्यं॰ सर्वव्याधिहरे सुभगे बीजे సర్వవ్యాధులను గొట్టివేయునదియు సుందరము నగు నొక బీజాక్షరము.

टा టా, आं॰सीं॰ भूमौ భూమి.

क - सं॰प्र॰ క - సం ప్ర

टकि టకి, धा॰(टङ्कति॰ टङ्कयति -ते)बन्धने బంధించుట.

टक्क. టక్కః, अं॰पुं॰ देशभेदे ఒక దేశము

टङ्कः టఙ్కః, अं॰पुं॰राजाम्रे రాచమామిడి, पाषाणदारणे కాసెయులి, రాయినఱకెడిఉలి, खड्गे కత్తి कोषे కత్తియొఱ, कोपे కోపము. प्रं॰ जङ्घायाम् పిక్క, खनित्रे గడ్డపాఱ, दर्पे మదము. विंशतिगुञ्जामाने 20 గురిగింజలయెత్తు, परशौ గండగొడ్డలి, कृष्णकपित्थे నల్లవెలఁగ†, टङ्कणे 'టఙ్కణమ్' చూ

टङ्ककः టఙ్కకః, अं॰पुं॰ रजतमुद्रायाम् వెండి నాణెము, రూపాయి.

टङ्कटीकः టఙ్కటీకః, अं॰पुं॰ शिवे శివుఁడు.

टङ्का టఙ్కా, आं॰सीं॰ जङ्घायाम् పిక్క. तारादेव्याम् తారాదేవి. [గంగరావి†.

टङ्कानकः టఙ్కానకః, अं॰पुं॰ ब्रह्मदारुणि

टाङ्कम् టాఙ్కమ్, अं॰नं॰ मद्यभेदे నల్లవెలఁగపండుతోఁ జేసిన మద్యము.

टिकृ టికృ, धा॰ (टीकते) गतौ గతి.

टिट्टिभक టిట్టిభకః, अं॰पुं॰टिट्टिभे లకుముకి

टिण्टिनिका టిణ్టినికా, आं॰सीं॰ जलौकायाम् జలగ.

टीका టీకా, आं॰सीं॰ विषमपदव्याख्याने-ग्रन्थे కఠినపదముల కర్థమును దెలిపెడి గ్రంథము. वृत्तौ వృత్తి, వివరణగ్రంథము.

टीकृ టీకృ, धा॰ (टेकते) गतौ గతి.

टुण्टुक. టుణ్టుకః, अं॰पुं॰शोणके దుండిగము†, कृष्णखदिरे నల్లచండ్ర†, खगभेदे ఒకపక్షి. त्रिं॰ अल्पे స్వల్పము, क्रूरे క్రూరుఁడు. -का -కా, आं॰सीं॰पाठायाम् చిఱుబొద్ది†.

टुनाका టునాకా, आं॰सीं॰ तालमूल्याम् నేల తాడు†. [వాఁడు.

टेरक టేరకః, अं॰त्रिं॰ केकरे మెల్లకంటి

ग గ

टङ्ग టఙ్గః, अं॰पुं॰ खनित्रे గడ్డపాఱ, खड्गभेदे ఒక కత్తి, जङ्घायाम् పిక్క, परशुभेदे ఒక గండగొడ్డలి, टङ्गने టంగన(చూ)ము; चतुर्माषकमाने 20 గురిగింజలయెత్తు.

टवर्ग టవర్గః, अं॰पुं॰ टठडढणेषु ట ఠ డ ఢ ణ లు.

टोट టోటః, अं॰त्रिं॰अल्पे స్వల్పము, हीने హీనము.

ण ణ

टगण టగణః, अं॰पुं॰ षाण्मात्रिके गणे ఆఱు మాత్రలు గల గణము.

टङ्क(ङ्ग)ण టఙ్క(ఙ్గ)ణః, अं॰प्रं॰ लोहविद्राविणि क्षारे గవ్వచౌకము, పటిక, పటికారము, వెలిగారము, టంకణము.

टङ्कारकारिणी [illegible] तारादेव्याम् తారాదేవి.

त త

टङ्कपति టఙ్కపతిః, अं॰ पुं॰ [illegible]ध्यक्षे [illegible]ధనాధ్యక్షుఁడు.

न న

टक्कनामान. టక్క_నామానః, న్పుం పుం బం बाहीकदेशेषु బాహీకదేశము.

टङ्कनम् టఙ్క_నమ్, అం నం क्षारमेदे వెలిగారము. పుం अश्वमेदे ఒక గుఱ్ఱము; देशमेदे ఒక దేశము.

टङ्किनी టఙ్కినీ,ఈంసీం पाठायाम् చిఱుబొద్ది†.

टट्टनी టట్టనీ, ఈంసీం पल्लयाम् బల్లి.

टलनम् టలనమ్, అం నం वैक्लव्ये మనస్సు వికలమగుట.

टिप्पनी టిప్పనీ, ఈం సీం टीकायाम् టీక. व्याख्यायाम् వ్యాఖ్యానము.

प ప

टिप టిప, ధాం (टेपयति -ते) नोदने త్రోయుట.

भ భ

टिट्टिभः టిట్టిభః, అం పుం खगमेदे పెన్నదపులుఁగు, లకుముకిపిట్ట.

य య

टक्कदेशीयः టక్క_దేశీయః, అం పుం वास्तूके చక్రవర్తికూర†.

र ర

टगरः టగరః, అంపుం टङ्कने వెలిగారము, हेलाविलासविषये హేలా(చూ)విలాసముల విషయము. త్రిం केकरे మెల్లకంటివాఁడు.

टङ्कार. టఙ్కారః,అంపుం मौर्व्याकर्षणजे शब्दे వింటినారిమ్రోఁత, विस्मयहेतुके शब्दे ఆశ్చర్యము కారణముగాఁగల శబ్దము; ध्वनिमेदे ఒక ధ్వని. -री -రీ, న్పుం तद्वति అది గలది. ఈంసీం वृक्षमेदे ఒక చెట్టు.

टट्टरी టట్టరీ, ఈం సీం अनृते అసత్యము पटहे తప్పెట; लम्पावाद्ये లంపా(చూ)వాద్యము.

टट्टर. టట్టరః, అం పుం दुन्दुभिरवे భేరీనాదము.

टाङ्कर. టాఙ్కరః, అం పుం नागवीटे ఒక వృక్షము†.

टार. టారః, అంపుం रङ्गे తగరము. अश्वे గుఱ్ఱము; लङ्गे 'లఙ్గః' చూ

ल ల

टङ्कशाला టఙ్క_శాలా, ఆం సీం रूप्यकनिर्माणगृहे టంకసాల, వెండినాణెములు ముద్రించెడి స్థానము.

टल టల ट्वल ట్వల	ధాం	टलति ट्वलति	वैक्लव्येమనస్సు వికలమగుట.

टोडलम् టోడలమ్, అంనం तन्त्रमेदे ఒక తంత్రము.

व వ

टङ्कवान् టఙ్క_వాన్, త్పుం పుం गिरिमेदे ఒక కొండ.

श శ

टिण्डिश టిణ్డిశః, అం పుం फलवृक्षमेदे ఒక ఫలవృక్షము.

ठ ౧ ఠ ।

ठः ఠః, अं० पुं० शङ्करे శివుఁడు; मण्डलेమండలము, గుంౘ్రనివస్తువు, लोकगोचरे విషయము, దృశ్యము; महाशब्दे పెద్దమ్రోఁత, चन्द्रमण्डले చంద్రమండలము, शून्ये సున్న, బిందువు. प्रं० अनुकरणशब्दे ఠమ్మనుధ్వని.

ठम् ఠమ్, अव्यं० चन्द्ररूपे अमृतबीजे చంద్రరూపమైన అమృతబీజము.

ठठम् ఠఠమ్ ⎫ अं० नं० अनुकरणशब्दे ఒక
ठठठम् ఠఠఠమ్ ⎭ విధమైన ధ్వని.

ण ణ

ठगण ఠగణః, अं० पुं० पञ्चमात्रिके गणे ఐదు మాత్రలు గల గణము.

र ఠ

ठक्कुरः ఠక్కురః, अं० पुं० देवप्रतिमायाम् దేవునిప్రతిమ. द्विजोपाधिभेदे ద్విజత్వమును సూచించెడి ఒక సంజ్ఞ, देवतायाम् దేవత, వేలుపు



ड డ

ड డః, अं० पुं० शिवे శివుఁడు; बाडबे బడబాగ్ని, शब्दे మ్రోఁత, भये భయము

डम् డమ్, अव्यं० गरुडात्मके विषघ्ने शोभने बीजे విషములఁ గొట్టివేయునదియు సుందరము నగు నొక బీజము, గరుడబీజము.

डा డా, आं० स्त्री० डाकिन्याम् డాకిని.

डीङ् డీఙ్, धा० (डयते, डीयते) विहायसा गतौ మింటిమీఁదెగయుట, ఆకాశగమనము

क्ष - सं० प्रं० క్ష - సం ప్ర

डमरुका డమరుకా, आं० स्त्री० मुद्राभेदे ఒక ముద్ర. [వెదురుతోఁ జేసిన ఒక పాత్ర.

डल्लकम् డల్లకమ్, अं० नं० वंशरचिते पात्रभेदे

डाहूक: డాహూకః, अं० पुं० दात्यूहे కూఁకుడుగుంపఁగి.

डिडिका డిడికా, आं० स्त्री० अकाले पलिततायाम् యౌవనమున వెండ్రుకలు నరయుట.

डिण्डिरमोदकम् డిణ్డిరమోదకమ్, अं० नं० गृञ्जने వెల్లుల్లి†.

डिम्बिका డిమ్బికా, आं० स्त्री० जलडिम्बे నీటిబుడగ; शोणके దుండిగము†; कामुक्याम् కాముకి. [మూ॥

डिम्भक డిమ్భకః, अं० पुं० डिम्भे 'డిమ్భః'

डीनडीनकम् డీనడీనకమ్, अं० नं० खगगतिभेदे ఒక పక్షిగమనము.

डीनावडीनकम् డీనావడీనకమ్, अं० नं० खगगतिभेदे ఒక పక్షిగమనము.

डुण्डुक డుణ్డుకః, अं० नं० शोणके దుండిగము†.

डुलिका డులికా, आं० स्त्री० खञ्जनाकारे खगभेदे కాటుకపిట్టవంటి యొక పిట్ట.

डोडिका డోడికా, आं० स्त्री० फलशाकभेदे ఒక ఫలశాకము.

डोलिका డోలికా, अं० स्त्री० डोलायाम् ఉయాల, ఉయెల, ఉయేల, ఉయ్యాల, ఉయ్యెల, ఉయ్యేల, ఉయ్యాలతొట్టి, ఉయ్యేల, ఊయల, ఊయాల, ఊయేల, చపురా, దోలా, దోలి, తొట్టిల, తొట్టెల, తొట్ల, తొట్లియ, తొట్లె, లాలి, ఊయెల.

ड ఢ

डण्ड· డణ్డః, अं० पुं० मत्स्यभेदे ఒక చేప.

डिण्डिभाण्डम् డిణ్డిభాణ్డమ్, अ० न० वादित्रे 'వాదిత్రమ్' చూ।

डुण्डुः డుణ్డుః, उ० पु० डुण्डुभे 'డుణ్డుభః' చూ॥

डोडि:—डी డోడిః —డీ, इ० ई० स्त्री० फलशाकभेदे ఒక ఫలశాకము. क्षुपभेदे ఒక క్షుప(చూ)ము.

डोरडी డోరడీ, ई० स्त्री० बृहत्याम् వాకుడు†.

ण ణ

डगण, డగణః, अ० पु० चतुर्मात्रके गणे నాలుగుమాత్రలు గల గణము.

थ థ

डवित्थ డవిత్థః, अ० पु० काष्ठमये मृगे కొయ్య మృగము; द्रव्यवाचिसञ्ज्ञाशब्दभेदे ద్రవ్య వాచకసంజ్ఞగల ఒక శబ్దము.

डित्थ డిత్థః, अ० पु० काष्ठमये गजे కొయ్య యేనుగు, श्यामरूपत्वयुवत्वविद्वत्त्वसुन्दरत्वप्रियदर्शनत्वसर्वशास्त्रार्थवेतृत्वविशिष्टे पुरुषे చామనచాయ, మంచిప్రాయము విద్య సౌందర్యము సర్వశాస్త్రార్థజ్ఞానము గలిగి చూడదగిన (చక్కని) పురుషుడు; एकव्यक्तिमात्रबोधके संज्ञाशब्दभेदे ఒక్క వ్యక్తిని మాత్రమే తెలిపెడి సంజ్ఞగల ఒక శబ్దము.

न న

डयनम् డయనమ్, अ० न० खगाना नभोगतौ పక్షులు మింటికెగయుట; कर्णीरथे 'కర్ణీరథః' చూ

डाकिनी డాకినీ, ई० स्त्री० देव्या अनुचरीभेदे దేవియొక్క ఒక సేవకురాలు; दर्शनमात्रेण उपद्रवकारिणि स्त्रीजनभेदे చూచినమాత్రమున ఉపద్రవము గలిగించెడి స్త్రీజనవిశేషము. [దేశము

डाहल డాహలః, अ० पु० त्रिपुरदेशे త్రిపుర

डीनम् డీనమ్, अ० न० खगगतिभेदे పక్షిగతి విశేషము; आगमशास्त्रभेदे ఒక ఆగమ శాస్త్రము.

डीयमान, డీయమానః, अ० त्रि० आकाशप्रत्युद्गच्छति మింటికెగయుచున్నట్టిది

डोलनम् డోలనమ్, अ० न० दोलने ఊగాడుట, ఊగుట, ఊగులాడుట, ఊగులాట ఊచుట, ఊగించుట, ఊగజేయుట.

डोलायमान డోలాయమానః, अ० त्रि० दोलायमाने ఊగుచున్నట్టిది.

प ప

डप డప, धा० (डापयते) सङ्घाते ప్రోగుసేయుట

डिप డిప, धा० (डिप्यति, डिपति, डिपयति —ते) क्षेपे విసరివేయుట (डिम्पति, डिप्यते) सङ्घाते ప్రోగుసేయుట.

ब బ

डब డబ, धा० (डम्बयति —ते) लोकने లోకనము, దర్శించుట.

डिब డిబ, धा० (डिम्बति, डिम्बयति —ते) सङ्घे సమూహము, प्रेरणे ప్రేరేపించుట.

डिम्ब డిమ్బః, अ० पु० अण्डे గ్రుడ్డు; कलले కలల(చూ)ము; भये భయము, भयध्वनौ వెఱపుటఱపు, प्लीहनि 'ప్లీహా' చూ॥ डमरे 'డమరః' చూ फुप्फुसे 'పుప్పుసః' చూ॥

भ భ

डभ డభ, धा० (डम्भयति—ते) सङ्घे సంఘము

डिभ డిభ, धा० (डिम्भयति —ते) हिंसने హింస; संहते సమూహము.

डिम्भः డిమ్భః, अ० त्रि० शिशौ శిశువు, పిల్ల, मूर्खे మూర్ఖుడు; स्तनपे చంటిపాప.

डुण्डुभ డుణ్డుభః, अ० पु० द्विशिरस्सर्पे రెండు

తలలపాము, ఇరుదలశిఖండి (పాము), పూడుఁబాము.

म మ

डमः డమః, అం పుం चाण्डाल्या नेटात् जाते సంకీర్ణజాతివిశేషము.

डालिमः డాలిమః, అం పుం दाडिमे దానిమ్మ.

डिडिमा డిడిమాః, అం పుం प्रनुदे ఒక పక్షి

डिण्डिम డిణ్డిమః, అం పుం वाद्यभेदे డమామి, డమాయి, డమా(మ్మా)రము, డవిఁడ, రాయిడి గిడిగిడి, ఒక వాద్యము, गजघण्टानादे గజ ఘంట(జేగంట)మ్రోఁత; पानीयामलके నీటి ఉసిరిక†.

डिम డిమ, ధా (डेमति) हिंसने హింసించుట.

डिम డిమః, అం పుం दृश्यकाव्यरूपनाटकभेदे దృశ్యకావ్యరూపమైన ఒక నాటకము.

डोम. డోమః, అం పుం सङ्कीर्णजातिभेदे ఒక సంకరజాతి.

र ర

डङ्गर డఙ్గరః, అం పుం डिङ्गरे 'డిఙ్గరః' చూ

डङ्ग(ङ्गा)री డఙ్గ(ఙ్గా)రీ, ఈం సీం दीर्घार्वारुम् పొడుగుదోస†.

डमरः డమరః, అం పుం विप्लवे దేశోపద్రవము; कलहे జగడము; परचक्रादिभये ఇతర రాష్ట్రాదులవలని భయము; भीत्या पलायने భయపడి పాఱిపోవుట.

डमरु –रू. డమరు –రూః, ఉం పుం कापालिकयोगिवाद्ये డమరుగము, బుడుబుడుక్క, యోగికాపాలికాదుల వాద్యము; चमत्कारे చమత్కారము.

डम्बर డమ్బరః, అం పుం समूहे సమూహము, आडम्बरे ఆడంబరము. कुमारानुचरभेदे స్కందుని ఒక అనుచరుఁడు.

डाङ्गरी డాఙ్గరీ, ఈం సీం डङ्गर्याम् 'డఙ్గరీ' చూ

डामरः డామరః, అం పుం चमत्कारे చమత్కారము; शिवप्रोक्त तन्त्रशास्त्रविशेषे శివప్రోక్తమైన ఒక తంత్రశాస్త్రము. डमरे 'డమరః' చూ

डिङ्करी డిక్కరీ, ఈం సీం युवत्याम् యువతిః

डिङ्गर డిఙ్గరః, అం పుం भृत्ये సేవకుఁడు; वने వనము; क्षेपे చిమ్ముట, నిరసించుట, धूर्ते వంచకుఁడు.

डिण्डि(ण्डी)र డిణ్డి(ణ్డీ)రః, అం పుం समुद्रफेने సముద్రపునురుఁగు.

डिम्भकचक्रम् డిమ్భకచక్రమ్, అం నం शुभाशुभसूचके चक्रभेदे శుభాశుభములఁదెలిపెడి ఒక చక్రము.

डोरम् డోరమ్, అం నం हस्तबाह्वादिबन्धनसूत्रे తోరము, వ్రతసూత్రము.

ल ల

डुण्डुल డుణ్డులః, అం పుం क्षुद्रोलूके (कनकाक्षे) గూబవంటి ఒక పక్షి ('కనకాక్షః' చూ)

डुल. డులః, అం పుం उलूकभेदे ఒకగుడ్లగూబ.

डुलि డులిః, ఇం సీం कमठ्याम् ఆఁడుతాఁబేలు.

डुली డులీ, ఈం సీం क्षुद्रवास्तूके చిట్టికూర†.

डोल. డోలః, అం పుం अभिनयहस्तभेदे అభినయహస్తవిశేషము.

डोला డోలా, ఆం సీం डोलिकायाम् 'డోలికా' చూ

ड्वल డ్వల, ధా (ड्वालयति –ते) मिश्रीकरणे మిశ్రముచేయుట.

व వ

डिम्बाहवम् డిమ్బాహవమ్, అం నం भयध्वनियुते युद्धे వెఱపుతోఁగూడిన అఱపులు గల పోరు.

श శ

डिण्डिश. డిణ్డిశః, అం పుం टिण्टिशे 'టిణ్డిశః' చూ

ह హ

डहु. డహుః, ఉం పుం लिकुचे గజనిమ్మ†.



ढ १ ఢ 1

ढ. ఢః, అంపుం निर्गुणे నిర్గుణము: ढक्कायाम् ఢక్కా: शुनके కుక్క; शुनकपुच्छे కుక్కతోఁక; ध्वनौ ధ్వని.

ढम् ఢమ్, అవ్యం सर्वसम्पत्प्रदे सुभगे बीजे సకలసంపదల నొసఁగునదియు సుందరము నగు నొక బీజాక్షరము.

क క

ढक्का ఢక్కా, आం सीం यश पटहे ఢక్కరవిణ, ఢంక, ఢక్కా, ఢక్కా, ఢవిణ, ఢంకా, ఢక్క.

ढङ्कः ఢఙ్కః, అంపుం गोपतौ ఆఁబోతు.

ढमामिका ఢమామికా, आంसीం चर्मवाद्यमेदे ఢమాయి, ఒక చర్మవాద్యము.

ढौकृ ఢౌకృ, धाం (ढौकते) गतौ గతి, प्रेरणे ప్రేరేపించుట.

ट ట

ढुण्टी ఢుణ్టీ, ईంसीం वाक्यमेदे ఒక వాక్యము.

ढ ఢ

ढुण्ढ ఢుణ్ఢ, धाం(ढुण्ढति) अन्वेषणे వెదకుట.

ढुण्ढिः ఢుణ్ఢిః, इंपुं गणेशविशेषे ఢుంఢివినాయకుఁడు.

ण ణ

ढगण. ఢగణః, अంपुం त्रिमात्रिके गणे మూఁడు మాత్రలు గల ఒక గణము.

न న

ढौकनम् ఢౌకనమ్, अंनं उपहारे కానుక.

य య

ढक्काढोलप्रिया ఢక్కాఢోలప్రియా, आంसीం अन्नपूर्णायाम् అన్నపూర్ణేశ్వరి.

र ర

ढक्कारी ఢక్కారీ, ईం सीం तारिणीदेव्याम् తారిణీదేవి.

ढामरा ఢామరా, आంसीం हंस्याम् ఆఁడుహంస.

ल ల

ढक्कानादचलज्जला ఢక్కానాదచలజ్జలా, आం सीం गङ्गायाम् గంగ.

ढालम् ఢాలమ్, अంनం चर्ममयादिफलके డాలు (खेटे 'ఖేటః' చూ).

ढाली ఢాలీ, न्ంत्रिం ढालधारिणि డాలుకాఁడు.

ढुलि ఢులిః, इంसीం कमठ्याम् ఆఁడుతాబేలు.

ढोल ఢోలః, अंपुं मृदङ्गमेदे ఢోలా, ఢోలు.

व వ

ढक्कारवा ఢక్కారవా, आంसीం तारिणीदेव्याम् తారిణీదేవి.

ण १ ణ 1

णः ణః, अंपुं गुणवर्जिते గుణరహితుఁడు: बिन्दुदेवे బిందుదేవుఁడు, ఒక బౌద్ధదేవత निर्णये నిశ్చయము नंभूषणे ఆభరణము, ज्ञाने జ్ఞానము; पानीयनिलये చలివందిలి.

णम् ణమ్, అవ్యం सर्वसिद्धिप्रदे मोहकरे बीजे సకలసిద్ధుల నొసఁగునదియు మోహకరము నగు నొక బీజాక్షరము. [పొందించుట.

णीञ् ణీఞ్, धाం (नयति –ते) प्रापणे

णु ణు, धा० (नौति) स्तुतौ స్తుతించుట

णू ణూ, धा० (नुवति) स्तवने స్తుతించుట

ण्यः ణ్యః, अ०पु० ब्रह्मलोकस्थे समुद्रतुल्ये सरोवरभेदे బ్రహ్మలోకమునందుఁగలసముద్రమువంటి యొక సరోవరము.

ख ఖ

णख ణఖ, खखि ణఖి } धा० { नखति / नङ्खति } गतौ గతి

ज జ

णिजि ణిజి, धा० (निङ्क्ते) शुद्धौ శుద్ధి; शोधने శుద్ధిచేయుట.

णिजिर् ణిజిర్, धा० (नेनेक्ति) शौचपोषणयो శుద్ధి పోషణము; शोधने శుద్ధిచేయుట.

ट ట

णट ణట, धा० (नटति) नृतौ నాట్యము (అభినయముతోఁ గూడిన నటకార్యము).

त త

त తః, अ०पु० अमृते అమృతము.

द ద

णद ణద, धा० (नदति) अव्यक्ते शब्दे అస్పష్ట ధ్వని. (नादयति –ते) भाषायाम् శబ్దము సేయుట.

णर्द ణర్ద, धा० (नर्दति) शब्दे ధ్వని.

णिदि ణిది, धा० (निन्दति) कुत्सायाम् నింద.

णिदृ ణిదృ; धा० (नेदति –ते) कुत्सासन्निकर्षयोः నింద సమీపించుట.

णुद ణుద, धा० (नुदति –ते) प्रेरणे ప్రేరేపించుట, త్రోయుట.

णेदृ ణేదృ, 'णिदृ' पदस्य 'ణిదృ' చూ॥

भ భ

णभ ణభ, धा० (नभते, नभ्यति, नभ्नाति) हिंसायाम् హింసించుట.

म మ

णम ణమ, धा० (नमति) प्रह्वत्वे నమ్రుఁడగుట వంగుట నమస్కరించుట, शब्दे च శబ్దముచేయుట.

य య

णय ణయ, धा० (नयति –ते) गतौ గతి, रक्षणे కాపాడుట

ल ల

णल ణల, धा० (नलति) गन्धे గంధక్రియ; बन्धने బంధించుట.

णिल ణిల, धा० (निलति) गहने గహనము, దుర్గ్రహము.

णील ణీల, धा० (नीलति) वर्णे నీలముగానించుట.

व వ

णिवि ణివి, धा० (निन्वति) सेचने తడుపుట, सेवने సేవించుట.

णीव ణీవ, धा० (नीवते) स्थौल्ये లావగుట.

श శ

णश ణశ, धा० (नश्यति) अदर्शने కనఁబడక పోవుట; ध्वंसे ధ్వంసము.

णिश ణిశ, धा० (नेशति) समाधौ అంతఃకరణనిరోధము.

ष ష

णिष ణిష, धा० (नेषति) सेके తడుపుట.

णेषृ ణేషృ, धा० (नेषते) गतौ గతి.

स స

णस ణస, धा० (नसते) कौटिल्ये కుటిలభావము.

णासृ ణాసృ, धा० (नासते) शब्दे ధ్వని.

णिसि ణిసి, धा० (निंस्ते) चुम्बने ముద్దిడుట.

ह హ

णह ణహ, धा० (नह्यति–ते) बन्धने బంధించుట.

क्ष క్ష

णक्ष ణక్ష, धा० (नक्षति) गतौ గతి.

णिक्ष ణిక్ష, धा० (निक्षति) चुम्बने ముద్దిడుట.

त १ త 1

त తః, अ०पुं० अमृते అమృతము; सुगते బుద్ధుఁడు, रत्ने మణి; हसने నవ్వు. सहने సహనము; गर्भे గర్భము. शठे మోసకాఁడు, गौरववर्जिते గౌరవరహితము. तरुणे యువకుఁడు; क्रीडे క్రీడము,బొమ్మ. जम्बुकपुच्छे నక్కతోక; पुच्छे తోఁక, म्लेच्छे మ్లేచ్ఛుఁడు, चोरे దొంగ.

तत् తత్,त्०त्रि० विस्तारके విస్తరింపఁజేయునది. द् त्रि० पूर्वोक्ते बुद्धिस्थे వెనుక చెప్పినదియు మనస్సులో నున్నదియు నగు విషయము; परामर्शयोग्ये పరామర్శింపఁదగినది, प्रसिद्धे ప్రసిద్ధము; विप्रकृष्टे దూరమున నున్నది, అది, అద్ది, అయ్యది, అయది, न० सर्वनामसमानार्थे సర్వనామసమానార్థము; सत्यज्ञानादिलक्षणलक्षितस्य तत्त्वमस्यादिश्रुतिप्रसिद्धस्य ब्रह्मणोनाम्नि సత్యజ్ఞానాదిలక్షణములు గలదియును తత్త్వమసి మున్నగు మహావాక్యములచే బోధింపఁబడునదియు నైన బ్రహ్మము యొక్క నామము; मायोपहिते ब्रह्मणि మాయ ఉపాధిగాఁ గల బ్రహ్మము, ఈశ్వరుఁడు. अव्य० हेतौ కారణము, ఆకారణమువలన; अहेतौ కారణాభావము, तदेत्यर्थे అప్పుడు

तम् తమ్, अव्य० धनधान्यादिसम्पत्प्रदे प्रसन्ने बीजे ధనధాన్యాదిసంపదల నొసఁగునదియును ప్రసన్నము నగు నొక బీజాక్షరము. न० पुण्ये పుణ్యము.

ता తా, आ०सी० पुण्ये పుణ్యము.

तु తు, अव्य०अवधारणे నిశ్చయము, पक्षान्तरे మఱొకపక్షము, पादपूरणे పాదపూరణము, प्रशसायाम् ప్రశంస. भेदे భేదము; निग्रहे శిక్షించుట, नियोगे ఆజ్ఞాపించుట; समुच्चये సముచ్చయము, पूर्वोक्तशङ्कानिवृत्यर्थे వెనుకఁ దెలిపిన శంకను తొలఁగించుట. धा०(तौति, तवीति) वृत्तौ వృత్తి, वृद्धौ వృద్ధి, हिंसायाम् హింస, पूर्तौ పూర్తి.

तुक् తుక్, जु०पुं० अपत्ये సంతానము.

तृट् తృట్, षु०सी० इच्छायाम् కోరిక, कामकन्यायाम् కామునికన్య, पिपासायाम् దప్పి लाङ्गल्याम् 'లాఙ్గలి' † మూ

तृ తౄ, धा०(तरति) प्लवनतरणयो ఈఁదుట దాఁటుట; अभिभवे పరాభవము.

ते తే,अव्य०त्वयेत्यर्थे నీచేత; गौर्याम् పార్వతి

त्मा త్మా, न०पुं० आत्मनि ఆత్మ.

त्यत् త్యత్,द०त्रि० प्रसिद्धे ప్రసిద్ధము; परोक्षे वस्तुनि పరోక్షముగా నుండు వస్తువు; वाग्वाकाशयो వాయ్వాకాశములు

त्रा త్రా, धा० (त्राते) पालने పరిపాలించుట.

त्रि త్రి, अव्य० त्रिवारे మూఁడుసార్లు (మూఁటిలు).

त्रैङ् త్రైఙ్, धा०(त्रायते) पालने కాపాడుట

त्व త్వ, अ०त्रि० अन्यस्मिन् మఱియొకటి; एकशब्दार्थे ఒకటి ఒకఁడు.

त्वक् త్వక్, चु० सी० त्वगिन्द्रिये త్వగింద్రియము, चर्मणि చర్మ(మూ)ము: गुडत्वचि దాల్చినచెక్క, లవంగపుఁబట్ట; वृक्षादित्वचि చెట్టుపట్ట, నారము वराङ्गके లవంగము†.

त्वत् త్వత్, त० त्रि० अन्यस्मिन् మఱియొకటి.

त्वम् త్వమ్, द०त्रि० युष्मदर्थे ఈవు, నీవు; श्रोतुर्देहेन्द्रियातीते वस्तुनि- శ్రోతయైనవాని దేహేంద్రియాదులకు అతీతమైన వస్తువు.

त्वा త్వా, अव्य० वितर्के వితర్కము, विशेषे విశేషము.

त्विट् త్విట్,ष०सी०कान्त्याम् కాంతి; जिगीषायाम् గెలువనిచ్చ तेजसि తేజస్సు; वाचि

వాక్కు, व्यवसाये ప్రయత్నము.

त्वै త్వై, अव्य० 'त्वा' पदस्य 'త్వా' చూ

क २ క 2

तक తక, धा० (तकति) हसने నవ్వుట; सहने సహనము [జీవనము, దుస్థితి

तकि తకి, धा० (तङ्कति) कृच्छ्रजीवने కష్ట

तङ्कः తఙ్కః, अ० पुं० कृच्छ्रजीवने కష్టపు బ్రతుకు प्रियचिह्न ప్రియచిహ్నము; तापे తాపము; भये భయము; परिधानवसने కట్టు బట్ట.

तर्क తర్క, धा० (तर्कयति -ते) भाषायाम् చెప్పుట; दीप्तौ ప్రకాశించుట; आकाङ्क्षायाम् ఇచ్ఛ; वितर्के ఊహించుట.

तर्क తర్కః, अ०पुं० ऊहायाम् 'ఊహ' చూ अनुमाने అనుమానము; अर्थवादे అర్థవాదము, ऊहभेदे వ్యభిచారశంకానివర్తకమైన ఊహ; व्याप्यारोपात् व्यापकप्रसजने వ్యాప్యమగుదానినిఁబట్టి వ్యాపకమగు దానియొక్క ప్రసక్తి; तर्कशास्त्रे తర్కశాస్త్రము; मीमांसारूपविचारे మీమాంస, విచారణ, आकाङ्क्षायाम् అకాంక్ష, ఇచ్ఛ आगमाविरोधि न्याये శాస్త్రవిరుద్ధముగాని న్యాయము, आगमार्थपरीक्षणे శాస్త్రార్థమునుపరీక్షించుట. मानसज्ञानभेदे మానసికమైనఒక జ్ఞానము; 'स्वबुद्ध्या ऊहमात्रे స్వబుద్ధితో ఊహించుట, मीमांसाशास्त्रे మీమాంసాశాస్త్రము; न्यायशास्त्रे న్యాయశాస్త్రము.

तर्की తర్కీ, न्० त्रि० मीमांसके మీమాంస చేయువాఁడు. [కదురు.

तर्कुः తర్కుః, उ०पुं० कपालनालिकायाम्

तल्कम् తల్కమ్, अ०न० वने అడవి.

तिक తిక, धा०(तिक्नोति) गतौ గతి; आस्कन्दने ఆక్రమణము; वधे వధించుట.

तिक्र తిక్ర, धा० (तेकते) गतौ గతి.

तीक्र తీక్ర, धा० (तीकते) गतौ గతి.

तोकम् తోకమ్, अ० न० अपत्ये బిడ్డ, పిల్ల (पुत्रे కొడుకు; पुत्रिकायाम् కూఁతురు).

त्रक త్రక, धा० (त्रकते) गतौ గతి.

त्रकि త్రకి, धा० (त्रङ्कते) गतौ గతి.

त्रिकम् త్రికమ్, अ०न० त्रयाणां सङ्घे మూఁటింటికూటమి; सन्धिभेदे ఒకసంధి, టికము, ముడ్డిపూస; त्रिपथसस्थाने మూఁడుత్రోవలు గలసినచోటు, त्रिफलायाम् 'త్రిఫల' చూ॥ त्रिमदे 'త్రిమదః' చూ त्रिकटुनि 'త్రికటు' చూ त्रित्वसङ्ख्यायाम्-తివ, తికము, తి, మూఁడు; पृष्ठवंशाधोभागे వెన్నుముక క్రిందిభాగము; कटिभागे కటిప్రదేశము. पुं० गोक्षुरे పల్లేరు†. त्रि० तृतीयके మూఁడవది; त्र्यधिकलाभादियुक्ते शतादौ మూఁడు ఎక్కువ లాభము గలిగియుండెడి నూఱు మొ

त्रिका త్రికా, आ० स्त्री० कूपस्य नेमौ నూఁతి గిరక ఏతము మొ

त्रौक्र త్రౌక్ర, धा० (त्रौकते) गतौ గతి.

क ३ క 3

तटाकः తటాకః, अ०पुं० पद्माकरे తామరలు కలవలునుగలకొలను; जलाशयभेदे కుంట, బావి, చెరువు, చెఱువు

तडाक తడాకః, अ०पुं० तडागे తటాక(చూ) ము. -का -కా, आ०स्त्री० दीप्तौ ప్రకాశము.

तण्डकः తణ్డకః, अ०पुं० परिष्कारे పరిష్కారము नं० समासप्रायवाचि సమాసభూయిష్ఠమైన వాక్కు; फेने నురుఁగు; गृहदारुणि దంతియ, దంతె, ఇంటిదూలము; तरुस्कन्धे చెట్టుబోదె. त्रि० उपघातके పీడించునది. मायाबहुले మాయాపూర్ణము. पुं० खञ्जने కాటుకపిట్ట. [చునట్టిత్రాడు, పగ్గము

तनिका తనికా, आ०स्त्री० बन्धनरज्जौ బంధిం

तनुकम् తనుకమ్, अ०न० सूत्रे సూత్రము;

దారము. [ఱణె సూక్ష్మముగావించునది.

तनूकृत् తనూకృత్, త్ం త్రిం अल्पीकरणका-

तन्तुक. తన్తుకః, అంపుం सर्षपे ఆవాలు.

तन्तुकी తన్తుకీ, ఈంసీం नाड्याम् నాడి.

तन्त्रकम् తన్త్రకమ్, అంత్రిం नूतनवस्त्रे క్రొత్త బట్ట. [తిప్పతీగె.

तन्त्रिका తన్త్రికా, ఆం సీం गुडूच्याम्

तप्तकम् తప్తకమ్, అంనం पोलिकादिसाधने कन्द्वाम् పెనము. [శ్వాసరోగము.

तमकः తమకః, అంపుం श्वासरोगभेदे ఒక

तम्बिकाతమ్బికా,ఆంసీంसौरभेय्याम्గోవు

तरिकः తరికః, అంపుం नौकाशुल्कग्रहणाधिकृते ఓడవన్ను గైకొనెడి యధికారి. उडुपे తెప్పకొయ్య. -का -కా,ఆంసీం नौकायाम् ఓడ.

तर्कक. తర్కకః, అం త్రిం तर्ककारके తర్కించువాఁడు, याचके యాచించువాఁడు

तर्जिक. తర్జికః,అంపుంदेशभेदे ఒక దేశము.

तर्णक తర్ణకః,అంపుం सद्योजातवत्से(शिशौ) అప్పుడు పుట్టిన దూడ (శిశువు). [వాఁడు.

तर्दक· తర్దకః, అంత్రిం हिंसके హింసచేయు

तलकम् తలకమ్,అంనంपुष्करिण्याम्కోనేఱు

तलिका తలికా, ఆంసీంवकपट्टे 'వక్రపట్టః' చూ॥ [పెనుపువేసెడి సేవకుఁడు

तल्पक· తల్పకః, అంపుం शय्यास्तरणकर्तरि

तल्लिका తల్లికా,ఆంసీంताल्याम् కుంచెకోల

तक्षकः తక్షకః, అంపుం विश्वकर्मणि విశ్వకర్మ; वृक्षभेदे ఒక వృక్షము, नागभेदे ఒక నాగసర్పము; सङ्कीर्णजातिभेदे సూత్రధారుఁడు, సూచకునివలన విప్రకన్యయందుఁ బుట్టినవాఁడు. త్రిం तक्षणकर्तरि చెక్కునట్టి వాఁడు, వడ్రంగి.

ताज(जि)कम् తాజ(జి)కమ్,అంనం ज्योतिषग्रन्थभेदे ఒక జ్యోతిషగ్రంథము.

ताट(ड)का తాట(డ)కా, ఆంసీం राक्षसीभेदे ఒక రాక్షసి.

ताटङ्क. తాటఙ్కః, అంపుం गुर्वक्षरे గురువు-అక్షరము, ताडङ्के 'తాడఙ్కః' చూ

ताटाकम् తాటాకమ్, అం నం तटाकजले చెఱువునీరు.

ताडङ्क· తాడఙ్కః, అంపుం कर्णपत्रे ఆకు, కమ్మ, చెవాకు, చెవియాకు, చెవ్వాకు, లక్కాకు, విచ్చుటాకు, చెవికమ్మ; कर्णाभरणभेदे ఒక కర్ణాభరణము [కిల్లి

ताडिका తాడికా, ఆంసీం तालरसमये తాటి

तात्त्विकम् తాత్త్వికమ్, అంత్రిం तत्त्वसम्बन्धिनि తత్త్వ(ము)మునకు సంబంధించినది

तान्त्रिक తాన్త్రికః, అంత్రిం कौलिके కౌళసంప్రదాయవేత్త शास्त्रज्ञे శాస్త్రము నెఱిఁగినవాఁడు, सिद्धान्तविदि సిద్ధాంతము నెఱిఁగినవాఁడు; तन्त्रविहिते తంత్రమువిధించినట్టిది, शास्त्रसबन्धिनि శాస్త్రమునకు సంబంధించినది.

तापक· తాపకః, అంపుం ज्वरे జ్వరము, रजोगुणे రజోగుణము. త్రిం तापकरे తపింపఁజేయునది [గలిగినది.

तापिक తాపికః, అంత్రిం ग्रैष्मभवे వేసవిని

ताम्रकम् తామ్రకమ్, అంనం ताम्रे రాగి.

ताम्राकु. తామ్రాకుః,ఉంపుం उपद्वीपभेदे ఒక ఉపద్వీపము.

ताम्रिकः తామ్రికః,అంపుంकास्यकारे కంచరిః सकीर्णजातिभेदे ఒక సంకరజాతి. త్రిం ताम्रसबन्धिनि రాగివస్తువు. -का -కా, ఆంసీం गुञ्जायाम् గురివెంద; वाद्यभेदे ఒక వాద్యము

तायिक తాయికః,అంపుంतर्जिके'తర్జికః'చూ॥

तारक. తారకః, అంపుం दैत्यभेदे ఒక రాక్షసుఁడు; कर्णे ఓడనడిపెడితెడ్డు, नाविके ఓడనడుపువాఁడు; नौकायाम् ఓడ. నం नेत्रे కన్ను. త్రింतारयितरి తరింపఁజేయువాఁడు,

దాటించువాఁడు. —का —కా, आ०सी० नेत्र కన్ను; अक्ष्ण कनीनिकायाम् కంటినల్లగ్రుడ్డు. नक्षत्रे నక్షత్రము. छन्दोभेदे ఒక ఛందస్సు.

तारिकम् తారికమ్, अ०न० आतरे 'ఆతరః' చూ —का —కా, आ०सी० ताडिकायाम् తాటికల్లు [శాస్త్రజ్ఞుఁడు

तार्किक. తార్కికః, अ० पु० तर्कज्ञे తర్క-

तार्णकम् తార్ణకమ్, अ०त्रि० तृणनिर्मिते గడ్డి తోఁజేసినది, तृणयुक्तदेशजाते గడ్డి యున్న దేశమునఁ గలిగినది.

तालकम् తాలకమ్, अ० न० तुवरिकायाम् కందులు†, कवाटरोधनयन्त्रे బీగము, తాళము. हरिताले హరిదళము. —की —కి, ई० सी० ताडिकायाम् తాటికల్లు. —ङ्क. —ఙ్కః, अ०पु० ताडङ्के 'తాటఙ్కః' చూ

तालाङ्क· తాలాఙ్కః, अ०पु० बलरामे తాటిటెక్కెముమేటి, బలరాముఁడు: शाकभेदे ఒక కూర, करपत्रे అంపము, महालक्षण-सम्पूर्णपुरुषे మహాలక్షణములతోఁ బరిపూర్ణుడైన పురుషుఁడు; पुस्तके పుస్తకము; शिवे శివుఁడు.

तालिक: తాలికః, अ० पु० चपेटे 'చపేటః' చూ॥ लिखितस्य निबन्धने కాగితపుసంచి, కవరు —का —కా, आ०सी०चपेटे 'చపేటః' చూ॥, ताम्रवल्ल्याम् 'తామ్రవల్లీ' చూ॥ ताल-मूलिकायाम् నేలతాడు†.

तावक· తావకః, अ० त्रि० त्वत्सम्बन्धिनि నీ సంబంధమైనది, నీయది (నీది), నీవాఁడు.

तावत्क· తావత్కః अ०त्रि० तावतिके 'తావతికః' చూ॥

तिक्तक తిక్తకః, अ०पु० पटोले చేఁదిపొట్లు†, भूनिम्बे నేలవేము†: निम्बे వేము†; कृष्णखदिरे నల్లచండ్ర†: इङ्गुद्याम् గారె†.

तिक्त(क्ति)का తిక్త(క్తి)కా, आ०सी० तिक्तालाब्वाम् చేఁదిసొర†.

तिन्दुक: —कि: —की తిన్దుకః —కిః —కీ, अ० इ०ईस० स्फूर्जके తుమిక, తుమికి, తుమ్మికి, తుమ్మికి†.

तिलक తిలకః, अ०पु० अभिनयहस्तभेदे ఒక అభినయహస్తము; तिलकालके పుట్టుమచ్చ रोगभेदे నల్లపులిపిరి, ध्रुवकभेदे ఒక ధ్రువకము; क्षुरके బొట్టుగు†, मरुवके మరువము†, अश्वभेदे ఒక గుఱ్ఱము. न० सौवर्चले 'సౌవర్చలమ్' చూ, क्लोमनि 'క్లోమ' చూ पु० ललाटादिधार्ये चन्दनादौ చుక్క, చుక్కబొట్టు, బొట్టు, पुण्ड्रे పుండ్రము, బొట్టు. त्रि० (पदान्ते) श्रेष्ठे (పదాంతమున) శ్రేష్ఠుఁడు. —का —కా, आ०सी० छन्दोभेदे ఒక ఛందస్సు: हारभेदे హారవిశేషము. —की —కీ, न०त्रि० तिलकयुक्ते బొట్టుపెట్టుకొనినవాఁడు.

तिल्वक తిల్వకః, अ०पु० लोध्रे లొద్దుగు†.

तिष्यक తిష్యకః, अ०पु० पौषमासे పుష్యమాసము. [त्रि० शास्त्रकरे శాస్త్రకర్త.

तीर्थकृत् తీర్థకృత్, त्०पु०जिने జినదేవుఁడు.

तीक्ष्णक తీక్ష్ణకః, अ०पु०मोक्षे మోక్షము†; श्वेतसर्षपे తెల్లావాలు†. [పవిత్రారణ్యము.

तुङ्गकम् తుఙ్గకమ్, अ०न० अरण्यभेदे ఒక

तुणिक తుణికః, अ०पु० नन्द्याम् నంది†.

तुण्डिका తుణ్డికా, आ० सी० बिम्बिकायाम् దొండ†, नाभौ బొడ్డు.

तुन्दिक. తున్దికః, अ०त्रि० तुन्दिनि 'తున్దీ' చూ —का —కా, आ०सी० नाभौ బొడ్డు.

तुम्बिका తుమ్బికా, आ०सी० कटुतुम्ब्याम् చేఁదిసొర†. [సొఱకాయ.

तुम्बुकम् తుమ్బుకమ్, अ०न० अलाबूफले

तुरुष्क· తురుష్కః, अ०पु० देशभेदे తురుష్కదేశము, महम्मदीये తురక, మలెక, మలెక్క, మెంచ, ముసల్మాను, ముస్లిము, సాహెబు, మహమ్మదీయుఁడు; श्रीवासे 'శ్రీవాసః' చూ॥

सिह्ल 'సిహ్లః' చూ॥
तुलिका తులికా,ఆ०स्त्री०खञ्जनिकायाम् 'ఖఞ్జ
నికా' చూ [ఛందస్సు.
तूणकम् తూణకమ్, అ०न० छन्दोभेदे ఒక
तूणीकः తూణీకః, అ०पु० नन्द्याम् నంది†.
तूतकम् తూతకమ్,అ०न०तुत्थे మైలతుత్తము.
तूलकम् తూలకమ్, అ०न० तूले దూది.
तूलिका తూలికా, ఆ०स्त्री० कलमे కలము;
मूषायाम् మూస; तूलशय्यायाम् దూది
పఱుపు; नील्याम् నీలి†, वर्तौ వత్తి. तूल्याम्
'తూలీ' చూ।
तूष्णीकः తూష్ణీకః, అ०त्रि० मौनावलम्बिनि
ఊరక(మిన్న)కుండు స్వభావముగలవాఁడు,
మౌని. –काम् –కామ్, అవ్య० तूष्णीमर्थे
'తూష్ణీమ్' చూ [याम् గడ్డిపరకనిప్పు.
तृणोल्का తృణోల్కా, ఆ०स्त्री० तृणजोल्का-
तृणौकः తృణౌకః. స్०न० तृणनिर्मितगृहे
పూరిల్లు, గడ్డిల్లు గడ్డియిల్లు.
तैर्थकः తైర్థకః, అ० त्रि० तीर्थदेशभवे తీర్థ
ప్రదేశమునఁ గలిగినది.
तैर्थिकः తైర్థికః,అ०त्रि० तीर्थकरे తీర్థ(చూ)
కరులు, కపిలకణాదాదులు: सिद्धान्तविदि
సిద్ధాంతము నెఱిఁగినవాఁడు. तैर्थके 'తైర్థకః'
చూ॥ तीर्थसेविनि తీర్థములసేవించువాఁడు.
तैलिकः తైలికః, అ०पु० तिलघातके తెలిక
వాఁడు; तैलविक्रेतरि నూనెయమ్మువాఁడు.
तोटकम् తోటకమ్, అ० न० वृत्तभेदे ఒక
వృత్తము.
तोलकः తోలకః, అ०प्र० तोले తులము.
तौतिकम् తౌతికమ్, అ०न० शुक्तौ ముత్తెపుఁ
జిప్ప; मुक्तायाम् ముత్తెము.
तौलिकः తౌలికః, అ०पु० चित्रकारे చిత్రకా
రుఁడు [(రాశి)
तौक्षिक తౌక్షికః,అ०पु० धनूराशौ ధనుస్సు
त्रपाकः త్రపాకః, అ०पु० म्लेच्छजातिभेदे
ఒక మ్లేచ్ఛజాతి
त्रिंशकः త్రింశకః, అ० त्रि० त्रिंशता क्रीते
ముప్పదికిఁ గొన్న వస్తువు.
त्रिंशत्कम् త్రింశత్కమ్,అ०त्रि०त्रिंशत्परिमाणे
ముప్పది పరిమాణముగలది: तत्सङ्ख्यायाम्
ముప్పది.
त्रिककुत् త్రికకుత్, ద్० पु० त्रिकूटे త్రికూట
పర్వతము; विष्णौ విష్ణువు; यज्ञभेदे ఒక
యజ్ఞము. –कुप् –కుప్, భ్० पु० यज्ञभेदे
ఒక యజ్ఞము.
त्रिनाकः త్రినాకః, అ० पु० तृतीये नाके
మూఁడవ పుణ్యలోకము, उत्तमस्थाने
ఉత్తమస్థానము.
त्रिनिष्कः త్రినిష్కః, అ०त्रि० त्रिभि निष्कैः
क्रीते మూఁడు మాడలకుఁగొన్న వస్తువు.
त्रिलोकी త్రిలోకీ, ఈ०स्त्री० त्रयाणां लोकानां
समाहारे ముల్లోకములు, స్వర్గమర్త్యపాతా
ళములు.
त्रिशङ्कुः త్రిశఙ్కుః, ఉ०पु० चातके వాన
కోయిల. खद्योते 'ఖద్యోతః' చూ मार्जाले
పిల్లి; शलभे మిడుత, हरिश्चन्द्रपितरि హరి
శ్చంద్రునితండ్రి. [ऋषिभेदे ఒక ముని
त्रिशोकः త్రిశోకః, అ०पु० जीवे జీవుఁడు,
त्रोटकः త్రోటకః, అ०पु० भगवत्पादशिष्य-
विशेषे శ్రీశంకరాచార్యుల శిష్యవిశేషము.
–की –కీ,ఈ०स्त्री०रागिणीभेदे ఒకస్త్రీరాగము.
त्रोडकः త్రోడకః, అ० त्रि० छेदके ఛేదించు
వాఁడు न०दृश्यकाव्यभेदे ఒకదృశ్యకావ్యము.
त्र्यनीकः త్ర్యనీకః,అ०पु० संवत्सराभिमानि-
देवभेदे ఒక సంవత్సరాభిమానిదేవత. –का
–కా,ఆ०स्त्री० सेनाभेदे అశ్వగజరథములు
గల సేన.
त्र्यम्बकः త్ర్యమ్బకః, అ०पु० गिरिभेदे ఒక
కొండ: शिवे ముక్కంటి, శివుఁడు –का
–కా, ఆ०स्त्री० दुर्गायाम् దుర్గ.

त्र्यष्टकम् త్ర్యష్టకమ్, అం॰న॰ जलनिक्षेपण-स्थानभेदे ఒక జలనిక్షేపణస్థానము.

त्र्याहिक॰ త్ర్యాహికః, అం॰ త్రిం॰ त्र्यहभवे ज्वरादौ దినత్రయముండెడి జ్వరము మొ॥ त्र्यहपर्याप्तधनयुक्ते మూఁడురోజులకుచాలిన ధనముగలవాఁడు.

त्वक्पाक॰ త్వక్పాకః, అం॰ పుం॰ व्याधिभेदे తొకదోషజాతమైన ఒక వ్యాధి, అనె

त्सारुक త్సారుకః, అం॰త్రిం॰ खड्गयुद्धनिपुणे ఖడ్గయుద్ధములో నేర్పరి.

क ४ క 4

तण्डुलीक. తణ్డులీకః, అం॰పుం॰ तण्डुलीये చిట్టి కూర†. [గము, మంటపము

तमङ्गक తమఙ్గకః, అం॰ పుం॰ मण्टपे తమ

तमालिका తమాలికా, ఆం॰సీ॰ देशभेदे ఒక దేశము, ताम्रवल्ल्याम् తామ్రవల్లి† तामलक्याम् నేలయుసిరిక†.

तरण्डकम् తరణ్డకమ్, అం॰న॰ तरण्डे 'తరణ్డమ్' మొ॥ —न्तुकम् —న్తుకమ్, అం॰ న॰ क्षेत्रभेदे ఒక క్షేత్రము.

तर्तरीकम् తర్తరీకమ్, అం॰న॰ नौकाभेदे ఒక నావ. త్రిం॰ पारगे ఉత్తీర్ణుఁడు.

ताच्छीलिकः తాచ్ఛీలికః, అం॰పుం॰ तच्छीलार्थ-विहिते प्रत्यये తచ్ఛీలార్థమున విధింపఁబడిన ప్రత్యయము.

तात्कालिकम् తాత్కాలికమ్, అం॰త్రిం॰ तत्काल-भवे అప్పటిది, అప్పటికుండునది

तामलकी తామలకీ, ఈం॰సీ॰ भूम्यामलक्याम् నేలయుసిరిక†. —शिकः —సికః, అం॰త్రిం॰ तमसा निर्वृत्ते తమోగుణకార్యము.

ताम्बूलिक. తామ్బూలికః, అం॰పుం॰ ताम्बूल-रचनाधिकृते తాంబూలమునురచించువాఁడు.

ताम्रपाकी తామ్రపాకీ, ఈం॰సీ॰ गर्दभाण्डे కలజువ్వి†.

तार्तीयीकः తార్తీయీకః, అం॰ త్రిం॰ तृतीये మూఁడవది. [ఒక దౌడరోగము.

तालुपाक తాలుపాకః, అం॰పుం॰ तालुरोगभेदे

तालूषकम् తాలూషకమ్, అం॰న॰तालुनि దౌడ.

तावतिकः తావతికః, అం॰త్రిం॰ तावता क्रीते అంతకుఁ గొన్న వస్తువు

तिक्तशाकः తిక్తశాకః అం॰పుం॰खदिरे చండ్ర†, वरुणे ఉలిమిరి†.

तित्तिरीकम् తిత్తిరీకమ్, అం॰న॰ तित्तिरिपक्ष-दाहेन जाते अञ्जने తీతువుపక్కికాల్చిచేసిన అంజనము.

तिनाशक తినాశకః, అం॰పుం॰तिनिशे నెమ్మి†.

तिन्तडि(लि)का తిన్తడి(లి)కా, ఆం॰ సీ॰ चिञ्चायाम् చింత†. —डीकम् —డీకమ్, అం॰ న॰ दग्धतिन्तिडीकजाते अञ्जने చింతగింజలు కాల్చి చేసిన అంజనము. పుం॰ चिञ्चायाम् చింత† [चुक्रे చింతపండు.

तिन्त्रडी(णी)कम् తిన్త్రిడీ(ణీ)కమ్, అం॰న॰

तिलकल्क తిలకల్కః, అం॰పుం॰पिण्याके తెలకపిండి, గానుఁగ(గు)పిండి.

तिलोदकम् తిలోదకమ్, అం॰న॰ तिलमिश्रि-तोदके నువ్వులనీళ్లు.

तीर्थकाक॰ తీర్థకాకః, అం॰పుం॰लोलुपे లుబ్ధుఁడు. —वाक —వాకః, అం॰పుం॰केशे తలవెండ్రుక.

तीक्ष्णकल्क తీక్ష్ణకల్కః, అం॰ పుం॰ तुम्बुरौ తుంబురు†. —शूकः —శూకః, అం॰పుం॰ यवे యవలు†. [అరుదొండ†.

तुजालकः తుజాలకః, అం॰పుం॰ बिम्बिकाभेदे

तुरङ्गक॰ తురఙ్గకః, అం॰ పుం॰ हस्तिघोषायाम् ఏనుఁగుబీర†. —ङ्गिका —ఙ్గికా, ఆం॰ సీ॰ देवदाल्याम् దేవదారి†,

तु(तू)वरिका తు(తూ)వరికా, ఆం॰సీ॰ आढक्याम् వక్క, వక్కర, తొగరి, తొవరి, కందులు†; सौराष्ट्रमृदि తొగ(వ)రిమన్ను, ఎఱ్ఱమన్ను.

तुषोदकम् తుషోదకమ్, अ॰न॰ काञ्जिकभेदे ఒక కలి.

तृतीयक తృతీయకః, अ॰पु॰ तृतीयदिनभवे ज्वरविशेषे వంతుజ్వరము.

तेजनक· తేజనకః, अ॰पु॰ गुन्द्रे 'గున్ద్రః' చూ —की —కీ, ई॰स्त्री॰ मूर्वायाम् చాఁగ: ज्योतिष्मत्याम् ఎక్కుడుతీ†.

तैन्तिडीकम् తైన్తిడీకమ్, अ॰न॰ चुकसंस्कृते చింతపండువేసి వండినది; चिञ्चाविकारे చింత చెట్టునకుఁ జెందినది.

तैमिरिक. తైమిరికః, अ॰त्रि॰ तिमिररोगिणि తిమిరరోగము గలవాఁడు.

तैलपकः తైలపకః, अ॰पु॰ तैलपायिकायाम् గబ్బిలము. —वक. —వకః, तेलुनृपस्य देशे తేలుప్రభువు-దేశము.

तैलाम्बुका తైలామ్బుకా, आ॰स्त्री॰ तैलपके గబ్బిలము. [కందులు†.

तोमरिका తోమరికా, आ॰ स्त्री॰ आढक्याम्

तोयशूक. తోయశూకః, अ॰पु॰ शैवाले నాఁచు.

तौतातिकम् తౌతాతికమ్, अ॰न॰ तुतातभट्टकृतमीमांसाशास्त्रे తుతాతభట్టరచితమయిన మీమాంసాశాస్త్రము.

तौर्यत्रिकम् తౌర్యత్రికమ్, अ॰न॰ नृत्तगीतवाद्ये నృత్తగీతవాద్యములు. [కారుఁడు.

तौलिकिकः తౌలికికః: अ॰पु॰ चित्रकारे చిత్ర

तौवरकः తౌవరకః, अ॰त्रि॰ तुवरीसम्बन्धिनि తౌవరి-సంబంధమైనది. पु॰ तुवरे 'తువరః' చూ॥ [చేఁప

त्रिकण्टकः త్రికణ్టకః, अ॰पु॰ मत्स्यभेदे ఒక

त्रिकार्षिकम् త్రికార్షికమ్, अ॰न॰ शुण्ठीमुस्तातिविषाकृतौषधे శొంఠి తుంగముస్తెలు అతివస-వీనితోఁ జేసిన మందు.

त्रिकूर्चक· త్రికూర్చకః, अ॰पु॰ शस्त्रभेदे ఒక శస్త్రము. ['త్రిజాతకమ్' చూ

त्रिगन्धकम् త్రిగన్ధకమ్, अ॰न॰ त्रिजातके

त्रिजातकम् త్రిజాతకమ్, अ॰न॰ समभागेषु मिलितेषु त्वगेलापत्रेषु సమభాగములుగా కలిపిన లవంగాలు ఏలకులు ఆకుపత్తిరి.

त्रिदलिका త్రిదలికా, आ॰स्त्री॰ चर्मकषायाम् సంబరేను†.

त्रिदिवौका. త్రిదివౌకాః, स्॰पु॰ देवे దేవత.

त्रिधारक త్రిధారకః, अ॰पु॰ गुण्डे నమ్మగడ్డి†.

त्रिनैष्किक త్రినైష్కికః, अ॰त्रि॰ त्रिनिष्के 'త్రినిష్కః' చూ॥

त्रिपताकः త్రిపతాకః, अ॰पु॰ त्रिपताकाकारितेकरे నడిమివ్రేలు ఉంగరపువ్రేలు మడిచి మిగిలిన మూఁడువ్రేళ్లు ఎత్తిపట్టి త్రిపతాకాకారముగా నుంచిన చేయి. न॰ वलित्रयान्विते ललाटे మూఁడుముడుతలు గల నొసలు.

त्रिपत्रक త్రిపత్రకః, अ॰पु॰ पलाशे మోదుగు†. न॰ तुलसीकुन्दबिल्वपत्रेषु తులసి మొల్ల నేరేడు-వీని దళములు.

त्रिपदिका త్రిపదికా, आ॰स्त्री॰ त्रिपादि शङ्खाद्याधारपात्रे శంఖాదుల నుంచెడి మూఁడు కాళ్ల పాత్ర. [వల్లి†.

त्रिपर्णिका త్రిపర్ణికా, आ॰स्त्री॰ कन्दाली అడ్డ

त्रिपादिका త్రిపాదికా, आ॰स्त्री॰ हंसपद्याम् హంసపాది†. ['త్రిపుణ్డ్రమ్' చూ॥

त्रिपुण्ड्रकम् త్రిపుణ్డ్రకమ్, अ॰ न॰ त्रिपुण्ड्रे

त्रियम्बक· త్రియమ్బకః, अ॰ पु॰ त्र्यम्बके 'త్ర్యమ్బకః' చూ॥

त्रियामकम् త్రియామకమ్. अ॰न॰ पापे పాపము

त्रिलोहकम् త్రిలోహకమ్, अ॰ त्रि॰ सुवर्णरजतताम्रमये पात्रादौ బంగారు వెండి రాగి-వీనితోఁ జేసిన వస్తువులు.

त्रिवर्णकम् త్రివర్ణకమ్, अ॰न॰ गोक्षुरे పల్లేరు†. न॰ त्रिफलायाम् 'త్రిఫలా' చూ॥ त्रिकटुनि 'త్రికటు' చూ द्विजेषु ద్విజులు; कृष्णरक्तपीतवर्णेषु నలుపు పసుపు ఎఱుపు వన్నెలు.

त्रिवलीकम् త్రివలీకమ్, अ॰न॰ पायौ ముడ్డి.

त्रिवृत्तिकः త్రివృత్తికః, अं०त्रि० वृत्तित्रययुक्ते మూఁడు వృత్తులు గలవాఁడు. —का —కా, आं०स्त्री० त्रिवृति తెగడ†.

त्रिशालकम् త్రిశాలకమ్, अं०न० त्रिदिक्षु शालात्रययुते गृहभेदे మూఁడు దిక్కుల యందుమూఁడుశాలలుగల గృహవిశేషము.

त्रिसरकम् త్రిసరకమ్, अं०न० त्रिवारमधुपाने ముమ్మాఱు కల్లుత్రావుట. [పల్లేరు†

त्रैकण्टक త్రైకణ్టకః, अं० पुं० गोक्षुरके

त्रैकालिकम् త్రైకాలికమ్, अं०त्रि० त्रिकालभवे త్రికాలములయందుండునది.

त्रैगुणिक. త్రైగుణికః, अं०त्रि० कुसीदकभेदे మూఁడురెట్లవడ్డికిచ్చువాఁడు.

त्रैदशिकम् త్రైదశికమ్, अं० न० दैवतीर्थे దైవతీర్థము. ['త్రిలౌహకమ్' చూ

त्रैधातुकम् త్రైధాతుకమ్, अं०त्रि० त्रिलौहके

त्रैनिष्किक. త్రైనిష్కికః, अं०त्रि० त्रिनिष्के 'త్రినిష్కః' చూ

त्रैमासिक త్రైమాసికః, अं०त्रि० त्रिमासवयस्के మూఁడునెలలశిశువు; त्रिमासभवे మాసత్రయమునఁ గలిగినది.

त्रैयम्बक త్రైయమ్బకః, अं०पुं० धनुर्विद्याभेदे ఒక ధనుర్విద్య. त्रि० त्र्यम्बकसबन्धिनि త్ర్యంబక (చూ) సంబంధమైనది.

त्रैयाहिक త్రైయాహికః, अं०त्रि० त्र्यहभवे దివసత్రయమం దేర్పడినది; त्र्याहिके 'త్ర్యాహికః' చూ॥ [గణితము.

त्रैराशिकः త్రైరాశికః, अं०पुं० गणितभेदे ఒక

त्रैवर्गिक త్రైవర్గికః, अं०त्रि० त्रिवर्गसाधने త్రివర్గ(చూ)సాధనము; त्रिवर्गरते త్రివర్గమువందాసక్తుఁడు.

त्रैवर्णिक త్రైవర్ణికః, अं०त्रि० द्विजातिविहिते ద్విజులకువిధింపఁబడినది బం० द्विजेषु ద్విజులు

त्रैवर्षिकः త్రైవర్షికః, अं०त्रि० त्रिवर्षे भविष्यति మూఁడేండ్లకగువట్టిది.

त्रैवार्षिक త్రైవార్షికః, अं०त्रि० त्रिवर्षे भूते (भवति) మూఁడేండ్లకు ఐన(ఉన్న)ట్టిది.

त्रैवेदिकः త్రైవేదికః, अं०त्रि० त्र्यध्ययनार्थे विहिते వేదత్రయాధ్యయనార్థము విధింపబడినది.

त्र्यहैहिक త్ర్యహైహికః, अं० पुं० त्र्यहपर्याप्तधनिनि మూఁడురోజులకు చాలిన ధనముగలవాఁడు.

त्वक्पुष्पिका త్వక్పుష్పికా, आं०स्त्री० त्वक्पुष्पे సిబ్బియము, సిబ్బెము, సోబియ, సోబె.

~~त्वरितक త్వరితకః, अं०पुं० व्रीहिभेदे~~ షష్టిక ధాన్యము.

त ५ త 5

तक्रकूर्चिका తక్రకూర్చికా, आं० स्त्री० तक्रेण पक्वे क्षीरे మజ్జిగతోఁ బక్వముచేయఁబడిన పాలు, జున్నుఁబాలు.

तण्डुलीयिका తణ్డులీయికా, आं०स्त्री० विडङ्गे వాయువిడంగము†. ['కాణ్డకమ్' చూ॥

तण्डुलोदकम् తణ్డులోదకమ్, अं०न० काञ्जिके

तन्त्रधारक తన్త్రధారకః, अं०पुं० कर्मस्वरूपज्ञापकपुस्तकवाचके కర్మస్వరూపమును దెలిపెడి గ్రంథము బఠించువాఁడు.

तन्त्रिपालकः తన్త్రిపాలకః, अं०पुं० जयद्रथे జయద్రథుఁడు.

तप्तरूपकम् తప్తరూపకమ్, अं०न० शुद्धरजते శుద్ధమైనవెండి. —वालुक. —వాలుకః, अं० पुं० नरकभेदे ఒక నరకము.

तरवालिका తరవాలికా, आं०स्त्री० करवालिकायाम् తరవరి, పట్టాకత్తి.

तरुतु(तू)लिका తరుతు(తూ)లికా, आं०स्त्री० खगभेदे తోఁకయూఁచెడి ఒక పక్షి

तर्कुलासक తర్కులాసకః, अं०पुं० तर्कुचालकेयन्त्रे రాటన(న)ము, రాటము, రాట్టము రాట్నము.

तलसारकम् తలసారకమ్, अ०न० वक्रपट्टे 'వక్రపట్టః' చూ॥

ताम्रकुट्टकः తామ్రకుట్టకః, अ० पु० ताम्रकारे రాగిపనిచేయువాఁడు -पुष्पिका -పుష్పికా, आ०सी०रक्तत्रिवृति ఎఱ్ఱతెగడ†. -सारकम् -సారకమ్, अ०न० रक्तचन्दनकाष्ठे ఎఱ్ఱచందనపుఁజెక్క. पु० ताम्रसारिके 'తామ్రసారికః' చూ॥ -सारिक -సారికః, अ०पु० खदिरे చండ్ర†. रक्तचन्दने ఎఱ్ఱచందనము†.

तारमाक्षिकम् తారమాక్షికమ్, अ०न० रजततुल्ये उपधातुभेदे ఛాలవెండి.

तार्क्ष्यनायकः తార్క్ష్యనాయకః, अ० पु० गरुडे 'గరుడః' చూ॥

तालपत्रिका తాలపత్రికా, आ०सी० मुसल्याम् నేలతాడు. -पुष्पकम् -పుష్పకమ్, अ०न० पौण्डर्ये పుండరీకము†. -मूलिका -మూలికా, आ०सी०मुसल्याम् నేలతాడు. -वृन्तकम् -వృన్తకమ్, अ०न० व्यजने వీవన, వీవెన, సురఁటి, సురఁటీ, విసనకఱ్ఱ.

तिक्तकन्दिका తిక్తకన్దికా, आ० सी० गन्धपत्रायाम् గంధకచోరము†. -गन्धिका -గన్ధికా, आ०सी०वाराह्याम् పాఁచితీఁగె† -भद्रकः -భద్రకః, अ०पु० पटोले చేఁతిపొట్ల†.

तिलकालकः తిలకాలకః, अ० पु० देहजाते तिलकाकारचिह्ने మఱువు, పుట్టుమచ్చ; व्याधिभेदे ఒక వ్యాధి, నల్లపులిపిరి. -घातकः -ఘాతకః, अ०पु० तिलपीडके గాండ్లవాఁడు, తెల(లి)కు(క)లవాఁడు, తెలికవాఁడు. -पुष्पकः -పుష్పకః, अ० पु० विभीतके తాండ్ర†: नासिकायाम् ముక్కు.

तीक्ष्णकण्टकः తీక్ష్ణకణ్టకః, अ० पु० उन्मत्ते ఉమ్మెత్త†; बर्बुरे తుమ్మ†; इङ्गुद्याम् గారె†: वंशे వెదురు†. -का -కా, आ०सी० कन्थार्याम् కండారి†.

तूलकार्मुकम् తూలకార్ముకమ్, अ०न० तूलस्फोटनार्थे धनुषि దూదియేకుడువిల్లు. -नालिका -నాలికా, आ०सी०पिञ्जिकायाम् ఏకు. -मृदुकृत् -మృదుకృత్, त्रि० तूलशोधके सङ्कीर्णजातिभेदे పింజారి, పెంజారి, దూదేకులసాహెబు, దూదేకులవాఁడు.

तृणजलूका తృణజలూకా, आ०सी० तृणजलायुकायाम् గడ్డిజలగ, గడ్డిలోఁ బుట్టెడి (గడ్డివంటి ఆకారము గల) ఒక జలగ. -पत्रिका -పత్రికా, आ०सी० इक्षुदर्भायाम् 'ఇక్షుదర్భా' చూ॥ -शोषकः -శోషకః, अ०पु० सर्पभेदे ఒక పాము. -शौण्डिका -శౌణ్డికా, आ०सी० लघुकेतक्याम् ఒక మొగలి†.

तैलचो(चौ)रिका తైలచో(చౌ)రికా, आ०सी० तैलपके గబ్బిలము. -पर्णकः -పర్ణకః, अ० पु० ग्रन्थिपर्णे 'గ్రన్థిపర్ణః' చూ॥ -पर्णिकम् -పర్ణికమ్, अ०न० हरिचन्दने హరిచందనము†: चन्दनभेदे ఒక చందనము†. -पायिका -పాయికా, आ०सी० तैलपके గబ్బిదము, గబ్బిదా, గబ్బిలా, గబ్బిదా(రా, లా)యి, చీకురా, చీకురువాయి, జిబ్బిటీ, జిబ్బిడాయి, గబ్బిలము. -स्फटिकः -స్ఫటికః, अ०पु० गोमेदे గోమేదమణి.

तोयसूचकः తోయసూచకః, अ०पु० मण्डूके కప్ప: वर्षसूचके योगभेदे వర్షమునుసూచించెడి ఒక యోగము.

तौरायणिकः తౌరాయణికః, अ०पु०यजमाने యజమానుఁడు. [అజ్ఞానము.

त्रिगुणात्मकम् త్రిగుణాత్మకమ్, अ०न० अज्ञाने

त्रिपुरान्तकः త్రిపురాన్తకః, अ०पु० शिवे త్రిపురవేటకాఁడు, శివుఁడు.

त्रिसुवर्चकः త్రిసువర్చకః, अ०पु० च्यवनरूपे अग्नौ చ్యవనరూపమైన అగ్ని.

त्रैयाहावकः త్రైయాహావకః, अ०पु० त्र्याहावे

'త్ర్యహావః' చూ

क-संप्र० క - సం ప్ర

तगरपादिकम् తగరపాదికమ్, अ०न० नन्द्यावर्ते నందివర్ధనము†.

ताण्डवतालिक తాణ్డవతాలికః,अ०पु० नन्दिकेश्वरे నందికేశ్వరుఁడు.

ताम्बूलकरङ्कः తామ్బూలకరఙ్కః, अ० पु० ताम्बूलपेटिकायाम् తమలపాకులపెట్టె.

तालरे(वे)चनक తాలరే(వే)చనకః, अ०पु० नटे నటుఁడు.

तिक्तकर्कोटकी తిక్తకర్కోటకీ, ई० सी० वन्ध्याकर्कोटक्याम् గొడ్డుఁగాకర†.

तिलचित्रपत्रक. తిలచిత్రపత్రకః, अ० पु० तैलकन्दे నూనెకంద†.

तिलतण्डुलकम् తిలతణ్డులకమ్, अ० न० आलिङ्गने కౌఁగిలి; निस्तुषतिले పొట్టులేని నువ్వులు.

तुच्छधान्यकम् తుచ్ఛధాన్యకమ్, अ० न० पुलाके పొల్లు.

तुरगलीलक. తురగలీలకః, अ०पु० तालभेदे ఒక తాళము.

तृणजलायुका తృణజలాయుకా, आ० सी० तृणजलूकायाम् 'తృణజలూకా' చూ.

तैर्यगयनिकः తైర్యగయనికః, अ०त्रि० सत्रभेदे ఒక సత్రము.

तैलपिपीलिका తైలపిపీలికా, आ०सी० रक्तपिपीलिकायाम् ఎఱ్ఱచీమ. पिपीलिकाभेदे ఒక చీమ.

तोयनीविका తోయనీవికా,आ०सी०पृथिव्याम् భూమి.

तोयप्रसादकम् తోయప్రసాదకమ్, अ० न० कतकबीजे చిల్లగింజ.

त्रिदशदीर्घिका త్రిదశదీర్ఘికా, आ०सी० सुरदीर्घिकायाम् గంగ.

त्रिपुरमल्लिका త్రిపురమల్లికా, आ०सी० पुष्पवृक्षभेदे ఒక పూలచెట్టు

त्रैपारायणिक. త్రైపారాయణికః, अ० त्रि० त्रिवार वेदपारायणकारके ముమ్మాఱు వేద పారాయణచేసినవాఁడు.

ख-संप्र० ఖ - సం ప్ర

तदामुखम् తదాముఖమ్, अ० न० आरम्भे ప్రారంభము.

तरनख తరనఖః, अ०पु० कण्टके ముల్లు.

तापदु खम् తాపదుఃఖమ్, अ०न० पातजलोक्त दु खभेदे పతంజలి వచించిన ఒకదుఃఖము.

ताम्रशिखी తామ్రశిఖీ, न्०पु० ताम्रचूडे కోడి.

तिर्यङ्मुखः తిర్యఙ్ముఖః, अ०पु० अश्विनीरेवतीहस्तचित्रास्व तीपुनर्वसूज्येष्ठामृगा नु राधासु అశ్వని రేవతి హస్త చిత్త స్వాతి పునర్వసు జ్యేష్ఠ మృగశిర అనూరాధ.

तृखम् తృఖమ్,अ०न० जातीफलेజాజికాయ.

त्रख త్రఖ, धा० (त्रखति) गतौ గతి.

त्रखि త్రఖి, धा० (त्रङ्खति) गतौ గతి.

त्रयीमुख త్రయీముఖః,अ०त्रि०विप्रेవిప్రుఁడు

त्रिखम् త్రిఖమ్, अ०न० त्रपुषे ఒక దోస.

त्रिखि త్రిఖి, धा० (त्रिङ्खति) गतौ గతి.

त्रिमुखः త్రిముఖః, अ०पु० बुद्धदेवे బుద్ధుఁడు. न० मुद्राभेदे ఒక ముద్ర. –खा – ఖా, आ० सी० मायादेव्याम् మాయాదేవి.

त्रिरेख త్రిరేఖః, अ० पु० शङ्खे శంఖము. न० रेखात्रये మూఁడురేఖలు. त्रि० तद्वति అది(వి)గలది.

त्रिशाख. త్రిశాఖః, अ०त्रि० शाखात्रययुते కొమ్మలు మూఁడు మొనలుగలది.

त्रिशिखम् త్రిశిఖమ్, अ०न० किरीटे కిరీటము; त्रिशूले త్రిశూలము; मण्डलभेदे ఒక మండలము त्रि० शिखात्रयवति మూఁడు శిఖలు గలది.

त्र्यम्बकसख. త్ర్యమ్బకసఖః, అం పుం कुबेरे ముక్కంటియనుఁగుఁజెలి, ముక్కంటిసంగాతి, కుబేరుఁడు.

ग २ గ 2

तगि తగి, ధాం (तङ्गति) गतौ గతి, स्खलने జాఱుట, कम्पे కదలుట. [చూ.

तिग తిగ, ధాం (तिग्नोति) 'तिक'पदस्य 'తిక'

तुगा తుగా, ఆం సీం त्वक्क्षीरे తవక్షీరి

तुङ्गः తుఙ్గః, అం పుం खड्गिनि ఖడ్గమృగము गिरौ కొండ; नारिकेले టెంకాయ†, पुन्नागे సురపొన్న†; बुधग्रहे బుధుఁడు. योगभेदे గ్రహముల ఉచ్చస్థితి, ఒక యోగము; शिवे శివుఁడు. त्रिं उग्रे భయంకరము; उन्नते ఎత్తైనది; उच्चे ఉచ్చ(చూ)ము; मुख्ये ముఖ్యము. नं किञ्जल्के కేసరము.

तुङ्गा తుఙ్గా, ఆం సీం त्वक्क्षीरे తవక్షీరి, शम्याम् జమ్మి†; छन्दोभेदे ఒక ఛందస్సు

तुङ्गी తుఙ్గీ, ఈం సీం बर्बरायाम् వాయింట†. रात्रौ రాత్రి; शाकभेदे ఒక కూర†; नारायण्याम् పిల్లపీచర†; हरिद्रायाम् పసుపు†. नं पुं उच्चस्थिते ग्रहे ఉచ్చక్షేత్రముననున్న గ్రహము; प्रधानस्थानस्थे ప్రధానస్థానమున నున్నవాఁడు.

तूलशर्करा తూలశర్కరా, आ०स्त्री० कार्पासबीजे ప్రత్తివిత్తు. [पण्याम् సోమిదము†

तृषितोत्तरा తృషితోత్తరా, आ०स्त्री० असन·

तोमरधर. తోమరధరః, अ०पु० अग्नौ అగ్ని.

त्रिदशमञ्जरी త్రిదశమఞ్జరీ, ई०स्त्री० तुलस्याम् తులసి†. [వేలుపులబువ్వ, అమృతము.

त्रिदशाहार. త్రిదశాహారః, अ०पु० अमृते

त्रिदशेश्वरः త్రిదశేశ్వరః, अ० पु० देवेन्द्रे ఇంద్రుఁడు. —री—రీ, ई०स्त्री० दुर्गायाम् దుర్గ.

त्रिशाखपत्र త్రిశాఖపత్రః, అం పుం बिल्वे మారేడు†.

ल २ ల 2

तल తల, ధాం (तलति,तालयति -ते)प्रतिष्ठायाम् ప్రతిష్ఠ

तल: తలః, అంపుం ताले తాడు, वितस्तौ జేన. करास्फालने చేతులుచఱచుట. चपेटे 'చపేటః' చూ त्सरौ 'త్సరుః' చూ तलायाम् 'తలా' చూ सव्येन पाणिना तन्त्रीवादने ఎడమచేతితో వీణెతీఁగెల మీటుట; आधारे ఆధారము; गर्ते గుంట; तलहृदये తలహృదయ(మూ)ము; स्वभावे స్వభావము గ్రం स्वरूपे స్వరూపము, अधोभागे క్రిందిప్రదేశము, वने వనము, कार्यबीजे కార్యబీజ(మూల)ము; आलवाले చెట్టుపాదు. నం पृष्ठे వెనుకభాగము, मुष्टौ పిడికిలి; तलायाम् 'తలా చూ

तला తలా, ఆంసీంज्याघ तवारणे అత్తెము, వింటినారిదెబ్బ తగులకుండ చేతికిఁ దొడుగుకొనెడి తోలు.

तलित् తలిత్, త్రంసీం तडिते మెఱుపు.

तल्ल. తల్లః, అంత్రిం तस्मिन् लीने అందు లయమొందునది. పుం तटाके చెఱువు. నం आलवाले చెట్టుపాదు, बिले బిలము.

तल्ली తల్లీ, ఈంసీం तरुण्याम् యువతి

तालः తాలః, అంపుంవృక్షభేదే తాటిచెట్టు; करताले కంచుతాళాలు, त्सरौ 'త్సరుః' చూ कांस्यवाद्यभाण्डे కంచువాద్యపుకుండ; वितस्तौ జేన, करतले అఱచేయి; गीतकालक्रियामाने తాళము, గానసంబంధమైన కాలక్రియలప్రమాణము; मानभेदे పంద్రెండుమాత్రలకాలము; गुरुलघ्वौ గురులఘువులు నం तालीशे తాళీసపత్రి†; दुर्गासिंहासने దుర్గసింహాసనము; हरिताले హరిదళము, तालफले తాటిపండు; चापे ధనుస్సు; संगीतशास्त्रोक्तेषु चच्चत्पुटादिषु సంగీతశాస్త్రము వచించెడి చచ్చత్పుటాది తాళములు (చచ్చత్పుటము చాచపుటము షట్పితాపుత్రకము ఉద్ఘట్టకము సన్నిపాతము కంకణము కోకిలారవము రాజకోలాహలము రంగవిద్యాధరము శచీప్రియము పార్వతీలోచనము రాజచూడామణి జయశ్రీ వాదకాకలము కందర్పము నలకూబరము దర్పణము రతిలోలము మోక్షపతి శ్రీరంగము సింహవిక్రమము దీపకము మల్లికామోదము గజలీలము (చర్చరి) కుహక్కము విజయానందము వీరవిక్రమము టెంకికము రంగాభరణము శ్రీకీర్తి వనమాలి చతుర్ముఖము సింహనందనము నందీశ(నందీశ్వర)ము చంద్రబింబము ద్వితీయకము జయమంగళము గంధర్వము మకరందము త్రిభంగి రతితాలము వసంతము గజఝంపము మారుతి కవిశేఖరము ఘోషము హరవల్లభము భైరవము గతప్రత్యాగతము మల్లతాలము భైరవమస్తకము సరస్వతీకంఠాభరణము క్రీడ విస్ఫారుకము ముక్తావళి రంగరాజము భరతానందము ఆదితాళము సంపర్కేష్టకము మొ॥

तालिः తాలిః,ఇంసీం तालीशे 'తాలీశమ్'చూ॥ मद्यभेदे తాటికల్లు. कवाटरोधनयन्त्रे తాళము, బీగము, తలుపుతాళము.

ताली తాలీ, ఈంసీం तालीशे 'తాలీశమ్'చూ॥ तालमूलिकायाम् నేలతాడు†; श्रीताले శ్రీతాళము†; ताम्रवल्लयाम् తామ్రవల్లి(మూ)आढक्याम् కందులు†, कवाटोद्घाटनयन्त्रे కుంచెకోల, తాళపుచెవి; तालजसुरायाम् తాటికల్లు; छन्दोभेदे ఒక ఛందస్సు. న్రంపుం शिवे శివుఁడు. త్రిం दत्तताले తాళము వాయించువాఁడు.

तालु తాలు,उं०नं० जिह्वेन्द्रिय धिष्ठाने स्थान-
मेदे దవుడ, దౌడ.

तिल తిల, धा०(तेलति)गतौ గతి (तिलति)
संवरणे (स्नेहे) చుట్టుకొనుట (స్నేహము).
(तेलयति –ते)स्नेहनेస్నిగ్ధమగుట స్నిగ్ధము
చేయుట.

तिलः తిలః, अ० पुं० सस्यमेदे తెలికలు,
నూగులు, నువులు, బొట్టుగు, బొట్టువు,
నూవులు, నువ్వులు†; तिलकालके పుట్టు
మచ్చ. नं० स्वल्पप्रमाणे లేశము.

तिल्ल తిల్ల, धा० (तिल्लति) गतौ గతి

तुल తుల, धा० (तोलति,तुलयति, तोलयति
–ते) उन्माने తూఁచుట.

तुला తులా, आ०स्त्री० राशिमेदे తులారాశి.
पलशतमाने నూఱుపలములయెత్తు गृहदा-
रुमेदे దూలము; माने తూనిక, साम्ये పో
లిక; उन्मानसाधने తరాజు, తరాసు, దడ,
త్రాసు, भाण्डे కుండ, गृहस्तम्भाग्रपीठेఇంటి
కంబముమీఁది పీఁట, परीक्षामेदे ఒకపరీక్ష,
तोलने తూఁచుట. [‘తులి’ చూ॥

तुलिः –ली తులిః –లీ, इ०ई० स्त्री० तुर्याम्

तूल తూల; धा० (तूलति) निष्कर्षे (निष्का
शने) ఇంత అని పరిచ్ఛిన్నము గావించుట
(तूलयते) पूरणे పూరించుట, నింపుట.

तूलम् తూలమ్, अ०नं० तूदे గంగరావి†;
आकाशेఆకాశము. प्र०निर्बीजकार्पासेదూది

तूला తూలా, आ०स्त्री० कार्पास्याम् ప్రత్తి†,
वर्त्याम् వత్తి. [कायाम् కుంచె

तूलिः –ली తూలిః –లీ, इ०ई०स्त्री० तूलि-

तैलम् తైలమ్, अ०नं० तिलादिस्निग्धवस्तूना
स्नेहे సామాన్యముగానూనె; तिलस्नेहे నెయి,
నెయ్యి,నే, నూవులనూనె,నూవియ,నూనె,
తలచమురు; सिह्ले ‘సిహ్లః’ చూ॥

तैली తైలీ, न्०पुं० तैलकीटे నూనెపురుగు,
बर्तौ వత్తి, तैलकारे తెలికవాఁడు.

तोल. తోలః, अ० प्र० अशीतिरत्तिकामाने
(कर्षे) కర్షమెత్తు, తులము

तौलम् తౌలమ్, अ० नं० तुलायाम् త్రాసు,
मानमेदे తులము, तुलाराशौ తులారాశి.

तौली తౌలీ, न्०प्र० तुलाराशौ తులారాశి.

त्रिल త్రిలః, अ०पुं० नगणे నగణము.

ल ३ ల 3

तकिल తకిలః, अ०त्रि०वञ्चके మోసకాఁడు;
औषधे మందు. –ला –లా, आ० स्त्री०
ओषधी ఓషధి.

तच्छील. తచ్ఛీలః, अ०त्रि० तत्स्वभावे जने
అదియే స్వభావముగలవాఁడు.

तज्जलान् తజ్జలాన్, त्० त्रि० तस्मात् जाते
तस्मिन् लीने तेन स्थिते దాని(బ్రహ్మము)
నుండి కలిగి దానిచేతనే ఉనికిగలదియై దాని
యందే లయమొందునట్టిది.

तण्डुल. తణ్డులః, अ०पुं० विडङ्गे వాయువిళం
గము†; तण्डुलीये చిల్లికూర†. प्र०मानमेदे
ఎనిమిది ఆవగింజల-పరిమాణము; निस्तु-
षधान्ये పాలు, ప్రాలు, బియ్యము. –ला
–లా, आ०स्त्री० विडङ्गे వాయువిళంగము†;
महासमङ्गायाम् పెద్దమంజిష్ఠ†; यवतिक्ता-
याम् పద్మము†; तण्डुलीये చిల్లికూర†.
–ली –లీ,ई०स्त्री०शशाण्डुल्याम् ‘శశాణ్డులీ’
చూ –लुः –లుః, उ०पुं० विडङ्गे వాయువి
ళంగము†.

तत्काल. తత్కాలః, अ०पुं०तदात्वे వర్తమా
నకాలము, అప్పుడు; तस्मिन् काले ఆకా-
(ఆ కా)లము. त्रि०तत्कालवर्तिनि ఆ కాల
మందుండునది.

तत्फलः తత్ఫలః, अ० पुं० उत्पले కలువ†;
कुष्ठेచెంగల్వకోష్టు†; चोरकेనల్లకచోరము.

तद्बल. తద్బలః,अ०पुं०बाणमेदेఒక బాణము.

तनुल. తనులః अ०त्रि०विस्तृतेవిస్తరించినది.

तन्तुलम् తన్తులమ్, అంనం मृणाले తామర తూఁడు. -ली -లీ, ఈంసీం शर्करापाके చక్కెరపాగు [(మూ)సమేతుఁడు.

तन्द्रालु తన్ద్రాలుః,ఉంత్రిం तन्द्रायुक्ते తంద్రా

तमालः తమాలః, అంపుం तिलके బొట్టు. खड्गभेदे ఒక కత్తి; वरुणे ఉలిమిరి†; वृक्षभेदे చీఁకటిమ్రాను(చెట్టు), कृष्णखदिरे నల్లచండ్రి†; वंशत्वचि వెదురుపట్ట त्वक्पत्रे లవంగము†. -ली -లీ, ఈంసీం ताम्रवल्ल्याम् తామ్రపల్లి(మూ); वरुणे ఉలిమిరి†.

तरलः తరలః, అంపుం हारमध्यरत्ने నాయకమణి(పూస). हारे హారము; तले తలము, క్రిందుమీఁదలు త్రిం मध्यशून्यद्रव्ये నడుమ నెరముగలది; चञ्चले చలనముగలది; द्रवीभूते ద్రవించినది; भास्वरे ప్రకాశించునట్టిది. कामुके కాముకుఁడు; विस्तीर्णे విరివియైనది. -ला -లా, ఆంసీం हीरके వజ్రమణి. यवाग्वाम् జావ, सुरायाम् కల్లు.

तरालुः తరాలుః,ఉంపుంनौकाभेदे ఒక పడవ.

तर्किलः తర్కిలః, అంపుంचक्रमर्दे తగిరిస†.

तर्पिली తర్పిలీ. ఈంసీం पद्मचारिण्याम् మెట్టతామర†.

तर्षुल తర్షులః, అంత్రిం तृष्णायुक्ते ఆశగలది

तल्पलम् తల్పలమ్, అం నం गजपृष्ठवंशे ఏనుఁగు-వెన్నెముక.

ताडुलः తాడులః,అంపుంताडके కొట్టెడివాఁడు.

तातल తాతలః, అంపుం रोगे వ్యాధి, पाके వంటకము; लोहकूटे ఇనుపదాగలి, पितृसमाने తండ్రివంటివాఁడు. త్రిం तप्ते కాలినది, కాఁచినది.

ताम्बूलम् తామ్బూలమ్, అంనంनागवल्लीदले తమలపాకు क्रमुके పోఁక; पूजाद्रव्यभेदे ఒక పూజాద్రవ్యము, वीटिकायाम् తమ(ము)లము, తమ్మ(మ్మ)లము, పన్నెము, పన్నెరము, పళ్యము, బాగాలు,వక్కలాకులు, విడియ,వి(వీ)డియము,వి(వీ)డెము, వి(వీ)ద్యము, వక్కాకు -ली -లీ. ఈం సీం ताम्बूलवल्ल्याम् తమలపాకుతీఁగె. న్ంత్రిం ताम्बूलविक्रेतरि తాంబూల మమ్మెడివాఁడు. पुं जातिभेदे ఒక జాతి

तारलः తారలః, అంపుంविटे విటుఁడు, तरले తరల(మూ)ము.

तिजिल తిజిలః, అంపుం चन्द्रे చంద్రుఁడు.

तितिलम् తితిలమ్, అం నం मृण्मयपात्रभेदे ఒక మట్టిపాత్ర. तैतिले తైతిలకరణము; तिलपिष्टे నువ్వుపిండి.

तिन्तिली తిన్తిలీ, ఈంసీం चिञ्चायाम् చింత†.

तिन्दुल తిన్దులః, అంపుం तिन्दुके తుమ్మికి†.

तुण्डिल తుణ్డిలః,అంత్రింతున్దిని 'తున్దీ' మూ॥ मुखरे 'అబద్ధముఖః' మూ

तुन्दिलः తున్దిలః,అంత్రింతున్దిని 'తున్దీ' మూ

तुमुलम् తుములమ్, అం నం व्याकुले रणे వ్యాకులమైన యుద్ధము प्रं रणसङ्कुले దొమ్మియుద్ధము. पुंकलिद्रुमे తాండ్రచెట్టు. త్రిం सङ्कुले క్రిక్కిరిసియున్నది.

तृणाम्लम् తృణామ్లమ్, అంనంलवणतृणे ఉప్పుగడ్డి†.

तृप(फ)लः -ला తృప(ఫ)లః -లా, అం ఆంప్సం त्रिफलायाम् 'త్రిఫలా' మూ

तृप्रालुः తృప్రాలుః, ఉం త్రిం तृप्रासहने దుఃఖమును సహింపలేనివాఁడు.

तृष्णालुः తృష్ణాలుః, ఉంత్రిం तृष्णायुक्ते ఆశగలవాఁడు.

तेजल. తేజలః, అంపుం कपिञ्जले కముఁజు.

तैतिल. తైతిలః, అంపుంदेवे వేలుపు; गण्डके ఖడ్గమృగము. నంకరణభేదే తైతిలకరణము.

तोडलम् తోడలమ్, అంనం तन्त्रभेदे ఒక తంత్రము. [అస్త్రము.

तोपलम् తోషలమ్, అంనం मुसले ముసల-

त्रपुलम् త్రపులమ్, అంనం रङ्गे తగరము.

त्रिकालम् త్రికాలమ్, अ॰न॰ भूतभविष्यद्वर्तमानकालेषु భూతభవిష్యద్వర్తమానకాలములు; प्रातर्मध्याह्नसायंकालेषु ప్రాతర్మధ్యాహ్నసాయంకాలములు त्रि॰ कालत्रयवर्तिनि ముక్కాలము(మువ్వేళ)లయందుండునది.

त्रिदलः త్రిదలః, अ॰ पु॰ बिल्वे మారేడు†. —ला —లా, आ॰सी॰ गोधापद्याम् చెప్పుతట్ట†.

त्रिफला —ली త్రిఫలా —లీ, आ॰ ई॰ सी॰ आमलकीहरीतकीविभीतकीफलत्रये కరక తాడి ఉసిరికాయలు.

त्रिवलि —ली త్రివలి —లీ, इ॰ई॰स्त्री॰ उदरस्थवलित्रये కడుపుమీఁదిమూఁడుముడుతలు

त्रिवेला త్రివేలా, आ॰सी॰ त्रिवृति తెల్లతెగడ†.

त्रिशला త్రిశలా, आ॰ सी॰ अर्हन्मातृभेदे వర్ధమానునితల్లి.

त्रिशूलम् త్రిశూలమ్, अ॰ न॰ अस्त्रविशेषे ముమ్మొనవాలు. —ली —లీ, नृ॰पु॰ शिवे ముమ్మొనవాలుదాల్పు, శివుఁడు.

त्रिस्थली త్రిస్థలీ, ई॰ सी॰ काशीगयाप्रयागेषु కాశీగయాప్రయాగలు. [లామృతము.

त्रैफलम् త్రైఫలమ్, अ॰न॰औषधभेदे త్రిఫ

त्रोतलम् త్రోతలమ్, अ॰ न॰ तन्त्रभेदे ఒక తంత్రము. त्रि॰ स्खलद्वाक्ये తొట్రువడుచున్న మాటలుగలవాఁడు.

त्र्यङ्गुलम् త్ర్యఙ్గులమ్, अ॰ त्रि॰ अङ्गुलित्रयमिते మూఁడంగుళముల ప్రమాణముగలది. [अञ्जलित्रये మూఁడుదోసిళ్లు

त्र्यञ्जलम् —लि త్ర్యఞ్జలమ్ —లి, अ॰नृ॰न॰

ल ४ ల 4

तन्तिपालः తన్తిపాలః, अ॰पु॰गोमातृपालके గోమాతను పోషించువాఁడు; सहदेवे సహదేవుఁడు.

तन्तुशाला తన్తుశాలా, आ॰सी॰ तन्तुवयनगृहे సాలె (నేఁతనేసెడి) సాల.

तन्त्रिपालः తన్త్రిపాలః, अ॰ पु॰ सहदेवे సహదేవుఁడు.

तपस्स्थली తపస్స్థలీ, ई॰सी॰ काश्याम् కాశి

तरुतलम् తరుతలమ్, अ॰न॰ तरुमूले వృక్షమూలము. —वल्ली —వల్లీ, ई॰सी॰ जतूकायाम् కొఠింద†; बन्दायाम् బదనిక†

तलतालः తలతాలః, अ॰पु॰ वाद्यभेदे ఒక వాద్యము(కంజెర).

तलातलम् తలాతలమ్, अ॰न॰ अधोलोकभेदे ఒక అధోలోకము. [ఛందస్సు.

तविपुला తవిపులా, आ॰सी॰ छन्दोभेदे ఒక

तक्षशिला తక్షశిలా, आ॰ सी॰ भरतपुत्रस्य राजधान्याम् తక్ష(భరతునికొడుకు)రాజధాని.

ताम्रफल తామ్రఫలః, अ॰पु॰ अक्षोटे కొండగోఁగు†. —मूला —మూలా, आ॰ सी॰ कच्छुरायम् దూలగొండి†; यासे తీఁటకసింద†; लज्जालौ అత్తపత్తి†. —वल्ली—వల్లీ, ई॰सी॰ चित्रकूटादिदेशप्रसिद्धलताभेदे చిత్రకూటాదిదేశప్రసిద్ధమైన ఒక లత, मञ्जिष्ठायाम మంజిష్ఠ†.

तार्क्ष्यशैलम् తార్క్ష్యశైలమ్, अ॰ न॰ रसाञ्जने రసాంజనము. पु॰ गरुडाद्रौ గరుడాచలము.

तालमूली తాలమూలీ, ई॰सी॰मुसल्याम् నేలతాడు†.

तिक्तफलः తిక్తఫలః, अ॰पु॰ कतके చిల్ల†. —फला —ఫలా, आ॰ सी॰ षड्भुजायाम् 'షడ్భుజా' నూ॥ यवतिकायाम् పద్మము†; वार्ताक्याम् ముండ్లములక†. —वल्ली —వల్లీ, ई॰सी॰ मूर्वायाम् చాఁగ†.

तिमिङ्गल తిమిఙ్గలః, अ॰पु॰ महामीनभेदे తిమి(మా)ని మ్రింగెడు చేఁప.

तिलशैलः తిలశైలః, अ॰पु॰दानभेदे నువ్వుల కొండ, ఒక దానము.

तिष्यफला తిష్యఫలా, आ॰सी॰ आमलक्याम् ఉసిరిక†.

तीव्रज्वाला తీవ్రజ్వాలా, आ॰सी॰ धातक्याम् ఆరె†.

तीक्ष्णतैलम् తీక్ష్ణతైలమ్, अ॰न॰ मद्ये కల్లు; स्नुहीक्षीरे జెముడుపాలు; सर्जरसे సజ్జరసము. –फलः –ఫలః, अ॰पु॰ तुम्बुरौ తుంబురు† –मूल. –మూలః, अ॰पु॰ शिग्रौ మునగ† [విప్పు

तुषानल తుషానలః, अ॰पु॰ तुषाग्नौ ఉముక

तूलनालिः –ली తూలనాలిః –లీ, इ॰ई॰सी॰ पिञ्जिकायाम् ఏకు. [ఒక గడియారము

तुर्यगोलः తుర్యగోలః, अ॰पु॰ घटीयन्त्रभेदे

तु(तू)लिफला తు(తూ)లిఫలా, आ॰ सी॰ शाल्मलौ బూరుగు†. ['తూష్ణీకః చూ

तूष्णीशील. తూష్ణీంశీలః, अ॰त्रि॰ तूष्णीके

तृणपुली తృణపులీ, ई॰सी॰ चञ्चायाम् గడ్డిబొమ్మ.

–शूली –శూలీ, ई॰सी॰ लताभेदे ఒకలత

तेज फल. తేజఃఫలః, अ॰पु॰ श्वेतसर्षपे తెల్లావాలు†, गन्धफले గంధఫలము†.

तैलफलः తైలఫలః, अ॰पु॰ इङ्गुद्याम् గార†

–माली –మాలీ, ई॰सी॰ वर्त्याम् వత్తి

–वल्ली –వల్లీ, ई॰सी॰ शतावर्याम् పిల్లిపీచర.

तैलिशाला తైలిశాలా, आ॰सी॰ तैलनिष्पीडनगृहे నూనెతీయు(గానుగ)సాల.

तोयफला తోయఫలా, आ॰सी॰ इर्वार्यौ దోస†.

–वल्ली –వల్లీ, ई॰सी॰ कारवेल्ले కాకర†.

त्रिकशूलम् త్రికశూలమ్, अ॰न॰ वातजातव्यथाभेदे నడుమునొప్పి. [ఒక సాలెపురుగు

त्रिमण्डला త్రిమణ్డలా, आ॰सी॰ लूताभेदे

ल-सं॰प्र॰ ల-సం ప్ర

तरुणीकटाक्षमाल. తరుణీకటాక్షమాలః, अ॰पु॰ तिलके బొట్టుగు†. [लायाम् పెద్దయేలకి†.

ताडकाफलम् తాడకాఫలమ్, अ॰न॰ स्थूलै-

ताम्बूलवल्ली తామ్బూలవల్లీ, ई॰सी॰ ताम्बूल्याम् తమలపాకుతీగె.

तारतण्डुलः తారతణ్డులః, अ॰पु॰ धवलयावनाले తెల్లజొన్నలు†; तद्भेदे మొక్కజొన్నలు†. –विमला –విమలా, आ॰ सी॰ तारमाक्षिके ఱాతివెండి.

तारामण्डल తారామణ్డలః, अ॰ पु॰ ईश्वरमण्डपभेदे రాజమండపవిశేషము.

तालमर्दलः తాలమర్దలః, अ॰पु॰ वाद्यभेदे కంజెర, ఒక వాద్యము. [ल्याम् పిప్పలి†.

तिक्ततण्डुला తిక్తతణ్డులా, आ॰सी॰ पिप्प-

तिमिङ्गिलगिल తిమిఙ్గిలగిలః, अ॰पु॰ महत्तमेमत्स्यभेदे తిమింగలమును మ్రింగెడిచేప.

तिलाङ्कितदलः తిలాఙ్కితదలః, अ॰पु॰ तैलकन्दे నూనెకంద†. [ल्याम् పిప్పలి†.

तीक्ष्णतण्डुला తీక్ష్ణతణ్డులా, आ॰सी॰ पिप्प-

तुन्दिलफला తున్దిలఫలా॰ आ॰सी॰ त्रपुष्याम् 'త్రపుషీ' చూ॥ [వరిదెగడ్డ†.

त्रिकोणफलम् త్రికోణఫలమ్, अ॰न॰ शृङ्गाटके

त्रिपुटीफल త్రిపుటీఫలః, अ॰पु॰ एरण्डे ఆముదము†. [మాలకంద†.

त्रिशिखिदला త్రిశిఖిదలా, आ॰सी॰ मालकन्दे

व २ వ 2

तजवी తజ్వీ, ई॰सी॰ हिङ्गुपत्र्याम् ఇంగువ†.

तत्त्व(त्व)म् తత్త్వ(త్వ)మ్, अ॰न॰ विलम्बितनृत्यगीतवाद्यलये మెల్లఁగా చేయఁబడిన నృత్యము గీతము వాద్యము; पञ्चविंशतौ ఇరువదియైదు. स्वभावे స్వభావము; याथार्थ्ये యథార్థస్థితి; स्वरूपे స్వరూపము; ब्रह्मणि బ్రహ్మము; वाद्यभेदे ఒక వాద్యము; ब्रह्मभावे బ్రహ్మభావము, ब्रह्मण. याथात्म्ये బ్రహ్మము యొక్క యథార్థస్వరూపము, मनसि మనస్సు; वस्तुनि వస్తువు, अद्वयज्ञाने ద్వైతవర్జితమైన జ్ఞానము; साङ्ख्यप्रसिद्धप्रकृत्यादिषु पञ्चविंशतिपदार्थेषु సాంఖ్యులు వచించిన ప్రకృతి మున్నగు 25 తత్త్వములు (ప్రధానము లేక ప్రకృతి మహత్తత్త్వము

అహంకారము పంచభూతములు జ్ఞానేంద్రి
యపంచకము కర్మేంద్రియపంచకము పంచ
ప్రాణములు అంతఃకరణము పురుషుఁడు):
त्रिगुणे మూఁడుగుణములు, सर्वस्मिन् दृश्ये
बाध्यमानेऽपि तद्बाधाविष्ठानत्वेन स्वयम-
बाध्यमाने अनारोपिते स्वरूपे సమస్తదృశ్య
ములు బాధింపఁబడినను (మటుమాయమై
నను) దాని కధిష్ఠానమై శేషించునదియును
అకల్పిత(స్వతస్సిద్ధ)మును అగు స్వరూ
పము, బ్రహ్మపదార్థము, నిజరూపము.

तद्वत् తద్వత్, अव्यं तत्प्रकारे అట్లే, అప్ర
కారము. तं त्रिं तेन युते అదిగలది.

तन्वि తన్విః, इं सीं तन्वी 'తన్వీః' చూ

तन्वी తన్వీ, ईं सीं सालपर्ण्याम् ముయ్యాకు
పొన్న†: छन्दोभेदे ఒక ఛందస్సు कृशा-
ङ्गयाम् పలుచనిశరీరముగలది

तावत् తావత్, अव्यं साकल्ये అంతయు.
अवधौ మేర, అంతవఱకు; पक्षान्तरे మఱి
యొకపక్షము; रणे యుద్ధము; तदा అప్పుడు,
माने అంత; अधिकारे అధికారము; अव-
धारणे నిర్ధారణము, प्रशंसायाम् ప్రశంస.

तावान् తావాన్, तं त्रिं तत्परिमाणयुक्ते అంత
వాఁడు అంతటిది.

तिल्व తిల్వః, अं पुं लोध्रे లొద్దుగు†.

तीव తీవ, धां (तीवति) स्थौल्ये లావగుట.

तुर्वी తుర్వీ, धां (तूर्वति) हिंसायाम् హింస.

तुविः తువిః, इं सीं तुम्ब्याम् 'తుమ్బీ' చూ

तेवृ తేవృ, धां (तेवते) देवने క్రీడించుట.

त्रिवृत् త్రివృత్, तं पुं यज्ञे యజ్ఞము. सीं
त्रिवृतायाम् తెల్లతెగడ†. त्रिं त्रिवृते 'త్రి
వృతః' చూ॥

त्र्यविः త్ర్యవిః, इं पुं सार्धवत्सरवत्से ఏఁడాది
యునరకోడెదూఁడ.

त्र्यवी త్ర్యవీ, ईं सीं सार्धवत्सरवत्सायाम्
ఏఁడాదియునరపెయ్య.

व ३ వ 3

तडि(डि)त्वान् తటి(డి)త్వాన్, तं पुं मेघे
మేఘము; मुस्तके తుంగముస్తె†.

तत्त्ववित् తత్త్వవిత్, दं त्रिं याथार्थ्यवेत्तरि
యథార్థస్వరూపమును(ఉన్నదానినిఉన్నట్లు)
గుర్తించినవాఁడు. [విధముగా ఉండుట.

तथात्वम् తథాత్వమ్, अं नं तथाभूतत्वे ఆ

तथैव తథైవ, अव्यं तद्वदेवेत्यर्थे దానివలెనే,
అట్లె, అలాగే. [లము, అప్పుడు.

तदात्वम् తదాత్వమ్, अं नं तत्काले తత్కా-

तद्भाव తద్భావః, अं पुं तस्य असाधारणे
धर्मे దా(వా)ని అసాధారణధర్మము, तद्रू-
पप्राप्तौ తత్స్వరూపప్రాప్తి [నెల్లికూర†.

तनुत्वक् తనుత్వక్, चं पुं क्षुद्राग्निमन्थे సన్న

तपस्वी తపస్వీ, नं त्रिं तापसे తపస్సుచేయు
వాఁడు, తపసి; तपोयुक्ते తపస్సుగలవాఁడు;
अनुकम्प्ये జాలిపొందఁదగినవాఁడు, दीने
దీనుఁడు. पुं नारदे నారదుఁడు, मत्स्यभेदे
ఒక చేఁప, घृतकरञ्जे నెమిలియడుగు†.

तरस्वान् తరస్వాన్, तं त्रिं वेगवति వడి
గలవాఁడు, रोगिणि రోగి. -स्वी -స్వీ, नं
पुं गरुडे గరుత్మంతుఁడు; वायौ గాలి.
त्रिं वेगगामिनि వేగముగలవాఁడు; शूरे
శూరుఁడు. [బడినవాఁడు.

तस्थिवान् తస్థివాన్, सं त्रिं स्थितिमति నిలు

ताण्डवम् తాణ్డవమ్, अं पुं उद्धतनृत्ये ఉద్ధత
కరణాంగవిక్షేపమైఆరభటీవృత్తిప్రధానమైన
నాట్యము,पुंनृत्ये పురుషుఁడుచేసెడినృత్యము,
नृत्ये నృత్యము, त्रिलघुनि 'త్రిలఘు' చూ॥
तृणभेदे ఒక గడ్డి.

तानवम् తానవమ్, अं नं तनुत्वे కృశించుట,
సన్నగిలుట, పలుచనగుట.

तान्तवम् తాన్తవమ్, अं त्रिं तन्तुनिर्मिते
దారములతో చే(నే)సినది; वस्त्रे వస్త్రము.

तार्क्वम् తార్క్వమ్, अं॰त्रि॰ तर्कुविकारे తర్కు(కదురు)వికారము.
तितउः తితఉః, उ॰पुं॰ क्षुद्रच्छिद्रसमोपेते चालने (चालन्याम्) జల్లి, జల్లెడ. नं॰छत्रे గొడుగు. [పెక్కు బెజ్జములుగలది
तुन्नवान् తున్నవాన్, त्॰ त्रि॰ बहुरन्ध्रयुते
तुर्यवाट् తుర్యవాట్ ह्॰पुं॰ चतुर्वर्षे पशौ నాలుగేండ్లయీడుగల పశువు
तेजस्वान् తేజస్వాన్, त्॰त्रि॰ तेजोयुक्ते 'తేజస్వి' చూ
तेजस्वी తేజస్వీ, न्॰ } त्रि॰ तेजोयुक्ते
तेजोवान् తేజోవాన్, त्॰ } తేజస్సుగలవాఁడు
तेजोह्वा తేజోహ్వా, आं॰स्त्री॰ ज्योतिष्मत्याम् ఎక్కుడుతీఁగె.
त्रिखट्वम् –ट्वी త్రిఖట్వమ్ –ట్వీ, अं॰ईं॰ न॰ खट्वात्रये మూఁడుమంచములు
त्रिदिवः త్రిదివః, अं पुं॰ स्वर्गे స్వర్గము न॰ आकाशे ఆకాశము; सुखे సుఖము. –वा –వా, आं॰स्त्री॰ नदीभिदि ఒక నది.
त्रिभाव. త్రిభావః, अं॰त्रि॰ त्रैकालिके 'త్రైకాలికః' చూ॥ [వేదిక.
त्रिस्तावा త్రిస్తావా, आं स्त्री॰ वेदिभेदे ఒక
त्र्याहावः త్ర్యాహావః, अं पुं॰ देशभेदे ఒక దేశము. ['గుడత్వక్' చూ
त्वक्स्वाद्वी త్వక్స్వాద్వీ, ईं॰स्त्री॰ गुडत्वचि
त्रिलव త్రిలవః,अं॰पुं॰ तृतीयांशे మూఁడవ భాగము.

त - सं॰ प्र॰ త - సం ప్ర

तत्त्वभावः తత్త్వభావః, अं॰पुं॰ नेतिनेत्यादिश्रुतिनिर्दिष्टे विदिताविदिताभ्यामन्यस्मिन् अद्वयस्वभावे "ఇదికాదు ఇదికాదు" అని శ్రుతిచే నిర్వచింపఁబడినదియును తెలియఁబడినదానికంటెను తెలియఁబడనిదానికంటెనువేఱయినదియునయిన అద్వితీయబ్రహ్మభావము, స్వస్వరూపము.
तत्रभवान् తత్రభవాన్,त्॰त्रि॰पूज्ये పూజ్యుఁడు
तदनन्यत्वम् తదనన్యత్వమ్, अं॰नं॰ तदभिन्नत्वे దాని(బ్రహ్మము)కంటె వేఱుగున త్తేనిదిగా నుండుట; तयोर्भेदाभावे ఆ రెంటింట భేదములేమి.
तनुभव తనుభవః } अं॰ पुं॰ पुत्रे
तनूभ(द्भ)व తనూభ(ద్భ)వః } కొడుకు.
तन्तुपर्व తన్తుపర్వ, न्॰नं॰ श्रावणपूर्णिमायाम् శ్రావణీపూర్ణిమ. [అశోకము†.
ताम्रपल्लव. తామ్రపల్లవః, अं॰पुं॰ अशोके
तार्क्ष्यप्रसवः తార్క్ష్యప్రసవః,अं॰पुं॰सालेमద్ది†
तालुजिह्व. తాలుజిహ్వః, अं॰ पुं॰ कुम्भीरे మొసలి.
तिक्तपर्वा తిక్తపర్వా, न्॰स्त्री॰ हिलमोच्याम् చిలుకకూర†; गुडूच्याम्తిప్పతీఁగె†; मधुके అతిమధురము†; दूर्वायाम् గఱిక. –यवा –యవా, आं॰स्त्री॰ शङ्खिन्याम् కట్లతీఁగె†.
तिरोभाव తిరోభావః, अं॰पुं॰पिधाने మఱుఁగు, प्रलये ప్రళయము.
तीर्थदेव తీర్థదేవః, अं॰पुं॰ शिवे శివుఁడు.
तीर्थसेवी తీర్థసేవీ. न्॰पुं॰बके కొంగ.
तूष्णींभाव తూష్ణీంభావః,अं॰पुं॰ तूष्णींस्थितौ ఊరకుండుట.
तृणोद्भव· తృణోద్భవః, अं पुं॰ नीवारे నివ్వరి†· तृणाग्नौ గడ్డినిప్పు. [అంగిరస్సు.
तोरश्रवा తోరశ్రవాః, स्॰पुं॰ अङ्गिरोमुनौ
तौम्बुरवी తౌమ్బురవీ, न्॰पुं॰ तुम्बुरुप्रोक्तशाखाध्येतरि తుంబురు ప్రోక్తమైన శాఖను చదివినవాఁడు. [జ్ఞుఁడు.
त्रिकालवित् త్రికాలవిత్, द्॰पुं॰ सर्वज्ञे సర్వ
त्रिदिवोद्भवा త్రిదివోద్భవా, आं॰स्त्री॰ स्थूलैलायाम् పెద్దయేలకి†, गङ्गायाम् గంగ.
त्रिपुरभैरवी త్రిపురభైరవీ,ईं॰स्त्री॰त्रिपुराख्यदेवीभेदे త్రిపుర, దేవి.

त्रैशङ्कव త్రైశఙ్కవః, అ०पु० हरिश्चन्द्रे హరిశ్చంద్రుడు.

श - सं०प्र० శ - సం ప్ర

तत्त्वदर्शी తత్త్వదర్శీ, न०त्रि० वस्तुयाथात्म्यदर्शनशीले వస్తువు యొక్క యథార్థస్వరూపమును దర్శించు స్వభావముగలవాఁడు.

तरशः తరశః, अ०त्रि० तरयुक्ते చెల్లుగలది.

तादृशः తాదృశః, अ०त्रि० तथाविधे అటువంటివాఁడు అటులఁగనఁబడునది.

तालिशः తాలిశః, अ०पु० शैले కొండ.

तालीशम् తాలీశమ్, अ०न०तालीशपत्रे తాళీసపత్రి(పత్రి)†, भूधात्र्याम् నేలయుసిరిక†.

तिग्मांशुः తిగ్మాంశుః, उ०पु० उष्णरश्मौ సూర్యుఁడు.

तिणिशः తిణిశః, अ०पु० लोध्रे లొద్దుగు†

तिनिश తినిశః, अ०पु० रथद्रौ నెమ్మి†.

तिन्दिशः తిన్దిశః, अ०पु० टिण्डिशे 'టిణ్డిశః' చూ

तिलश తిలశః, अव्य० तिलं तिलं कृत्वेत्यर्थे దుగ్గుదుగ్గుగా కొంచెకొంచెముగా.

तुङ्गीशः తుఙ్గీశః, अ०पु० कृष्णे కృష్ణుఁడు. शिवे శివుఁడు, सूर्ये సూర్యుఁడు; चन्द्रे చంద్రుఁడు. [बिम्बिकायाम् దొండ†.

तुण्ड(ण्डि)केशी తుణ్డ(ణ్డి)కేశీ, ई० स्त्री०

तुलाकोशः తులాకోశః, अ०पु० मानदण्डभेदे ఒక కొలతబద్ద, तुलया परीक्षणे త్రాసుతో పరీక్షించుట. [సమసమముగా.

तुल्यशः తుల్యశః, अव्य० तुल्यं तुल्यमित्यर्थे

तुश తుశ, धा० (तोशते) वधे చంపుట.

तुहिनांशुः తుహినాంశుః, उ० पु० हिमांशौ చంద్రుఁడు.

तेजसाराशिः తేజసాంరాశిః,इ०पु०सूर्ये వెలుఁగులమొత్తము, సూర్యుఁడు.

तोयेशः తోయేశః,अ०पु०अप्पतौ వరుణుఁడు.

न० शतभिषायाम् శతభిష , पूर्वाषाढायाम् పూర్వాషాఢ*.

त्रय (त्रि)पञ्चाशत् త్రయః (త్రి) పఞ్చాశత్, त्० स्त्री० त्र्यधिकपञ्चाशत्सङ्ख्यासंख्येययोः 53 ఈ సంఖ్యగలది. –श –శః, अ०त्रि० तत्सङ्ख्यापूरणे ఏఁబదిమూఁడవది.

त्रयश्(त्रि)चत्वारिंशत् త్రయశ్(త్రి)చత్వారింశత్, त्०स्त्री० सङ्ख्यासङ्ख्येययो 43 ఈ సంఖ్యగలది.

त्रयस्त्रिंशत् త్రయస్త్రింశత్, त्० स्त्री० संख्यासंख्येययोः 33 ఈ సంఖ్యగలది

त्रयोदश త్రయోదశ, न०त्रि० सङ्ख्यासंख्येययो 13 ఈ సంఖ్యగలది. –दश –దశః, अ०त्रि० तत्सङ्ख्यापूरणे పదుమూఁడవది. –दशी –దశీ, ई०स्त्री० तिथिभेदे ఒక తిథి. –विंशः –వింశః, अ० त्रि० त्रयोविंशतिसंख्यापूरणे ఇరువదిమూఁడవది.

त्रिंशः త్రింశః,अ०त्रि०त्रिंशत्तमे ముప్పదవది.

त्रिंशत् త్రింశత్, त्०स्त्री० संख्यासंख्येययोः ముప్పది

त्रिंशांशः త్రింశాంశః, अ०पु० राशे त्रिंशत्तमे अंशे లగ్నములో ముప్పదవభాగము.

त्रिंशी త్రింశీ, न०त्रि०त्रिंशत्के 'త్రింశత్కమ్' చూ॥ [మూఁడు కొరడాదెబ్బలు.

त्रिकशम् త్రికశమ్, अ० न० कशाघातत्रये

त्रिकालदर्शी త్రికాలదర్శీ,न०त्रि० सर्वज्ञे సర్వజ్ఞుఁడు. पु० ऋषौ ఋషి.

त्रिदशः త్రిదశః, अ०पु० जीवे జీవుఁడు. ब० देवेषु పదుల్గవని పెద్దలు, దేవతలు.

त्रिदशाङ्कुश త్రిదశాఙ్కుశః, अ०पु० वज्रे వజ్రము. [ఇంద్రుఁడు; देवे దేవత.

त्रिदिवाधीश త్రిదివాధీశః, अ० पु० इन्द्रे

त्रिदिवेशा త్రిదివేశాః,अ०पु०ब०देवेषु దివిలు కావులు, దేవతలు. [सूर्ये సూర్యుఁడు.

त्रिलोकेशः త్రిలోకేశః, अ०पु०विष्णौ విష్ణువు:

त्रिशुक् త్రిశుక్, చ॰పు॰ धर्मे ధర్మము. तापत्रये తాపత్రయ(మూ)ము.

त्रिस्पृशा త్రిస్పృశా, ఆ॰సీ॰ एकादशीभेदे ద్వాదశీత్రయోదశీ (ఈ రెండు) తిథులతోఁ గూడిన ఏకాదశి; द्वादशीभेदे మూఁడు రోజులతో సంబంధముగల ద్వాదశి.

त्रुटिश త్రుటిశః, అవ్యం॰ त्रुटिस्त्रुटिरित्याद्यर्थे త్రుటిత్రుటిగా కొంచెకొంచెముగా.

त्रैशम् త్రైంశమ్, అ॰న॰ ब्राह्मणभेदे ముప్పది యధ్యాయములు గల ఒక బ్రాహ్మణము.

त्र्यंशः త్ర్యంశః, అ॰పు॰ तृतीये अंशे మూఁడవభాగము, त्रिगुणिते अंशे త్రిగుణితమైన అంశము.

त्र्यहस्पर्शः త్ర్యహస్పర్శః, అ॰ప్ర॰ दिनक्षये దినక్షయము; अवमतिथौ 'అవమతిథిః' చూ

–स्पृशः –స్పృశః, అ॰పు॰ त्रिद्युस्पृशि 'త్రిద్యుస్పృక్' చూ॥ [వాఁడు.

त्वादृशः త్వాదృశః, అ॰త్రి॰ त्वत्सदृशे నీవంటి

त्विषामीशः త్విషామీశః, అ॰పు॰ त्विषाम्पतौ సూర్యుఁడు.

ष-सं॰प्र॰ ష-సం ప్ర।

तत्पुरुषः తత్పురుషః, అ॰పు॰ तदधिष्ठातृदेवे దాని కధిష్ఠానదేవత; समासविशेषे ఉత్తర-పదార్థప్రధానమగు నొకసమాసము; रुद्रभेदे ఒక రుద్రుఁడు. [దివ్య(మూ)విశేషము.

तप्तमाषः తప్తమాషః, అ॰పు॰ दिव्यभेदे

तरीषः తరీషః, అ॰పు॰ नावि ఓడ; समर्थे సమర్థుఁడు; बोधे జ్ఞానము; शोभनाकारे మేలె సొగసైన పడవ, स्वर्गे స్వర్గము; व्यवसाये ప్రయత్నము, समुद्रे సముద్రము.

–प्र॰ करीषे 'కరీషః' చూ॥ –षी –షీ, ఈ॰సీ॰ इन्द्रकन्यायाम् ఇంద్రునికన్యక.

तर्षः తర్షః, అ॰పు॰ अभिलाषे కోరిక; पिपासायाम् దప్పి; उडुपे తెప్పకొయ్య, समुद्रे సముద్రము.

तविषः తవిషః, అ॰పు॰ स्वर्गे స్వర్గము; समुद्रे సముద్రము, शक्ते సమర్థుఁడు, व्यवसाये ప్రయత్నము; शोभनाकृतौ సుందర రూపము; మేలె పడవ; सुवर्णे బంగారు.–षी –షీ, ఈ॰సీ॰ नद्याम् నది; भूमौ భూమి; देव(इन्द्र)कन्यायाम् దేవ(ఇంద్ర)కన్య.

तस्थुषी తస్థుషీ, ఈ॰సీ॰ स्थितिमत्याम् నిలఁబడిన మగువ

ताराभूषा తారాభూషా, ఆ॰సీ॰ रात्रौ రాత్రి.

तालुशोष తాలుశోషః, అ॰పు॰ तालुरोगभेदे ఒక దౌడతెగులు.

ताविष తావిషః, అ॰పు॰ तविषे 'తవిషః' చూ॥ –षी –షీ, ఈ॰సీ॰ तविष्याम् 'తవిషీ' చూ॥

तितीर्षु తితీర్షుః, ఉ॰త్రి॰ तरि(री)तुमिच्छौ తరింపఁ(దాఁటఁ)గోరినవాఁడు.

तिमिकोष తిమికోషః, అ॰పు॰ समुद्रे సముద్రము. [तरम्बुजे పుచ్చ†.

तिमिष. తిమిషః, అ॰పు॰ इर्वारौ దోస†,

तिरिष. తిరిషః, అ॰పు॰ शालिभेदे ఒక వరి†.

तुराषा(सा)ट् తురాషా(సా)ట్, హ॰పు॰ इन्द्रे ఇంద్రుఁడు [याम् వాయింట†.

तुलसीद्वेषा తులసీద్వేషా, ఆ॰సీ॰ बर्बरा-

तुलापुरुष తులాపురుషః, అ॰పు॰ महादानविशेषे ఒక మహాదానము, తులాభారము.

तुष తుష, ధా॰(तुष्यति) प्रीतौ సంతోషించుట.

तुष. తుషః, అ॰పు॰ कलिद्रुमे తాండ్ర†; धान्यादित्वचि ఉమక, ఊఁక, నూఁకపొట్టు, పొట్టు, ఉముక.

तूष తూష, ధా॰ (तूषति) तुष्टौ సంతోషము.

तृषा తృషా, ఆ॰సీ॰ कामकन्यायाम् కామునికన్య; आशायाम् ఆశ, पिपासायाम् దప్పి; लाङ्गल्याम् తటిగొట్టు†. ధా॰ (तृष्यति) पिपासायाम् దప్పి.

तैष తైషః, అ॰పు॰ पौषमासे పుష్యమాసము.

तैषी తైషీ,ई०सी०पुष्ययुक्तपूर्णिमायाम् పుష్య
మితో(గూడిన పూర్ణిమ.

तोषः తోషః, अ०पु० सन्तोषे సంతోషము.

त्रपुष(स)म् త్రపుష(స)మ్, अ०न० त्रपुषी-
फले త్రపుషీ(చూ)ఫలము, रङ्गे తగరము.

त्रपुषी త్రపుషీ, ई०सी० महेन्द्रवारुण्याम् పెద్ద
పా(వర†: कर्कटीभेदे ఒక దోస†.

त्रापुषम् త్రాపుషమ్, अ०त्रि० त्रपुषा निर्वृत्ते
తగరపువస్తువు.

त्रिदोषः త్రిదోషః, अ०पु० सन्निपाते సంని
పాతవ్యాధి. न० वातपित्तकफेषु వాతము
పిత్తము కఫము.

त्रिपु(पू)रुष. త్రిపు(పూ)రుషః, अ० पु०
भोगभेदे భోగవిశేషము. न० पित्रादिपुरुष
त्रये పితృపితామహప్రపితామహులు. त्रि०
पुरुषत्रयपरिमिते మూ(డువిలువులుగలది.

त्रिपुषा త్రిపుషా,आ०सी०कृष्णत्रिवृति నల్లతెగడ.

त्रिपौरुषम् త్రిపౌరుషమ్, अ०त्रि० त्रिपुरुष-
सम्बन्धिनि త్రిపురుష(చూ)సంబంధమైనది.

त्रिवर्षः త్రివర్షః, अ०त्रि० त्रिहायणे 'త్రిహా
యణః' చూ॥ न० वर्षत्रये మూ(డేండ్లు.

त्रीषु' త్రీషుః, उ०त्रि० इषुत्रयमितेस्थाने ఇషు
త్రయపరిమితమైన స్థానము. न० बाण-
त्रययुते चापे మూ(డుతూపులవిల్లు.

त्वग्दोषः త్వగ్దోషః॥अ०पु०कोठे ఎఱ్ఱపులుము

त्विष త్విష, धा० (त्वेषति -ते) दीप्तौ ప్రకా
శించుట.

त्विषा త్విషా, आ०सी० त्विषि 'త్విట్'చూ॥

त्विषिः త్విషిః, इ०पु० किरणे కిరణము.

स - सं० - प्र० స - సం ప్ర

तत्त्वन्यासः తత్త్వన్యాసః,अ०पु० न्यासभेदे
విష్ణుపూజాంగమైన న్యాసవిశేషము.

तनुरसः తనురసః, अ०पु० स्वेदे చెమట.

तन्तुनिर्यास తన్తునిర్యాసః,अ०पु०ताले తాడు†

तपसः తపసః, अ०पु० सूर्ये సూర్యు(డు;
चन्द्रे చంద్రు(డు; खगे పక్షి.

तप्तरहसम् తప్తరహసమ్, अ०न० तप्ते
रहस्थानभेदे తపించినఏకాంతస్థలవిశేషము.

तमसम् తమసమ్, अ०न० अन्धकारे చీ(కటి,
नगरे పురము, कूपे బావి. -सा -సా,आ०
सी० नदीभिदि ఒక నది.

तरसम् తరసమ్, अ०न० मांसे మాంసము.
त्रि० वेगिनि వడిగలది -सा -సా,अव्य०
शीघ्रे శీఘ్రము.

तसि తసి, धा० (तंसति -ते, तंसयति-ते)
अलङ्करणे అలంకరించుట.

तसु తసు, धा०(तस्यति)उपक्षये నశించుట;
उत्क्षेपे ఎగురవైచుట.

तापस తాపసః, अ०पु०दमनके దవనము†;
बके వక్కు-కొంగ. न० पत्रके లవంగము†.
त्रि०तपश्चरणशीले తపస్సుచేయుస్వభావముగ
లవా(డు,తాపసి,తాపసు(డు, तपोयुक्ते తపస్సు
గలవా(డు. -सा -సా,आ०सी०तपश्चरण-
शीलायाम् తాపసురాలు. -सी -సీ,ई०सी०
तपोयुक्तायाम् తపస్సుగల స్త్రీ.

तामस. తామసః, अ०पु० राहुसुते రాహువు
కొడుకు; सर्पे పాము; खले దుష్టు(డు; उलूके
గుడ్లగూబ; अहङ्कारे అహంకారము; मनु-
विशेषे తామసమనువు; अधर्माज्ञानावैरा-
ग्यानैश्वर्याभिधानेषु चतुर्षु बुद्धिधर्मेषु అధ
ర్మము అజ్ఞానము అవైరాగ్యము అనైశ్వ
ర్యము-అనెడి నాలుగు బుద్ధిధర్మములు.
त्रि० तमोगुणयुते తమోగుణముగలవా(డు;
तमःप्रधानगुणके తమఃప్రధానమైన గుణము
గలవా(డు; तमसाकृते తమోగుణకృతము;
तमस्सञ्जाते తమస్సువల(బుట్టినది. न०
अन्यायार्जितद्रव्ये అన్యాయముగా సంపాదిం
చిన సొమ్ము. -सी -సీ, ई०सी० तमि-
स्रायाम् కటికచీ(కటిగలరేయి; महाकाल्याम्

మహాకాళి: तमोगुणयुतायाम् తమోగుణము గల స్త్రీ; मास्याम् జటామాంసి†.

तामरसम् తామరసమ్, అం॰న॰ पद्मे పద్మము; ताम्रे రాగి; सुवर्णे బంగారు; छन्दोभेदे ఒక ఛందస్సు. -सी -సీ, ఈం॰सी॰ पद्मिन्याम् తామరతీఁగె†.

तिलरस తిలరసః, అం॰पु॰ तिलतैले అంటు నూనె, మంచినూనె, నువ్వులనూనె

तिलित्सः తిలిత్సః, అం॰पु॰ गोनसे కొండ చిలువ. [క్షారము.

तीक्ष्णरसः తీక్ష్ణరసః, అం॰पु॰ यवक्षारे యవ

तीक्ष्णायसम् తీక్ష్ణాయసమ్, అం॰న॰ शस्त्रायसे ఉక్కు. [ఒక గంధద్రవ్యము

तुङ्गरसः తుఙ్గరసః, అం॰पु॰ गन्धद्रव्यभेदे

तुङ्गीनास॰ తుఙ్గీనాసః అం॰पु॰ कीटभेदे ఒక పురుగు

तुलसी తులసీ, ఈం॰सी॰ वृक्षभेदे తొలసి, తొళసి, తులసి†; विष्णुप्रियायाम् విష్ణు ప్రియ, బృంద, తులసీదేవి.

तुस తుస, ధా॰ (तोसति) शब्दे ధ్వనిచేయుట.

तुसः తుసః, అం॰पु॰ तुषे ఊముక.

तृणासृक् తృణాసృక్, జ్॰న॰ तृणकुङ्कुमे తృణకుంకుమము†.

तैजसः తైజసః, అం॰त्रि॰ रजोगुणोत्पन्ने రజో గుణజనితము; तेजोजन्ये తేజోజనితము. पु॰ राजसाहंकारे రాజసాహంకారము, स्वप्नावस्थाभिमानिनि తైజసుఁడు, స్వప్నా వస్థాభిమాని; हिरण्यगर्भे హిరణ్యగర్భుఁడు న॰ लोहेषु లోహములు; घृते నేయి.

त्रप्सा త్రప్సా, ఆం॰सी॰ घनीभूतश्लेष्मादौ గడ్డకట్టిన కఫము మొ॥

त्रस త్రస, ధా॰ (त्रसति, त्रसयति -ते) धारणे ధరించుట, ग्रहणे తీసికొనుట, वारणे అడ్డగించుట; गतौ గతి.

त्रसः త్రసః, అం॰त्रि॰ जङ्गमे సంచరించెడి ప్రాణులు, वने అడవి.

त्रसि త్రసి, ధా॰ (त्रंसति॰ त्रंसयति -ते) కలఁత. [भाषायाम् పలుకుట.

त्रसी త్రసీ, ధా॰ (त्रस्यति॰ त्रसति) उद्वेगे

त्रास. త్రాసః, అం॰पु॰ भये భయము; मणि-दोषभेदे ఒక మణిదోషము.

त्रिदशावास త్రిదశావాసః, అం॰पु॰ स्वर्गे స్వర్గము; मेरौ మేరుగిరి.

त्रिदिवौकस త్రిదివౌకసః, అం॰पु॰ देवे వేలుపు.

त्रिवत्स త్రివత్సః, అం॰पु॰ त्रिहायने 'త్రిహా యనః' చూ

त्रिविष्टपसत् త్రివిష్టపసత్, త్॰पु॰ देवे వేలుపు.

त्रिस्रोतसी త్రిస్రోతసీ, ఈం॰सी॰ नदीभेदे ఒక నది. [వ్యాపింపఁబడినది.

त्वद्वसु త్వద్వసుః, ఉం॰त्रि॰ त्वया व्याप्ते నీచే

ह सं॰ प्र॰ హ - సం ప్ర

ततामह తతామహః, అం॰पु॰ पितामहे తండ్రి తండ్రి.

तथाहि తథాహి, అవ్య॰ निदर्शने దృష్టాంతము, प्रसिद्धमेवेत्यर्थे అది ప్రసిద్ధమే (యుక్తమే) కదా యనుట; उक्तार्थदृढीकरणे చెప్పిన యర్థమును దృఢపఱచుట.

तनु(नू)रुहम् తను(నూ)రుహమ్, అం॰न॰ शरीरलोम्नि ఒడలివెండ్రుకలు, पक्षिपक्षे పిట్టఱెక్క. पु॰ पुत्रे కొడుకు.

तन्तुविग्रहा తన్తువిగ్రహా, ఆం॰सी॰ कदल्याम् అరఁటి†. [దమముగలవాఁడు.

तप क्लेशसहः తపఃక్లేశసహః, అం॰त्रि॰ दान्ते

तमिस्रहा తమిస్రహా, న్॰पु॰ सूर्ये సూర్యుఁడు.

तमोपहः తమోపహః, అం॰ } पु॰ तमोघ्ने 'త

ततोहा తమోహా, న్॰ } మోఘ్నః' చూ॥

तरुरुहा తరురుహా, ఆం॰सी॰ वृक्षरुहायाम् బదనిక†.

तर्हि తర్హి, అవ్య॰ तस्मिन्काले అపుడు.

तिलस्नेहः తిలస్నేహః, అం॰पु॰ तैले నువ్వుల

మూనె.

तिहा తిహా,న్ం పుం రోగేవ్యాధిః व्रीहौధాన్యము; चापे విల్లు; सद्भावे సద్భావము ఉనికి.

तीरग्रहः తీరగ్రహః, అం పుం देशभेदे ఒక దేశము [ఉక్కు.

तीक्ष्णलोहम् తీక్ష్ణలోహమ్, అం నం शस्त्रायसे

तुर्यौही తుర్యౌహీ, ఈం సీం चतुर्वर्षगवि నాలు గేండ్ల ఆవు.

तुलाग्रग(ग्रा)हः తులాగ్రగ(గ్రా)హః, అం పుం तुलासूत्रे త్రాసు దారము.

तुषग्रहः తుషగ్రహః, అం పుం अग्नौ అగ్ని

तुहः తుహః, అం పుం छागे మేఁకపోతు

तुहिर् తుహిర్, ధాం (तोहति) अर्दने హిం సించుట.

तृह్ తృంహూ, ధాం(तृहति)हिंसायाम् హింస.

तृणग्राही తృణగ్రాహీ, న్ం పుం नीलरत्ने నీల మణి.

तृणसिंह తృణసింహః,అం పుం कुठारे గొడ్డలి.

तृन्ह తృన్హ, ధాం (तृहति)हिंसायाम् హింస.

तृषाहम् తృషాహమ్, అం నం जले నీరు —हा —హా, ఆం సీం मधुरिकायाम् పదాప (అతిమధురము)†. [हिंसायाम् హింస.

तृह తృహ, ధాం (तर्हयति —ते, तृणेढि)

तृहू తృహూ, ధాం(तृहति)हिंसायाम् హింస.

तोमरग्रहः తోమరగ్రహః, అం పుం तोमरास्त्रग्राहिणि తోమరాస్త్రమునుధరించినవాఁడు.

त्रिबाहुः త్రిబాహుః, ఉం పుం रुद्रानुचरभेदे రుద్రుని ఒక అనుచరుఁడు.

त्रियूहः త్రియూహః,అం పుం कपिलाश्वे కపిల వర్ణముగల గుఱ్ఱము.

त्रिलौही త్రిలౌహీ, ఈం సీం धातुत्रयघटितमुद्राभेदे మూఁడు లోహములతో నిర్మింపఁబడిన యొక నాణెము. [రోజులు.

त्र्यहम् త్ర్యహమ్, అం నం दिनत्रये మూఁడు

त्वग्दोषापहा త్వగ్దోషాపహా, ఆం సీం वाकुच्याम् కారుగచ్చ†.

क्ष - सं प्र క్ష - సం ప్ర

तुण्डुलपरीक्षा తణ్డులపరీక్ష, ఆం సీం दिव्यभेदे దివ్య(మా)విశేషము.

तपस्तक्ष తపస్తక్షః,అం పుం इन्द्रे ఇంద్రుఁడు.

तरक्ष. –क्षु, తరక్షః –క్షుః, అం ఉం పుం मृगादने చిఱుఁగి, చివ్వంగి, చివ్వఁగి, మెక ముతిండి, సివఁగి, సివ్వఁగి, సివంగి.

तक्षु తక్షుః, ఉం పుం तरक्षे సివంగి.

तक्ष తక్ష, ధాం (तक्षति) त्वचने చుట్టుకొనుట; तनूकरणे చెక్కుట.

तक्षः తక్షః, అం పుం रामानुजभरतसुते శ్రీ రాముని సోదరుఁడైన భరతునికొడుకు; राजधानीभेदे తక్షశిల; तनूकरणे చెక్కుట, संवरणे చుట్టుకొనుట. నం चित्रर्क्षे చిత్త.

तक्षा తక్షా, న్ం పుం तष्टरि 'తష్టా' చూ. चित्रर्क्षे చిత్త.

तक्षू తక్షూ,ధాం(तक्ष्णोति)तनूकरणे చెక్కుట.

तादृक्ष. తాదృక్షః, అం త్రిం तादृशे అట్టివాఁడు.

ताम्रवृक्षः తామ్రవృక్షః, అం పుం रक्तचन्दने ఎఱ్ఱచందనము†. कुलत्थे ఉలవలు†.

ताम्राक्षः తామ్రాక్షః,అం పుం कोकिले కోయిల.

तार्क्ष తార్క్షః, అం పుం कश्यपे కశ్యపుఁడు.

तार्क्षी తార్క్షీ, ఈం సీం पातालगरुड्याम् పాతాళ గరుడి†.

तितिक्षः తితిక్షః, అం త్రిం तितिक्षौ తితిక్షువు. —क्षा —క్ష, ఆం సీం सर्वदुःखसहने సమస్త కష్టములను సహించుకొనుట, ఓర్పు.

तितिक्षुः తితిక్షుః, ఉం త్రిం क्षमायुक्ते ఓర్పరి.

तुक्षः తుక్షః, అం త్రిం तोषयुक्ते సంతోషము గలవాఁడు. [బూరుగు†.

तूलवृक्ष తూలవృక్షః, అం పుం शाल्मलौ

तृणेक्षुः తృణేక్షుః, ఉం పుం बल्बजायाम् మొద వగడ్డి†.

तृक्ष తృక్ష, धा० (तृक्षति) गतौ గతి
तेजोवृक्षः తేజోవృక్షః, अं०पुं० क्षुद्राग्निमन्थे చిన్ననెల్లికూరచెట్టు.
त्रक्ष త్రక్ష, धा० (त्रक्षति) गतौ గతి.
त्रिचक्षुः త్రిచక్షుః, सं०पुं० त्र्यक्षे శివుఁడు.
त्रितक्षम् త్రితక్షమ్, अं०नं० तक्षत्रितये ముగ్గురు వడ్రంగులు. [విష్ణువు
त्रिदशाध्यक्ष త్రిదశాధ్యక్షః, अं०पुं० विष्णौ
त्रिपक्ष త్రిపక్షః, अं०पुं० तृतीये पक्षे మూఁడవపక్షము.
त्रिप्लक्ष. త్రిప్లక్షః, अं०पुं० देशभेदे ఒకదేశము.
त्र्यक्ष. త్ర్యక్షః, अं०पुं० त्रिनेत्रे 'త్రినేత్రః' చూ॥
त्वक्ष् త్వక్ష్, धा० (त्वक्षति) तनूकरणे చెక్కుట
त्वाचप्रत्यक्षम् త్వాచప్రత్యక్షమ్, अं०नं० स्पर्शज्ञाने స్పర్శజ్ఞానము. [వాఁడు.
त्वादृक्ष త్వాదృక్షః, अं०त्रिं० त्वादृशे నీవంటి

थ १ థ 1

थः థః, अं०पुं० पर्वते కొండ. त्रिं० भयत्रायके భయమునుండి కాపాడెడివాఁడు नं० मङ्गले శుభము; भये భయము. रक्षणे కాపాడుట; भक्षणे భక్షించుట; व्याधिभेदे ఒక వ్యాధి; भयचिह्ने వెలుపుగుఱుతు.
थम् థమ్, अव्यं० धर्मप्राप्तिकरे निर्मले बीजे పుణ్యప్రదము నిర్మలము నగు నొక బీజాక్షరము.

क క

थुथुक्कृत् థుథూక్కృత్, तं० स्त्री० होलिकायाम् హోలీపండుగ.

ड డ

थुड థుడ, धा०(थुडति)सवरणे చుట్టుకొనుట.

थ థ

थूथू థూథూ, अव्यं० थुत्कारे 'థు' అనుట.
थैथै థైథై, अव्यं० वाद्यानुकरणशब्दभेदे ఒక వాద్యానుకరణము, 'థైథై' అనుట.

न న

थुडनम् థుడనమ్, अं०नं० सवरणे చుట్టుకొనుట.

य య

थौणेय థౌణేయః, अं० पुं० स्थौणेये గంఠివనము, పచ్చాకు, మాచిపత్రి. त्रिं० स्थूणाहितादौ స్థూణా(చూ)హితము.

र ర

थुत्कार. థుత్కారః, अं०पुं० निष्ठीवनत्यागानुकरणशब्दे ఉమియుటననుకరించెడి యొక శబ్దము 'థు' అనుట.

व వ

थर्व థర్వ, धा० (थर्वति) चरणे చరించుట, గతి.
थुर्वी థుర్వీ, धा० (थूर्वति) हिंसायाम् హింస.

द १ ద 1

दः దః, अं० पुं० दयायाम् దయ; दाने దానము, दमे దమ(చూ)ము; शैले కొండ; दत्ते దత్తము, खण्डने ఖండించుట. त्रिं० दातरि దాత. नं० भार्यायाम् భార్య.

दत् దత్, త్ం॰పుం॰ दन्ते పల్లు.

दम् దమ్, అవ్యం॰ भार्यायाम् భార్యః पुष्टि-
श्रुद्धिकरे प्रियदर्शने बीजे పుష్టివృద్ధికలిగించు
వది ప్రియదర్శనమునగు నొకబీజాక్షరము.

दा దా, ఆం॰सी॰ खण्डने ఖండించుట; रक्षणे
రక్షించుట; शोधने శుద్ధిచేయుట, दाने ఈవి,
दले ఆకు; उपतापे రోగము; रक्षायाम् రక్ష
ణము.

दाञ् దాఞ్, ధాం॰ (ददाति, दत्ते) दाने ఇచ్చుట.

दाण् దాణ్, ధాం॰ (यच्छति) दाने ఇచ్చుట.

दाप् దాప్, ధాం॰ (दाति) लवने ఛేదించుట.

दाम् దామ్, అవ్యం॰ दत्तात्रेयबीजे దత్తాత్రేయ
బీజము.

दिक् దిక్, శ్ం॰ सी॰ (प्राच्यादि) दिशायाम्
దెస, అస, కద, కెలంకు, కెలను, చక్కటి,
చెఱంగు, వంక, వలంకు, వలంకువు, వలను,
దిక్కు; दन्तक्षतभेदे దంతక్షతవిశేషము,
एकदेशे ఏకదేశము, కొంతభాగము; चतुस्
(अष्ट, दश) सख्यासख्येययो నాలుగు(ఎని
మిది, పది) ఈ సంఖ్యగలవి, श्रोताधिष्ठा-
तृदेवताभेदे కర్ణేంద్రియమునకధిష్ఠానదేవత.

दीङ् దీఙ్, ధాం॰ (दीयते) क्षये నష్టమగుట.

दु దు, ధాం॰ (दवति) गतौ గతి. (दुनोति)
తపించుట, బాధ.

दुर् (दुस्) దుర్ (దుస్), అవ్యం॰ दु.खे దుఃఖము,
निषेधे నిషేధించుట, दुष्टे చెడ్డది; निन्दायाम्
నింద; ईषदर्थे కొంచెము; कृच्छ्रे కష్టము;
कृशे కృశించినది; असम्पत्तौ దారిద్ర్యము;
संकटे సంకటము; कोपे కోపము; दोषे
దోషము, दु खभावने దుఃఖమునుతలంచుట.

दूङ् దూఙ్, ధాం॰ (दूयते) परितापे ఖేదపడుట.

दृ దృ, ధాం॰ (दृणोति) हिंसायाम् హింస.

दृक् దృక్, శ్ం॰सी॰ दर्शने చూపు; ज्ञाने
జ్ఞానము; नेत्रे దృశి, కన్ను: द्वयो. రెండు;
त्रिं॰ दर्शके (द्रष्टरि) చూచునది, ज्ञातरि
తెలిసికొనునది; अध्यक्षे అధ్యక్షుఁడు.

दृङ् దృఙ్, ధాం॰ (द्रियते) आदरे ఆదరణ.

दृन् దృన్, అవ్యం॰ दृढार्थे దృఢముగా;
हिंसायाम् హింస.

दॄ దౄ, ధాం॰(दरति, दरयति) भये భయము.
(दृणाति) विदारणे చీల్చుట. (दीर्यति) विदारे
చీలుట.

देङ् దేఙ్, ధాం॰ (दयते) रक्षणे కాపాడుట.

दैप् దైప్, ధాం॰(दायति) शोधने శోధించుట.

दो దో, ధాం॰ (द्यति) अवखण्डने ఛేదించుట.

दोः దోః, స్ం॰ప్రం॰ बाहौ చేయి.

द्य ద్య, అవ్యం॰ हिंसायाम् హింస; प्रतिलोम्ये
ప్రతిలోమ(విలోమ)భావము; पादपूरणे పాద
పూరణము

द्यु ద్యు, ధాం॰(द्यौति) अभिगमने ఎదుర్కొనుట

द्युः ద్యుః, ఉం॰పుం॰ अग्नौ అగ్ని నం॰ आकाशे
ఆకాశము, दिने పగలు; स्वर्गे స్వర్గము.
అవ్యం॰ आकाशे ఆకాశము.

द्युत् ద్యుత్, త్ం॰పుం॰ किरणे కిరణము.

द्यूः ద్యూః, ఊం॰త్రిం॰ देवके క్రీడించువాఁడు.

द्यै ద్యై, ధాం॰(द्यायति) न्यक्करणे తిరస్కారము.

द्यौ ద్యౌః, ఓం॰వ్రం॰सी॰ स्वर्गे దివి, స్వర్గము;
आकाशे ఆకాశము. [పోవుట.

द्रा ద్రా, ధాం॰ (द्राति) कुत्साया गतौ పోతి

द्राक् ద్రాక్, అవ్యం॰ शीघ्रे శీఘ్రము.

द्रु ద్రు, ధాం॰ (द्रवति) गतौ గతి. (द्रुणोति)
अनुतापे పశ్చాత్తాపము; वधे చంపుట.

द्रु ద్రుః, ఉం॰పుం॰वृक्षे చెట్టు सी॰ गतौ గమ
నము; शाखायाम् చెట్టుకొమ్మ.

द्रू· ద్రూః, ఊం॰పుం॰ सुवर्णे బంగారము.

द्रूञ् ద్రూఞ్, ధాం॰(द्रूणाति, द्रूणोति, द्रूणुते,
द्रूणीते) हिंसायाम् హింస; गतौ గతి.

द्रै ద్రై, ధాం॰ (द्रायति) स्वप्ने నిద్ర.

द्वाः ద్వాః, ర్ం॰सी॰ द्वारे వాకిలి; उपाये ఉపా
యము, साधने సాధనము.

द्वि· ద్విః, अव्य॰ द्विवारक्रियादौ రెండుసార్లు (మాఱులు). [ద్వేషించువాఁడు

द्विट् ద్విట్, ष॰ त्रि॰ शत्रौ శత్రువు: द्वेष्टरि

द्रु द्వృ, धा॰(द्वरति) संवरणेచుట్టుకొనుట

द्वे ద్వే, इ॰म॰द्वि॰ द्विसंख्यासख्येययो. రెండు ఇద్దఱు స్త్రీలు.

द्वै ద్వై, अव्य॰ वितर्के వితర్కము, ఊహ

द्वौ ద్వౌ, इ॰ त्रि॰ द्वि॰ द्विसख्यासख्येययो దువ [ఇరు,ఈరు,జంట,దంట,దుగ,రెంచ, రెంట, రెండు] ఇద్దఱు [ఇరుగు(వు)రు, ఇద్వురు]

क २ క 2

दकम् దకమ్, अ॰न॰ उदके ఉదకము.

दाक. దాకః, अ॰पु॰ दातरि దాత. यजमाने యజమానుఁడు.

दिक्कः దిక్కః,अ॰पु॰विंशतिवर्षके गजे ఇరువదేండ్లయేనుఁగు; करभे ఏనుఁగుపిల్ల.

दिक्क దిక్కః, अ॰पु॰ उत्कुणशिशौనల్లిపిల్ల.

दृकम् దృకమ్, अ॰न॰ रन्ध्रे రంధ్రము

दौष्क· దౌష్కః, अ॰त्रि॰ बाहुभ्या चारिणि చేతులతో నడుచువాఁడు

द्रेक్ద్రేక్, धा॰ (द्रेकते) शब्दोत्साहयो ర్వనించుట ఉత్సాహము (వృద్ధి గర్వము)

द्रेक्कः ద్రేక్కః, अ॰पु॰ द्रेक्काणे ద్రేక్కాణ (మా)ము.

द्विक· ద్వికః, अ॰ पु॰ काके కాకి, कोके జక్కువ, द्वितीयके రెండవది न॰द्वये రెండు. त्रि॰ तद्युते రెండుగలది; वृद्ध्यादिना दीयमानद्विरूपकादिके शतादौ రెండు హెచ్చుగా వడ్డియిచ్చెడి మాఱు; द्वयो రెండు ఇద్దఱు

द्व्येकम् ద్వ్యేకమ్, अ॰त्रि॰ द्वौवा एकोवा इत्यर्थे ఒకటో రెండో.

क ३ క 3

दंशकः దంశకః, अ॰पु॰ दंशे 'దంశః' చూ॥

त्रि॰ दशनकर्तरि కఱచునది కొఱుకునది కాటువేయునది.

दष्ट्रिका దంష్ట్రికా, आ॰सी॰दष्ट्रायाम् కోఱపల్లు. —क —కః,अ॰त्रि॰तद्वति అదిగలది.

दधिका దధికా, आ॰सी॰ दग्धान्ने మాఁడు, మాఁడినయన్నము, మాఁడుబెక్కలు.

दण्डक దణ్డకః, अ॰पु॰ छन्दोमेदे ఒక ఛందస్సు శ్యామలాదండకము మొ॥ अल्पे दण्डे చిన్నకఱ్ఱ; देशमेदे ఒక దేశము. —का —కా, आ॰सी॰ अरण्यमेदे దండకారణ్యము, भूमिमेदे ఒక స్థానము.

दण्डिक· దణ్డికః,अ॰पु॰मत्स्यमेदे ఒకచేఁప. त्रि॰ दण्डिनि దండధారి. —का —కా, आ॰सी॰ हारमेदे ఒక హారము; रज्जौ త్రాడు.

दत्तक దత్తకః,अ॰पु॰पुत्रमेदेదత్తపుత్రుఁడు.

दत्तिक దత్తికః, अ॰त्रि॰ अल्पे दत्ते కొంచె మీయఁబడినది.

दन्तक. దన్తకః, अ॰पु॰ गिरिशृङ्गे పర్వత శిఖరము; गिरेस्तिर्यग्बहिर्गते पाषाणे కొండనుండి అడ్డముగా బైటికి వ్యాపించిన ఱాయి; नागदन्ते చిలుకకొయ్య, दन्तमार्जनासक्ते పలుదోముటయందు దాసక్తిగలవాఁడు; दन्ते దంతము.

दन्तिका దన్తికా, आ॰सी॰ दन्त्याम् దంతి†.

दमक· దమకః,अ॰त्रि॰ दमनकर्तरि అణఁచువాఁడు.

दम्भक·దమ్భకః,अ॰त्रि॰प्रतारकेవంచకుఁడు

दरक· దరకః, अ॰पु॰ भीरौ పిఱికి.

दर्पक దర్పకః,अ॰पु॰मन्मथे మన్మథుఁడు. त्रि॰दर्प(मोह)कारके మదింప(మోహింపఁ) జేయువాఁడు.

दर्वक. దర్వకః, अ॰पु॰ दर्व्याम् తెడ్డు.

दर्विका దర్వికా, आ॰सी॰ दर्व्याम् తెడ్డు; दार्विकायाम् బెండ†.

दर्शक· దర్శకః, अ॰त्रि॰ द्वाःस्थे ద్వారపాల

కుఁడు, दर्शयितरि చూపించువాఁడు; प्रवीणे నేర్పరి, द्रष्टरि చూచువాఁడు; प्रधाने ముఖ్యుఁడు.

दलिकम् దలికమ్, अ०न० काष्ठे కట్టె

दशकम् దశకమ్, अ०त्रि० दशसु పది; तद्गति పదిగలది.

दाडकः దాడకః, अ०पु० दन्ते పల్లు.

दाण्ड(ण्डि)कि. దాణ్డ(ణ్డి)కిః,इ०त्रि० आयुध-जीविसङ्घभेदे ఆయుధముబట్టి జీవించెడి ఒక సంఘము.

दाण्डिकः దాణ్డికః, अ०त्रि० दण्डधारणोपजीविनि కఱ్ఱ చేపట్టి జీవించువాఁడు.

दाधिकम् దాధికమ్, अ०त्रि० दधिसंस्कृते పెరుఁగుతో సంస్కరింపఁబడినది, ఆవద మొ॥ दध्ना संसृष्टे పెరుఁగుతోఁ గలసినది न० औषधभेदे ఒక మందు.

दानकम् దానకమ్, अ०न० कुत्सिते दाने నిందితమైన దానము.

दाम्भिकः దామ్భికః, अ०त्रि०दम्भयुते దంభముగలవాఁడు, बैडालव्रतिनि 'బైడాలవ్రతి' చూ॥ बके కొక్కెరకొంగ.

दायक. దాయకః, अ० त्रि० दातरि ఇచ్చువాఁడు, खण्डके ఖండించువాఁడు: दायादे దాయాదుఁడు.

दारकः దారకః, अ०पु० बालके బాలుఁడు; पुत्रे కొడుకు; ग्राम्यसूकरे ఊరఁబంది. त्रि० विदारके చీల్చువాఁడు.

दारिका దారికా, आ०सी०पुत्र्याम् కూఁతురు; बालिकायाम् బాలిక.

दारुकः దారుకః, अ०पु० श्रीकृष्णसारथौ శ్రీకృష్ణునిసారథి. न० देवदारुणि దేవదారు†

—का —కా, आ०सी० सालभञ्जिकायाम् కట్టెబొమ్మ.

दार्विका దార్వికా, आ०सी० गोजिह्वायाम् ఎద్దునాలుక,బెండ†, रसाञ्जने రసాంజనము.

दाविकम् దావికమ్, अ०त्रि०देविकानद्या जाते దేవికానదిలోఁ బుట్టినది.

दासिका దాసికా, आ०सी० दास्याम् దాసి, पीतझिण्ट्याम् పచ్చగోరింట†; वेश्याम् వేశ్య.

दाहकः దాహకః, अ० पु० अग्नौ అగ్ని: चित्रके చిత్రమూలము†. त्रि० दाहकर्तरि దహించునది.

दाहुक దాహుకః,अ०त्रि०दाहके దహించునది.

दाक्षकः దాక్షకః, अ०पु० दाक्षे 'దాక్షః' చూ

दिनकृत् దినకృత్, त्०पु० सूर्ये సూర్యుఁడు.

दिनिका దినికా, आ०सी० दिनभृतौ రోజుకూలి, దినబత్తెము.

दिवो(वौ)का. దివో(వౌ)కః, स्०पु० देवे వేలుపు: चातके వానకోయిల.

दीपकः దీపకః,अ०पु०रागभेदे దీపకరాగము. दीपे దీపము, खगग्राहिखगे పక్షులఁ బట్టెడి దీముపిట్ట: यवान्याम् అజమోద†, दीप्ये ఓమము†; वृत्तभेदे ఒక వృత్తము: अलङ्कारभेदे ఒక యలంకారము. त्रि० स्वपरप्रकाशके తనను ఇతరమునను ప్రకాశింపఁజేయునది. न ० कुङ्कुमे కుంకుమము.

दीपिका దీపికా, आ० सी० दीपे దీపము: क्षुद्रदीपे చిన్నదీపము: ग्रन्थभेदे గ్రంథవిశేషము (తర్కసంగ్రహవ్యాఖ్యానము బ్రహ్మసూత్రదీపిక ఉపనిషద్దీపిక మొ॥).

दीप्तकम् దీప్తకమ్, अ०न० सुवर्णे బంగారు.

दीप्तिक దీప్తికః, अ०पु०दुग्धपाषाणे పాల†.

दीप्यक దీప్యకః,अ०पु० अलंकारे అలంకారము; दीप्ये ఓమము†; मयूरशिखायाम् నెమలిసిగ†; रुद्रजटायाम् రుద్రజడ†, यवान्याम् అజమోద†.

दीर्घिका దీర్ఘికా. आ०सी० वाप्याम् నడబావి: जलाशये కోనేఱు. [బాయి.

दुग्धाङ्कः దుగ్ధాఙ్కః,अ०पु० शिलाभेदे పాలరాయి.

दुग्धिका దుగ్ధికా,आ०सी० क्षीराव्याम् చిఱు

పాంటి. युग्मफलायाम् 'యుగ్మఫలా' చూ॥
दुच्छक· దుచ్ఛకః, అం॰पुं॰मुरायाम् మురటి.
विहारायवकाशके విహారాదులకు వీలుగా నుండునది.
दुण्डुक: దుణ్డుకః, అం॰त्रिं॰ कुमतौ దుర్బుద్ధి.
दुम्बक: దుమ్బకః, అం॰पुं॰ मेषविशेषे ఒక పొట్టేలు. [మ్లేచ్ఛదేశము.
दुराक దురాకః, అం॰पुं॰ म्लेच्छदेशभेदे ఒక
दुस्तर्क: దుస్తర్కః, అం॰पुं॰शुष्कतर्के సారాంశములేని తర్కము. ['దూతీ' చూ॥
दूति(ती)का దూతి(తీ)కా, ఆం॰सी॰ दूत्याम्
दूलिका దూలికా, ఆం॰सी॰ नील्याम् నీలి.
दूषक: దూషకః, అం॰त्रिं॰ दूषणकर्तरि దూషించువాఁడు, खले దుష్టుఁడు. पुं॰ शाले ·जात्यन्तरे ఒక వరి.
दूषि(षी)का దూషి(షీ)కా, ఆం॰सी॰ नेत्रमले కంటిపుసి, तूलिकायाम् కుంచె.
दृष्टिकृत् దృష్టికృత్, తం॰त्रिं॰ दर्शके చూచువాఁడు. नं॰ स्थलपद्मे మెట్టతామర.
देवक: దేవకః, అం॰पुं॰ देवकीपितरि దేవకి తండ్రి; गन्धर्वपतिभेदे ఒకగంధర్వప్రభువు. त्रिं॰ क्रीडके క్రీడించువాఁడు. –की –కీ, ఈం॰ सी॰ श्रीकृष्णमातरि దేవకిదేవి, శ్రీకృష్ణుని తల్లి.
देविक: దేవికః, అం॰पुं॰ अनुकम्पिते देवदत्ते కనికరింపఁబడిన దేవదత్తుఁడు; धत्तूरे ఉమ్మెత్త. –का –కా,ఆం॰सी॰नदीभिदि ఒక నది. [सुमेरौ మేరుగిరి.
देवौक: దేవౌకః, సం॰नं॰देवस्थाने దేవళము:
देशक: దేశకః, అం॰त्रिं॰ उपदेशके ఉపదేశించువాఁడు.
देशिक: దేశికః, అం॰पुं॰ श्रीगुरौ శ్రీగురువు त्रिं॰ देशभवे దేశీయము; पथिके బాటసారి
देहकृत् దేహకృత్, తం॰त्रिं॰ देहकारके దేహజనకము (పంచభూతములు).

देहिका దేహికా,ఆం॰सी॰कीटभेदे చెదపురుగు.
दैनिक: దైనికః, అం॰त्रिं॰ दिनभवे పగటియందుఁ గలిగినది. –की –కీ, ఈం॰ सी॰ दिनिकायाम् 'దినికా' చూ
दैवक· దైవకః, అం॰पुं॰ देवे వేలుపు –की –కీ, ఈం॰सी॰ देवक्याम् దేవకి.
दैविकम् దైవికమ్, అం॰नं॰ दैवश्राद्धे దేవశ్రాద్ధము. त्रिं॰ दैवादागते దైవ(ప్రారబ్ధ)వశమునఁ గలిగినది. देवसम्बन्धिनि దేవతాసంబంధమైనది
दैशिकम् దైశికమ్, అం॰त्रिं॰ देशसम्बन्धिनि దేశమునకు సంబంధించినది, देशकृते దేశకల్పితము.
दैष्टिक· దైష్టికః,అం॰त्रिं॰ दैवादागते ప్రారబ్ధవశమునఁ గలిగినది; दैवप्रमाणके పురాకృతకర్మను ప్రమాణముగా నెంచువాఁడు.
दैहिक· దైహికః, అం॰त्रिं॰ देहसम्बन्धिनि దేహసంబంధమైనది.
दोधक: దోధకః,అం॰पुं॰वृत्तभेदे ఒకవృత్తము.
दोरक దోరకః,అం॰पुं॰वीणातन्त्रीबन्धनरज्जौ వీణతీఁగెల బంధించెడి త్రాడు.
दोलिका దోలికా, ఆం॰ सी॰ डोलिकायाम् 'డోలికా'చూ॥ यानभेदे పల్లకి; स्वेदनयन्त्रे మంగలము [అట్టు·
दोषक. దోషకః, అం॰पुं॰ अपूपविशेषे దోసె.
दोषिक: దోషికః, అం॰पुं॰ रोगे వ్యాధి.
दौहिकम् దౌహికమ్, అం॰त्रिं॰ नित्य दोहार्हे నిత్యము పిదుకఁదగినది.
द्यूतकृत् ద్యూతకృత్, తం॰पुं॰ द्यूतकरे జూదకాఁడు, జూదరి.
द्योतक· ద్యోతకః, అం॰त्रिं॰ प्रकाशके ప్రకాశిం(స్ఫురిం)పఁజేయునట్టిది.
द्रवक· ద్రవకః, అం॰त्रिं॰ पलायनशीले పాఱిపోవునట్టిది, क्षरणशीले జాఱిపోవునట్టిది.
द्रव्यक ద్రవ్యకః, అం॰त्रिं॰ द्रव्यहारके ద్రవ్య

మును హరించు నట్టిది, द्रव्य(आ)वाहके ద్రవ్యమును మోయు(పొందించు)నట్టిది.

द्रावकः ద్రావకః, అం పుం चन्द्रमणौ చంద్ర కాంతమణి; निपुणे నేర్పరి; घोषके చేఁదు బిఱ; विटे విటుఁడు; रसद्रव्यमेदे ద్రావకము. నం मधूच्छिष्टे మైనము: प्लीहमेषजे ప్లీహ రోగౌషధము. త్రిం हृदयग्राहिणि హృద యాకర్షకము; द्रवकारके ద్రవింపఁ(కరఁగ)ఁ జేయునది.

द्राविका ద్రావికా, ఆం స్త్రీం लालायाम् జొల్లు

द्रोणिका ద్రోణికా, ఆం స్త్రీం नील्याम् నీలి†.

द्रौणिकः ద్రౌణికః, అం త్రిం द्रोणवापक्षेत्रे తూమెఁడు విత్తులు విత్తఁదగిన పొలము; द्रोणेन क्रीते తూమెఁడిచ్చి కొన్న వస్తువు పుం कटाहे గోలెము.

द्रौहिकम् ద్రౌహికమ్, అం త్రిం नित्यं द्रोहार्हे నిత్యము ద్రోహింపఁదగినది.

द्वारकम् ద్వారకమ్, అం నం द्वारकायाम् ద్వారక పుం रविपार्श्वगान्तरे ఒక సూర్యపార్శ్వవర్తి.

द्वार(रि)का ద్వార(రి)కా, ఆం స్త్రీం पुरीविशेषे ద్వారకాపురి. [పొలుఁడు.

द्वारिक· ద్వారికః, అం త్రిం द्वा.स्थे ద్వార

द्विककुत् ద్వికకుత్, ద్రం పుం उष्ट्रे ఒంటె.

द्विनिष्कः ద్వినిష్కః, అం త్రిం निष्कद्वयक्रीते రెండుమాడలకుఁ గొన్న వస్తువు.

द्वीपिका ద్వీపికా, ఆం స్త్రీం नारायण्याम् పిల్లి పీచర†. [యందుండునది.

द्वैपकम् ద్వైపకమ్, అం త్రిం द्वीपभवे దీవి

द्व्यणुकम् ద్వ్యణుకమ్, అం నం परमाणुद्वयारब्धे రెండు పరమాణువుల కలయికచేత నేర్పడినట్టిది.

द्व्याढकः ద్వ్యాఢకః, అం త్రిం आढकद्वयस्य स्वस्मिन् समावेशके రెండుతూములుపట్టునది; तस्य अवहारके రెండుతూము లపహరించు వాఁడు; तस्य पाचके అంత వండెడివాఁడు

द्व्यात्मकः ద్వ్యాత్మకః, అం పుం द्विस्वभावे राशिमेदे ద్విస్వభావము గల రాశి.

द्व्याहिकः ద్వ్యాహికః, అం త్రిం दिनद्वयभवे ज्वरे రెండురోజులుండెడి జ్వరము.

क ४ క 4

दग्धकाक. దగ్ధకాకః, అం పుం द्रोणकाके బొంత కాకి. [ఝామకే కాల్చిన యిటికలాయి.

दग्धेष्ट(ष्टि)का దగ్ధేష్ట(ష్టి)కా, ఆం స్త్రీం

दण्डढक्का దణ్డఢక్కా, ఆం స్త్రీం वाद्यविशेषे నౌబతు, నగారా. [పెరుఁగుసంద్రము.

दध्युदकः దధ్యుదకః, అం పుం दधिसमुद्रे

दन्तवल्क· దన్తవల్కః, అం పుం दन्तावरक-चर्मात्मके मासमेदे పంటిచిగురు. –शङ्कुः –శఙ్కుః, ఉం పుం अस्त्रमेदे ఒక అస్త్రము.

दन्तालिका దన్తాలికా, ఆం స్త్రీం वल्गायाम् వాఁగె

दन्तुरकः దన్తురకః, అం పుం देशमेदे ఒక దేశము.

दन्दशूकः దన్దశూకః, అం పుం सर्पे పాము; राक्षसे రాక్షసుఁడు, नरकमेदे ఒకనరకము.

दमनक. దమనకః, అం పుం दमने దవనము†. నం वृत्तमेदे ఒక వృత్తము.

दर्दरीकम् దర్దరీకమ్, అం నం वाद्यमेदे ఒక వాద్యము

दर्वरीक· దర్వరీకః, అం పుం इन्द्रे ఇంద్రుఁడు; वायौ గాలి; वाद्यमेदे ఒక వాద్యము.

दलाढकः దలాఢకః, అం పుం करिकर्णे ఏనుఁగ చెవి, कुन्दे మొల్ల†, खाते కందకము, గుంట, गैरिके గేరూ, కావి; नागकेसरे నాగ కేసరము†, पृश्न्याम् తూఁటికూర†: फेने నురుఁగు, महत्तरे వాలపెద్దవాఁడు: वात्यायाम् వాయుసమూహము; शिरीषे దిరిసెన†; स्वयजाततिले తనంతన మొలచిన నువ్వు†.

दशनाङ्कः దశనాఙ్కః, అం పుం दन्तक्षते దంతక్షతము.

दशाढकी దశాఢకీ, ఈం స్త్రీం अर्धखार्याम्

పందుము. –निकः –నికః, अ०पु० दन्त्याम् దంతి†.

दशेर(रु)क దశేర(రు)కః,अ०पु० मध्यदेशे మధ్యదేశము. ब० मध्यदेशनिवासिषु మధ్యదేశనివాసులు. [విప్పురవ.

दहनोल्का దహనోల్కా, आ०सी० अग्निकणे

दारुणकम् దారుణకమ్, अ०न० मस्तकस्थरोगविशेषे మాద, ఒక శిరోవ్యాధి.

दार्दुरिकः దార్దురికః, अ०पु० कुलाले కుమ్మరి.

दार्ष्टान्तिकः దార్ష్టాన్తికః, अ०त्रि० उपमेये దృష్టాంతము ఉపమేయములతోఁ దెలుపఁబడెడి విషయము. [మాళవదేశము.

दाशेरकः దాశేరకః, अ० पु० मालवदेशे

दासेरकः దాసేరకః, अ०पु० उष्ट्रे ఒంటె; दासीपुत्रे దాసికొడుకు; धीवरे పల్లెవాఁడు.

दाक्षिणकः దాక్షిణకః, अ०त्रि० दक्षिणादानतत्परे దక్షిణలిచ్చుటయందాసక్తిగలవాఁడు; इष्टापूर्तेन चन्द्रलोकगामिनि ఇష్టాపూర్తముల చేత చంద్రలోకము బొందువాఁడు, तद्बन्धे వానికిఁ గలిగెడి బంధము.

दिक्करिका దిక్కరికా, आ०सी० नदीभिदि ఒక నది; युवत्याम् యువతి.

दिक्पालकाः దిక్పాలకాః, अ०पु०ब० इन्द्रादिषु ఇంద్రుఁడు అగ్ని యముఁడు నిరృతి వరుణుఁడు వాయువు కుబేరుఁడు ఈశానుఁడు.

दिनान्तकः దినాన్తకః, अ० पु० अन्धकारे చీఁకటి.

दिरिपकः దిరిపకః, अ०पु० कन्दुके బంతి

दिवान्धकी దివాన్ధకీ, ई०सी० गन्धमूष्याम् చుంచెలుక. [పాము

दिव्येलकः దివ్యేలకః, अ०पु० सर्पभेदे ఒక

दिव्योदकम् దివ్యోదకమ్, अ०न० खवारिणि 'ఖవారి' చూ॥ [సూర్యాదులంశము.

दीप्तांशकः దీప్తాంశకః, अ०पु० सूर्यादेरंशभेदे

दीर्घशूकः దీర్ఘశూకః, अ०पु० शालिभेदे రాజనాలు†. [తెల్ల మందారము†.

दीर्घालर्क దీర్ఘాలర్కః, अ०पु० श्वेतमन्दारे

दुग्धिनिका దుగ్ధినికా, आ०सी० रक्तापामार्गे ఎఱ్ఱయుత్తరేను†.

दुन्दुभिकः దున్దుభికః, अ०पु० कीटभेदे ఒక పురుగు. [అభిచార(మూ)ముసేయువాఁడు.

दुरिष्टकृत् దురిష్టకృత్, त्०पु० अभिचारकरे

दुर्नामकः దుర్నామకః, अ०पु० अर्शसि మూలవ్యాధి. ['దుర్మల్లీ' చూ॥

दुर्मल्लिका దుర్మల్లికా, आ० सी० दुर्मल्ल्याम्

दुर्मिलका దుర్మిలకా, आ०सी० वृत्तविशेषे ఒక వృత్తము. [వృత్తము.

दुर्लतिका దుర్లతికా, आ०सी० वृत्तभेदे ఒక

दूरेपाकः–कुः దూరేపాకః–కుః, अ०उ०त्रि० दूरे पाचके దూరమున వండుకొనువాఁడు.

दृढवल्का దృఢవల్కా, आ० सी० अम्बष्ठायाम् 'అమ్బష్ఠా' చూ

देवलकः దేవలకః, अ०पु० देवाजीवे పూజారి. –लोक –లోకః, अ०पु० स्वर्गे స్వర్గము.

देवान्तक దేవాన్తకః, अ०पु० दैत्य(रक्षो)भेदे ఒక దైత్యుఁడు(రక్కసి).

दैवलकम् దైవలకమ్, अ०त्रि० देवलकसम्बन्धिनि పూజారికి సంబంధించినది. पु० भूतसेवके భూతములనేవించువాఁడు. –सिकम् –సికమ్, अ०त्रि० दिवसभवे దైవికము. [వృత్తము.

दोहडिका దోహడికా, आ०सी० वृत्तभेदे ఒక

दौवारिक దౌవారికః, अ०पु० द्वास्थे ద్వారపాలకుఁడు; द्वारनियुक्ते వాకిటను నియమింపఁబడినవాఁడు. –रिकी –రికీ, ई० सी० प्रतीहार्याम् ద్వారపాలిక. –लिकः –లికః, अ०पु० देशभेदे ఒక దేశము.

दौस्साधिकः దౌస్సాధికః, अ०पु० द्वास्थे ద్వారపాలుఁడు.

द्रव्यकल्कः ద్రవ్యకల్కః, अ०पु० कल्कचूर्ण-

. रसतैलार्कल्पे पञ्चके కల్కము చూర్ణము రసము తైలము అర్క(అరకు).

द्राविडकः ద్రావిడకః, అం పుం कर्चूरके గంధకచోరము†. నం विड्लवणे అట్టుప్పు

द्रुसन्न(ल्ल)कः ద్రుసన్న(ల్ల)కః, అం పుం प्रियाले మోరటి†.

द्रोणकाकः ద్రోణకాకః, అం పుం कृष्णकाके బొంతకాకి, మాలకాకి.

द्वादशकम् ద్వాదశకమ్, అం నం द्वादशसु పండ్రెండు. త్రిం तत्सङ्ख्येये పండ్రెండుగలది. द्वादशपणे दण्डादौ పండ్రెండు పణముల దండము మొ

द्वितीयकः ద్వితీయకః, అంపుం द्वितीयदिनभवे ज्वरे రెండవరోజున వచ్చెడి జ్వరము. నం द्वितीयरूपेणग्रहणे రెండవరూపముతో గ్రహించుట. —यिकः —యికః, అం త్రిం द्विके ద్విక(మూ)ము.

द्विधात्मकः ద్విధాత్మకః, అంపుం जातीकोशे జాజికాయ. పుం द्व्यात्मके ద్వ్యాత్మక(మూ)ము.

द्विनग्नक ద్వినగ్నకః, అంపుం अनाच्छादितमेढ्रमणौ తోలు కప్పఁబడకయుండెడి శిశ్నాగ్రము గలవాఁడు.

द्विपत्रकः ద్విపత్రకః, అంపుం चण्डालकन्दे చండాలకంద†. నం द्विदलकमले రెండుదళముల కమలము. —दिका —దికా, ఆంస్త్రీం गीतिभेदे ద్విపద; द्विगुणदण्डे రెట్టింపుదండన.

द्विमातृकः ద్విమాతృకః, అంపుం विनायके వినాయకుఁడు; जरासन्धे జరాసంధుఁడు.

द्विवज्रकम् ద్వివజ్రకమ్, అంనం षोडशकोणे गृहे పదునాఱు కోణములు గల యిల్లు.

द्विवार्षिकः ద్వివార్షికః, అం త్రిం द्विवर्षभूते రెండేండ్లు గడచినట్టిది. —हिक्का —హిక్కా, ఆంస్త్రీం डोलिकायाम् ఊయెల.

द्विशतिका ద్విశతికా, ఆంస్త్రీం द्विद्विशतदाने రెండు రెండువందలిచ్చుట.

द्विशृङ्गिका ద్విశృఙ్గికా, ఆంస్త్రీం मेढ्रवल्लयम् మేఢ్రలత.

द्विषाष्टिकः ద్విషాష్టికః, అంత్రిం द्वैषष्टी दिनानि व्याप्य भृते भूते भाविनि च 120 రోజులు భరింపఁబడినదిగాని కడచినదిగాని నడచునదిగాని.

द्वैगुणिकः ద్వైగుణికః, అంత్రిం वृद्ध्याजीवे द्विगुणलाभाय धनप्रयोक्तरि రెట్టింపువడ్డిచే జీవించువాఁడు. ['ద్వివిష్కః' చూ

द्वैनिष्किक ద్వైనిష్కికః, అంపుం द्विनिष्के

द्वैतीयीकः ద్వైతీయీకః, అం త్రిం द्वितीये రెండవది.

द्वैपदिक ద్వైపదికః, అం పుం द्विपदाध्येतरि ద్విపదాధ్యయనము సేయువాఁడు.

द्वैमातृकः ద్వైమాతృకః, అంపుం नदीमातृके देवमातृके च देशे నదులవలనను వానలవలనను ఫలించెడి దేశము.

द्वैयह्निकः ద్వైయహ్నికః, అంత్రిం द्वयोरह्नोर्भवे దినద్వయముండునది.

द्वैरात्रिकः ద్వైరాత్రికః, అంత్రిం द्वयो रात्र्योर्भवे రెండురాత్రులుండునది.

द्वैवार्षिकः ద్వైవార్షికః, అంత్రిం द्विवर्षभाविनि రెండేండ్లు నడచునది

द्वैसमिकः ద్వైసమికః, అంత్రిం द्विवर्षभवे రెండేండ్లుండునది.

क ५ క 5

दण्डकन्दक. దణ్డకన్దకః, అంపుం धरणीकन्दे అల్వారుదుంప, నేలకంద, కఱ్ఱపెండలము†.
—नायकः —నాయకః, అంపుం सेनान्याम् సేనాపతి. —पालकः —పాలకః, అం పుం शकुलभेदे ఒక మీను; सेनान्याम् సేనాపతి.

दण्डाजनिकः దణ్డాజనికః, అంత్రిం मायाविनि మాయకాఁడు.

दधिकूर्चिका దధికూర్చికా,आ०स्त्री०दध्ना सह पक्के क्षीरे పెరుగుతో పక్వముచేసినపాలు. –पुष्पिका –పుష్పికా, आ०स्त्री० अपराजितायाम् 'అపరాజిత' చూ

दन्तकाष्ठकम् దన్తకాష్ఠకమ్, अ०न० आहुल्ये ఒక క్షుపము. –पत्रकम्(त्रिका) –పత్రకమ్ (త్రికా),अ०आ०न्न०कुन्दपुष्पे మొల్లపూవు. –मूलिका –మూలికా, आ० स्त्री० दन्त्याम् దంతి†. –लेखक. –లేఖకః,अ०त्रि० दन्तलेखनाजीवे దంతలేఖనము వృత్తిగాఁ గల వాఁడు. –हर्षक: –హర్షకః, अ०पु० जम्बीरे నిమ్మ‡. [दन्त्याम् దంతి‡

दन्तिमूलिका దన్తిమూలికా, आ० स्त्री०

दरकण्टिका దరకణ్టికా, आ०स्त्री०नारायण्याम् పిల్లపీఁచర†. [పత్రము†.

दलनिर्मोक: దలనిర్మోకః, अ०पु० भूर्जे బుజ

दवदग्धकम् దవదగ్ధకమ్, अ० न० रोहिषे ఒక గడ్డి†.

दशमालिक: దశమాలికః, अ०पु० देशमेदे ఒక దేశము. –मूत्रकम् –మూత్రకమ్,अ० न० गोमहिषाजमेषाश्वगजखरोष्ट्रमानुषमानुषीणा मूत्रे స్త్రీపురుషులు గోమహిష ములు మేఁకపోతు పొట్టేలు గుఱ్ఱము ఏనుఁగు గాడిద ఒంటె-వీని మూత్రములు

दक्षिणान्तिका దక్షిణాన్తికా,आ०स्त्री० वृत्तमेदे ఒక వృత్తము. [विनि మాయకాఁడు.

दाण्डाजिनिक దాణ్డాజినికః, अ०त्रि० माया-

दारुचीर्णकम् దారుచీర్ణకమ్,अ०न० गुडत्वचि 'గుడత్వక్' చూ॥ –पुत्रिका –పుత్రికా, आ०स्त्री० काष्ठपुत्तलिकायाम् కొయ్యబొమ్మ. –हस्तक. –హస్తకః, अ०पु० तण्डवाम् కొయ్యతెడ్డు. [कायाम् బెండ†.

दार्विपत्रिका దార్విపత్రికా, आ०स्त्री० दार्वि-

दीपकलिका దీపకలికా, अ०स्त्री० दीपशिखायाम् దీపజ్వాల. –मालिका –మాలికా, आ०स्त्री० दीपावल्याम्दीపావళి-అమావాస్య.

दीर्घकण्टक· దీర్ఘకణ్టకః,अ०पु०बबुरे తుమ్మ‡ –कोशि(षि)का –కోశి(షి)కా, आ० स्त्री० दुर्नामायाम् ఏనుఁగుజలగ. –घाटिक: –ఘాటికః,अ०पु०उष्ट्रे ఒంటె –वच्छिका –వచ్ఛికా, आ० स्त्री० कुम्भीरे మొసలి. –वृन्तक –వృన్తకః, अ०पु० शोणके దుండిగము†. –वृन्तका –వృన్తకా, आ० स्त्री० इन्द्रचिर्भट्याम् బుట్టుపు†. –वृन्तिका –వృన్తికా,आ०स्त्री०रास्नायाम् సన్నరాష్ట్రము†. –शाखिका –శాఖికా, आ०स्त्री० नीलाम्न्याम् ఒక క్షుపము†. –शिम्बिका–శిమ్బికా, आ०स्त्री० कृष्णिकायाम् నల్లావాలు†.

दुर्गकारक: దుర్గకారకః, अ०पु० वृक्षमेदे ఒక చెట్టు.

दृढकण्टक దృఢకణ్టకః, अ० पु० वृक्षमेदे బలుసు†. –गात्रिका –గాత్రికా, आ०स्त्री० फाणिते కండచక్కెర. –दशक· –దంశకః, अ० पु० जलचरमेदे ఒక జలజంతువు. –सूत्रिका –సూత్రికా, आ० स्त्री० मूर्वायाम् చాఁగ†. [చెట్టు.

दृतिधारक దృతిధారకః, अ०पु०वृक्षमेदे ఒక

देवखातकम् దేవఖాతకమ్, अ० न० अखाते 'అఖాతమ్' చూ॥ –जग्धकम् –జగ్ధకమ్, अ०न० कत्तृणे కామంచికసవు‡. –दत्तक: –దత్తకః, अ०पु० देविके 'దేవికః' చూ॥ –दालिका –దాలికా, आ०स्त्री० महाकाले విషముష్టి†. –नामक: –నామకః, अ०पु० देवयोनौ దేవయోని. –नारक. –నారకః, अ०पु० देवरूपे नरे దేవరూపుఁడైనవరుఁడు. –मातृक. –మాతృకః, अ०पु०वृष्ट्या फलवति देशे వర్షముచేతనే పండెడు దేశము: कृष्यादौ సేద్యము మొ॥ –मानक. –మానకః,अ०पु०कौस्तुभे కౌస్తుభమణి. –राजक: –రాజకః, अ०त्रि०इन्द्रकृते ఇంద్రకృతము.

—वर्धकिः —వర్ధకిః, इं०पुं०विश्वकर्मणि దేవశిల్పి.

देवागारिकः దేవాగారికః, अं०त्रिं० देवागारे परिचरणार्थं नियुक्ते దేవళమున పరిచర్యకై నియమింపఁబడినవాఁడు.

देहधारकम् దేహధారకమ్, अं० नं० अस्थि ఎముక.

दैवचिन्तकः దైవచిన్తకః, अं० पुं० दैवज्ञे జోస్యుఁడు. —राजिक· —రాజికః,अं०त्रिं० देवराजभवे ఇంద్రునియందు దేర్పడినది. —लेखकः—లేఖకః,अं०पुं०दैवज्ञेజోస్యుఁడు

दोषातिलक దోషాతిలకః,अं०पुं०दीपेదీపము

द्यूतकारक· ద్యూతకారకః,अं०त्रिं० द्यूतकृति జూదరి, द्यूतस्य कारयितरि జూదమాడించువాఁడు.

द्रोणगन्धिका ద్రోణగన్ధికా, आं०स्री० रास्नायाम् సన్నరాష్ట్రము†

వాఁడు. -रात -రాతః, अ०पु० विष्णुना रक्षिते परीक्षिति విష్ణువుచేరక్షింపఁబడిన పరీక్షిన్మహారాజు. -लता -లతా, आ० सी० नवमल्लिकायाम् విరజాజి†: देवलत्वे అర్చకత్వము. -लाति -లాతిః, इ०सी० देवप्रतिमाग्रहणे దేవతాప్రతిమను గ్రహించుట. -व्रत -వ్రతః, अ०पु० भीष्मे భీష్ముఁడు. न० साममेदे ఒక సామము -श्रुत -శ్రుతః, अ०पु० ईश्वरे ఈశ్వరుఁడు: नारदे నారదుఁడు; शास्त्रे శాస్త్రము: जिनभेदे ఒక జినుఁడు. -हूतिः -హూతిః, इ० सी० कपिलमुनिजनन्याम् కపిలమహర్షి-తల్లి.

देहकर्ता దేహకర్తా, ऋ०पु०ईश्वरे ఈశ్వరుఁడు, सूर्ये సూర్యుఁడు.

देहातीत దేహాతీతః, अ०पु० ज्ञानिनि జ్ఞాని.

दैत्यमाता దైత్యమాతా, ऋ० सी० दित्याम् అసురులతల్లి, దితి.

दैवदत्त. దైవదత్తః, अ०त्रि०देवदत्तच्छात्रादौ దేవదత్తుని శిష్యుఁడు మొ॥ देवदत्तभक्तियुक्ते దేవదత్తునిభక్తుఁడు. -दत्ति. -దత్తిః,इ०पु० देवदत्तापत्ये దేవదత్తునిబిడ్డ. -वित्तम् -విత్తమ్, अ०न० देवताज्ञाने దేవతాజ్ఞానము, ఉపాసన. [జూదమాడించువాఁడు.

द्यूतवृत्ति ద్యూతవృత్తిః. इ० त्रि० सभिके

द्रव्यपति ద్రవ్యపతిః, इ०पु० मेषादिराशौ మేషము మొదలైన రాసులు

द्वा(द्वि)नवति. ద్వా(ద్వి)నవతిః, इ० सी० सख्यासंख्येययोः 92 ఈసంఖ్య గలది -तः -తః, अ त्रि० द्विनवतितमे తొంబదిరెండవది. [వృషమం†

द्वारदातुः ద్వారదాతుః, उ०पु० भूमीसहे ఒక

द्वार(रा)वती ద్వార(రా)వతీ, ई०सी० द्वारकायाम् ద్వారక.

द्वा(द्वि)विंशतिः ద్వా(ద్వి)వింశతిః, इ० सी० सख्यासख्येययोः 22 ఈ సంఖ్య గలది.

द्वा(द्वि)सप्तति ద్వా(ద్వి)సప్తతిః, इ०सी० सख्यासख्येययो 72 ఈ సంఖ్య గలది. -तः -తః, अ०त्रि० द्विसप्ततितमे డెబ్బదిరెండవది. [మడిఁపఁజేయఁబడినది

द्विगुणित ద్విగుణితః,अ०त्रि० द्विर्गुणिते ఇను

द्विजपति ద్విజపతిః, इ०पु० द्विजराजे 'ద్విజరాజః' చూ -शप्तः -శప్తః, अ० पु० राजमाषे అలచందలు†.

द्विदे(दै)वतम् ద్విదే(దై)వతమ్, अ० त्रि० द्विदेवताके ఇద్దఱుదేవతలుగలది. विशाखायाम् విశాఖ.

द्विधागति. ద్విధాగతిః, इ० पु० कुम्भीरे మొసలి. त्रि० द्विप्रकारगतियुक्ते రెండువిధముల నడచునది.

द्विरभ्यस्तः ద్విరభ్యస్తః, अ०त्रि० द्विरुक्ते ద్విరుక్త(మై)ము द्विगुणिते ద్విగుణిత(మై)ము.

द्वीपवती ద్వీపవతీ, ई०सी०नद्याम् నది, भूमौ భూమి.

द्वैताद्वैतम् ద్వైతాద్వైతమ్, अ०न० जीवेश्वरभेदाभेदयो జీవేశ్వరుల భేదము అభేదము.

त - सं०प्र० త - సం ప్ర

दशरश्मिशत దశరశ్మిశతః,अ०पु०सहस्राशौ సూర్యుఁడు.

दशाधिपतिः దశాధిపతిః, इ०पु० रव्यादौ సూర్యుఁడు మొ॥ (కృత్తికాదిక్రమముగా సూర్యుఁడు చంద్రుఁడు కుజుఁడు రాహువు గురువు శని బుధుఁడు కేతువు శుక్రుఁడు) దశాధిపతులు. [అశ్వని*.

दस्रदेवता దస్రదేవతా, आ०सी० अश्विन्याम्

दहनारातिः దహనారాతిః,इ०पु०जले జలము.

दक्षविहिता దక్షవిహితా, आ०सी० गीतिकाभेदे ఒక గీతిక.

दक्षिणामूर्ति· దక్షిణామూర్తిః, इ०पु०परशिवे

శివమూ ర్తివిశేషము, అనుకూలమైనమూ ర్తి గల పరమశివుఁడు —वर्तः —వ ర్తః, అం త్రిం दक्षिणे आवर्तविशिष्टे కుడివైపునుడి (తిరిగియుండుట)గలది త్రిం दक्षिणदिक्स्थे దక్షిణదిక్కున నున్నది.

दक्षिणाशापति. దక్షిణాశాపతిః, ఇంపుం यमे యముఁడు; कुजे కుజుఁడు.

दाक्षायणीपतिः దాక్షాయణీపతిః, ఇంపుం चन्द्रे చంద్రుఁడు; शिवे శివుఁడు.

दिधिषूपति. దిధిషూపతిః, ఇంపుం दिधिषौ 'దిధిషః' చూ॥ [జక్కన.

दिनदुःखित దినదుఃఖితః, అంపుం चक्रवाके

दीर्घमारुत దీర్ఘమారుతః, అంపుం गजे ఏనుఁగు. —सुरत —సురతః, అంపుం शुनके కుక్క.

देवकीमाता దేవకీమాతా, ఋం పుం श्रीकृष्णे శ్రీకృష్ణుఁడు. —निर्मिता—నిర్మితా ఆంసీం गुडूच्याम् తిప్పతీఁగె. —पालित —పాలితః, అంత్రిం देवमातृके 'దేవమాతృకః' చూ నం सञ्ज्ञाभेदे ఒక సంజ్ఞ

देवप्रतिकृति. దేవప్రతికృతిః, ఇంసీం देवप्रतिमायाम् దేవతాప్రతిమ. —सेनापति —సేనాపతిః, ఇంపుం षण्मुखे కుమారస్వామి.

देशकालवस्तुपरिच्छेदरहितम् దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమ్, అంత్రిం महाकाशवत् सर्वव्यापिनि त्रिकालाबाध्ये सर्वाधिष्ठाने प्रत्यगभिन्ने परब्रह्मणि మహాకాశమువలె సర్వవ్యాపిగావున దేశపరిచ్ఛేద(మూ)ముగాని త్రికాలాబాధ్యమగుటచే కాలపరిచ్ఛేద(మూ)ముగాని సర్వాధిష్ఠానమై సర్వస్వరూపమగుటచేత వస్తుపరిచ్ఛేద(మూ)ముగాని లేక విరాజిల్లుచుండెడి ప్రత్యగభిన్నమైన బ్రహ్మపదార్థము (దేశమునకు కాలమునకును అధిష్ఠానమగుటచేతను బ్రహ్మము దేశకాలాపరిచ్ఛిన్నము).

दैववञ्चित· దైవవఞ్చితః, అంత్రిం हतभाग्ये దురదృష్టవంతుఁడు.

दैशिकविशेषणता దైశికవిశేషణతా, ఆంసీం सम्बन्धभेदे దేశకృతమైన అభావీయ స్వరూపసంబంధవిశేషము.

दोहद(ल)वती దోహద(ల)వతీ, ఈం సీం गर्भिण्याम् గర్భిణి, వేవిళ్లుగలది

द्रुतविलम्बितम् ద్రుతవిలమ్బితమ్, అం నం वृत्तभेदे ఒక వృత్తము. త్రిం किञ्चिच्छीघ्रे किञ्चिद्विलम्बिते ఇంచుక తొందర యించుక ఆలస్యమును గలది.

द्वात्रिंशल्लक्षणोपेतः ద్వాత్రింశల్లక్షణోపేతః, అంపుం महापुरुषे మహాపురుషుఁడు, ముప్పదిరెండులక్షణాలు గల పరమపురుషుఁడు

[राग सप्तसु हन्त षट्स्वपि शिशोरङ्गेष्वलं तुङ्गता
विस्तारस्त्रिषु खर्वता त्रिषु तथा गम्भीरता च त्रिषु
धैर्य्यं पञ्चसु किञ्च पञ्चसु सखे सम्प्रेक्ष्यते सूक्ष्मता
द्वत्रिंशद्वरलक्षणः कथमसौ गोपेषु सम्भाव्यते ।

व्या सप्तसु नेत्रान्तपादकरतलताल्वधरोष्ठजिह्वानखेषु रागः । षट्सु वक्ष·स्कन्धनखमुखनासिकाकटिषु तुङ्गता त्रिषु कटिललाटवक्षस्सु विस्तारः केचित्कटिस्थाने शिरः पठन्ति । त्रिषु ग्रीवाजङ्घामेहनेषु खर्वता । पुनस्त्रिषु नाभिस्वरसत्त्वेषु गाम्भीर्यम् पञ्चसु नासाभुजनेत्रहनुजानुषु दैर्घ्यम् पुन पञ्चसु त्वक्केशरोमदन्ताङ्गुलिपर्वसु सूक्ष्मतेति हरिभक्तिरसामृतसिन्धु

శ్రీకృష్ణుని యీ లక్షణములను జూచి ఆశ్చర్యముతో ఒక గోపకుఁడు తనచెలికానితోఁ బలికిన మాటలు—కంటికొనలు పాదములు (అఱకాళ్ళు) అఱచేతులు బుగ్గలు క్రిందిపెదవి నాలుక గోళ్ళు-వీనియందెఱ్ఱఁదనమును

వక్షస్థ్సలము మూఁపు(భుజశిరస్సు) గోళ్ళు కటిస్థలము(మొల) ముక్కు ముఖము-వీని యందౌన్నత్యమును కటిస్థలము (లేదా శిరస్సు) నొసలు వక్షస్థలము-వీనియందు వైశాల్యమును కంఠము పిక్కలు శిశ్నము-వీనియందు పొట్టితనమును బొడ్డు కంఠస్వరము హృదయము-వీనియందు గాంభీర్యము ముక్కు భుజములు కన్నులు చెక్కిళ్ళు మోఁకాళ్ళు-వీనియందు నిడివియు చర్మము తలవెంట్రుకలు ఒడలివెంట్రుకలు దంతములు వ్రేళ్లకనుపులు-వీనియందు సన్నఁదనము(పలుచన) యనెడి యీ ముప్పదిరెండుత్తమలక్షణములు భగవదవతారములయందు నైతము కానఁబడవే. - అట్టి లక్షణములు గల యితఁడు గోపకులమున నెట్లు సంభవించెనోకదా.-యని హరి భక్తిరసామృతసింధువు.]

द्वादशशोधितम् ద్వాదశశోధితమ్, అం నం द्वादशशुद्धियुक्ते लग्ने ద్వాదశశుద్ధి(చూ) గల లగ్నము. ['ద్విహల్యమ్' చూ॥

द्विगुणाकृतम् ద్విగుణాకృతమ్, అంనం द्विहल्ये

द्विजकुत्सित. ద్విజకుత్సితః, అంపుం श्लेष्मातके విరిగి†. [భము, सिंहे సింహము.

द्विरदाराति. ద్విరదారాతిః, ఇంపుం शरभे శర

థ २ థ 2

दु स्थः (दुस्स्थ., दुस्थ·) దుఃస్థః (దుస్స్థః, దుస్థః), అంత్రిం मूर्खे మూర్ఖుఁడు; लुब्धे లోభి; दुष्टं स्थिते చెడ్డగామున్నది; दुर्गते 'దుర్గతః' చూ॥

दो स्थ (दोस्स्थः, दोस्थ·) దోఃస్థః(దోస్స్థః, దోస్థః), అంత్రిం भुजस्थिते భుజమం(చేతి యం)దున్నది. పుం क्रीडके ఆటాడువాఁడు; क्रीडायाम् ఆట; सेवके సేవకుఁడు; सेवायाम् సేవ.

द्वा स्थ (द्वास्स्थः, द्वास्थ) ద్వాఃస్థః(ద్వాస్స్థః, ద్వాస్థః),అంపుంद्वारपाले ద్వారపాలకుఁడు; नन्दीश्वरे నందీశ్వరుఁడు.

द्वि स्थ (द्विस्स्थ , द्विस्थ.) ద్విఃస్థః(ద్విస్స్థః, ద్విస్థః), అంత్రిం द्विवारस्थिते రెండు మారులున్నవాఁడు.

द्व्यर्थ· ద్వ్యర్థః, అంత్రిం अर्थद्वययुते शब्दादौ రెండర్థములుగల శబ్దము మొ॥ द्विप्रयोजनके రెండు ప్రయోజనములు గలది. నం अर्थद्वये రెండర్థములు. [ములుగలది.

द्व्यर्थी ద్వ్యర్థీ, న్ంత్రిం अर्थद्वययुते రెండర్థ

థ ३ థ 3

दधित्थ దధిత్థః, అంపుంकपित्थे వెలఁగ†.

दमथ –थु దమథః–థుః, అంఉంపుం दण्डे దండోపాయము, दमने అణఁచుట; दान्तौ 'దాన్తిః' చూ॥

दरथ. దరథః,అంపుంदिक्षु प्रसरणे దిక్కుల యందు వ్యాపించుట; गर्ते గుంట.

दवथु దవథుః,ఉంపుం परितापे సంతాపము; नेत्र दिदाहे కన్నులమండుట మొ

दाधित्थम् దాధిత్థమ్, అంనం दधित्थस्य-विकारे కపిత్థవికారము, दधित्थपरिमाणे వెలఁగపండంత.

दुस्सक्थ :–क्थि दुस्सक्थः –क्थिः, అం ఇం త్రిం दुष्टसक्थियुक्ते చెడుతొడలుగలవాఁడు.

दूरस्थम् దూరస్థమ్, అంత్రిం दूरे स्थिते దూరమున నున్నది.

दृक्पथः దృక్పథః, అంపుం दृष्टियोग्ये स्थाने దృష్టిప్రసరించెడి స్థానము.

द्वारस्थ. ద్వారస్థః, అంపుం द्वास्थे ద్వారపాలకుఁడు, द्वारस्थिते వాకిటనున్నది.

द्विपथम् ద్విపథమ్, అంనం मार्गद्वये రెండు దారులు. త్రిం तद्वति రెండుదార్లుగలది.

द्वैरथम् ద్వైరథమ్, అంనం रथद्वययुते युद्धे

ఇరుతేరులుగల పోరు.

थ - सं० प्र० ధ - సం ప్ర

दग्धतिथिः దగ్ధతిధిః, ఇ०स्त्री० सोमवारैकादश्याम् సోమవారముతోఁ గూడిన ఏకాదశి; भानुवारद्वादश्याम् భానువారముతోఁగూడిన ద్వాదశి, गुरुवारषष्ठ्याम् గురువారషష్ఠి, बुधवारतृतीयायाम् బుధవారతృతీయ, शुक्रवाराष्टम्याम् శుక్రవార-అష్టమి; शनिवारनवम्याम् శనివారనవమి, मङ्गलवारपञ्चम्याम् మంగళవారయుక్తపంచమి (मतान्तरेకొంద అమతమున—मङ्गलवारदशम्याम् మంగళవార దశమి; शुक्रवारद्वितीयायाम् శుక్రవారద్వితీయ; शनिवारसप्तम्याम् శనివారసప్తమి) मीनधनुर्मासद्वितीयायाम् మీనధనుర్మాసము లలో విదియ, वृषभकुम्भमासचतुर्थ्याम् వృషభకుంభమాసములలో చవితి; मेषकर्कटकमासषष्ठ्याम् మేష కర్కటకమాసము లలో షష్ఠి, कन्यामिथुनमासाष्टम्याम् కన్యా మిథునమాసములలో అష్టమి; वृश्चिकसिंहमासदशम्याम् వృశ్చికసింహమాసములలో దశమి; मकरतुलामासद्वादश्याम् మకర తులామాసములలోద్వాదశి. –रथ.–రథః, అ०पु० चित्ररथे गन्धर्वे చిత్రరథుఁ డనెడి గంధర్వుఁడు.

दण्डमाथः దణ్డమాథః, అ०पु० दण्डाकार (प्रधान)मार्गे ముఖ్యమార్గము.

दधीचा(च्य)स्थि దధీచా(చ్య)స్థి, ఇ०न०वज्रे వజ్రము; वज्रायुधे వజ్రాయుధము.

दशमीस्थः దశమీస్థః, అ०त्रि० दशमीमनङ्गदशा प्राप्ते వదియవ అనంగదశ(మా)ను పొందినవాఁడు, अतिवृद्धे వందుముసలి.

दशरथः దశరథః, అ०पु० श्रीरामचन्द्रजनके పదితేరులదొర, శ్రీరాముతండ్రి.

दहनसारथि దహనసారథిః, ఇ०पु० वायौ వాయువు

दक्षिणस्थ దక్షిణస్థః, అ०पु० सारथौ సారథి.

दक्षिणापथः దక్షిణాపథః, అ०पु० देशभेदे ఒక దేశము.

दाशरथः దాశరథః, అ०पु० श्रीरामे శ్రీరాముఁడు. त्रि० दाशरथिसम्बन्धिनि దాశరథి సంబంధమైనది. –थिः –ధిః, ఇ०पु०दशरथपुत्रे (श्रीरामादौ) పదితేరులదొరకొమరుఁడు (శ్రీరామచంద్రుఁడు భరతుఁడు లక్ష్మణుఁడు శత్రుఘ్నుఁడు).

दिव्यरथ. దివ్యరథః, అ० पु० व्योमयाने విమానము. [గజపిప్పలి†.

दीर्घग्रन्थि దీర్ఘగ్రన్థిః, ఇ०पु०गजपिप्पल्याम्

दुफानिकुत्थम् దుఫానికుత్థమ్, అ०न० वर्षयोगभेदे ఒక వర్షయోగము.

दुरवस्था దురవస్థా, ఆ०स्त्री० दारिद्र्यादौ దారిద్ర్యము కొదిమె, కొదివె, జంద్రము, చెడుదెన, పీనుఁగుపెంట, దుస్థితి మొ॥

दृढग्रन्थिः దృఢగ్రన్థిః,ఇ०पु० वंशे వెదురు†. त्रि० कठिनग्रन्थियुक्ते పిఁటముడిగలది

देवपथः దేవపథః, అ०पु० देवयाने అర్చిరాదిమార్గ(మా)ము, छायापथे 'ఛాయాపథః' మా देवस्थानगमनार्थे पथे దేవస్థానగమనార్థమైన మార్గము. –रथः –రథః, అ० पु० विमाने విమానము; सूर्यरथे సూర్యుని రథము.

द २ ద 2

दद దద, धा० (ददते) दाने ఇచ్చుట, धृतौ ధృతి(మా).

दद· దదః,అ०त्रि०दातरि దాత. [వాఁడు.

ददन् దదన్, त्.०त्रि० यच्छति ఇచ్చుచున్న

ददिः దదిః, ఇ०त्रि० दातरि దాత. [నట్టిది.

ददत् దదృత్, त्.०त्रि० विदारणशीले చీల్చు

दादः దాదః, అ०पु० दाने దానము.

दुन्दु దున్దుః, ఉం॰పుం॰ भेर्याम् భేరి, वसुदेवे వసుదేవుఁడు.

द्वन्दम् ద్వన్దమ్, అం॰నం॰ द्वन्द्वे ద్వంద్వము.

द्विदन् ద్విదన్, త్ం॰త్రిం॰ दन्तद्वययुते वृषादौ రెండుపళ్ళువచ్చిన కోడె మొ॥

द ३ ద 3

दध्युद దధ్యుదః, అం॰పుం॰ दधिसमुद्रे పెరుఁగు సముద్రము. [रोगभेदे పుప్పిపన్నుగుట.

दन्ताद· దన్తాదః, అం॰పుం॰ दन्तखादकक्रिमि-

दरद దరదః, అం॰ త్రిం॰ भयप्रदे భయపెట్టునది. ప్రుం॰ हिङ्गुले ఇంగిలీకము. పుం॰ देशभेदे ఒక దేశము; भये భయము; म्लेच्छजातिभेदे ఒక మ్లేచ్ఛజాతి, क्रियालोपात शूद्रत्वमापन्ने क्षत्रियभेदे కర్మలోపమువలన శూద్రత్వమునొందిన క్షత్రియవిశేషము.

दर्पदः దర్పదః, అం॰పుం॰ विष्णौ విష్ణువు.

दायाद. దాయాదః, అం॰పుం॰ ज्ञातौ జ్ఞాతి, सुते కొడుకు. త్రిం॰ दायाधिकारिणि పాలిసొమ్ముకు నధిపుఁడు. –दी –దీ, ఈం॰సీం॰ सुतायाम కూఁతురు. న్ం॰త్రిం॰दायादे దాయ,దాయాది

दारदः దారదః, అం॰పుం॰ पारदे పాదరసము; विषभेदे ఒక విషము; समुद्रे సముద్రము; हिङ्गुले ఇంగిలీకము.

दार्षदः దార్షదః,అం॰త్రిం॰ दृषदि पिष्टे రాతిలో విసరినది, పిండి మొ॥ [లము.

दिनादिः దినాదిః, ఇం॰పుం॰ अहर्मुखे ప్రాతఃకా

दुर्भि(र्भे)दः దుర్భి(ర్భే)దః, అం॰త్రిం॰ दुर्भेद्ये భేదింపరానిది కష్టముచే భేదింపఁదగినది.

दुर्मदः దుర్మదః,అం॰త్రిం॰उन्मत्ते ఉన్మత్తుఁడు.

दुर्वादः దుర్వాదః, అం॰పుం॰अपवादेअపవాదు. निन्दितवाक्ये చెడుమాట.

दुर्वेदः దుర్వేదః, అం॰త్రిం॰ दुर्लभे దుర్లభము; वेदपाठरहिते వేదాధ్యయనరహితుఁడు.

दुष्पदः దుష్పదః, అం॰త్రిం॰ दुर्लभेదుర్లభము.

दूरदृक् దూరదృక్, శ్ం॰పుం॰ गृध्रे గ్రద్ద. త్రిం॰ दूरदर्शिनि దూరదృష్టిగలవాఁడు; पण्डिते పండితుఁడు.

देहद దేహదః, అం॰పుం॰पारदे పాదరసము త్రిం॰ देहद तरि దేహమిచ్చినవాఁడు.

दोहदः దోహదః, అం॰ ప్రుం॰ तीव्रेच्छायाम् అధికమైన ఇచ్ఛ गर्भिणीच्छायाम् వేవిళ్ళు; गर्भलक्षणे గర్భచిహ్నము गर्भे గర్భము, अकाले पत्रपुष्पफलोत्प दकद्रव्ये तक्रियाया च అకాలమున పత్రపుష్పఫలాదులఁబుట్టించువస్తువు అట్టి క్రియ (ఎరువువేయుట స్త్రీపాదతాడనాదిరూపమయిన కర్మ మొ॥).

दौर्हार्दम् దౌర్హార్దమ్ | అం॰నం॰ शत्रुत्वे శత్రుత్వము.
दौर्हृदम दౌర్హృదమ్ |

दौह(र्हृ)दम् దౌహ(ర్హృ)దమ్,అం॰నం॰दोहदे దోహదము.

द्रुपदः ద్రుపదః, అం॰పుం॰ अपराधिन पादबन्धनकाष्ठभेदे బొండకొయ్య, తప్పుచేసినవారి కాలికిఁ గట్టెడి ఒకవిధమైన కొయ్య; राजभेदे ఒక రాజు. నం॰ काष्ठपादुकायाम् పావుకోడు. –दी –దీ, ఈం॰సీం॰द्रुमसमपादयुक्तायाम् చెట్టువలెపొడవైనపాదములుగలది.

द्रौपद ద్రౌపదః,అం॰పుం॰ द्रुपदपुत्रे ద్రుపదుని కొడుకు. –दी –దీ ఈం॰సీం॰ द्रुपदपुत्र्याम् ద్రౌపది, ద్రోపది, ద్రుపదునికూఁతురు.

द्विपदः ద్విపదః,అం॰పుం॰द्विचरणे 'ద్విచరణః' మొ॥ समासभेदे రెండుపదములుగల సమాసము; द्विपादि రెండుపాదములు గల ప్రాణులు. నం॰ पादद्वये రెండుపాదములు. త్రిం॰ तद्वति ద్విపాదములు గలది. –दा –దా, ఆం॰సీం॰ ऋग्विशेषे ఒక ఋక్కు. –दी –దీ, ఈం॰సీం॰छन्दोभेदे ఒక ఛందస్సు.

द्विबिन्दु· ద్విబిన్దుః, ఉం॰పుం॰ विसर्गे విసర్గ.

द्विरदः ద్విరదః, అం॰పుం॰ दन्तावले ఏనుఁగు; नागकेसरे నాగకేసరము†.

द्विविद. ద్వివిదః, అం॰ पुं॰ स्वस्यनामानुकीर्तनात् ऐकाहिकज्वरहरे वानरान्तरे తనను స్మరించినచో ఏకదినజ్వరమును హరించెడి యొక వానరుఁడు.

द्विवेदः ద్వివేదః, అం॰ पुं॰ द्विवेदाध्यायिनि రెండు వేదములఁ జదివికొనినవాఁడు.

द ४ ద 4

दण्डवादी దణ్డవాదీ, న్॰ पुं॰ द्वास्थे ద్వారపాలకుఁడు. त्रि॰ दण्डवक्तरि తీర్పరి, మునసబు మొ॥

दधिस्वेदः దధిస్వేదః, అం॰ पुं॰ तक्रे మజ్జిగ

दन्तच्छद. దన్తచ్ఛదః, అం॰ पुं॰ रदनच्छदे పలుకప్పు, పెదవి. [ఒక దంతవ్యాధి

दन्तार्बुदः దన్తార్బుదః, అం॰ पुं॰ दन्तरोगभेदे

दिव्यनदी దివ్యనదీ, ई॰ स्त्री॰ स्वर्णद्याम् మిన్నేఱు

दीर्घकन्द దీర్ఘకన్దః, అం॰ पुं॰ मूलके ముల్లంగి†

—च्छदः —చ్ఛదః, అం॰ पुं॰ इक्षौ చెఱకు†.

—नादः —నాదః, అం॰ पुं॰ शङ्खे శంఖము. त्रि॰ घण्टादौ గంట మొ॥ —पादः —పాదః, అం॰ पुं॰ कङ्के రాపులుఁగు. —रदः —రదః, అం॰ पुं॰ वराहे పంది.

दुरासद. దురాసదః, అం॰ त्रि॰ दुर्गमे దుర్గమము; दुर्लभे దుర్లభము; दुर्जने దుష్టుఁడు; दुर्धर्षे ఎదిరింపరానివాఁడు.

दुरुच्छेदः దురుచ్ఛేదః, అం॰ त्रि॰ दुर्वारे అనివార్యము. पुं॰ दुःखेन वारणे కష్టముతో నివారించుట. [याम् ఉలవలు†

दृक्प्रसादः దృక్ప్రసాదః, అం॰ पुं॰ कुलत्था-

दृढच्छदः దృఢచ్ఛదః, అం॰ पुं॰ कतृणे కామంచికసవు. —पदः —పాదః, అం॰ पुं॰ वेधसि బ్రహ్మః दृढनिश्चये దృఢనిశ్చయము. त्रि॰ तद्वति అదిగలవాఁడు. —दा —దా, आ॰ स्त्री॰ यवतिक्तायाम् ఒక లత†; भूम्यामलक्याम् నేలయుసిరిక†.

दृष्टिवादः దృష్టివాదః, అం॰ पुं॰ वादरूपकथाभेदे పంచాత్మకమైన బౌద్ధుల వాదరూపకథావిశేషము.

देवच्छन्दः దేవచ్ఛన్దః, అం॰ पुं॰ एकाशीति [शत(साष्टशत)]यष्टिके हारे 81 [100 (108)] పేటల ముత్యాలహారము. —नदी —నదీ, ई॰ स्त्री॰ गङ्गायाम् గంగ: देवखातनद्याम् దేవతలు నిర్మించిన నది. —नन्दी —నన్దీ, న్॰ पुं॰ इन्द्रद्वारपाले ఇంద్రునిద్వారపాలకుఁడు.

दोषैकदृक् దోషైకదృక్, శ్॰ त्रि॰ परेषा दोषान्वेषके(खले) పరులదోషములే వెదకువాఁడు, ఖలుఁడు.

द्रविणोदा· ద్రవిణోదాః, స్॰ पुं॰ अग्नौ అగ్ని.

द्वन्द्वगदः ద్వన్ద్వగదః, అం॰ पुं॰ रागद्वेषादिरूपे रोगे రాగద్వేషాదిరూపమైన రోగము.

द्वैतवादी ద్వైతవాదీ, న్॰ त्रि॰ जीव(जीवेश्वर) भेदवादिनि नैयायिकादौ జీవులలోఁగాని జీవేశ్వరులలోఁగాని భేదమును వచించెడి నైయాయికాదులు.

द - सं॰ प्र॰ ద - సం ప్ర

दन्तुरच्छदः దన్తురచ్ఛదః, అం॰ पुं॰ बीजपूरे మాదీఫలము†. [బ్రాహ్మిలత†.

दर्दुरच्छदा దర్దురచ్ఛదా, आ॰ स्त्री॰ ब्राह्मयाम्

दशनच्छदः దశనచ్ఛదః, అం॰ पुं॰ दन्तच्छदे పెదవి. —पदम् —పదమ్, అం॰ न॰ दन्तक्षतस्थाने तच्चिह्ने పలునొక్కుగుఱుతు.

दिव्यदोहदम् దివ్యదోహదమ్, అం॰ न॰ उपयाचिते మ్రొక్కుబడి. [హము.

दुरुपसदः దురుపసదః, అం॰ त्रि॰ दुःसहे దుస్స

दुष्टरक्तदृक् దుష్టరక్తదృక్, శ్॰ त्रि॰ पित्तादिदोषजरक्तनेत्रके పిత్తాదిదోషముచే ఎఱ్ఱనైన కన్నులుగలవాఁడు.

दृष्टिसृष्टिवादः దృష్టిసృష్టివాదః, అం॰ पुं॰ वाद-

रूपकथाभेदे దృష్టి ని (చూపును) బట్టియే సృష్టికి సిద్ధి (స్వప్నాదులయందు వలెనే) అనెడి వాదము.

देशपरिच्छेद. దేశపరిచ్ఛేదః, అం॰పుం॰ देशेन परिच्छितो దేశముచేతనైన పరిచ్ఛేదము; सर्वदेशाव्यापने ఒకచోట నుండి మఱొక చోట లేకుండుట.

देहात्मवादी దేహాత్మవాదీ, న్॰త్రిం॰ चार्वाके చార్వాకుఁడు, దేహమే ఆత్మ యనువాఁడు

द्यूतप्रतिपदा ద్యూతప్రతిపదా, ఆ॰సీ॰ द्यूत प्रतिपदि 'ద్యూతప్రతిపత్' చూ

द्रविणप्रदः ద్రవిణప్రదః, అం॰పుం॰ विष्णौ ధన (అభీష్ట)దాత, విష్ణువు. [నూనెకంద†.

द्रावककन्दः ద్రావకకన్దః, అం॰పుం॰ तैलकन्दे

घ २ ధ 2

दग्धः దగ్ధః, అం॰త్రిం॰ कृतदाहे దహింపఁ (కాల్పఁ)బడినది, కాలినది; सन्तप्ते కాఁచఁబడినది, కాఁచినది పుం॰ लग्नभेदे దగ్ధలగ్న(ము)ము. న॰नक्षत्रभेदे దగ్ధనక్షత్ర(ము)ము; कतृणे కామంచికసవు.

दग्धा దగ్ధా, ఆ॰సీ॰ दग्धतिथौ 'దగ్ధతిథిః' చూ॥ सूर्याधिष्ठितदिशि సూర్యుఁడున్న దిక్కు; दग्धरुहायाम् తంగేడు†.

दघ దఘ, ధా॰ (दघते) धारणे ధరించుట, दाने దానము.

दधि దధి, ఇ॰ న॰ क्षीरविकृतिभेदे కలుపు, తయిరు, తైరు, పెరుగు, పెర్గు, పెర్వు, పెరుఁగు; वस्त्रे బట్ట. పుం॰श्रीवासे 'శ్రీవాసః' చూ॥ सर्जे మద్ది†. త్రిం॰धारणकर्तरि ధరించువది.

दधृक् దధృక్, ష॰త్రిం॰ धृष्टे దిట్ట धर्षण-कर्तरि పరిభవించువాఁడు.

दिग्धः దిగ్ధః, అ॰ త్రిం॰ प्रवृद्धे మిగులవృద్ధి నొందినది; लिप्ते పూయఁబడినది. పుం॰अग्नौ అగ్ని; प्रबन्धे ప్రబంధము; स्नेहे స్నేహము: लिप्तके 'లిప్తకః' చూ॥

दीधीङ् దీధీఙ్,ధా॰(दीधीते) दीप्तिदेवनयोः ప్రకాశించుట శోకించుట.

दुग्धम् దుగ్ధమ్, అ॰న॰ क्षीरे పాలు; दोहने పిదుకుట. త్రిం॰ कृतदोहने పిదుకఁబడినది; प्रपूरिते నిండింపఁబడినది.

दुग्धी దుగ్ధీ, ఈ॰సీ॰क्षीराव्याम् చిఱుపాలి†; दुग्धपाषाणे ఒక చెట్టు†.

दुघ దుఘ, ధా॰ (दोघति) हिंसने హింసించుట; प्रेरणे ప్రేరణ.

दुर्धी దుర్ధీ,ఈ॰త్రిం॰कुमतौदుర్బుద్ధిగలవాఁడు.

दृब्ध. దృబ్ధః, అ॰త్రిం॰ ग्रथिते కూర్పఁ (గ్రుచ్చఁ)బడినది, भीते వెఱచినవాఁడు. న॰ ग्रथने కూర్పు: भये వెఱపు.

दृन्धि దృన్ధిః, ఇ॰సీ॰ ग्रथने కూర్పు, కూర్చుట, పుష్పాదులను గ్రుచ్చుట.

दोग्धा దోగ్ధా, ఋ॰పుం॰ गोपाले గొల్ల; वत्से దూడ, सूर्ये సూర్యుఁడు; कवौ కవి త్రిం॰ दोहनकर्तरि పిదికెడిస్వభావము గలవాఁడు, दोहनकर्तरि పిదికెడివాఁడు.

दोघः దోఘః, అ॰పుం॰ गोवत्से ఆవుదూడ.

द्वि(द्वे)धा ద్వి(ద్వే)ధా, అవ్య॰ द्विप्रकारे ఇరుతెఱగులు, రెండువిధములుగా.

द्वैधम् ద్వైధమ్,అవ్య॰द्विधार्थे 'ద్విధా' చూ త్రిం॰ द्विधास्थिते ద్వివిధముగానున్నది. అ॰ న॰ विवादे కలహము; द्विप्रकारे రెండువిధములు, बलिना सन्धि कृत्वा अबलेन विरोधने బలవంతునితో సంధిచేసికొని బలహీనునితో విరోధించుట,बलिनो वैरिणो.मध्ये काकाक्षिवदलक्षितस्य उभयत्र वाचाऽऽत्मनस्समर्पणे బలవంతులైన ఇద్దఱు శత్రువులు దండెత్తివచ్చినప్పుడు ఒకరికిఁదెలియకుండునట్లు మఱియొకరితో సంధిచేసికొని ఇరువురకు అనుకూలుఁడువలె మెలఁగుట; संशये సంశయము, सैन्यस्य द्विधास्थितौ

సైన్యముయొక్క ద్వివిధభావము.

ध ३ ధ 3

दशधा దశధా, अव्यं॰ दशप्रकारे పదివిధము లుగా. [ययोः ఐదు. पुं॰ बुद्धे బుద్ధుఁడు

दशार्धम् దశార్ధమ్, अं॰नं॰ पञ्चसङ्ख्यासङ्ख्ये-

दिनार्धः దినార్ధః, अं॰पुं॰ दिवाभागस्य अर्धे సగముపగలు.

दिवान्ध దివాన్ధః, अं॰पुं॰ उलूके గ్రుడ్లగూబ. —न्धा —న్ధా, आं॰स्त्री॰ वल्गुलापक्षिणि కబోది పక్షి.

दुर्गन्ध. దుర్గన్ధః, अं॰ पुं॰ दुष्टगन्धे కంపు, గదురు, కబ్బు, గవులు, గొలు, పుస్తు, బూఁజు, విస్తు, చెడువాసన. सौवर्चले నల్ల ఉప్పు. त्रिं॰ दुर्गन्धिनि 'దుర్గన్ధి'యూ —न्धी —న్ధీ, नं॰त्रिं॰ दुर्गन्धयुक्ते దుర్గంధముగలది.

दुर्बोधम् దుర్బోధమ్, अं॰त्रिं॰ बोद्धुमशक्ये ఎఱుఁగరానిది. दुःखेन ज्ञेये కష్టముచే ఎఱుఁగఁదగినది.

दुर्योधः దుర్యోధః. अं॰त्रिं॰ दुःखेन योधनीये కష్టముచే పోరాడఁదగినవాఁడు.

दुर्मेधा దుర్మేధాః, सं॰ त्रिं॰ विवेकासमर्थे వివేచింప నసమర్థుఁడు; धारणाशून्यबुद्धिके బుద్ధిచిక్కించుకొనలేనివాఁడు.

दुर्विध· దుర్విధః, अं॰त्रिं॰ दरिद्रे పేదవాఁడు; खले దుర్జనుఁడు; मूर्खे మూర్ఖుఁడు.

दुश्शोधः దుశ్శోధః, अं॰त्रिं॰ दुःखेन शोधनीये కష్టముచే శోధింపఁదగినది; दुःखेन प्रतीकार्ये కష్టముచే ప్రతీకారముచేయఁదగినది. [సంధి.

दुष्षन्धि. దుష్షన్ధిః, इं॰पुं॰ दुष्टे सन्धौ దుష్ట

दुष्षेध దుష్షేధః, अं॰त्रिं॰ सेद्धुमसाध्ये నెఱవేర్పరానిది. [ద్యము.

दुस्साध దుస్సాధః, अं॰त्रिं॰ दुस्साध्ये దుస్సా

दुस्साधी దుస్సాధీ, नं॰ पुं॰ द्वास्थे ద్వారపాలకుఁడు. त्रिं॰ दुस्साधके దుష్టసాధకుఁడు.

दिगुपाधि దిగుపాధిః, इं॰पुं॰ उदयाचलादौ ఉదయగిరి అస్తగిరి మొ

दिनबन्धु దినబన్ధుః, उं॰पुं॰ सूर्ये సూర్యుఁడు.

देवान्धः దేవాన్ధః, सं॰नं॰ अमृते అమృతము, नैवेद्ये నైవేద్యము.

देहधिः దేహధిః, इं॰पुं॰ पक्षिपक्षे పక్షిఱెక్క. —धृक् —ధృక్, जं॰पुं॰ प्राणे ప్రాణము. त्रिं॰ देहधारके దేహధారి.

द्विमूर्ध. ద్విమూర్ధః, अं॰ त्रिं॰ मस्तकद्वययुते రెండుతలలుగలవాఁడు. —र्धा —ర్ధా, नं॰पुं॰ दानवभेदे ఒక దనుజుఁడు.

द्विविधः ద్వివిధః, अं॰त्रिं॰ द्विप्रकारे రెండు విధములు నున్నది.

ध - सं॰प्र॰ ధ - సం ప్ర

दंष्ट्रा(दन्ता)युधः దంష్ట్రా (దన్తా) యుధః, अं॰पुं॰ वराहे పంది.

दण्डवालधि దణ్డవాలధిః, इं॰पुं॰ गजे ఏనుఁగు.

दलेगन्धि· దలేగన్ధిః, इं॰पुं॰ सप्तच्छदे ఏడాకులయరఁటి†. [విధములైనది.

दशविध దశవిధః, अं॰त्रिं॰ दशप्रकारे పది

दक्षिणाबन्धः దక్షిణాబన్ధః, अं॰पुं॰ दक्षिणायामनुबन्धे అభిమానముతో నిచ్చెడి దక్షిణ.

दायबन्धु· దాయబన్ధుః, उं॰पुं॰ सोदरे సోదరుఁడు.

दारुगन्धा దారుగన్ధా, आं॰ स्त्री॰ चीडायाम् చీడ†. —वधू —వధూః, ऊं॰स्त्री॰ काष्ठपुत्तलिकायाम् కొయ్యబొమ్మ. —मूर्धा —మూర్ధా, नं॰पुं॰ उदयपर्वते ఉదయగిరి.

दिव्यगन्धम् దివ్యగన్ధమ్, अं॰नं॰ गन्धके గంధకము; लवङ्गे లవంగము —न्धा —న్ధా, आं॰स्त्री॰ चञ्चुशाके చెంచలి†. स्थूलैलायाम् పెద్దయేలకి†. [लायाम् మణిశిల.

दिव्यौषधि· దివ్యౌషధిః, इं॰स्त्री॰ मनःशि

दीर्घस्कन्धः दीर्घस्कన్ధః, అం॰పుం॰ తాలేరాజు†.

दीर्घायुधः దీర్ఘాయుధః, అం॰పుం॰ कुन्ते ఈటె, బల్లెము; वराहे పంది.

दुग्धबन्धः దుగ్ధబన్ధః, అం॰పుం॰ दुग्धदोहनार्थे गोःबन्धे పాలుపిదుకునప్పుడు ఆవుకాళ్లుకట్టు త్రాడు, ఉరు(ఱు,జ్జు) త్రాడు, ఉజ్జుకట్టు, దాయఁగట్టు. [చినవాఁడు.

दुर्विदग्ध. దుర్విదగ్ధ, అం॰త్రిం॰ गर्विते గర్విం

दूरवेधी దూరవేధీ, న్అం॰పుం॰ दूरापाते 'దూరాపాతః' చూ॥ दूरात् लक्ष्यभेदके దూరమునుండియే లక్ష్యమును భేదించువాఁడు.

दृढसन्धः -न्धिः దృఢసన్ధః -న్ధిః, అం॰ఇం॰ త్రిం॰ दृढावयवसन्धिमतिशरीरादौ దృఢమైన కీళ్లుగలశరీరము మొ॥ -स्कन्ध. -స్కన్ధః, అం॰పుం॰ क्षीरिकायाम् పాల†.

दृष्टिबन्धु దృష్టిబన్ధుః, ఉం॰పుం॰ खद्योते 'ఖద్యోతః' చూ॥ चिह्ने గురుతు

देवगन्धा దేవగన్ధా, ఆం॰సీం॰ महामेदायाम् మహామేద†. -वधू. -వధూః, ఊం సీం॰ अप्सरसि అప్సరస.

देवायुधम् దేవాయుధమ్, అం॰నం॰ इन्द्रधनुषि ఇంద్రధనుస్సు, वज्रादौ వజ్రము మొ॥

दैत्यपुरोधाः దైత్యపురోధాః, స్ం॰ పుం॰ शुक्रे శుక్రుఁడు.

दोलायुद्धम् దోలాయుద్ధమ్, అం॰నం॰ अनियतजयपराजये युद्धे జయాపజయముల నిర్ణయింపవీలుకాని యుద్ధము. [లక్క.

द्रुमव्याधिः ద్రుమవ్యాధిః, ఇం॰పుం॰ द्रुमामये

द्वन्द्वयुद्धम् ద్వన్ద్వయుద్ధమ్, అం॰నం॰ द्वयोर्द्वयोर्युद्धे ఇరువు రిరువురుగా పోరాడుట.

द्वात्रिंशदपराधाः ద్వాత్రింశదపరాధాః, అం॰పుం॰ బం॰ देवालये यानैर्वा पादुकाभिर्वा याने చెప్పులతోఁగాని వాహనముఎక్కికాని దేవళములోనికిఁ బోవుట; देवोत्सवेष्वसेवायाम् దేవతా ఉత్సవములలో సేవచేయకుండుట; तदग्रतोऽप्रणामे దేవునియెదుట నమస్కరింపకుండుట; उच्छिष्टे अशौचे च भगवद्वन्दनादिके ఉచ్ఛిష్టములోను అశౌచములోను దేవునకు మ్రొక్కుట; एकहस्तप्रणामे ఒంటిచేతితో మ్రొక్కుట, तत्पुरस्तात् प्रदक्षिणे దేవునియెదుట ప్రదక్షిణము చేయుట, पादप्रसारणे కాళ్లుచాఁచుట; पर्यङ्कबन्धने పర్యంక(యోగపట్టా)బంధనము, शयने పరుండుట; भक्षणे భుజించుట; मिथ्याभाषणे అసత్యము పలుకుట; उच्चैर्भाषणे పెద్దగా మాట్లాడుట; मिथोजल्पे పరస్పరమువాదులాడుట; रोदने ఏడ్చుట; विग्रहे పోట్లాడుట; निग्रहे శిక్షించుట; अनुग्रहे అనుగ్రహించుట; क्रूरभाषणे పరుషవచనములు; कम्बलावरणे ఉన్నికంబళి కప్పుకొనుట; परकीर्तेरपह्नुतौ సంకీర్తన చేయకుండుట; अश्लीलभाषणे బూతుమాటలు, अधोवायुविमोक्षणे పిత్తుట, साष्टीकृतासने కాలుపైకాలువేసికూర్చుండుట; परनिन्दायाम् పరనింద, परस्तुतौ పరస్తుతి, निजस्तुतौ च ఆత్మస్తుతియుననివియు; शक्त्या गौणोपचरे శక్తి(సిరి) యుండియు అల్పముగా పూజించుట, अनिवेदितभक्षणे నైవేద్యముపెట్టక భుజించుట; तत्तत्कालभवफलादीनामनर्पणे ఆ యా కాలములయందు లభించెడి ఫలపుష్పాదులను సమర్పింపకుండుట; विनियुक्तावशिष्टस्य व्यञ्जनादेः प्रदाने ఉపయోగించుకొనఁగా మిగిలియున్నదానిని అర్పించుట; गुरौ मौने గురువుదగ్గఱ ఉన్నప్పుడు మౌనవ్రతము; देवतानिन्दने అన్యదేవతానింద (ఈ ముప్పదిరెండు భగవదపచారములు).

द्वादशशुद्धि ద్వాదశశుద్ధిః ఇం॰సీం॰ लग्नस्य व्ययस्थाने ग्रहराहित्ये లగ్నమునకుపండ్రెండవయింట నే గ్రహములును లేకుండుట.

द्वारबन्धः ద్వారబన్ధః, అం॰పుం॰ द्वारशाखायाम्

దారబందము.

द्विजबन्धु. ద్విజబన్ధుః, ఉం పుం त्रैवर्णिकाधमे అపకృష్టద్విజుఁడు భట్టదైవజ్ఞాదులు.

न २ న 2

दघ्नः దఘ్నః, అం పుం यमे యముఁడు.

दनु. దనుః, ఉం స్త్రీం दानवमातरि దానవుల తల్లి.

दान దాన, ధాం (दानति –ते) खण्डने ఖండించుట. (दीदासति –ते) आर्जवे చక్కఁన సేయుట.

दानम् దానమ్, అం నం सविभागे చక్కఁగా పంచియిచ్చుట; सिद्धिहेतौ సిద్ధికారణము, न्यायार्जितस्य धनधान्यादे श्रद्धया अर्थिभ्यः प्रदाने న్యాయముగా సంపాదించిన ధన ధాన్యాదులను శ్రద్ధతో అర్థు(యాచకు)లకొసఁగుట, ఈవి, త్యాగ(మూ)ము; गजमदजले ఏనుఁగుమదజలము; छेदने ఛేదించుట; धने ధనము; पालने రక్షించుట; राज्ञामुपायभेदे దానోపాయము, विवेकज्ञानशुद्धौ వివేకజ్ఞానశుద్ధి, शुद्धौ శుద్ధి. త్రిం दीयमाने गवादिपदार्थे ఈయఁబడునట్టిపదార్థము, గోదానము భూదానము మొ॥

दानुः దానుః, ఉం త్రిం दातरि దాత; विक्रान्ते పరాక్రమముగలవాఁడు పుం वायौ వాయువు, सुखे సుఖము.

दिनम् దినమ్, అం నం षष्टिदण्डात्मके मानुषे अहोरात्रे దారీఖు, తేది, నాఁడు, దివ్వ, పూఁట, పొద్దు, ప్రొద్దు, మనుజులఅహోరాత్రరూపమైన అఱువదిగడియలకాలము, రోజు, सूर्यकिरणावच्छिन्ने काले పవలు, పగలు, सिंहकन्यातुलावृश्चिककुम्भमीनलग्नेषु సింహము కన్య తుల వృశ్చికము కుంభము మీనము-అనెడి ఆఱు లగ్నములు; तिथौ తిథి. वारे వారము, భానువారము మొ॥ త్రిం

खण्डिते ఖండింపఁబడినది.

दीन. దీనః, అం త్రిం दुःखिते దుఃఖపడినవాఁడు; दरिद्रे పేద; भीते భయపడినవాఁడు. నం तगरपुष्पे నందివర్ధనము

दीना దీనా, ఆం స్త్రీం मूषिकायाम् ఆఁడెలుక.

दूनः దూనః, అం త్రిం श्रान्ते శ్రమపడినవాఁడు; उपतप्ते పరితాపమునొందినవాఁడు, दुःखिते దుఃఖపడినవాఁడు.

दैनम् దైనమ్, అం నం दीनत्वे దైన్యము త్రిం दैनिके 'దైనికః' చూ

द्युनम् ద్యునమ్, అం నం लग्नात्सप्तमराशौ లగ్నమున కేడవయిల్లు. [बले బలము.

द्युम्नम् ద్యుమ్నమ్, అం నం धने ధనము;

द्यूनम् ద్యూనమ్, అం నం द्युने 'ద్యునమ్' చూ॥ త్రిం क्षीणे క్షీణించినది.

न ३ న 3

दशनम् దంశనమ్, అం నం कवचे కవచము; दन्तेन खण्डने కొఱుకుట, కఱచుట, మూ కొనుట, కాటుచే(వే)యుట.

दण्डघ्नः దణ్డఘ్నః, అం త్రిం दण्डपारुष्यकर्तरि దండపారుష్య(చూ)కర్త.

ददनम् దదనమ్, అం నం दाने దానము.

ददानः దదానః, అం త్రిం यच्छति ఇచ్చుచున్నవాఁడు. [రిస†, अवल्गुजे కారుగచ్చ†.

दद्रुघ्नः దద్రుఘ్నః, అం పుం चक्रमर्दके తగి

दधानः దధానః, అం త్రిం धारयति ధరించు (కట్టుకొను)చున్నవాఁడు.

दध्यन्नम् దధ్యన్నమ్, అం నం दध्योदने పెరుఁగన్నము. [ర్శనా' చూ॥

दध्यानी దధ్యానీ, ఈం స్త్రీం सुदर्शनायाम् 'సుద

दन्तिनी దన్తినీ, ఈం స్త్రీం दन्त्याम् దంతి†.

दमनः దమనః, అం పుం दमनके దవనము†; कुन्दे మొల్ల†, वीरे వీరుఁడు. నం दण्डने దండించుట, दमे దమ(చూ)ము త్రిం

शासनकर्तरि శాసించువాఁడు, उपशान्ते ఉప
శమించినది [నెల్లి†.
दमनी దమనీ, ఈంసీం अग्निदमन्याम् కూర
दमु(मू)ना: దము(మూ)నాః, స్ంపుం अग्नौ
అగ్నిః शुक्रे శుక్రుఁడు.
दम्भनम् దమ్భనమ్, అంనం दम्भे కపటము;
मोहने మోహపెట్టుట [శీలుఁడు
दयितुः. దయిత్నుః, తంత్రిం दयालौ దయా
दर्द(र्द्‌)घ्नः దర్ద్ర(ర్ద్రూ)ఘ్నుః, అంపుం दद्रुघ्ने
తగిరిస†.
दर्शनम् దర్శనమ్, అంనం आलोकने దరిసె
నము, దరిసించుట, కనుట, కనుఁగొనుట,
కన్గొనుట, కాంచుట, తిలకించుట, పొడగ
నుట, పొడగాంచు(చూ)ట మొగపడుట,
వీరువ, చూచుట; ज्ञाने తెలివి दर्पणे
అద్దము; वृत्तिभेदे(दृष्टौ) ఒక వృత్తి, దృష్టి
(చూ)చూపు· धर्मे ధర్మము; नेत्रे నేత్రము;
बुद्धौ బుద్ధి मनने అనుసంధానము; यगे
యాగము; रूपे రూపము; वर्णे వర్ణము;
शास्त्रे శాస్త్రము; स्वप्ने స్వప్నము; वैशेषि
कन्यायमीमासासाख्ययपातञ्जलवेदान्त रूपेषु
षड्दर्शनेषु వైశేషిక-న్యాయ-మీమాంసా-
సాంఖ్య-పాతంజల-వేదాంతదర్శనములు
शैवशाक्तसौरगाणेशवैष्णवनास्तिकदर्शनेषु శైవ
శాక్త-సౌర-గాణేశ-వైష్ణవ-నాస్తికదర్శన
ములు, बौद्धजैनादिदर्शनेषु బౌద్ధదర్శనము
జైనదర్శనము మొ
दलन. దలనః, అంత్రిం भेदकर्तरि పగులఁ
గొట్టువాఁడు. –नी –నీ, ఈంసీం मृत्पिण्डे
మట్టిపెళ్ల. [చిచ్చు
दवाग्नि· దవాగ్నిః, ఇంపుం दावाग्नौ కారు
दशन. దశనః, అంప్రం दन्ते పల్లు, शिखरे
శిఖరము. నం कवचे కవచము.
दहनः దహనః, అం పుం अग्नौ అగ్నిః
कपोते పావురము, चित्रके చిత్రమూలము†,
भल्लातके జీడి†, दुष्टे దుష్టుఁడుః रुद्रभेदे
ఒకరుద్రుఁడు. త్రిం दाहके దహించువాఁడు.
నం दहे కమరుచుట, కమర్చుట, కాలుచుట,
ముట్టించుట, దహించుట, కాల్చుటః कृत्तिका-
याम् కృత్తిక. [చుట.
दापनम् దాపనమ్, అంనం दानप्रेरणे ఇప్పిం
दामनि దామనిః, ఇంపుం दमनस्यापत्ये దమ
నునిబిడ్డ, आयुधजीविसंघभेदे ఆయుధము
బట్టి జీవించెడి ఒక సంఘము.
दामनी దామనీ, ఈంసీం पशुबन्धनरज्जौ
దామెన, పసులఁగట్టుదామెనత్రాడు, పలు
తలుగు(పలుపు)లుగల పొడుగుత్రాడు.
दामिनी దామినీ, ఈంసీం विद्युति మెఱుపు.
दालन దాలనః, అంపుం दन्तरोगभेदे ఒక
పంటిజబ్బు
दावाग्नि· దావాగ్నిః, ఇంపుం वनाग्नौ ఎర
గ(వ)లి, కారగ్గి, కార్చిచ్చు, కారు(ఱు)
చిచ్చు. అరణ్యాగ్ని. [దహింపఁజేయుట.
दाहनम् దాహనమ్, అంనం दहनाय प्रेरणे
दिक्ज्ञानम् దిగ్జ్ఞానమ్, అంనం दिशा ज्ञान-
साधने प्रकारभेदे దిక్కులను గుర్తించెడి
ఒక ప్రకారము.
दीपन. దీపనః, అంపుం कासमर्दे కసింద†ః
पलाण्डौ ఉల్లి मयूरशिखायाम् నెమిలిజుట్టు†;
शालिञ्चे శాలించశాకము†. నం कुङ्कुमे
కుంకుమము; तगरमूले తగర(చూ)మూ
లము; प्रकाशने ప్రకాశింపఁజేయుటః ग्राह्य-
मन्त्रसंस्कारभेदे గ్రహింపఁదగిన మంత్రము
యొక్క ఒక సంస్కారము. త్రిం दीपके
ప్రకాశింపఁజేయునది, दीपनसाधने దీపన
సాధనము. –नी –నీ, ఈంసీం पाठायाम्
చిలుబొద్ది†, मेथ्याम् మెంతి†; यवान्याम्
ఓమము†
दीप्ताग्नि దీప్తాగ్నిః, ఇంపుం अगस्त्ये అగ
స్త్యుఁడు త్రిం दीप्तजठराग्नियुक्ते జఠరాగ్ని

బాగుగా నున్నవాఁడు.

दुर्जनः దుర్జనః, అం॰త్రిం॰ दुष्टे దుష్టుఁడు.

दुर्दिनम् దుర్దినమ్, అం॰నం॰ हरिस्मरणरहिते दिने హరిస్మరణ లేని దినము, अहोरात्रवर्षणे రేయింబవలును గురియుట, वृष्टीवान: मेघच्छन्नेऽह्नि మబ్బుకమ్మినరోజు; मेघान्धकारे మబ్బుచీఁకటి, दुष्टदिने చెడురోజు.

दुर्नाम्नी దుర్నామ్నీ, ఈం॰సీం॰ दीर्घकोशिकायाम् ఏనుఁగుజలగ.

दुर्मना: దుర్మనాః, స॰త్రిం॰ दुर्मतौ దుర్బుద్ధి; विमनसि వ్యాకులచిత్తుఁడు.

दुर्योनिः దుర్యోనిః, ఇం॰సీం॰ निन्दितजातौ నీచజాతి. त्रिं॰ तद्वति అదిగలవాఁడు.

दुष्पानम् దుష్పానమ్, అం॰త్రిం॰ पातुमशक्ये త్రాగరానిది, నం॰ दु खेन पाने కష్టముతో త్రాగుట.

दुस्स्वप्नः దుస్స్వప్నః, అం॰పుం॰ अशुभसूचके स्वप्नभेदे అశుభము సూచించెడికల,చెడుకల.

दूतघ्नी దూతఘ్నీ, ఈం॰సీం॰ कदम्बपुष्प्याम् బోదతరము†.

दृशान: దృశానః, అం॰పుం॰ लोकपाले లోకపాలకుఁడు, ब्राह्मणे బ్రాహ్మణుఁడు. उपाध्याये ఉపాధ్యాయుఁడు; आचार्ये ఆచార్యుఁడు; विरोचनेసూర్యుఁడు ;నం॰ज्योतिषि వెలుఁగు.

देवन. దేవనః,అం॰పుం॰पाशके పాచిక. నం॰क्रीडायाम अట: जिगीषायाम् గెలువనిచ్ఛ-ద्युतौ వెలుఁగు; लीलोद्याने క్రీడోద్యానము,व्यवहारे వ్యవహారము; स्तुतौ స్తుతి: पद्मे పద్మము –ना –నా, ఆం॰ సీం॰ क्रीडायाम् ఆట, सेवायाम् సేవ, विलापे చింత.

देवान्नम् దేవాన్నమ్, అం॰ నం॰ अमृते చవి, వేలుపుబోనము,వేల్పులకూడు,అమృతము.

देशना దేశనా, ఆం॰సీం॰नियोगे ఆజ్ఞ. विधौ విధి, విధానము, उपदेशे ఉపదేశము..

देशिनी దేశినీ, ఈం॰సీ॰ तर्जन्यङ्गुलौ చూపుడువ్రేలు. [गुट. कम्पने కదలుట

दोलनम् దోలనమ్, అం॰నం॰ आन्दोलने ఊఁగు

दोषघ्न· దోషఘ్నః, అం॰త్రిం॰औषधादौ ఔషధము మొ

दोहनम् దోహనమ్, అం॰నం॰ अन्तःस्थितद्रवद्रव्यस्य बहिर्निस्सारणरूपे व्यापारे పిదు(కు) కుట. –नी –నీ, ఈం॰సీం॰ दोहनपात्रे పాలు పిదుకుపాత్ర

द्योतनम् ద్యోతనమ్, అం॰నం॰ प्रकाशे ప్రకాశము; प्रकाशने ప్రకాశింపఁజేయుట, दर्शने చూపు పుం॰ दीपे దీపము. త్రిం॰ प्रकाशके ప్రకాశింపఁజేయునది, द्योतनशीले ప్రకాశింపుస్వభావముగలది [మూలము†.

द्रयाग्नि ద్వయాగ్నిః, ఇం॰పుం॰ चित्रके చిత్ర

द्विजानिः ద్విజానిః, ఇం॰పుం॰ द्विभार्यके ఇద్దఱు భార్యలు గలవాఁడు.

द्विदाम्नी ద్విదామ్నీ, ఈం॰సీం॰ रज्जुद्वययुतायां गवि రెండుత్రాళ్ళు (పలుపు మఱియు ముకుత్రాడు)గల యావు

द्विमुनि ద్విమునిః, अव्यं॰ मुनिद्वये ఇద్దఱు మునులు. నం॰तद्वति ఇద్దఱుమునులుగలది.

द्विस्तना ద్విస్తనా, ఆం॰సీం॰ इष्टकाकृतिभेदे ఒక యిటికల వెలుగు.

द्वि(द्वि)स्विन्नम् ద్వి(ద్విః)స్విన్నమ్. అం॰ నం॰ द्विवारपक्वे तण्डुले ఉప్పుడుబియ్యపుటన్నము –ఆడుకులయన్నము.

द्विहीनम् ద్విహీనమ్, అం॰నం॰नपुंसकलिङ्गशब्दे నపుంసకలింగశబ్దము.

द्व्यहीन. ద్వ్యహీనః, అం॰త్రిం॰ दिनद्वयसाध्ये దినద్వయసాధ్యము పుం॰ क्रतुभेदे ఒక క్రతువు.

न ४ న 4

दग्धलग्नम् దగ్ధలగ్నమ్, అం॰నం॰ शून्यलग्ने శూన్యలగ్నము (తదియయందు సింహమక

రములు పాద్యమియందు తులామకరములు పంచమియందు కన్యామిధునములు సప్తమియందుకర్కాటకధనుస్సులు నవమియందు సింహవృశ్చికములు ఏకాదశియందు ధనుర్మీనములు త్రయోదశియందు వృషభమీనములు-ఇవి దగ్ధరాసు లనఁబడును).

दण्डस्थानम् దణ్డస్థానమ్,अ०न० उपस्थ दिषु-दशसु ఉపస్థము ఉదరము జిహ్వ హస్తములు పాదములు కన్నులు ముక్కు చెవులు ధనము దేహము.

दण्डाजिनम् దణ్డాజినమ్, अ०न० दण्डाजिनयोः समाहारे దండము కృష్ణాజినము, दम्भे డంబము; वञ्चनायाम् మోసము.

दधिधेनुः దధిధేనుః, उ०सी० दानभेदे పెరుఁగావు, ఒక దానము.

दध्योदनः దధ్యోదనః, अ०पु० दध्युपसिक्ते अन्ने దధ్యన్నము, పెరుఁగుతో సంస్కరింపఁబడిన యన్నము.

दनुसूनुः దనుసూనుః,उ०पु०दनुजे దానవుఁడు.

दयमानः దయమానః, अ०त्रि० दया कुर्वति దయసూపుచున్నవాఁడు.

दरसानःదరసానః, अ०पु०द्योते'ద్యోతః' చూ॥

दशाननः దశాననః, अ०पु० दशकण्ठे 'దశకణ్ఠః' చూ॥

दशेन्धनः దశేన్ధనః, अ०पु० दीपे దీపము

दक्षिणाग्निः దక్షిణాగ్నిః, इ०पु० अन्वाहार्यपचनाख्ये यज्ञाग्निमध्ये अग्निभेदे అన్వాహార్యపచననామకయజ్ఞాగ్నిమధ్యమునఁగల అగ్నివిశేషము; वेद्याः दक्षिणे अग्नौयज्ञవేదికకు దక్షిణభాగమున నుండెడి యగ్ని. —णेन —ణేన, अव्य० (सप्तम्यर्थेऽनौ) दक्षिणदिशि దక్షిణదిక్కున; दक्षिणदेशे దక్షిణ—దేశమున.

दामाञ्जनम् దామాఞ్జనమ్, अ०न० अश्व द्विपादबन्धनरज्जौ పాలాసత్రాడు, గుఱ్ఱము మున్నగువాని కాళ్లకుఁ గట్టెడి త్రాడు.

दारुचि(ची)नी దారుచి(చీ)నీ, ई०सी० गुडत्वचि దారుచి(చీ)ని 'గుడత్వక్' చూ।

दास्यमानः దాస్యమానః, अ०त्रि० भविष्यद्दानसम्बन्धिवस्तुनि ఈయఁబోవుచున్నట్టిది, ఈయనున్నది. [దిగ్జ్ఞాన(చూ)ము.

दिक्साधनम् దిక్సాధనమ్, अ०न० दिक्ज्ञाने

दिग्दर्शनम् దిగ్దర్శనమ్, अ०न० दिक्ज्ञानसाधनयन्त्रे దిక్సూచియంత్రము, కంపాసు, एकदेशस्य दर्शने ఒకింత గాంచుట.

दिग्वदनम् దిగ్వదనమ్, अ०न० तत्तद्दिग्वक्त्रे राशौ ఆయాదెసను మొగము గల మేషాది రాశి.

दिनमानम् దినమానమ్,अ०न० दिनस्य माने సూర్యదర్శనకాలమానవిశేషము. —रत्नम् —రత్నమ్,अ०न०दिनमणौ'దినమణిః' చూ॥

दिवाटनः దివాటనః, अ०पु० काके కాకి. —तनः —తనః,अ०त्रि० दिवाभवे పగటిది.

दिव्यप्रश्नः దివ్యప్రశ్నః, अ०पु० अनागतज्ञापके प्रश्ने భవిష్యత్తును దెలిపెడి ప్రశ్న. —मानम् —మానమ్, अ०न० दैवे माने దేవమానము. —रत्नम् —రత్నమ్, अ०न० चिन्तामणौ చింతామణి. —सानुः —సానుః, उ०पु० विश्वदेवभेदे ఒక విశ్వదేవత.

दीप्यमानः దీప్యమానః, अ०त्रि० प्रकाशमाने ప్రకాశించుచున్నట్టిది.

दीयमानः దీయమానః, अ०त्रि० वर्तमानदानसम्बन्धिवस्तुनि ఇవ్వఁ(ఈయఁ)బడుచున్నట్టిది.

दुग्धफेनः దుగ్ధఫేనః, अ०पु० शर्करासहितक्षीरडिण्डीरे చక్కెర చేర్చిన పాలనురుగు. —नी—నీ, ई०सी०क्षुपभेदे ఒకచెవ(చూ)ము.

दुर्दमनः దుర్దమనః,अ०त्रि० दुर्दमे 'దుర్దమః' చూ॥

दुर्वासना దుర్వాసనా, आ०सी० पूरयितुमश-

क्येच्छायाम् పూర్తిచేయనలవిగాని యిచ్ఛ

दुश्शकुनम् దుశ్శకునమ్, అం॰న॰अशुभसूचके निमित्तभेदे అప(వ)శకునము.

दुश्च्यवन దుశ్చ్యవనః,అం॰పుం॰इन्द्रे ఇంద్రుఁడు

दुष्कुलीन. దుష్కులీనః, అం॰త్రిం॰ दौष्कुलेये .'దౌష్కులేయః' చూ॥ పుం॰चोरे చోర(చూ) ము†.

दुष्पतनम् దుష్పతనమ్, అం॰ న॰ अपशब्दे అపశబ్దము. [शक्ये ఎఱుఁగరానిది.

दुष्प्रज्ञानम् దుష్ప్రజ్ఞానమ్, అం॰త్రిం॰ ज्ञातुम-

दूरभिन्न దూరభిన్నః, అం॰ త్రిం॰ अत्यन्त विलक्षणे మిక్కిలి వేఱైనది.

दूषयित्नु· దూషయిత్నుః,ఉం॰త్రిం॰ दूषणशीले దూషించుస్వభావము గలవాఁడు.

दृग्लम्बनम्-దృగ్లమ్బనమ్, అం॰న॰ ग्रहण ज्ञानप्रकारभेदे గ్రహణజ్ఞానసాధనమైన ఒక ప్రకారము.

दृढधन. -नुः దృఢధనః -నుః, అం॰పుం॰ शाक्यमुनौ గౌతమబుద్ధుఁడు.

देवजनः దేవజనః, అం॰పుం॰देवरूपे जने దేవ రూపుఁడైన మనుష్యుఁడు; उपदेवे 'ఉప దేవః' చూ। -दानी -దానీ,ఈం॰సీ॰हस्ति-घोषे ఏనుఁగుబీఱ†. -धानी -ధానీ, ఈం॰సీ॰इन्द्रपुर्याम् అమరావతి. -पत्नी-పత్నీ, ఈం॰సీ॰ मध्वालुके గెనుసుగడ్డ†. -पानम् -పానమ్,అం॰న॰ चमसे చమసము. -प्रश्न -ప్రశ్నః, అం॰పుం॰ उपश्रुतौ 'ఉపశ్రుతిః' చూ॥ -मानम् -మానమ్, అం॰న॰ मानुष-संवत्सरे మనుష్యులసంవత్సరము (దేవతల ఒక రోజు). -मुनिः -మునిః, ఇం॰పుం॰ देवर्षौ 'దేవర్షి' చూ॥ -यानम् -యానమ్, అం॰న॰ विमाने విమానము. ప్ర॰अर्चिरादि मार्गे అర్చిరాదిమార్గ(చూ)ము, శుక్లగతి. -यानी -యానీ, ఈం॰సీ॰ शुक्राचार्यपुत्र्याम् (ययातिराजभार्यायाम्) శుక్రాచార్యునికూఁ తురు (యయాతిరాజు-భార్య) -योनि -యోనిః, ఇం॰పుం॰ विद्याधराप्सरोयक्षरक्षो-गन्धर्व किंनरपिशाचगुह्यकसिद्धभूतेषुविद्या ధరులు అప్సరసలు యక్షులు రాక్షసులు గంధర్వులు కింనరులు పిశాచములు గుహ్య కులు సిద్ధులు భూతములు. -शुनी -శునీ, ఈం॰సీ॰ सरमायाम् సరమ. -सेना-సేనా, ఆం॰సీ॰ षण्मुखपत्न्याम् కుమారస్వామి-భార్య. -स्थानम् -స్థానమ్, అం॰న॰ देवा-लये 'దేవాలయః' చూ

देवोद्यानम् దేవోద్యానమ్, అం॰న॰ देवताना-मुद्यानेषु దేవతలయుద్యానవనములు(नन्दन-चैत्ररथवैभ्राजसर्वतोभद्रमिश्रकसिध्रकावणेषु నందనము చైత్రరథము వైభ్రాజము సర్వ తోభద్రము మిశ్రకము సిధ్రకావణ మనెడి ఆఱు వనములు).

दैनन्दिनम् దైనన్దినమ్, అం॰త్రిం॰ दिने दिने भवे ప్రతిదినము కలుగు(వచ్చు)నట్టిది.

दैवप्रश्न దైవప్రశ్నః, అం॰పుం॰ उपश्रुतौ 'ఉప శ్రుతిః' చూ॥ [రాత్రియందుఁ గలిగినది.

दोषातन· దోషాతనః, అం॰ త్రిం॰ रात्रिभवे

दोहदिनी దోహదినీ, ఈం॰సీ॰गर्भिण्याम् గర్భిణి

द्युमद्गानम् ద్యుమద్గానమ్, అం॰న॰ सामगा-नभेदे ఒక సామగానము.

द्योतमान. ద్యోతమానః, అం॰త్రిం॰ प्रकाशमाने ప్రకాశించుచున్నట్టిది.

द्रोणमाना ద్రోణమానా, ఆం॰సీ॰ द्रोणदुघा-याम् 'ద్రోణదుఘా' చూ

द्रौणायनः -निः ద్రౌణాయనః -నిః, అం॰ఇం॰ పుం॰ अश्वत्थाम्नि అశ్వత్థామ. [జందెము.

द्विजायनी ద్విజాయనీ, ఈం॰సీ॰ यज्ञोपवीते

द्वियमुनम् ద్వియమునమ్, అం॰న॰द्वयोर्यमुनयोः समाहारे రెండు యమునలు

द्विरशनम् ద్విరశనమ్, అం॰న॰ द्विवारभोजने రెండుమాఱులు భోజనము. -सन· -సనః,

అం॰పుం॰ सर्पे పాము. [రుక్త(చూ)ము.

द्विर्वचनम् ద్విర్వచనమ్, అం॰నం॰ द्विरुक्ते ద్వి

द्विहायनम् ద్విహాయనమ్, అం॰నం॰ वर्षद्वये రెండేండ్లు —नः —నః, అం॰త్రిం॰ द्विवर्षे पश्वादौ రెండేండ్లయీడుగల పశువు మొ —नी —నీ, ఈం॰సీం॰ द्विवत्सरगवि రెండేండ్ల పెయ్య.

द्वैतवनम् ద్వైతవనమ్, అం॰నం॰ द्वैतरूपेऽरण्ये ద్వైత మనెడి యరణ్యము, शोकमोहादिद्वन्द्वदोषशून्ये तपोवने శోకమోహాదిద్వంద్వ దోషములులేని తపోవనము.

द्वैपायनः ద్వైపాయనః, అం॰పుం॰ कृष्णद्वैपायने 'కృష్ణద్వైపాయనః' చూ

द्वैहायनम् ద్వైహాయనమ్, అం॰నం॰ द्विवर्षवयस्कभावे రెండేండ్లయీడు గలవాఁడుగా నుండుట.

न ५ న 5 -

दधिवामनः దధివామనః, అం॰పుం॰ दध्यन्नेन हवनीये वामनमेदे దధ్యోదనముతో హోమముచేయఁదగిన ఒక వామనుఁడు. నం॰ शालग्राममेदे ఒక వామనమూర్తిసాలగ్రామము.

दन्तधावन దన్తధావనః, అం॰పుం॰ खदिरे చండ్ర†, गुच्छकरञ्जे గుత్తికానుగు†, वकुले పొగడ†. నం॰ दन्तमार्जने పలుదోముట.

—पवनम् —పవనమ్, అం॰నం॰ दन्तकाष्ठे పలుదోముపుల్ల; दन्तधावने పలుదోముట.

दर्शयामिनी దర్శయామినీ, ఈం॰సీం॰ तमिस्रायाम् చీఁకటిరేయి. [చిమ్మ.

दवदहनः దవదహనః, అం॰పుం॰ दवाग्नौ కారు

दशवदनः దశవదనః, అం॰పుం॰ दशमुखे రావణుఁడు. ['అక్షౌహిణి' చూ॥

दशानीकिनी దశానీకినీ, ఈం॰సీం॰ अक्षौहिण्याम्

दक्षिणायनम् దక్షిణాయనమ్, అం॰నం॰ सूर्यस्य दक्षिणादिशा(गोल)सचारे సూర్యునిదక్షిణదిశా(గోళ)సంచారము, श्रवणादिषु मासेषु శ్రావణము మొదలుగా నాలుమాసముల కాలము, तुलादिराशिषट्के తుల మొదలుగా ఆఱురాసులు, देवानां रात्रौ దేవతల రాత్రి కాలము, असुराणां दिने అసురుల పగటి కాలము, दक्षिणमार्गे దక్షిణమార్గ(చూ)ము: तदभिमानदेवतायाम् దక్షిణాయనకాలభిమానదేవత. [व्यासमातरि వ్యాసునితల్లి.

दाश(स)नन्दिनी దాశ(స)నన్దినీ, ఈం॰ సీం॰

दिनयौवनम् దినయౌవనమ్, అం॰నం॰ मध्याह्ने మధ్యాహ్నము.

दिव्यगायन· దివ్యగాయనః, అం॰పుం॰ गन्धर्वे గంధర్వుఁడు. —यमुना —యమునా, ఆం॰సీం॰ नदीमेदे ఒక నది. [పిల్లి.

दीप्तलोचन దీప్తలోచనః, అం॰పుం॰ मार्जाले

दीर्घरसन· దీర్ఘరసనః, అం॰పుం॰ सर्पे పాము

—लोचन —లోచనః, అం॰పుం॰ शिवानुचरमेदे శివుని ఒక అనుచరుఁడు.

दीक्षितायनी దీక్షితాయనీ, ఈం॰సీం॰ दीक्षितस्य भार्यायाम् దీక్షితుని భార్య

दुग्धपाचनम् దుగ్ధపాచనమ్, అం॰నం॰ क्षीरपाकपात्रे పాలుకాఁచెడి కుండ.

दुर्गलङ्घनः దుర్గలఙ్ఘనః, అం॰పుం॰ उष्ट्रे ఒంటె.

दुर्विमोचन. దుర్విమోచనః, అం॰త్రిం॰ दुःखेन मोचनीये కష్టముతోఁగూడిన విడుపు గలది.

दूरदर्शन· దూరదర్శనః. అం॰పుం॰ गृध्रे గ్రద్ద; पण्डिते పండితుఁడు; यन्त्रमेदे దుర్భిణి.

दृढबन्धिनी దృఢబన్ధినీ, ఈం॰సీం॰ श्यामायाम् సోమలత†.

देदीप्यमानः దేదీప్యమానః, అం॰త్రిం॰ जाज्वल्यमाने మిక్కిలి ప్రకాశించుచున్నట్టిది.

देवगायनः దేవగాయనః, అం॰పుం॰ गन्धर्वे వేలుపుగాఁ, గంధర్వుఁడు. —दर्शनः —దర్శనః, అం॰త్రిం॰ देवदर्शके దేవతాదర్శనము

గలవాఁడు. –भवनम् –భవనమ్, అం॰న॰ अश्वत्थे రావి†, देवालये 'దేవాలయః' చూ –यजनम् –యజనమ్, అం॰న॰ कुरुक्षेत्रे కురుక్షేత్రము; यज्ञभूमौ యజ్ఞభూమి.

देवायतनम् దేవాయతనమ్, అం॰న॰ देवालये దేవాలయము. [ఒక ముద్ర.

दैत्यभूमिनी దైత్యభూమినీ, ఈం॰स्त्री॰ मुद्राभेदे

दैलीपायन. దైలీపాయనః, అం॰पुं॰ दैलीपेः पुत्रे దైలీపి(చూ)పుత్రుఁడు.

दोधूयमानः దోధూయమానః, అం॰त्रि॰ अतिशयेन कम्पनविशिष्टे మిక్కిలి కదలు –(వణఁకు)చున్నట్టిది

दोलायमान. దోలాయమానః, అం॰त्रि॰ दोलनविशिष्टे కంపించు(ఊఁగు)చున్నట్టిది.

द्रोहचिन्तनम् ద్రోహచిన్తనమ్, అం॰ న॰ 'వ్యాపాదః' చూ॰

द्रौपदायनि· ద్రౌపదాయనిః, ఇం॰त्रि॰ द्रुपदेन निर्वृत्ते ద్రుపదునిచేత చేర్పడినది.

द्विरदाशनःద్విరదాశనః, అం॰पुं॰सिंहेసింహము

न - सं॰ प्रं॰ న - సం॥ప్ర॥

दहनकेतन. దహనకేతనః, అం॰पुं॰धूमे పొగ.

दिक्करवासिनी దిక్కరవాసినీ, ఈం॰स्त्री॰ देवीभेदे ఒక దేవి. [జమ్మి†.

दुरितदमनी దురితదమనీ, ఈం॰स्त्री॰ शम्याम्

दुर्गतिनाशिनी· దుర్గతినాశినీ, ఈం॰स्त्री॰दुर्गायाम् దుర్గ, పార్వతి

दृतिवाततोरयनम् దృతివాతతోరయనమ్, అం॰న॰ सत्रभेदे ఒక సత్ర(యాగ)ము

दे(दै)वकीनन्द· దే(దై)వకీనన్దః, అం॰ पुं॰ श्रीकृष्णे శ్రీకృష్ణుఁడు.

देशपरिच्छिन्न దేశపరిచ్ఛిన్నః, అం॰त्रि॰ सर्वदेशाव्यापके ఒకచోటనుండి మరొకచోట లేనిది. एकदेशवर्तिनिఏకదేశమందుండునది.

दैत्यनिषू(सू)दन దైత్యనిషూ(సూ)దనః, అం॰ पुं॰ दैत्यारौ శ్రీవిష్ణువు.

द्युभ्वाद्यायतनम् ద్యుభ్వాద్యాయతనమ్, అం॰న॰ भूम्याकाशादीनामधिष्ठाने ब्रह्मणि భూమ్యాకాశములకధిష్ఠానమైన బ్రహ్మపదార్థము, ఆత్మ. [षण्मुखे కుమారస్వామి.

द्वादशलोचन. ద్వాదశలోచనః, అం॰ पुं॰

द्वादशायतनम् ద్వాదశాయతనమ్, అం॰ న॰ दशेन्द्रियमनोबुद्धिषु కర్మేంద్రియములు జ్ఞానేంద్రియములు మనస్సు బుద్ధి.

द्विपरार्धावसानम् ద్విపరార్ధావసానమ్, అం॰న॰ परान्तकाले 'పరాన్తకాలః' చూ॰

द्विविंशतिकीनम् ద్వివింశతికీనమ్, అం॰ त्रि॰ द्वाविंशतिसंख्यापरिमिते 22 సంఖ్యగలది.

प - सं॰प्रं॰ ప - సం. ప్ర।

दण्डप దణ్డపః, అం॰पुं॰ दण्डेन पालके नृपे దండముచేత పరిపాలించు ప్రభువు.

दण्डापूप. దణ్డాపూపః, అం॰ पुं॰ न्यायभेदे కఱ్ఱను లాగికొనఁగా దానికిఁగ్రుచ్చిన అప్పములను లాగికొనఁబడినవే యగు ననెడి ఒక సామెత.

धिपुष्पी దధిపుష్పీ, ఈం॰स्त्री॰ कोलशिम्ब्यामद 'కోలశిమ్బిః' చూ॰ –पूप: –పూపః, అం॰ पुं॰ अपूपविशेषे పెరుఁగుతో కలిపి వండిన బియ్యపు పిండి-అప్పము.

दन्तपुष्पम दన్తపుష్పమ్, అం॰ న॰ कुन्दे మొల్ల†; कतकफले చిల్లగింజ.

दर्प: దర్పః, అం॰ पुं॰ कस्तूर्याम् కస్తూరి, गर्वे గర్వము, हर्षजन्यमदे సంతోషముచేత మదించుట, गर्वभेदे గర్వవిశేషము; ऊष्मणि ఉక్క; उत्साहे ఉత్సాహము; धर्ममर्यादातिक्रमे ధర్మమర్యాద నతిక్రమించుట.

दर्भपुष्प. దర్భపుష్పః, అం॰पुं॰ सर्पभेदे ఒక పాము. [దర్భలుతఱుచుగాఁగల దేశము.

दर्भानूप. దర్భానూపః, అం॰पुं॰दर्भप्राये देशे

दर्शपाः దర్శపాః, अ०पु०ब० दर्शनमात्रेण पानृषु देवेषु (సమర్పించిన పదార్థములను) చూచినంత మాత్రముననే తృప్తిపొందెడి దేవతలు

दर्शविपत् దర్శవిపత్, त्०पु० चन्द्रे చంద్రుడు.

दलपः దలపః, अ०पु० दलपतौ 'దలపతి' మొ॥ न०शत्रे ఆయుధము: శస్త్రము सुवर्णे బంగారు. त्रि० विदारके చీల్చివేయునది

दलपुष्पा దలపుష్పా, आ० स्त्री० केतक्याम् మొగలి†. [పది గ్రామములపై అధికారి.

दशपः దశపః, अ०पु० दशग्रामाधिकारिणि

दशपञ्चतपाः దశపఞ్చతపాః, स्०पु० इन्द्रियनिग्रहपूर्वकपञ्चाग्नितपश्चारिणि ఇంద్రియనిగ్రహపూర్వకముగా పంచాగ్ని(మా)మధ్యమున తపస్సుచేయువాడు

दशाङ्गधूपः దశాఙ్గధూపః, अ०पु० पिशाचादिनाशके धूपभेदे ఒక ముంతపొగ.

दिनप. దినపః, अ०पु० सूर्ये సూర్యుడు, सूर्यादिषु సూర్యుడు చంద్రుడు మొ॥ भानुवारादिषु ఆదివారము సోమవారము మొ॥

दिम्प దిమ్ప ధా०(दिम्पयति) सघाते ప్రోగుచేయుట. [గన్నేరు†.

दिव्यपुष्पः దివ్యపుష్పః अ०पु० करवीरे

दिवस्पृक् దివస్పృక్, श्०पु० विष्णौ విష్ణువు, आकाशस्पर्शिनि ఆకసమును దాకునది, —శబ్దము మొ॥ स्वपरप्रकाशके प्रदीपे తాను ప్రకాశించి ఇతరమును ప్రకాశింపజేయునది

दिवास्वाप· దివాస్వాపః, अ०पु० उलूके గుడ్లగూబ. —पा —పా, आ०स्त्री० वल्गुलीखगे కబోదిపక్షి.

दीपः దీపః, अ० पु० स्वपरप्रकाशके దివ్వె, జిగటాలు, జోతి, తిల్లిక, తిర్వక, దిప్పెము, దివియ, దివె, దివ్వియ, దివ్య, దివ్వె, దీవియ, దీవె, పంజు, దీపము: प्रकाशके ప్రకాశింపజేయునది. [వర్తి.

दीपकूपी దీపకూపీ, ई०स्त्री० दीपवर्त्याम् దీపపు

दीपपादपः దీపపాదపః, अ०पु० दीपस्तम्भे దీపస్తంభము.

दीपपुष्प. దీపపుష్పః, अ०पु० चम्पके సంపంగి†

दीपी దీపి, धा०(दीप्यते) दीप्तौ ప్రకాశించుట.

दीर्घपात् దీర్ఘపాత్, द्०पु० कङ्के రావులుగు.

दीर्घपादप దీర్ఘపాదపః, अ०पु० तालेతాడు†; पूगे పోక†.

दुग्धपुष्पी దుగ్ధపుష్పీ, ई०स्त्री० वृक्षभेदे ఒక చెట్టు, सेवन्ताली ఒక కంద†

दुराप· దురాపః, अ०त्रि० दुर्लभे పొందరానిది. न० दुष्प्राप्तौ కష్టముచే లభించుట.

दुरालाप· దురాలాపః, अ०पु० दुर्वचने చెడుమాట. त्रि० कद्वदे 'కద్వద' చూ॥

दुर्गपुष्पी దుర్గపుష్పీ, ई०स्त्री० वृक्षभेदे ఒక చెట్టు.

दृप దృప, धा० (दृप्यति) हर्षमोहनयो. సంతోషము గర్వము (दृपति) उत्क्लेशे ఉత్కంఠ దుఃఖము. (दर्पति, दर्पयति —ते) सदीपने ప్రకాశింపజేయుట.

दृशिस्वरूप. దృశిస్వరూపః, अ०त्रि० चैतन्यमात्रे చిన్మాత్రము, కేవలచైతన్యము.

दृष्टिगा· దృష్టిపాః, अ० पु० ब० देवगणभेदे ఒక దేవగణము.

दृष्टिविक्षेपः దృష్టివిక్షేపః, अ०पु० कटाक्षदर्शने కడకంటిచూపు: दर्शनान्तराये కన్నుచెదరుట, दृक्क्षेपे చూచుట.

दृष्टिक्षेप· దృష్టిక్షేపః, अ०पु० दृक्क्षेपे చూచుట.

दृक्क्षेप. దృక్క్షేపః, अ०पु० दृष्टिपाते కన్నువేయుట, చూచుట.

देवकल्पः దేవకల్పః, अ०त्रि० देवतुल्ये దేవునితో సమానుడు. —दीपः —దీపః, अ०पु० नेत्रे కన్ను. —धूपः —ధూపః, अ० पु० गुग्गुलौ గుగ్గిలము, सर्जरसे సజ్జరసము.

देवपूः దేవపూః, र्०स्त्री० अमरावत्याम् అమరావతి. [కర్మ.

देवशिल्पी దేవశిల్పి, न्०पु० विश्वकर्मणि విశ్వ

देवसर्षप దేవసర్షపః, अ॰पु॰वृक्षभेदे ఒకచెట్టు.
देशरूपम् దేశరూపమ్, अ॰न॰समञ्जसे సమంజసము. पु॰ प्रशसिते देशे ప్రశంసింపఁదగిన దేశము. [ఒకె గరుడునికొడుకు.
दैत्यद्वीपः దైత్యద్వీపః, अ॰पु॰गरुडात्मजभेदे
दैलीपिः దైలీపిః, इ॰पु॰ दिलीपापत्ये దిలీపునికొడుకు, రఘుమహారాజు.
दैवदीप దైవదీపః, अ॰पु॰ नेत्रे కన్ను.
दैवारिप దైవారిపః, अ॰पु॰ शङ्खे శంఖము.
द्यूतप्रतिपत् ద్యూతప్రతిపత్, द॰सी॰ कार्तिकिकशुद्धप्रथमतिथौ కార్తికశుద్ధపాడ్యమి
द्राप. ద్రాపః, अ॰पु॰ आकाशे ఆకాశము; पङ्के బురద. मूर्खे మూర్ఖుఁడు; शिवे శివుఁడు
द्रोणपुष्पी ద్రోణపుష్పీ ई॰सी॰ क्षुपभेदे ఒక కుపము†: द्रोणे తుమ్మి†.
द्वादशांशाधिपा· ద్వాదశాంశాధిపాః, अ॰पु॰ ब॰ राश्यधिपतिषु రాశ్యధిపతులు.
द्वारगोप. ద్వారగోపః | द्वारप· ద్వారపః | अ॰पु॰ द्वास्थे ద్వారపాలకుఁడు.
द्विजप्रपा ద్విజప్రపా, आ॰सी॰ पक्षिणा प्रपायाम् పిట్టలు నీటిని త్రావుటకై కట్టబడిన తొట్టి మొ॥
द्विपः ద్విపః, अ॰पु॰ गजे రెంటత్రాగుడు, ఏనుఁగు. नागकेसरे నాగకేసరము†.
द्विपात् ద్విపాత్, द॰त्रि॰ पादद्वययुते రెండు పాదములుగల పాము
द्विरपः ద్విరాపః, अ॰पु॰ द्विपे ఏనుఁగు.
द्विरूपः ద్విరూపః, अ॰त्रि॰ रूपद्वययुते రెండు రూపములుగలది.
द्विशूर्प· ద్విశూర్పః, अ॰त्रि॰ शूर्पाभ्या क्रीते రెండు చేటల ధాన్య మిచ్చి కొన్న వస్తువు
द्विषन्तप. ద్విషన్తపః, अ॰त्रि॰ परन्तपे శత్రువులఁ దపింపఁజేయువాఁడు.
द्वीप. ద్వీపః, अ॰पु॰ द्वीपतुल्ये अवलम्बनस्थाने ద్వీపమును బోలిన ఆశ్రయస్థానము; जम्बूप्लक्षकुशक्रौञ्चशाकशाल्मलिपुष्करेषु सप्तसु జమ్బూ-ప్లక్ష-కుశ-క్రౌంచ-శాక-శాల్మలి-పుష్కర-ద్వీపములు; वारिणोऽन्तस्तटे దీవి, గడ్డ, నడుదీవె, నెడిమె, నది మిదిన్నె, లంక, నీళ్లనడుమనున్న దిన్నె; व्याघ्रचर्मणि పులితోలు; व्याघ्रे పులి. [పులి.
द्वीपी ద్వీపీ, न॰पु॰ चित्रके చిఱుతపులి, व्याघ्रे
द्वैप. ద్వైపః, अ॰पु॰ द्वीपिचर्मावृतरथे పులితోలు గప్పిన తేరు. न॰ व्याघ्रचर्मणि పులితోలు त्रि॰ द्वीपसम्बन्धिनि ద్వీప(వ్యాఘ్ర)సంబంధమైనది.

फ - ఫ

दन्तशोफ· దన్తశోఫః, अ॰पु॰ दन्तव्रणे పంటికుఱుపు. [గ్రహయోగము.
दुरुफ దురుఫః, अ॰पु॰ ग्रहयोगभेदे ఒక
दृन्फू. దృన్ఫూః, ऊ॰सी॰ सर्पजातौ సర్పజాతి; वज्रे వజ్రము.
दृन्फ దృన్ఫ, धा॰ (दृफति, दृम्फति) उत्क्लेशे ఉత్కటదుఃఖము; क्लेशने దుఃఖపెట్టుట.
दृफ(म्फ) దృఫ(మ్ఫ), धा॰(दृम्फति) 'दृन्फ' -पश्य 'దృన్ఫ' చూ॥
द्विरेफः ద్విరేఫః, अ॰पु॰ बर्बरे 'బర్బరః' చూ భృङ्गे తుమ్మెద.
द्विशफ ద్విశఫః, अ॰पु॰ द्विखुरे 'ద్విఖురః' చూ॥

ब - బ

दाडिम्ब. దాడిమ్బః, अ॰पु॰ दाडिमे దాడిం(శిం)బ, దాడివిమ్మ, దాడి(శి)మ్మ, దానిమ్మ.
देवकुरुम्भा దేవకురుమ్భా, आ॰सी॰ महाद्रोण्याम् పెద్దపాఁపర.

भ - सं॰ प्र॰ భ - సం ప్ర

दण्डभृत् దణ్డభృత్, त॰पु॰ कुलाले కుమ్మరి; नृपे రాజు, यमे యముఁడు. त्रि॰ दण्डधा-

ङ्के దండము ధరించినవాఁడు.

दण्डविष्कम्भ. దణ్డవిష్కమ్భః,అం॰పుం॰ कुठरे 'కుఠరః' చూ [मेदे ఒక పంటిబద్దు.

दन्तवैदर्भ దన్తవైదర్భః,అం॰పుం॰ दन्तरोग

दन्भ దన్భు, ధాం॰(दभ्नोति) दम्भे కపటము (दम्भयते) सघाते ప్రోఁగుసేయుట.

दभि దభి,ధాం॰(दम्भयति–ते)प्रेरणे ప్రేరణ

दम्भः దమ్భః,అం॰పుం॰कपटे కపట(చూ)ము. दोषे దోషము; स्थितस्यास्थितस्य वा धर्मस्य प्रकटीकरणे ఉన్నధర్మమునుగాని లేనిధర్మ మునుగాని వెల్లడిచేసికొనుట; लोभवचना-‥ध्या धर्मानुष्ठाने డంబము, డంబు, దబ్బు, దాఁబు,లోభముతోను లోకవంచనకయియును ధర్మము ననుష్ఠించుట.

दम्भु దమ్భు,ధాం॰(दभ्नोति) दम्भनेదంభము.

दर्भ· దర్భః, అం॰పుం॰ कुशे కొస్సె, దబ్బ, దర్భ†; कुशमेदे ఒక దర్భ काशे తెల్లి† बल्वजे మొదవగడ్డి†, शाद्वले లేఁతపచ్చిక† मुञ्जे ముంజిగడ్డి†.

दर्शनप्रतिभू దర్శనప్రతిభూః, ఊం॰పుం॰ प्रति-भूमेदे చూచుటకుఒప్పికొనిన పూఁటకాఁపు

दल्भ. దల్భః, అం॰పుం॰ऋषिविशेषे ఒకఋషి चक्रे చక్రము; पापे పాపము, वञ्चनायाम् మోసము.

दशरूपभृत् దశరూపభృత్,తం॰పుం॰ विष्णौ పది వేషములసామి(దిట్ట),విష్ణువు. [దేశము.

दशीविदर्भ దశీవిదర్భః, అం॰పుం॰ देशमेदे ఒక

दारुगर्भा దారుగర్భా, ఆం॰స్త్రీం॰ दारुस्त्रियाम् కొయ్యబొమ్మ; काष्ठकदल्याम् కట్టెయరఁటి†

दार्भ. దార్భః, అం॰త్రిం॰ दर्भसबन्धिनि దర్భ సంబంధమైనది;

दाल्भ्य· దాల్భ్యః, అం॰ పుం॰ బం॰ दाल्भ्यस्य छात्रेषु దాల్భ్యునిశిష్యులు.

दासीसभम् దాసీసభమ్, అం॰ నం॰ दासीना सघ ते దాసీలసమూహము

दिन्भ దిన్భు, ధాం॰(दिम्भयते) सघाते ప్రోఁగు సేయుట.

दिभि దిభి, ధాం॰ (दिम्भयति –ते) नोदने ప్రేరణ. [దివియకంబము·

दीपस्तम्भ. దీపస్తమ్భః, అం॰ పుం॰ दीपवृक्षे

दीर्घवर्षाभू దీర్ఘవర్షాభూః, ఊం॰ స్త్రీం॰ श्वेत-पुनर्नवायाम् తెల్లగలిజేరు†.

दुण्डुभ దుణ్డుభః, అం॰త్రిం॰डुण्डुमे 'డుణ్డుభః' చూ –भि –భిః, ఇం॰పుం॰ दुन्दुभौ భేరి.

दुन्द(न्दु)भ దున్ద(న్దు)భః,అం॰పుం॰दुन्दुभौభేరి.

दुन्दुभि దున్దుభిః, ఇం॰పుం॰मेर्याम् భేరిః.रक्षो-(दैत्य)मेदे ఒక రాక్షసు(దైత్యు)ఁడు; वत्स-रमेदे ఒక సంవత్సరము; वरुणेవరుణుఁడు; विषे విషము. స్త్రీం॰ अक्षबिन्दुत्रिकद्वये పాచి కలమీఁది మూఁడు బొట్ల (చుక్కల) జత; प शके పాచిక; द्यूतोपकरणमेदे రెండుగు ప్రక్కల బిందువులు గలిగి సువర్ణశృంగాది వికారమై యుండెడి ఒక పాచిక.

दुरालभा –म्भा దురాలభా–మ్భా, ఆం॰స్త్రీం॰ यासे తీఁటకసింద†. –म्भः–మ్భః,అం॰త్రిం॰ दु खेन स्पर्शार्हे తాఁకుటకు కష్టమైనది,

दुर्लभ· దుర్లభః, అం॰ పుం॰ कचूरे గచ్చి గల వాఁడు; कर्चूरे గంట్లకచోరము†. త్రిం॰ लब्धुमशक्ये లరిది,కడిఁది,గగనము,గొట్టు, బంగారము,బంగారు, దాఁతి,ద్రాఁతి, మంది, వెక్కసము, దొరకనిది,లభింపనిది, अति-प्रशस्ते మిగులప్రశస్తము; दुष्प्रापे కష్టముచే లభించునది; प्रिये ప్రియము, –आ –బా,- ఆం॰స్త్రీం॰ श्वेतकण्टकार्याम् తెల్లవాఁకుడు†; दुरालभायाम् తీఁటకసింద†.

दुर्लाभ· దుర్లాభః, అం॰పుం॰ दु खेन लामे కష్ట ముచే లభించుట.

दूडभ· దూడభః, అం॰త్రిం॰ दु खेन दम्भनीये కష్టముచే దంభింపఁ(మోహింపఁ)జేయబడు నది.

सूर्ये సూర్యుఁడు; सर्पे పాము
दृग्भूः దృగ్భూః, ఊం సీం वज्रे వజ్రము.
दृन्भूः దృన్భూః, ఊంపుంकथके చెప్పువాఁడు.
कपौ కోఁతి, दृग्भुवि 'దృగ్భూః' చూ प्रभौ
ప్రభువు, सन्दर्भकर्तरि కూర్పరి; तरुसर्प
जातौ వృక్షసర్పజాతి, चक्रसर्पे చక్ర(చ
క్రాకార)సర్పము.
दृभ దృభ, ధాం (दर्भति, दर्भयति –ते)
संदर्भे సందర్భము, కూర్పు.
दृभी దృభీ, ధాం (दृभति) ग्रन्थे కూర్పుట.
- (दर्भति, दर्भयति) भये భయము.
देवगर्भ. దేవగర్భః, అంపుం देव हितगर्भके
नरादौ దేవతావీర్యజనితులగుమనుష్యాదులు
देवदुन्दुभि· దేవదున్దుభిః, ఇంసీం रक्ततुल-
स्याम् ఎఱ్ఱతులసి†.
देवभूः దేవభూః, ఊం పుం स्वर्गे స్వర్గము,
देवत्वप्राप्तौ దేవత్వమునొందుట; तद्वति అది
గలవాఁడు. –भृत् –భృత్, త్ం పుం इन्द्रे
ఇంద్రుఁడు; विष्णौ విష్ణువు. [పొన్న†.
देववल्लभः దేవవల్లభః, అంపుం पुन्नागे सुर
देवसभा దేవసభా, ఆంసీం सुधर्मायाम्
వేగంటికచ్చేరి, దేవతల కొలువుకూటము.
राजसभायाम् రాజసభ.
देहभुक् దేహభుక్, జ్ంపుం जीवे జీవుఁడు;
सूर्ये సూర్యుఁడు –भृत् –భృత్, త్ంపుం
देहाभिमानिनि जीवे దేహాభిమానము గల
జీవుఁడు. [बके వక్కుక్కొంగ.
द्वा(दा)रबलिभुक् ద్వా(దా)రబలిభుక్, జ్ంపుం
द्वारस्तम्भः ద్వారస్తమ్భః, అంపుం द्वाराङ्ग
स्तम्भे వాకిటి కంగముగా నుండెడి కంబము.
द्वितीयाभा ద్వితీయాభా, ఆం సీం दारुह-
रिद्रायाम् మ్రానిపసుపు†.

म २ మ 2

दम దమః, అంపుం दमने అడఁ(ణఁ)చుట;
पङ्के అడుసు, बहिरिन्द्रियनिग्रहे బాహ్యేం
ద్రియనిగ్రహము; शमे మనోనిగ్రహము,
दण्डने దండించుట
दमी దమీ, న్ంత్రిం दमनशीले దమన(చు)
ము స్వభావముగఁ గలవాఁడు
दमु దము, ధాం (दाम्यति) उपशमे ఉపశ
మము. दण्डे దండించుట. [वज्रे వజ్రము.
दलिम. దల్మిః, ఇంపుం इन्द्रे ఇంద్రుఁడు,
दस्म దస్మః, అం పుం अग्नौ అగ్ని चोरे
దొంగ; दर्शनीये చూడఁదగినవాఁడు. दुष्टे
దుష్టుఁడు; यजमाने యజమానుఁడు
दामन् దామన్, అంనం योक्त्रे తగులు, తలుగు,
తల్లు, పలుగు, పల్లె, పలుపు, పశుకంఠరజ్జువు;
सन्धाने కూర్పుట; लोके లోకము
दाम –मा దామ –మా, ఆంన్ంస్రీం माला-
याम् దండ, रज्जौ త్రాడు; दामन्याम् 'దా
మనీ' చూ दुग्धबन्धे 'దుగ్ధబన్ధః' చూ॥
दा(दौ)लिम. దా(దౌ)ల్మిః, ఇం పుం इन्द्रे
ఇంద్రుఁడు. [పమేతము.
द्युमः ద్యుమః, అంత్రిం द्युसहिते ద్యు(చు)
द्रम ద్రమ, ధాం (द्रमति) गतौ గతి.
द्रम्मः ద్రమ్మః, అంపుం आणकस्य द्वादशांशे
రువ్వ, దమ్మిడి, పైస, षोडशपणेषु పదు
నాఱుపణములు.
द्रुम. ద్రుమః, అంపుం पारिजाते పారిజాతము†.
वृक्षे చెట్టు; किम्पुरुषाधीशभेदे ఒక కిన్నర
ప్రభువు.
द्रुम्म ద్రుమ్మ, ధాం (द्रुम्मति) गतौ గతి.

म ३ మ 3

दण्डिमा దణ్డిమా, న్ంపుం दण्डस्य भावकर्मणोः
దండించువాని భావము కర్మయు.
दत्तात्मा దత్తాత్మా, న్ంపుం स्वयगातमाना दत्तपुत्रे
తానుగా తనను సమర్పించుకొనినపుత్రుఁడు.
दत्रिमः దత్రిమః, అం పుం दत्तके దత్తపు

త్రుఁడు త్రిం दाननिर्वृत्ते దానముచేతనైనట్టిది.

दशम. దశమః, अं त्रिं दशाना पूरणे పదవది (పదియవది); పది మవవాఁడు. -मी -మీ, ईं सीं तिथिविशेषे దశమి; नव-तेरूर्ध्वावस्थायाम् తొంబదియేండ్లకు మించిన వయస్సు न्ं त्रिं अतिवृद्धे మిక్కిలి వృద్ధుఁడు.

दाडिम. దాడిమః अं त्रिं द डिम्बे దాని(?)మ్మ. -मी-మీ, ईं सीं एलायाम् ఏలకి†.

दालिमः దాలిమః, अं पुं दाडिम्बे దానిమ్మ†.

दीप्तिमत् దీప్తిమత్, त् ं त्रिं दीप्तियुक्ते దీప్తి (కాంతి)మంతము.

दीर्घिमा దీర్ఘిమా, न्ं पुं द्राघिम्नि నిడివి

दुग्धाश्मा దుగ్ధాశ్మ, न्ं पुं दुग्धपाषाणे 'దుగ్ధపాషాణః' చూ [పచ్చియుల్లి†

दुद्रुमः దుద్రుమః, अं पुं हरितपलाण्डौ

दुरात्मा దురాత్మ, न्ं त्रिं दुष्टचित्ते కుమతి, దురాత్ముఁడు.

दुर्गमम् దుర్గమమ్, अं त्रिं दुर्गमनीये ప్రయాసచే వెళ్ళఁదగినది; दुर्ज्ञेये కష్టముచే ఎఱుఁగఁదగినది.

दुर्दमः దుర్దమః, अं त्रिं दु खेन दम्ये ప్రయాసచే అణఁచఁదగినది; दमयितुमशक्ये అణఁచరానిది.

दुर्द्रुमः దుర్ద్రుమః, अं पुं पलाण्डौ ఉల్లి†.

दुर्धर्मा దుర్ధర్మ, न्ं त्रिं दुष्टधर्मयुक्ते అధర్మాత్ముఁడు.

दुर्नामा దుర్నామా, न्ं सीं अर्शोरोगे మూలవ్యాధి. आं न्ं सीं दीर्घकोशिकायाम् ఏనుఁగుబలగ. [కః' చూ॥ कोठे 'కోఠః' చూ॥

दुश्चर्मा దుశ్చర్మ, न्ं पुं द्विनग्नके 'ద్వినగ్న

दुष्कर्मा దుష్కర్మ, न्ं नं पापे పాపము. -त्रिं पापिनि పాపి.

दुः(ष्)षमम् దుః(ష్)షమమ్, अव्यं असमञ्जसे అయుక్తము; निन्दायाम् నింద.

दुस्समम् దుస్సమమ్, अव्यं असमञ्जसे అయుక్తము.

दृक्कर्म దృక్కర్మ, न्ं नं ग्रहदर्शनयोग्यता-ज्ञानार्थकर्मभेदे గ్రహములఁగనిపట్టెడి క్రియా విశేషము. [देवस्वरूपे దేవస్వరూపుఁడు.

देवात्मा దేవాత్మ, न्ं पुं अश्वत्थे రావి†;

द्युतिमान् ద్యుతిమాన్, त् ं त्रिं प्रशस्तकान्ति युक्ते ప్రశస్తమైన కాంతిగలవాఁడు.

द्योभूमि ద్యోభూమిః, इं पुं खगे పక్షి. -मी -మీ, इं सीं द्विं द्यावाभूम्यो. భూమ్యాకాశములు

द्रढिमा ద్రఢిమా, न्ं पुं दार्ढ्ये 'దార్ఢ్యమ్' చూ॥

द्राघिमा ద్రాఘిమా, न्ं पुं दैर्घ्ये నిడివి.

द्विजन्मा ద్విజన్మ, न्ं पुं अण्डजे పక్షి; दन्ते పల్లు; ब्राह्मणक्षत्रियवैश्येषु దుగపుట్టుకలు, బ్రాహ్మణక్షత్రియవైశ్యులు, तुम्बुरौ తుంబురు†. त्रिं द्वि जाते రెండుమాఱులు పుట్టునది

द्विभूमः ద్విభూమః, अं त्रिं भूमिद्वययुते प्रासादादौ రెండుభూములు(అంతస్తులు)గల మేడ మొ॥

म 4 మ 4

दण्डयाम దణ్డయామః, अं पुं अगस्त्ये అగస్త్యుఁడు; दिने దినము; यमे యముఁడు.

दधिघर्म దధిఘర్మః, अं पुं कर्मभेदे దధిసంస్కారకర్మ.

दर्वि(र्वी)होमः దర్వి(ర్వీ)హోమః, अं पुं अप्रकृतिविकृतिहोमे ప్రకృతి వికృతి భిన్న హోమము.

दक्षिणेर्मा దక్షిణేర్మ, न्ं पुं लुब्धेन दक्षिण-भागे कृतव्रणे मृगे బోయవానిచే కుడిభాగమందు గాయపఱుపఁబడిన మృగము.

दानकामः దానకామః, अं त्रिं दातरि దాత. -धर्म. -ధర్మః, अं पुं दानात्मके धर्मे

దానరూపమైన ధర్మము.

दारकर्म దారకర్మ, న్ం పుం विवाहे పెండ్లి

दिनागमः దినాగమః, అం పుం प्रभाते ప్రాతఃకాలము. [కచరః చూ

दिवंगमः దివంగమః, అం త్రిం नाकचरे 'నా

दीधितिमान् దీధితిమాన్, న్ం పుం अंशुमति సూర్యుఁడు. [ఒక విశ్వదేవుఁడు

दीप्तरोमा దీప్తరోమా, న్ం పుం विश्वेदेवभेदे

दीर्घद्रुमः దీర్ఘద్రుమః, అం పుం शाल्मली బూరుగు†. —रोमा —రోమా, న్ం పుం शिवानुचरभेदे ఒక శివానుచరుఁడు; भल्लूके ఎలుగుగొడ్డు —सूक्ष्म· —సూక్ష్మః, అం పుం प्राणायामभेदे ప్రాణాయామవిశేషము —सोमः —సోమః, అం పుం सोमयागविशेषे ఒక సోమయాగము.

दुःखग्रामः దుఃఖగ్రామః, అం పుం संसारे సంసారము; दुःखसमुदाये దుఃఖసమూహము.

दुरानम. దురానమః, అం త్రిం आनमयितुमशक्ये వంచరానిది; दुःखेन आनमनीये ప్రయాసచే వంచఁదగినది.

दूर्वाष्टमी దూర్వాష్టమీ, ఈం సీం भाद्रपदशुक्लाष्टम्याम् భాద్రపదశుద్ధ-అష్టమి. —सोम. —సోమః, అం పుం सोमलताभेदे ఒక సోమలత.

दृढभूमिः దృఢభూమిః, ఇం పుం दीर्घकालनैरन्तर्यसत्कारासेविते मनसः स्थैर्यकरणार्थे अभ्यासभेदे నిత్య నిరంతర మాదరముతో చాలకాలము మనస్థైర్యము కొఱకు సేవిం(శీలిం)చిన అభ్యాసవిశేషము త్రిం तद्वति विषयसुखवासनया चालयितुमशक्ये అది గలవాఁడై విషయసుఖవాసనలచే కదలింపఁబడనిమనస్సుగలవాఁడు. —लोमा —లోమా, న్ం పుం सूकरे పంది. ఆం సీం सूकर्याम् ఆఁడుపంది. [తెల్లతామర†

दृशोपमम् దృశోపమమ్, అం నం. श्वेतपद्मे

देवगामी దేవగామీ, న్ం త్రిం देवगन्तरि దేవుని జేరువాఁడు. —ब्रह्मा —బ్రహ్మా, న్ం పుం नारदे నారదుఁడు. —भूमि. —భూమిః, ఇం సీం स्वर्गे స్వర్గము, देवप्रियभूमौ దేవప్రియమైన భూమి. —वर्त्म —వర్త్మ, న్ం నం सुरवर्त्मनि వేలుపుఁదెరువు, ఆకాశము.

दैवशर्मिः దైవశర్మిః, ఇం పుం देवशर्मणोऽपत्ये దేవశర్మ-కొడుకు.

द्यावाभूमी —क्षमे ద్యావాభూమీ —క్షమే, ఇం ఆం సీం ద్విం रोदस्योः మిన్ను మన్నుః स्वर्भुवो. స్వర్గము భూమి. [దేవదారు†.

द्रुकिलिमम् ద్రుకిలిమమ్, అం నం देवदारुणि

द्वादशात्मा ద్వాదశాత్మా, న్ం పుం सूर्ये పంటా ఱుమేనులసామి. సూర్యుఁడు.

द्विजोत्तम. ద్విజోత్తమః, అం పుం ब्राह्मणे బ్రాహ్మణుఁడు.

म - सं प्र మ - సం ప్ర

दत्तानपकर्म దత్తానపకర్మ, న్ం నం दत्तप्रदानिके 'దత్తప్రదానికమ్' చూ

दन्तच्छदोपमा దన్తచ్ఛదోపమా, ఆం సీం बिम्बिकायाम् దొండ†.

दक्षिणपश्चिमा దక్షిణపశ్చిమా, ఆం సీం नैर्ऋते कोणे నిర్ఋతి-మూల. —म. —మః, అం త్రిం तत्रवर्तिनि అందు వసించువాఁడు.

दुरतिक्रमः దురతిక్రమః, అం త్రిం दुरत्यये 'దురత్యయః' చూ —विगमः —విగమః, అం త్రిం दुर्गमे 'దుర్గమమ్' చూ.

दुर्गानवमी దుర్గానవమీ, ఈం సీం आश्वयुज(कार्तिक)शुक्लनवम्याम् ఆశ్వయుజ(కార్తిక)శుద్ధనవమి, మహానవమి

दृष्टिविभ्रम. దృష్టివిభ్రమః, అం పుం नेत्रविलासभेदे ఒక-నేత్రవిలాసము; दृष्टिभ्रमे కన్ను చెదరుట.

देवकर्दमः దేవకర్దమః, అం పుం सुगन्धद्रव्यविशेषे చందనము కర్పూరము అగరు కుం

కమపూవుచేరినసుగంధద్రవ్యము.-कुसुमम्
-కుసుమమ్, అం.న. लवङ्गे లవంగము†.
देवतानुक्रमः దేవతానుక్రమః, అం.త్రి. देवो-
-द्देशे దేవతల నుద్దేశించినది.
द्यूतपूर्णिमा ద్యూతపూర్ణిమా, आ.सी.आश्व
-युजपूर्णिमायाम् ఆశ్వయుజపూర్ణిమ.
द्वितीयाश्रम. ద్వితీయాశ్రమః, అం.పుం. गृह-
स्थाश्रमे గృహస్థాశ్రమము.

य २ య 2

दण्ड्य దణ్డ్యః, అం.త్రి. दण्डनीये శిక్షింపఁ
దగినవాఁడు.
दध्यञ्च దధ్యఞ్,చ.పుం.दधीचे'దధీచః'చూ
दन्त्यम् దన్త్యమ్, అం.న. लृतुलसेषु ౹ తవ
ర్గము ల స. త్రి. दन्तेभ्यो हिते పండ్లకు
హితమైనది.
दम्यः దమ్యః, అం.పుం. भारवहनादियोग्य-
वयोयुते वत्से మోయుటకును దున్నుటకును
పనుపఱచఁదగిన వయస్సుగల కోడె. త్రి.
दमनीये దమన(చూ)యోగ్యము.
दय् దయ, ధా. (दयते) दानगतिरक्षण-
हिंसादानेषु దానము గతి రక్షణము హింస
గ్రహించుట.
दय -या దయః, -యా, అం. ఆ. స్త్రీ.
-करुणायाम् అక్కటికఁ,అక్కటికము,అక్క-
సము, విబ్బరికము, కనికరము, 'కరుణ'
చూ॥ [పేయువాఁడు
दयूः దయూః, ఊం.త్రి.देवनकर्तरि క్రీడాదులు
दर्यम् దర్యమ్,అం.త్రి.भीतिसाधने భయపాద
నము. [దర(చూ)సమీపప్రదేశము మొ॥
दल्यः దల్యః, అం.త్రి. दलस्यादूरदेशादौ
दस्युः దస్యుః,ఉం.పుం. कर्मलोपेन आर्यभाषा
नादरेण च म्लेच्छत्वमापन्नेषु आर्येषु కర్మ
లోపముచేతను ఆర్యభాషానాదరముచేతను
మ్లేచ్ఛత్వమునొందిన ఆర్యులు, चोरे దొంగ,
महासाहसिके గొప్పసాహసముగలవాఁడు,
रिपौ శత్రువు: खले దుష్టుఁడు. త్రి. उपक्षेप
कर्तरि ఆక్షేపించువాఁడు.
दाप्यः దాప్యః, అం.త్రి. दण्डये శిక్షార్హుఁడు:
दापनयोग्ये ఇప్పింపఁదగినది.
दाय् దాయ్, ధా. (दायते) दने ఇచ్చుట.
दायः దాయః, అం.త్రి. दातरि దాత. పుం.
खण्डने ఖండించుట, दाने ఈవి, यावत्स-
म्बन्धिधनि घने సంబంధులకు సంబంధించిన
ద్రవ్యము, लये లయము; विभक्तव्यपितृ-
-द्रव्ये పంచుకొనఁదగిన-తండ్రి మున్నగువారి
-సొత్తు विवाहादिषु जामात्रादिभ्योदीयमाने
धने అరణము, వివాహాదులయందు అల్లుఁడు
మొఁదలుమున్నగువారికిచదివించెడిధనము,
सोल्लुण्ठने ఎత్తిపొడుపుమాట,स्थाने స్థానము.
दार्ढ्यम् దార్ఢ్యమ్, అం.న. दृढतायाम् గట్టిత
నము, ఉక్కు, ఉదుట, ఉబవు, ఊట,గట్టి,
చేగ, చేవ, బిగువు
दार्भ्य దార్భ్యః, అం త్రి. दर्भभवे దర్భ
యందుఁ గలిగినది. [దాల్భ్యఋషి.
दाल्भ्यः దాల్భ్యః, అం.పుం. बकदाल्भ्ये బక
दाश्यः దాశ్యః, అం త్రి. दशकादूरदेशादौ
అరవియాఁగల సమీపప్రదేశము మొ॥
दास्यम् దాస్యమ్, అం.న. परिचर्यायाम् పరి
చర్య, కొల్వము, ఉ(ఊ)డిగము, ఊడియ
ము, ఊడెము,చాకిరి, दासस्य भावकर्मणोः
-దాసునిభావము కర్మయు.
दाह्य దాహ్యః, అం.త్రి. दग्धव्ये కాల్పఁదగి
నది: दहनीये కాల్పఁదగినది
दाक्ष्यम् దాక్ష్యమ్, అం.న. कौशले నేర్పు.
दिग्ज्या దిగ్జ్యా,ఆ.సీ.दिशामशमेदे దిక్కుల
ఒక యంశము.
दित्य దిత్యః, అం పుం. दैतेये అసురుఁడు.
త్రి. छेदनार्हे కోయఁదగినది.
दिद्युत् దిద్యుత్, త్.త్రి. द्योतनशीले ప్రకా

శించునట్టిది. पुं वज्रे వజ్రము.

दिव्यम् దివ్యమ్, अं त्रिं द्युलोकात् जाते ద్యులోకమునుండి కలిగినది; लोकातीते అప్రాకృతము; दिविभवे దివి (స్వర్గము ఆకాశము)యందుఁ బుట్టినది; रम्ये మనోహరము. पुं गुग्गुलौ గుగ్గిలము†, तत्पातमेदे ఉత్పాతవిశేషము; तत्त्ववेत्तरि తత్త్వవేత్త; नायकमेदे ఒక నాయకుఁడు; भावमेदे దివ్యభావము; यवे యవలు†. नं दैवे दिने దైవదిన(మా)ము, दैवमाने దేవమాన(మా)ము, लवङ्गे లవంగము†; हरिचन्दने హరిచందనము†, गङ्गाजलादिस्पर्शपूर्वके शपथमेदे గంగోదకాదులను ముట్టి చేసెడి శపథవిశేషము, ఒట్టుబెట్టుకొనుట, ప్రమాణముచేయుట; लौकिकसाक्ष्यादिप्रमाणासद्भावे तुलादिपरीक्षामेदे లౌకికసాక్ష్యాది ప్రమాణములు సరిగా లేనపుడు చేసెడి ఒక తులాపరీక్ష, తులారోహణము; खवारिणि 'ఖవారి' చూ स्नानमेदे ఒక స్నానము.

दिव्या దివ్యా, आंसीं आमलक्याम् ఉసిరిక†; नारायण्याम् పిల్లిపీచర†; ब्राह्मयाम् బ్రాహ్మి†, महामेदायाम् మహామేద†; वन्ध्याकर्कोटक्याम् గొడ్డుగాకర†; श्वेतदूर्वायाम् తెల్లగఱిక†; स्थूलजीरके పెద్దజిలకఱ్ఱ†; हरीतक्याम् కరక†; पुरायाम् పుర†.

दिश्यम् దిశ్యమ్, अंत्रिं दिशिभवे దిక్కునందుఁ బుట్టినది, दिगन्तरादानीते వేఱుదిశనుండి తేఁబడినది

दिष्ट्या దిష్ట్యా, अव्यं आनन्दे సుఖము; भाग्ये దైవవశమున; मङ्गले శుభము.

दीप्त्य· దీప్త్యః, अं त्रिं दीप्तिहिते దీప్తి(మా)హితము.

दीप्यः దీప్యః, अंत्रिं दीपहिते దీపమునకు హితమైనది. पुं यवान्याम् ఓమము†; रुद्रजटायाम् రుద్రజడ†; जीरके జిలకఱ్ఱ†. नं श्वेतजीरके తెల్లజిలకఱ్ఱ†.

दीप्या దీప్యా, आंसीं यवान्याम् ఓమము.

दुह्यम् దుహ్యమ్, अं त्रिं दोह्ये दुग्धादौ పిదుకఁదగిన పాలు మొ॥

दुह्या దుహ్యా, आंसीं दोह्यगवादौ పిదుకఁదగిన గోవు మొ [ధ్యానించువాఁడు.

दूढ्य. దూఢ్యః,अंत्रिं दुष्टं ध्यायिनि చెట్టను

दूत्यम् దూత్యమ్, अंनं दूतकर्मणि దూతకర్మ, వార్తలను కొనిపోవు పని; दूतभावे దూతభావము. [రము†; पुरीषे మలము.

दूर्यम् దూర్యమ్, अंनं शय्याम् గంట్లకచో

दूश्यम् దూశ్యమ్, अंनं पटगृहे డేరా.

दूष्य దూష్యః, अंत्रिं दूषणार्हे దూషింపఁదగినది, राज्यापघातके రాజ్యమునకు కీడ గలిగించువాఁడు. नं पटगृहे డేరా; पूये చీము; वस्त्रे బట్ట.

दूष्या దూష్యా, आंसीं गजमध्यबन्धनरज्जौ ఏనుఁగునడుమునకుఁ గట్టెడి మోకు.

दृग्ज्या దృగ్జ్యా, आंसीं दिनमानादिज्ञानसाधनमेदे దినమానాదులఁ గనిపట్టెడి ఒక సాధనము.

दृत्यम् దృత్యమ్, अंनं आदरे ఆదరణ. त्रिं आदरणीये ఆదరింపఁదగినది.

दृश्यम् దృశ్యమ్, अंत्रिं दर्शनीये చూడఁదగినది; रम्ये మనోహరము; ज्ञेये ఎఱుఁగఁబడునది; प्रकाश्ये ప్రకాశింపఁబడునది, अनात्मस्वरूपे అనాత్మ,ఆత్మభిన్నపదార్థము; ममतास्पदे देहादौ నాదియనెడి భావమునకు విషయమగు దేహేంద్రియాదులు; दृष्टिविषये దృష్టికి గోచరమగునది.

देयम् దేయమ్, अंत्रिं दातव्ये ఈయఁదగినది; दानार्हे దానయోగ్యుఁడు. नं धनविशेषे ఈయఁబడు ధనము.

देश्यम् దేశ్యమ్,अंत्रिं देशभवे దేశీయము; उपदेशार्हे ఉపదేశమునకుఁ దగినది. नं

पूर्वपक्षे పూర్వపక్షము, శంక.
दैत्य· దైత్యః, అం॰పుం॰ दितिजे అసురుఁడు.
दैत्या దైత్యా, ఆం॰స్త్రీ॰ दैत्यस्त्रियाम् రాక్షసి, चण्डायाम्నల్లకచోరము†; मुरायाम्మురర†, सुरायाम् కల్లు.
दैन्यम् దైన్యమ్, అం॰ నం॰ दीनत्वे దీనుని భావము; कार्पण्ये కృపణుని భావము; व्यभिचारिगुणभेदे ఒక వ్యభిచారిగుణము.
दैर्घ्यम् దైర్ఘ్యమ్, అం॰ నం॰ दीर्घत्वे నిడివి, నిడుద, నిడుపు, పొగరు, పొడవు, వాలు, దీర్ఘముగానుండట.
दैव्यम् దైవ్యమ్, అం॰ నం॰ दैवे భాగ్యము देवतासम्बन्धिनि దేవతాసంబంధమైనది.
देह्य దేహ్యః, అం॰పుం॰ जीवे జీవుఁడు. త్రిం॰ देहभवे దేహమందుఁ గలిగినది.
दैक्ष्यम् దైక్ష్యమ్, అం॰నం॰ दीक्षाया भवे దీక్షయందుఁ గలిగినది.
दोर्ज्या దోర్జ్యా, ఆం॰స్త్రీ॰ भुजाकारज्यायाम् భుజాకారమైన జ్యా('జ్యా' చూ॥).
दोह्यम् దోహ్యమ్,అం॰త్రిం॰ दुह्ये 'దుహ్యమ్' చూ [చూ
दौत्यम् దౌత్యమ్, అం॰నం॰ दूत्ये 'దూత్యమ్'
दौर्ग्यम् దౌర్గ్యమ్, అం॰ నం॰ दुर्गसम्बन्धिनि దుర్గమునకు సంబంధించినది.
दौष्ट्यम् దౌష్ట్యమ్, అం॰నం॰ दुष्टभावे దుష్టు అటగొడ్డియము, అటగొడ్డెము,కొఱగామి, గొట్టు,ఆలిమి,దుండగీకము,మొఱకదము, దుండగము, చెడ్డతనము.
द्रप्स्यम् ద్రప్స్యమ్, అం॰నం॰ द्रप्से ద్రప్స(చూ)ము.
द्रव्यम् ద్రవ్యమ్,అం॰త్రిం॰ द्रुसम्बन्धिनि వృక్షసంబంధమైనది, द्रोर्विकारे వృక్షమయమైనది నం॰ औषधे మందు; गुणाश्रये గుణమున కాశ్రయమైన పదార్థము, पित्तले ఇత్తడి; पृथिव्यप्तेजोवाय्वाकाशकालदिगात्ममनस्सु పృథివి జలము అగ్ని వాయువు ఆకాశము కాలము దిక్కు ఆత్మ మనస్సు; मद्ये కల్లు. रसगुणवीर्यविपाकशक्तिषु రసము గుణము వీర్యము పాకము శక్తి लाक्षायाम् లక్క; भव्ये మంగళద్రవ్యము, विनये వినయము, विलेपने పూఁత, वित्ते ధనము.
द्राव्यम् ద్రావ్యమ్, అం॰త్రిం॰ अनुतपनीये కరఁగదగినది; अवश्य गन्तव्येఅవశ్యము వెళ్లఁదగినది. क्षरणीये కరఁగింపఁదగినది.
द्रुह्य ద్రుహ్యః, అం॰త్రిం॰ द्रोहविषये ద్రోహమునకు గుఱియగునది
द्वयम् –यी ద్వయమ్ –యీ,అం॰ై॰ద్వంయుగ్మే దోయి, కవ, కవలి, గెద, జంట, ఉద్ది, జమట, జమలి, జమిడి, జమిలి, జోక, జోడు, జోడుకోడియ, జోడుకోడె, దంట, దొందు, సంగడము, సంగడి, రెండు, జత.
द्वार्यम् ద్వార్యమ్,అం॰నం॰द्वारिभवेవాకిటఁగలిగినది [द्वीपभवे ద్వీపమునఁ గలిగినది.
द्वीप्य ద్వీప్యః, అం॰పుం॰ रुद्रे రుద్రుఁడు త్రిం॰
द्वेष्य ద్వేష్యః, అం॰త్రిం॰ द्वेषार्हे ద్వేషింపఁదగినది; द्वेषविषये ద్వేషమునకు గుఱియగునది. शत्रौ శత్రువు.
द्वैप्य ద్వైప్యః, అం॰త్రిం॰समुद्रसमीपवर्तिद्वीपवासिनि సముద్రసమీపమునఁ గల ద్వీపమున నివసించువాఁడు అందుఁబుట్టినవాఁడు.
द्व्यन्य· ద్వ్యన్యః, అం॰త్రిం॰ द्वाभ्यामन्यस्मिन् రెండింటికంటె వేఱైనది నం॰ द्वयोरन्ययोः समाहारे వేఱైన ఇద్దఱి(రెండింటి)కూటమి.

य ३ య 3

दग्धव्य దగ్ధవ్యః, అం॰త్రిం॰ दहनीये దహింపఁదగినది [చూ
दत्तिय· దత్తియః, అం॰త్రిం॰दत्तिके 'దత్తికః'
दत्तेय దత్తేయః, అం॰పుం॰ इन्द्रे ఇంద్రుఁడు; दत्ताया अपत्ये దత్తపుత్రిక-పుత్రుఁడు.

दधि(ध्य)स्य దధి(ధ్య)స్య, धा०[दधि(ध्य) स्यति] अति गार्ध्येन दधीच्छायाम् అతి లోభముతో పెరుఁగును గోరుట.
लाढ्य. దలాఢ్యః, अ०पु० कर्दमभेदे అడుసు.
दवीयान् దవీయాన్, न०त्रि० दविष्ठे మిక్కిలి దవ్వయినది, దూరతమము.
दशास्य దశాస్యః, अ० पु० दशकण्ठे 'దశకణ్ఠః' చూ [తుఁడు, गृध्रे గ్రద్ద
दक्षाय्य దక్షాయ్యః, अ०पु० गरुडे గరుత్మం
दक्षिण्य దక్షిణ్యః, अ०त्रि० दक्षिणार्हे దక్షిణకు అర్హుఁడు.
दानीयः దానీయః, अ०त्रि० दानयोग्ये దానయోగ్యము: दानपात्रे దానార్హుఁడు.
दाम्पत्यम् దామ్పత్యమ్, अ०न० दम्पतिसबन्धिनि దంపతులకు సంబంధించినది: दम्पत्यो. अन्योन्यप्रीतौ దంపతులఅన్యోన్యప్రేమ.
दायाद्यम् దాయాద్యమ్, अ०न० सापिण्ड्ये దాయాదిభావము: तद्धने దాయాదిధనము.
दारिद्रयम् దారిద్ర్యమ్, अ०न० धनादिराहित्ये ఎద్దడి, నాదారు, నిప్పచ్చు, నిప్పచ్చరము, నెవ్వలిగాడు, పంజె, పంజెతనము, పేదర్కి, పేదతికము, పేదతిమి, లేమి, లేమిడి, లేవడి, సీదరము, సీద్రము, బీదతనము.
दार्तेयम దార్తేయమ్, अ० त्रि० दतिभवे(स्थिते) తోలుపెద్దయందుఁ గలిగినది అందుండునది
दाशे(से)यी దాశే(సే)యీ, ई० स्त्री० व्यासमातरि सत्यवत्याम् సత్యవతి, వ్యాసునితల్లి
दासेयः దాసేయః, अ०पु० दास्याः अपत्ये దాసి-బిడ్డ, धीवरे జాలరి.
दाक्षाय्यः దాక్షాయ్యః, अ०पु० गृध्रे గ్రద్ద
दाक्षिण्यम् దాక్షిణ్యమ్, अ० त्रि० दक्षिण्ये 'దక్షిణ్యః' చూ॥ न० पाटवे పటుత్వము, आनुकूल्ये అనుకూలత; परच्छन्दानुवर्तित्वे మొగమోట, మోమోట, మోమోటము, మొగమోటము. दक्षिणभावे దక్షిణ(చూ) భావము. [विमहर्षि.
दाक्षेयः దాక్షేయః, अ०पु० पाणिनिमुनौ పాణి
दीपीय· దీపీయః, अ०त्रि० दीपहिते దీపమున కుపయుక్తమైనది.
दीर्घायु· దీర్ఘాయుః, ष० त्रि० आयुष्मति దీర్ఘాయుష్యము గలవాఁడు. पु० चिरजीविनि 'చిరజీవి' చూ
दीर्घास्यः దీర్ఘాస్యః, अ०पु० शिवानुचरभेदे శివుని ఒక అనుచరుఁడు, गजे ఏనుఁగు देशभेदे ఒక దేశము. [రుద్రుఁడు.
दुन्दुभ्यः దున్దుభ్యః, अ० पु० रुद्रभेदे ఒక
दुर्ग्राह्यः దుర్గ్రాహ్యః, अ०त्रि० ग्रहीतुमशक्ये గ్రహింపరానిది. दुःखेन ग्राह्ये కష్టముచే గ్రహింపఁదగినది.
दुर्जय. దుర్జయః, अ०पु० जेतुमशक्ये జయింపరానిది, दुःखेन जेतव्ये ప్రయాసచే జయింపఁగనది
दुर्ज्ञेयः దుర్జ్ఞేయః, अ० त्रि० ज्ञातुमशक्ये ఎఱుఁగరానిది, दुःखेन ज्ञेये కష్టముచేత నెఱుఁగదగినది
दुर्ण(र्न)य. దుర్ణ(ర్న)యః, अ० पु० दुष्टायां नीतौ అవినీతి. त्रि० तद्वति అదిగలవాఁడు.
दुर्भाग्यम् దుర్భాగ్యమ్, अ०न० दुरदृष्टे(पापे) దురదృష్టము (పాపము). —ग्यः —గ్యః, अ०त्रि० तद्वति అదిగలవాఁడు, దుర్భాగ్యుఁడు.
दुर्वाच्यम् దుర్వాచ్యమ్, अ०त्रि० कष्टेन वाच्ये కష్టముచేఁ జెప్పఁదగినది. न० अकीर्तौ అపకీర్తి.
दुश्चिक्यम् దుశ్చిక్యమ్, अ०न० लग्नात् तृतीय भवने లగ్నమునకు మూఁడవయిల్లు.
दुस्साध्यः దుస్సాధ్యః, अ०त्रि० साधयितुमशक्ये సాధింపరానిది: दुःखेन साध्ये కష్టముచే సాధింపఁదగినది.
दूरेत्य దూరేత్యః, अ० त्रि० दूरे जातादौ దూరమునఁ బుట్టినది దూరమున నున్నది.

दृक्प्रिया దృక్ప్రియా, आ० स्त्री० शोभायाम् శోభ, కాంతి.

देवद्र्यङ् దేవద్ర్యఙ్, च०त्रि० देवगन्तरि దేవతలగూర్చి వెళ్లువాఁడు; देवपूजके దేవతల సేవించువాఁడు.

देवयुः దేవయుః, उ०त्रि० धार्मिके ధర్మాత్ముఁడు, लोकयात्रिके ఉత్తమలోకములఁ జేరువాఁడు. पु० देवे దేవత. [ద్గణవిశేషము.

देवार्यः దేవార్యః, अ०पु० अर्हद्गणभेदे అర్హ

देवियः దేవియః, अ०पु० देविके 'దేవికః' చూ॥

देवेज्य. దేవేజ్యః, अ०पु० देवगुरौ బృహస్పతి.

देशीयम् దేశీయమ్, अ०त्रि० देशभवे (ఆయా) దేశమునఁ గలిగినది.

दैतेय: దైతేయః, अ०पु० दैत्ये అసురుఁడు.

दैवत्यम् దైవత్యమ్, अ०न० देवतायाम् దేవత.

दोषास्य దోషాస్యః, अ०पु० दीपे దీపము.

दोहीयान् దోహీయాన్, स०त्रि० अतिशयेन दोग्धरि బాగుగాఁ పిదుకువాఁడు

दौरात्म्यम् దౌరాత్మ్యమ్ } अ०न० दौष्ट्ये దుష్టత్వము, చెడ్డతనము
दौर्जन्यम् దౌర్జన్యమ్

दौर्गत्यम् దౌర్గత్యమ్, अ० न० दारिद्र्ये దారిద్ర్యము, दुःखित्वे దుఃఖిగానుండుట.

दौर्गन्ध्यम् దౌర్గన్ధ్యమ్, अ०न० दुर्गन्धयुक्तत्वे కంపుగలిగియుండుట. [దుర్బలత్వము.

दौर्बल्यम् దౌర్బల్యమ్, अ०न० दुर्बलतायाम्

दौर्भाग्यम् దౌర్భాగ్యమ్, अ०न० दुरदृष्टे దురదృష్టము.

दौलेय: దౌలేయః, अ०पु० कूर्मे తాఁబేలు.

दौष्कुल्य: దౌష్కుల్యః, अ० त्रि० दुष्कुले 'దుష్కులః' చూ॥

दौष्म(ष्य)न्तः దౌష్మ(ష్య)న్తః, अ० त्रि० दुष्यन्तसम्बन्धिनि దుష్యంతునకు సంబంధించినది. [याम् సూర్యునిభార్య

द्युमयी ద్యుమయీ, ई०स्त्री० सूर्यस्य भार्या-

द्रढीयान् ద్రఢీయాన్, स०त्रि० दृढतरे మిక్కిలి దిటమైనది. [ద్రవించుస్వభావముగలది.

द्रवाय्य. ద్రవాయ్యః, अ०त्रि० द्रुतिशीले

द्रष्टव्यः ద్రష్టవ్యః, अ०त्रि० दर्शनार्हे దర్శింపఁ (చూడఁ)దగినది. [ఎక్కువదీర్ఘమైనది.

द्राघीयान् ద్రాఘీయాన్, स० त्रि० अतिदीर्घे

द्रुवयम् ద్రువయమ్, अ०न० तुलाहस्तप्रस्थादिमानेषु త్రాసు మూర కుంచము మున్నగు మానములు.

द्वितयम् -यी ద్వితయమ్ -యీ, अ०ई०न० द्वित्वसंख्यायाम् రెండు. त्रि० तद्वति ఈ సంఖ్యగలది.

द्वितीय: ద్వితీయః, अ० त्रि० द्वयो: पूरणे రెండవది రెండవవాఁడు. पु० पुत्रे కొడుకు. -या -యా, आ०स्त्री० तिथिभेदे విదియ, भार्यायाम् భార్య, विभक्तिविशेषे ని,ను,ల, గురించి, గూర్చి. -यी -యీ, न्० त्रि० अर्धभागग्राहके సగము దీసికొనువాఁడు.

द्विपण्य. ద్విపణ్యః, अ० त्रि० पणद्वयक्रीते రెండుపణములకుఁ గొన్న వస్తువు.

द्विपाद्यम् ద్విపాద్యమ్, अ० न० द्विगुणदण्डे రెట్టింపుదండన. त्रि० द्विपादपरिमाणयुते రెండుపాదముల పరిమాణము గలది. -यी -యీ, न्०पु० द्विपे ఏనుఁగు.

द्विमाष्य ద్విమాష్యః, अ०त्रि० माषद्वयपरिमाणयुक्ते రెండుమాషములపరిమాణముగలది

द्विमास्य: ద్విమాస్యః, अ०त्रि० मासद्वयंव्याप्यभूते రెండునెల లున్నట్టిది; मासद्वयवयस्के రెండునెలల వయస్సుగలది.

द्विशत्य ద్విశత్యః, अ० त्रि० द्विशतेन क्रीते రెండువంద లిచ్చి కొన్న వస్తువు.

द्विषेण्य. ద్విషేణ్యః, अ०त्रि० द्वेषशीले ద్వేషించుస్వభావము గలవాఁడు.

द्विसीत्यम् ద్విసీత్యమ్ } अ०त्रि० द्वि कृष्टक्षेत्रे రెండు దాళ్ల దున్నిన పొలము.
द्विहल्यम् ద్విహల్యమ్

द्वैराश्यम् ద్వైరాశ్యమ్, అం నం. द्विविधराशियुक्तत्वे రెండురాసులు గలిగియుండుట.

द्वैविध्यम् ద్వైవిధ్యమ్, అం నం द्विविधभावे రెండురీతుల నుండుట.

य ४ య-4

दण्डमत्स्यः దణ్డమత్స్యః, అంపుం मत्स्यभेदे దండాకారమైన మత్స్యము.

दत्तात्रेयः దత్తాత్రేయః, అంపుం विष्ण्वंशजाते अत्रिपुत्रे అత్రివలన అనసూయయందుజనించిన విష్ణ్వవతారవిశేషము.

दधित्थाह्वयः దధిత్థాహ్వయః, అం పుం श्रीवेष्टे 'శ్రీవేష్టః' చూ —शाय्यः —శాయ్యః, అం పుం శృతే నేయి. [గడ్డి†

दर्भाह्वयः దర్భాహ్వయః, అంపుంముఞ్జే ముంజి

दर्शनीयः దర్శనీయః, అంత్రిం दर्शनयोग्ये దర్శింపఁదగినవాఁడు; रम्ये మనోహరము.

दशनाढ्या దశనాఢ్యా, ఆంసీం चुक्रिकायाम् పులిచింత†. —पेयः —పేయః,అంపుంयज्ञभेदे ఒక యాగము. —मास्यः —మాస్యః, అంపుంदशमासान् व्याप्य गर्भे स्थिते बाले పదినెలలు గర్భములో నున్న బాలుఁడు.

दशामयः దశామయః,అంపుం रुद्रे రుద్రుఁడు.

दहनीयः దహనీయః,అంపుందాహ్యే 'దాహ్యః' చూ.

दक्षकन्या దక్షకన్యా,ఆంసీంसत्याम् సతీదేవి.

दक्षिणीयः దక్షిణీయః, అం త్రిం 'दक्षिण्ये' 'దక్షిణ్యః' చూ. [టుఁడు.

दानवेयः దానవేయః, అం పుం दानवे దను

दाशतयी దాశతయీ, ఈంసీం ऋक्संहितायाम् ఋగ్వేదసంహిత. —मेयः —మేయః, అంపుం देशभेदे ఒక దేశము.

दास(श)मीयः దాస(శ)మీయః, అం త్రిం दशमदेशभवे దశమదేశజాతుఁడు; गृहस्थशूद्राभिरतस्त्रीजाते గృహస్థశూద్రవియందాసక్తమైన స్త్రీకిఁ బుట్టినవాఁడు.

दाहमय దాహమయః,అంత్రింदाहप्रचुरे दाहप्रधान ప్రధానమైనది, జ్వరము మొ॥ [అదితిపుత్రుఁడు.

दाक्षायण्य దాక్షాయణ్యః, అంపుం अदित्ये

दाक्षिणात्यः దాక్షిణాత్యః, అంత్రింदक्षिणदेशभवे దక్షిణదేశమునఁ బుట్టినవాఁడు. పుం नारिकेले టెంకాయ†.

दिग्विजयः దిగ్విజయః, అంపుం दिक्स्थितनृप(लोक)जये దిక్కులయందుఁగల నృపులను (లోకాలను) జయించుట, దిగ్జయము.

दिधिषाय्यम् దిధిషాయ్యమ్, అంనం आरोपितबन्धुभावे ఆరోపించుకొనినబంధుత్వము; मये మద్యము. త్రిం धारके ధరించునది

दिनचर्या దినచర్యా, ఆంసీం दिनकर्तव्यभेदे పగటిని చేయవలసిన విధులు —क्षयः —క్షయః, అంపుం एकस्मिन्दिने तिथित्रयसन्निवेशे మూఁడుతిథులు గలిసిన రోజు; अमावास्यायाम् అమావాస్య.

दिवामध्यम् దివామధ్యమ్, అం నం मध्याह्ने మధ్యాహ్నము. —शय. —శయః, అంపుం दिवानिद्रायुक्ते పగటినిద్రగలవాఁడు; दिवसे अप्रकाशयुक्ते పగలు ప్రకాశింపనిది

दिव्यादिव्यः దివ్యాదివ్యః, అంపుం नायकभेदे అర్జునాది నాయకులు, —व्या —వ్యా, ఆం సీం. नायिकाभेदे ద్రౌపద్యాదినాయికలు; उपदेवीभेदे ఒక ఉపదేవత.

दीपनीय దీపనీయః, అం పుం. यवान्याम् ఓమము†; ओषधीवर्गभेदे ఒక ఓషధీవర్గము. త్రింज्वालनीये జ్వలింపఁజేయఁదగినది.

दीर्घायुष्यः దీర్ఘాయుష్యః, అంపుం श्वेतमन्दारे తెల్లమందారము|; चिरजीविनि 'చిరజీవి' చూ.

दीक्षणीयम् దీక్షణీయమ్, అంనం हविर्भेदे ఒక హవిస్సు. —या —యా, ఆం సీం इष्टिभेदे ఒక యాగము.

दु खदोह्या దుఃఖదోహ్యా, ఆం స్త్రీం दुःखेन दोह्याया धेन्वादौ కష్టముగా పాలుపిదుకఁబడియెడి ఆవు గేదె మొ॥

दुरत्यय: దురత్యయః, అం త్రిం दुस्तरे దాటరానిది; दुरतिक्रमणीये కష్టముచే అతిక్రమింపఁదగినది. -ध्यय. -ధ్యయః, అం త్రిం दुष्प्रापे పొందరానిది, अध्येतुमशक्ये చదువ శక్యముగానిది. -न्वय. -న్వయః, అం త్రిం दु.खेन अनुगमनीये ప్రయాసచే అనుగమింపఁదగినది.

दुराशय: దురాశయః, అం పుం दुष्टे आशये చెడ్డఆశయ(మా)ము. త్రిం तद्वति అదిగలవాఁడు.

दुर्भिषज्यम् దుర్భిషజ్యమ్ అం త్రిం दु खेन चिकित्स्ये ప్రయాసచే చికిత్సచేయఁదగినది నం तादृकचिकित्सायाम् కష్టపు చికిత్స.

दुर्विनय· దుర్వినయః, అం పుం विनयाभावे వినయము-లేమి. [ఊహింపరానిది

दुर्विभाव्य· దుర్విభావ్యః, అం త్రిం अतर्क्ये

दुर्हृदयम् దుర్హృదయమ్, అం నం दुष्टमनसि చెడ్డమనస్సు. త్రిం तद्वति దుష్టహృదయుఁడు

दृक्चाञ्चल्यम् దృక్చాఞ్చల్యమ్, అం నం दृशे: चञ्चलतायाम् చిరుతలుక్రమ్ము(వాలు)ట, చికిలించుట, మిఱుమిట్లుగొనుట, కన్నులు చెదరుట. [పద్మము.

दृशाकाङ्क्ष्यम् దృశాకాఙ్క్ష్యమ్, అం నం पद्मे

दृश्यादृश्य: దృశ్యాదృశ్యః, అం త్రిం दृश्ये अदृश्ये च కనఁబడి కనఁబడనిది. -श्या-శ్యా, ఆం స్త్రీం सिनीवाल्याम् 'సినీవాలి' మా॥ तदभिमानिदेवतायाम् దాని నభిమానించెడిదేవత.

देवकीयम् దేవకీయమ్, అం నం देवसम्बन्धिनि దేవసంబంధమైనది. -कुल्या-కుల్యా, ఆం స్త్రీం गङ्गायाम् గంగ. -गुह्यम्-గుహ్యమ్, అం నం मरणे మరణము (వైరాగ్యము కలుగకుండుటకై దేవతలచేగోప్యముచేయఁబడునట్టిది). -चर्या -చర్యా, ఆం స్త్రీం अद्भुते అద్భుతము; होमादौ హోమము మొ॥ -धान्यम् -ధాన్యమ్, అం నం जूर्णाह्वये జొన్నలు†. -पूज्य· -పూజ్యః, అం పుం देवगुरौ బృహస్పతి. -प्रिय· -ప్రియః, అం పుం पीतभृङ्गराजे పచ్చగుంటకలగర†; बके లింగమల్లె†. -भूयम् -భూయమ్, అం నం देवभावे దేవత్వము. -विद्या -విద్యా, ఆం స్త్రీం निरुक्ते నిరుక్తము. -सव्य. -సవ్యః, అం పుం द्यूतकारके జూదమాడించువాఁడు

देवालय· దేవాలయః, అం పుం देवताप्रतिमास्थाने దేవళము, కోయిల, కోవెల, వేలుపు టెంకి, గుడి, स्वर्गे స్వర్గము.

देवेशय: దేవేశయః, అం పుం विष्णौ విష్ణువు.

देहत्रयम् దేహత్రయమ్, అం నం स्थूलसूक्ष्मकारणदेहेषु ముమ్మేనులు, స్థూల-సూక్ష్మ-కారణదేహములు. -वायु· -వాయుః, ఉం పుం प्राणादौ ప్రాణవాయువు మొ॥ -साम्यम् -సామ్యమ్, అం నం अङ्गाना समतायाम् అంగముల సమత్వము -क्षय: -క్షయః, అం పుం रोगे వ్యాధి. [త్రిదోష(మా)ము.

दोषत्रयम् దోషత్రయమ్, అం నం त्रिदोषे

दौर्मनस्यम् దౌర్మనస్యమ్, అం నం दुर्मनसोभावे మనోవ్యాకులత.

दौर्हृदयम् దౌర్హృదయమ్, అం నం दुष्टचित्तत्वे చెడుమనసు గలిగియుండుట.

दौष्कुलेय. దౌష్కులేయః, అం త్రిం दुष्कुलजाते నీచకులజుఁడు.

दौष्पुरुष्य: దౌష్పురుష్యః, అం పుం दुष्टपुरुषे దుష్టపురుషుఁడు. నం तद्भावे దుష్టభావము.

द्रवद्रव्यम् ద్రవద్రవ్యమ్, అం నం द्रवपदार्थे ద్రవపదార్థము, జలము మొ॥ [వృత్తము.

द्रुतमध्या ద్రుతమధ్యా, ఆం స్త్రీం वृत्तभेदे ఒక

द्रुमामय: ద్రుమామయః, అం పుం लाक्षायाम् లక్క; वृक्षव्याधौ చెద,చెట్లరోగము. -श्रय:

-ప్రయః, అం౦పుం సరటే తొండ.

द्रौपदेयाः ద్రౌపదేయాః, అం౦పుం౦బం౦ द्रौपदीपुत्रेषु ద్రౌపదికొడుకులు (ప్రతివింధ్యుఁడు సుతసోముఁడు శ్రుతకర్ముఁడు శతానీకుఁడు శ్రుతసేనుఁడు).

द्वादशाख्य ద్వాదశాఖ్యః,అం౦పుం౦బుద్ధే బుద్ధుఁడు.

-युः -యుః, త౦పుం శునకే కుక్క.

द्वापरायः ద్వాపరాయః, అం౦పుం౦ द्व्यङ्कसंख्यान्विते पाशके రెండంకెగల పాచిక.

द्विजप्रिया ద్విజప్రియా,ఆం౦సీం౦ सोमवल्लयाम् సోమలత. [పిట్టగూడు

द्विजालय. ద్విజాలయః, అం పుం खगालये

द्विधालेख्यः ద్విధాలేఖ్యః, అం౦పుం౦ हिन्ताले గిలకతాడి†. [గర్భిణి.

द्विहृदया ద్విహృదయా, ఆం౦సీం౦ गर्भिण्याम्

द्वैषणीया ద్వైషణీయా, ఆం౦సీం౦ ताम्बूलीभेदे ఒక తములము†.

य-सं० प्रं० య-సం౦ ప్ర౦

दण्डकारण्यम् దణ్డకారణ్యమ్, అం౦నం౦ रावणस्य बलनिवेशस्थाने రావణునిదండు విడిసినచోటు, జనస్థానము. -पारुष्यम् -పారుష్యమ్, అం౦నం౦ हस्तपादायुधादिभिः परगात्रेष्वभिद्रोहे చేతితో చఱచుట కొట్టుట తన్నుట తాయివేయుట ఆయుధాదులచే హింసించుట మొ॥ भस्मादिभिश्चोपघाते దుమ్ము మలమమున్నగువవి పైనవేయుట; राज्ञां व्यसनविशेषे రాజులకు సంబంధించిన ఒక వ్యసనము. -सहायः -సహాయః, అం౦పుం౦ दुष्टनिग्रहादौ राज्ञः सहाये దుష్టనిగ్రహము మున్నగువానియందు రాజునకు సహాయుడుగా నుండువాఁడు.

दन्तमूलीया· దన్తమూలీయాః, అం౦పుం౦బం౦ लृतुलसेषु ౡ తవర్గము ల స.

द्दशमहाविद्या· దశమహావిద్యాః,ఆం౦సీం౦బం౦ कालीताराषोडशीभुवनेश्वरीभैरवीछिन्नमस्ताधूमावतीबगलामातङ्गीकमलासु కాళి తార షోడశి భువనేశ్వరి త్రిపురభైరవి ఛిన్నమస్త ధూమావతి బగళ మాతంగి కమల అనెడి పది దేవీమూర్తివిశేషములు.

दहनप्रिया దహనప్రియా, ఆం౦సీం౦ स्वाहायाम् స్వాహాదేవి. [చిలుక.

दाडिमप्रियः దాడిమప్రియః, అం౦పుం౦ शुके

दारुमुख्याह्वया దారుముఖ్యాహ్వయా, ఆం౦సీం౦ गोधिकायाम् 'గోధికా' చూ

दिवस्पृथिव्यौ దివస్పృథివ్యౌ ఈం౦సీం౦ద్విం౦ द्यावाभूम्यो· 'ద్యావాభూమీ' చూ

दुग्धतालीयम् దుగ్ధతాలీయమ్, అం౦నం౦दुग्धाग्रे 'దుగ్ధాగ్రమ్' చూ क्षीरफेने పాలనురుఁగు.

दुत्थोत्थदवीयः దుత్థోత్థదవీయః, అం పుం౦ वृष्टियोगभेदे ఒక వర్షయోగము.

दुष्पराजयः దుష్పరాజయః, అం౦త్రిం౦ दुर्जये 'దుర్జయః' చూ [స్థితప్రజ్ఞుఁడు.

दृढनिश्चयः దృఢనిశ్చయః, అం౦పుం౦ स्थितप्रज्ञे

दृष्टप्रत्ययः దృష్టప్రత్యయః, అం౦త్రిం౦ दर्शनेन कृतदृढनिश्चये దర్శించి దృఢనిశ్చయ మేర్పడినవాఁడు.

देवजनविद्या దేవజనవిద్యా, ఆం౦సీం౦ नृत्यगीतादौ నృత్యము గీతము మొ॥

देवरहस्यम् దేవరహస్యమ్, అం౦నం౦ अतिगोप्ये మిక్కిలి గోప్యము. -सायुज्यम् -సాయుజ్యమ్, అం౦నం౦देवभावे దేవత్వము.

देवानाप्रिय. దేవానాంప్రియః, అం౦పుం౦ छागे మేఁక, मूर्खे మూర్ఖుఁడు.

देहचतुष्टयम् దేహచతుష్టయమ్, అం నం౦ स्थूलसूक्ष्मकारणमहाकारणदेहेषु స్థూల-సూక్ష్మ-కారణ-మహాకారణదేహములు.

देहलीदीपन्यायः దేహలీదీపన్యాయః, అం౦పుం౦ न्यायभेदे ఒకన్యాయము, గడపమీఁదబెట్టిన దీపము ఇంటిలోపలను ఇంటిబైటను ప్రకా

శింపరేతిని ఉభయత్ర (ఇక్కడను అక్కడను) ప్రకాశించుట.

दैवतरेयः దైవతరేయః, అం॰ పుం॰ देवतरस्यापत्ये దేవతర(చూ)పుత్రుఁడు.

दोहापनयः దోహాపనయః, అం॰ పుం॰ क्षीरे పాలు.

दौर्भागिनेयः దౌర్భాగినేయః, అం॰ పుం॰ दुर्भगापुत्रे దురదృష్టవంతురాలిబిడ్డ.

द्यावापृथिव्यौ ద్యావాపృథివ్యౌ, ఈం॰ సీ॰ ద్వి॰ द्यावाभूम्योः 'ద్యావాభూమీ' చూ॥

द्वादशादित्या ద్వాదశాదిత్యాః, అం॰ పుం॰ బ॰ धात्रिन्द्रपर्जन्यत्वष्टृपूषार्यमभगविवस्वदंशुमद्वरुणमित्रविष्णुषु పన్నిద్దఱు సూర్యులు (ధాత ఇంద్రుఁడు పర్జన్యుఁడు త్వష్ట పూష అర్యముఁడు భగుఁడు వివస్వంతుఁడు అంశుమంతుఁడు వరుణుఁడు మిత్రుఁడు విష్ణువు).

द्वादशाध्यायी ద్వాదశాధ్యాయీ, ఈం॰ సీ॰ जैमिनीयसूत्ररूपाया द्वादशलक्षण्याम् జైమినిసూత్రరూపమైన ద్వాదశలక్షణి; मन्वादिसहितायाम् మన్వాదిసంహిత.

द्वैयहकाल्यम् ద్వైయహకాల్యమ్, అం॰ నం॰ द्व्यहकालजातस्य भावे దినద్వయమందుఁ గలిగినదాని భావము.

द २ ద 2

दंष्ट्रा దంష్ట్రా, ఆం॰సీ॰ स्थूलदन्तविशेषे కొమ్ము, కోఱ, కోఱపల్లు.

दंष्ट्री దంష్ట్రీ, నం॰ పుం॰ सर्पे పాము, सूकरे వరాహము. త్రి॰ दंष्ट्राविशिष्टे కోఱలు గలది.

दद्रुः -द्रूः దద్రుః -ద్రూః, ఉం॰ ఊం॰ పుం॰ चर्मरोगविशेषे ఒక చర్మ (కుష్ఠు) వ్యాధి, रोगभेदे దద్దు, అజీయ, అజె, అజెము, అవియ, అనె, కంతి, కదఁతి, కజఁతి, కజీతి, బొరుసు, దద్దుర.

दभ्रः దభ్రః, అం॰ త్రి॰ अल्पे స్వల్పము; कृशे సన్నము. పుం॰ समुद्रे సముద్రము.

दर దర, అవ్య॰ ईषदर्थे కొంచెము.

दरः దరః, అం॰ పుం॰ गर्ते గోయి; भये వెఱపు. పుం॰ शङ्खे శంఖము, दरौ 'దరిః' చూ

दरत् దరత్, తం॰ సీ॰ हृदये హృదయము; कूले ఒడ్డు, దరి. పుం॰ गिरितटे కొండచఱియ; गिरौ కొండ; म्लेच्छजातौ మ్లేచ్ఛజాతి; भये భయము.

दरि దరిః, ఇం॰ సీ॰ कन्दरे గుహ. పుం॰ सर्पभेदे ఒక సర్పము

दरी దరీ, ఈం॰సీ॰ कन्दरे గుహ.

दर्द्रुः -र्द्रूः దర్ద్రుః -ర్ద్రూః, ఉం॰ఊం॰పుం॰ दद्री 'దద్రుః' చూ॥

दस्र దస్రః, అం॰త్రి॰ हिंस्रे హింసించునది. పుం॰ खरे గాడిద. ద్వి॰ स्वर्वैद्ययोः దేవవైద్యులు. నం॰ शिखरे శిఖరము.

दहः దహః, అం॰ పుం॰ अग्नौ అగ్ని; उदरे పొట్ట; वनाग्नौ కార్చిచ్చు; हृदयाकाशे హృదయాకాశము. త్రి॰ स्वल्पे స్వల్పము.

दात्रम् దాత్రమ్, అం॰ నం॰ छेदनसाधनभेदे కొడవలి. [विदारणे చీల్చుట.

दारः దారః, అం॰ పుం॰ औषधभेदे ఒకమందు;

दारा దారా, ఆం॰సీ॰ } भार्यायाम् భార్య.
दाराः దారాః, అం॰పుం॰బ॰ }

दारि. దారిః, ఇం॰ త్రి॰ विदारके బ్రద్దలు సేయునది.

दारी దారీ, ఈం॰సీ॰ पादस्फोटे కాళ్ళుపగులుట గల యొక కుష్ఠు

दारुः దారుః, ఉం॰ పుం॰ काष्ठे కఱ్ఱ, కట్టె, देवदारुणि దేవదారు†, पित्तले ఇత్తడి. పుం॰ शिल्पिनि శిల్పి త్రి॰ दातरि దాత; खण्डनशीले ఖండించుస్వభావము గలది; दारौ 'దారిః' చూ॥

दास्रम् దాస్రమ్, అం॰నం॰ अश्विन्याम् అశ్వని*.

दीप्रः దీప్రః, అం॰ త్రి॰ दीप्तिशीले ప్రకాశించు

స్వభావము గలది.

दुस्त्री(स्त्री) దుస్త్రీ(స్త్రీ), ఈం॰సీం॰ दुष्टायाम् దుష్టురాలు 'దుష్టా' చూ॥

दूरम् దూరమ్, అం॰నం॰ दूरत्वे ఎడ, ఎడవు, కడ, కెళవు, దవు, దవ్వు, దౌ, దౌవు, దూరము. త్రిం॰ विप्रकृष्टे దూరమందుండునది; महताऽन्तरेण वर्तमाने చాల తేడా గలది. अगोचरे గోచరముగానిది.

दूरात् దూరాత్ / दूरे దూరే } अव्यं॰ दूरेणेत्यर्थे దూరముగా.

दृप्रः దృప్రః, అం॰త్రిం॰ बलवति బలవంతుడు.

दोग्ध्री దోగ్ధ్రీ, ఈం॰సీం॰ गवि గోవు.

दोरः దోరః, అం॰ పుం॰ डोरे దోరము, 'దోరమ్' చూ

दौत्रम् దౌత్రమ్, అం॰ నం॰ दुस्त्रीभावकर्मणोः దుష్టస్త్రీభావము కర్మయు. [పదార్థము.

द्यौत्रम् ద్యౌత్రమ్, అం॰నం॰ ज्योतिर्द्व्ये జ్యోతిః

द्वारम् ద్వారమ్, అం॰ నం॰ उपाये అంగము, ఉపాయము; मुखे ముఖము; गृहनिर्गमस्थाने (द्वारि) దో ర ము, గుంటము, దువారము, మొకము, మొగ, మోము, మొగము, పరటిది, వాకిలి.

द्वारि ద్వారి, ఇం॰నం॰ प्रकृतौ ప్రకృతి.

द्वारी ద్వారీ, న్॰త్రిం॰ द्वास्थे ద్వారపాలుడు.

द्वित्राः ద్విత్రాః, అం॰ త్రిం॰ బం॰ द्वौ वा त्रयो वेत्यर्थे రెండు(ఇద్దఱు) లేక మూడు (ముగ్గురు)

द्विर॰ ద్విరః, అం॰పుం॰ द्विरेफे 'ద్విరేఫః' చూ॥

र ३ ర.3

दंष्ट्रास्त्र దంష్ట్రాస్త్రః, అం॰పుం॰ सूकरे వరాహము

दण्डरी దణ్డరీ, ఈం॰సీం॰ डक्कयाम् పొడుగుదోస†

दण्डार. దణ్డారః, అం॰పుం॰ कुलालचक्रे కుమ్మరిసారె, मत्तगजे మదపుటేనుగు; वाहने వాహనము, यन्त्रभेदे ఒకయంత్రము త్రిం॰ दण्डिते దండింపఁబడినవాఁడు.

दन्तुरः దన్తురః, అం॰త్రిం॰ उन्नतदन्ते మిట్ట (మిడి)పండ్లవాఁడు; उन्नतानते 'ఉన్నతానతః' చూ

दरिद्रः దరిద్రః, అం॰త్రిం॰ दुर्गते 'దుర్గతః' చూ॥ निःस्वे అతగుడు, గుల్లకాఁడు, పంద, వరికట్టె, పేద, బిక్కారి, బికాసి, బ్రక్కులొల్లెగాఁడు, బీద.

दर्दरः దర్దరః, అం॰పుం॰ गिरौ కొండ. త్రిం॰ ईषद्भग्नभाजने ఓటికుండ మొ

दर्दुरः దర్దురః, అం॰పుం॰ गिरिभेदे ఒకకొండ; मण्डूके కప్ప; मृत्पात्रभेदे ఒక మట్టిపాత్ర; राक्षसभेदे ఒక రక్కసుఁడు; मेघे మేఘము, वाद्यभेदे ఒక వాద్యము; ग्रामजाले గ్రామసమూహము, देशभेदे ఒక దేశము. –रा –రా, ఆం॰సీం॰ चण्डिकायाम् పార్వతి.

दर्भरः దర్భరః, అం॰ త్రిం॰ दर्भाद्दूरदेशादौ దర్భసమీపప్రదేశాదులు.

दरिद्रा దరిద్రా, ధా॰(दरिद्राति) दुर्गतौ దుర్గతి.

दशेरः దశేరః, అం॰పుం॰ हिंस్రे హింసచేయువాఁడు.

दहरः దహరః, అం॰పుం॰ स्वल्पे స్వల్పము; बालके పిల్లవాఁడు; भ्रातरि సోదరుఁడు; मूषिकायाम् ఎలుక; अतिसूक्ष्मे మిక్కిలి సూక్ష్మము; नरके నరకము, वरुणे వరుణుఁడు; हृदयाकाशे హృదయాకాశము, दुर्बोधे 'దుర్బోధః' చూ॥

दारुस्त्री దారుస్త్రీ, ఈం॰సీం॰ दारुवध्वाम् కొయ్యబొమ్మ; दारुमयस्त्रीप्रतिमायाम् కొయ్యతోఁ జేసిన స్త్రీప్రతిమ.

दार्दुरः దార్దురః, అం॰పుం॰ दक्षिणावर्तशङ्खभेदे ఒక దక్షిణావర్తశంఖము త్రిం॰ दर्दुरसम्बन्धिनि దర్దుర(చూ)సంబంధమైనది.

दाशेर॰ దాశేరః, అం॰పుం॰ दाशेये 'దాశేయః' చూ॥

दासेरः దాసేరః, అం॰ పుం॰ उष्ट्रे ఒంటె, कैवर्ते జాలరి, शूद्रे శూద్రుఁడు. दासीपुत्रे

దాపి కొడుకు.

दिक्करः దిక్కరః, అంపుం यूनि యువకుఁడు शिवे శివుఁడు. –री –రీ, ఈంస్త్రీం युवत्याम् యువతి, న్ంపుం दिग्गजे దిగ్గజము.

दिग्वस्त्रः దిగ్వస్త్రః, అంపుం शिवे శివుఁడు. जैनभेदे ఒక జైనుఁడు. త్రిం नग्ने దిగంబరుఁడు.

दिङ्मात्रम् దిఙ్మాత్రమ్, అం నం एकदेशे అయూకి, ఇక్కవ, ఈగడ, కందువ, కన్ను, దాయ, చొప్పు, తావి, తావు, పత్తు, పాదువ, పులుగు, పొంకువ, పొలము, పోబ(వ)డి, పంచు, పడి, పవ, పవ(వ్వ)డి, పావ, జాడ, యాదాయ. [వాద్యము.

दिण्डिरः దిణ్డిరః, అం పుం वाद्यभेदे ఒక

दिलीरम् దిలీరమ్, అంనం शिलीन्ध्रे పుట్టగొడుగు

दीनारः దీనారః, అంపుం निष्के దినారి, గద్దె, ప్రైఁడిటంకము, మొహరీ, వరహా, వరా, రెండుమాడలు; द्वात्रिंशद्गुञ्जापरिमितकाञ्चने 32గురిగింజలయెత్తుబంగారు. रजतमुद्रायाम् రూపాయ; सुवर्णकर्षद्वये దినారి, వరహా, రెండుకర్షములయెత్తు బంగారు, स्वर्णभूषणे బంగారునగ.

दीर्घद्रुः దీర్ఘద్రుః, ఉంపుం ताले తాడు†.

दुग्धाम्रम् దుగ్ధామ్రమ్, అంనం दुग्धपक्वाम्रे పాలతో వండిన మామిడిపండు

दुर्जरः దుర్జరః, అం త్రిం दु खेन जीर्यति ప్రయాసచేత జీర్ణమగునది. –रा –రా, ఆంస్త్రీం ज्योतिष्मत्याम् ఎక్కుడుతీఁగ†.

दुर्धरः దుర్ధరః, అంత్రిం दुःखेन धार्ये ధరింపఁగష్టమైనది. పుం नरकभेदे ఒకనరకము; भल्लातके జీడి†, पारदे పాదరసము; ऋषभे వృషభము†; శ్రీ हरौ శ్రీవిష్ణువు.

दुर्मरः దుర్మరః, అం పుం दुर्मरणे దుర్మరణము. త్రిం तद्वति చెడ్డచావు గలవాఁడు. –रा –రా, ఆంస్త్రీం दुर्वायाम् గఱిక†.

दुर्वारः దుర్వారః, అంత్రిం दु खेन वारणीये వారింపఁగష్టమైనది, అనివార్యము. –रिः –రిః, योधभेदे ఒక యోధుఁడు

दुश्चरः దుశ్చరః, అంపుం जलशुक्तौ కప్పచిప్ప భల్లూకే ఎలుఁగుగొడ్డు. త్రిం दुष्करे దుష్కర(మా)ము.

दुष्करम् దుష్కరమ్, అంనం आकाशे ఆకాశము, दुःखेन करणे కష్టపడిచేయుట. త్రిం कर्तुमशक्ये చేయశక్యముగానిది

दुष्पत्रः దుష్పత్రః, అంపుం कृष्णशाखाम् నల్లకచోరము†; गणहासके బలురక్కసి†.

दुष्पूरः దుష్పూరః, అంత్రిం पूरयितुमशक्ये పూర్ణముచేయరానిది. अनिवार्ये అనివార్యము.

दुस्तरः దుస్తరః, అం త్రిం दु खेन तरणीये దాఁటుటకుఁ గష్టమైనది.

देवत्रा దేవత్రా, అవ్యం देवाय देये దేవతకియ్యఁదగినది; तदधीने దేవాధీనము

देवरः దేవరః, అంపుం पतिसोदरे మగనితోఁబుట్టువు. –राट् –రాట్, జ్ంపుం देवराजे దేవేంద్రుఁడు.

देवेन्द्रः దేవేన్ద్రః, అంపుం शचीपतौ (इन्द्रे) వేల్పుఱేఁడు, ఇంతికొప్పుంజా, ఒడలిమాపాదయఁడు, కటి, కొండపగతుఁడు, కొండతెక్కలుగొట్టి దటి, గట్టుపాయ, చౌదంతియెకిమీఁడు, జేజే, తలపుమానికముగలాఁడు, తలఁపుదాయసంతరించినదొర, తూరుపుదటి(ఱేఁడు), తెలిగంటిఱేఁడు, విలువెల్లజాపుతై వెలయువాఁడు, నూఱుచలకత్తి వేఁగాంచు జోదు, నూఱుజన్నములసోమాని, బలువాల్రాయఁడు, బావవార్ధొర, మబ్బురవుతు, మలగొంగ, మొగులెక్కుప్రోడ, మైఁగనురా, వినుప్రోడ్దొర, విప్పుతెప్పులఱేఁడు, సురతాణి, ఇంద్రుఁడు ('ఇన్ద్రః' చూ॥)

दैत्यारिः దైత్యారిః, ఇంపుం देवे దేవత; विष्णौ ఱేకుమూకలగొంగ, విష్ణువు.

दौर्भ्रात्रम् దౌర్భ్రాత్రమ్, అం॰న॰ दुर्भ्रातृभावे దుష్టసోదరభావము

दौहित्र దౌహిత్రః, అం॰పుం॰दुहितु पुत्रे మనుమఁడు, కూఁతురికొడుకు. న॰ खड्गेऽत्ति, तिलेषु నువ్వులు, कपिलायाः घृते కపిలగోవు-నేయి —त्री —త్రీ, ఈం॰సీ॰ दुहितु सुतायाम् మనుమరాలు, కూఁతురికూఁతురు

द्युचरः ద్యుచరః, అం॰పుం॰ खगे పక్షి; ग्रहे గ్రహము.

द्योकार. ద్యోకారః, అం॰ పుం॰ प्रासादादिकरे शिल्पभेदे దేవాలయాదులనిర్మించెడి శిల్పి.

द्रुमारि ద్రుమారిః, ఇం॰పుం॰ गजे ఏనుఁగు.

द्वापरः ద్వాపరః, అం॰ పుం॰ युगभेदे ద్వాపరయుగము; सशये సంశయము; द्वापराये 'ద్వాపరాయః' చూ॥

द्विचरः ద్వికరః, అం॰త్రి॰ द्विसङ्ख्यान्वितकारके రెండుపేయువాఁడు. న॰ करद्वये రెండు చేతులు.

द्विखुरः ద్విఖురః, అం॰ త్రి॰ छिन्नखुरे पशुभेदे రెండుగిట్టలుగలప్రాణి(మేఁక గొఱ్ఱె ఎనుము ఎద్దు పంది ఒంటె కణితి జింక మొ).

द्विपात्रम् ద్విపాత్రమ్, అం॰న॰ पात्रद्वये రెండు పాత్రలు. [క్షరము.

द्विमात्रः ద్విమాత్రః, అం॰పుం॰ दीर्घाक्षरे దీర్ఘా

द्विरात्रम् ద్విరాత్రమ్, అం॰న॰ रात्रिद्वये రెండు రాత్రులు. త్రి॰ रात्रिद्वयसाध्ये రెండురాత్రు(రోజు)లలో సాధింపఁదగినది.

द्यक्षरम् ద్వ్యక్షరమ్, అం॰ త్రి॰ वर्णद्वययुते రెండక్షరములుగలది. —री —రీ, ఈం॰సీ॰ विद्याभेदे ఒక శక్తిమంత్రము.

र ४ ర 4

दशभीरु దంశభీరుః, ఉం॰పుం॰ महिषे దున్న.

दकोदर· దకోదరః, అం॰పుం॰ जलोदरे 'జలోదరః' చూ

दग्धमन्त्र దగ్ధమన్త్రః, అం॰ పుం॰ मन्त्रभेदे అగ్నియు వాయువును శిరోభాగమునకు వచ్చెడి మంత్రము.

दण्डगौरी దణ్డగౌరీ, ఈం॰సీ॰ अप्सरोभेदे ఒక అప్సరస. —ताम्री —తామ్రీ,ఈం॰సీ॰ वाद्यभेदे ఒక రాగివాద్యము. —धर —धारः —ధరః —ధారః, అం॰త్రి॰ दण्डहस्ते కఱ్ఱను బట్టినవాఁడు. పుం॰ राज्ञि రాజు; यमे గుదెకాఁడు, యముఁడు. —मुद्रा —ముద్రా, ఆం॰ సీ॰ मुद्राभेदे దండాకారముగాఁబట్టినముద్ర —यात्रा —యాత్రా, ఆం॰ సీ॰ दिग्विजये దిగ్విజయము; युद्धायगमने ఎదురు, దాడి, బలువిడి, ఈఁవాడుట, ఎత్తుదెంపుట, ఎదిరించుట,ఎదురుకొనుట,ఎదురుచుట,ఎదుర్చుట, కోలలచేయుట, చెనకు(యు)ట, డీకొనుట, తలపడుట, తొడరుట, దాడియాడుట, డీకొనుట దళమెత్తుట,దాడిచేయుట, పోటొగ్గుట, మార్కొనుట, ముదలించుట, మెందొడ్డుట, మాఱుకొనుట,మొనయుట, మోహరించుట, రాయుట,దండెత్తుట; वरयात्रायाम् పెండ్లికి వదుఁడుతరలిపోవుట; सम्यग्गमने తిన్నగాఁబోవుట

दधिचारः దధిచారః,అం॰పుం॰मन्थाने కవ్వము. —व रि —వారి,ఇం॰న॰ मस्तुनि పెరుఁగుపైని మీఁగడ. —सारः —సారః, అం॰పుం॰नवनीते వెన్న. [దః' చూః

दध्याकरः దధ్యాకరః,అం॰పుం॰ दध्युदे 'దధ్యు

दध्युत्तरम् దధ్యుత్తరమ్, అం॰ న॰ दधिस्नेहे పెరుఁగుజిడ్డు.

दन्तकूरः దన్తకూరః, అం॰పుం॰ युद्धे యుద్ధము (పళ్లకొఱుకుట గలది). —क्रूरः —క్రూరః, అం॰పుం॰ देशभेदे ఒక దేశము; तन्नृपे దానిప్రభువు. —पत्रम् —పత్రమ్, అం॰న॰ कर्णभूषणभेदे ఒక చెవినగ. —वक्रः —వక్రః, అం॰పుం॰ असुरभेदे ఒక రక్కసుఁడు.

—वस्त्रम् —వస్త్రమ్, అం నం పలువలువ, పెదవి. —सिरा —సిరా, ఆం సీం दन्तमासे పంటిచిగురు

दयावीरः దయావీరః, అం పుం दयासहिते वीररसे దయతోఁ జేరిన వీరరసము. तद्वति नायकभेदे అదిగల నాయకుఁడు.

दरवर· దరవరః, అంపుం श्रीकृष्णशङ्खे పాంచజన్యము

दरोदरः దరోదరః, అంపుం पाशके పాచిక.

दर्दरार्द्रम् దర్దరార్ద్రమ్, అంనం व्यञ्जनभेदे ఒక కూర.

दर्भपत्रः దర్భపత్రః, అంపుం काशे రెల్లు†.

दर्वीकरः దర్వీకరః, అంపుం फणिनि సర్పము.

दशपुरम् దశపురమ్, అంనం कैवर्तीमुस्तके కైవర్తిముస్తె†; देशभेदे మాలవదేశమునందొక ఖండము. —पूरम् —పూరమ్, అంనం दशपुरे కైవర్తిముస్తె†. —रात्र —రాత్రః, అంపుం यागभेदे ఒక యజ్ఞము నం रात्रि दशके పదిరాత్రులు. —हरा —హరా, ఆం సీం ज्येष्ठशुद्धदशम्य म దశపాపహర, జ్యేష్ఠశుద్ధదశమి (गङ्गजन्मदिने सेतुबन्ध· रामेश्वरप्रतिष्ठादिने च గంగాజన్మదినము సేతుబంధరామేశ్వరప్రతిష్ఠాదినము). —क्षीरम् —క్షీరమ్, అంనం मृगीगर्दभीधेन्वजामेष्युष्ट्रयश्वामहिषीहस्तिनीनारीक्षीरेषु జింక గాడిద ఆవు మేఁక గొఱ్ఱె బఱ్ఱె గుఱ్ఱము ఒంటె ఏనుఁగు స్త్రీ-వీని క్షీరములు.

दशाक्षरम् దశాక్షరమ్, అంనం पङ्क्तिच्छन्दसि పంక్తిచ్ఛందస్సు. త్రిం मन्त्रभेदे దశాక్షరమంత్రము. —री —రీ, ఈంసీం देवतामन्त्रभेदे ఒక దేవతామంత్రము.

दक्षिणारु· దక్షిణారుః, ఉం పుం दक्षिणेर्मणि 'దక్షిణేర్మా' చూ।

दानवज्रः దానవజ్రః, అంపుం वैश्ये వైశ్యుఁడు, अश्वभेदे అశ్వవిశేషము. —वारिः —వారిః, ఇంపుం देवे తొలివేల్పుపగతుఁడు, వేలుపు; विष्णौ విష్ణువు. ఇంనం गजमदजले ఏనుఁగు-మదము. —वीरः —వీరః, అంపుం दानयुक्तवीररसे దాతృత్వముతోఁగూడిన వీరరసము. तद्वति नायकभेदे అదిగలనాయకుఁడు

दामोदरः దామోదరః, అంపుం अर्हद्विशेषे ఒక జైనదేవత; नदभिदि ఒక నదము; कृष्णे బ్రహ్మాండోదరుఁడు, కృష్ణుఁడు, విష్ణువు; शालग्रामभेदे ఒక సాలగ్రామము.

दारुपत्री దారుపత్రీ, ఈంసీం हिङ्गुपत्र्याम् ఇంగువ†. —यन्त्रम् —యన్త్రమ్, అంనం काष्ठनिर्मितयन्त्रभेदे కొయ్యతోఁజేసిన యంత్రము. —सारः —సారః, అంపుం चन्दने చందనము. [దీర్ఘసత్రమునఁ గలిగినది.

दार्घसत्र దార్ఘసత్రః, అంత్రిం दीर्घसत्रे भवे

दाश(स)पु(पू)रम् దాశ(స)పు(పూ)రమ్, అంనం दशपुरे కైవర్తిముస్తె†.

दासमित्रि దాసమిత్రి, ఇంపుం दाससम्बन्धिमित्रस्य पुत्रे దాసునకు సంబంధించిన మిత్రుని పుత్రుఁడు.

दाहज्वर· దాహజ్వరః, అం పుం दाहप्रधाने ज्वरे మిక్కిలి దహించెడి జ్వరము. —सरः —సరః, అంపుం श्मशाने శ్మశానము.

दाहागुरु దాహాగురు, ఉం నం गन्धद्रव्यभेदे అగురు-పుల్ల, అగరువత్తి.

दाक्षीपुत्रः దాక్షీపుత్రః, అంపుం पाणिनिमुनौ పాణినిమహర్షి.

दिगन्तरम् దిగన్తరమ్, అంనం दिशामवकाशे దిశలయవకాశము, अन्यदिशि వేఱైనదిక్కు.

दिगम्बरः దిగమ్బరః, అంత్రిం नग्ने అంగమొలవాఁడు, బిత్తలవాఁడు, దిస(మ్మ)మొలవాఁడు. పుం जैनभेदे ఆత్మనుమధ్యమ పరిమాణమని వచించెడి ఒకజైనుఁడు; शिवे శివుఁడు; क्षपणके క్షపణకుఁడు. నం दिग्रूपवस्त्रे దిక్కనెడి వస్త్రము; दिगाकाशसमाहारे దిక్కు-

మహిమయు, ఆకాశము, अन्धकारे చీకటి
—चरी —రీ, ఈం सी० कालिकायाम् కాళికాదేవి
दिगीश्वराः దిగీశ్వరాః, అం पुं० బం दिक्पालेषु
'దిక్పాలకాః' చూ॥ सूर्यशुक्रकुजराहुशनि
चन्द्रबुधगुरुषु సూర్య-శుక్ర-కుజ - రాహు
శని-చంద్ర-బుధ-బృహస్పతులు
दिङ्नक्षत्रम् దిఙ్నక్షత్రమ్, అం న० नक्षत्रभेदे
క్రమముగా ప్రాగాది దిక్కులయందు
వచ్చెడి కృత్తికాదినక్షత్రములు.
दिनकरः దినకరః, అం पुं० दिवाकरे 'దివా
కరః' చూ॥ —सर. —సరః, అం पुं० धान्य
भेदे దినసరులు, ఒక ధాన్యము.
दिलीपराट् దిలీపరాట్, జ్ पुं० दिलीपे దిలీపుఁడు
दिवाकरः దివాకరః, అం पुं० अहस्करे పగ
(వ)లు సేయువలంతి, సూర్యుఁడు. —चर
—చరః, అం पुं० पक्षिभेदे పక్షివిశేషము
चण्डाले చండాలుఁడు, श्यामाखगादौ నల్ల
పిట్ట మొ॥ —चारी —చారీ, న్ त्रि० दिवस
सचारिणि పగలు సంచరించునది
दिव्यनारी దివ్యనారీ, ఈం सी० अप्सरसि వేల్పు
చెలి, అప్సరస. —वस्त्र —వస్త్రః, అం पुं०
सूर्यप्रकाशे సూర్యప్రకాశము. —सार
—సారః, అం पुं० साले మద్దిత్.
दीपखोरी దీపఖోరీ, ఈం सी० दीपवर्त्याम् దీపపు
వత్తి. —शत्रुः —శత్రుః, ఉం पुं० कीटभेदे
ఒక (పేఁడ)పురుగు
दीर्घकूरम् దీర్ఘకూరమ్, అం న० राजान्ने రాజ
నాలు†. —तरु —తరుః, ఉం पुं० ताले తాడు†
—निद्रा —నిద్రా, ఆం सी० मरणे పెద్దనిద్దుర,
మరణము. —पत्र. —పత్రః, అం पुं० राज-
पलाण्डौ రాచఉల్లి†; विष्णुकन्दे విష్ణుకందర†.
हरिदर्भे విష్ణుదర్భ; एरण्डे ఆముదము†.
ताले తాడు†; मधूलके పేరిప్పు†; कुन्दरे
కుందరగడ్డి†; कुपीलौ కాకితుమ్మికి†
वेतसे ప్రబ్బ†; करीरे వెణుతురు†; लशुने
వెల్లుల్లి†, रक्तलशुने ఎఱ్ఱయుల్లి†; हिज्जले
ఎఱ్ఱగన్నేరు†. —पत्रा —పత్రా, ఆం सी०
श्वेतवचायाम् తెల్లవస†, सालपर्ण्याम् ము
య్యాకుపొన్న†, घृतकुमार्याम् కలబంద†,
चित्रपर्ण्याम् చిత్రపర్ణి(చూ). ह्रस्वजम्ब्वाम्
పిన్ననేరేడు†: गन्धपत्रायाम् గంధకచో
రము†: केतक्याम् మొగలి†; डोड्याम्
ఒక పలశాకము† —पत्री —పత్రీ, ఈం सी०
महाचञ्चवाम् పెద్దచెంచలి†; लताभेदे పలా
శిలత†: —रात्रम् —రాత్రమ్, అం న० अव्य०
चिरकाले చిరకాలము. पुं० दीर्घाया रात्रौ
దీర్ఘమైనరేయి. —वक्त्र —వక్త్రః, అం पुं०
गजे ఏనుఁగు. —शरः —శరః, అం पुं०
यावनले జొన్నలు†. —सत्रम् —సత్రమ్,
అం న० यागभेदे ఒక యాగము, तीर्थभेदे
ఒక తీర్థము; अग्निहोत्रे అగ్నిహోత్రము.
—सूत्र —त्री —సూత్రః —త్రీ, అం న్ त्रि०
चिरक्रिये 'చిరక్రియః' చూ
दीर्घ(घो)र्वारु. దీర్ఘ(ర్ఘో)ర్వారుః, ఉం सी०
गजदन्तफलायाम् పొడుగుదోస†.
दुन्दुमारः దున్దుమారః, అం पुं० धुन्धुमारदेशे
దుందుమారదేశము
दुराचर. దురాచరః, అం त्रि० दुष्करे దుష్క
రము; दुराचारयुते దురాచారముగలవాఁడు.
—चारः —చారః, అం पुं० दुष्टे आचारे
దుష్ప్రవర్తన. त्रि० तद्वति అదిగలవాఁడు.
दुरितारि. దురితారిః, ఇం सी० जैनाना शासन-
देवताभेदे ఒక జైనుల శాసనదేవత.
दुरुत्तरः దురుత్తరః, అం त्रि० दुस्तरे దుస్తరము.
पुं० दुःखेन तरणे కష్టపడిదాఁటుట. न० दुष्टे
उत्तरे చెడ్డసమాధానము. —धुरा —ధురా,
ఆం सी० ग्रहयोगभेदे ఒకచాంద్రయోగము.
दुरोदरः దురోదరః అం पुं० द्यूतकरे జూదరిః
पणे పందెము पाशके పాచిక. न० द्यूते
జూదము.

दुर्नामारि దుర్నామారిః, ఇం॰పుం॰ अर्शोघ्ने కంద†
दुश्चारित्र. దుశ్చారిత్రః, అం॰పుం॰ पापिनि పాపి.
-त्रं॰ पापे పాపము.
दुष्खदिरः దుష్ఖదిరః, అం॰పుం॰ गोरटे ఉంట్ర,
ఉంట్రవ, ఉంట్రెన, వెలివంట్ర†. [రాధి
दुष्टचारी దుష్టచారీ, న్॰త్రిం॰ अपराधिनि అప
दूतागारम् దూతాగారమ్, అం॰నం॰ पत्रगृहे
తపాలాకచ్చేరి, పోస్టాఫీసు
दूषणारि. దూషణారిః, ఇం॰పుం॰ श्रीरामे శ్రీరామ
చంద్రుఁడు. [ఒక ఉదరవ్యాధి.
दूष्युदरम् దూష్యుదరమ్, అం॰నం॰ कुक्षिरोगमेदे
दृढतरु దృఢతరుః, అం॰పుం॰ धवे ధవము†.
-नीरः -నీరః, అం॰పుం॰ नारिकेले టెంకాయ†.
-पत्र -పత్రః, అం॰పుం॰ वंशे వెదురు†.
-पत्रा -क्षुरा -పత్రా -క్షురా, ఆం॰స్త్రీం॰
बल्वजायाम् మొదవగడ్డి†.
दृतिहरः దృతిహరః, అం॰పుం॰ चर्महारके
చర్మమెత్తికొనిపోవువాఁడు. -रि -రిః,
ఇం॰పుం॰ शुनके కుక్క. [ఉక్కు.
दृषत्सारम् దృషత్సారమ్, అం॰నం॰ मुण्डायसे
देवकिरि దేవకిరిః, ఇం॰పుం॰ यज्ञवराहे వరాహ
రూపియగు విష్ణువు. -किरी -కిరీ, ఈం॰స్త్రీం॰
मेघरागस्य भार्यामेदे ఒక మేఘరాగము-
భార్య. -गिरिः -గిరిః, ఇం॰పుం॰ गिरिमेदे
ఒక కొండ. -गिरी -గిరీ, ఈం॰స్త్రీం॰ श्रीराग-
रागिणीमेदे ఒక శ్రీరాగము-భార్య. -गुरु.
-గురుః, ఉం॰పుం॰ सुराचार्ये వేలుపుటొజ్జ
బృహస్పతి -तरु -తరుః, అం॰త్రిం॰ अति-
शयदीप्ते లెస్సగాఁ బ్రకాశించునది, अतिदेवके
మిక్కిలి క్రీడించువాఁడు. -तरु -తరుః,
ఉం॰పుం॰ मन्दारे మందారము†; पारिजाते
పారిజాతము†, सन्ताने సంతానము, कल्प-
वृक्षे వేలుపుఁజెట్టు, కల్పవృక్షము: हरिच-
न्दने హరిచందనము†: चैत्ये చైత్య(చూ)
ము†. -दारुः -దారుః, ఉం॰పుం॰ वृक्षमेदे
దేవదారు, దేవదారువు†. -परः -పరః,
అం॰త్రిం॰ यद्भविष्ये కానున్నది కాకపోదని
పురుషప్రయత్నము లేక యుండువాఁడు.
-पुत्री -పుత్రీ, ఈం॰స్త్రీం॰ एलायाम् ఏలకి†.
-मित्र -మిత్రః, అం॰పుం॰ संज्ञामेदयुते नरे
సంజ్ఞావిశేషముతోఁ గూడిన మనుష్యుఁడు.
-यात्रा -యాత్రా, ఆం॰స్త్రీం॰ देवोत्सवादौ
దేవతల ఊరేగింపు మొ -शत्रु -శత్రుః,
ఉం॰పుం॰ ग्रहमेदे గ్రహవిశేషము: सुरारौ వేల్పు-
గొంగ, రక్కసుఁడు -सरः -సరః, అం॰పుం॰
धान्यमेदे దేవసరులు, ఒక ధాన్యము.
देवाहार. దేవాహారః, అం॰పుం॰ नैवेद्ये నైవే
ద్యము; देवान्न 'దేవాన్నమ్' చూ.
देशकारा -री దేశకారా -రీ, ఆం॰ ఈం॰ స్త్రీం॰
रागिणीविशेषे ఒక మేఘరాగము-భార్య.
देशान्तरम् దేశాన్తరమ్, అం॰నం॰ अन्यदेशे
పరాయిదేశము. [ఒడ్లపెంచుకొనువాఁడు.
देहम्भरः దేహమ్భరః, అం॰పుం॰ देहपोषके
देहयात्रा దేహయాత్రా, ఆం॰స్త్రీం॰ भोजनादौ
భోజనాదిరూపమైన శరీరపోషణము; मरणे
మరణము. -सार -సారః, అం॰పుం॰ मज्जा-
याम् మజ్జ. [టొజ్జ, శుక్రుఁడు.
दैत्यगुरु దైత్యగురుః, ఉం॰పుం॰ शुक्रे సోఁకు
दैवतन्त्र దైవతన్త్రః, అం॰త్రిం॰ दैवाधीने
దైవాధీనము. -दीप. -దీపః, అం॰పుం॰ नेत्रे
కన్ను. -परः -పరః, అం॰త్రిం॰ देवपरे
'దేవపరః' చూ
दैवाकरि దైవాకరిః, ఇం॰పుం॰ दिवाकरपुत्रे
'అర్కజః' చూ -करी -కరీ, ఈం॰ స్త్రీం॰
यमुनायाम् యమున. -सुरम् -సురమ్,
అం॰నం॰ देवासुरयोर्वैरे దేవాసురుల వైరము;
త్రిం॰ देवासुरशब्दयुक्ते దేవాసురశబ్దములు
గలది. [మూఁపు
दोश्शिखरः దోశ్శిఖరః, అం॰పుం॰ भुजशिरसि
दोषकारी దోషకారీ, న్॰త్రిం॰ दोषिणि దోష

కారి, దోషి.

दोषाकरः దోషాకరః, అం॰ పుం॰ निशाकरे రేఁడు, చంద్రుఁడు; दोषाणामाकरे దోషములకు స్థానము.

द्युतिकरः ద్యుతికరః,అం॰పుం॰ ध्रुवे ధ్రువుఁడు. त्रिं॰ शोभाकरे శోభను గూర్చునది.

द्यूतकरः ద్యూతకరః,అం॰త్రిం॰ द्यूतकृति జూజ(ద)కాఁడు, జూజరి, నెత్తరి, పందెకాఁడు, పందెపుకాఁడు, జూదరి. –कारः –కారః, అం॰త్రిం॰ द्यूतकारके 'ద్యూతకారకః' చూ

द्रवत्पत्री ద్రవత్పత్రీ, ఈం॰స్త్రీ॰ वृक्षभेदे ఒముది†.

द्रवाधारः ద్రవాధారః, అం॰పుం॰ चुलुके చేర, द्रवद्रव्यस्याधारे ద్రవపదార్థమునకాధారము

द्रावकरम् ద్రావకరమ్, అం॰ నం॰ श्वेतटङ्कने తెల్లవెలిగారము. –कारः –కారః, అం॰త్రిం॰ द्रवकारके ద్రవింపఁజేయునది.

द्रुममरः ద్రుమమరః, అం॰పుం॰ कण्टके ముల్లు.

द्रुमेश्वरः ద్రుమేశ్వరః, అం॰పుం॰ ओषधीशे చంద్రుఁడు; ताले తాడు†; वृक्षराजे వృక్షశ్రేష్ఠము. ['ద్రోణమూ' చూ॥

द्रोणक्षीरा ద్రోణక్షీరా, ఆం॰స్త్రీ॰ द्रोणघायाम्

द्वन्द्वचरः -चारी ద్వన్ద్వచరః –చారీ,అం॰న్॰ పుం॰ चक्रवाके జంటపిట్ట, జక్కవ.

द्वारयन्त्रम् ద్వారయన్త్రమ్, అం॰నం॰ कवाट बन्धनयन्त्रे బీగము,తాళము. [రథః' చూ॥

द्विवेशरा ద్వివేశరా, ఆం॰స్త్రీ॰ लघुरथे 'లఘు

द्विस(सा)हस्रम् ద్విస(సా)హస్రమ్, అం॰నం॰ द्विगुणितसहस्रे రెండువేలు. त्रिं॰ तेन क्रीते అంతకుఁ గొన్నది; तत्परिमिते అంత పరిమితిగలది. [यण्याम् పిల్లిపీఁచర†.

द्वीप(पि)शत्रुः ద్వీప(పి)శత్రుః,ఉం॰పుం॰ नारा-

द्वैमातुरः ద్వైమాతురః, అం॰ త్రిం॰ द्विमातृजे ఇద్దఱు తల్లులకుఁ జెందినవాఁడు. पुं॰ जरासन्धे జరాసంధుఁడు; विनायके ఇద్దఱు-(జమిలి)తల్లులముద్దుబిడ్డఁడు,వినాయకుఁడు

र - सं॰ प्र॰ ర - సం ప్ర

दग्धनक्षत्रम दग्धనక్షత్రమ్, అం॰నం॰ रव्यादिवारेषुक्रमात् भरणीचित्रोत्तराषाढाधनिष्ठोत्तराज्येष्ठारेवतीषु క్రమముగా భానువారాదులయందు వచ్చెడి భరణి చిత్త ఉత్తరాషాఢ ధనిష్ఠ ఉత్తర జ్యేష్ఠ రేవతి.

दन्तशर्करा దన్తశర్కరా, ఆం॰స్త్రీ॰कफवातशोषितदन्तमले కఫవాతములచే ఎండిన పండ్లపాఁచి. [రావణుఁడు.

दशकन्धरः దశకన్ధరః, అం॰ పుం॰ दशकण्ठे

दशपारमिताध्वरः దశపారమితాధ్వరః, అం॰ పుం॰ बुद्धे బుద్ధదేవుఁడు.

दशसाहस्रम् దశసాహస్రమ్, అం॰నం॰ अयुते పదివేలు; तत्संख्येये ఆ సంఖ్య గలవి.

दशापवित्रम दశాపవిత్రమ్, అం॰నం॰ वासःखण्डे జందెముగా నుపయోగించెడిబట్టబద్దె. –वतारः –వతారః, అం॰పుం॰मत्स्यकूर्मवराहनृसिंहवामनपरशुरामश्रीरामश्रीकृष्णबुद्धकल्किरूपधारिणि विष्णौ పదివేషములసామి, మత్స్య-కూర్మ-వరాహ-నృసింహ-వామన-పరశురామ శ్రీరామ-శ్రీకృష్ణ - బుద్ధ-కల్కిరూపధారియైన శ్రీవిష్ణువు.

द(दा)हनागुरु ద(దా)హనాగురు, ఉం॰ నం॰ दाहागुरुणि 'దాహగురు' చూ॥

दक्षसहरः దక్షసంహరః,అం॰పుం॰शिवे శివుఁడు

दक्षिणतारम् దక్షిణతారమ్, అం॰నం॰दक्षिणस्थे तीरे నది మున్నగువాని కుడి ఒడ్డు.

दक्षिणाचारः దక్షిణాచారః, అం॰పుం॰ स्वधर्मनिरततया पञ्चतत्त्वेन पूजने స్వధర్మవిరతిగలిగి పంచతత్త్వములచేఁ బూజించుట, వామేతరమార్గము; दक्षिणदिग्गतिशालिनि దక్షిణదిక్కువ సంచరించుస్వభావముగలది.

दक्षिणापरा దక్షిణాపరా, ఆం॰స్త్రీ॰ दक्षिण पश्चिमायाम् 'దక్షిణపశ్చిమా' చూ॥

दाडिमीसारः దాడిమీసారః, అం॰పుం॰ दाडिमे దానిమ్మ†.

दानसागरः దానసాగరః, అం॰పుం॰ देयद्रव्यभेदे ఒక్కొక్కటి పదునారుచొప్పున ఇచ్చునట్టి భూమ్యాదిషోడశపదార్థములు.

दारुहरिद्रा దారుహరిద్రా, ఆ॰స్త్రీ॰ पीतद्रौ మ్రానిపసుపు†.

दिवासचराः దివాసంచరాః, అం॰పుం॰బ॰ दिवसचारिषु पक्षिविशेषेषु పగలు సంచరించెడి పక్షులు. [కొంగ

दीर्घकन्धरः దీర్ఘకన్ధరః, అం॰పుం॰ बके పక్కి-

दुराढ्यंकरः దురాఢ్యంకరః, అం॰త్రి॰ दु खेन अनाढ्ये आढ्य करणीये కష్టపడి ఆఢ్యుని (సంపన్నుని)గాఁజేయఁదగిన అనాఢ్యుఁడు.

दुरुदाहरः దురుదాహరః, అం॰త్రి॰ दुर्वचे చెప్పరానిది పుం॰ दुष्टे उदाहरणे దుష్టమైనఉదాహరణము. [మొ॥

दुर्गसञ्चर· దుర్గసఞ్చరః, అం॰పుం॰सङ्क्रमे వంతెన

दुर्निष्प्रपतरम् దుర్నిష్ప్రపతరమ్, అం॰ త్రి॰ दु.खेन निष्क्रान्ततरे అతికష్టముచే బయటఁ బడుటగలది.

देवकीपुत्रः దేవకీపుత్రః, అం॰పుం॰ श्रीकृष्णे శ్రీకృష్ణుఁడు; ऋषिविशेषे ఒక ముని. –गान्धारः –గాన్ధారః, అం॰ పుం॰ स्वरभेदे ఒక స్వరము. –गान्धारी –గాన్ధారీ, ఈ॰ స్త్రీ॰ श्रीरागरागिणीभेदे ఒక శ్రీరాగము-భార్య –शेखर –శేఖరః,అం॰పుం॰दमनके దవనము†

देवानुचरः దేవానుచరః, అం॰పుం॰ उपदेवे 'ఉపదేవః' చూ॥

दैव्या(वा)होरात्रः దైవ్యా(వా)హోరాత్రః,అం॰ పుం॰ मानुषवत्सरे దేవత(అసుర)ల రోజు, మనుష్యసంవత్సరము. [(చూ)విశేషము

दैर्घवरत्र· దైర్ఘవరత్రః, అం॰పుం॰कूपभेदे కూప

दोलिकाचक्रम् దోలికాచక్రమ్, అం॰నం॰डोला-. रोहणमुहूर्तचक्रे శిశువును ఉయ్యెలలో వేయుటకైన ముహూర్తచక్రము.

द्वात्रिंशदक्षरी ద్వాత్రింశదక్షరీ, ఈ॰స్త్రీ॰ ग्रन्थे గ్రంథము, అనుష్టుప్వృత్తము; विद्याविशेषे ఒక విద్య.

द्वादशकर. ద్వాదశకరః, అం॰ పుం॰ देवगुरौ ద్వాదశకిరణుఁడు, బృహస్పతి. षण्मुखे బారకయిపోటరి, కుమారస్వామి; तदनुचरगणभेदे వాని ఒక అనుచరగణము; शूलयोगे శూలయోగము; हर्षणयोगे హర్షణయోగము. –करी –కరీ,ఈ॰స్త్రీ॰ भैरवीभेदे ఒక భైరవి. –पत्र: –పత్రః, అం॰పుం॰मन्त्रभेदे ద్వాదశాక్షరమంత్రము. –पुत्रा –పుత్రాః, అం॰ పుం॰ బ॰ औरसादिषु ఔరస-క్షేత్రజ-దౌహిత్ర-పౌనర్భవ-కానీన-గూఢోత్పన్న-సహోఢ-దత్త(క)-క్రీత-స్వయముపగత-అపవిద్ధ ఉత్పాదితపుత్రులు. –यात्रा. –యాత్రాః, ఆ॰స్త్రీ॰బ॰ चान्द्रन्यादिषु भगवयात्रासु భగవత్సంబంధమైన చాందనీ-స్నాపతీ-రథ-శయనీ-దక్షిణపార్శ్వకా-వామపార్శ్వకా-ఉత్థానీ-ఛాదనీ-పుష్పాభిషేక-శాల్యోదనీ-దోలా-మదనభంజికాయాత్రలు. –रात्र. –రాత్రః, అం॰పుం॰ यागभेदे ఒక యాగము, सत्रभेदे ఒక సత్రము, रात्रिसत्रभेदे ఒక రాత్రిసత్రము నం॰द्वादशसु रात्रिषु పండ్రెండు రాత్రులు.

द्वादशाक्षर ద్వాదశాక్షరః,అం॰పుం॰ महामन्त्रविशेषे పండ్రెండక్షరములు గల మహామంత్రము ('ఓం నమో భగవతే వాసుదేవాయ' లేక 'ఓం క్లీం గోపీజనవల్లభాయ స్వాహా' అనునది). నం॰ जगतीच्छन्दसि జగతీచ్ఛందస్సు –री –రీ, ఈ॰స్త్రీ॰ विद्याभेदे శక్తి సంబంధమైన ఒక విద్య.

द्वीपकर्पूरः ద్వీపకర్పూరః, అం॰పుం॰ चीनकर्पूरे చీన(వా)కర్పూరము. –खर्जूरम्–ఖర్జూరమ్, అం॰నం॰ खर्जूरभेदे ద్వీపాంతరఖర్జూరము.

ల २ ల 2

दल దల, ధా० (दलति) विशरणे ముక్కలు చేయుట, भेदने బ్రద్దలగుట వికసించుట. द(दा)लयति) विदारणे చీల్చుట.

दलत् దలత్, త్రి० विकसिते వికసించినది.

दलम् దలమ్, అ० न० उत्सेधे ఔన్నత్యము, खण्डे ఖండ(మూ)ము, ముక్క; धनेదనము; अपद्रव्ये అమంగళద్రవ్యము; अर्धे సగము; तमालपत्रे తమాలపత్ర(మూ)ము: पत्रे ఆకు రేకు, पक्षे పక్షము, ఒక భాగము, బ్రద్ద; सेनायाम् దండు. సేన. పు० उत्सेधवद्वस्तुनि ఉన్నతపదార్థము; खण्डने బ్రద్దలు సేయుట.

दलि దలి, ధా० (दालयति –ते) 'दल' पश्य .'దల' చూ।

दलिः దలిః, ఇ० స० मृत्पिण्डे మట్టిపెళ్ళ. సీ० दालौ పప్పులు.

दालम् దాలమ్, అ० न० इन्द्रनीलाकारमक्षिकाकृते वृक्षकोटरान्तस्थे मधुनि నల్ల తేనెటీగలు చెట్లతొఱ్ఱలలోఁగూర్చిన తేనె: मधुभेदे పూవులనుండి జాతి ఆకులలో ప్రోగయిన తేనె, कोद्रवे అల్లు†. [చూ॥

दाला దాలా, ఆ० సీ० किम्पाके 'కిమ్పాకః'

दालिः దాలిః, ఇ० సీ० मुद्ग दकचणकादीनादले దాళి, పెసలు కందులు సెనగలు మున్నగువాని బేడలు(పప్పులు), दाडिमे దానిమ్మ†.

दाली దాలీ, ఈ० సీ० देवदाल्याम् దేవదాడి†; दालौ దాళి.

दुल దుల, ధా० (दोलयति–ते) उत्क्षेपे ఊపుట.

दुलि. దులిః, ఇ० పు० मुनिभेदे ఒక ముని. త్రి० उत्क्षेपके పైకివేయునది. సీ० दुल्याम् 'దులీ చూ॥

दुली దులీ, ఈ० సీ० कमठ्याम् ఆఁడుతాఁబేలు.

दूली దూలీ, ఈ० సీ० नील्याम् నీలి†.

दोल దోలః, అ० పు० डोलने ఊఁగుట, ఊఁచుట, डोलिकायाम् ఊయెల; श्रीकृष्णस्य उत्सवभेदे భగవానుని డోలోత్సవము.

दोला దోలా, ఆ० సీ० डोलिकायाम् ఊయెల; नील्याम् నీలి†: यानभेदे డోలీ, మంచము వంటి ఒకవిధమైన తొట్టి, वाह्यघट्याः स्वेदनयन्त्रभेदे మంగలము.

दोलि: –ली దోలిః –లీ, ఇ० ఈ० సీ० यानभेदे డోలి. న० త్రి० तद्वति దోలా(మూ)యుక్తుఁడు.

ల ३ ల 3

दंष्ट्राल దంష్ట్రాలః, అ० త్రి० दंष्ट्रायुक्ते కోఱలుగలవాఁడు.

दत्तिल. దత్తిలః, అ० త్రి० दत्तिके 'దత్తికః' చూ॥

दत्तोलि. దత్తోలిః, ఇ० పు० पुलस्त्ये పులస్త్యముని. [యుధము, वज्रे వజ్రమణి

दम्भोलि. దమ్భోలిః, ఇ० పు० वज्रायुधे వజ్రా

दयालुः దయాలుః, ఉ० త్రి० दयायुक्ते అక్కటి, దయ(మూ)గలవాఁడు.

दलाम्लम् దలామ్లమ్, అ० न० चुक्रे చింతవండు.

दामलिट् దామలిట్, హ० పు० दामलेहके దామ(మూ)ము నాస్వాదించునది: तदिच्छौ దాని నిచ్ఛగించునది. ['దిక్పాలకాః' చూ॥

दिक्पाला दిక్పాలాః, అ० పు० బ० दिक्पालकेषु

दिक्शूलम् దిక్శూలమ్, అ० త్రి० शनिसोमवारयुतप्राग्दिशि శనిసోమవారములలో తూర్పు गुरुयुतदक्षिणदिशि గురువారమునదక్షిణము. भानुशुक्रयुतपश्चिमदिशि ఆదిశుక్రవారములలోఁ పడమర, बुधमङ्गलयुतोत्तरदिशि బుధమంగళవారములలో ఉత్తరము (వారశూలలు)

दिग्बलम् దిగ్బలమ్, అ० న० दिङ्निमित्ते ग्रहबले దిక్కులనుబట్టినియమితమైనగ్రహముల బలము. –ली –లీ, న० పు० तद्वति లగ్నే అదిగల లగ్నము; राशिभेदे च అట్టి రాశి

दीपाली దీపాలీ, ఈ० సీ० दीपावल्याम् దీపావళి.

दु कूल. దుఃకూలః, అం పుం चोरे చోరము†.
दुकूलम् దుకూలమ్, అం నం क्षौमवस्त्रे వెలి (తెల్ల)పట్టుచీర తెల్లబట్ట; श्लक्ष्णवस्त्रे సన్నబట్ట; सूक्ष्मवस्त्रे సూక్ష్మవస్త్రము [దుకూలము
दुगूलम् దుగూలమ్, అం నం पट्टवस्त्रे పట్టుబట్ట,
दुर्गलः దుర్గలః, అం పుం देशभेदे ఒక దేశము
दुर्बलः దుర్బలః, అం త్రిం अल्पबलान्विते స్వల్పబలము గలవాఁడు; कृशे అతగుఁడు, బక్క,బదుగు, బదువు బెండుమారిని,పక్కి-కట్టియ,పక్కికట్టె,వగ్గు,బక్కవాఁడు शिथिले శిథిలమైనది -ला -లా, ఆం స్త్రీం अम्बुशिरीषिकायाम् నీరుదిరిసెన†.
दुर्बालः దుర్బాలః, అం త్రిం दुश्चर्मयुक्ते దుశ్చర్మ(మా)ముగలవాఁడు, कुटिलकेशे నిందిత కేశములుగలవాఁడు; खलतौ 'ఖలతిః' చూ
दुर्मल्ली దుర్మల్లీ, ఈం స్త్రీం उपरूपकभेदे నాలుగంకములుగల ఒక ఉపరూపకము
दुल्ललः దుల్లలః, అం త్రిం रोमशे అధికరోమయుక్తుఁడు.
दुश्शीलः దుశ్శీలః | అం త్రిం दुष्टशीले దుస్స్వ
दु शील· దుఃశీలః | భావము గలవాఁడు.
दुष्कालः దుష్కాలః, అం పుం निन्दिते काले అవిహితమైనకాలము, प्रलये ప్రళయము, शिवे శివుఁడు.
दुष्कुलम् దుష్కులమ్, అం నం निन्दिते कुले నిందితమైనకులము. త్రిం दौष्कुलेये 'దౌష్కులేయః' చూ॥
दृगलम् దృగలమ్, అం నం शकले ముక్క
दृग्गोलः దృగ్గోలః, అం పుం खगोलान्तर्गत-गोलविशेषे ఖగోళాంతర్గతమైన యొక గోళము; नेत्रगोले నేత్రగోళము.
देवल· దేవలః, అం పుం देवरे మఱఁదికొడుకు; देवाजीवे పూజరి, తంబళి, తమ్మళి, నంబి, పూజారి, धार्मिके ధర్మశీలుఁడు, ऋषिभेदे ఒక ఋషి; स्मृतिकर्तृभेदे ఒక స్మృతికర్త नारदे నారదుఁడు.
देवाला దేవాలా, ఆం స్త్రీం रागिणीभेदे ఒక స్త్రీరాగము.
देविल. దేవిలః, అం పుం अनुकम्पिते देवदत्ते కరుణింపఁబడిన దేవదత్తుఁడు. త్రిం धार्मिके ధర్మశీలుఁడు.
देहला దేహలా, ఆం స్త్రీం मद्ये మద్యము. -लि. -ली -లిః -లీ, ఇం ఈం స్త్రీం गृहावग्रहण्याम् కడప, గడప.
दोर्मूलम् దోర్మూలమ్, అం నం कक्षे చంక.
दोषल దోషలః, అం త్రిం दोषयुक्ते దోషసహితము
दोहलः దోహలః, అం పుం दोहदे దోహద(మా)ము, इच्छायाम् ఇచ్ఛ -ली -లీ, ఈం స్త్రీం अशोके అశోకము†.
दौकू(गू)ल దౌకూ(గూ)లః,అం పుం दुकूलपरिवृते रथे దుకూలముల గప్పిన రథము.
दौष्कुल. దౌష్కులః, అం త్రిం दौष्कुलेये 'దౌష్కులేయః' చూ॥ [ఔషధి(మా).
द्युतिला ద్యుతిలా, ఆం స్త్రీం ओषधिभेदे ఒక
द्रमिल ద్రమిలః,అం పుం देशभेदे ఒక దేశము.
द्रामिल ద్రామిలః, అం పుం चाणक्यमुनौ చాణక్యముని - త్రిం द्रमिले जाते ద్రమిల దేశీయుఁడు.
द्विदलम् ద్విదలమ్, అం త్రిం दलद्वययुते రెండు దళములుగలది; द्विपत्रयुक्ते कमले సుషుమ్నా నాడీమధ్యమున కనుబొమలనడుమ హ-క్ష యనెడి రెండక్షరములు గలిగి వికాసిల్లెడి సూక్ష్మకమలము, ఆజ్ఞాచక్రము.
द्व्यङ्गुलम् ద్వ్యఙ్గులమ్, అం నం अङ्गुलीद्वये రెండంగుళములు. త్రిం तत्परिमिते అంత పరిమితిగలది.
द्व्यञ्जलम् ద్వ్యఞ్జలమ్, అం నం अञ्जलिद्वये రెండు దోసిళ్ళు. త్రిం तत्परिमिते అంత పరిమితి గలది.

ల ४ ల 4

दशमूल· దంశమూలః,అం పుం शिग्रौ మునుగ†

दका(गा)र्गलम् దకా(గా)ర్గలమ్, అం నం निर्जलदेशे जलप्राप्तिसाधने उपायभेदे జలములేని ప్రదేశమున జలములభించువద్ధతిని గనిపట్టెడి ఒక ఉపాయము. [దేంప.

दण्डपाल దణ్డపాలః, అం పుం मत्स्यभेदे ఒక

दण्डोत्पलम् దణ్డోత్పలమ్, అం నం वृक्षभेदे ఒక చెట్టు. -ला -లా, ఆం సీం मत्स्यभेदे ఒక చేంప.

दधिफल. దధిఫలః,అం పుం कपित्थे వెలఁగ†.

दन्तपाली దన్తపాలీ, ఈం సీం दन्ताग्रे పంటికొన. -फलः -ఫలః, అం పుం कपित्थे వెలఁగ† నం कतकफले కతక(చిల్ల)ఫలము -फला -ఫలా, ఆం సీం पिप्पल्याम् పిప్పళ్లి†. -मलम् -మలమ్, అం నం दन्तलग्नक्लेदे పా(ప్రా)చికుడు, పాఁచి, ప్రాఁచి, బంపు, పండ్లపాఁచి. -मूलम् -మూలమ్, అం నం दन्तव्रणे పంటికురుపు -शूल· -శూలః, అం పుం दन्तवेदनायाम् పంటిపోటు.

दन्तावलः దన్తావలః,అం పుం दन्तिनि ఏనుఁగు

दर्भमूला దర్భమూలా, ఆం సీం औषधिभेदे ఒక ఔషధి(మూ). [కుందకము†.

दलमा(शा)ली దలమా(శా)లీ,ఈం సీం कञ्चुके

दलामलम् దలామలమ్, అం నం दमनके దవనము†. పుం मरुवके మరువము†: मदने మంగ†.

दशबल· దశబలః, అం పుం बुद्धदेवे దశబలుఁడు, దాన-శీల-క్షమా-వీర్య-ధ్యాన-ప్రజ్ఞా-బల-ఉపాయ-ప్రణిధి-జ్ఞానములుగలవాఁడు, బుద్ధదేవుఁడు. -मूलम् -ली -మూలమ్ -లీ, అం ఈం క్లీం बिल्वश्योनाकगम्भारीपाटलागणिकारिकासालपर्णीपृश्निपर्णीबृहतीद्वयगोक्षुरमूलेषु మారేడు దుండిగము గుమ్ముడు కలిగొట్టు కూరనెల్లి ముయ్యాకుపొన్న కోలపొన్న వాఁకుడు ములక పల్లేరు-వీని వేళ్ళు

दशाङ्गुलम् దశాఙ్గులమ్, అం నం खर्बुजे కర్బూజా†. త్రిం दशाङ्गुलिमिते పదియంగుళముల పరిమితము. [దాత.

दानशील· దానశీలః, అం త్రిం बहुद तरि నెఱ

दामाञ्चलम् దామాఞ్చలమ్, అం నం दामाञ्जने 'దామాఞ్జనమ్' చూ॥ [చిమ్ము

दावानलः దావానలః, అం పుం दावाग्नौ కారు

दाशफली దాశఫలీ, ఈం సీం औषधिभेदे ఒక ఔషధి(మూ).

